# నూతన ప్రజాస్వామిక విప్లవం

(నోట్సు)

# నూతన ప్రజాస్వామిక విప్లవం (నోట్సు)

## బ్రిటిష్‌వారు భారతదేశాన్ని ఆక్రమించుకొనకముందున్న పరిస్థితి

### వర్తక-పారిశ్రామిక రంగం

బ్రిటీషువారు భారతదేశం ఆక్రమించుకునేనాటికే భారతదేశంలో అనేక పరిశ్రమలు వృద్ధిచెంది వున్నాయి. మొగల్ భారతదేశంలోని అధిక సంఖ్యాక ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయమే అయినప్పటికీ, భారతదేశం సంపన్నమైన వస్తుత్పత్తి దేశంగా కూడా వుండేది. అనేక రకాల వస్తువుల విషయంలో జాతీయ, అంతర్జాతీయ అవసరాలు రెండింటినీ తీరుస్తూ వుండేది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలు రెండింటిలోనూ వ్యవసాయేతర ఉత్పత్తి విస్తృతంగా వుండేది.

గ్రామీణ ప్రాంతంలో హస్తకళాకారుని (Artisan) కుటుంబం ఉత్పత్తికి ప్రాధమిక స్థానంలో వుండేది. చాలామంది హస్తకళాకారులకు వ్యవసాయం ప్రధాన వృత్తిగా వుండేది. నేతపనిని కుటుంబంలోనే స్త్రీలే నిర్వహించేవారు. వడ్రంగం, నేత, అద్దకం, కమ్మరం మొదలైన ప్రధానమైన గ్రామీణ వస్తూత్పత్తి వృత్తులుగా వుండేవి. పత్తితోపాటు నీలి, నూనెగింజలు ముఖ్యమైన గ్రామీణ ఉత్పత్తులుగా వుండేవి. ప్రత్తికీ, వస్త్రాలకూ నీలిమందు ముఖ్యమైన ఉప-ఉత్పత్తి. ఈ నీలిమందులో అధికభాగం గ్రామాల్లోనే ఉత్పత్తి అయ్యేది. 17వ శతాబ్దంలో పొగాకు మార్కెట్ ప్రధానమైన పంటగా వచ్చింది. నగదు (వాణిజ్య) పంటలపై ఆధారపడిన ఆర్థిక వ్యవస్థ వృద్ధిచెందడంతో గ్రామీణ హస్తకళలకూ, వ్యవసాయేతర ఉత్పత్తికి మరింత అవకాశం ఏర్పడింది. దేశం మొత్తంమీద పాదరక్షలు, తోలు సంచుల తయారీ బాగా వృద్ధిచెందింది. గ్రామాల్లో తయారయ్యే వస్తువుల్లో బంగారు, రాగి, కాంస్య లోహాలతో తయారుచేసే వస్తువులు, యుద్ధపరికరాలు, వ్యవసాయ ఉపకరణాలు, గృహోపకరణాలు మొదలైనవి ముఖ్యమైనవి.

భారతదేశంలో పరిశ్రమలు, భారీతరహా పరిశ్రమలు కూడా ఆ కాలంలో వృద్ధిచెందివున్నాయి. ఈ భారీ తరహా పరిశ్రమలే ద్రవ్య ఆర్థిక వ్యవస్థను సృష్టించాయి. భారీతరహా పరిశ్రమల్లో నూలు వస్త్రాల పరిశ్రమ చాలా ముఖ్యమైనది. దేశంలో ప్రతిచోటా వీటిని ఉత్పత్తిచేసేవారు. బెంగాల్, గుజరాత్, కోరమాండల్ ప్రాంతాల జౌళి వర్తకానికి పేరుపొందాయి. ఈ పరిశ్రమలకు సాధారణంగా మార్కెట్ ప్రధానమైనది. వీటికి ఎగుమతి సామర్థ్యం వుంటుంది. ఈ పరిశ్రమలకు అవసరమైన ముడిపదార్థాలను గ్రామ ప్రాంతాల నుండి ఈ పారిశ్రామిక పట్టణాలకు తీసుకువచ్చేవారు. ఈ పారిశ్రామిక పట్టణాల్లో ఆ ముడిపదార్థాలను ప్రత్యేకీకృత రకాలుగా ఉత్పత్తి చేసేవారు. ఆనాడు దాదాపు 160 రకాల వస్త్రాలుగా పేర్కొన్నారు. వీటిని యూరప్, ఆసియా దేశాల్లోని వివిధ ప్రాంతాలకు ఎగుమతి చేసేవారు. కోరమాండల్, బెంగాల్‌లలో ఉత్పత్తి అయ్యే లాంగ్‌క్లాత్, మస్లిన్‌లకు ఆసియా మార్కెట్‌లో విపరీతమైన గిరాకీ వుండేది.

ఇత్తడి, రాగి, వజ్రాల పరిశ్రమలు ఆనాడు అత్యంత ముఖ్యమైన పరిశ్రమలుగా వుండేవి. గోల్కొండలో అనుబంధమైవున్న వజ్రాల త్రవ్వకం ఆనాటి ప్రముఖ పరిశ్రమగా వుండేది. సింగగిమ్, ఖేత్రీ గనుల్లో ఇనుము, రాగి తవ్వకాలను చేపట్టడం ద్వారా జరిగింది. వస్తువుల ఉత్పత్తితోపాటు వ్యాపార కార్యకలాపాల్లో రాజులు, కులీనులు వ్యక్తిగతంగా ఆసక్తిచూపేవారు.

మొగల్ చక్రవర్తులు కార్ఖానాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. రాజధానిలోనే కాకుండా ప్రాంతీయ కేంద్రాలలోనూ, యితర ముఖ్యమైన పారిశ్రామిక పట్టణాలలోనూ ప్రభుత్వ యాజమాన్యంతో కార్ఖానాలు వుండేటట్లుగా చూశారు. ఈ కార్ఖానాలు సాధారణ ప్రభుత్వ అవసరాలను తీర్చే వస్తువులనే కాకుండా, వివిధ రకాలైన నాణ్యమైన వస్తువులను కూడా ఉత్పత్తిచేసేవారు. మానవశ్రమపై ఆధారపడిన పరిశ్రమల వల్ల పరిమితమైన ఉత్పత్తి వున్న ఆ రోజుల్లో మార్కెట్‌లలో సిద్ధంగా వస్తువులు కొనడం ద్వారా ప్రభుత్వ అవసరాలు తీరేవికావు. కాబట్టి తనకు కావల్సిన వస్తువులు ప్రభుత్వమే స్వయంగా తయారుచేసుకునేది. వాటికి అవసరమైన ముడిపదార్థాలు, పరికరాలు, ఉపకరణాలను ప్రభుత్వమే సమకూర్చేది. ఇక్కడి పనిచేసేవారు, కేవలం వేతనం పొందేవారుగా మాత్రమే వుండేవారు. శాలువలు, రాజుల వారి పరివారాల దుస్తులు, ఆభరణాలు, ఆయుధాలు, తుపాకులు మొదలైనవాటిని ఉత్పత్తిచేసేవారు.

ఇనుము, ఉక్కు, ఇత్తడి, వెండి, జింక్, మైకా మొదలైన లోహాలను ఉపయోగించే పరిశ్రమలు ఆనాడు

వుండేవి. నేడు ఢిల్లీలో వున్న ఇనుపస్థంభంతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లోని దేవాలయాల్లో కూడా ఇనుప దూలాలలతో నిర్మించిన కట్టడాలు వున్నాయి. మధుర, పూరీ, కోణార్క్ లాంటి వాటిలో కొన్ని కత్తులు, ఆయుధాల తయారీలోనూ, ఫిరంగులు, నావల నిర్మాణంలోనూ యీ లోహాలను ఉపయోగించే నైపుణ్యం కలిగివుండేవారు. కలింజర్, గ్వాలియర్, కుమాన్, సుఖల్‌మండి, బాన్‌మహల్, అజ్మీర్‌లోని యితర జిల్లాలలో ఇనుపరాతి గనుల తవ్వకం వుండేది. బెనారస్, సౌరాష్ట్ర, ఆగ్రా, పంజాబ్‌లోని లాహోర్, సియాల్‌కోట్ ప్రాంతాలలోనూ ఆయుధాల తయారీ పరిశ్రమలు వుండేవి.

వెండి, బంగారపు పరిశ్రమలు బనారస్, ఢిల్లీ, ఆగ్రా, బీదర్, అస్సాం తదితర ప్రాంతాల్లో వుండేవి. రాగి, ఇత్తడి పరిశ్రమలు, దేశమంతటా విస్తరించి వుండేవి. ఇత్తడి వస్తువులకు బనారస్ ప్రముఖమైనది కాగా, రాగి వస్తువులకు లక్నో, ఢిల్లీ ప్రసిద్ధిచెందాయి. రాగి నాణేల ముద్రణ కూడా వుండేది. రాగి గనులు ముఖ్యంగా బీహార్‌లోని సింగ్‌బామ్ జిల్లాలో లభించగా, రాజస్థాన్‌లోని కుమాన్ (Kumaon), బైరాట్, బైన్‌పూర్, సింఘాన్, ఉదయ్‌పూర్, బాబయ్‌లో లభించేవి.

5-13వ శతాబ్దాలలోని భారతదేశంలో 'గ్లాసు' పరిశ్రమ వుండేది. బహమనీ కాలంలో (435-1518)లలో గాజులు, వివిధ రంగులలో గాజుపాత్రలు తయారుచేసేవారు. కొల్హాపూర్, సవారా, షోలాపూర్, గోరక్‌పూర్, చైద్, అహ్మద్‌నగర్‌లలో యీ పరిశ్రమలుండేవి. మొగలుల కాలం నాటికి సీసాలు, హుక్కా పాత్రలు, ఆహార పాత్రలు, పూలతొట్లు, అద్దాలు, కళ్ళద్దాలు కూడా ఉత్పత్తి జరుగుతుండేది. ఈ పరిశ్రమలు ఆగ్రా, బీహార్, గుజరాత్, చిత్తూరు, పశ్చిమ గోదావరి, బళ్ళారి, బాలాఘాట్‌లలో వుండేవి.

పాలరాతి పలకలు, ఇటుకల పరిశ్రమలు లాహోర్, ముల్తాన్, సింద్ ప్రాంతాలలో కేంద్రీకరించి వుండేవి. 1430లో కట్టిన రంగీన్ మహల్, బీదర్‌లోని కట్టడాలు, 1630లో లాహోర్‌లోని కోటలు, 1647లోనిర్మించి జమ్మామసీదు, వీటికి ఉపయోగించిన రాళ్ళు, ఇటుకలు, పాలరాతి పలకలు యిప్పటికీ చెక్కుచెదరకుండా వున్నాయి.

నౌకా నిర్మాణ పరిశ్రమ మొగలుల కాలంలో అభివృద్ధిచెందింది. ఒక్క బెంగాల్‌లోనే 40 నుండి 50 వేల పడవలు వుండేవి. 3 నుండి 4 వందల వరకు సముద్రంలో (కంబే నుండి గోదా వరకు) గోవా నుండి దక్షిణానికి మరో 200 పడవలు తిరుగాడే నావలుండేవి. వెయ్యి టన్నులకు పైగా వుండే పడవలు వీటిలో వుండేవి.

1612లో రహిమి అనే నౌక 1500 టన్నుల బరువుండేది. యుద్ధ సమయాల్లో ఏనుగుల్ని సైతం యీ నావలలో రవాణాచేసేవారు. శ్రీనగర్, లాహూర్, ఆగ్రా, ముల్తాన్, వజీరాబాద్, అలహాబాద్, మచిలీపట్నం, పులికాట్, గోవా, బ్రోచ్ (Broach), ఢాకా, చిట్టగాంగ్ మొదలగు ప్రాంతాలలో పడవలు, నౌకలు, బళ్ళు తయారుచేసేవారు. బాలసోర్, గాలప్పీ నుండి మంచి కలపను సరఫరా చేసేవారు. మదసల్లమ్, నర్సాపూర్ నౌకల తయారీ, మరమ్మత్తుల కేంద్రాలుండేవి. యుద్ధనౌకలను కూడా తయారుచేసేవారు. భారతదేశంలో తయారయ్యే యీ నౌకలు బ్రిటన్‌కన్నా ఎంతో చౌకగా తయారుకావడమేగాక, ఎక్కువ మన్నిక కలిగివుండేవి. మొగలు కాలం నాటికి నౌకాసైన్యం కూడా తగినంతగాను వుండేది.

పేపర్ పరిశ్రమ, పాట్నా, ఢిల్లీ, రాజ్‌గిర్, అవధ్, అహమ్మదాబాద్, గయా, షహజాద్‌పూర్ (అలహాబాద్ దగ్గర), సియాల్‌కోట్ వద్ద యీ పేపరు పరిశ్రమలు వుండేవి. ఎంతో నాణ్యమైన కాగితం తయారీ వుండేది. లాహోర్, ఆగ్రాలో మొగలులు ఏర్పర్చిన కార్ఖానాల్లో యీ నాణ్యమైన కాగితపు ఉత్పత్తి జరుగుతుండేది. కాగజ్‌మహల్, కాగజ్‌పూర్ పేర్లతో పిలువబడే యీ పరిశ్రమల కేంద్రం పట్టణ శివార్లలో వుంటుండేది. కాగితపు వాడకంకు తగినన్ని పరిశ్రమలు అభివృద్ధి కాకపోవడంతో మొగల్ కాలం నాటికే పోర్చుగీస్ వారి నుండి కాగితాలను చైనా, యూరప్ నుండి దిగుమతి చేసుకునేవారు.

చర్మ పరిశ్రమలు - గుర్రపు జీనులు, కత్తుల ఒరలు, పాదరక్షలు, నీటిని భద్రపరిచే తోలు సంచులు మొదలైనవాటిని ఉత్పత్తిచేసేవారు. ఢిల్లీలోని కమల్‌బాగ్, బెంగాల్, సింధ్‌లలో యీ పరిశ్రమలు ప్రధానంగా వుండేవి. దేశీయ అవసరాలు పోను అరేబియా ప్రాంతా దేశాలకు ఎగుమతి చేసేవారు.

చక్కెర పరిశ్రమ - దేశమంతటా ఉత్పత్తి కేంద్రాలుండేవి. ముఖ్యంగా లాహోర్ నుండి ఆగ్రా వరకు, బెంగాల్, అజ్మీర్, మాల్వాలలోనూ, బీహార్‌లోని ఔరంగాబాద్‌లోనూ, పాట్నాలోనూ, బెరార్‌లోనూ చక్కెర

పరిశ్రమలు వుండేవి.

ఇవిగాక మట్టిపాత్రల పరిశ్రమ - 'అలంకరించిన కుండలు', మట్టిపాత్రలు, బొమ్మల తయారీ పరిశ్రమలు, బర్ధంపూర్, నెల్లూరు, కుంభకోణం, మధుర, జైపూర్, గ్వాలియర్, అయోధ్య, బనారస్, లక్నో, కాశ్మీర్ లాంటి ప్రాంతాల్లో వుండేవి. పిల్లల ఆటబొమ్మలు తయారీ మైసూరు, విజయనగరం ప్రాంతాల్లో వుండేది. సెంటు పరిశ్రమ, రాతి పరిశ్రమ (స్టోన్ పాలిషింగ్, కట్టింగ్) చెక్కల పరిశ్రమ, తివాచీ పరిశ్రమలు కూడా వుండేవి.

క్రీ.శ. 16వ శతాబ్దం నుండి 18వ శతాబ్దం వరకు భారతదేశం పత్తి, పట్టు, చక్కెర, జనుము, అద్దకం వస్తువులు, ఖనిజాలు, ఔషధాలు, నూనెలు మొదలైనవి పెద్దయెత్తున ఉత్పత్తి అయ్యేవి. వస్త్రాలు అత్యంత ముఖ్యమైన ఎగుమతి పరిశ్రమగా వుండేది. వస్త్రాలను బెంగాల్, గుజరాత్, కోరమాండల్ నుండి ఎగుమతి చేయగా, ఉన్ని వస్త్రాలను కాశ్మీర్ నుండి ఎగుమతిచేసేవారు.

భారతదేశం వర్తక, వాణిజ్యాలను జాతీయవర్తకం, అంతర్జాతీయ వర్తకం అని రెండు రకాలుగా వర్గీకరించవచ్చును.

ఆహారం, దుస్తులతోపాటు యితర అవసరాలను తీర్చుకోడానికి పట్టణ ప్రాంతాలు తమ చుట్టూ వున్న గ్రామాలపై ఎక్కువగా ఆధారపడేవి. ఈ అమ్మకాలు బాగా వ్యవస్థీకృతం చేయడమైంది. 'సంత'లో అన్ని రకాల వస్తువులను అక్కడ అమ్మకం పెట్టేవారు. ఈ సరుకులు గ్రామాల్లో ఉత్పత్తయిన మిగులును ప్రతిబింబించేది. జాతీయ వర్తకానికి సంబంధించి పట్టణ కేంద్రాలు ప్రధాన మార్కెట్లు ప్రాంతాలుగా వుండేవి. వర్తకానికి ముఖ్యమైన రెండు రకాల రవాణాల్లో నదీ రవాణా సాపేక్షికంగా చౌకగా వుండేది. బ్రహ్మపుత్ర, గంగా, గోదావరి, కావేరి బేసిన్‌లలో లోతట్టు జలరవాణా వ్యవస్థ వుండేది. సరుకులను ఒకచోటి నుండి మరోచోటికి తీసుకుపోవడానికి 300 నుండి 500 టన్నుల పెద్దపెద్ద బల్లకట్టులను ఉపయోగించేవారు.

రోడ్ల ద్వారా జరిపే ట్రాన్స్‌పోర్ట్ ఖర్చుతో కూడుకుని వుండి, నదుల ద్వారా జరిగే రవాణా దానికన్నా ధర తక్కువగా వుండేది. ఉదా.కి ఆగ్రా నుండి ముల్తాన్‌కు ఒక మణుగుకు రెండు రూ॥లు కాగా, ముల్తాన్ నుండి సింధ్ వరకుపడవపై ముప్పావలా వుండేది. నదులపై రవాణా ప్రధానంగా కాశ్మీర్, బెంగాల్, సింధ్, పంజాబ్‌లలో జరుగుతుండేది. అకగిర్ కాలంలో కాశ్మీర్‌లో 30 వేలకు పైగా పడవలుండేవి. సింధ్‌లో 430 వేలు వుండగా బెంగాల్‌లో 60 వేలకు మించి వుండడమేగాక పెద్ద నావలు కూడా వుండేవి. యమునా, గంగా, జీలం నదులపై యీ రవాణా సౌకర్యం వుండేది.

రోడ్డురవాణా వ్యయభరితమైనది. భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లోని వివిధ రకాల రవాణా సుంకాల వల్ల యీ రకం రవాణా వ్యయంతో కూడుకున్నది. బంజారాలు కూడా బిడారుల (కారవాన్) ద్వారా అధిక మొత్తంలో సరుకులను ఒక చోటి నుండి మరొక చోటికి తరలించేవారు.

దేశీయ వ్యాపారంలో ఆహార ధాన్యాలు, చక్కెర, ఉప్పు, వెన్న మొదలైన వస్తువులను బంజారాల ద్వారా వందలాది పశువులతో రవాణాచేసేవారు. ఈ కారవాన్స్ ఒక్కోసారి 40 వేల పశువులతో కూడా ప్రయాణాలు జరిపేవి. గ్రామీణ ప్రాంతాల్లోని ఉత్పత్తిలో మిగులు యీ విధంగా వ్యాపారస్తుల ద్వారా సేకరించబడి పరిపాలనా కేంద్రాలకు, పెద్ద నగరాలకు (లాహోర్, ఢిల్లీ లాంటి) సరఫరా చేసేవారు.

ముఖ్యంగా షేర్‌షా కాలంల మంచి రోడ్లు వేయడం జరిగింది. ఈ రోడ్లు దేశంలోని వివిధ ప్రాంతాలను అనుసంధానం చేశాయి. ఉదా.కు సోనార్‌గద్ (బెంగాల్) నుండి లాహోర్ వరకు వేసిన గ్రాండ్ ట్రంక్ రోడ్డు రోడ్డు వ్యాపార కార్యకలాపాలకు కేంద్రమైన ఆగ్రా మీదుగా పోతుండేది.

యూరోపియన్‌లు రాకముందునుంచే చరిత్రకందని కాలంలో నుండే దేశాలతో వర్తకం చేస్తుండేది. 7వ శతాబ్దం నుంచి భారతదేశ సముద్ర వర్తకం హిందూమహా సముద్రం మీద, ఎర్రసముద్రం మీదా ఆధిపత్యం సాధించిన అరబుగిల చేతుల్లోకి పోయింది. భారతీయ నూలు వస్త్రాలు, మలబారు సుగంధ ద్రవ్యాలు పాశ్చాత్య దేశాలను ఆకర్షించారు.

15వ శతాబ్దపు భౌగోళిక ఆవిష్కరణ జరగకముందు పాశ్చాత్య దేశాలతో భారతీయ వర్తకం

భూమార్గం ద్వారానే జరిగేది. ఆ విధంగా లాహోర్, ముల్తాన్‌లు రవాణా కేంద్రాలుగా రూపొందాయి. పోర్చుగీసువారు రాకముందు భారతదేశం కూడా తన విశాలమైన తీరప్రాంతాన్ని ఉపయోగించుకుంది. ఉదా.కు బెంగాల్‌కు కోరమాండల్‌తో చురుకైన సముద్రవర్తకం వుండేది. అలాగే పెరూ, మలక్కా వంటి సుదూర ప్రాంత వర్తకం కూడా వుండేది. నూలువస్త్రాలు, పట్టు, ఆయుధాలు, ఆహార ధాన్యాలు, నూనెగింజలు, జొన్నలు, బియ్యం, నీలిమందు, గంధపుచెక్కలు, పెర్‌ఫ్యూమ్స్, కర్పూరము, లవంగాలు, కొబగిరి, జంతుచర్మాలు, ముఖ్యంగా చిరుతపులి, ఖడ్గమృగం (కొమ్ములు), మిరియం, అల్లం, నల్లమందు, వజ్రాలు, చక్కెర మొదలైనవి ఎగుమతి సరుకులు కాగా, బంగారం, కర్పూరం, పారిస్సిలిన్ మొదలైనవి ముఖ్యమైన దిగుమతి సరుకులు. అకగిర్, జహంగీర్‌లు భారతదేశ సముద్ర వర్తకాన్ని వృద్ధిచేయడానికి తగిన శ్రద్ధ తీసుకున్నారు. పరపతి విధానం వల్ల కూడా వర్తకం అభివృద్ధి చెందింది. ఈ పరపతి విధానం షరాఫ్ (Sheroffs)లనే వృత్తిపరమైన వడ్డీవ్యాపారులు నిర్వహించే హుండీల (Hundis) (నిర్ణీత స్థలంలో, నిర్ణీత గడువు తరువాత చూసిన వెంటనే మొత్తాన్ని చెల్లి,చడానికి గల లిఖితాదేశం లేదా వాగ్దానం) మీద ఆధారపడింది.

జీవ, సుమిత్రా, మలయా, పెగు (లోయర్ బర్మా) లాంటి తూర్పు ప్రాంత దేశాలకు - హాలెండ్, జర్మనీ లాంటి యూరోపియన్ దేశాలకూ, టర్కీ, సిరియా, తార్తార్, పర్షియా, ఇథియోపియా వంటి పశ్చిమ ఆసియా దేశాలకూ, నూలు వస్త్రాల ఎగుమతి జరుగుతుండేది. పర్షియా, కాబూల్, ఫ్రాన్స్ లాంటి దేశాలకు చక్కెరను ఎగుమతి చేసేవారు.

1590-'99 లలో పశ్చిమ దేశాలకు 25 నుండి 30 వేల టన్నులు, తూర్పు దేశాలకు 27 వేల టన్నులు, మొత్తంగా 60 వేల టన్నుల సరుకులను భారతదేశం నుండి ఎగుమతి చేసేవారు. ఇలా 17-18 శతాబ్దాలలో ఒక రకంగా భారతదేశం ప్రపంచ దేశాలకు 'పారిశ్రామిక కార్ఖానా' (Industrial Workshop) లాగా వుండేది. భౌగోళికంగా కూడా యిక్కడి పరిసరాలు ఉత్పత్తికి దోహదంచేసే వాతావరణంలో విస్తారమైన ఖనిజసంపదకు నిలయంగా వుండేది వ్యాపారం. పరిశ్రమలే కాకుండా బ్యాంకింగ్, ఎక్స్చేంజీలు కూడా వుండేవి.

మొగలుల కాలంలో భారతదేశంలోని పట్టణ కేంద్రాలను స్థూలంగా నాలుగు రకాలుగా విభజించవచ్చు.

1. ఆగ్రా, ఢిల్లీ, హైద్రాబాద్ వంటి పరిపాలనా కేంద్రాలు.
2. మధుర, వారణాసి, తంజావూరు లాంటి యాత్రాకేంద్రాలు.
3. సూరత్, మచిలీపట్నం, సోనార్‌గావ్ వంటి వాణిజ్య కేంద్రాలు.
4. బ్రోచ్, బయానా వంటి ఉత్పత్తి కేంద్రాలు.

వీటిలో మిగిలిన కార్యకలాపాలు కూడా వుండేవి. ఉదా.కు, ఆగ్రాపట్టణం కేవలం పాలనాపరమైన కేంద్రంగా వుండేది. ఈ ప్రధాన శ్రేణులలోతోపాటు 'కసాగి' (Qasbahs), సరయా (Sarai)ల వంటి చిన్న పట్టణాలు, నివాస స్థలాలు కూడా వుండేవి. ఇవి స్థానిక వినియోగం కోసం స్థానిక మార్కెట్లుగా వ్యవహరించేవి.

పత్తి ఉత్పత్తికి మార్కెటింగ్ స్థలాలకు సంబంధించిన ప్రధాన కేంద్రాలు దేశం మొత్తంమీద విస్తరించి ప్రధాన మహానగరాలు (Metropolis)గా రూపొందాయి. బెంగాల్‌లో ఢక్కా, ముర్షిదాబాద్, గుజరాత్‌లో సూరత్, అహమ్మదాబాద్, బ్రోచ్; మహారాష్ట్రలో బర్హంపూర్; ఉత్తరప్రదేశ్‌లో లక్నో, ఆగ్రా; పంజాబ్‌లో ముల్తాన్; కోరమాండల్‌లో మచిలీపట్నం, శ్రీకాకుళం, మద్రాసు, కోయంబత్తూరు, మధురై ప్రముఖ జౌళి పరిశ్రమ కేంద్రాలుగా రూపొందాయి.

## వ్యవసాయరంగం

క్రీ.శ. 16, 17, 18వ శతాబ్దాల్లోని భారతదేశ ఆర్థిక వ్యవస్థ వ్యవసాయ ప్రధానమైన గ్రామాలపైన ఆధారపడిన ఆర్థిక వ్యవస్థ. వ్యవసాయ వస్తువుల్లో పత్తి, నీలి మొదలైన పంట వాణిజ్య పంటలను అనేక గ్రామాలలో పండిస్తున్నప్పటికీ ఆహారధాన్యాల వంటి వినియోగ పంటలే ప్రాబల్యం వహించాయి.

మొగలుల కాలంలో 'ఖుద్-కాష్త్'గా పేరొందిన యీ వ్యవసాయదారులు బాగా గుర్తింపు పొందిన వారసత్వపు హక్కులతోనూ, విధులతోనూ గ్రామీణ సమాజంలో ఒక ప్రత్యేక వర్గంగా రూపొందారు.

గ్రామాన్ని లేదా ఒక ప్రాంతంలోని గ్రామ సముదాయాన్ని శాసించే యీ 'ఖుద్-కాష్త్' వర్గం తరచూ ఒకే కులానికి లేదా వంశానికి చెంది వుండేది. ఉదా. వాయువ్య భారతదేశంలో జాట్ కులస్తులు పశ్చిమ భారతదేశంలోని మరాఠాలు.

సామాజిక హోదా, హక్కులు, ఆర్థిక పరిస్థితుల ప్రాతిపదిక మీద రైతులను స్థూలంగా మూడు వర్గాలుగా విభజించవచ్చును.

మొదటి వర్గంలో 'ఖుద్-కాష్త్' రైతులు లేదా సొంత గ్రామాల్లో సొంత భూములమీద, పరికరాల మీద ఆధారపడి జీవించే రైతులు వస్తారు. ఈ రైతు సొంత శ్రమను ఉపయోగించేవాడు. సొంత పరికరాలు సమకూర్చుకునే వాడు. తన భూమి విషయంలో యితనికి పూర్తి వంశపారంపర్య హక్కులుండేవి. దాన్ని అతడు అమ్ముకునేవాడు లేదా బదిలీచేసేవాడు. భూమిశిస్తు చెల్లించేంతకాలమూ, అతనిని భూమి నుండి వేరుచేయడానికి లేదు. సొంత మడక (Plough)లూ, కుటుంబశ్రమా ఉపయోగించడం 'ఖుద్-కాష్త్' ముఖ్య లక్షణం. పంటి విత్తేటపుడు, కోసేటపుడు మాత్రం కూలీలను వినియోగించేవారు. గ్రామంలోని 'ఖుర్-కష్త్' హోదానూ, వనరులనూ అతనికున్న plough సంఖ్యతో నిర్ధారించేవారు. ఈ రైతులు ప్రభుత్వంపట్ల రెండు బాధ్యతలు నిర్వహించాలి. 1. శిస్తు క్రమబద్ధంగా చెల్లించడం; 2. తమ భూములను క్రమం తప్పకుండా సాగుచేయడం, విస్తరించి వృద్ధిచేయడం, సాగుకు తిరస్కరించిన వారి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని మరొకరికి అప్పగిస్తుంది. గణనీయ స్థాయిలో భూములున్న యీ రైతులు భూమిలేని రైతులకు కౌలుకు కూడా యిచ్చేవారు. కౌలుదారుల నుంచి 'మాలికానా' (Malikana)గా పంటలూ కొంతభాగం తీసుకునే హక్కు కూడా వుండేది. ఈ వర్గం రైతులు సామాజికంగా, ఆర్థికంగానూ యితర రెండు వర్గాలకంటే ఉన్నత స్థాయిలో వుండేవారు.

రెండవ వర్గంలో 'పాహీలు' (Pahis) అంటే, ప్రాథమికంగా బయటివారైవుండి గ్రామంలోని కౌలు భూములను సాగుచేసే రైతులు వస్తారు. వీరు ప్రక్క గ్రామాల్లో వుంటూగానీ, అదే గ్రామంలో వుంటూగానీ కౌలుభూములు సాగుచేస్తారు. ఇందులో నివాస సంబంధంలేని పాహీలు, నివాససంబంధంగల పాహీలు వుండేవారు. ఈ రెండవవారు గ్రామంలో యిల్లుకట్టుకుని భూములను కౌలుకు తీసుకునేవారు. క్రమంగా వీరు యితర అవసరాలను సమకూర్చుకోగల్గితే క్రమంగా ఖుద్ కాష్తలలో చేరిపోయేవారు. అయితే చాలా సందరాగిలలో యితర ప్రాంతాలలో తమకు లభిస్తున్న ఆర్థిక కారణాల వలన పాహీలు వలసపోయేవారు.

మూడవ వర్గంలోకి 'ముజరియమ్' అదే గ్రామానికి చెందినవారైనప్పటికీ సొంత భూములు లేదా పరికరాలు లేకపోవడం వల్ల వాటి సరఫరా కోసం 'ఖుద్-కాష్త్' వర్గంమీదే ఎక్కువ ఆధారపడే రైతులు. ఇందులో యిష్టాపూర్వకమైన కౌలుదారుల వర్గం, వంశపారంపర్యంగా కౌలుదారుహక్కులున్నా వర్గం, యిందులో మొదటివారు సంపన్నుల, 'ఖుద్-కాష్త్'ల భూములను సాగుచేసి, యజమానులకు మాలికానా లేదా కౌలుతో పాటు ఉత్పత్తి వ్యయాన్ని కూడా చెల్లించి, మిగిలిన దాన్ని తమకోసం ఉంచుకునేవారు. వీరిని పాలికాపులు (Share cropers)గా వినియోగించుకునేవారు. భూ యజమానులకు యిష్టమున్నంతకాలమే వీరు కొనసాగేవారు. వీరికి దాదాపు 30 శాతం పంట వాటాగా లభించేది. ఇది రైతుల్లోని ఆర్థిక వ్యత్యాసాలను తెలియపరుస్తుంది. గ్రామ సమాజంలో వీరికి ఎలాంటి అధికారం వుండేది కాదు.

జమీందారీ వర్గం, సామాజిక హోదా, ఆర్థిక, సైనిక పరమైన అధికారం కారణంగా చాలా బలవత్తరమైన వర్గం. ఇందులో మూడు శ్రేణులుగా విభజించవచ్చు.

**1. స్వయంపాలిత జమీందారులు :** వీరు తమ భూభాగాలకు వంశపారంపర్యమైన పాలకులు. వీరు ఆర్థికంగా, సైనికపరంగానూ బలవత్తరమైన వర్గం. వీరు మొగల్ సామ్రాజ్యసేనలో చేరి మునసబులూ, జాగీర్‌లు పొందినవారిగానూ, అది లేకపోయినప్పటికీ సైనికసేవ అందించే బాధ్యత కలవారుగానూ, కప్పాలు చెల్లించేవారిగానూ యీ వర్గంలో వుండేవారు.

2. మధ్యస్థ జమీందారులకు వ్యక్తిగత భూములమీద యాజమాన్యపు హక్కులుండేవి. అయితే యీ హక్కులు జమీందారీ హక్కులు మాత్రమే. అంటే విస్తృత ప్రాంతంలో ప్రభుత్వం తరపున రైతుల నుండి శిస్తు వసూలుచేసే వంశపారంపర్య హక్కులు మాత్రమే వుండేవి. ప్రభుత్వానికి వారు చేసే యీ సేవకుగాను మిగులు ఉత్పత్తిలో కొంతభాగం వినియోగించుకునే హక్కు వారికుండేది.

3. ప్రాథమిక జమీందారులకు వ్యక్తిగత భూములపైన యాజమాన్యపు హక్కులుండేవి. అయితే ప్రభుత్వం తరఫున శిస్తు వసూలుచేసే విధానం మాత్రం వంశపారంపర్యం కాదు. 'మాలికానా' లేదా మిగులు ఉత్పత్తిలో కొంత సాంప్రదాయపరమైన పొందే హక్కు మాత్రమే వుంటుంది. అంతేగాని వంశపారంపర్యంగా విధి నిర్వహించినందుకు ఆ జమీందారు పొందే మిగులు ఉత్పత్తిలో 'నాన్కర్' (Nankar) లేదా అదనపు వాటా వీరికుండదు.

ఈ విధంగా మధ్యస్థ, ప్రాథమిక జమీందారులకు తమ అధికార పరిధిలోని రైతులందరి మీదా ప్రత్యేక హక్కులుండేవి.

వారి భూములను రక్షించుకోడానికి వారికి ప్రత్యేక సైన్యం వుండేది.

సాధారణ జమీందారులు పూర్తిగా కేంద్ర ప్రభుత్వానికి అధీనులై వుండేవారు. స్వయంపాలిత జమీందారులు మాత్రం తమ అంతర్గత వ్యవహారాలకు సంబంధించినంతవరకూ స్వయం పాలకులుగా వుండేవారు.

భారతదేశంలోని జమీందారులు ఖచ్చితంగా యూరప్‌లోని భూస్వామ్య ప్రభువుల వంటివారుకాదు. యూరప్‌లోని భూస్వామ్య ప్రభువులకు భూమి మీద యాజమాన్యపు హక్కులుండగా, భారతదేశంలోని జమీందారులకు అలాంటి హక్కులు లేవు. రైతు చేసిన మిగులు ఉత్పత్తిలో వాటా మాత్రమే వుంటుంది.

చారిత్రికంగా జమీందారీ హక్కులనేవి నైతిక విజయం, వలసరాజ్య స్థాపన లేదా గ్రామాల ఏర్పాటు వలన ఏర్పడతాయి.

శాంతిభద్రతలను పరిరక్షించడం, ప్రభుత్వానికి సైనికపరమైన సేవలందించడం, కొన్ని సందార్భాలలో రెవిన్యూ రికార్డులు నిర్వహించడం, బంజరు భూములను సాగులోనికి తేవడానికీ, వాణిజ్య పంటలను పండించడానికి రైతులను ప్రోత్సహించడం, నీటిపారుదల సౌకర్యాలను సక్రమమైన రీతిలో వుంచడం, రైతులకు వ్యవసాయ రుణాలు అందించడం, జమీందారులు నిర్వహించవలసి వుంటుంది.

ఈ జమీందారులెప్పుడూ సామ్రాజ్యాధికారం పట్ల సంపూర్ణ విశ్వాసం ప్రదర్శించేవారు కాదు. ప్రభుత్వం జమీందార్లను అదుపులో పెట్టగలిగేంత పటిష్టవంతంగా ఉన్నంతకాలం మాత్రం వారు సామ్రాజ్యాధికారాన్ని తిరస్కరించేవారు.

మరొకవైపు సామ్రాజ్యాధికారాన్ని పటిష్టం చేయడానికి ప్రయత్నిస్తూనే, మరొకవైపు సమయం చిక్కినప్పుడల్లా దాన్ని బలహీనం చేయడానికి ప్రయత్నించేవారు.

మిగులు ఉత్పత్తిలో ప్రధానమైన వాటా ఎవరు వుంచుకోవాలనేది జమీందార్లకు, సామ్రాజ్యాధికారానికి మధ్య వుండే సంఘర్షణలకు కారణం కాగా, హోదాలు పెంచుకోవాలనే క్రమంలో జమీందార్ల మధ్య సంఘర్షణలు కారణమయ్యాయి.

సామ్రాజ్యాధికారం ఎక్కువ శిస్తులు వసూలు చేయడానికి సిద్ధపడినపుడు రైతులతో కలిసి జమీందార్లు తిరుగుబాటుకు, ప్రతిఘటనకు ప్రయత్నించేవారు. ప్రయోజనాలు ఏకీభవించనిచోట జమీందారులు, జాగీర్దారులు కలిసి రైతులను దోచుకునేవారు.

## ''పారిశ్రామిక విప్లవం''

ఈస్ట్ ఇండియా కంపెనీ భారతదేశ వర్తకంలో మొదటి ఉద్దేశం భారతదేశపు వస్తువులపై, పంటలపై, గుత్త వ్యాపారం చేసి లాభం సంపాదించుకోవాలనేది. భారత దేశంలో పండే వస్తువుల సరఫరాను తాము గుత్తకు తీసుకోవాలనేది వారి ఆశయం. ఆ వస్తువులకు యూరప్‌లోనూ, ఇంగ్లాండులోనూ మార్కెట్ వుంది. (మషాల వస్తువులు, నూలు, పట్టుబట్టలు వగైరా).

ఇలా భారతదేశంలోని వస్తువులు సంపాదించేందుకు, వ్యాపారరీత్యా భారతదేశానికి కూడా బదులు ఏదైనా తీసుకెళ్ళాలి అనే సమస్య ప్రారంభం నుండీ కంపెనీని పీడిస్తూనే వుంది. 17వ శతాబ్ది ప్రారంభంలో ఇంగ్లాండున్న స్థితిలో భారతదేశంలో తయారయ్యే వస్తువులకన్నా ఉత్తమమైనవేవీ సరఫరా చేయడానికి లేవు.

అప్పటికి ముఖ్యమైన పరిశ్రమ ఉన్ని పరిశ్రమ ఒక్కటే. ఆ ఉన్ని వస్తువులేవీ భారతదేశానికి పనికారావు. కాబట్టి భారతదేశ వస్తువులను కొనడానికి బంగారు, వెండి తీసుకుని పోవలసివచ్చింది. వెండి, బంగారమే దేశానికున్న నిజమైన ధనమనీ, ఆ ధనం కావలసినంత రావాలని కోరుకునేవారికి భారతదేశంలో వర్తకం దురోగింగానే కనిపించింది. దీనికి పరిష్కారంగా వారు అనుసరించిన పద్ధతి ఏమంటే, ఆఫ్రికా, అమెరికా వలస దేశాల్లో బానిసలను అమ్మగా వచ్చిన వెండి, భారతదేశంలో వర్తకానికి ఉపయోగించేవారు. భారతదేశ వస్తువులను చౌకగానూ, అసలు ఏమీ ప్రతిఫలం యివ్వకుండానో సంపాదించాలనే ఉపాయాలు వెతికారు. 'కొలబద్ద స్థానంలో కత్తినుపయోగించారు'. నేత సరుకులకు నాలుగవ వంతు మాత్రమే వెల యివ్వడం, యిచ్చిన డబుగి వారు నిరాకరిస్తే వారిని కొరడాలతో కొట్టడం, వస్తువులను బలవంతంగా లాక్కోవడం లాంటివి చేశారు.

1760లలో భారతదేశానికి ఒక ఔన్సు బంగారం కూడా పంపకండా, మూడు సంవత్సరాలు వ్యాపారం నడిపారంటే యీ దోపిడీ (వర్తకం) తీవ్రతను అర్థంచేసుకోవచ్చును.

భారతదేశంలో జరిగిన దోపిడీ పునాదిపైనే 18వ శతాబ్ది ఉత్తరార్ధంలో ఆధునిక ఇంగ్లాండు నిర్మితమైంది. 18వ శతాబ్ది మధ్యభాగంలో ఇంగ్లాండు అప్పటికింకా ముఖ్యంగా వ్యవసాయిక దేశంగానే వుంధి.

1757లో ప్లాసీయుద్ధం జరిగింది. తర్వాత భారతదేశం నుండి ధనప్రవాహం ఎడతెగకుండా ఇంగ్లాండుకు ప్రవహించింది. వెంటనే అనేక యంత్రాలు కనిపెట్టడం కేవలం శాస్త్రజ్ఞుల మేధోశక్తి మాత్రమే కారణం కాదు. ఎక్కువ ఖర్చయ్యే యంత్రాలను, పద్ధతులను అవలంభించాలంటే విశాలమైన పెట్టుబడి కావాలి. చేతిలో తగినంత పెట్టుబడి, పెద్ద మార్కెట్‌కు దారి వుంటే తప్ప యీ పరిశోధనలకు పూనుకోలేదు. అందుకని వలస దేశాలలో కొల్లగొట్టిన డబుగివల్లా, మెక్సికో, దక్షిణ అమెరికాల్లోని వెండి వల్లా, బానిస వ్యాపారం వల్లా, భారతదేశాన్ని దోచుకోవడం వలనా పెట్టుబడిని సమీకరించుకోగలిగారు. ప్రపంచం పుట్టినప్పటినుండి ఏ పెట్టుబడి కూడా, భారతదేశ దోపిడీవల్ల వచ్చినంత లాభాన్ని ఎక్కడా సంపాదించి వుండరు. దాదాపు 50 ఏళ్ళు బ్రిటన్ పోటీ లేకుండా నిలువగలిగింది. 1694 నుండి ప్లాసీయుద్ధం 1757 వరకు దోపిడీ ఒక మేరకు జరిగితే, 1760-1815ల మధ్య అతి వేగంగా అఖండంగా సాగింది. దీని ఫలితంగా పారిశ్రామిక విప్లవానికి అన్ని వనరులు కలిగివున్న భారతదేశంలో పారిశ్రామిక విప్లవం రాకుండా ఆ విప్లవం ఇంగ్లాండులో వచ్చింది. ప్లాసీయుద్ధం అయిన వెంటనే బెంగాలులో కొల్లగొట్టిన డబుగి ఇంగ్లాండుకు ప్రవహించింది. నిజానికి 1760కి ముందు లాంక్‌షైర్‌లోని బట్టలనేతకు ఉపయోగించే యంత్రాలు భారతదేశంలో ఉపయోగిస్తున్నట్టి చిన్నచిన్న యంత్రాలే. 1764లో హార్ గ్రీన్ జెన్నీ స్పిన్నింగ్ జెన్నీని కనిపెట్టాడు. 1768లో వాట్స్ ఆవిరియంత్రాన్ని తయారుచేశాడు. 1760లో పొగబండి (Flying shattle) వచ్చింది.

భారతదేశపు దోపిడీలో సాధించబడిన పారిశ్రామిక విప్లవం ఇంగ్లాండులో రాగానే తండోపతండాలుగా తయారవుతున్న యంత్ర వస్తువులకు తగిన వస్తువులు చూడవలసిన నూతన కర్తవ్యం అవసరమైంది. వర్తక పెట్టుబడిదారీ విధాన సూత్రాల నుండి స్వేచ్ఛా వ్యాపార (పారిశ్రామిక) పెట్టుబడిదారీ విధాన సూత్రాలను అనుసరించవలసిన అవసరం ఏర్పడింది. నిజానికి 1720కల్లా భారతదేశం నుండి పట్టువస్త్రాలు, అద్దకంవేసిన కాలికోలు (చీటిగుడ్డలు) ఇంగ్లాండు రాకుండా నిషేధించేట్లు చేశారు. భారతదేశంలో తయారైన బట్టల రకాలన్నిటిమీదా విపరీతమైన సుంకాలు వేస్తూ క్రమంగా పెంచుతూ వచ్చారు. ప్రపంచానికంతకూ బట్టలు ఎగుమతి చేస్తూ వచ్చిన భారతదేశాన్ని బట్టలు దిగుమతి చేసుకునే దేశంగా మార్చివేశారు.

భారతదేశం నుండి దిగుమతి అయ్యే బట్టలపై బ్రిటన్‌లో 78% సుంకం వేసేవారు. ఈ నిషేధ సుంకాలు లేకపోతే బ్రిటిష్ పరిశ్రమ ఆ తొలిరోజుల్లో అభివృద్ధిచెంది వుండేది కాదు. పైస్లే, మాంచెస్టర్‌లలోని మిల్లులు ప్రారంభంలోనే ఆగిపోయి వుండేవి. భారతదేశంలోని పరిశ్రమలను నాశనం చేయడం ద్వారానే మిల్లులు నిర్మింపబడినాయి. 1814లో భారతదేశం నుండి బ్రిటన్ వెళ్ళే బట్టలు 3,06,000 ముక్కల నుండి 1844కు 63 వేల ముక్కలకు దిగిపోయాయి. 1814లో బ్రిటన్ బట్టలు భారతదేశానికి 10 లక్షల గజాల కంటే తక్కువ వుండగా, 1835 నాటికి అది 3 కోట్ల 10 లక్షల గజాలకు పెరిగింది.

యంత్రాలతో తయారైన గుడ్డలు నేసేవారిని నాశనంచేస్తే, మిల్లు నూలు వడికేవారిని పాడుచేసింది.

లండన్‌లోని సమానమైన వైశాల్యం, జనాభా, ధనం, సంపత్తి కలిగి దేశీయ పరిశ్రమలు సాగుతుండిన డక్కా, ముర్షిదాబాద్‌లు దీనితో విధ్వంసం అయ్యాయి.

యూరపు నుండి ఎనామిల్, అల్యూమినియం పాత్రలు రావడం వలన దేశవాళీ కంచు, రాగి పాత్రలు తరిగిపోయి లోహ పరిశ్రమ దెబగితిని లోహకారుల సంఖ్య తగ్గిపోయింది. అలాగే దిగుమతి అయ్యే ఉక్కు వస్తువుల వలన దేశీయమైన ఇనుప పోత పరిశ్రమ దెబగితినపోయింది.

పాత పారిశ్రామిక పట్టణాలు, కేంద్రాలు, శిథిలమై, అందలి జనాభా పల్లెల నిండా కిక్కిరిసిపోవడంతో, వ్యవసాయానికి, గృహ పరిశ్రమలకు వున్న ఐక్యత దెబగితినపోయింది. వృత్తులు నశించిపోయిన చేతిపనివారు, వడికేవారు, కుమ్మరులు, కమ్మరులు, చర్మవస్తువులుచేసేవారు, వెండి బంగారం పనిచేసేవారు పట్టణాల్లోనూ పల్లెలలోనూ కూడా వ్యవసాయంమీదే ఆధారపడ్డారు. ఇలాగ, వ్యవసాయ పారిశ్రామిక సంయుక్త దేశంగా వుండిన భారతదేశం, బ్రిష్ పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానానికి వ్యవసాయిక వలస దేశంగా మార్చివేయబడింది.

భారతదేశం నుండి ఆహారధాన్యాల ఎగుమతి పెరగడం 1849లో 8 లక్షల, 58 వేల పౌన్లు వుండగా, 1877లో 99 లక్షల పౌన్లకు పెరగడంతో దేశీయంగా ఆహారధాన్యాల కొరత ఏర్పడింది. క్షామం ఫలితంగా 1850-1900 కాలంలో సుమారు రెండు కోట్ల మంది ప్రజలు యీ క్షామం వలన చనిపోయారు.

## భూస్వామ్య విధానం - స్వయంపోషక గ్రామాలు

క్రీ.శ. 3వ శతాబ్దం తరువాత మౌర్య సామ్రాజ్యం పతనంకావడంతో వర్తకగిల్డులు, చేతివృత్తుల గిల్డులు క్షీణించడంతో ద్రవ్య చలామణి కుంచించుకుపోయి చేతివృత్తులవారు గ్రామాలలో స్థిరపడడం, స్వయం సంపూర్ణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందడం జరిగింది. ఆక్రమంలో భూస్వామ్య వ్యవస్థ రూపొందింది. మొదటి దశను (క్రీ.శ. 3వ శతాబ్ది నుండి 8వ శతాబ్దం వరకు) 'పై నుంచి భూస్వామ్యం' అనీ, రెండవ దశను (ఇది క్రీ.శ. 9వ శతాబ్దం నుండి ప్రారంభమవుతుంది) క్రిందినుండి భూస్వామ్యమని పిలువవచ్చు. వీటినే మొదటి దశను సామంత స్వామ్యం అనీ, రెండవ దశను గ్రామీణ భూస్వామ్యమని అనవచ్చు. 'పై నుంచి భూస్వామ్యం' లేదా 'సామంత స్వామ్యం' - రాజు లేదా చక్రవర్తి, అతని కింద కొందరు సామంతులూ తయారయ్యారు. సామంతులు చక్రవర్తికి కప్పం కడుతూ తమ ప్రాంతాలను తాము యధేచ్ఛగా పాలించేవారు. ఈ సామంతులు అచ్చంగా రాజుకింద రాజులే కానక్కరలేదు. గిరిజన తెగ నాయకులు కూడా కావచ్చు. 'క్రింది నుండి భూస్వామ్యం' లలేదా 'గ్రామీణ భూస్వామ్యం' అనేది ఆ తరువాత దశ. దీనిలో ప్రభుత్వానికీ, ప్రజలకూ మధ్య గ్రామం పరిధిలో ఓ భూస్వామ్యవర్గం తలెత్తింది. ఈ వర్గం స్థానిక ప్రజలపై సాయుధంగా పెత్తనం చెలాయించింది. రాజుకు సైనిక సేవలు అందించడంద్వారా రాజ్యాధికారంలో పాలుపంచుకుంది. ఈ వర్గానికి రాజుకి మధ్య మరెవరి ప్రమేయం లేదు. చిన్నచిన్న వుద్యోగుల ద్వారా పన్నువసూళ్లు జరిగేవి. ఈ ఆదాయంలో ఓ భాగం భూస్వామ్య వర్గానికిపోయేది.

మొదటి సామంత భూస్వామ్యం దశలో నేరుగా రాజోద్యోగులే పన్నులు వసూలు చేసేవారు. ఆహారసేకరణ కాలంలో సహగత వ్యవస్థల అవశేషాలు అప్పటికింకా బాగానే వుండేవి. సామంత భూస్వామ్యం చివర్లో గ్రామీణ సంఘాలు బాగా పెరిగాయి. సమాజంలో మిగులును తమ చేతుల్లో కేంద్రీకరించుకని, వాణిజ్యాభివృద్ధికి సరఫరాదారులుగా, మార్కెట్టుగా పనిచేసే భూస్వామ్యవర్గం తయారైంది. ఫలితంగా వ్యాపారుల సంఖ్య, వ్యాపారమూ పెరిగాయి.

'సామంత భూస్వామ్యం' - ఒక ఉదా॥ హర్షుడు పట్టువిడువకుండా ముప్పయ్యేళ్లు యుద్ధాలు చేశాడు. హర్షుని సేనావాహిని బాగా పెరిగింది. 7వ శతాబ్దం మొదటి రోజుల్లో అయితే ఏ సామ్రాజ్యమూ ఇంటికి సైన్యాన్ని పోషించగలిగేది కాదు. హర్షుడు ప్రయాగవద్ద ఒక స్థలంలో ఐదేళ్ల కొకసారి భారీగా దానాలు చేసేవాడు. ఈ దానధర్మాల ''తరువాత వివిధ దేశాల రాజులు బట్టలు, మణి మాణిక్యాలు సమర్పించి చక్రవర్తి కోశాగారాన్ని పూరించేవారు''. అంటే ఐదేళ్లకోసారి దానధర్మాలతోపాటే కప్పాలు

చెల్లగట్టుకోవడమూ వుండేది. ఇది ''సామంత భూస్వామ్యం''లో విడదీయరాని లక్షణం. రాజుగారి సేనలు సొంత రాజ్యంలో నడుస్తున్నప్పుడు ఎంతో వినాశనాన్ని కలిగించేవి. గ్రామీణ ప్రాంతంలో పెద్ద మిడుదల దండు వచ్చి పడినట్లయ్యేది.

భూస్వామ్య విధానం బలపడేకొద్దీ పాలకుల, ప్రజల స్వభావంలో కూడా మార్పు వచ్చింది. ఆ తరువాత, గ్రామీణ భూస్వామ్యం బలపడడంతో చిన్న వ్యాపారులపై పలు నిబంధనలు పన్నులభారం పడ్డాయి. గ్రామీణ స్వయం - పరిమిత ఆర్థికం విస్తరించడం వల్లనే నాణేలతో ప్రమేయంలేని వస్తుమార్పిడి పద్ధతులు పెరిగాయి.

### *'గ్రామీణ భూస్వామ్యం'లో*

క్రీ.శ. 9వ శతాబ్దం నుండి సామంత స్వామ్యం గర్భంలో నుండే ''గ్రామీణ భూస్వామ్యం'' అనే రెండవ దశ పుట్టుకొచ్చింది. ఇప్పుడు పైనున్న రాజులకూ, సామంతులకూ, క్రిందనున్న గ్రామీణ కుటుంబీకులకూ మధ్య ఒక భూస్వామ్యవర్గం ఏర్పడింది. బ్రాహ్మణులకు ఇచ్చిన భూదానాలలోనే ఈ గ్రామీణ భూస్వామ్య వర్గం ఆవిర్భావానికి నాందివుంది. అయితే బ్రాహ్మణులలాగా కాక ఈ కొత్త భూస్వాములలు ఆయుధధారుల. రాజుకు చెందే పన్నును తాము చేజిక్కించుకోవడమే కాక, శాంతిభద్రతల సంరక్షణ, శిస్తువసూలు, అమ్మకపు సరుకుల ఉత్పత్తి, చెరువుల తదితర నీటివనరుల నిర్వహణ, వీళ్ల బాధ్యతలయ్యాయి. గ్రామసభ స్వయం ప్రతిపత్తి నశించింది. ముస్లిం రాజుల పరిపాలనలో పన్నువసూలు కోసం ఈ భూస్వామ్య వర్గాన్ని ప్రధానంగా వాడుకున్నారు. వీళ్లు వసూలుచేసిన పన్నులో కొంత భాగం తాముంచుకుని, రాజుకు అవసరమయినప్పుడు యుద్ధానికి వెళ్లే సైనికులను పోషించారు. అప్పటినుండి గ్రామీణ భూస్వామ్యం బలపడింది. అయితే ఈ దశ ఆవిర్భావానికి ముస్లింలు కారకులు కారు.

గ్రామీణ భూస్వామ్యం ఎందుకోసం అవసరం అయింది? ఇందుకుగల వివిధ కారణాలలో ఒక దానిని ప్రధానంగా భావించవచ్చు. దేశవ్యాప్తంగా స్వయంపోషక గ్రామాలు విస్తరిస్తున్నాయి. వీటిని 'స్వయం పోషకాలు' అంటున్నామంటే పూర్తిగా స్వతంత్రంగా వున్నాయనికాదు. వ్యవసాయదారులకు అవసరమైన వ్యవసాయేతర వాడకపు వస్తువులను పట్టణాలలోని వృత్తి శ్రేణులుకాక, గ్రామాలలోని కులవృత్తులవాళ్లు తయారు చేస్తున్నారు. స్వయం పోషక గ్రామాలు అనడంలో అర్థం ఇంతమాత్రమే. అయితే రెండు ప్రధానమయిన అవసరాలు మాత్రం అన్ని గ్రామాలలోనూ తీరవు. అవి లోహాలు, ఉప్పు. ఇవి బయటినుండి రావలసిందే. వీటిని కొనుక్కోవడానికి కర్షకులు కొంత మారకం చేయాలి. ఉత్పాదకత స్వల్పంగావున్న దశలో ప్రతీ కర్షకుడు స్వతంత్రంగా మారకం చేయలేడు. గ్రామంలో మారకం జరిగే ఉత్పత్తిఅంతా ఒకరి చేతిలో కేంద్రీకృతం కావాలి. అంటే ఒక గ్రామీణ భూస్వామ్యవర్గం అవసరం.

దేశంలో బానిసల సంఖ్య పెరిగింది. భారతీయ భూస్వామ్యానికి వుండే విచిత్రమయిన లక్షణాలలో ఇది ఒకటి. కొత్తగా ఏర్పడ్డ భూస్వామ్యవర్గం భూమిలో కూలి చేయడానికి వ్యవసాయేతర ఉత్పత్తులు నిర్వహించటానికి బానిసలను వాడుకుంది.

ఈ వర్తకవర్గం చేతిలోనికి గ్రామీణ అదనపు ఉత్పత్తిని చేరవేసిన వర్గం కొత్తగా పుట్టిన గ్రామీణ భూస్వామ్య వర్గం. ఈ రెండు వర్గాల పరస్పర ఆశ్రితాలయి అభివృద్ధి చెందాయి. రాజులు సహితం గ్రామీణ భూస్వామ్య వర్గం ఉపయోగాన్ని గుర్తించి భూదానాల ద్వారా దాన్ని విస్తరింపజేవారు. ఈవర్గాన్ని రాష్ట్రకూటులు, రాణకులు, ఠాకూరులు, నాయకులు, మొదలయిన పేర్లతో పిలిచారు. వీళ్లలో కొందరు పురోహితులు కావచ్చు, కొందరు ప్రభుత్వాధికారుల, సైనికాధికారులు కావచ్చు. ఈ ఇద్దరినీ జీతం బదులుగా భూదానాలు ఇచ్చే అలవాటు ముస్లిం రాజవంశాలలో (ముఖ్యంగా ఫిరోజ్ తుగ్లక్‌తో) పెరిగింది. గ్రామీణ భూస్వామ్యాన్ని నిజంగా కట్టుదిట్టం చేసినవాడు ఫిరోజ్ తుగ్లక్ అని కోశాంబి అభిప్రాయం. కాలం గడచి ఈ వ్యవస్థ ముదిరేకొద్దీ గ్రామీణ భూస్వాములు అసంఖ్యాకంగా పెరిగారు. ఈ వర్గాన్ని ఆయా ప్రాంతాలలో రకరకాల పేర్లతో పిలిచారు. మొగల్ పాలన తరువాత 'జమిందారీ' అనే పేరు అన్నిటికంటే బలంగా నిలిచింది.

''భూమి విషయంలో వ్యక్తిగత ఆస్తి లేకపోవడమే ప్రాచ్య దేశాలన్నింటికీ కీలకం''. ఏంగెల్స్. భూమి వుమ్మడిగా వుండటం, యూరోపు ఆర్థికవ్యవస్థ ప్రారంభదశలో వున్న దానికంటే భిన్నంకాదు. తర్వాత అభివృద్ధిలోనే విభేదం ఏర్పడింది.

''ప్రాచ్య దేశీయులు, భూస్వామ్యం, ఫ్యూడలిజం నెందుకు అందుకోలేదు? ఇందుకు ముఖ్యంగా

వాతావరణం, భూసార పరిస్థితులున్నూ. సహారానుండి అరేబియా, పర్షియా, ఇండియా, తార్తారీల ద్వారా అత్యున్నత ఆసియా ఎగువ భూముల వరకు వ్యాపించిన మైదానాల కారణమనుకుంటాను. ఇక్కడ వ్యవసాయానికి కృత్రిమ జలాధార నిర్మాణం ప్రధానావసరం. ఇది గ్రామపంచాయితీలు కాని, రాష్ట్రాలుగానీ, కేంద్ర ప్రభుత్వంగాని చేయవలసిన పని.''

*(ఏంగెల్స్ - 1853)*

వ్యవసాయ పరిస్థితులు భూమిపై స్వంత ఆస్తి ఏర్పర్చుకునేందుకు తగినవిగా లేవు. క్రింద గ్రామపంచాయితీ పైన నిరంకుశ కేంద్ర ప్రభుత్వం, ఆ కేంద్ర ప్రభుత్వం కిందనే నీటివనరులు (ఇరిగేషన్) రహదార్లు, యుద్ధాలు, దోపిడీలు వుండేవి.

భారతదేశంలో భూస్వామ్యానికి, ఐరోపా భూస్వామ్యానికీ మధ్య చాలా తేడాలున్నాయి. కనీసం పైపై (సాంఘిక) వ్యక్తీకరణల్లోనైనా ఆ తేడాలు చూపకతప్పదు. ఈ తేడాల్ని పట్టుకుని, భారతదేశంలో ముస్లిం, రాజ్‌పుట్ కాలం మినహా, భూస్వామ్యమే లేదనేవారున్నారు. ఐరోపా (ప్రత్యేకించి ఇంగ్లాండు) భూస్వామ్యంలో ప్రధానాంశాలను యీ విధంగా పేర్కొనవచ్చు.

| **ఐరోపా (ఇంగ్లండు)** | **భారతదేశం** |
|---|---|
| 1. ''సాంకేతిక పరిజ్ఞానం అతి తక్కువ స్థాయిలో వుంటుంది. ఉత్పత్తి సాధనాలు నిరాడంబరమైనవి. చౌకయినవి. ఉత్పత్తి కార్యకలాపాలు చాలావరకు వ్యక్తిగత స్థాయిలో సాగుతాయి. శ్రమవిభజన... చాలా ప్రాథమిక స్థాయిలో వుంటుంది. | 1. భారతదేశంలో - భూస్వామ్యానికి ముందురోజులతో సహా అన్ని దశల్లోనూ ఈ లక్షణాలు కనిపిస్తాయి. |
| 2. ''విస్తృత మార్కెట్ కోసం కాకుండా కుటుంబం లేదా శ్రమసంఘం తక్షణ అవసరాలకోసం ఉత్పత్తి''. | 2. విస్తృతార్థంలో ఇది కూడా ఇండియాకు వర్తిస్తుంది. అయితే లోహాలు, ఉప్పు, కొబగిరి, పత్తి, తమలపాకుల వంటి సరుకుల ఉత్పత్తి పెరిగింది. |
| 3. ''భూస్వామి సొంత క్షేత్రంలో వ్యవసాయం'' భూస్వామి సొంత క్షేత్రంలో తరచుగా గణనీయమైన స్థాయిలో వెట్టిచాకిరీ పద్ధతిలో పని చేయించాడు. | 3. ఇది భారతదేశంలో పెద్దగా వర్తించవు. ఇలాంటి భూ క్షేత్రాలు భారతదేశంలో భూస్వామ్యయుగం చివర్లోనే తలెత్తాయి. రోమన్ సామ్రాజ్యంలో కనిపించే విల్లాలు (గోడలవంటివి), బానిస-ఆర్థిక విధానంలాంటి లక్షణఆలు మౌర్య సమాజంలో లేవు. భూమి స్థిరీకరణకు గ్రామమే ప్రాథమిక యూనిట్‌గా పనిచేసింది. శ్రమ సంఘాలు గిరిజన ప్రాంతాలకు విస్తరించకుండా దాదాపు శాంతియుతంగానే జరిగింది. కానీ, తరువాత కాలంలో భారతీయ భూస్వాములు కొంత భూభాగాన్ని స్వయంగా తమ నేతృత్వంలో వ్యవసాయం చేయించారు. గ్రామాలు ఎదురు తిరిగినా, పంటలు పాడయినా తమకు పెద్ద నష్టం వాటిల్లకుండా చూసుకోవడానికి ఈ పద్ధతి అవలంబించారు. భూస్వామి దగ్గరున్న సాయుధ బలగాలకు ఆహార సరఫరా ఆగకుండా చూసుకోవాలికదా! భూస్వామి సొంత భూములను తరచు బానిసలతో దున్నించేవాడు. బానిసత్వం ఉత్పత్తిలో విడదీయరాని భాగం కానప్పటికీ కొత్తగా |

కొంత ప్రాముఖ్యం సంతరించుకున్న మాట మాత్రం వాస్తవం.

4. ''రాజకీయ వికేంద్రీకరణ''.

4. ఇది ఇండియా ఐరోపాలకు సమానమే. సామంత భూస్వామ్యం కాలం నుంచే ఇది మొదలైంది. భూమి మొత్తం రాజుగారిదే అనే భావం అంతకుముందరి గిరిజన తెగల యాజమాన్యం భావానికి మరో రూపం ఇప్పుడు భూమి మొత్తం తెగదే. ఈ యాజమాన్యానికి తెగ నాయకుడొక సంకేతం. తెగ నాయకుని స్థానంలో రాజు వచ్చాడు. లేదా నాయకుడే రాజయ్యాడు. లేదా తెగను ఓడించిన రాజుక్రింద, ఆ రాజు రక్షణలో సామంతుడిగా మారారడు. గ్రామసభల అధికారాలను ఈ భూస్వామ్య ప్రభువులు లాగేసుకున్న సందరాౖగిలూ వున్నాయి. రాజుకు నేరుగా పన్నులు కట్టే గ్రామాలకు ఈ బెడదలేదు. ఈ గ్రామాలకు, గ్రామంలోని వ్యక్తిగత వ్యవసాయదారులకు ఏదో ఒక రూపంలో భూమిపై హక్కులుండేవి.

5. కొన్ని రకాల ''సేవలు అందించే షరతులపై భూస్వాములకు భూమిపై హక్కులు కల్పించడం''.

5. ఆయుధాలు పట్టడమే వృత్తిగా పెట్టుకున్న 'రాజపుత్రు'లలో, మొదటి ముస్లిములలో ఈ పద్ధతి కనిపిస్తుంది. దక్షిణ భారతంలో బహుషా గంగరాజులే ఈ పద్ధతిని అభివృద్ధి చేశారు. ఆ తరువాత భూస్వామ్య ప్రభువులందరూ సేనలు అందించాలనే నిబంధన ఏర్పడింది. కేంద్రం (ప్రభుత్వం)లో అధికారుల హక్కులు వంశపారంపర్యం కాదు. భూస్వామ్య - కూలీవాని నిజమైన వారసుడు చక్రవర్తే. చక్రవర్తి కావాలనుకుంటే భూస్వామి కొడుకులను కట్టుబట్టలతో బయటకు పంపవచ్చు. రాజు కొలువులోని అత్యున్నతాధికారులలో కూడా బానిసలుండేవారు.

6.''తన కిందనున్న జనాభాపై భూస్వామికి న్యాయసంబంధమైన హక్కులు-కర్తవ్యాలు వుండేవి''.

6. నిరాయుధ గ్రామాలపై సాయుధంగా పెత్తనం చెలాయించడంవల్ల పాత గ్రామసభల అధికారులు లాగేసుకోవడంవల్ల ఈ హక్కులు సంక్రమించాయి. ఒకనాడు ''మనుస్మృతి'' కాలంలో చిన్నచిన్న ''రాజులు'' కూడా తీర్పులు చెప్పేవారు. మౌర్యుల కాలంలో విస్తృతమైన (రాజుగారి) 'సిటా' భూముల్లో ఈ న్యాయమే అమలు జరిగేది. ఈ రెండు కలిసి తరువాత కాలపు భూస్వామ్యం అభివృద్ధికి దోహదం చేసాయి. గ్రామసంఘాలకు సొంత సాయుధ బలగాలు లేనంతకాలం, ఈ భూస్వామ్య న్యాయానికి అడ్డేమీవుండదు.

భారతదేశం - యూరపు భూస్వాముల మధ్య మరి మూడు ముఖ్యమైన తేడాలున్నాయి. 1. బానిసవిధానం పెరగడం, 2. ఉత్పత్తిశ్రేణులు అదృశ్యంకావడం, 3. వ్యవస్థీకృత రూపంలో మతాధికారం (చర్చ్) లేకపోవడం, శ్రేణులు, చర్చి ఖాళీని కులం పూరించింది. ఉత్పత్తి విధానం మరింత ఆదిమ స్థాయిలో మిగిలిపోవడానికి అదే కారణభూతమయ్యింది. అలా మిగలడంవల్ల కులవ్యవస్థ ఇంకా బలపడింది.

సామంత భూస్వామ్య కాలంలో సాంకేతికంగా కొత్త ఆవిష్కరణలు లేకపోవడం ఇండియా, ఐరోపాకు కొట్టొచ్చినట్లు కనిపించే తేడా. ఈ కాలంలోనే ఐరోపాలో గాలిమరలు, గుర్రపుకళ్లెం, భారీనాగలి తయారయ్యాయి. వాటిలో కొన్ని చైనాలో తయారైనవే కావచ్చు. కాని ఇక్కడి సమాజం వాటిని నిర్లక్ష్యంచేస్తే యూరోపియన్లు సొంతం చేసుకున్నారు.

అంతర్జాతీయ వ్యాపారం మంచి లాభసాటి వ్యవహారంగానే వుండేది. ఉదా॥ మలబారుతీరంలో నాలుగు ద॥చైనా ఓడల ద్వారా వ్యాపారం జరిగేది. ఒక్కో ఓడ 200 నుంచి 300 మంది సిబగిందితో యాభైనుంచి అరవై చిన్న క్యాబిన్‌లతో, పదమూడు నీరుచొరని సరుకుల గదులలో 6వేల మిలియన్ల బట్టలు మోయగల సామర్థ్యం కలిగివుండేవి. (మార్కోపోలో) ఈ ఓడలు సుమారు రెండు శతాబ్దాలపాటు సరుకులు మోసుకుంటూ తిరిగాయి.

అల్లం, మిరియాలు, సుగంధద్రవ్యాలు, పత్తి, బట్టలు, నీలిమందు, తోళ్లు, తోలుసామానులు, తివాచీలు, మణులు, ముత్యాలు మొదలగున సరుకులు ఓడల ద్వారా రవాణా అయ్యేవి. రేవుల ద్వారా వ్యాపారం జరగడమంటే, స్వయం పరిమిత గ్రామీణ ఆర్థికవ్యవస్థలలో కొంతవరకు చొచ్చుకుపోవడమే. భూమార్గాలలో వాణిజ్యశ్రేణులు తిరుగాడి వుండాలి.వీరు గ్రామసీమల నుంచి సరుకులు, తమ నిత్యావసరాలు సంపాదించి వుండాలి. గ్రామసీమలలో అదనపు ఉత్పత్తులను కేంద్రీకరించుకున్న కొద్దిమందితో ఈ వ్యాపారులు లావాదేవీలు జరిపివుంటారు. సామంత భూస్వామ్య కాలంలో కిందిస్థాయి భూస్వాములు, యజమానులే ఇలాంటి వర్గంగా పనిచేసారు. పన్నులరూపంలో అదనపు ఉత్పత్తులను వసూలు చేసేవారు. ప్రజలకు దొరికిన మణిమాణిక్యాల నుంచి పన్నుగా తమకు వచ్చిన భాగాలను ఇచ్చి గుర్రాలు, విలాస వస్తువులు కొనేవారు. మొదట్లో గ్రామీణులు కూడా తమ అవసరాలకు మించి సుగంధద్రవ్యాలు పండించేవారు కాదు. క్రమంగా పెరిగే పన్నుల భారంవల్ల, ప్రభువుల బలవంతంమీద పండించడం మొదలెట్టారు. తరువాత్తరువాత లాభాల ఆశతో పండించసాగారు. ప్రైవేటు వ్యాపారులవల్ల కొన్ని స్థానిక ఉత్పత్తులు లాభసాటి సరుకులుగా పేరొందాయి. ఈవిషయం గ్రహించిన భూస్వామ్య ప్రభువులు ఈ స్థానిక ఉత్పత్తులను పూర్తిగా తమ చేతుల్లోకి తీసుకున్నారు. కాశ్మీర్‌లో కుంకుమపువ్వు; తిరువాన్కూర్‌లో మిరియాలు, మైసూర్‌లో గంధపుచెక్కలు ఇలాంటివే. అంటే, భూస్వాములు వీటితో తామే వ్యాపారం చేయడమనికాదు. వాటిపై భారీపన్నులు విధించడం, మరిన్ని విధాలుగా 'లాభాలు' లాక్కోవడం అని మాత్రమే అర్థం. తరువాత కాలంలో రాజ ప్రతినిధులు (గవర్నర్లు) ఒక రకమైన వ్యాపారం ద్వారా ఆదాయం పెంచుకున్నారు. అదే సమయంలో టోల్‌గేట్ సుంకాలు రహదారి సుంకాలు ఉత్పత్తిపై భారంగా పరిణమించాయి.

గ్రామసంఘాలలో తలెత్తిన భూమి - యజమానుల వర్గం ఒకమేరకు సరుకుల ఉత్పత్తిలో కొన్నిచోట్ల .... ప్రవేశించింది.

గ్రామీణ భూస్వామ్యంలో సరుకుల ఉత్పత్తి, వ్యాపారాన్ని అర్థం చేసుకోవటానికి విజయనగర సామ్రాజ్యంలో సాంఘికవ్యవస్థ చక్కని నమూనాగా ఉపయోగపడింది. ప్రధాన నాయకులు క్రమంతప్పకుండా డబుగిరూపంలో కప్పం కడుతూ, వారికి కేటాయించిన సైనిక బలగాలను నిర్వహించాలని నిబంధన. ఇవి తప్పితే, వారిక పూర్తిగా స్వతంత్రులే. మరోప్రక్క కేంద్రం, కప్పాలు వసూలు చేయటానికి తగినట్లు బలంగా వుండేది. చక్రవర్తి ఏ క అస్త బలహీనుడైనా ఈ భూస్వామిక సామంతులు ఎదురు తిరిగేవారు. ప్రతిచిన్న 'నాయకుడు' రాజా అయిపోదామని ప్రయత్నించేవాడు. అందువల్ల, రాజు-ఢిల్లీ సుల్తానులవలే - కొంత భూభాగాన్ని సొంతంగా తానే ఓ పెద్ద భూస్వామి అయినట్లు నిర్వహించుకునేవాడు. ఆదాయం, ఆదాయాన్ని బంగారానికి మార్చుకోవడం - రెండూ భారీ వ్యాపారం మీదా, రేవు పట్టణాల నియంత్రణమీద ఆధారపడి వుండేవి. ఇది కూడా ఢిల్లీ సుల్తానులకు వర్తిస్తుంది. ఉదా॥ గుజరాత్, బెంగాల్ రేవులలో తమ స్వాధీనంలో లేనప్పుడంతా లోఢీ సుల్తానులు ధాన్యం రూపంలోనే పన్నులు వసూలు చేసేవారు.

పశ్చిమతీరం నుండి విజయనగరం రాజధాని వరకు పెద్దరహదారిపై సుంకాన్ని (హొస్పేటవద్ద) ఆఖరిసారిగా - ఏడాదికి 12వేల పార్దోవాల లెక్కన వేలం వేసారు. ఆ ప్రక్కనే పెద్ద చెరువు - జలవనరుల నుంచి ఏటా మరో 20వేల పార్దోవాల ఆదాయం వుండేది-

1565లో విజయనగరం సామ్రాజ్యపతనం కావడంతో పోర్చుగ్రీసువారు చావుదెబగితిన్నారు. ఇక్కడినుండి బట్టలు, సుగంధద్రవ్యాలు తీసుకెళ్లి గుర్రాలు, బంగారం తెచ్చిపెట్టే ముఖ్య వ్యాపారం దెబగితినిపోయింది -

ఆర్యులు సువిశాల భూభాగాలను నాగలికిందికి తెచ్చారు. తుపాకిమందు, కాగితం, పింగాణీ, తేయాకు వంటి చైనా ఆవిష్కరణలను మహమ్మదీయులు భారతదేశంలో ప్రవేశపెట్టారు. గ్రీకు విజ్ఞానశాస్త్రం, రేఖాగణితం, భారతీయ వైద్యశాస్త్రం, బీజగణితాలను అరబుగిలోనికి అనువదించారు. ఈ అనువాదాలు వారు సొంతంగా ఆవిష్కరించినవీ అన్నీ కలిపి మధ్యయుగ ఐరోపా పునరుజ్జీవనం మొదటి అడుగు వేయడానికి దోహదం చేశాయి. ఉత్పత్తి సంబంధాలలో కొన్ని కాలంచెల్లిన రూపాలకు తుడిచి పెట్టడమే వీరివల్ల జరిగిన ముఖ్యమైన మార్పు. దీంతో వర్గ-సమాజానికి మతం కన్నా బలప్రయోగమే ప్రధాన పునాది అని తేలిపోయింది.

క్రీస్తుశకం 1800 ప్రాంతంలో ఉ॥ కెనరా జిల్లాలో 1,46,800 మంది మామూలు జనం వుంటే, సుమారు 16,201 మంది బానిసలున్నారు. దక్షిణ కెనరా జిల్లాలో 3,96,672 మంది జనభాలో 47,358 మంది బానిసలు, మలబార్‌లో 1,06,500మంది మామూలు వారుంటే 16,574 మంది బానిసలు. వీరిలో స్త్రీలు, పిల్లలు కూడా కలిసి వున్నప్పటికీ, ఈ సంఖ్య తక్కువేమీ కాదు. బానిసలకు కూడా కూలిరేట్లు వుండేవి. మలబార్‌లో మాత్రం వారిని చాలా నికృష్టంగా చూసేవారు. ఇంత ఆలస్యంగా వచ్చి కొద్దికాలం వుండిపోయిన బానిస విధానానికి రెండు కారణాలు చెప్పుకోవచ్చు. సగం కారణం చారిత్రకం. మిగిలిన సగం ఆనాడు ఆ ప్రాంతాల్లో పెరిగిన సరుకుల ఉత్పత్తి-

కరువులవల్ల, గిరిజన భూములను గ్రామసంఘాలు విస్తరించడంవల్ల ఆధారం కోల్పోయి, అప్పులుపడి శాశ్వతంగా బానిసలైన గిరిజన ప్రజలు వారికి సరిపోయారు.

ఇది 1900నాటికల్లా అదృశ్యమైపోయింది. అమెరికా అంతర్యుద్ధంలో బానిసలపై జరిగిన మారణకాండను, ప్రాచీన గ్రీకు, రోమన్ రాజ్యాలలో పశు సమానమైన బానిసత్వాన్ని దీనితో పోల్చలేం. 1843లో బ్రిటిష్ ప్రభుత్వం ఓ చట్టం ద్వారా ఆ విధానాన్ని రద్దుచేసింది. అయినా, అది ఆర్థికంగా లాభసాటి కాకపోవడంవల్ల అంతకుముందే అదృశ్యంకావడం మొదలుపెట్టింది. బాగా వేరూనుకున్నట్టి కులం వంటి మూఢవిశ్వాసాలు మాత్రం అలాగే వుండిపోయాయి.

భారతీయ రేవుపట్టణాల్లో సంపన్న వ్యాపారాలు పెరగడానికి అవకాశాలుండేవి. సూరత్‌లో విజేబరా అనే ఆయన ''ప్రపంచంలో అతి సంపన్న వ్యాపారి''గా పేరొందాడు. 1642లో సూరత్‌వద్ద బ్రిటిష్‌వారు ఆయన గుత్తాధిపత్యాన్ని కూలదోయజూసారు. బ్రిటిష్ వ్యాపారులు దీర్ఘకాలిక లావాదేవీల కోసం ద్రవ్యపరంగా ఆయనపై ఆధారపడ్డారు - బోధ్‌పూర్ నుంచి వచ్చిన ఫతేబాద్ మరో కోటీశ్వరుడు. భూస్వామ్య అధికారవర్గంలో ఎలాంటి స్థానం లేకుండానే బంగారం వ్యాపారం, నాణేల మారకంమీద, తద్వారా బెంగాల్ ఆర్థికంమీద పూర్తి అధికారం చలాయించిన జగత్‌సేఠ్ అని పేరు కూడా తెచ్చుకున్నారు. 18వ శతాబ్ది ఆరంభంలో బ్రిటిష్‌వారు అతని సాయంలేకుండా ఏపని చేయలేకపోయేవారు. ఆనాడు భారతదేశం ఎగుమతి చేస్తుండిన సురేకారం మీద 1655లో ప్రభుత్వం గుత్తపెత్తనం చెలాయించేది. ఢాకా ధాన్యం వ్యాపారులు 50వేల రూ॥లు చెల్లించాలని ఆ వ్యాపారుల్లో ఇద్దర్ని కొరడాలతో కొట్టి 25వేలు వసూలు చేశాడు. నూనె వ్యాపారి ఇష్ఫహాన్ కొడుకైన మీర్‌జుల్లా ప్రముఖ వజ్రాల వ్యాపారి. సంపన్నులు ప్రత్యేక అధికారాలతో పన్ను మినహాయింపు పొంది కొని, అమ్మి విపరీత లాభాలు గడించారు. వాణిజ్యపెట్టుబడి (మర్చంట్ కాపిటలిజం) మీద భూస్వామ్య సంపన్నులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు- పోర్చుగ్రీసు, డచ్, ఫ్రెంచ్, ఇంగ్లీషు వ్యాపారులు, సముద్రదొంగల నుంచీ రక్షణ కోసం సాయుధ బలగాలు తయారు చేసుకోవలసి వచ్చింది - పరస్పర ఘర్షణలు - భూస్వామ్య, సామంతుల మధ్య తగాదాల్లో వీరు జోక్యం చేసుకునేవారు. ముస్లిమ్‌లు వడ్డీ వ్యాపారంలో పాల్గొనడం మత రీత్యా నిషేధం. అందువల్ల వస్తుమార్పిడి పద్ధతిలో వారికి సంపదలు కేంద్రీకరించుకునే అవకాశం లేకపోయింది. అంతవరకు చిన్న, మధ్య దళారీలుగా బ్రతికిన పార్శీలు బ్రిటిష్

నమూనా మొదటి పెట్టుబడిదారులయ్యారు - తర్వాత హిందూ 'దళారీ'లు, వడ్డీ వ్యాపారస్తులు వారిని అనుసరించారు-

ఇండియాలో ఆదిమరూపంలో సంపద కేంద్రీకరణ కొంత ఉన్నప్పటికీ, భూస్వామ్యం నుంచి పెట్టుబడిదారీ విధానానికి స్వయంగా అభివృద్ధి చెందడం అసాధ్యమైంది. పెట్టుబడిదారీ అభివృద్ధికి బయటినుండి ప్రేరణ అవసరమైంది.

భారతదేశపు బంగారాన్ని, అపరిమిత వ్యాపారాన్ని చివరగా భారతదేశపు యుద్ధాలను - ఉపయోగించుకుని భారతదేశంలో కాకుండా ఇంగ్లాండులో బూర్జువా వర్గం పెరిగింది - పెట్టుబడులను ఆధునిక పెట్టుబడులుగా మార్చటానికి ఇంగ్లండులో ఆనాడున్న సాంకేతిక, రాజకీయాభివృద్ధి వలన సాధ్యమైంది-

1857 అనంతరం. 19వ శతాబ్ది రెండో భాగంలో అంతకు ముందరి చిన్న దళారీల నుండి కొత్తవర్గం తలెత్తి అభివృద్ధి చెందింది. వీరు కూడా యంత్ర ఉత్పత్తినే పునాది చేసుకున్నారు. ఉత్పత్తి అంటే ఇండియాలో ఉత్పత్తి అనికాదు. భారతదేశంలోని ముడిపదార్థాలను మార్కెట్టును ఉపయోగించుకుని ఇంగ్లాండులో జరిగే ఉత్పత్తి. ఇండియాలో పెట్టుబడిదారీ పూర్వ (సంపదల) కేంద్రీకరణ యాంత్రీకరణకు పురోగామి కార్మికవర్గం ఆవిరాగివానికి దారితీయలేదు. యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని, మొదట సాంకేతిక నిపుణులను దిగుమతి చేసుకోవలసి వచ్చింది-

## 18వ శతాబ్దంలో భారత సంస్థానాలు, సమాజం

మొఘల్ సామ్రాజ్యం, రాజకీయ వ్యవస్థల శిథిలాలమీద బెంగాల్, అవధ్, హైదరాబాద్, మరాఠా వగైరా స్వతంత్ర, అర్ధస్వతంత్ర రాజ్యాలు అనేకం అవతరించాయి. 18వ శతాబ్ది ఉత్తరార్థంలో భారతదేశంపైన తమ ఆధిపత్యాన్ని స్థాపించుకోవడంకోసం ఇంగ్లీషువాళ్ళ ప్రయత్నాల్ని సవాలుచేసిన రాజ్యాలు కూడా ఇవే. కొన్ని రాజ్యాలు మొఘల్ సుబేదార్ల స్వతంత్రాధికారం స్థిరపర్చుకోవడం ద్వారానూ మరికొన్ని మొఘల్ అధికారానికి వ్యతిరేకంగా ధ్వజమెత్తడం ద్వారానూ ఏర్పడ్డాయి.

ఈ సంస్థానాలేవీ కూడా ఆర్థిక సంక్షోభాన్ని నివారించడంలో విజయం సాధించలేదు. జమీందార్ల, జాగీర్దార్ల సంఖ్య అపరిమితంగా పెరిగిపోతూవచ్చింది. వ్యవసాయంమీద రాబడి పడిపోయింది. అయినా ఆ ఎండిన రొమ్ముల్ని పీక్కుతినడంలో జమీందార్లు, జాగీర్దార్లు పోటాపోటీలు పడి పరస్పరం కుమ్ములాడుకోవడం మానుకోలేదు. మరోవైపు రైతాంగం పరిస్థితి ఆయేటికాయేడు దిగజారిపోయింది. దేశంలోపల జరిగే వ్యాపారం దెబగితినిపోకుండానూ, విదేశీ వ్యాపార వాణిజ్యాలు పెంపొందేలాగున ఈ సంస్థానాధీశులు చర్యలు తీసుకున్నారేగానీ, తమ సంస్థానాల్లోని మౌలిక పారిశ్రామిక, వాణిజ్య వ్యవస్థని అధునాతనం చెయ్యడానికి ఏ చర్యలూ తీసుకోలేదు.

హైదరాబాద్, కర్నాటకలు : హైదరాబాద్ సంస్థానాన్ని నిజాం-ఉల్-ముల్క్ అసఫ్‌జా 1724లో స్థాపించాడు. ఔరంగజేబు తదనంతర కాలంలో యీయన ప్రముఖ సర్దారు సయ్యద్ సోదరుల్ని గద్దెదించడంలో ఘనమైన పాత్ర వహించినందుకు ప్రతిఫలంగా ఈయనకు దక్కను వైస్రాయిగిరీ దక్కింది. 1720 నుండి 1722 వరకు నిజాం తన శత్రుపక్షాన్ని పూర్తిగా అణగదొక్కి దక్కనులో తన ప్రాబల్యాన్ని సుస్థిరపర్చుకున్నాడు. పరిపాలనా నిర్వహణని సమర్థవంతమైన పద్ధతుల్లో తీర్చిదిద్దాడు. 1722 నుంచి 1724 వరకు మొఘల్ సామ్రాజ్యానికి వజీరుగా కార్యభారం వహించాడు.

కేంద్రప్రభుత్వం నుంచి వేరుపడిపోయి స్వతంత్రాధికారం స్థాపించినట్లు బాహాటంగా ప్రకటించకపోయినా, ఆచరణలో స్వతంత్ర ప్రభువు మాదిరిగానే వ్యవహరించాడు. ఢిల్లీతో నిమిత్తం లేకుండా స్వతంత్రంగా యుద్ధాలు సాగించాడు; శాంతిసంధులు కుదుర్చుకున్నాడు; బిరుదులిచ్చాడు; జాగీర్లు, పదవులు పంచిపెట్టాడు. హిందువులపట్ల సహనభావం ప్రదర్శించాడు. ఉదాహరణకి, పూరన్‌చంద్ అనే హిందువు ఆయన దివాన్.

శక్తివంతంగా తయారైన మహారాష్ట్రుల్ని తన సంస్థాన సరిహద్దుల బైటికి తరిమివేశాడు.

మొఘల్ దక్కన్‌లో కర్నాటక రాష్ట్రం ఒక సుబా కాబట్టి, అది కూడా నిజాం అధికార పరిధి కిందకే వచ్చింది. ఢిల్లీతో సంబంధంలేకుండా నిజాం సర్వస్వతంత్రంగా వ్యవహరించినట్లుగానే, కర్నాటక డిప్యూటీ గవర్నరు (ఉప సుబేదారు) కూడా దక్కను వైస్రాయికి లోబడకుండా స్వతంత్రంగా పరిపాలించాడు. కర్నాటక నవాబు పదవిని వంశపారంపర్యంగా కూడా చేశాడు. ఆ విధంగా, కర్నాటక నవాబు సాదతుల్లాఖాన్ తన అనంతరం తన మేనల్లుడు దోస్త్ అలీని వారసునిగా నియమించాడు. ఆ నియామకం విషయంలో ఆయన కనీసం నైజాం ఆమోదాన్ని కూడా తీసుకోలేదు. 1740 తరువాత, నవాబు పదవికి పదేపదే దాయాదుల సంఘర్షణలు ప్రజ్వరిల్లడంతో కర్నాటక వ్యవహారాలు భ్రష్టుపట్టిపోయి, భారత రాజకీయాల్లో ఐరోపా వ్యాపార సంస్థల జోక్యానికి అవకాశం కలిగింది.

**బెంగాల్ :** కేంద్రప్రభుత్వ అధికారం క్రమేణా సన్నగిల్లే అదను కనిపెట్టిన అసాధారణ ప్రతిభావంతులైన యిద్దరు వ్యక్తులు బెంగాల్‌ని స్వతంత్ర రాజ్యంగా రూపొందించారు. ఒకరు ముర్షిద్ కులీఖాన్; రెండవవారు అలివర్దీ ఖాన్. ముర్షిద్ కులీఖాన్ బెంగాల్ గవర్నరుగా పదవిలోకి వచ్చింది 1717లో అయినా, 1700 నుంచే దివాన్‌గా బెంగాల్‌లో రాజచక్రం తిప్పాడు. చక్రవర్తికి సక్రమంగా కప్పం ముట్టజెప్తుతూనే, కేంద్ర అధికారంతో సంబంధాలు తెంచుకుని స్వతంత్రంగా వ్యవహరించాడు.

ముర్షిద్ కులీఖాన్ 1727లో మరణించాడు. ఆయన అల్లుడు షుజా ఉద్దీన్ బెంగాల్‌ని 1739 దాకా పరిపాలించాడు. అదే సంవత్సరం, షుజా ఉద్దీన్ కుమారుడ్ని అలీ వర్దీఖాన్ హతమార్చి బెంగాల్ నవాబుగా ప్రకటించుకున్నాడు.

ఈ ముగ్గురి నవాబుల ఏలుబడిలో బెంగాల్‌లో శాంతి నెలకొంది. సక్రమంగా పరిపాలన సాగింది; వ్యాపార వాణిజ్యాలు వర్ధిల్లాయి. ముర్షిద్ కులీఖాన్ పరిపాలనా వ్యయం తగ్గించి పొదుపుచర్యలు తీసుకున్నాడు; నూతన శిస్తు పద్ధతిని అమలుజరిపి ఆర్థిక పరిస్థితిని చక్కబరిచాడు. బీదరైతులకు తక్కావీ రుణాలు మంజూరుచేసి వాళ్ళ బాధల్ని కడతేర్చాడు. వాళ్ళు సకాలంలో భూమిశిస్తు చెల్లించగలిగేలాగు వాళ్ళ పరిస్థితి మెరుగుపర్చాడు. బెంగాల్ ప్రభుత్వ ఆదాయవనరుల్ని పెంచాడు. కానీ ఆయన ప్రవేశపెట్టిన రైతు కమతాలు రైతుపైన ఆర్థిక వత్తిడుల్ని పెంచాయి. నిర్ణీత ప్రమాణం మేరకే శిస్తు వసూలుచేసినా, అక్రమ పనుల్ని నిలిపవేసినా, వసూళ్ళ విషయంలో జమీందార్ల పట్ల, రైతులపట్ల అతి నిర్దాక్షిణ్యమైన వైఖరి అవలంభించాడు. ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణల ఫలితంగా పాత జమీందర్లలో చాలామందికి ఉద్వాసన జరిగింది; వాళ్ళ స్థానంలో నడమంత్రపు శిస్తురైతులు తలెత్తారు.

వ్యాపార, వాణిజ్యాల విస్తరణవల్ల ప్రజలకు, ప్రభుత్వానికి ఉభయులకూ మేలు కలుగుతుందనే వాస్తవాన్ని ఆ ముగ్గురు నవాబులూ గుర్తించారు. అందుచేత స్వదేశీ, విదేశ వర్తకులు యావన్మందికి గొప్ప ప్రోత్సాహం యిచ్చాడు. విస్తృతంగా దానాలు, చౌకీలు ఏర్పాటుచేయడం ద్వారా భూ, జల ప్రయాణ మార్గాల్లో దొంగలు, దోపిడీదార్ల భయం అనేది లేకుండాచేశారు. ప్రైవేటు వ్యాపారంమీద అధికార్ల తనిఖీ వుండేది. వాణిజ్య సుంకాల వసూళ్ళకు సంబంధించిన కార్యనిర్వహణలో అవినీతిని నిరోధించారు. అదేవిధంగా, విదేశీ వాణిజ్య సంస్థలుగానీ, ఆ సంస్థల్లో పనిచేసే నౌకర్లుగానీ వారికిచ్చిన ప్రత్యేక సౌకర్యాలను దుర్వినియోగం చెయ్యకుండా అనేక కట్టుదిట్టాలు చేశారు. ఇంగ్లీషు తూర్పు ఇండియా కంపెనీ ఉద్యోగులు యీ దేశపు చట్టాలకు బద్ధులుగా ఉండేలాగు, యితర వర్తకుల మాదిరే వాళ్ళు కూడా నిర్ణీత వాణిజ్యసుంకాలు చెల్లించేలాగు కట్టడి చేశారు. ఇంగ్లీషు, ఫ్రెంచి వర్తక సంస్థలు కలకత్తా, చంద్రనాగూర్ రేవు పట్టణాల్లో తమ ఫ్యాక్టరీల చుట్టూ కోటలు కట్టుకోవడానికి నవాబ్ ఆలీవర్దీ ఖాన్ అనుమతించలేదు. అయినప్పటికీ, ఒక్క విషయంలో బెంగాల్ నవాబుల దూరదృష్టిలోపం, నిర్లక్ష్యం బైటపడ్డాయి. 1707 తర్వాత, తమ కోర్కెల్ని సాధించుకోవడానికి సైనిక బలప్రయోగానికి, బెదిరింపులకు తెగించిన ఇంగ్లీషు, తూర్పు ఇండియా కంపెనీ దుందుడుకు ధోరణిని బెంగాల్ నవాబులు కాలరాచివెయ్యలేదు. కంపెనీ బెదిరింపుల్ని తుంచివెయ్యగలిగే శక్తి ఆనాడు వారికుంది. అయినా, ఒక వెధవ వ్యాపారసంస్థ తమ అధికారానిక ఏం ఎసరు తేగలదులే అని భరోసాతో వుంటూవచ్చారు. ఇంగ్లీషు తూర్పిండియా కంపెనీ కేవలం వ్యాపారస్తుల సంస్థ మాత్రమే కాదు; ఆనాడు విపరీత దురాక్రమణ స్వభావం, సిస్తృత విస్తరణ కాంక్ష కలిగిన వలసతత్వ సంస్థ అని బెంగాల్ నవాబులు గుర్తించలేకపోయారు. బైటి ప్రపంచాన్ని గురించి వాళ్ళకున్న అజ్ఞానం, బైటి ప్రపంచంతో వాళ్ళకు బొత్తిగా సంబంధాలు లేకపోవడం అనేవి రాజ్యాన్ని పెద్ద దెబగీతీశాయి. బైటి ప్రపంచంతో సంబంధాలే కనుక వుండివుంటే, పాశ్చాత్య వ్యాపారసంస్థలు ఆఫ్రికాలో, ఆగ్నేయ ఆసియాలో, లాటిన్ అమెరికాలో జరిపిన

దారుణ దురంతాలు వాళ్ళకు తెలిసివుండేవి.

**అవధ్ :** అవధ్ స్వయంపాలక సంస్థానాన్ని స్థాపించినవాడు సాదత్‌ఖాన్ బుర్హాన్-ఉల్-ముల్క్. 1727లో ఆయన అవధ్ గవర్నరుగా పదవీ స్వీకారం చేశాడు.

ఆయన మొట్టమొదట గవర్నరుగా వచ్చిన రోజుల్లో, రాష్ట్రవ్యాపితంగా జమీందార్ల తిరుగుబాటు ధోరణులు చెలరేగాయి. వాళ్ళు భూమిశిస్తు చెల్లించడానికి నిరాకరించారు; స్వంత సైన్యాలు నిర్మించుకున్నారు; బలమైన కోటలు కట్టుకున్నారు; చక్రవర్తి అధికారాన్ని ధిక్కరించారు. సాదత్‌ఖాన్ వాళ్ళతో సంవత్సరాల తరబడి యుద్ధాలు చెయ్యాల్సివచ్చింది.

చిట్టచివరికి, ఆ పెద్ద జమీందార్ల అరాచకాన్ని అణచివేసి, క్రమశిక్షణని నెలకొల్పగలిగాడు. ప్రభుత్వ ఆర్థిక వనరుల్ని పెంచగలిగాడు. అయితే, ఓడిన జమీందార్లకి ఆయన ఉద్వాసన చెప్పలేదు. వాళ్ళు లొంగిపోయి బకాయిపడ్డ శిస్తు యావత్తు కక్కటానికి అంగీకరించాక వాళ్ళని అదే జమీల్లో స్థిరపర్చాడు. కానీ, వాళ్ళు వెర్రివేషాలు వెయ్యడం మానుకోలేదు. నవాబు సైనికపట్టు సన్నగిల్లినప్పుడు, లేదా నవాబు వేరే విషయాల్లో నిమగ్నమై వున్నప్పుడు వాళ్ళు తోక ఝాడిస్తూనే వచ్చారు. ఆ విధంగా, పెద్ద పెద్ద జమీందార్లు నవాబు అధికారాన్ని బలహీనపర్చారు. సాదత్ ఖాన్ వారసుడు సఫ్దర్‌జంగ్ వీళ్ళని గురించి అదూగితంగా రాశాడు : ''అవధ్ జమీందార్లున్నారే ... వీళ్ళు కన్ను గీటితే చాలు అల్లకల్లోలం సృష్టించగల మహానుభావులు; దక్కన్ మరాఠీలకన్నా మహా ప్రమాదకారులు''.

బెంగాల్ నవాబుల మాదిరిగానే, సాదత్‌ఖాన్ కూడా హిందూ ముస్లింల మధ్య వివక్ష చూపలేదు. ఆయన సేనానుల్లో, ఉన్నతాధికారుల్లో ఎక్కువమంది హిందువులు. విర్రవీగే జమీందార్లని, నాయకుల్ని, సర్దార్లని వాళ్ళ మతంతో నిమిత్తం లేకుండా అణచివేశాడు. ఆయన తన సైనికులను సక్రమంగా మంచి జీతాలిచ్చాడు; సరైన ఆయుధాలిచ్చాడు; చక్కని శిక్షణ యిచ్చాడు. ఆయన పరిపాలన సమర్థవంతమైనది. 1739లో ఆయన చనిపోవడానికి ముందు, దాదాపు సర్వస్వతంత్రుడిగా వ్యవహరించాడు. సుబేదారీని వంశపారంపర్యం హక్కుగా మార్చాడు. ఆయన తరువాత ఆయన మేనల్లుడు సఫ్దర్‌జంగ్ రాజ్యానికి వచ్చాడు. అవధ్ పాలక పదవితో పాటు 1748 మొఘల్ సామ్రాజ్యానికి వజీరుగా కూడా నియమితుడయ్యాడు. అలహాబాద్ సుబా కూడా అదనంగా ఆయనికి అప్పగించబడింది.

1750-51లో బంగష్ నవాబులకు వ్యతిరేకంగా నడిపిన యుద్ధంలో ఆయన మరాఠా సైనికసహాయం స్వీకరించాడు. ఆ సహాయానికి ప్రతిఫలంగా రోజుకి 25,000 రూ॥ల చొప్పున దినభత్యం చెల్లించాడు. అట్లాగే జాట్‌లు యిచ్చిన మద్దత్తుకుగాను రోజుకి 15,000 రూ॥ల చొప్పున దినభత్యం చెల్లించాడు. ఆ తరువాత పీష్వాలతో ఒక ఒప్పందం కుదుర్చుకున్నాడు.

**మైసూరు :** హైదరాబాద్ తరువాత, దక్షిణాదిన అత్యంత శక్తివంతమైన రాజ్యంగా హైదరాలీ ఆధ్వర్యంలో మైసూరు సంస్తానం తలెత్తింది. విజయనగర సామ్రాజ్యం అంతరించిపోయిన కాలం నాటి మైసూరు సంస్థానం గాలిలో దీపం వంటి తన సున్నితమైన స్వాతంత్ర్యాన్ని జాగ్రత్తగా కాపాడుకుంది. 18వ శతాబ్ది మొదట్లో నంజరాజ్ (సర్వాధికారి), దేవరాజ్ (దుల్వాయ్) అనే యిద్దరు మంత్రులు మైసూలు మహారాజైన చిక్క కృష్ణరాజ్‌ని కీలుబొమ్మగా చేసి రాజ్యాధికారాన్ని వశపర్చుకున్నారు. హైదరాలీ 1721లో ఒక అజ్ఞాత సామాన్య కుటుంబంలో జన్మించాడు.

ఇరవైకు పైగా మైసూరు సంస్థానాన్ని ఊపిరిసల్పకుండా చేసిన యుద్ధాల్లో హైదరాలీకి అవకాశం కలిసివచ్చింది. తనకు అందివచ్చిన అవకాశాల్ని సద్వినియోగం చేసుకుంటూ, క్రమేణా అతడు మైసూరు సైన్యంలో చాలా పైకి వచ్చాడు. పాశ్చాత్య సైనిక శిక్షణ తాలూకు ఎపయోజనాల్ని అతడు చప్పున గుర్తించి, తన అధీనంలో వున్న సైనిక దళాలకు ఆ శిక్షణ యిప్పించాడు. 1755లో ఫ్రెంచి నిపుణుల తోడ్పాటుతో దిండిగల్‌లో ఒక ఆయుధగారాన్ని నెలకొల్పాడు. 1761లో సర్వాధికారి నంజరాజ్‌ని కూలదోసి మైసూరు సంస్థానంలో తన అధికారం స్థాపించాడు. తిరుగుబాటుతత్వం ఒంటబట్టించుకున్న జమీందార్లని పూర్తిగా లొంగొట్టి బిద్‌నూర్, సుందా, సేవా, కనరా, మలబార్ భూబాగాల్ని జయించాడు. చదువుసంధ్యలు లేకపోయినా, సమర్ధుడైన పాలకుడుగా నిరూపించుకున్నాడు. అతడు అధికారం స్వీకరించినప్పుడు మైసూరు సంస్థానం చిన్నాభిన్నంగా, దురగిలంగా వుంది. అటువంటి సంస్థానాన్ని భారతదేశంలో ఒక ప్రముఖ శక్తిగా

రూపొందించాడు. మతసహనం పాటించి, తన కొలువులో అనేకమంది హిందువులకు పదవులిచ్చాడు. తన మొట్టమొదటి దివానుగా హిందువునే నియమించుకున్నాడు.

హైదరాలీ రాజ్యాధికారం స్వీకరించింది లగాయతు, మరాఠా సర్దార్లతోనూ, నిజాంతోనూ, బ్రిటీషువాళ్ళతోనూ నిరంతరాయంగా యుద్ధాల్లో మునిగితేలాడు. 1769లో బ్రిటీషు సేనల్ని పదేపదే తరిమికొట్టి మద్రాసు శివార్లదాకా వెళ్ళాడు. 1782లో రెండవ ఆంగ్లో-మైసూరు యుద్ధం జరుగుతున్న కాలంలో హైదరాలీ మరణించాడు. తరువాత అతని కుమారుడు టిప్పుసుల్తాను అధికారం స్వీకరించాడు.

1799లో బ్రిటీషువారి చేతుల్లో మరణించేటంతవరకు మైసూర్‌ని పరిపాలించిన టిప్పుసుల్తాన్ సంక్లిష్టవ్యక్తి. ఆయనసలు నూతన విషయ సాధకుడు, కొత్త క్యాలెండర్ని, కొత్త నాణాలను, కొత్త కొలతలు, తూనికల్ని ప్రవేశపెట్టడంతో కాలంతోపాటు మారాలనే ఆయన కాంక్ష ద్యోతకమవుతుంది. ఆయన స్వంత గ్రంధాలయంలో మతం, చరిత్ర, సైనికశాస్త్రం, వైద్యం, గణితం వగైనా విభిన్న విషయాలమీద పుస్తకాలు కోకొల్లలుగా వుండేవి. ఫ్రెంచి మహావిప్లవంమీద ఆయనకు మహా ఆసక్తి. శ్రీరంగపట్నంలో ఆయన ''విప్లవ వృక్షాన్ని'' (Tree of Liberty) నాటాడు. జాకొబిన్ క్లబ్‌లో సభ్యుడుగా చేరాడు. భారత సైనిక దళాలలో క్రమశిక్షణా రాహిత్యం పెచ్చుపెరిగిపోయిన ఆ రోజుల్లో, టిప్పుసుల్తాను సైన్యాలు గొప్ప క్రమశిక్షణతో, తుదకంటా ఆయనకు విధేయంగా, విశ్వాసపాత్రంగా వున్నాయంటే అది ఆయన నిర్మాణదక్షతకు నిదర్శనం. జాగీర్లు దానంచేసే పద్ధతికి స్వస్తిచెప్పి, ఆయన రాజ్య ఆదాయం వృద్ధిచేశాడు. జమీందార్ల వంశపారంపర్య హక్కుల్ని తగ్గించడానికి ఆయన చాలా కృషిచేశాడు. ఏమైనప్పటికీ భూమిశిస్తు ద్వారా ఆయనకు సమకూరిన ఆదాయం ఏ సమకాలీన రాజ్య ఆదాయానికీ తీసిపోలేదు. మొత్తం పండిన పంటలో మూడవ వంతు భూమిశిస్తుగా నిర్ణయించబడింది. అక్రమంగా వసూలుచేసే పన్నులమీద ఆయన తనిఖీలు జరిపించాడు. శిస్తు రెమిషన్లు మంజూరుచేయడంలో ఆయన చాలా ఉదారంగా వ్యవహరించాడు.

ఆయన పదాతి దళంలో సైనకులు యూరోపియన్ పద్ధతిలో మస్కెట్లు, బాయ్‌నెట్లు ధరించేవాళ్ళు. అయితే అవన్నీ మైసూరులో తయారైనవే. 1796 తర్వాత, ఆయన ఆధునిక నౌకాబల నిర్మాణానికి ప్రయత్నంచేశాడు. అందుకోసం రెండు నౌకాశ్రయాలు నిర్మించాడు. నౌకల నమూనాలు సైతం ఆయన స్వయంగా రూపకల్పన చేశాడు. ఆయన వ్యక్తిగత జీవితం మచ్చలేనిది. విలాసపూరిత జీవితానికి ఆయన దూరంగా వున్నాడు. ఆయనది అదొుగితమైన తెగింపుతో కూడిన సాహసం; సేనానిగా ఉజ్వల ప్రతిభావంతుడు. అయితే, కార్యాచరణలో తొందరపాటు, చంచలస్వభావం ఆయన లోపాలు.

దాక్షిణాత్య రాజ్యాలకుగానీ, ఇంకా తదితర భారత ప్రాంతాలకుగానీ ఇంగ్లీషువాళ్ళ వల్ల రాబోయే ప్రమాదాన్ని పసిగట్టడంలో టిప్పుసుల్తాన్ మాదిరిగా రాజనీతిజ్ఞతను ప్రదర్శించినవాళ్ళు 18వ శతాబ్దంలో మరి కానరారు. భారతాకాశంలో ఉదయించే ఇంగ్లీషు శక్తికి అకుంఠిత శత్రువుగా నిలబడ్డవాడు టిప్పుసుల్తాన్. ఇంగ్లీషువాళ్ళు యీ దేశంలో తమకి అత్యంత ప్రమాదకర శత్రువుగా ఆయన్ని గుర్తించారు.

1799లో బ్రిటీషువాళ్ళు టిప్పుసుల్తాన్‌ని ఓడించి, వధించి మైసూర్‌ని స్వాధీనం చేసుకున్నప్పుడు బ్రిటీషు ఇండియాలోని రైతుకన్నా ఎన్నోరెట్లు ఉచ్ఛస్థితిలో వున్న మైసూరు రైతుని చూసి వాళ్ళు ఆశ్చర్యపోయారు. 1793 నుంచి 1798 దాకా గవర్నర్ జనరల్‌గా పనిచేసిన సర్ జాన్‌షోర్ యిలా ప్రశంసించాడు : ''మైసూరు రాజ్యంలో రైతాంగానికి రక్షణ వుంది; వాళ్ళ శ్రమకు తగిన ప్రోత్సాహం, ప్రతిఫలం ముట్టాయి''. ఆధునిక వాణిజ్య, పరిశ్రమల ప్రాధాన్యాన్ని టిప్పుసుల్తాన్ చక్కగా ఆకళించుకున్నట్టు తోస్తుంది. నిజానికి, సైనికశక్తికి పునాది ఆర్థికబలమేనన్న వాస్తవాన్ని గ్రహించిన ఏకైక సంస్థానాధీశుడు టిప్పు సుల్తానే. విదేశీ నిపుణుల్ని రప్పించి, ఆధునిక పరిశ్రమల్ని స్థాపించి, ఆ పరిశ్రమలకు ప్రభుత్వ సహాయం అందించే దిశలో ఆయన కొంత కృషి చేశాడు. విదేశీ వాణజ్యాభివృద్ధి కోసం ఆయన ఫ్రాన్స్, టర్కీ, ఇరాన్, పెరూ దేశాలకు రాయబార వర్గాల్ని పంపించాడు. చైనాతో కూడా వర్తక సంబంధాలు సాగించాడు. యూరప్ వ్యాపార సంస్థల తరహాలో ఒక వ్యాపార సంస్థని స్థాపించడానికి సైతం ఆయన కృషిచేశాడు.

**కేరళ :** 18వ శతాబ్ది ప్రారంభంలో కేరళ అనేకమంది ఫ్యూడల్ ప్రభువుల, రాజాల అధీనంలో ముక్కలు చెక్కలై వుంది. కాలికట్, చిరక్కల్, కొచ్చిన్, తిరువాన్కూర్ అనేవి నాలుగూ ఆనాడు అతి ముఖ్య సంస్థానాలు. కాలికట్ జామొరిన్ ఏలుబడిలో వుండేది. తిరువాన్కూరు సంస్థానం 1729 తరువాత రాజా మార్తాండవర్మ పాలనలో పేరులోకి వచ్చింది. ఆయన 18వ శతాబ్ది రాజనీతిజ్ఞుల్లో ప్రముఖుడు; అరుదైన

దూరదృష్టి, దృఢసంకల్పంతో పాటు అపూర్వ ధైర్యసాహసాలు కలిగిన వ్యక్తి. ఆయన సామంతుల్ని లొంగదీశాడు; క్విలన్, ఇలయదం ప్రాంతాల్ని జయించాడు; డచ్చివాళ్ళని ఓడించి వాళ్ళ రాజకీయాధికారానికి గోరీకట్టాడు. యూరోపియన్ అధికార్ల సహాయంతో తన సైన్యాన్ని పాశ్చాత్య పద్ధతుల్లో నిర్మించి, ఆధునిక ఆయుధాలు సమకూర్చుకున్నాడు. ఒక ఆధునిక ఆయుధాగారాన్ని కూడా నెలకొల్పాడు. తన నూతన సైన్యంతో ఉత్తర దిక్కుగా దిగ్విజయ యాత్ర చేశాడు. ఆయన ఆధ్వర్యంలో తిరువాన్కూరు రాజ్యం కన్యాకుమారి నుంచి కొచ్చిన్ దాకా విస్తరించింది. ఆయన నీటిపారుదల సౌకర్యాలు ఏర్పాటుచేశాడు; రవాణా సౌకర్యాలు మెరుగుపర్చడానికి రహదార్లు, కాలువలు నిర్మించాడు. విదేశీ వాణిజ్యానికి క్రియాశీల ప్రోత్సాహం యిచ్చాడు.

1763 నాటికి కేరళలోని చిల్లరమల్లర సంస్థానాలు యావత్తు కొచ్చిన్, తిరువాన్కూర్, కాలికట్ రాజ్యాలలో సంలీనమైపోయాయి. 1766 హైదరాలీ సైన్యాలు కేరళ దిగ్విజయ యాత్రకు బయలుదేరి జామొరిన్ ఏలుబడిలో వున్న కాలికట్‌తో సహా కొచ్చిన్ దాకా విస్తరించిన ఉత్తర కేరళని యావత్తు ఆక్రమించుకున్నాయి.

**ఢిల్లీ పరిసర ప్రాంతాలు :** మొఘల్ సామ్రాజ్యం అంతకంతకు నిర్వీర్యమైపోతున్న అదను కనిపెట్టి ప్రధాన రసపుత్ర రాజ్యాలు కేంద్ర ప్రభుత్వాధికారం నుంచి బైటపడిపోవడమే కాకుండా సామ్రాజ్యంలోని యితర ప్రాంతాల్లో సైతం తమ పలుకుబడిని విస్తరింపజేశాయి. ఫిరూక్ సియార్, మహమ్మద్ షాల పరిపాలనా కాలంలో అంబర్, మార్వార్ ప్రభువులు ఆగ్రా, గుజరాత్, మాళవ వంటి ముఖ్య మొఘల్ సుబాలకు గవర్నర్లుగా నియమించబడ్డారు.

18వ శతాబ్ది రసపుత్ర రాజుల్లో అంబర్ సంస్థానాన్ని పరిపాలించిన రాజా సవాయ్ జైసింగ్ చాలా గొప్పవాడు. ఆయన ప్రముఖ రాజనీతిజ్ఞుడు, శాసనకర్త, సంస్కర్త. వీటన్నింటినీ మించి ఆయన శాస్త్రాభిలాషి, శాస్త్రీయ విజ్ఞాన ప్రగతి అంటే ఏమిటో భారతీయులు మర్చిపోయిన యుగంలో ఆయన విజ్ఞానశాస్త్రం పట్ల విశేషమైన ఆసక్తి ప్రదర్శించినవాడు. జైపూర్ నగరాన్ని నిర్మించినవాడు ఆయనే. జైపూర్‌ని విజ్ఞాన కళాపీఠంగా రూపొందించాడు. ఒక ఖచ్చితమైన ప్లానుప్రకారం పూర్తిగా శాస్త్రీయ పద్ధతుల్లో జైపూర్ నగర నిర్మాణం జరిగింది. జైపూర్‌లోని విశాలమైన వీధులు సమకోణంలో కలుస్తూ విడిపోతాయి.

అన్నిటికన్నా ముఖ్యంగా, ఆయన గొప్ప ఖగోళ శాస్త్రవేత్త. నిర్దుష్టమైన ఉన్నతస్థాయి శాస్త్ర పరికరాలు సమకూర్చి ఒక గొప్ప నక్షత్రశాల నిర్మించాడు. ఆ పరికరాల్లో అనేకం ఆయన స్వయంగా కనిపెట్టి రూపొందించినవే. ఢిల్లీ, జైపూర్, ఉజ్జయిని, వారణాసి, మధురలలోని ఖగోళ పరిశోధనా శాలలు ఆయన పెట్టిన భిక్ష. ఆయన ఖగోళశాస్త్ర పరిశోధనలు అతి నిర్దుష్టమైనవి. ఖగోళశాస్త్రంలో అభిలాష వున్నవాళ్ళు మున్ముందు పరిశీలనలు జరపడానికి అనువుగా ఆయన ''జి మహమ్మద్ షాహీ'' అనే పేరుతో ఖగోళశాస్త్ర పట్టికలు తయారుచేశాడు. యూక్లిడ్ రాసిన ''ఎలిమెంట్స్ ఆఫ్ జామెట్రీ''ని (ప్రారంభరేఖాగణితం), త్రికోణమితి (ట్రిగ్నామెట్రీ) మీద వెలువడ్డ అనేక గ్రంథాల్ని, సంవర్గమానాల (లాగరిథమ్స్) మీద నేపియర్ రాసిన పుస్తకాల్ని సంస్కృతంలోకి తర్జుమా చేయించాడు.

**జాట్‌లు :** జాట్‌లు వ్యవసాయ వృత్తి చేసుకునే కులస్థులు. ఢిల్లీ, ఆగ్రా, మధురల చుట్టూ వున్న ప్రాంతాల్లో జాట్‌లు నివశించేవారు. మొఘల్ అధికార్ల పీడన భరించలేక మధుర పరిసరాల్లో జాట్ రైతులు తిరగబడ్డారు. జాట్ జమీందార్ల నాయకత్వాన 1669లో ఒకసారి, తరువాత 1688లోనూ జాట్ రైతాంగం తిరుగుబాటు జరిపింది. మొఘల్ ప్రభువులు తిరుగుబాట్లని అణచివేసినప్పటికీ, అవి కల్లోల ప్రాంతాలుగానే వుండిపోయాయి. ఔరంగజేబు చనిపోయాక, జాట్‌లు ఢిల్లీ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో అల్లర్లు రేపారు. జమీందార్ల నాయకత్వంలో రైతాంగ తిరుగుబాటుగా ప్రారంభమైన జాట్ ఆందోళన దోపిడీ దౌర్జన్యకాండగా భగ్నమంది. ధనికులు-పేదలు, జాగీర్దార్లు-రైతులు, హిందువులు-ముస్లింలు అనే విచక్షణ లేకుండా జాట్‌లు అందర్నీ దోచి పారేశారు. జాట్ జమీందార్లు మొఘల్ దరాగిరు కుట్రల్లో చురుగ్గా పాల్గొన్నారు. గాలివాటం కనిపెట్టి, తమ ప్రయోజనాలకనుగుణంగా పార్టీలు మారారు. చూరామన్, బిదన్‌సింగ్ అనేవాళ్ళు భరత్‌పూర్ జాట్ సంస్థానాన్ని స్థాపించారు. 1756 నుండి 1763 వరకు పరిపాలించిన సూరజ్‌మల్ కాలంలో జాట్ సంస్థానం మహా వైభవదశ అనుభవించింది. సూరజ్‌మల్ గొప్ప పరిపాలనా దక్షుడు, శూరుడు,

రాజనీతిజ్ఞుడు. తూర్పున గంగ మొదలుకుని దక్షిణాన చంబల్ దాకా; పడమట ఆగ్రా సుబా మొదలుకుని ఉత్తరాన ఢిల్లీ సుబా దాకా ఆయన జాట్ సంస్థానాన్ని విస్తరింపజేశాడు. జాట్ సంస్థానంలో మిగతా అనేక జిల్లాలతో పాటు ఆగ్రా, మధుర, మీరట్, అలీఘడ్ జిల్లాలు కూడా వుండేవి.

**బింగష్ పఠాన్లు, రోహిల్లాలు :** మహమ్మద్ ఖాన్ బింగష్ అనే ఆఫ్ఘన్ సాహసుడు ఫరూక్ సియార్, మహమ్మద్ షాలు మొఘల్ సామ్రాజ్యాన్ని ఏలే కాలంలో ఫరూకాబాద్ చుట్టుప్రక్కల భూభాగంలో తన అధికారాన్ని స్థాపించాడు. ఫరూకాబాద్ ప్రాంతమన్నది ఈనాటి అలీఘడ్-కాన్పూర్‌ల మధ్య గల భూభాగం. అట్లాగే, నాదిర్‌షా దండయాత్రలో మొఘల్ పరిపాలనా వ్యవస్థ స్థంభించిపోయిన తరుణంలో అలీ మహమ్మద్ ఖాన్ అనేవాడు రోహిల్ ఖండ్‌ని స్థాపించాడు. అది హిమాలయ పర్వతపాద సీమల్లో దక్షిణాన గంగానదికి, ఉత్తరాన కుమావోన్ కొండలకి మధ్య వుండే ప్రాంతం. మొదట్లో దానికి రాజధాని బౌరెల్లీ జిల్లాలోని (AOLAN) ఓలాన్ తరువాత రాజధాని రాయ్‌పూర్‌కి మారింది. రోహిల్లాలు అవధ్, ఢిల్లీలతోనూ, జాట్‌లతోనూ నిరంతర కలహాల్లో మునిగితేలారు.

**సిక్కులు :** 15వ శతాబ్ది ముగింపులో, గురునానక్ స్థాపించిన సిక్కు మతం పంజాబ్‌లో జాట్ రైతాంగంలోనూ, యితర క్రింది కులాల్లోనూ వ్యాప్తిపొందింది. 1606-1645 సంవత్సరాల మధ్య గురుగోవింద్ సింగ్ నేతృత్వంలో సిక్కులు సమరశీల, సైనికశక్తిగా పరివర్తన చెందడం ప్రారంభమైంది. సిక్కు గురు పరంపరలో పదవ, ఆఖరి గురువైన గురుగోవింద్ సింగ్ నాయకత్వంలో సిక్కులు ఒక రాజకీయ, సైనిక శక్తిగా రూపొందారు. 1699 తరువాత ఔరంగజేబుకు, పర్వతరాజులకు వ్యతిరేకంగా గురుగోవింద్ సింగ్ ఊపిరి సల్పకుండా యుద్ధాలు చేశాడు. ఔరంగజేబ్ మరణానంతరం గురుగోవింద్ సింగ్ బహదూర్ షా పక్షం చేరి ఉన్నత హోదా పొంది చక్రవర్తితో పాటు దక్కన్‌కు వెళ్ళాడు. అక్కడ పఠాన్ ఉద్యోగులు ఆయనని విద్రోహకరంగా హత్యచేశారు.

బందా బహదూర్ పంజాబ్ సిక్కు రైతాంగాన్ని సమీకరించి మొఘల్ సైన్యానికి వ్యతిరేకంగా ఎనిమిది సంవత్సరాలు ఘోరయుద్ధం చేశాడు. మొఘల్ సైన్యానికి సమవుజ్జీ కాకపోయినా బందా బహదూర్ వీరోచిత సమరం సాగించాడు. 1715లో మొఘలులకు బంధీగా చిక్కి దుర్మరణం పాలయ్యాడు. ఆయన మరణంతో సిక్కుల రాజ్యస్థాపన కాంక్ష వెనుకంజ వేసింది. వాళ్ళ శక్తి తాత్కాలికంగా సన్నగిల్లింది.

రంజిత్‌సింగ్ నాయకత్వంలో పంజాబ్ : 18వ శతాబ్దంలో సుకర్ చకియి మిజిల్ నాయకుడు రంజిత్‌సింగ్ పేరులోకి వచ్చాడు. శక్తి సాహసాలు కలిగిన వీరుడిగా, పరిపాలనాదక్షుడిగా, రాజకీయ చతురుడుగా రంజిత్‌సింగ్ విఖ్యాతుడు. ఆయన 1799లో లాహోర్‌ని, 1802లో అమృతసర్‌ని స్వాధీనం చేసుకున్నాడు. సట్లెజ్ నదికి పడమరవైపు వున్న సిక్కు ముఖ్యులందర్నీ తన అదుపులో పెట్టుకుని, పంజాబ్‌లో స్వతంత్ర రాజ్యం స్థాపించాడు. తరువాత కాశ్మీర్, పెషావర్, ముల్తాన్‌లను జయించాడు. పాత సిక్కు నాయకుల్ని పెద్ద జమీందార్లుగా, జాగీర్దార్లుగా మార్చివేశాడు. పూర్వం మొఘలులు ప్రవేశపెట్టిన రెవిన్యూ విధానంలో ఆయన మార్పు ఏమీ చెయ్యలేదు. పండిన పంటలో సగం భూమిశిస్తుగా నిర్ణయించాడు.

యూరోపియన్ సైనిక శిక్షకుల తోడ్పాటుతో రంజిత్‌సింగ్ పాశ్చాత్య పద్ధతుల్లో సమస్త హంగులతో కూడిన ఒక శక్తివంతమైన, క్రమశిక్షణాయుతమైన సైన్యాన్ని నిర్మించాడు. ఆయన నూతన సైన్యం కేవలం సిక్కులకు మాత్రమే పరిమితమైలేదు. గూర్ఖాల్ని, బీహారీల్నీ, పఠాన్లని, డోగ్రాల్ని, పంజాబీ ముస్లిముల్ని తన సైన్యంలో చేర్చుకున్నాడు. ఫిరంగుల తయారీకి లాహోర్‌లో ఒక ఆధునిక కర్మాగారాన్ని నెలకొల్పాడు. ఫిరంగులను పేల్చడానికి ముస్లింలను నియమించాడు. ఇంగ్లీషు తూర్పిండియా కంపెనీవారి సైన్యం తరువాత ఆసియాలో అంతటి శక్తివంతమైన సైన్యం రంజిత్‌సింగ్‌దే నంటారు.

**మహారాష్ట్ర రాజ్య వృద్ధ-క్షయం :** అంతరించిపోతున్న మొఘల్ అధికారానికి ధిక్కారం పలికిన ముఖ్య రాజ్యం మహారాష్ట్ర. మొఘలుల అనంతరం ఉత్తరాధికారం పొందిన రాజ్యాలలో మహారాష్ట్ర రాజ్యం అత్యంత శక్తివంతమైనది. నిజానికి, మొఘల్ సామ్రాజ్య విచ్ఛత్తితో ఏర్పడ్డ రాజకీయ శూన్యాన్ని భర్తీ చేయగల బలం కలిగిన ఏకైక రాజ్యం అదే. పైగా, ఆ కర్తవ్య పరిపూర్తికి అవసరమైన ఉజ్వల సేనానుల్ని, రాజనీతిజ్ఞుల్ని తయారుచేసింది మహారాష్ట్ర రాజ్యమే. కానీ, మరాఠా సర్దార్ల మధ్య సమైక్యత లేదు; ఒక అఖిల భారత సామ్రాజ్య స్థాపనకు అవసరమైన సమైక్య దృష్టి, కార్యక్రమం వాళ్ళకి కొరవడ్డాయి. అందుచేత వాళ్ళు

మొఘలుల స్థానాన్ని ఆక్రమించుకోలేకపోయారు. అయితే, మొఘల్ సామ్రాజ్యంతో నిరంతర సమరం సాగించి ద ఆన్ని నాశనం చెయయ్డం మేరకు వాళ్ళు కృతకృత్యులయ్యారు.

బాజీరావు కుమారుడు బాలాజీ బాజీరావు 1740 నుండి 1761 వరకు పీష్వాగా వున్నాడు. పీష్వా పదవి స్వీకరించేనాటికి అతని వయస్సు 18 సంవత్సరాలు. నానాసాహెబ్ అని ప్రజల్లో పేరుపడ్డాడు. యోధుడు కాకపోయినా పరిపాలనా దక్షతలో తండ్రికి తీసిపోలేదు. 1749లో ఛత్రపతి సాహూ నిస్సంతుగా మరణించాడు. ఆయన రాసిపోయిన ప్రకారం రాజ్య పరాపాలనాధికారం యావత్తు బాలాజీ బాబాజీరావుకు సంక్రమించింది. పీష్వా పదవి వంశపారంపర్య హక్కుగా స్థిరపడింది. పీష్వా వాస్తవ రాజ్యాధినేత అయ్యాడు. దానికి ప్రతీకగా, ప్రభుత్వ పీఠాన్ని పూణేకు మార్చాడు. బాలాజీ బాజీరావు తండ్రి అడుగుజాడల్లో నడిచి సామ్రాజ్యాన్ని నలుదిక్కులా ఇంకా విస్తరింపజేశాడు. మహారాష్ట్ర మహోన్నత స్థితికి వచ్చింది. మహారాష్ట్ర సైన్యాలు భారతదేశమంతటా వీరవిహారం చేశాయి. మాళవ, గుజరాత్, బుందేల్‌ఖండ్‌ల మీద మహారాష్ట్ర ఆధిపత్యం స్థిరపడింది. మహారాష్ట్రులు బెంగాల్‌మీద పదేపదే జరిపే పాడుల్ని తట్టుకోలేక బెంగాల్ నవాబు ఒరిస్సాను కట్టబెట్టాడు. దక్షిణాదిన మైసూరు, తదితర చిన్న సంస్థానాలు మహారాష్ట్రులకు లొంగిపోయి కప్పంగట్టాయి. 1760లో ఉదిల్‌వద్ద జరిగిన యుద్ధంలో నైజాం నశాము చిత్తుగా ఓడిపోయి 62 లక్షల రూపాయల ఆదాయం సమకూరే విశాల భూభాగాన్ని సమర్పించుకున్నారు. ఉత్తర హిందూస్థానంలో మహారాష్ట్రులు మొఘల్ సింహాసనానికి కీలకశక్తి అయ్యారు. 1752లో ఇమద్-ఉల్-ముల్క్ వజీరు కావడానికి తోడ్పాటు యిచ్చారు. మొఘల్ సామ్రాజ్యపు వజీరు మహారాష్ట్రుల చేతుల్లో కీలుబొమ్మ అయ్యాడు. ఢిల్లీ నుండి పంజాబుకు పయనించి అహ్మద్ షా అబ్దాలీ ప్రతనిధిని పదవీభ్రష్టుణ్ణి చేశారు. దాంతో అబ్దాలీతో తగాదా కొనితెచ్చుకున్నారు. మహారాష్ట్రులతో అమీతుమీ తేల్చుకోడానికి అబ్దాలీ సైన్యంగా భారతదేశంమీద తిరిగి దాడిచేశాడు.

ఉత్తర హిందూస్థానం పైన ఆధిపత్యం కోసం భీషణ సంగ్రామం ఆరంభమైంది. మరాఠా సర్దార్ల చేతుల్లో నానా బాధలనుభవించిన రోహిల్‌ఖండ్ నవాబు నజీబ్ ఉద్దౌలాతోనూ, అవధ్ నవాబు షుజా ఉద్దౌలాతోనూ ఆహమ్మద్ షా అబ్దాలీ మైత్రి కుదుర్చుకున్నాడు. రానున్న యుద్ధం తాలూకు ప్రాముఖ్యాన్ని గుర్తించిన పీష్వా తన మైనర్ కుమారుడి నాయకత్వంలో ఒక బలమైన సైన్యాన్ని ఉత్తరాదికి ఉరికించాడు.

1761 జనవరి 14న పానిపట్టు వద్ద ఉభయపక్షాలు తలపడ్డాయి. మరాఠా సైన్యం సంపూర్ణ ఓటమి చవిచూసింది. పీష్వా కుమారుడు విశ్వాసరావు సేనా నాయకుడు సదాశివరావు భావే అసంఖ్యాక సైన్యాధికార్లు నేలకొరిగారు. రమారమి 28,000 సైనికులు రణరంగంలో నిహతులయ్యారు. పారిపోయే మరాఠా సైనికుల్ని ఆఫ్ఘన్ అశ్వికులు వెంటబడి తరిమారు. జాట్‌లు, అహర్లు, గుజార్లు అందినమేరకు నిలువుదోపిడీ సాగించారు.

పానిపట్టు వద్ద సంభవించిన ఓటమి మహారాష్ట్రులకు చావుదెబ్బ. మహారాష్ట్రులు ఎందరో విలువైన యోధుల్ని పోగొట్టుకున్నారు. వారి రాజకీయ ప్రతిష్ఠ అడుగంటిపోయింది. అన్నిటికన్నా, మహారాష్ట్ర ఓటమి వల్ల ఇంగ్లీషు తూర్పిండియా కంపెనీకి బెంగాల్‌లోనూ, దక్షిణ భారతదేశంలోనూ తన అధికారాన్ని దృఢపర్చుకోడానికి అవకాశం దొరికింది. అయితే, యీ విజయంవల్ల ఆఫ్ఘన్లకు లాభించినదేమీ లేదు. కనీసం పంజాబును కూడా తమ గుప్పిట్లో పెట్టుకోలేకపోయారు. వాస్తవానికి, మూడవ పానిపట్టు యుద్ధం భారతదేశాన్ని ఎవరు పరిపాలించాలనేదానికన్నా ఎవరు పరిపాలించకూడదో నిర్ణయించింది. భారతదేశంలో బ్రిటీషు అధికార విజృంభణకు దారి ఏర్పడింది.

బ్రిటీషువాళ్ళు తమ ఆధిపత్యానికి అడ్డువచ్చే మరాఠా సవాలుని అంతంచెయ్యడానికి నిశ్చయి,చుకున్నారు. మరాఠా సర్దార్ల మధ్య రగిలే అంతరంగిక వైరాల్లో బ్రిటీషువాళ్ళు జిత్తులమారి ఎత్తులు వేసి, వాళ్ళలో చీలికలు తెచ్చి 1803-1805, 1816-1819 సంవత్సరాల మధ్య జరిగిన రెండవ, మూడవ మరాఠా యుద్ధాల్లో, అందర్నీ విడివిడిగ లొంగగొట్టారు. పీష్వా పదవిని రద్దుచేశారు. కొన్ని మహారాష్ట్ర సంస్థానాలు అనుబంధ రాజ్యాలుగా కొనసాగడానికి బ్రిటీషు అనుమతి యిచ్చారు.

మొఘల్ సామ్రాజ్యంపైన అదుపును చెలాయించి, విశాల భారత భూభాగంలో తన స్వంత సామ్రాజ్యాన్ని స్థాపించుకోవాలనుకున్న మహారాష్ట్ర స్వప్నం కేవలం కలగానే మిగిలిపోయింది. మొఘల్ సామ్రాజ్యం ఏ క్షీణయు సాంఘిక వ్యవస్థకి ప్రాతినిధ్యం వహించిందో అదే క్షీణ వ్యవస్థకి మహారాష్ట్ర

సామ్రాజ్యం ప్రాతినిధ్యం వహించింది. కాబట్టి మొఘలులు ఏ అంతర్గత బలహీనతలవల్ల దెబ్బతిన్నాయో, అవే మహారాష్ట్రుల్ని కూడా దెబ్బతీశాయి. ఈ మౌలిక కారణాల వల్ల విశాల సామ్రాజ్యాన్ని ఏలాలనే మహారాష్ట్రుల కల ఫలించలేదు. మహారాష్ట్ర సరంజామీ పద్ధతి మొఘల్ జాగీరు పద్ధతిని పోలివున్నట్లుగానే మరాఠా సర్దార్లు సైతం అచ్చు కడపటి మొఘల్ కాలం నాటి జాగీర్దార్లకి తమ్ముళ్ళులాగా తయారయ్యారు. శక్తివంతమైన కేంద్రప్రభుత్వాధికారం సాగినంతకాలం, ఉమ్మడి శత్రువైన మొఘల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, మహారాష్ట్రులు సమైక్యంగా వుండవలసిన అవసరం గుర్తుంచుకున్నంతకాలం అందరూ ఒక కూటమిగా కొనసాగారు. కానీ, అవకాశం వచ్చీ రాగానే ఎవరికి వాళ్ళ స్వపరిపాలనాధికారం ప్రకటించుకోవడానికే మొగ్గుచూపారు. మొఘల్ సర్దార్‌కన్నా మరాఠా సర్దార్లు యింకా క్రమశిక్షణ లేనివాళ్ళు. కనీసం వాళ్ళు ఒక నూతన ఆర్థిక పద్ధతినైనా రూపొందించుకున్నారా అంటే అదీ లేదు. విజ్ఞాన, సాంకేతి శాస్త్రాల్ని వాళ్ళు ప్రోత్సహించలేకపోయారు. వ్యాపార వాణిజ్యాలలో బొత్తిగా శ్రద్ధచూపలేకపోయారు. వీళ్ళ రెవిన్యూ విధానం మొఘల్ పద్ధతికి నకలుగా తయారైంది. వాళ్ళ పరిపాలనా నిర్వహణ కూడా మొఘల్ అడుగుజాడల్లోనే నడిచింది. మొఘలుల మాదిరిగానే మహారాష్ట్ర ప్రభుత్వం కూడా నిస్సహాయులైన రైతాంగాన్ని ముక్కుపిండి పన్నులు వసూలుచేసుకోవడం మీదనే ప్రధానంగా దృష్టి కేంద్రీకరించింది. ఉదాహరణకి, మొఘల్ ప్రభుత్వం మాదిరిగానే మహారాష్ట్ర ప్రభుత్వం కూడా పండిన పంటలో దాదాపు సగం శిస్తుకింద వసూలుచేసింది. కనీసం మొఘలుల సౌష్టవ పరిపాలనైనా చేశారు. మహారాష్ట్రులు తమ రాజ్యానికి వెలుపల వున్న భూభాగంలో అదీ చేయలేకపోయారు. భారత ప్రజల్లో విశ్వాసాన్ని రేకెత్తించడంలో మొఘలులు సాధించిన మాత్రపు విజయాన్ని కూడా మహారాష్ట్ర పాలకులు సాధించలేకపోయారు. వాళ్ళ ఆధిపత్యం ఒక్క బలప్రయోగంమీద మాత్రమే ఆధారపడివుంది. భారతదేశంలో బ్రిటీషువారి పెచ్చుపెరిగిపోయే అధికారానికి విరుగుడుగా మహారాష్ట్రుల తమ రాజ్యాన్ని ఆధునిక రాజ్యాంగాన్నయినా రూపొందించగలిగి వుండవలసింది. కానీ వాళ్ళు యిక్కడ కూడా విఫలమయ్యారు.

18వ శతాబ్దంలో అనేక ప్రాంతాలలో ఎడతెగకుండా ప్రజ్వరిల్లిన యుద్ధాలు, శాంతిభద్రతల లోపం దేశంలో అంతర్గత వ్యాపారానికి హానిచేశాయి. కొన్ని దిశల్లో కొంతమేరకి విదేశీ వ్యాపార వాణిజ్యాల్ని స్థంభింపజేశాయి. అధికారం కోసం పోటీలుపడే ప్రతిస్పర్ధులు, విదేశాల నుంచి విరుచుకుపడే దురాక్రమణదార్లు అనేక వర్తక కేంద్రాల్ని లూటీచేశారు. వర్తకమార్గాల నిండా సంఘటితులైన దోపిడీతండాలు యధేచ్ఛగా సంతరించాయి. వర్తకుల్ని, వాళ్ళ బిడార్లని నిలువుదోపిడీచేశారు. ఆఖరికి సామ్రాజ్యంలో ప్రధాన నగరాలైన ఢిల్లీ-ఆగ్రాల మధ్య రాజబాటమీద సైతం దోపిడీముఠాల ప్రాబల్యంవల్ల ప్రయాణ భద్రత లేకుండాపోయింది. పైగా, సంస్థానాధీశులు, స్థానిక నాయకులు అసంఖ్యాకంగా పెరిగిపోవడంతో సుంకాలు వసూలుచేసే చౌకీలు హద్దూ ఆపూ లేకుండా వృద్ధి అయ్యాయి. ప్రతిచోటా ప్రభువూ రాబడిని పెంచుకోడానికి తన భూభాగంగుండా ప్రయాణంచేసే వ్యాపార సంస్థలపైన విపరీతంగా సుంకాలు విధించారు. ఇవన్నీ వ్యాపారరంగాన్ని ఊహించలేనంత పెద్ద దెబ్బ తీశాయి. విలాసవస్తువుల్ని విపరీతంగా వాడే జాగీర్దార్ల వంటి కులీనలు దెబ్బతినిపోయిన విదేశీ వాణిజ్యాన్నే కాకుండా, దేశంలోపల జరిగే వర్తక వ్యాపారాన్ని కూడా దెబ్బతీశారు.

వ్యాపారాన్ని దెబ్బతీసిన రాజకీయ కారణాలు నగర పరిశ్రమల్ని సైతం భ్రష్టుపట్టించాయి. పారిశ్రామికాభివృద్ధితో కలకలలాడే వ్యాపారకేంద్రాలు, అనేక సంపన్న నగరాలూ కళావిహీనమై విధ్వంసమైపోయాయి. ఢిల్లీని నాదిర్‌షా నిలువుదోపిడీ చేసేశాడు; లాహోర్, ఢిల్లీ, మధుల నగరాల్ని అహ్మద్ షా అబ్దాలీ కొల్లగొట్టాడు; ఆగ్రాని జాట్‌లు దోచేశారు; గుజరాత్ నగరాల్ని, సూరత్, దక్కన్ పట్టణాన్ని మహారాష్ట్ర సర్దార్లు పీల్చి పిప్పిచేశారు; సర్హింద్‌ని సిక్కులు పీక్కుతిన్నారు. ఇట్లాంటి ఉదాహరణలు ఒకటా, రెండా కోకొల్లలు. అట్లాగే ఫ్యూడల్ వర్గాల దరాగిరులో కులీనవర్గాల అవసరాల్ని తీర్చే వృత్తిపనివాళ్ళు తమ పోషకులు దివాలాతియ్యడంతో తాము డీలాపడిపోయారు. అంతర్గత, విదేశీ వ్యాపార వాణిజ్యాలు క్షీణించిపోవడంవల్ల కూడా వృత్తిపనివాళ్ళ నోటిదగ్గర కూడు పడిపోయింది. ఇంత అల్లకల్లోల పరిస్థితుల్లో కూడా దేశంలో కొన్ని ప్రాంతాల్లో యూరప్ వర్తక సంస్థల వ్యాపార కార్యకలాపాలు ఫలితంగా కొన్ని పరిశ్రమలు బాగా పుంజుకున్నాయి.

ఈ సందర్భంగా భారతీయుల మహత్తర నైపుణ్యాన్ని ప్రశంసిస్తూ ఒక ఇంగ్లీషు పరిశీలకుడు యిలా రాశాడు : ''నౌకా నిర్మాణంలో భారతీయులు తాము ఇంగ్లీషువాళ్ళ వద్ద నేర్చుకున్నదానికన్నా బహుశా యింకా

ఎక్కువే తిరిగి ఇంగ్లీషువాళ్ళకు నేర్పారు''. భారతీయులు నిర్మించిన అనేక నౌకల్ని ఐరోపా వర్తక సంస్థలు తమ వాడకంకోసం కొనుగోలు చేశారు.

వాస్తవానికి 18వ శతాబ్ది ప్రభాతకాలంలో భారతదేశం ప్రముఖ ప్రపంచ పారిశ్రామిక, వాణిజ్య కేంద్రాల్లో ఒకటి.

**విద్య :** 18వ శతాబ్దపు భారతదేశంలో భారతీయ విద్య ఒసగిన జ్ఞానం, సాహిత్యం, న్యాయశాస్త్రం, మతం, వేదాంతం, తర్కశాస్త్రాల మేరకే పరిమితమైంది.

భౌతిక, ప్రకృతిశాస్త్రాలు, సాంకేతిక విజ్ఞానం, భూగోళశాస్త్రం వగైరాల అధ్యయనం భారతీయ విద్యలో పరిమితం.

**సామాజిక, సాంస్కృతిక జీవనం :** 18వ శతాబ్దంలో సామాజిక జీవనం, సంస్కృతి గతంమీద ఆధారపడి స్తబ్దంగా వుండిపోయాయి. దేశమంతటా ఒకే రకమైన సాంస్కృతిక, సామాజిక ధోరణులు లేని మాటా నిజమే. హిందువులంతా, ముస్లిములంతా రెండు వేరువేరు సమాజాలుగా చీలిపోయిలేరు. మతం, ప్రాంతం, తెగ, భాష, కులం అన్నవి ప్రజల్ని విడదీశాయి. ఇంకా చెప్పాలంటే, మొత్తం జనాభాలో అత్యల్ప సంఖ్యాకులు వున్న ఉన్నతవర్గాల సామాజిక జీవనం, సంస్కృతి, క్రింది తరగతి ప్రజల జీవన, సంస్కృతులకు అనేక విషయాల్లో భిన్నంగా వుండేది.

హిందువుల సామాజిక జీవనంలో కులం ప్రధానమైన అంశం. ధర్మశాస్త్రాల్లో చెప్పబడ్డ నాలుగు కులాలే కాకుండా, హిందూ ప్రజలు అసంఖ్యాక ఉప కులాలుగా చీలిపోయారు. వాటి స్వభావం, ప్రాంతాన్నిబట్టి మారిపోయేది. వర్ణవ్యవస్థ ప్రజల్ని నిక్కచ్చిగా చీల్చి, సాంఘిక వర్గీకరణలో వేర్వేరు కులాల స్థానాన్ని శాశ్వతంగా నిర్ణయించింది. బ్రాహ్మణుల నాయకత్వంలో అగ్రవర్ణాలు సమస్త సాంఘిక గౌరవ ప్రతిష్టల్ని, ప్రత్యేక హక్కుల్ని గుత్తకొన్నాయి. కులాచారాలు అతి కఠోరంగా అమలుజరిగాయి. వర్ణాంతర వివాహాలకు వీలులేదు. భిన్న కులాల వారు కలిసి భోజనం తీసుకోడానికి సంబంధించి కూడా విధి నిషేధాలున్నాయి. చాలా సందరాగిల్లో, క్రింది కులాలవారు ముట్టుకున్న ఆహారపదార్థాల్ని అగ్రకులాలవారు అంటుకోరు. కొద్ది మినహాయింపులున్నప్పటికీ, కులాలనుబట్టి వృత్తులు నిర్ణయమయ్యాయి. కులసంఘాలు, పంచాయితీలు, కులపెద్దలు కులనిబంధనల్ని అతి కఠినంగా అమలుపర్చారు. ఉల్లంఘన జరిగిన సందరాగిల్లో జరీమానాలు, ప్రాయశ్చిత్తాలు, కులబహిష్కరణ వగైరా దండనలు విధించారు. ఆనాటి భారతదేశంలో కులం ప్రజల్ని చీల్చిన ప్రధాన శక్తి. దేశ సమైక్యతని విచ్ఛిన్నంచేసిన శక్తి కూడా. ఒకే గ్రామంలో లేదా ప్రాంతంలో జీవించే హిందూ ప్రజల్ని కులవ్యవస్థ అనేక కణాలుగా ఛేదించింది. ఉన్నత పదవిలో, అధికారంలో వున్న వ్యక్తి ఉన్నత సామాజిక హోదా సంపాదించడం సాధ్యమైన విషయమే. 18వ శతాబ్దపు హోల్కర్ వంశాన్ని ఉదాహరణగా తీసుకోవచ్చు. అరుదే అయినప్పటికీ కొన్ని సందరాగిల్లో ఒక యావత్తు కులం వర్ణవ్యవస్థలో పైమెట్టుకి ఎక్కింది.

ఇస్లాం మతం సాంఘిక సమానతని నిర్దేశించినప్పటికీ, ముస్లింలు సైతం జాతి, వర్ణ, తెగ, అంతస్థుల తేడాలతో చీలిపోయారు. షియా, సున్నీ శాఖల కులీనులు మత విభేధాల కారణంగా పరస్పరం కలహించిన సందరాగిలు కొన్ని వున్నాయి. ఇరానీ, తురానీ, ఆఫ్ఘన్, హిందుస్థానీ ముసల్మాను సర్దార్లు, అధికార్లు ఒకరికొకరు వేరుగా దూరంగా వుండేవాళ్ళు. ఇస్లాం మతంలోకి మారిన అసంఖ్యాక హిందువులు తమ కులాన్ని కూడా కొత్త మతంలోకి తీసుకుపోయారు. హిందువులుగా వున్నప్పుడు పాటించినంత కఠినంగా కాకపోయినా, అక్కడా కులం పట్టింపులు మర్చిపోలేదు. కులీనులు, పండితులు, పురోహితులు, సైనికాధికార్లు మొదలైన షరీఫ్ ముస్లింలు క్రింది వర్గాలకు చెందిన ఆజ్‌లఫ్ ముస్లిముల్ని అగ్రవర్ణ హిందువులు అధమ వర్ణ హిందువుల్ని చూసినట్లుగానే చూశారు.

### *18వ శతాబ్దం నాటి భారతీయ కుటుంబ వ్యవస్థ పితృస్వామికం*

ఒక్క కేరళలో మాత్రం మాతృస్వామ్య కుటుంబ వ్యవస్థ వుంది. కేరళకు వెలుపలి దేశంలో స్త్రీలమీద పురుషులదే సంపూర్ణాధిపత్యం. తల్లులుగా, భార్యలుగా జీవించడమే స్త్రీ ధర్మమని భావించబడింది. అయితే స్త్రీలు ఆ పాత్రల్ని నిర్వహించేటప్పుడు మర్యాద, మన్నన చూపబడ్డాయి. యుద్ధకలంలోనైనా, అరాచకత్వం తలెత్తిన రోజుల్లోనైనా స్త్రీలని సాధారణంగా ఎవరూ అవమానించేవాళ్ళు కాదు. పైగా వాళ్ళని

గౌరవంగా ఆదరించేవాళ్ళు.

కానీ ఆనాటి స్త్రీలు స్వంత వ్యక్తిత్వమనేది ఎరుగరు. దీనికి మినహాయింపులు లేకపోలేదు. 1766 నుండి 1796 వరకు అహల్యాబాయి ఇండోర్‌ని ఘనంగా పరిపాలించింది. 18వ శతాబ్ది రాజకీయాల్లో అనేకమంది హిందూ ముస్లింల మహిళలు ముఖ్యమైన పాత్ర నిర్వహించారు. ఉన్నతవర్గాల స్త్రీలు యిల్లు దాటి బైట పనిచేసే ప్రసక్తే లేదు. రైతుల యిల్లాళ్ళు సాధారణంగా పొలంపని చేసేవాళ్ళు. ఇంకా పేదస్త్రీలు కుటుంబాన్ని పోషించుకోవడం కోసం బైట పనిపాట్లు చేసేవాళ్ళు. ఉత్తర హిందుస్థానంలో ఉన్నతవర్గాల స్త్రీలలో పర్దా పద్ధతి సర్వసాధారణం. కానీ, దక్షిణ భారతదేశంలో యీ పద్ధతి వుండేది కాదు.

వర్ణవ్యవస్థ కాకుండా, ఆ శతాబ్దంలో భారతదేశాన్ని పీడించిన మరో రెండు సాంఘిక దురాచారాలు కూడా వున్నాయి. ఒకటి, సతీసహగమనం; రెండు, వితంతువుల హైన్యస్థితి. భర్త చనిపోతే, భార్య అతనితోపాటు చితలో సజీవంగా దహనమయ్యే ద ఆరుణాన్ని సతీసహగమనం అంటారు. ఈ దురాచారం రాజపుతానా, బెంగాల్, ఉత్తర భారతదేశంలోని ఇంకా కొన్ని ప్రాంతాల్లో ప్రబలంగా వుండేది. దక్షిణాదిన దీని ఊసే తెలీదు. మహారాష్ట్రులు కూడా సతీసహగమనాన్ని ప్రోత్సహించలేదు. రాజపుటానా, బెంగాల్ రాష్ట్రాల్లో కూడా బడా జీమందార్లు, రాజులు, అగ్రవర్ణాల యిళ్ళలో మాత్రమే యీ ఆచారం అమలుజరిగింది. ఉన్నత వర్గాలకు, అగ్రవర్ణాలకు చెందిన వితంతువులు పునర్వివాహం చేసుకునే వీలు లేదు. కొన్ని ప్రాంతాలలో, కొన్ని కులాల్లో -- ముఖ్యంగా మహారాష్ట్ర బ్రాహ్మణేతరుల్లో, ఉత్తర హిందుస్థానంలో పర్వప్రాంతాల జాట్ కులస్థుల్లో వితంతు వివాహాలు సర్వ సాధారణం. మామూలుగా హిందూ వితంతువు పరిస్థితి బహు దయనీయమైనది. ఆవిడ కట్టూ, బొట్టూ, తిండి, కదలికలకి సంబంధించి నానా రకాల నియమాలు, నిషేధాలు వున్నాయి. ఆవిడ యీ ఐహిక సుఖాలన్నీ పరిత్యజించి భర్త తరపు కుటుంబం సభ్యులకో లేదా సోదరుని కుటుంబంలోనివాళ్ళకో నిస్వార్థంగా చాకిరీచెయ్యాలి. అంటే ఆమె తన శేషజీవితం ఎవరింట గడిపితే ఆ యింట్లోవారికి బండెడు చాకిరీ చేసిపెట్టాలి.

తాయూననవర్ (1706-44) అనే కవి తమిళంలో శక్తివంతమైన కవిత చెప్పాడు. ఆయన తన కవితలో కులవ్యవస్థకు, దేవాలయ నియమాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తంచేశాడు.

భారతీయ సంస్కృతి తాలూకు ప్రధాన బలహీనత విజ్ఞానశాస్త్ర రంగంలో బైటపడింది. ఆ నూరు సంవత్సరాలూ భారతదేశం శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన రంగాలలో పాశ్చాత్య దేశాలకన్నా చాలా వెనకబడి వుంది. అప్పటికి 200 సంవత్సరాలుగా ఆర్థిక విజ్ఞాన శాస్త్ర రంగాలలో పశ్చిమ ఐరోపా విప్లవాత్మకమైన మార్పులకు లోనవుతూ వెలుగులోకి వచ్చాయి. నూతన శాస్త్రీయ సాంకేతిక పరికరాలు వినియోగంలోకి తేబడ్డాయి. పాశ్చాత్య మేధోజగత్తులో శాస్త్రీయ దృక్పథం వెల్లివిరిసింది. యూరోపియన్ల, యూరోపియన్ సంస్థల, వ్యవస్థల తాత్విక, రాజకీయ, ఆర్థిక దృష్టిని యీ ప రిణామం విప్లవ విలసితం చేసింది. యూరప్‌లో పరిస్థితి యిలా వుండగా, గణిత, ప్రకృతి శాస్త్రాలకు ఒకనాడు గణనీయ సేవచేసిన భారతీయులు యీ శాస్త్రాల్ని గడచిన అనేక శతాబ్దాలుగా నిర్లక్ష్యంచేస్తూ వచ్చారు.

ఆనాడు హిందూ ముస్లిం ప్రజల మధ్య నెలకొన్న స్నేహసంబంధాలు నాటి భారతీయ జీవనంలో ఒక ఆరోగ్యకరమైన ధోరణి. ప్రభువర్గీయులు, మతా నాయకులు తమలో తాము ఎడతెగకుండా పోరాడుతున్నా, వాళ్ళ పోరాటాలు, మైత్రీ సంబంధాలు మత సంబంధమైన తేడాల్ని బట్టి సాగలేదు. మరో మాటలో చెప్పాలంటే, వాళ్ళవి లౌకిక రాజకీయాలు, నిజానికానాడు మత వైషమ్యాలుగానీ, మత అసహనంగానీ మచ్చుకైనా లేవు. ఉన్నత, దిగువ వర్గాల తేడా లేకుండా ప్రజలందరూ ఒకరి మతాన్ని ఒకరు గౌరవించుకునేవారు. అద్వితీయమైన సహనశీలం, సామరస్యం సమాజంలో వెల్లివిరిశాయి. ''హిందూ, ముస్లిం ప్రజల మధ్య పరస్పర సంబంధాలు అన్నదమ్ముల బాంధవ్యాన్ని తలపించాయి.'' పల్లెటూళ్ళలోగానీ, పట్నాల్లోగానీ ప్రజలంతా మత విభేదాలు మర్చిపోయి పరస్పరం తమ సుఖదుఃఖాలు పంచుకున్నారు.

హిందూ రచయితలు పర్షియన్ భాషలో రాశారు. ముస్లిం రచయితలు హిందీ, బెంగాలీ, యింకా తదితర దేశభాషల్లో గ్రంధరచన చేశారు.

ఉర్దూబాషా సాహిత్యాల వికాసం హిందూ-ముస్లిం ప్రజల మధ్య కొత్త ఉమ్మడి వేదికను రూపొందించింది.

హిందూ ప్రజల్లో భక్తి ఉద్యమ వ్యాప్తి ఫలితంగానూ, ముస్లిం ప్రజల్లో సూఫీమార్గ విస్తరణ ఫలితంగానూ గడచిన కొన్ని శతాబ్దాల్లో పెల్లుబికిన అన్యోన్య ప్రభావం, గౌరవం మత సంబంధమైన రంగంలో సైతం తరిగిపోకుండా పెరుగుతూనేవచ్చాయి. అసంఖ్యాక హిందూ ప్రజలు ముస్లిం యోగులకు పూజలు చేశారు. అలాగే, ముస్లిం ప్రజలు హిందూ దేవతలకు, యోగులకు సమాన భక్తి ప్రపత్తులు ప్రదర్శించారు. ముస్లిం పాలకులు, ప్రభువులు, సామాన్య ప్రజలు హోలీ, దీపావళి, దుర్గాష్టమి వగైరా హిందువుల పండుగల్లో, సంబరాల్లో ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు. అట్లాగే హిందువులు మొహర్రం ఊరేగింపుల్లో పాల్గొన్నారు.

***ఐరోపా వర్తక స్థావరాల ఆరంభం***

యూరప్‌తో భారతదేశానికి వ్యాపార సంబంధాలు ప్రాచీక గ్రీకు కాలం నాటి నుంచి ఉన్నాయి. మధ్య యుగాల కాలంలో యూరప్, భారతదేశం, ఆగ్నేయ ఆసియాల మధ్య అనేక మార్గాల గుండా వ్యాపారం సాగింది. ఒకటి, పర్షియన్ సింధు శాఖ వెంబడి సముద్రమార్గం, అక్కడ నుంచి ఇరాక్, టర్కీల గుండా భూమార్గం, ఆ తరువాత మళ్ళీ సముద్రమార్గాన లెనిన్, జెనోవాలు చేరుకోవడం. ఇక రెండవ మార్గం ఎర్రసముద్రం గుండా ప్రయాణంచేసి భూమార్గాన ఈజిప్టులోని అలెగ్జాండ్రియా రేవు చేరుకుని అక్కడి నుండి సముద్రమార్గంలో వెనిస్, జెనోవాలు చేరుకోవడం. ఇవి రెండూ కాక మూడవ మార్గం యింకొకటి వుంది. అది వ్యాపారస్తులు తరచూ ఉపయోగించని భూమార్గం. ఆ మార్గం భారత వాయువ్య సరిహద్దు కనుమల గుండా పోయి, మధ్య ఆసియా రష్యాలను దాటి బాల్టిక్ సముద్రతీరాన్ని చేరేది.

యూరప్ ప్రజలకు తూర్పు దేశాల సుగంద ద్రవ్యాలు లేకపోతే పూ ట గడిచేదికాదు. వాటికి యూరప్ మార్కెట్లలో అపరిమితమైన ధర పలికేది. శీతాకాలంలో యూరప్ ప్రజలు ఉప్పు, మిరియపు పొడిలో ఊరవేసిన మాంసాహారం మీద బ్రతికేవాళ్ళు కాబట్టి వాళ్ళకు సుగంధ ద్రవ్యాలు నిత్య జీవితావసరంగా మారాయి. ఫలితంగా భారతీయుల ఆహారంలో మాదిరిగానే యూరప్ ప్రజల ఆహారంలో కూడా 17వ శతాబ్దం దాకా సుగంద ద్రవ్యాల్ని పుష్కలంగా దట్టించేవాళ్ళు.

1494లో స్పెయిన్ దేశస్తుడు కొలంబస్ భారతదేశాన్ని చేరుకోవాలని బయలుదేరి అమెరికా ఖండాన్ని కనిపెట్టాడు. 1498 పోర్చుగల్ దేశీయుడు వాస్కోడిగామా యూరప్ నుండి ఇండియాకు ఒక నూతన సముద్ర మార్గాన్ని కనిపెట్టారు.

వాస్కోడిగామా ఆఫ్రికా ఖండాన్ని చుట్టి గుడ్‌హూప్ అగ్రం మీదుగా ముందుకు పయనించి భారత పశ్చిమతీరంలో కాలికట్‌ని చేరాడు. భారతదేశంలో ఓడ నిండా సరుకు నింపుకుని తిరిగి పోర్చుగల్ చేరాడు. సముద్రయానంలో అతనికి ఖర్చు అరవై రెట్లు రేటు మీద తెచ్చిన సరుకుని అమ్మేశాడు. ఇవీ నౌకాయానంలో కనిపెట్టిన తదితర నూతన విషయాలు ప్రపంచ చరిత్రలో ఒక కొత్త అధ్యాయాన్ని సృష్టించాయి. అమెరికా ఖండాన్ని కనిపెట్టడం, భారతదేశానికి గుడ్‌హోప్ అగ్రం మీదుగా నూతన సముద్రమార్గాన్ని కనిపెట్టడం అనేవి ''మానవజాతి చరిత్రలో నమోదైన రెండు అత్యంత ప్రధానమైన, మహత్తర సంఘటనలుగా'' ప్రముఖ ఆర్థికవేత్త ఆడం స్మిత్ అభివర్ణించాడు.

ఆఫ్రికా ఖండం, యూరోపియన్లు 15వ శతాబ్ది మధ్య కాలంలో ఆఫ్రికాలోకి చొచ్చుకుపోయారు. తొలిదినాల్లో, ఆఫ్రికా బంగారం, దంతం విదేశీయుల్ని ఆకర్షించాయి. రానురాను, వాళ్ళు బానిస వ్యాపారంమీద దృష్టి కేంద్రీకరించారు. 16వ శతాబ్దంలో స్పెయిన్, పోర్చుగల్‌లు యీ వ్యాపారాన్ని గుత్తగొన్నాయి. ఆ తరువాత డచ్చి, ఫ్రెంచి, బ్రిటీషు వర్తకులు ఆధిక్యత సంపాదించారు. 1650 తరువాత ఏటా వేలాది ఆఫ్రికన్ బానిసలు పడమటి దీవుల్లోను (వెస్టిండీస్), ఉత్తర, దక్షిణ అమెరికాలలోనూ విరివిగా అమ్ముడుపోయారు. ఈ బానిసనౌకలు యూరప్‌లో తయారైన వస్తువుల్ని ఆఫ్రికాతీరంలో దించి, ఆ సరుకును మారకంవేసి, ఆఫ్రికా మనుషుల్ని కొనిపారేసి అట్లాంటిక్ మహాసముద్రం మీదుగా అమెరికా చేర్చాయి. యూరప్ వర్తకులు ఆఫ్రికా బానిసల్ని తోటలు, గనుల యజమాన్లకు తెగనమ్మి, వాళ్ళ సరుకుని ఓడల్లో నింపుకుని తిరిగి యూరప్‌లో లాభాకమ్ముకున్నారు. ఈ ముప్పేట వ్యాపారంలో మూటకట్టుకున్న ముల్లెమీదనే ఇంగ్లాండ్, ఫ్రాన్స్ దేశాల వాణిజ్యాధిక్యత ఆధారపడివుంది.

ఎందరు ఆఫ్రికన్లని బానస సంతల్లో తెగనమ్మిపారేశారనే ఖచ్చితమైన లెక్కలు చరిత్రలో

దొరకకపోయినా, వాళ్ళ సంఖ్య 15-50 మిలియన్ల మధ్య (కోటిన్నర, అయిదు కోట్ల మధ్య) వుండవచ్చుని చరిత్రకారుల అంచనా.

ఒకవైపు, భారీయెత్తున ఇలా మనుషుల్ని తరలించుకుపోవడంవల్ల ఆఫ్రికాదేశాలు, సమాజాలుగా అవిటివైపోయాయి. మరోవైపు, యీ బానిస వ్యాపారంమీద ఆధారపడి పశ్చిమ యూరప్, ఉత్తర అమెరికాలు సౌభాగ్యవంతమయ్యాయి. బానిసల శ్రమమీద పండే తోటలు సిరుతొలికాయి. ఇంకా యీ బానిస వ్యాపారంలోనూ, వాణిజ్య పంటల తోటలమీద వచ్చిపడ్డ లాభాలు 18, 19 శతాబ్దాలలో ఆవిరాగివించిన పారిశ్రామిక విప్లవానికి పెట్టుబడులు సమకూర్చిపెట్టాయి. అట్లాగే భారతదేశం నుంచి గుంజుకున్న సంపదకూడా తరువాత అదే పాత్ర నిర్వహించింది.

1686లో ఇంగ్లీషువాళ్ళకి, మొఘల్ చక్రవర్తికి మధ్య శత్రుత్వం భగ్గుమన్నది. ఇంగ్లీషువాళ్ళు హుగ్లీని కొల్లగొట్టి, చక్రవర్తిమీద యుద్ధం ప్రకటించడంతో యీ ఉభయుల మధ్య శత్రుత్వపు సెగలు రేగాయి. వాళ్ళు పరిస్థితిని తప్పుగా అర్ధంచేసుకుని, మొఘల్ బలాన్ని తక్కువ అంచనాకట్టారు. ఔరంగజేబు మొఘల్ సామ్రాజ్యంముందు తూర్పిండియా కంపెనీ బలగం బ్రహ్మాస్త్రం బారిపడ్డ పిచ్చుక గుంపు. ఆ యుద్ధం ఇంగ్లీషువాళ్ళని విధ్వంసంచేసింది. మొఘలు ఇంగ్లీషువాళ్ళని బెంగాల్‌లో వాళ్ళ ఫ్యాక్టరీల నుంచి తరిమికొట్టారు. వాళ్ళు గంగా ముఖద్వారంలో రోగాల పుట్టగా మారిన ఒక దీవిలో తలదాచుకోవలసి వచ్చింది. సూరత్, మచిలీపట్నం, విశాఖపట్నాలలోని ఇంగ్లీషు ఫ్యాక్టరీని మొఘలులు ఆక్రమించుకున్నారు. బొంబాయి కోటని ముట్టడించారు. మొఘల్ శక్తి ఎదుర్కోగలిగే పాటి సత్తా తమకింకా రాలేదని వాళ్ళు అప్పటికి గ్రహించారు. మళ్ళీ అర్జీదార్ల అవతారమెత్తారు. తాము చేసిన నేరాలను క్షమించమని చేతులు జోడించారు. స్వదేశీ రాజుల రక్షణ క్రింద తాము మళ్ళీ వ్యాపారం ప్రారంభించడానికి సిద్ధంగా వున్నామని చెప్పుకున్నారు. స్పష్టంగా వాళ్ళు గుణపాఠం నేర్చుకున్నారు.

పైకి అమాయకంగా, నిరపాయకరంగా కనిపించే యీ విదేశీ వర్తకులు ఒకనాడు దేశానికి పెద్ద పీడగా తయారువుతారని తెలుసుకునే అవకాశం వాళ్ళకు లేదు. పైగా, కంపెనీవాళ్ళు విదేశీ వాణిజ్యం వల్ల ఇక్కడ వృత్తిపనులవాళ్ళు, వ్యాపారస్తుల లాభం పొందుతారు గదా అనుకున్నారు. తద్వారా ఖజానాక్కూడా లాభం కలిసొస్తుందని భావించారు. ఇంగ్లీషువాళ్ళు పదాతిబలంలో బలహీనంగా వున్నప్పటికీ, నౌకాబలంల దిట్టంగా ఆరితేరివున్నారు. కాబట్టి ఇరాన్, పశ్చిమాసియా, ఉత్తర, తూర్పు ఆఫ్రికా, తూర్పు ఆసియా వగైరా విదేశీ సీమలతో సాగుతున్న భారత వ్యాపార వాణిజ్యాల్ని, నౌకల్ని పూర్తిగా ధ్వంసం చేయగల శక్తి సామర్ధ్యాలు ఇంగ్లీషువాళ్ళకున్నాయి. ఈ కారణంగా వాళ్ళు తిరిగి వ్యాపారాన్ని ఆరంభించుకోడానికి ఔరంగజేబు అనుమతి దయజేశాడు. నష్టపరిహారం కింద లక్షా యాభైవేల రూపాయలు వాళ్ళచేత కక్కించాడు. 1691లో బెంగాల్‌వాళ్ళకి వాణిజ్య సుంకాల నుంచి మినహాయింపు లభించింది. ఆ రాయితీకి ప్రతిఫలంగా వాళ్ళు ఏటా 3,000 రూపాయలు మొఘల్ ప్రభుత్వానికి కట్టటానికి ఒప్పుకున్నారు. 1698లో సుతానతి, కలికతా, గోవిందాపూర్ అనే మూడు గ్రామాలమీద కంపెనీ జమీందార్ హక్కు సంపాదించింది. ఆ జమీలోనే వాళ్ళు ఫోర్ట్ విలియం కట్టుకున్నారు. ఆ మూడు గ్రామాలు క్రమేణా పెరిగి మహా పట్టణం అయ్యాయి. అదే నేటి కలకత్తా మహానగరం.

రాజ్యాధికారం గురించి కంపెనీవాళ్ళ ఆశలు తలక్రిందులైనా, వాణిజ్యం కనీవినీ ఎరుగనంతగా పెరిగిపోయింది. 1708లో ఇండియా నుండి ఇంగ్లాండ్ చేరిన దిగుమతుల విలువ ఐదు లక్షల పౌండ్లు. అది 1740 నాటికి 17,95,000 పౌండ్లకి పెరిగింది. ఇంగ్లాండు విధించిన అనేక విధి, నిషేధాల్ని, తట్టుకుని కూడా రికార్డుస్థాయిలో ఇండియా ఉత్పత్తులు ఇ,గ్లాండును ముంచెత్తాయి. స్వదేశంలో బట్టల పరిశ్రమని బ్రతికించుకోవడానికి ఇంగ్లాండు మన నేత, పట్టు వస్త్రాల వాడకాన్ని నిషేధించింది. ఇంగ్లాండు నుండి ఇండియాకు వెండిని పోనివ్వకుండా నిరోధించింది. అయినా కూడా 1740లో అంతటి బ్రహ్మాండమైన పెరుగుదల రికార్డయింది. ఒకవైపు, ఇంగ్లీషువాళ్ళు ఇండియాలో స్వేచ్ఛావాణిజ్యం కోసం గోలపెడుతూ, మరోవైపు వాళ్ళ దేశంలో వ్యాపారస్వేచ్ఛమీద నిరగింధాలు విధించారు. ఇండియాలో తయారైన కొన్ని వస్తువుల్ని ఇ,గ్లాండులో ప్రవేశించనివ్వలేదు.

**దక్షిణ భారతదేశంలో ఫ్రెంచి-ఇంగ్లీషు యుద్ధాలు :** భారతదేశంలో భూభాగాలు జయించి, రాజకీయాధిపత్యం సాధించడానికి ఇంగ్లీషు తూర్పిండియా కంపెనీ రూపొందించిన పథకాలు 17వ శతాబ్దం

చివర్లో ఔరంగజేబు దెబగికి తుత్తునియలయ్యాయి. మొఘల్ సామ్రాజ్య పతనంతో 1740 ప్రాంతంలో ఆ పథకాలు తిరిగి ప్రాణం పోసుకున్నాయి.

బెంగాల్‌లో అలీవర్దీ ఖాన్ ఇంగ్లీషువాళ్ళని కఠినమైన కట్టడిలో వుంచాడు.

1748లో నిజాం-ఉల్-ముల్క్ అసఫ్ జా అస్తమించడంతో నైజాం ఆధిక్యత కూడా నశించిపోయింది. మహారాష్ట్రులు హైదరాబాదుమీదా, మిగతా దక్షిణాది ప్రాంతంమీదా నిత్యం దాడులుచేస్తూ, చేతిపన్ను వసూలు చేసుకుంటున్నాడు. ఎడతెగని యీ దాడులవల్ల రాజకీయంగా అస్థిర పరిస్థితులు చోటుచేసుకున్నాయి. పరిపాలనా వ్యవస్థ విచ్ఛిన్నమైపోయింది. అధికారం కోసం సాగే అన్నదమ్ములు, దాయాదులు మారణ వారసత్వ యుద్ధాల్లో కర్నాటక అట్టుడికిపోతుంది.

17వ శతాబ్దం ముగిసేనాటికి ఇంగ్లీషువాళ్ళు పోర్చుగుసుల్ని, డచ్చివాళ్ళని గెంటివేసిన మాట నిజమే అయినా, ఫ్రాన్సు కొత్తగా పోటీకి తలపడింది. 1744 నుండి 1763 దాకా దాదాపు ఇరవై ఏళ్ళు భారత వ్యాపారం, సంపద, భూభాగాల మీద ఆధిపత్యం కోసం ఫ్రెంచి-ఇంగ్లీషువాళ్ళ మధ్య భీషణ యుద్ధాలు సాగాయి.

1742లో యూరప్‌లో ఇంగ్లాండు, ఫ్రాన్సుల మధ్య యుద్ధం ప్రజ్వరిల్లింది. అమెరికాలో వలసల గురించి తలెత్తిన శత్రుత్వం ఆ యుద్ధానికి ఒక ప్రధాన కారణం.

మొఘల్ సామ్రాజ్య విచ్ఛిత్తితో భారతదేశంలో లోగడకన్నా వ్యాపారంలో, భూభాగ ఆక్రమణలో యింకా విపరీతంగా కొట్టెయ్యవచ్చని యిద్దరిమధ్యా స్పర్ధ పెరిగింది. దాదాపు ఇరవైయేళ్ళపాటు ఫ్రెంచి, ఆంగ్లేయ యుద్ధాలు కొనసాగాయి.

నవాబు పదివేల మహాసైన్యం బుల్లి ఫ్రెంచి సైన్యంమీద విరుచుకుపడింది. ఫ్రెంచి సైన్యంలో 230 మంది యూరోపియన్ సైనికులు, పాశ్చాత్యయుద్ధ పద్ధతుల్లో శిక్షితులై 700 మంది భారత సైనికులు మాత్రమే వున్నారు. కాని నవాబు భారీ సైన్యం చిత్తుగా ఓడిపోయింది. భారత సైన్యాలమీద పాశ్చాత్య సైన్యాల ఆధిక్యత ఆ యుద్ధంలో స్పష్టంగా బైటపడింది.

1748లో ఇంగ్లాండు-ఫ్రాన్స్‌ల మధ్య సాధారణ యుద్ధం ముగిసింది.

1756లో మళ్ళీ విఘాతం కలిగింది. ఇంగ్లాండు-ఫ్రాన్సుల మధ్య తిరిగి యుద్ధం ప్రారంభమైంది. యుద్ధ ప్రారంభదశలోనే ఇంగ్లీషువాళ్ళు బెంగాల్‌మీద ఆధిపత్యం సాధించుకోగల్గారు.

ఫ్రెంచివాళ్ళతో, వాళ్ళ మిత్ర రాజులతో జరిపిన యుద్ధాల్లో ఇంగ్లీషువాళ్ళు కొన్ని విలువైన పాఠాలు నేర్చుకున్నారు. దేశంలో జాతీయవాదం పూర్తిగా అదృశ్యమైపోయిన పరిస్థితుల్లో స్వదేశీ రాజుల పరస్పరయుద్ధాన్ని స్వప్రయోజనాలకి అనుకూలంగా ఉపయోగించుకుని తమ రాజకీయ లక్ష్యాన్ని నిరభ్యంతరంగా పరిపూర్తి చేసుకోవచ్చున్నది ఇంగ్లీషువాళ్ళు నేర్చుకున్న మొదటిపాఠం. రెండు పాశ్చాత్య పద్ధతుల్లో సుశిక్షితమైన ఐరోపా, భారతీయ కాలగిలం ఆధునిక ఆయుధాలతో, శతఘ్నులతో పాత తరహా భారతీయ సైన్యాల్ని సులువుగా ఓడించవచ్చు. మూడు యూరోపియన్ పద్ధతిలో శిక్షణ, ఆధునిక ఆయుధాలు కలిగిన భారతీయ సైనికుడు యూరోపియన్ సైనికుడితో సమవుజ్జీ కాగలడని రుజువైంది. భారతీయ సైనికుడిక్కూడా జాతీయ భావప్రేరణ పూర్తిగా లోపించింది. మంచి జీతభత్యాలిస్తే ఎవడి వైపునైనా పనిచేస్తాడు. కాబట్టి, ఇంగ్లీషువాళ్ళు సిపాయిలని పిలవబడే భారత సైనికులతో ఒక శక్తివంతమైన సైన్యాన్ని నిర్మించి, వాళ్ళమీద ఇంగ్లీషు అధికార్ల అజమాయిషీని పెట్టటానికి ఉద్యుక్తులయ్యారు. ఈ శక్తివంతమైన భూభాగంతో, ఇంగ్లీషు తూర్పిండియా కంపెనీ యుద్ధాల, ప్రాదేశిక విస్తరణల యుగంలో ప్రవేశించింది.

## బ్రిటీషువారి భారతదేశ ఆక్రమణక్రమం

***బెంగాల్ ఆక్రమణ :***

1717లో మొఘల్ చక్రవర్తి ప్రసాదించిన ఫర్మానా పుణ్యమా అని ఇంగ్లీషువాళ్ళకి బెంగాల్‌లో ప్రత్యేక

హక్కులు, సౌకర్యాలు సమకూరాయి. వ్యాపార సుంకాలు కట్టకుండానే బ్రిటీషు ఎగుమతి, దిగుమతుల స్వేచ్ఛ అక్కడ వుంది.

ముర్షిద్ కులీఖాన్ మొదలుకుని అలీవర్ది ఖాన్ దాకా బెంగాల్ని ఏలిన నవాబులెవ్వరూ 1717 నాటి మొఘల్ ఫర్మానాకు ఇంగ్లీషువాళ్ళిచ్చిన అర్థ వివరణతో ఏకీభవించలేదు. వాళ్ళు ఇంగ్లీషువాళ్ళచేత ఏటా మొత్తంగా డబుగి కట్టించుకున్నారు. దస్తక్లు జారీచేసే హక్కుని దుర్వినియోగపర్చనివ్వకుండా కట్టడిచేశారు. అయితే కంపెనీ ఉద్యోగులు మాత్రం తమ ప్రైవేటు వ్యాపారానికి సంబంధించి అవకాశం దొరికితే చాలు పన్నులు ఎగవేసి నవాబుల అధికారాన్ని ఎదిరించారు.

1756లో సిరాజ్ ఉద్దౌలా తన తాతగారైన అలీవర్ది ఖాన్ అనంతరం రాజ్యానికి రాగానే వ్యవహారాలు ఒక కొలిక్కివచ్చాయి.

దక్షిణాదిన ఫ్రెంచివాళ్ళమీద దిగ్విజయాలు సాధించిన కైపు దిగని ఇంగ్లీషువాళ్ళు సిరాజ్ ఉద్దౌలా విధించిన నిరగింధాన్ని ఎదిరించారు.

నవాబు యిష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా కంపెనీవాళ్ళు బెంగాల్లో తిష్టవేసి, తమ యిష్టానుసారం వ్యాపారం సాగించటానికి పట్టుదల పూనారు. ఇది బెంగాల్ నవాబు సార్వభౌమాధికారం మీద ప్రత్యక్ష ధిక్కారం.

కానీ అనవసర తొందరపాటుతో, తగిన సన్నాహాలు చేసుకోకుండా సిరాజ్ ఉద్దౌలా కాశీం బజారులోని ఇంగ్లీషు ఫ్యాక్టరీని పట్టుకుని, కలకత్తావేపు పురోగమించి 1756 జూన్ 20న ఫోర్ట్ విలియంని ఆక్రమించారు. ఇంగ్లీషువాళ్ళు నౌకలెక్కి పారిపోతుంటే చూసి ఊరుకుని, వాళ్ళమీద తేలిగ్గా సాధించిన విజయానికి ఉబిగిపోయి సిరాజ్ కలకత్తా నుంచి నిష్క్రమించాడు. ఇది అతను చేసిన పెద్ద తప్పిదం. శత్రువు బలాన్ని తక్కువగా అంచనా వేశాడు. సముద్రానికి సమీపంలో పుల్టాలో ఇంగ్లీషు అధికార్లు తలదాచుకున్నారు. మద్రాసు నుంచి సహాయం అందేదాకా నిరీక్షిస్తూ కూర్చున్నారు. ఈలోపు, నవాబు దరాగిరులోని ప్రముఖులతో మంతనాలాడి ఇంగ్లీషువాళ్ళు విద్రోహముఠాని తయారుచేసి వుంచారు. మీర్ భక్షీగా వున్న మీర్ జాఫర్ కలకత్తామీద అధికారిగా వున్న మానిక్చంద్, మహా ధనవంతుడు ఒమినాంద్, బెంగాల్లో పేరుమోసి బ్యాంకరు జగత్సేత్, నవాబ్ సైన్యాధికారి ఖాదిర్ ఖాన్ ఇ,గ్లీషువాళ్ళతో చేరి కుట్రదారుల ముఠాగా తయారయ్యారు. అడ్మిరల్ వాట్సన్, కల్నల్ క్లైవ్ కలకత్తాని తిరిగి స్వాధీనం చేసుకుని, ఇంగ్లీషువాళ్ళ కోర్కెలన్నింటికీ నవాబుని మెడలువంచి ఒప్పించాడు.

1757 జూన్ 23న ముర్షిదాబాద్కు ఇరవై మైళ్ళలో ప్లాసీ రణక్షేత్రంలో ఉనయపక్షాలు ఢీకొన్నాయి. చరిత్రగతిని మలచిన యుద్ధంగా దానికి ప్రాధాన్యం ఉన్నదేగానీ, అది నామమాత్రపు యుద్ధం. మొత్తంమీద ఇంగ్లీషుసైన్యంలో ఇరవై తొమ్మండుగురు, సిరాజ్ సైన్యంలో 500 మంది హతులయ్యారు. నవాబు సైన్యాన్ని నడిపించిన కుట్రదార్లు మీర్ జాఫర్, రాయ్ దుర్లభ్లు యుద్ధంలో పాల్గొననేలేదు. మీర్ మదన్, మోహన్లాల్ అనే యిద్దరు విశ్వాసపాత్రులైన యోధుల నాయకత్వంలో కొద్దిమంది నవాబు సైనికులు ధైర్య సాహసాలతో పోరాడారు. నవాబు సిరాజ్ ఉద్దౌలా పారిపోతూ పట్టుబడి మీర్ జాఫర్ కుమారునిచేత వధించబడ్డాడు.

ఇంగ్లీషువాళ్ళు మీర్ జాఫర్ని బెంగాల్ నవాబుగా ప్రకటించి, తమకు ముట్టవలసిన కట్నాలు, కానుకలకోసం ఎగబడ్డారు. మీర్ జాఫర్ ఇంగ్లీషువాళ్ళకి బెంగాల్, బీహార్, ఒరిస్సా రాష్ట్రాలలో స్వేచ్ఛా వర్తకం చేసుకునే నిర్నిరోధ హక్కు ప్రసాదించాడు.

ప్లాసీయుద్ధం బెంగాల్మీద, ఆ తరువాత యావత్ భారతదేశంమీద బ్రిటీష్ ఆధిపత్యానికి బాటలు వేసింది. బ్రిటీషు ప్రతిష్టని ఆకాశానికెత్తింది. ఒక్క దెబగితో అది ఇంగ్లీషు కంపెనీకి భారత సామ్రాజ్యాధిపత్యానికి ప్రధాన అభ్యర్థి హోదాకి లేవనెత్తింది. బెంగాల్ నుంచి వచ్చిపడే పుష్కలమైన ఆదాయంతో ఇంగ్లీషువాళ్ళు బలీయసైన్యం నిర్మించుకోగలిగారు. బెంగాల్మీద ఆధిపత్యం ఆంగ్లో-ఫ్రెంచి సంఘర్షణలో నిర్ణాయక పాత్ర వహించింది. ప్లాసీయుద్ధం విజయం ద్వారా కంపెనీగానీ, కంపెనీ ఉద్యోగులుగానీ బెంగాల్ నిస్సహాయ ప్రజల కడుపుగొట్టి కోటానుకోట్ల సంపద కాజేశారు.

1760 అక్టోబరులో కంపెనీ మీర్‌జాఫర్‌ని గద్దె దింపి అతని అల్లుడు మీర్ ఖాసింను నవాబుగా ప్రకటించింది.

మీర్ ఖాసిం కంపెనీవాళ్ళు తనకు చేసిన సహాయానికి ప్రతిఫలంగా బర్ద్వాన్, మిడ్నపూర్, చిట్టగాంగ్ జిల్లాలమీద కంపెనీకి జమీందారీ హక్కు దఖలుపర్చాడు. ఉన్నతాధికారులందరికీ సుమారు 29 లక్షల రూపాయలు కానుకలకింద సమర్పించుకున్నాడు. అంతటితో కంపెనీవాళ్ళు సంతృప్తిపడి, పరిపాలనా వ్యవహారాల్లో తనని స్వేచ్ఛగా వ్యవహరించనిస్తారని మీర్ ఖాసిం భావించాడు. కంపెనీ పెత్తనం నుంచి విముక్తుడు కావాలని అతను నిర్ణయించుకున్నాడు.

తన స్వతంత్ర్యాన్ని పరిరక్షించుకోవాలంటే సమృద్ధిగా ఆదాయం, సమర్థవ,తమైన సైన్యం వుండితీరాలని మీర్ ఖాసిం గ్రహించాడు.

దేశంలోపల జరిగే వర్తక వ్యాపారాలమీద పన్ను రద్దుచేశాడు. ఇది నిజంగా సాహసోపేతమైన చర్య. ఇంగ్లీషువాళ్ళు బలవంతంగా గుంజుకున్న రాయితీని మీర్ ఖాసిం పన్నురద్దు ద్వారా తన దేశస్తులైన వర్తులకు ధైర్యంగా కల్పించాడు. తమకి, దేశస్తులకి మధ్య సమాన హోదా యివ్వడం ఇంగ్లీషువాళ్ళు కంటగించుకున్నారు. భారతీయ వర్తకులపైన మళ్ళీ పన్ను వెయ్యమని నవాబును ఒత్తిడిపెట్టారు. తిరిగి యుద్ధం తప్పని పరిస్థితికిది నాందీవాచకం.

1763లో వరుసగా జరిగిన యుద్ధాల్లో మీర్ ఖాసిం ఓడిపోయి, అవధ్‌కు పారిపోయాడు. అవధ్ నవాబు అజా ఉద్దౌలాతోనూ, రాజ్యభ్రష్టుడైన మొఘల్ చక్రవర్తి రెండవ షా ఆలంతోనూ పొత్తు కుదుర్చుకున్నాడు. ఈ ముగ్గురూ కలిసి 1764 అక్టోబరు 22న బక్సారు వద్ద సైన్యంగా కంపెనీవాళ్ళతో తలపడి, చిత్తుగా ఓడిపోయారు. భారత చరిత్రలో జరిగిన అత్యంత నిర్ణయాత్మక యుద్ధాల్లో బక్సారు యుద్ధం ఒకటి. ఈ యుద్ధంలో భారతదేశంలోని రెండు పెద్ద రాజ్యాల సంయుక్త సేనలమీద ఇంగ్లీషు ఆయుధబలం యొక్క ఆధిక్యత వెల్లడైంది. ఇది బెంగాల్, బీహార్, ఒరిస్సా రాష్ట్రాలకు ఇంగ్లీషువాళ్ళని ప్రభువులుగా స్థిరపర్చింది; అవధ్ ఇంగ్లీషువాళ్ళ దయాదాక్షిణ్యాలకు లోనైంది.

1763లో కంపెనీ తిరిగి మీర్ జాఫర్‌ని నవాబుగా చేసింది. యధాప్రకారం కంపెనీ, కంపెనీ అధికార్లు కట్నాలు కానుకలు గుంజుకున్నారు. మీర్ జాఫర్ చనిపోగానే, అతని కుమారుడు నిజాం-ఉద్దౌలాని గద్దెనెక్కించారు. దానికి ప్రతిఫలంగా 1765 ఫిబ్రవరి 20న అతనిచేత ఒక కొత్త ఒడంబడిక మీద సంతకాలు చేయించారు. దాని ప్రకారం నవాబు తన సైన్యాన్ని పూర్తిగా తగ్గించుకోవాలి. కంపెనీవాళ్ళు నియమించిన ఒక ఉప సుబేదారు ద్వారా పరిపాలన నిర్వహించాలి.

మొఘల్ సామ్రాజ్యానికి నామమాత్రపు చక్రవర్తిగా వున్న రెండవ షా ఆలం నుంచి కంపెనీ దీవానీ హక్కుని రాబట్టుకుంది. దివానీ అంటే రెవిన్యూ వసూలుచేసుకునే హక్కు కంపెనీకి దక్కింది. బెంగాల్‌మీద ఇంగ్లీషువాళ్ళ రాజ్యాధికార హక్కు చట్టబద్ధమైంది.

అవధ్ నశాము షుజా ఉద్దౌలా యుద్ధపరిహారం క్రింద కంపెనీకి యాభై ల6ల రూపాయలు చెల్లించాడు. ఉనయులకు మధ్య జరిగిన ఒడంబడిక ప్రకారం, ఇంగ్లీషువాళ్ళు షుజా ఉద్దౌలాను శత్రుదాడి నుంచి ఆదుకుంటారు. దానికిగాను అయ్యే సైనికఖర్చుని నవాబే భరించాలి. దీనివల్ల నవాబు ఇంగ్లీషువాళ్ళమీద పూర్తిగా ఆధారపడిపోయాడు.

### *వారన్ హేస్టింగ్స్ (1772-1785), కార్న్‌వాలిస్ (1786-1793)ల హయాంలో యుద్ధాలు*

1766లో వాళ్ళు నైజాం నవాబుతో ఒక ఒప్పందం కుదుర్చుకున్నారు. మైసూరు సంస్థానాధీశుడు హైదరాలీ నైజాం నవాబుమీద దాడిచేస్తే కంపెనీ సైన్యాలు వెళ్ళి ఆదుకోవాలి. దానికి ప్రతిఫలంగా నైజాం నవాబు ఇ,గ్లీషువాళ్ళకి ఉత్తర సర్కారు జిల్లాల్ని సమర్పించుకోవాలి. ఇదీ ఒప్పందం. కానీ, హైదరాలీ సేనలకి కంపెనీ సైన్యం సమవుజ్జీ కాదు. హైదరాలీ బ్రిటీషు దాడిని తిప్పికొట్టడంతో ఆగకుండా 1769లో కంపెనీ స్థావరం మద్రాసుకే ఎసరు తెచ్చాడు. మద్రాసు కౌన్సిలు గత్యంతరంలేక హైదరాలీతో సందికి దిగివచ్చి, అతను విధించిన షరతులమీద, శాంతిసందిమీద సంతకాలు చేసింది. హైదరాలీ తాను జయించిన భూభాగం తాను తీసేసుకున్నాడు. ఇద్దరిలో ఏ ఒక్కరిమీదనైనా వేరే మూడవపక్షం దండెత్తివచ్చే సందర్భంలో పరస్పరం

సహకరించుకోడానికి అంగీకారం కుదుర్చుకున్నారు. కానీ, 1771లో మహారాష్ట్రులు హైదరాలీమీదికి దండెత్తి వచ్చినప్పుడు ఇంగ్లీషువాళ్ళు మాటని నిలబెట్టుకోలేదు. దాంతో హైదరాలీకి ఇంగ్లీషువాళ్ళంటే కంటగింపు, వాళ్ళమీద అపనమ్మకం కలిగాయి.

1775లో ఇంగ్లీషువాళ్ళకి మహారాష్ట్రులతో తగాదా వచ్చింది. మహారాష్ట్రు మధ్య వారసత్వం కోసం సంఘర్షణ రగిలిన కాలం అది. పసివాడుగా వున్న రెండవ మాధవరావు పీష్వా తరఫున నానా పడ్నవీస్, అతనికి వ్యతిరేకంగా రఘునాధరావు బరిలోకి దూకిన సమయం అది. బాంబేలోని కంపెనీ అధికార్లు రఘునాధరావు తరఫున కొమ్మేసుకుని ర,గ,లోకి దిగారు. మద్రాసు, బెంగాల్ ప్రాంతాల్లో మాదిరిగా సంఘటనలు అక్కడా పునరావృతం అవుతాయని కంపెనీవాళ్ళు ఆశంచారు. మద్రాసులో, బెంగాల్‌లో మాదిరిగా మహారాష్ట్రలో కూడా డబుగి సంచులు గుంజుకోవచ్చని ఆశపడ్డారు. 1775 నుండి 1782 దాకా మహారాష్ట్రులతో సాగిన సుదీర్ఘయుద్ధంలో తలమునకలై పోయారు.

అమెరికాలో 1776లో ప్రజలు బ్రిటీషువాళ్ళకి వ్యతిరేకంగా తిరగబడ్డారు. అమెరికా వలసయుద్ధాల్లో బ్రిటీషువాళ్ళ ఓటమి దగ్గరపడింది. మరోవైపు చుట్టుముట్టిన యిబగిందుల్లో ఊపిరాడక ఉక్కిరిబిక్కిరవుతున్న తమ పాత శత్రువుని నొక్కి పారెయ్యడానికి ఫ్రెంచివాళ్ళు సమాయత్తమయ్యారు.

గోడర్డ్ అనే బ్రిటీషు సేనాని నాయకత్వంలో కంపెనీ బలగాలు ఒక వ్యూహానుగుణంగా మధ్య భారతం గుండా పురోగమించి, మధ్యలో పరంపరగా విజయాలు సాధించి 1780లో అహమ్మదాబాద్‌ని స్వాధీనం చేసుకున్నాయి. అమేయ సాధన సంపత్తితో, తీవ్ర అభినివేశంతో పోరుకు తలపడ్డ మహారాష్ట్రులు బ్రిటీషు సైన్యానికి కొరకరాని కొయ్య అయ్యారు. మహదాజీ సింధియా తన ప్రతాప ప్రభ ప్రదర్శించాడు. ఆయనతో పోటీకి దిగడానికి ఇంగ్లీషువాళ్ళు జంకారు. ఇరుపక్షాల్లో విజయం ఎవర్నీ వరించలేదు. యుద్ధం నిలిచిపోయింది. మహారాజ్ సింధియా మధ్యవర్తిత్వం ద్వారా 1782లో సాలేగి శాంతి సందిమీద సంతకాలు జరిగాయి. యధాపూర్వ స్థితికి ఉభయపక్షాలు సమ్మతించాయి. భారత సంస్థానాల సంయుక్త ప్రతిఘటన నుంచి ఇంగ్లీషువాళ్ళు బైటపడ్డారు.

దీన్నే చరిత్రలో మొదట ఆంగ్ల-మహారాష్ట్ర యుద్ధం అంటాం. ఈ యుద్ధంలో ఏ పక్షానికీ విజయం కలుగలదు. అయితే బ్రిటీషువాళ్ళకి వేరే మేలు జరిగింది. ఆ తర్వాత ఇరవై సంవత్సరాలపాటు మహారాష్ట్రులతో శాంతియుతంగా జీవించే సదుపాయం కలిగింది. ఆనాడు, మహారాష్ట్రులంటే భారతదేశంలో ఒక దుర్నిరీక్షి శక్తి. మహారాష్ట్రులతో శాంతి వర్ధిల్లిన కాలంలో ఇంగ్లీషువాళ్ళు బెంగాల్ ప్రెసిడెన్సీ (రాష్ట్రం)లో తమ ప్రభుత్వాన్ని దృఢపర్చుకునే అవకాశం సద్వినియోగపర్చుకున్నారు. ఈలోగా మారణ అంతః కలహాల్లో మునిగిపోయి మహారాష్ట్రుల శక్తియుక్తులు ఉడిగిపోయాయి. సాలేగి సంధిప్రకారం, హైదరాలీతో జరిగిన యుద్ధంలో పూర్వం కోల్పోయిన తమ భూభాగాన్ని పునరాక్రమించే సందర్భం వచ్చినప్పుడు మహారాష్ట్రులు ఇంగ్లీషువాళ్ళకి మద్దత్తు యిస్తామని వాగ్దానం చేశారు. కాబట్టి, ఇంగ్లీషువాళ్ళు మైసూరుమీద తుపాకులు బారుచేశారు. స్వదేశీ సంస్థానాలు రెంటినీ చీలదియ్యడంలో ఇంగ్లీషువాళ్ళు మళ్ళీ కృతకృత్యులయ్యారు.

హైదరాలీతో యుద్ధం 1780లో మొదలైంది. పూర్వం మాదిరిగానే, హైదరాలీ ఇంగ్లీషువాళ్ళని దెబగిమీద దెబగితీశాడు. ఇంగ్లీషు సైన్యంలో అసంఖ్యాకులు లొంగిపోక తప్పలేదు. హైదరాలీ దాదాపు యావత్తు కర్నాటకని కైవసం చేసుకున్నాడు.

వారన్ హేస్టింగ్స్, 1781-82 మధ్య మహారాష్ట్రులతో సందిచేసుకుని మహారాష్ట్ర సరిహద్దులో కాపుంచిన సైన్యాల్ని ఉపసంహరించి మైసూరుకు వ్యతిరేకంగా మోహరించాడు. 1781 జులై లో ఐర్‌క్యూట్ నాయకత్వంలో సాగిన బ్రిటీషు సేనలు పోర్టోనోవో వద్ద హైదరాలీని ఓడించి మద్రాసును కాపాడుకున్నాయి. 1782 హైదరాలీ మరణానంతరం, అతని కుమారుడు టిప్పు సుల్తాన్ యుద్ధాన్ని కనసాగించాడు. ఉభయులూ ఒకరినొకరు పడగొట్టుకోలేక పోరు విరమించి 1784 మార్చిలో శాంతి ఒప్పందం చేసుకున్నారు. బ్రిటీషువాళ్ళు మహారాష్ట్రుల్నిగానీ, మైసూరునుగానీ ఓడించే చేవలేనివాళ్ళమని నిరూపించుకుని కూడా భారతదేశంలో తమ పట్టుట్టని చేజారిపోకుండా నిలుపుకోగల తమ సత్తాని రుజువుపర్చుకున్నారు. వాళ్ళు దక్షిణ భారతదేశంలో పూర్తిగా తుడిచిపెట్టుకుపోకుండా కాపాడుకోగలగడమే కాకుండా, ఆ యుద్ధాల్లో భారతదేశంలోని మూడు అగ్రరాజ్యాల్లో ఒకటిగా బ్రిటీషురాజ్యం మొగ్గతొడిగింది.

ఉభయుల మధ్య 1789లో తిరిగి యుద్ధం ప్రజ్వరిల్లింది. టిప్పుసుల్తాన్ ఆదర్శప్రాయమైన ధైర్యసాహసాలు ప్రదర్శించి పోరాడినా, అప్పటి గవర్నర్ జనరల్ లార్డ్ కారన్‌వాలిస్ తన అమోఘ రాజనీతి చతురతతో అతడ్ని ఏకాకిని చేశాడు. మహారాష్ట్రుల్ని, నైజాంను, తిరువాన్కూరు, కూర్గు రాజాలను తనవైపు తిప్పుకున్నాడు. సాటి దేశస్థుడైన సంస్థానాధీశునికి వ్యతిరేకంగా తాత్కాలిక ప్రయోజనాలకోసం విదేశీయులతో చేతులు కలిపే స్వదేశీ రాజుల సంకుచిత దృష్టిని యీ యుద్ధం మరొకతూరి బట్టబయలు చేసింది. శ్రీరంగపట్నం సంధి ద్వారా టిప్పుసుల్తాన్ తన రాజ్యంలో సగం భూభాగాన్ని బ్రిటీషు స్వదేశీరాజుల కూటమికి ధారాదత్తంచేసి, 3 కోట్ల 30 లక్షల రూపాయలు యుద్ధపరిహారం క్రింద చెల్లించాడు. మూడవ ఆంగ్ల-కర్నాటక యుద్ధం దక్షిణ భారతదేశంలో టిప్పుసుల్తాన్ ఆధిక్యతను బద్దలుకొట్టి బ్రిటీషు ఆధిపత్యాన్ని దృఢంగా నెలకొల్పింది.

1797 నాటికి బలీయమైన రెండు స్వదేశ రాజ్యాలైన మహారాష్ట్ర, మైసూరుల బలం క్షీణించిపోయింది. మూడవ ఆంగ్ల-కర్నాటక యుద్ధంతో మైసూరు గత వైభవ అవశేషంగా మిగిలిపోయింది. పరస్పర అంతఃకలహాలతో, అంతర్యుద్ధాలతో మునిగితేలుతూ మహారాష్ట్రులు బలహీనులైపోయారు. మరోమాటల్లో చెప్పాలంటే, భారతదేశంలోని రాజకీయ పరిస్థితులు బ్రిటిషు విస్తరణ విధానానికి అనుకూలంగా వున్నాయి. దురాక్రమణ చాలా తేలిక. లాభకరం కూడా. పైపెచ్చు, ఇంగ్లాండు వ్యాపార పారిశ్రామిక వర్గాలు భారతదేశంలో బ్రిటీషురాజ్యం యింకా విస్తరించాలని వాంఛిస్తున్నాయి.

లార్డ్ వెల్లస్లీ తన రాజకీయ లక్ష్యాలను సాధించడానికి మూడు పద్ధతులమీద ఆధారపడ్డాడు. ఒకటి, సైన్య సహకార పద్ధతి, రెండు, సూటిగా యుద్ధాలు; మూడు, వెనక తాము ఓడగొట్టిన రాజుల, నవాబుల బ్రిటీషు రాజ్యంలో విలీనం చేసుకోవడం.

సైన్య సహకార పద్ధతి రక్షిత రాజ్యాల సైనిక వ్యవస్థ రద్దుకు దోవతీసింది. లక్షలాది సైనికులు, అధికార్లు తమ అనువంశిక జీవనోపాధిని కోల్పోయారు. దేశంలో హైన్యస్థితి, నైతిక భ్రష్టత అల్లుకుపోయాయి. ఉద్యోగాల నుండి ఉద్వాసితులైన అనేకమంది 19వ శతాబ్ది మొదటి రెండు దశాబ్దాల కాలంలో దేశమంతటా తెగబడి విజృంభించిన పిండారీ తండాలలో చేరిపోయారు.

మరోవైపు ఈ సైన్య సహకార పద్ధతి బ్రిటీషు పాలకులకి ఎనలేని ప్రయోజనాలు చేకూర్చిపెట్టింది. వాళ్ళిప్పుడు స్వదేశ రాజుల ఖర్చుతో భారీ సైన్యాల్ని నిర్వహించుకోగల్గుతున్నారు.

లార్డ్ వెల్లస్లీ 1798లో మొట్టమొదట హైదరాబాద్ నిజాంతో ఈ సైన్య సహకార ఒడంబడికమీద సంతకం చేశాడు. నైజాం నవాబుగారు ఫ్రెంచి శిక్షణ పొందిన తన సైన్యాన్ని తక్షణం రద్దుచేయాలి. ఏటా 2,41,710 పౌండ్ల ఖర్చుతో ఆరు బెటాలియన్ల బ్రిటీషు సైన్యాన్ని తన రాజ్యంలో పెట్టుకుని పోషించాలి. దానికి ప్రతిఫలంగా, బ్రిటీషువాళ్ళు నైజాం రాజ్యాన్ని మహారాష్ట్రుల బెడద నుంచి కాపాడడానికి అభయమిచ్చారు. 1800 లో చేసుకున్న యింకొక ఒప్పందం ప్రకారం సహకార సైన్యం సంఖ్య యింకా పెరిగింది. వాళ్ళకయ్యే ఖర్చు నగదుగా చెల్లించడానికి బదులు నైజాం నవాబు తన రాజ్యంలో కొంతభాగాన్ని బ్రిటీషువాళ్ళకి అప్పగింత పెట్టాడు.

1801లో అవధ్ నవాబుచేత సహకార సైన్య ఒడంబడిక మీద మెడలువంచి సంతకం పెట్టించారు. భారీ సహకార సైన్యాన్ని భరించాల్సి వచ్చినందుకు అవధ్ నవాబు తన రాజ్యంలో సగభాగాన్ని అంటే రోహిల్ ఖండ్‌నీ, గంగా యమునల మధ్య ప్రాంతాన్ని బ్రిటీషువాళ్ళకి ధారాదత్తం చేశాడు.

మైసూరు, కర్నాటక, తంజావూరు, సూరత్ సంస్థానాలతో వెల్లస్లీ యింకా కఠినంగా వ్యవహరించాడు. టిప్పుసుల్తాన్ సైన్య సహకార ఒడంబడికని అసలు ఆమోదించనే లేదు.

బ్రిటీషువాళ్ళతో జరగనున్న అనివార్య యుద్ధానికిగాను టిప్పు సుల్తాన్ తన సైన్యాన్ని నిరంతరాయంగా పటిష్ఠం చేసుకుంటున్నాడు. విప్లవాత్మకమైన ఫ్రాన్సుతో సంభాషణలు జరిపాడు. బ్రిటీషు వ్యతిరేక సంఘటనని నిర్మించడానికి అతడు ఆఫ్ఘనిస్తాన్, అరేబియా, టర్కీలకు తన రాయబారుల్ని పంపించాడు.

బ్రిటీషు సైన్యం 1799లో టిప్పుమీద దండెత్తి ఓటమి చవిచూపించాయి. అది జరిగింది కొద్ది రోజులే అయినా భయంకరంగా జరిగింది. ఫ్రెంచి సహాయం అందేలోపుగానే టిప్పు ఓడిపోయాడు. ఓడిపోయినా,

అవమానకరమైన షరతులమీద శాంతిసంధికి వేడుకోలేదు. ''మతంలేని మడ్డి వెధవలమీద ఆధారపడి హీనమైన బ్రతుకు బ్రతకటంకన్నా వీరుడుగా మరణించడం మేలు''ని సగర్వంగా చాటాడు టిప్పు సుల్తాన్. పింఛను పుచ్చుకుని బ్రతుకు వెళ్ళబుచ్చే రాజుల, నవాబుల జాబితాలో తను చేరదల్చుకోలేదని ధీమాగా ప్రకటించాడు. తన రాజధాని నగరం శ్రీరంగపట్నాన్ని రక్షించుకునే ప్రయత్నంలో 1799 మే 4న మరణం పొందాడు. అతని సైన్యం కడపట నెత్తుటిబొట్టు దాకా విశ్వాసపాత్రంగా పోరాడింది.

టిప్పు సుల్తాన్ రాజ్య భూభాగంలో సగభాగాన్ని బ్రిటీషువాళ్ళు, నైజాం నశాము పంచుకున్నారు. మిగిలిన సగభాగం హైదరాలీకి ముందున్న అసలు రాజులకు తిరిగి సంక్రమించింది.

### *బ్రిటీషు అధికార స్థిరీకరణ — 1818-57*

1818 నుంచి 1857 నాటి బ్రిటీషువాళ్ళు యావదాగేతర దేశాన్ని జయించే కర్తవ్యాన్ని పరిపూర్తిచేశారు. సింధ్, పంజాబుల్ని సైతం జయించారు. అవధ్, మధ్యప్రదేశ్ అనేక చిల్లరమల్లర సంస్థానాలు బ్రిటీషు సామ్రాజ్యంలో విలీనమైపోయాయి.

**సింధ్ ఆక్రమణ :** యూరప్, ఆసియాలలో ఇంగ్లీషువాళ్ళకు, రష్యన్లకి మధ్య పెచ్చుపెరిగిపోయే ప్రతిస్పర్ధల ఫలితంగానూ, ఆఫ్ఘనిస్తాన్ పర్వియాల మీదుగా రష్యా భారతదేశం దాడిచెయ్యవచ్చనే భయం కారణంగానూ బ్రిటీషువాళ్ళు సింధు రాష్ట్రాన్ని జయించారు.

అమీర్లని పిలవబడే సింధు ప్రభువులు 1839లో సైన్య సహకార ఒడంబడికమీద సంతకాలు చేశారు.

**పంజాబ్ ఆక్రమణ :** 1839 జూన్లో మహారాజా రంజిత్‌సింగ్ మరణంతో పంజాబులో రాజకీయ అస్థిమిత పరిస్థితులు ఏర్పడ్డాయి. చకాచకా ప్రభుత్వాలు మారాయి.

చిట్టచివరికి అధికారం ధైర్యోపేత, దేశభక్తి ప్రేరిత సైన్యం చేతుల్లోకి మారింది. కానీ, బొత్తిగా క్రమశిక్షణలేని సైన్యం అది. 1809లో బ్రిటీషువాళ్ళు మహారాజా రంజిత్‌సింగ్‌తో అవిచ్ఛిన్న స్నేహసంధి చేసుకున్నా, ఈ పరిస్థితుల్లో వాళ్ళ కక్కుర్తి చూపు సట్లెజ్ నదికావల పంచనదులు ప్రవహించే సుజల, సుఫల పంజాబ్ మైదానంమీద ప్రసరించింది. పంజాబుని స్వాధీనం చేసుకోవడానికి దండయాత్ర చెయ్యవలసిందేనని బ్రిటీషు అధికార్లు తెగమోగారు.

విదేశీ ప్రమాదం హిందూ, ముస్లిం సిక్కుల్ని ఏకంచేసింది. పంజాబ్ సైన్యం ఆదర్శప్రాయమైన ధైర్యసాహసాలతో వీరోచితంగా పోరాడింది. కానీ, పంజాబ్ నాయకులు కొందరు దేశద్రోహులుగా తయారయ్యారు. ప్రధానమంత్రి రాజా లాల్‌సింగ్, సర్వ సేనాధిపతి మిజార్ తేజ్‌సింగ్‌లు శత్రువుతో రహస్యంగా మంతనాలు ప్రారంభించారు. పంజాబ్ సైన్యం చివరికి ఓటమి అంగీకరించింది. 1846 మార్చి 8న అవమానకరమైన షరతులతో కూడిన లాహోర్ సంధిపత్రంమీద సంతకాలు జరిగాయి. జలంధర్ అంతర్వేదిని బ్రిటీషువాళ్ళు ఆక్రమించుకున్నారు. జమ్మూ-కాశ్మీరులను 50 లక్షల రూపాయలకు గులాబ్‌సింగ్‌కు స్వాధీనం చేశారు. పంజాబుసైన్యం ఇరవైవేల కాలగిలానికి, పన్నెండువేల అశ్విక బలానికి తరిగిపోయింది. బలిష్టమైన బ్రిటీషు సైన్యం లాహోర్‌లో తిష్టవేసింది.

1848లో స్వాతంత్ర్యప్రియులైన పంజాబీ ప్రజలు అసంఖ్యాక స్థానిక తిరుగుబాట్లు చేసినప్పుడు బ్రిటీషు సామ్రాజ్యవాద దురాక్రమణపూరిత వర్గాల కోరిక యీడేరే సమయం కలిసివచ్చింది. ముల్తాన్‌లో మూల్‌రాజ్, లాహోర్ సమీపంలో చత్రర్‌సింగ్ అత్తర్‌వాలా లేవదీసిన తిరుగుబాట్లు చాలా ప్రముఖమైనవి. పంజాబీ ప్రజలు మళ్ళీ మరొకమారు నిర్ణయాత్మక ఓటమి చవిచూశారు. లార్డ్ డల్హౌసీ ఈ అవకాశాన్ని వినియోగించుకుని పంజాబ్‌ని బ్రిటీషు రాజ్యంలో కలుపుకున్నాడు. ఈ విధంగా భారతదేశంలోని ఆఖరి స్వతంత్రరాజ్యం బ్రిటీషు సామ్రాజ్యంలో విలీనమైంది.

రాజ్య విలీన విధానాన్ని అమలుపర్చడానికి డల్హౌసీకి ఉపయోగపడ్డ ప్రధాన సాధనం నిర్వారసత్వ సిద్ధాంతం. ఈ సిద్ధాంతంక్రింద, ఏ స్వదేశీ రాజుగానీ నిస్సంతుగా మరణిస్తే, అతని రాజ్యం దత్తుడికి సంక్రమించదు. బిడ్డలు కలగకపోతే, ఎవరినైనా దతత్తకు స్వీకరించి దత్తుణ్ణి ఆస్తికి వారసుడుగా ప్రకటించడం భారతదేశంలో అనాదినుంచీ వస్తున్న సంప్రదాయం. దీనికి విరుద్ధంగా, నిస్సంతుగా మరణించిన స్వదేశీ రాజు సంస్థానం దత్తునికి కాకుండా బ్రిటీషు సామ్రాజ్యంలో కలిసిపోతుందని డల్హౌసీ ఒక కొత్త సిద్ధాంత

ప్రవేశపెట్టాడు. ఒకవేళ, బ్రిటీషు అధికార్లు అటువంటి దత్తత లోగడ స్పష్టంగా ఆమోదముద్ర వేసిన సందరాగిలకు మాత్రమే యిది వర్తించదు. 1848లో సతారా, 1854లో నాగపూర్, ఝాన్సీలు వగైరా అనేక రాజ్యాలు యీ సిద్ధాంతం అమలుపరచ్చడంవల్ల బ్రిటీషు సామ్రాజ్యంలో విలీనమైపోయాయి.

డల్హౌసీ అనేకమంది మాజీ ప్రభువుల హక్కుల్ని కూడా గుర్తించడానికి నిరాకరించాడు. వాళ్ళకి పింఛను చెల్లించడానికి సైతం ఒప్పుకోలేదు. అట్లా కర్నాటక, సూరత్ నవాబులు, తంజావూరు రాజా తమ పింఛను హక్కులు కోల్పోయారు. అదేవిధంగా మాజీ పీష్వా రెండవ బాజీరావు మరణానంతరం అతని దత్తపుత్రుడు నానాసాహెబ్‌కు వేతనంగానీ, పింఛనుగానీ చెల్లించడానికి డల్హౌసీ నిరాకరించాడు.

## *భారతదేశంలో బ్రిటీషు ఆర్థిక విధాలు (1757-1857)*

''భారతీయ వస్త్రాలు మన ఇళ్ళలోకి, బరువాల్లోకి, పడకగదుల్లోకి చొరబడ్డాయి. మన గుమ్మాలకి, కిటికీలకి కట్టే తెరలు, మన మెత్తలు, మన కుర్చీ కవర్లు, ఆఖరుకి మన పక్కలతో సహా అన్నిటికీ ఇండియా బట్టే!'' అని రాబిన్‌సన్ క్రూసో నవల్లో రచయిత డెఫో వాపోయాడు. ఇగ్లాండులో భారతీయ వస్తువుల్ని బహిష్కరించమనీ, వాటిమీద నిరగింధాలు విధించమని బ్రిటీషు ఉత్పత్తిదార్లు ప్రభుత్వాన్ని ఒత్తిడితెచ్చారు. 1720 నాటికి అద్దకపు నేతబట్టల వాడకంమీద నిషేధం వచ్చింది. 1760లో ఇండియా నుండి దిగుమతైన నేతన చేతిరుమాలు వాడినందుకు ఒక బ్రిటీషు మహిళ 200 పౌ,డ్ల జరీమానా చెల్లించుకోవలసివచ్చింది. సాదాబట్ట దిగుమతిమీద భారీ సుంకాలు విధించబడ్డాయి. ఒక్క హాలెండు తప్ప తతిమ్మా యూరోపు దేశాలు సైతం భారతీయ వస్త్రాల దిగుమతుల్ని నిషేధించడంగానీ, భారీ సుంకాలు విధించడంగానీ చేశాయి. ఇన్ని చట్టాలు చేసినా భారతీయ పట్టు, నేత బట్టలకు విదేశాలలో గిరాకీ తగ్గలేదు. బాగా అభివృద్ధి చెందిన నూతన సాంకేతిక విజ్ఞానం ఆధారంగా 18వ శతాబ్దం మధ్యలో ఇంగ్లీషు బట్టల పరిశ్రమ పైకిరావడం ప్రారంభమయ్యే దాకా భారతీయ వస్త్రాలకు విదేశాలలో మార్కెట్లు పదిలంగానే వుంది.

పారిశ్రామిక విప్లవ ఫలితంగా బ్రిటన్‌లో గ్రామీణ లక్షణాలు రూపుమాసి పట్టణాల సంఖ్య పెరిగిపోయింది. మరింతగా జనం ఫ్యాక్టరీలు పెట్టిన పట్టణాలకు ఎగబాకారు. బ్రిటన్‌లో యాభై వేల జనాభాని మించిన పట్టణాలు 1750లో రెండే రెండు వుండేవి. 1851 నాటికి వాటి సంఖ్య 29కి పెరిగింది.

ఒక బలీయమైన పారిశ్రామికవర్గం ఆవిరాగివం బ్రిటీషు ఇండియా పరిపాలనా నిర్వహణపైన, విధానాలపైన ముఖ్యమైన ప్రభావం చూపింది. ఈ వర్గం రాశిలో, బలంలో, రాజకీయ పలుకుబడిలో విశేషంగా పెరగ్గానే, తూర్పిండియా కంపెనీ గుత్త వ్యాపార హక్కుమీద దాడిచేసింది. ఈ వర్గానికి లభించే లాభాలు వ్యాపారం నుంచి కాక సరుకుల ఉత్పత్తిమీద కావడంచేత ఇండియా నుండి దిగుమతయ్యే వస్తువులు ఈ వర్గం కావాలనలేదు. తాము తయారుచేసే సరుకున భారతదేశానికి ఎగుమతి చెయ్యడం, భారతదేశం నుంచి ముడిప్రత్తి వంటి ముడిసరుకుని దిగుమతి చేసుకోవడం యీ వర్గానికి లాభకరం.

తూర్పు దేశాలకు, ముఖ్యంగా భారతదేశానికి ఎగుమతైన బ్రిటీషు మిల్లుబట్ట విలువ 1794లో కేవలం 150 పౌండ్లు. 1813 నాటికి అద ఇ 1,10,000 పౌండ్లకు పెరిగింది. అంటే ఇరవై ఏళ్ళలో 700 రెట్లు పెరిగిందన్నమాట.

1824లో భారతీయ నేతవస్త్రాలు బ్రిటన్‌లో 67.5 శాతం దిగుమతి సుంకం చెల్లించాయి. భారతదేశపు చక్కెర దాని అసలు ధర మీద మూడురెట్లు సుంకం చెల్లించింది. కొన్నిసందరాగిల్లో బ్రిటన్‌లో విదేశాల నుండి దిగుమతయ్యే వస్తువుల మీద సుంకాలు 400 శాతం దాకా పెరిగాయి.

తయారైన వస్తువుల్ని ఎగుమతిచేసుకోవడానికి బదులు, ఇండియా యిప్పుడు బ్రిటీషు పరిశ్రమలకి అత్యవసరంగా కావలసిన ముడిప్రత్తి, ముడి సిల్కు లాంటి ముడిపదార్థాల్ని, తోటల్లో పండే నీలిమందు, తేయాకుల్లాంటివాటిని, బ్రిటన్‌లో కొరతగా వున్న తిండిగింజల్ని ఎగుమతి చేయాల్సిన దుస్థితిలో పడింది.

జార్జి స్టీఫెన్‌సన్ రూపకల్పన చేసిన మొట్టమొదటి రైలింజను ఇంగ్లాండులో 1814లో పట్టామీదకెక్కింది. 1830, 1840 ప్రాంతాల్లో ఇంగ్లాండులో రైలుమార్గాలు చకచకా అభివృద్ధి అయ్యాయి.

1869 నాటికి దేశంలో నాలుగువేల మైళ్ళకు పైచిలుకు రైలుమార్గాలు ఏర్పడ్డాయి.

1905 నాటికి 28,000 మైళ్ళ రైలుమార్గాల నిర్మాణం పూర్తయ్యింది.

కలకత్తా నుంచి ఆగ్రా మొట్టమొదటి టెలిగ్రాఫ్ లైను (తంతిమార్గం) 1853లో ప్రారంభమైంది.

## భూమిశిస్తు విధానం

బ్రిటిష్‌వారు ఆక్రమించక మునుపు మొగలుల కాలంలో (అకగిర్‌ఫర్మానా) ''భూమి పంటలో ఆరోవంతు పన్నుగానూ, కప్పంగాను తీసుకునేవారు. సామాన్యమైన సాగుచేసిన భూమి పంటలో మూడోవంతు పన్నుగా నవాబు విధిస్తున్నాడు''. మొగలు సామ్రాజ్య విచ్ఛిన్నదశలో, పన్నువసూలు చేసేవారు దాదాపు సామంత ప్రభువులుగా, పాలేగాళ్లగా తయారై ఈ పన్నును సగపాలు వరకు హెచ్చించివేశారు. మొగలు సామ్రాజ్య శిథిలాల్లో తమ పాలనను స్థాపించిన బ్రిటిష్‌వారు భూమి మీద పన్ను వసూలుచేసే పద్ధతిని తాము కూడా అవలంబించారు. కాని దాని స్వరూపం మార్చివేశారు. అందులో భూమి విధానమే మారిపోయింది. అప్పటివరకు పన్ను పండిన పంటలో ఒక భాగంగానే వుండేది. (సామాన్యంగా ఇది ధాన్యరూపంలో వుండేది. ఇష్టముంటే ధనరూపంలో ఇవ్వ వీలుండేది) కాని పండినా, ఎండినాసరే పొలముంటే పన్ను ఇవ్వాలన్న పద్ధతి అప్పటికి లేదు.

తొలిరోజులలో పన్నులను హెచ్చించినంతకంటే ముఖ్యమైనది బ్రిటిష్ ఆక్రమణలో భూవివాదంలో జరిగిన పెద్దమార్పు. ఈ మార్పులలో మొదటిదశ పన్నురేటు నిర్ణయించడంలో అనుసరించిన విధానం. దీనితోపాటు అంతకుముందు భారతదేశంలో వస్తున్న ఆచారాలు మాని భూమిని పట్టాలను రిజిస్టర్ చేయడం ఇంగ్లీషు చట్టరీత్యా భారతదేశంపై రుద్దారు.

భూమినిబట్టి పన్నురేటు విధించారు. ఆఏడు పంట పండినదా? లేదా? పాడైపోయిందా? అనేదానితో నిమిత్తం లేకుండా పన్ను వసూలు చేసేవారు. అసలాభూమి సాగుచేసినా, చేయకపోయినా పన్ను చెల్లించాలి. ఎక్కువ భాగం ఈ పన్నులు వ్యక్తిగతంగా నియమించిన జమీందారులైనాసరే ఈ పన్నును మొదట్లో ఉద్యోగులు, ప్రభుత్వ రికార్డులు 'శిస్తు' అనేవారు. అంటే రైతులు కేవలం కౌలుదారులని సూచించారు. రైతు ప్రభుత్వం క్రింద ప్రత్యక్షంగా గానీ, ప్రభుత్వం నియమించిన జమీందారుల క్రిందగాని కౌలుదారులయ్యారు. కాని పట్టాదారుల క్రమానుగతమైన హక్కులు మాత్రం వుంటాయి.

ఇలా బ్రిటిష్ ఆక్రమణదారుల ప్రభుత్వం భూమికి యజమాని అయ్యింది. రైతులు కౌలుదారులయ్యారు. శిస్తు చెల్లించకపోతే వారిని భూమినుండి తొలగించవచ్చు. ఆ భూములను తాము నియమించిన జమీందారులకు అన్యాక్రాంతం చెయ్యవచ్చును. వీరు కూడా పన్ను చెల్లించకపోతే తొలగించేందుకు ప్రభుత్వానికి అధికార ముంచుకున్నారు. ఇలాగ గ్రామపంచాయితీలనే స్వపరిపాలక సంస్థల ఆర్థిక, రాజ్యాంగ కర్తవ్యాలన్నీ ప్రభుత్వం తానే ఆక్రమించుకుంది. సమిష్టిగా భూములు చాలా భాగం ప్రత్యేక వ్యక్తులకు పట్టాలు చేయించింది.

''ఇలాగ వలస విధానపు ప్రత్యేక కార్యక్రమం సమగ్రంగా నిరాటంకంగా ఇండియాలో జరిగింది. భారత ప్రజల నుండి వారి భూములను లాక్కున్నారు. క్రమంగా మరింత చిక్కులతో నిండుకున్న చట్టాలకు మరుగున ఈ లాక్కోవడం కొంత మరుగుపడేట్టు చేశారు. భూమి యజమానులుగా వుండిన రైతులు, కేవలం పాలీలు - కౌలుదార్లు అయినారు. గత శతాబ్దిలో - ముఖ్యంగా గత అర్థశతాబ్దిలో రైతులలో అత్యధిక సంఖ్యాకులు భూమిలేని వ్యవసాయ కూలీలుగా.... తయారయ్యారు''.

....

## జమీందారీ పద్ధతి

1793లో కారన్‌వాలిస్ బెంగాల్, బీహార్, ఒరిస్సా ప్రాంతాలలో శాశ్వత భూమిశిస్తు విధానాన్ని ప్రవేశపెట్టారు. ఆ తరువాత ఇది ఉత్తర మద్రాసు ప్రాంతానికి కూడా వ్యాపించింది. వాస్తవానికి అప్పటివరకు వున్న జమీందారులు కేవలం పన్ను వసూలు చేసేవారు లేదా పూర్వ రాజులు భూమి పన్నును కమీషన్‌పై వసూలు చేయటానికి ఏర్పరచినారు. (ఈ కమీషన్ నూటికి 2.5శాతంగా వుండేది. కాని అంతకన్నా ఎక్కువగా వీరు లాగేవారు). వీరు ప్రభుత్వానికి శాశ్వతంగా నిర్ణయించిన మొత్తం కట్టవలసి వుంటుంది. ఈ

మొత్తాన్ని, అప్పటి రైతులు ఇస్తున్న మొత్తాన్నంతా కలిపి అందులో 11లో 10 వంతుగా నిర్ణయించారు. ఆ 11 లో ఒకటో వంతు భూస్వామ్య భాగమని నిర్ణయించారు.

ఆ కాలంలో ఈ పద్ధతి జమీందారుకు, రైతులకు చాలా ఇబగిందిగా వుంది. ప్రభుత్వానికి ఎక్కువ లాభదాయకంగా వుండేది. బెంగాలులో ప్రభుత్వానికి ఈ జమీందారులు ఇవ్వవలసిన మొత్తాన్ని పౌ.30లక్షలకు హెచ్చించారు. పూర్వం రాజులు వసూలు చేస్తున్న దానికంటే ఈ మొత్తం విపరీతంగా పెరిగిపోయింది. ఏవో కష్ట పరిస్థితులు ఏర్పడినప్పుడు, రైతులపై ఏకొంతో విచక్షణచూపుతూ, మొత్తాన్ని కొంత వదిలివేస్తు పాత పద్ధతులను అవలంబిస్తూ వచ్చిన సంప్రదాయాలనుగతులైన జమీందారీలు ఈ భారంతో చాలా విచ్ఛిన్నమయిపోయాయి. వెంటనే ఈ జమీందారీలను వేలం వేసి ప్రభుత్వం అమ్మివేసింది. తమ క్రింద వున్న రైతులకు తాము కొంత ఆదరణ చూపాలనుకునే ఈ పాతకాలపు జమీందారులు వినాశం కావడం గూర్చి చాలా విషాధగాథలు చెముతారు. తమ కోటాను ఇవ్వలేదని ఈ జమీందారులను సిద్ధమైన వర్తకులు, కొత్తరకపు జమీందారులు, జమీందారీలను తీసుకునేందుకు ముందుకు వచ్చారు. వీరు రైతులవద్ద నున్న ఆఖరు అణాదాకా తమ కప్పం చెల్లించేందుకు, తమ జేబులు నింపుకొనేందుకు పీల్చేందుకు, సర్వసిద్ధమయ్యారు. ఇదే నూతన ''భూస్వామివర్గ'' లక్షణం.

శాశ్వతంగా ఈ జమీందారులను సృష్టించడంలో ఉద్దేశమేమంటే, ఇంగ్లీషు నమూనాలో భూస్వాములను సృజించి, బ్రిటిష్ పాలనకు మద్దతుగా ఈ వర్గాన్ని వుంచుకోవడమే. బ్రహ్మాండమైన జనాభాలో, ఏ కొందరు ఇంగ్లీలషు భూస్వాములో మాత్రం వుంటే చాలదు. తమ పాలనకు సమాజంలో పునాదిని ఏర్పర్చుకొనడం అత్యవసరం. అందుకని ఈ కొత్త వర్గాన్ని సృష్టించారు. ఈ జమీందారులు దోపిడీలో కొంతభాగాన్ని (మొదట 11లో 1వ వంతు వీరిదని ఉద్దేశించారు) తీసుకుంటారు. కాబట్టి ఇంగ్లీషు పాలన రక్షణకు వీరు పూనుకుంటారు.

1857 తిరుగుబాటు సమయంలో ఈ జమీందారులు బ్రిటిష్‌వారికి గట్టి మద్దతు ఇచ్చారు. అందుకే కానింగ్ ఈ జమీందారులను ''తుఫానులో చలించని లోతట్టు జలాలు'' అని అభివర్ణించాడు.

## రైత్వారీ పద్ధతి

థామస్‌మన్రో గవర్నర్‌గా వున్న కాలంలో మద్రాస్ ప్రెసిడెన్సీలో రైత్వారీ పద్ధతిని ప్రవేశపెట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రాంతాల్లో జమీందారులు లేకపోవడం వలన శాశ్వత శిస్తు విధానాన్ని ప్రవేశపెట్టటానికి సాధ్యంకాక ఈ నిర్ణయం తీసుకున్నారు - ఒక భూమి సారవంతమైనదా, కాదా అన్న దానినిబట్టి, కరువు లేనపుడు గత 20 సంవత్సరాలలో ఆ భూమిపై లభించిన మొత్తం ఆదాయాన్నిబట్టి లాండ్ రెవెన్యూ (భూపి పన్నును) విధిస్తారు. ఈ పద్ధతికింద 30 సంవత్సరాలలకు ఒకసారి భూమి పన్నును క్రమబద్ధంగా సవరించడానికి అవకాశం వుండేది.

రైత్వారీ విధానంలో సాగు చేసేవారికి ఆస్తి హక్కు వుంటుంది. అయితే నిర్ణీత మొత్తంలో వసూలుచేసే భూమిశిస్తు వర్షాధారంపై ఆధారపడటంవల్ల, పంటల ఉత్పత్తిలో ఎగుడు, దిగుళ్ల వల్ల త్వరలోనే రైత్వారీ పద్ధతి భారత వ్యవసాయానికి చేటుగా మారింది. రైతులు అప్పుల్లో కూరుకుపోయారు. క్రమంగా వారి భూములు వడ్డీ వ్యాపారస్తుల చేతుల్లోకి పోయి, వడ్డీ వ్యాపారస్తులు భూస్వాములుగా రూపొందారు.

బ్రిటిష్ ఇండియాలో భూమి విధానం మూడు పద్ధతుల క్రింద సంప్రదాయసిద్ధంగా విభజింపబడింది. ఈ పద్ధతులను కూడా బ్రిటిష్ ప్రభుత్వం నుండే సర్వహక్కులు సంక్రమిస్తాయి. సార్వభౌమాధిపత్యం భూమిపై ప్రభుత్వానిదే.

ఒకటి, శాశ్వత జమీందారీ పద్ధతి - ఇది బీహారు, బెంగాల్, (ఒరిస్సా) ఉ॥ మదరాసు ప్రాంతాల్లో వున్నది. బ్రిటిష్ ఇండియాలోని మొత్తం భూమిలో నూటికి 19 వంతులు దాని క్రిందికి వస్తుంది.

రెండు, రైత్వారీ పద్ధతి - ఇది బొంబాయిలోనూ, మదరాసులో ఎక్కువ భాగంలోనూ, బీహారు, సింధు, అస్సాం మొదలగు ప్రాంతాలలోను వుంది. ఈ పద్ధతి క్రింద మొత్తం భూమిలో నూటికి 51 వంతులున్నది.

మూడు, తాత్కాలిక జమీందారీ పద్ధతి - ఇది సంయుక్త పరిగణాలలో చాలాభాగం, మధ్య పరగణాలు, బెంగాల్, బొంబాయి, పంజాబులలోని కొన్ని ప్రాంతాలలో వున్నది.

**Mahalwari Settlement**

Before the establishment of British rule, in North-western provinces (consisting of Gorakhpur, Allahabad, Cawnpore, Farrukhabad, Etawah, Bareilly, Moradabad, Agra, Delhi, Aligarh and Saharanpur districts and Bundelkhand), lands which were cultivated by low-caste people were held in joint proprietorship by taluqdars and village zamindars. Because of a number of shor-tterm settlements the revenue demand increased considerably and many original proprietors of lands through fraudulent transfers of property leading to general discontent with British rule. To remedy the anomalous state of affairs, in 1821 the government with British rule. To remedy the anomalous state of affairs, in 1821 the government issued Regulation I by which estates were restored to the original propreitors. According to Rugulation VII of 1822 settlement was to be made with village zamindars (peasant proprietors) who generally cultivated their own lands and were organised into village communities. Taluqdars were to lose their proprietorship and were to be paid compensation out of revenue, collected from village zamindars. Assement of revenue was to be made on the basis of the produce of a mahal or village. All the proprietors of a mahal were severally and jointly responsible for the payment of revenue. That is why this settlement and jointly responsible for the payment of revenue. That is why this settlement was known as mahalwari settlement. Two-third of the net produce was to be paid as revenue. By Regulation IX of 1833 two-third of rental assets was fixed as the land revenue. As in the case of ryotwari areas, the revenue demand was exorbitant.

On the whole, during British rule, the peasants were overburdened with taxation. Because of the tax burden and famines, in general, the people were poor and burdened with debts. They had to run to moneylanders who became rich and acquired lands from the peasants. In order to pay the tax and pay back the money-landers loans, the peasants had to sell their crops after harvest. Instead of producing only for consumption they had to produce for a market. Thisi resulted in commercialisation of agriculture.

మధ్య భారతదేశంలోని రాష్ట్రాలలో 'మాల్‌గుజారీ పద్ధతి' అనే భూమిశిస్తు విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ పద్ధతికింద గ్రామాధికారులకు భూమిపై ఆస్తిహక్కును కల్పించి వారిని 'మాల్‌గుజార్లు'గా వ్యవహరించేవారు.

జమీందారీ, రైత్వారీ విధానాలు రెండూ కూడా దేశంలో పూర్వంనుంచీ అమలులో వున్న సాంప్రదాయిక భూవ్యవస్థలతో ప్రాథమికంగా విభేదించాయి. భూమిపైన స్వంత ఆస్తిహక్కు అనే ఒక కొత్త రూపాన్ని బ్రిటీషువాళ్ళు సృష్టించారు. ఈ కొత్త సృష్టి వల్ల ఒనగూడే లాభం రైతుకు చేరకుండా వుండేలాగు చేశారు. దేహమంతటా యిప్పుడు భూమిని అమ్ముకోవచ్చు; బదిలీచేయవచ్చు, తాకట్టుపెట్టవచ్చు, అన్యాధీనం చెయ్యవచ్చు. ఈ హక్కులన్నీ ఎందుకిచ్చారంటే ప్రాథమికంగా ప్రభుత్వ రెవిన్యూని పరిరక్షించుకోడానికే అని వేరే చెప్పనవసరం లేదు. భూమిని అమ్ముకోడానికి, బదిలీచేయడానికి హక్కు గనక యివ్వకపోతే రైతుదగ్గర శిస్తుపైకం వసూలుచేసుకోడానికి యిబగింది రావచ్చు.

భూమిని స్వేచ్ఛగా అమ్ముకునే, కొనుక్కునే సరుకుగా తయారుచెయ్యడం ద్వారా దేశంలోని గ్రామీణ వ్యవసాయిక వ్యవస్థలో ఒక ప్రాథమిక మార్పుని ప్రవేశపెట్టారు. భారతదేశ గ్రామాల నిలకడ, అవిచ్ఛిన్నత (continuity) గజగజలాడాయి. నిజానికి, గ్రామీణ సమాజం కట్టడం నిలువెల్లా కూలిపోసాగింది.

1857లో బ్రిటీషు ఇండియా సైనిక బలగాలు మొత్తం కలిపి 3,11,400. ఇందులో 2,65,900 మంది భారతీయులు. సైనికాధికారులు యావన్మంది ఇంగ్లీషువాళ్ళే. 1856లో భారత్‌సైన్యం మొత్తంలో నెలకి 300 రూపాయలు జీతం అందుకున్న భాగ్యశాలురు ముగ్గురంటే ముగ్గురు. సైన్యంలో భారతీయులు అందుకున్న అత్యున్నత పదవి, సుబేదారు. సిపాయి నుంచి సుబేదారు దాకా కూడా అందర్నీ ఇంగ్లీషువాళ్ళనే చేర్చుకుంటే ఖర్చు తడిసి మోపెడవుతుందన్న భయంతో భారతీయుల్ని సిపాయిలుగా చేర్చుకున్నారు. పైగా సువిశాల భారతదేశాన్ని జయించటానికి అవసరమైనంత మంది బలాన్ని తక్కువ జనాభా గల బ్రిటన్ సమకూర్చిపెట్టలేకపోవడం కూడా కారణం కావచ్చు. సరితాకంగా సైన్యంలోని పదవులన్నింటినీ బ్రిటీషువాళ్ళతో నింపేశారు. భారతీయ సైనికుల్ని అదుపులో వుంచడానికి ఒక నిర్దిష్టమైన సంఖ్యలో బ్రిటీషు సైనికబలాన్ని సైతం ప్రత్యేకంగా నిలిపివుంచారు.

పట్టుమని పిడికెడు మంది కూడా లేని విదేశీయులు అసంఖ్యాకంగా భారతీయ సైనికల అండతో

భారతదేశాన్ని జయించి, ఆధిపత్యాన్ని నిలబెట్టుకున్నారంటే యిప్పుడు మనకు ఆశ్చర్యంవేస్తుంది. ఇది సాధ్యపడడానికి రెండు కారణాల్ని చెప్పుకోవచ్చు. ఒకప్రక్క దేశంలో ఆనాడు ఆధునిక జాతీయభావం మృగ్యం. బీహారు నుంచో, అయోధ్యనుంచో వచ్చిన సిపాయి మహారాష్ట్రుల్నో, పంజాబీలనూ జయించడానికి కంపెనీకి సాయపడడం దేశ వ్యతిరేక చర్య అవుతుందని భావించలేదు. మరోప్రక్క, ఎవరి ఉప్పు తింటున్నామో వారికి విశ్వాసపాత్రంగా సేవచెయ్యాలనే సుదీర్ఘ సాంప్రదాయం ప్రబలంగా వున్న కాలం కూడా అది. మరోమాటల్లో, భారతీయుడు నిఖార్సయిన కిరాయి సైనికుడు. కంపెనీ మాట తప్పకుండా సక్రమంగా జీతభత్యాలు ముట్టజెప్పేది. ఈ సంప్రదాయం స్వదేశీ రాజులు, ఛోటా ప్రభువులు పాటించేవాళ్ళు కాదు.

1833లో ప్రభుత్వం భారతీయ న్యాయచట్టాన్ని క్రోడీకరించడం కోసం మెకాలే అధ్యక్షతన ఒక న్యాయసంఘాన్ని నియమించింది. ఆ సంఘం భారత శిక్షాస్మృతిగా, పాశ్చాత్య తరహా సివిల్, క్రిమినల్ కార్య పద్ధతి స్మృతులుగా ఫలించాయి. అవే యిప్పటికీ దేశంలో అమలులో వునానయి. ఒకే తరహా న్యాయవ్యవస్థ దేశమంతటా వాటిని అమలుపరుస్తూవుంది. ఆ విధంగా, భారతదేశంలో న్యాయశాస్త్ర విషయాల్లో సమైక్యత సిద్ధించిందని చెప్పవచ్చు.

చట్టం దృష్టిలో మనుషులంతా సర్వ సమానులే అని అర్థం. కుల, మత, వర్గ విచక్షణ లేకుండా ఒకే చట్టం అందరికీ ఒకే మాదిరిగా వర్తిస్తుంది. ఒకప్పుడు యీ దేశంలో న్యాయవ్యవస్థ వర్ణవిచక్షణ పాటించింది. అగ్రకులాల్లో పుట్టిన వాళ్ళకో న్యాయం, అధమ కులాలనబడేవాటిల్లో పుట్టినవాళ్ళకి వేరొక న్యాయం అమలుజరిగేది.

కానీ, చట్టందృష్ట్యా సమానత అన్న యీ మహత్తర సూత్రానికి ఒక్క మినహాయింపు వుంది. యూరోపియన్లకు, వాళ్ళ వారసులకు వేరుగా కోర్టులున్నాయి. చట్టాలు కూడా వేరుగా వున్నాయి. క్రిమినల్ కేసుల్లో వాళ్ళని యూరోపియన్ న్యాయమూర్తులే విచారించాలి.

కులవిభజన, అంటరానితనం వంటి వ్యవస్థలు, సతీసహగమనం, శిశుహత్యలు, సమాజంలో స్త్రీలు -- ముఖ్యంగా వితంతువల అధోగతి వంటి దురాచారాలు ఆ వ్యక్తుల్లో మానవతా దృక్పథాన్ని మేల్కొల్పాయి. భారత ప్రజల మనస్సుల్లో మబుగి తెరలు కమ్మిన మూఢ విశ్వాసాలు, దేశంలో శాస్త్రీ దృక్పథమన్నది పూర్తిగా మృగ్యమైపోయిన పరిస్థితీ చూసినవాళ్ళు శాస్త్రీయమైన మనస్సులు ఉడుకెత్తిపోయాయి. ఆధునిక పాశ్చాత్య శాస్త్ర విజ్ఞానం, తత్వశాస్త్రాలు, సాహిత్యం ప్రవేశపెట్టడం ఒక్కటే భారతదేశాన్ని యీ చెడుగు నుండి తప్పించడానికి ఏకైక మార్గమని భావించారు.

''మనకు, మనం పాలించే కోట్లాది జనానికీ మధ్య దుబాసీలుగా పనిచేసే ఒక వర్గాన్ని సృష్టించడమే ప్రస్తుతం మనం శాయశక్తులా చెయ్యవలసిన కృషి. ఆ వర్గం మనుషులు రక్తంలో, రంగులో భారతీయులు. కానీ, అభిరుచిలో, అభిప్రాయాల్లో, గుణగణాల్లో, బుద్ధిలో ఇంగ్లీషు మానసపుతులు''.

దేశంలో తమ రాజకీయాధికార పునాదిని పటిష్టంచేసుకోవడం కోసం బ్రిటీషువాళ్ళు ఆధునిక విద్యను ఉపయోగించుకోవాలనుకున్నారు.

ప్రభుత్వ ప్రాపకం లేదా ప్రభుత్వోద్యోగాలకి ఇంగ్లీషు పరిజ్ఞానం తప్పనిసరిగా వుండాలని 1844లో అధికార ప్రకటన వెలువడ్డంవల్ల సాంప్రదాయిక భారతీయ విద్యావ్యవస్థ వాడి వత్తలైపోయింది. ఈ ప్రకటనతో ఇంగ్లీషుమీడియం బడులకి గిరాకీ హెచ్చింది. అనేకానేకమంది విద్యార్థులు సాంప్రదాయిక పాఠశాలల్ని వదిలివెయ్యాల్సివచ్చింది.

ప్రజాబాహుళ్యానికి వాటిల్ని చదువు కొరత ఇంగ్లీషు విద్యావిధానంలోని ప్రధాన బలహీనత. ఫలితంగా 1821 నాటికన్నా 1921 నాటికి ప్రజల్లో అక్షరాస్యత మెరుగుపడలేదు. 1911లో ప్రజల్లో నిరక్షరాస్యులు నూటికి 94 మంది. 1921లో నూటికి 92 మంది. భారతీయ భాషల స్థానంలో ఇంగ్లీషుని బోధనా బాషగా చేసి ప్రాధాన్యం యివ్వడంవల్ల కూడా ప్రజల్లో అక్షరాస్యత పెరగకుండాపోయింది. ఇది ఒక విధంగా అక్షరాస్యతని నిరోధించింది కూడా. విద్యావంతులకు జనసామాన్యానికీ మధ్య యీ ఇంగ్లీషు చదువు ఒక పెద్ద అగాధాన్ని సృష్టించడానికి తోడ్పడింది. ఉన్నత ఖరీదైంది కావడంవల్ల అది సంపన్నవర్గాల, పట్టణవాసుల గుత్తసొమ్మయింది.

హిందూ ఛాందసుల మనోభావాల్ని గాయపర్చకూడదనే ప్రభుత్వ ఆదుర్దా స్త్రీల విద్య పట్ల నిర్లక్ష్యానికి కొంత కారణం. పైగా విదేశీ పాలకుల దృష్టిలో స్త్రీ విద్య వల్ల ఒనగూడే తక్షణ ప్రయోజనమేమీ లేదు. ప్రభుత్వోద్యోగాలలో స్త్రీలను గుమాస్తాలుగా నియమించుకునే ప్రసక్తి లేదు. ఫలితంగా 1921 భారత స్త్రీలలో నూటికి యిద్దరు అక్షరాస్యులు.

ప్రభుత్వ విద్యావిధానంలో ఎన్ని లొసుగులున్నా, ఆధునిక వద్యాపరిమిత వ్యాప్తి భారతదేశంలో నూతన భావవ్యాప్తికి బాటలుపర్చింది.

మహారాష్ట్రలో విద్యకోసం, సాంఘిక సంస్కరణకోసం ప్రముఖంగా నిలబడ్డ వ్యక్తి గోపాల్ హరిదేశ్‌ముఖ. ''లోకహితవాది'' అనే కలంపేరుతో ఆయన సుప్రసిద్ధుడయ్యాడు. భారతీయ సమాజం హేతువాద సూత్రాలమీద, ఆధునిక మానవతావాద, లౌకిక విలువలమీద పునర్‌నిర్మాణం కావాలని ఆయన వాదించాడు. జ్యోతిబాపూలే తక్కువ కులంలో పుట్టినవాడు కాబట్టి మహారాష్ట్రలో బ్రాహ్మణేతరుల, అస్పృశ్యుల సాంఘిక అధోగతి ప్రత్యక్షంగా ఎరుగును. అందుచేత ఆయన అగ్రవర్ణాల పెత్తనానికి, బ్రాహ్మణ్యానికి వ్యతిరేకంగా జీవితాంతం పోరాడాడు.

## వలస పాలన ఫలితాలు

-బెంగాల్‌లో జమీందారీ పద్ధతి కొత్తదేమీకాదు. కాని, ఇంతకుముందు జమిందార్లు భూమిపై రైతుకు గల ఆక్యుపెన్సీ హక్కును గౌరవించాల్సి వుండేది. మరియు తాము కోరుకున్నపుడు భూమిశిస్తు పెంచలేకపోయేవారు. 1793లో విధించిన శాశ్వత సెటిల్‌మెంటు పద్ధతి వలననూ, దాని తర్వాత వచ్చిన శాసనాల ఫలితంగానూ, రైతులకు వుండిన అన్ని హక్కులు తుడిచివేయబడ్డాయి. అప్పుడు జమిందార్లు ఇష్టం వచ్చినట్లు భూమిశిస్తు పెంచి రైతులను భూమినుండి వెళ్లగొట్టేవారు. ఆఖరుకు శాశ్వత సెటిల్మెంటుకు దారితీసిన వివిధ రెవెన్యూ సేద్యం (రెవెన్యూ ఫార్మింగ్) ప్రయోగాల ఫలితంగా పాత జమీందార్ల స్థానంలో బ్రిటిష్‌వారి తొత్తులైన కృష్ణకాంతనంది, గంగాగోవిందసిన్హా లాంటి కలకత్తా దళారీ వ్యాపారులు వచ్చి, బ్రిటిష్‌వారికి, వారి తొత్తులైన కొత్త పాలకులకు వూడిగంచేసి, అమితంగా ధనాన్ని సంపాదించారు. ఎస్.కె.సిన్హా రాసినట్లుగా, ''బ్రిటిష్‌వారిచే సృష్టించబడిన ఈ 'దళారీ' జమీందార్లు'' లాభం పొందగా పాత జమీందార్లు బాధితులయ్యారు. ఈ జమీందారీ పద్ధతి స్థానిక ఏజెంట్ల ద్వారా గరిష్ట భూమిశిస్తు వసూలు చేసేందుకు వుద్దేశించబడి 1828 నుండి 1835 వరకు గవర్నర్ జనరల్‌గా వున్న విలియమ్ బెంటిక్ మాటలలో, ''బ్రిటిష్ రాజ్యాధికారం కొనసాగడంలో ఆసక్తివుండి, ప్రజలపై పట్టుగల్గిన ధనిక భూ యజమానుల వర్గాన్ని సృష్టించింది.

-రైత్వారీ పద్ధతిలో పెద్దభూస్వామ్య సంస్థానాలకు (ఎస్టేట్) బదులుగా రైతు ఆధీనంలోని భూఖండమే శిస్తు విధింపుకు ప్రమాణ విభాగమైంది. (యూనిట్) రెవెన్యూ అప్పుడప్పుడు హెచ్చించబడేది. బొంబాయి ప్రెసిడెన్సీలో ఈ భూమిశిస్తు ఎంత విపరీతంగా పెంచివేయబడిందంటే, శిస్తు వసూళ్ల కోసం రైతులను దారుణమైన, క్రూరమైన చిత్రహింసల పాల్జేయవలసి వచ్చింది. ''వివాల ప్రాంతంలో సాగు మానివేయబడింది. కొన్ని ప్రాంతాల్లో సాగుభూమిలో 1/3వవంతు మాత్రమే సాగులో వుంది''. మద్రాసు ప్రెసిడెన్సీ పరిస్థితిని వివరిస్తూ ఆర్.సి.దత్, ''నిరాగిగ్యులైన రైతుల నుండి శిస్తువసూలు చేసేందుకు చిత్రహింసలను ఉపయోగించడం రాష్ట్రంలో సాధారణమైపోయింది.'' 1813లో మద్రాసులో రెవెన్యూ బోర్డు, రెవెన్యూ అధికారులు బలవంతంగా రైతులకు భూములు అంటగడ్తున్నారని సాగుచేసినా, చేయకపోయినా కౌలు విధిస్తున్నారని, రైతులు పారిపోయినా తమ శ్రమ ఫలితాన్ని పోగొట్టుకున్నా మళ్లీ భూమికే కట్టి వేయబడుతున్నారని ఆరోపించింది.

- మొత్తంమీద, బ్రిటిష్‌వారు ప్రవేశపెట్టిన రెవెన్యూ విధానాల లక్షణాలు ఇవి; ఒకటి, వలస రాజ్యాంగయంత్రం, స్థానిక భూస్వాములు, మరియు వడ్డీ వ్యాపారస్తుల సహాయంతో బ్రిటిష్ పెట్టుబడిదారులు మొత్తం ఆ మిగులు ఉత్పత్తినే కాకుండా రైతు యొక్క అవసర శ్రమలో గణనీయమైన భాగాన్ని కూడా లాగివేసుకున్నారు. ఈవిధంగా రైతు ప్రాణాన్ని మాత్రం నిలుపుకునే పరిస్థితికి దిగజారిపోయేవారు. ఒక్కొక్కసారి అదికూడా వుండేదికాదు. ఉత్పాదకత అతి తక్కువగా వుండడంచేత అదనపు శ్రమ భాగం తక్కువగా వుండేది కాని, దోపిడీ విపరీతంగా వుండేది. రెండవది, (రైతులు) అసలు

ఉత్పత్తిదారులు భూస్వాములకు లేదా ప్రత్యక్షంగా వలస ప్రభుత్వానికి చెల్లించిన కౌలు అమిత లాభానికి ప్రతీక అయిన పెట్టుబడిదారీ రెంట్ (అద్దె లేదా కౌలు) కాక నిర్దాక్షిణ్యమైన మరియు అమానుషమైన భూస్వామ్య కౌలు. మూడవది, ప్రభుత్వం చేజిక్కించుకునే భూమిశిస్తు మరియు కౌలు ప్రధానంగా బలప్రయోగం ద్వారానే వసూలు చేయబడేది. ఆర్థికేతర ఒత్తిడి మునుపటికంటే తీవ్రతరమయినది.

వలస పాలనలోని భారతదేశంలోని వడ్డీ వ్యాపార పెట్టుబడి శిస్తువసూళ్లకుగానూ అప్పులిస్తూ వలసవాదులపక్షం వహించి, వారికి సేవ చేసింది. తన విషకౌగిలికి చిక్కిన రైతులను, చేతిపనివారిని నాశనంచేసి చిన్నరైతు ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేసింది.

ఈ కట్టుబానిసత్వమే కాక, కొత్తరకమైన అర్ధబానిసత్వం ఒకటి ప్రారంభమైంది. గ్రామసీమల్లో డబుగి - సరుకు సంబంధం చొరబడడంతో భూమి మరింతగా వాణిజ్యంచేసే వడ్డీ వ్యాపారుల చేతుల్లోకి పోయింది. రైతులు తమ భూముల్ని అమ్ముకోవాల్సి వచ్చినపుడు లేదా తనఖాదారులకు భూమి స్వాధీనం చేయాల్సి వచ్చినపుడు వారిని భూమినుండి వెళ్లగొట్టకుండా, వారిచేతనే సాగుచేయిస్తూ నూతన యజమానుల భాగస్వామ్యదారులు (షేర్‌క్రాపర్)గా భూమికి కట్టిపడేసేవారు. ఈవిధంగా భూస్వామ్య+వడ్డీ వ్యాపారులు (యూజరర్ లాండ్‌లార్డ్) రైతాంగపు అదనపు ఉత్పత్తి మరియు అవసర ఉత్పత్తులను ఏ రకమైన మదుపు లేకుండానే చేజిక్కించుకునేవారు. ఈ రకమైన పరాన్నజీవియైన భూస్వామ్య విధానం భారతదేశ మంతటా అభివృద్ధి చెందింది.

అధికమైన భూమిశిస్తు ధనరూపంలో శిస్తు చెల్లింపులు రైతులను ముడిసరుకులుగా బ్రిటిష్ పరిశ్రమలకు అవసరమైన ప్రత్తి, జనుమును పండించాల్సిన స్థితికి నెట్టాయి. రైతులు, వాణిజ్యపంటలు పండే ప్రాంతంలో భూస్వామ్య దోపిడీకి గురవడమే కాకుండా బ్రిటిష్ ఏజెన్సీ సంస్థలచేతనూ మరియు ఎక్స్ఛేంజ్ బ్యాంకులచేతను, దళారీల చేతనూ అదుపు చేయబడే స్పెక్యులేషన్ మార్కెట్టు చేతిలో కీలుబొమ్మలయ్యారు. బ్రిటిష్ పెట్టుబడిదారులు, వారి భారత దళారీలు సంపాదించిన అమితమైన వాణిజ్య లాభాలు సామాన్య పెట్టుబడిదారీ వాణిజ్య లాభాలు కావు. బలప్రయోగం, దగాలచే సంపాదించిన వలస, అర్ధభూస్వామ్య లక్షణాలు కల్గిన స్పెక్యులేషన్ లాభాలు.

## 1857 ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం

1857లో ఉత్తర, మధ్య భారతదేశంలో ఒక ప్రచండమైన ప్రజా తిరుగుబాటు విజృంభించి, బ్రిటీషు పాలనని దాదాపు ఊడ్చివేసింది. మొదట సిపాయి పితూరీగా ప్రారంభమైన తిరుగుబాటు వెంటనే విశాల భూభాగాన్ని, ప్రజానీకాన్ని ముంచెత్తింది. లక్షలాది రైతాంగం, కర్మకారులు, సిపాయిలు ఏడాది పైచిలుగ్గా వీరోచితంగా పోరాడారు. తమ ధైర్యసాహసాలతో, బలిదానంతో భారత ప్రజల ఇతిహాసంలో ఒక మహోజ్వల అధ్యాయాన్ని విరచించారు.

దాదాపు శతాబ్దం పైచిలుగ్గా బ్రిటీషువాళ్ళు ఒక్కొక్క ముక్క జయిస్తూ, దేశాన్ని మొత్తం కైవసం చేసుకున్నారు. భారత సమాజంలో విభిన్న వర్గాల ప్రజల్లో పరాయి పాలనకి వ్యతిరేకంగా అసంతృప్తి, ద్వేషం పెచ్చుపెరిగిపోయాయి. ఈ పెను అసంతృప్తే ప్రచండ ప్రా విప్లవంగా విజృంభించింది.

బ్రిటీషు ఆయుధబలం అజేయతమీద విశ్వాసం సడలింపజేసిన కొన్ని సంఘటనలు ప్రజల్లో అసంతృప్తి రగులుకుంటున్న యిదేకాలంలో సంభవించాయి.

మొదటి ఆఫ్ఘన్‌యుద్ధంలోనూ (1838-42), పంజాబు యుద్ధాల్లోనూ (1845-49), క్రిమియా యుద్ధంలోనూ (1854-56) బ్రిటీషు సైన్యం ఘోర ఓటమి చవిచూసింది. 1855-56 సం॥ల మధ్య బీహార్, బెంగాల్ సంతాల్ ఆదివాసులు గొడ్డళ్ళు, విల్లంబులు ధరించి తిరుగుబాటు జరిపి తమ ప్రాంతంలో బ్రిటీషు పాలనని తాత్కాలికంగా తుదముట్టించారు. ఈ యుద్ధాల్లో బ్రిటీషువాళ్ళు అంతిమవిజయం సాధించినా, సంతాల్‌ల తిరుగుబాటుని అణచివేసిన బ్రిటీషు సైన్యం ఆదిలో పొందిన అపజయాలవల్ల దాన్ని ఆసియాసైన్యం కృతనిశ్చయంతో ఎదుర్కొంటే ఓడించడం కష్టమేమీ కాదనేది వెల్లడైంది.

1856లో డల్‌హౌసీ అయోధ్యని బ్రిటీషు రాజ్యంలో కలిపేసుకున్నాడు. దేశమంతటా ప్రత్యేకంగా

అయోధ్య రాజ్యంలో ప్రజలంతా ఈ చర్యని గర్హించారు. ముఖ్యంగా అయోధ్యలోనూ, కంపెనీసైన్యంలోనూ యీ చర్య తిరుగుబాటు వాతావరణాన్ని సృష్టించింది.

జాతీయభావం లోపించబట్టి, మిగతా భారతదేశాన్ని బ్రిటీషువాళ్ళు జయించడానికి యీ సిపాయిలు తోడ్పడ్డారు. కానీ, వాళ్ళకి స్థానిక, ప్రాంతీయ అభిమానాలున్నాయి. కాబట్టి తమ మాతృసీమ పరాయివాళ్ళకి స్వాధీనం కావడం వాళ్ళకి బాధగా వుంది.

రాజ్యవిలీన విధానం నానాసాహెబ్, ఝాన్సీరాణి, బహదూర్ షాలు బ్రిటీషువాళ్ళకి బద్ధశత్రువులుగా మారటానికి ప్రత్యక్ష కారణమైంది. 1851లో మరణించిన రెండవ బాజీరావుకు అతడు బ్రతికున్నంతకాలం బ్రిటీషువాళ్ళు భరణం చెల్లించారు. కానీ అతని వారసుడైన నానాసాహెబ్‌కు భరణం చెల్లించడానికి నిరాకరించారు. భర్తని కోల్పోయి, రాజ్యాన్ని తన దత్తపుత్రునికి అప్పగించాలని సంకల్పించిన అభిమానవతి ఝాన్సీ లక్ష్మీబాయిని ఝాన్సీ ఆక్రమణతో విరోధిగా చేసుకున్నారు. బహదూర్‌షా వారసుడు చారిత్రాత్మకమైన ఎర్రకోటని విడిచిపెట్టి ఢిల్లీ పరిసరాల్లో కుతుబ్‌మినార్ వద్ద ఒక సామాన్య గృహంలోకి మారితేగానీ వీల్లేదని 1849లో డల్‌హౌసీ ప్రకటించి, మొఘల్ వంశ ప్రతిష్టని మట్టిపాల్జేశాడు. బహదూర్‌షా మరణించాక, ఆయన మొఘల్ వారసులెవ్వరూ రాజబిరుదం ధరించకూడదని 1856లో కానింగ్ ప్రకటించాడు. ఆ విధంగా బ్రిటీషు పాలకులు స్వదేశీ రాజులందర్నీ శత్రుశిబిరంలోకి తరిమారు.

**ఫ్యూడల్ రాజులపై పెరిగిన వత్తిడి :** 'సైన్య సహకార విధానం' క్రింద 1853 జూలై నాటికి సుమారు ఏడు లక్షల చ. మీ. విస్తీర్ణము; ఐదు కోట్లకు పైగా జనాభా కలిగిన స్వదేశీ సంస్థానాలు బ్రిటీషువారికి మిత్రుల హోదాను కోల్పోయి రకరకాల షరతుల క్రిందనూ, వివిధ రూపాల సైనిక,రక్షణ విధానాల క్రిందనూ బ్రిటీషు ప్రభుత్వం యొక్క ఆశ్రితులుగా మారిపోయాయి. అలాగే 'దత్తత' స్వీకారం రద్దు వలన 1848-1954 మధ్యకాలంలో అనేక స్వతంత్ర్య సంస్థానాధీశుల రాజ్యాలు బ్రిటీషు సామ్రాజ్యంలోకి బలాత్కారంగా కలిపేసుకోవడం జరిగింది. ఈ విధంగా సంస్థానాధీశులు కూడా బ్రిటీషువారికి వ్యతిరేకంగా పోరాడకతప్పని స్థితి ఏర్పడింది.

క్రైస్తవమతం స్వీకరించిన వ్యక్తికి అతని పూర్వీకుల ఆస్తిపాస్తులు సంక్రమించే వీలు కలుగజేస్తూ 1850లో ప్రభుత్వం ఒక చట్టం చేసింది. సైనిక పటాలాల్లో క్రైస్తవమతబోధ చేయడానికి ప్రభుత్వం సొంత ఖర్చుమీద గురువుని నియమించింది. స్కూళ్ళలో, ఆఖరుకి జైళ్ళలో సైతం క్రైస్తవమత ప్రచారాన్ని ప్రోత్సహించడం తమ విధ్యుక్త ధర్మంగా బ్రిటీషు పౌర, సైనిక అధికార్లు భావించారు. అధికార్ల యీ మతతత్వ కార్యకలాపాలు ప్రజల్లో భీతి పుట్టించయి. 1857లో ఆర్.డి. మేంగిల్స్ పార్లమెంటు దిగువసభలో చెప్పింది చదవాక ప్రజలు తమ భయం సకారణమైందని గ్రహించారు.

భారతదేశంలో ఆసేతు హిమాచలం క్రీస్తు పతాకం విజయగర్వంతో రెపరెపలాడాలనే ఉద్దేశ్యంతో భగవంతుడు సువిశాల భారత సామ్రాజ్యాన్ని ఇంగ్లాండుకు అప్పగించాడు. హిందుస్థాన్‌ని క్రైస్తవసీమగా మార్చే గురుతర కర్తవ్యాన్ని ప్రతీ ఒక్కరూ యావచ్ఛక్తీ ఒడ్డి కొనసాగించాలి.

**వ్యవసాయంలో సంక్షోభం :** 'శాశ్వత జమీందారీ శాసనం' వలననూ, 'రైత్వారీ విధానం' వలననూ — అప్పటివరకు గ్రామ ఉమ్మడి సొత్తుగా పరిగణింపబడినటువంటి సాగుభూమి క్రమక్రమంగా పన్నులు వసూలుచేసే జమీందార్లకు, వడ్డీ వ్యాపారస్తుల చేతుల్లోకి పోయింది. ఆ భూమిపైనే ఆధారపడిన కోట్లాది రైతాంగం జీవనోపాధి కోల్పోయి గ్రామీణ అదనపు జనాభాగా మారిపోయి వ్యవసాయ సంక్షోభానికి దారితీసింది.

**చేతి పరిశ్రమలు దెబ్బతినిపోవడం :** వ్యవసాయంపై ఆధారపడి బ్రతికే గ్రామీణ చేతివృత్తులు వ్యవసాయ సంక్షోభం వలన అనేక ఒడిదుడుకులకు గురికాగా, బ్రిటీషువారి సరుకుధాటికి అవి కుప్పకూలిపోయాయి. 1818 నుండి 1836 వరకు ఇండియాకు బ్రిటన్ ఎగుమతి చేసిన నూలు సరుకులు 1:5,200 నిష్పత్తిలో పెరిగిపోయాయి. అలాగే 1824లో ఇండియాకు బ్రిటన్ నూలు వస్త్రాల ఎగుమతి 10 లక్షల గజాలుండగా, 1837 నాటికి అది 6 కోట్ల 40 లక్షల గజాలకు మించింది. దీనివలన భారత చేతివృత్తులలో అతి ప్రధానమైన

చేనేత పరిశ్రమ దారుణంగా దెబగితిని అప్పటికే భూములు కోల్పోయి వ్యవసాయ కూలీలుగా మారిన రైతాంగ జనాభాలో కలిసిపోయి మరింత సంక్షోభానికి దారితీసింది.

కనీస జీవనావసరాలకు నోచుకోని జనం లక్షోపలక్షలయ్యారు. జీవనం కోసం ఒక ఊరి నుంచి మరొక ఊరికి ప్రయాణం కట్టివారిపై రహదారి పన్ను రుద్దారు. ప్రతి బండికి రహదారి సుంకం విధించారు.

ఈ సంక్షోభాల వలన విద్యాధికుల వృత్తులు కూడా పోయాయి. లక్షలాది ప్రజలు కరువువాతపడి దుర్మరణం పాలయ్యారు.

1857 తిరుగుబాటు కంపెనీ సిపాయిలు తిరగబడడంతో ప్రారంభమైంది.

మతతత్వ ఉత్సాహం పట్టలేని సైనికాధికార్లు కొందరు స్వయంగా సిపాయిల్లో క్రైస్తవమతం ప్రచారం చేశారు. కుల, మత విషయాల్లో సిపయిలు ప్రభుత్వంమీద గుర్రుగా వున్నారు. కులం, మతం సూచించే నామాలు, బొట్లు, గడ్డాలు, తలపాగాలు వగైరాలు సిపాయిలిక ధరించరాదని ఉత్తర్వులు జారీ అయ్యాయి.

కొత్తగా సైన్యంలో చేరే ప్రతి ఒక్క సిపాయి అవసర సమయంలో తాను సముద్రంతార సీమల్లో సైతం పనిచేస్తానని పూచీ యివ్వాలరి 1856లో ఒక కొత్త చట్టం అమలులోకి వచ్చింది. ఇవన్నీ సిపాయిల మనోభావాల్ని గాయపర్చాయి. ఆనాడు హిందూమత విశ్వాసం ప్రకారం సముద్రయానం నిషిద్ధం. ఆ నియమాన్ని ఉల్లంఘించిన వ్యక్తి భ్రష్టుడవుతాడు.

తమ పైవాళ్ళమీద సిపాయిలకింకా చాలా ఫిర్యాదులున్నాయి. బ్రిటీషు అధికార్లు యీ సిపాయిల్ని హీనంగా చూసేవాళ్ళు.

భారత సిపాయి బ్రిటీషు సిపాయికి సమవుజ్జీ అయినా అతనికిచ్చే జీతభత్యాలు చాలా తక్కువ. ఆహారం, వసతి అతి హీనం. ఇక పైకిపోయే అవకాశాలు మృగ్యం. సుబేదారు పదవికి మించి భారతీయులకు పై హోదా పొందే అర్హత లేదు.

బ్రిటీషు చరిత్రకారుడు టి.ఆర్. హోమ్స్ స్వదేశీ సిపాయి హీనస్థితిని యిలా వర్ణించాడు :

''హైదర్ అంతటి అదూగిత సైనిక ప్రతిభ కనబర్చినా, ఇంగ్లీషు సుబేదారు జీతం అందుకోలేనని స్వదేశ సిపాయికి తెలుసు. ముప్పై ఏళ్ళు విశ్వాసంగా సేవచేసి ఆ పదవికి ఎదిగినా కూడా, ఇంగ్లాండు నుంచి కొత్తగా దిగిన సామాన్య సిపాయి జులుం నుంచి అది అతడ్ని రక్షించలేదు''.

సిపాయిల అసంతృప్తికి తక్షణ కారణం వేరే వుంది. సింధ్‌లోగానీ, పంజాబులోగానీ పనిచేసేప్పుడు యిచ్చేటటువంటి బత్యాన్ని రద్దుచేస్తూ కొత్త ఉత్తర్వులు జారీ అయ్యాయి. చాలామంది సిపాయిల జీతాల్లో కోతపడింది. వీటన్నిటికీ తూడు, అత్యధిక సిపాయిల జన్మభూమి అయోధ్యని బ్రిటీషువాళ్ళు అక్రమంగా స్వాధీనం చేసుకోవడంతో వాళ్ళ గుండెలు రగిలాయి.

1764లో బెంగాల్‌లో సిపాయి తిరుగుబాటు జరిగింది. ఫిరంగి మూతులకు కట్టి 30 మంది సిపాయిల్ని పేల్చిపారేసి బ్రిటీషువాళ్ళు ఆ తిరుగుబాటుని కౄరంగా అణచివేశారు. 1806లో వెల్లూరులో సిపాయిలు తిరగబడ్డారు. బ్రిటీషువాళ్ళ పైశాచిక హింసాకాండకి అది నేలమట్టమైంది. 1834లో బారక్‌పూర్‌లోని 47వ రెజిమెంటుకి చెందిన సిపాయిలు సముద్రమార్గాన బర్మాకు వెళ్ళడానికి నిరాకరించారు. ఫలితంగా ఆ రెజిమెంటు రద్దయింది. బ్రిటీషు ఫిరంగిదళం నిరాయుధులైన సిపాయిల్ని కాల్చిచంపింది. సిపాయి నాయకుల్ని ఉరితీశారు. 1844లో జీతభత్యాల సమస్యపై ఏడు సిపాయి పటాలాలు తిరుగుబాటు చేశాయి ఆఫ్ఘన్ యుద్ధ సమయంలో సిపాయిలు తిరగబడడానికి సిద్ధమయ్యారు. సైన్యంలో అసంతృప్తి రెచ్చగొట్టారనే నేరం మోపి ఒక హిందూ సుబేదారుని, ఒక ముస్లిం సుబేదారుని కాల్చిచంపారు.

1857 తిరుగుబాటు అకస్మాత్తుగా సంభవించిన సంఘటన కాదు. దీర్ఘకాలంగా ప్రజల మనస్సుల్లో అసంతృప్తి గూడుకట్టింది.

1757లో బ్రిటీషువాళ్ళ అధికారం మొట్టమొదట పాదుకొన్నప్పటినుంచి పరంపరగా జరిగిన తిరుగుబాట్ల కారణమే రానున్న తుఫానుకు ఖచ్చితమైన సంకేతం. అటువంటి వందలాది తిరుగుబాట్లని చరిత్రకారులు నమోదుచేశారు. కచ్ తిరుగుబాటు, 1831 కోల్ తిరుగుబాటు, 1855 సంతాల్

తిరుగుబాటు వాటిల్లో చెప్పుకోదగ్గవి. కచ్ తిరుగుబాటు 1816 నుంచి 1832 వరకు ఏదో ఒక రూపంలో పదహారేళ్ళపాటు కొనసాగింది. ఛోటానాగపూర్‌కి చెందిన కోల్ ఆదివాసులు బయటివాళ్ళని తమ నేలమీద వడ్డీ వ్యాపారస్తులుగా, భూకామందులుగా దింపినందుకు బ్రిటీషువాళ్ళకి వ్యతిరేకంగా తిరగబడ్డారు. సంతాల్ గిరిజనులు వడ్డీవ్యాపారస్తుల దోపిడీకి, వాళ్ళని కాపాడే కంపెనీ అధికార్లకి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. వేలాది ఆదివాసులు ఒక్క మనిషై తిరగబడి, భగల్పూర్-రాజ్‌మహల్ పట్టణాల మధ్య వున్న గిరిజన ప్రాంతంలో స్వతంత్ర ప్రభుత్వాన్ని ప్రకటించారు. బ్రిటీషువాళ్ళు సంతాల్ ఆదివాసుల తిరుగుబాటుని 1856లో అణచివేశారు.

1857 నాటికి విశాల ప్రజా విజృంభణకి సామాగ్రి యావత్తు సిద్ధంగా వుంది. భగ్గున మండటానికి ఒక్క నిప్పు నెరసు చాలు. గుండెల్లో గూడుకట్టుకున్న అసంతృప్తి ఉప్పెనలా విరుచుకుపడడానికి ఒక తక్షణ ప్రేరేపణ కావాలి. పందికోవ్వు, ఆవుకోవ్వు పూసిన తుపాకీ తూటాల ఉదంతం దూది గుట్టలో నిప్పునెరసులా పడింది. సిపాయిలు చెలరేగారు. జనం తిరగబడడానికి సందర్భం కలిసివచ్చింది. బ్రిటీషువాళ్ళు అప్పుడే కొత్త బారుతుపాకులు (Enfield Rifles) ప్రవేశపెట్టారు. వాటి తూటాలకు కొవ్వుపూసిన కాగితం అంటించి వుండేది. సిపాయిలు ఆ తూటాల చివరను కొరికి తుపాకి తూటాలలో పెట్టాల్సివచ్చింది. ఆ తూటాలపైన ఆవుకొవ్వు, పందికొవ్వు పూసినట్లు సిపాయిలకు తెలిసిపోయింది.

1857 తిరుగుబాటు ఒక పథకం పాడూ లేకుండా హఠాత్తుగా సంభవించిందా లేక ఒక రహస్య సంస్థ అతి జాగరూకతతో రూపొందించిన కార్య ప్రణాళికా ఫలితంగా ప్రజ్వరిల్లిందా అనేది యింకా నిర్ధారణగా తెలీదు. ఈ తిరుగుబాటు చరిత్రకి సంబంధించిన అధ్యయనం యావత్తు బ్రిటీషు రికార్డులమీద సాంతం ఆధారపడి కొనసాగించవలసిరావడం ఒక అసాధారమైన అంశం. తిరుగుబాటుదార్లు యే భోగట్టా మిగిల్చిపోలేదు.

వాళ్ళు ఓడిపోయి ప్రాణాలు ఒడ్డారు. కాబట్టి తిరుగుబాటు గురించి వాళ్ళ వివరణ వాళ్ళతో పాటే అంతరించిపోయింది. తిరుగుబాటు ముగిసిన కొన్ని సంవత్సరాల తరువాత, దానికి సంబంధించిన అనుకూల సమాచారాన్ని బ్రిటీషువాళ్ళు అణచిపెట్టారు. ఎవరైనా తమ తరఫున వినిపించటానికి ప్రయత్నిస్తే, బ్రిటీషు పాలకులు వాళ్ళకు వ్యతిరేకంగా తీవ్ర చర్యలు తీసుకున్నారు.

1857 మే 10న ఢిల్లీకి 36 మైళ్ళ దూరాన మీరట్‌లో తిరుగుబాటు రెక్కవిప్పింది. పెనువేగంతో బలం పుంజుకుని ఉత్తర హిందుస్థానంలో ఆ చివర నుండి ఈ చివరికి కత్తి వేటువేసింది. ఉత్తరాన పంజాబు మొదలు దక్షిణాన నర్మదా నది వరకు, తూర్పున బీహారు వరకు, పశ్చిమాన రాజస్థాన్ వరకు గల విశాల భూభాగంలో అది సుడిగాలై వీచింది.

మీరట్‌లో తిరుగుబాటు చెలరేగకముందే, బారక్‌పూర్‌లో మంగళ్‌పాండే మృతవీరుడయ్యాడు. ఒంటరిగా తమ అధికార్లపైన తిరగబడి దాడిచేసిన కారణంగా యువసైనికుడు మంగళ్‌పాండేని బ్రిటీషువాళ్ళు 1857 మార్చి 29న ఉరితీశారు. ఇట్లాంటివే యింకా ఎన్నో సంఘటనలు సిపాయిల్లో రాజుకుంటున్న అసంతృప్తికి, తిరుగుబాటు తత్వానికి సంకేతాలు. వీటి తర్వాత అసలు సంఘటన మీరట్‌లో పేలింది. ఏప్రిల్ 24న మూడవ దేశీయ అశ్వికదళానికి చెందిన 90 మంది జవాన్లు కొవ్వు పూసిన తూటాల్ని తాకటానికి నిరాకరించారు. మే 9న ఆ 90 మందిలో 85గురు ఉద్యోగాల నుంచి బర్తరఫ్ అయ్యారు. బేడీలువేసి పది సంవత్సరాల కఠిన కారాగారశిక్ష విధించారు. మీరట్‌లో మజిలీచేసిన సిపాయిల్లో యిది తిరుగుబాటు రేపింది. ఆ మరురోజు అంటే మే 10న మీరట్ సిపాయిలు తిరగబడి తమ కామ్రేడ్లను జైలునుంచి విడుదల చేశారు. అధికార్లని వధించారు. తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. ఏదో సూదంటురాయి చేత ఆకర్షితులైనట్లుగా సూర్యాస్తమయం తరువాత వాళ్ళు ఢిల్లీవేపు పురోగమించారు. మరురోజు ఉదయం మీరట్ సోదరులు ఢిల్లీలో ప్రత్యక్షంకాగానే స్థానిక పదాతిదళం వాళ్ళతో చేరిపోయింది. వెంటనే తెల్ల అధికారుల్ని తెగటార్చివేశారు. నగరాన్ని స్వాధీనం చేసుకున్నారు. వళ్ళు ముదిరిన, కీళ్ళు సడలిన బహదూర్‌షా భారత చక్రవర్తిగా ప్రకటించారు.

ఈ ఒక్క చర్యతో సిపాయిలు సైనిక తిరుగుబాటుని విప్లవ సమరంగా మార్చివేశారు. ఆ కారణంగానే దేశం ఎల్లెడల నుంచి సిపాయిలు యావన్మంది అమాంతం ఢిల్లీ దిక్కుగా అడుగు కదిపారు. తిరుగుబాటులో భుజంభుజం కలిపిన సమస్త స్వదేశీ ప్రభువులు మొఘల్ చక్రవర్తికి తమ విధేయ ప్రకటించడానికి

బారుతీరారు. బహదూర్ షా సిపాయిల ప్రేరణతో, ఒత్తిడితో స్వదేశ రాజ్యాల సమాఖ్యని ఏర్పాటుచేసి బ్రిటీషు ప్రభుత్వంతో పోరాడడానికి, దాన్ని గద్దె నింపడానికి సమాయత్కంకని స్వదేశ ప్రభువులందరికీ విజ్ఞప్తి పంపాడు.

యావత్తు బెంగాల్ సైన్యం తిరుగుబాటు చేసింది. అది వెనువెంటనే పెనుగాలై వ్యాపించింది. అయోధ్య, రోహిల్‌ఖండ్, మధ్యభారత్, బీహార్, తూర్పు పంజాబులు బ్రిటీషు ఆధిపత్యాన్ని యీడ్చికొట్టాయి. కానీ చాలా స్వదేశీ సంస్థానాలలో ప్రభువులు బ్రిటీషు సార్వభౌమత్వానికి విధేయులుగానే వుండిపోయారు. అయితే, వాళ్ళ సైనిక బలగాలు బ్రిటీషు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశాయి. లేదా తిరుగుబాటుకు సమాయత్తమయ్యాయి. గ్వాలియర్ సైన్యంలో ఇరవై వేల మంది సైనికులు తాంతియాతోపే, ఝాన్సీరాణిల పక్షాన చేరిపోయారు. రాజస్థాన్, మహారాష్ట్రలలో ప్రజల వత్తాసుతో ఛోటా ప్రభువులు తిరుగుబాటు ధ్వజమెత్తారు. హైదరాబాద్, బెంగాల్‌లలో సైనిక తిరుగుబాట్లు తలెత్తాయి.

తిరుగుబాటు యొక్క ప్రచండమైన విసురుకు, విరివికి ధీటుగా అది ప్రజాసామాన్యంలోకి విస్తృతంగా చొచ్చుకుపోయింది. ఉత్తర, మధ్య భారతంలో ప్రతిచోటా సిపాయిల తిరుగుబాట్లని వెన్నంటి ప్రజలు తిరుగుబాట్లు చెలరేగాయి. భారత సిపాయిలు బ్రిటీషు అధికారాన్ని బ్రద్దలుకొట్టిన తక్షణం సామాన్య ప్రజలు సాయుధులై విజృంభించారు. అనేకచోట్ల సిపాయిలకన్నా ముందుగా ప్రజలే ఆయుధాలు ధరించి తిరగబడ్డారు. సిపాయిలు పటాలాలు లేనిచోట్ల కూడా ప్రజలు పరాయి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధిక్కారం వ్యక్తంచేశారు. రైతాంగం, చేతివృత్తులు చేసుకునేవాళ్ళు ఒక్కుమ్మడిగా తిరుగుబాటులో చేరిపోవడంవల్ల, దానికి నిజమైన ప్రజాబలం చేకూరింది. అది ప్రజా విప్లవ స్వభావం సంతరించుకుంది. ముఖ్యంగా యిప్పటి ఉత్తరప్రదేశ్, బీహార్‌లకు చెందిన ప్రాంతాల్లో రైతులు, పాత జమీందార్లు, వడ్డీ వ్యాపారస్తులపైనా, కొత్త జమీందార్లపైనా తీవ్రంగా దాడులుచేసి తమ కసి తీర్చుకున్నారు. తిరుగుబాటు పుణ్యమా అని వాళ్ళు వడ్డీ వ్యాపారస్తుల చిట్టా ఆ వర్గాన్ని, ప్రామిసరీ నోట్లని ధ్వంసంచేశారు. బ్రిటీషు ప్రభుత్వం నెలకొల్పిన న్యాయస్థానాలను తహశీలు కచేరీలను, ఠాణాలను, రెవిన్యూ రికార్డులను ధ్వంసంచేశారు. ఈ దాడుల్లో, యుద్ధాల్లో సిపాయిలకంటే సామాన్య ప్రజలే ఎక్కువ సంఖ్యలో పాల్గొనడం గమనార్హం. ఉదాహరణకు, అయోధ్యలో బ్రిటీషు సైన్యాలతో తలపడి నేలకొరిగిన లక్షా యాభైవేల మందిలో లక్షమందికి పైగా సాధారణ పౌరులు.

ప్రజలు తిరుగుబాటులో ప్రత్యక్షంగా పాల్గొనని ప్రాంతాలలో సైతం వాళ్ళు తిరుగుబాటుదార్ల పట్ల ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. తిరుగుబాటుదార్లు విజయం సాధిస్తుంటే ఆ ప్రజలు హర్షంతో పులకించిపోయారు. తిరుగుబాటులో చేరకుండా పరాయి సర్కారుకింద గులాములుగా పనిచేసే సిపాయిల్ని ప్రజలు సాంఘికంగా వెలివేశారు. బ్రిటీషు సైనిక బలాలపట్ల క్రియాశీల శతృత్వం ప్రదర్శించారు. వాళ్ళకి సమాచారం ఇవ్వడానికిగానీ, స్వల్ప సహాయంగానీ చెయ్యడానికిగానీ ప్రజలు నిరాకరించారు. తప్పుడు సమాచారం యిచ్చి శత్రువును బోల్తాకొట్టించిన సందర్భాలు చాలా వున్నాయి.

భారత సిపాయిలు బ్రిటీషు అధికారాన్ని బ్రద్దలుకొట్టడానికి సిద్ధమైన క్షణం నుండి సామాన్య ప్రజలు సాయుధులై విజృంభించారు. అనేకచోట్ల సిపాయిలకన్నా ముందే ప్రజానీకం తిరుగుబాటుదార్లతో చేరిపోయారు. ఉత్తరప్రదేశ్, బీహార్ లాంటి తదితర స్థలాలలో వడ్డీవ్యాపారస్థులపై, పాత జమీందారులపై ప్రజలు దాడిచేసి తమ కసి తీర్చుకున్నారు. బ్రిటీషు ప్రభుత్వం నెలకొల్పిన న్యాయస్థానాలు, తహశీలు కచేరీలు, ఠాణాలు, రెవిన్యూ రికార్డులను ప్రజలే ధ్వంసంచేశారు. కోశాగారం, ఆయుధాగారం లూటీచేశారు. సిపాయిలకు కావలసిన సదుపాయాలు కల్పించారు. తిరుగుబాటులో పాల్గొనని సిపాయిలను ప్రజలు వెలివేశారు. ప్రజల దాడికి గురయ్యిన బ్రిటీషువారు, ప్రజల గ్రామాలను తగులబెట్టడం, మూకుమ్మడిగా హత్యచేయడం, బహిరంగంగా ఉరితీయడం లాంటి క్రూర చర్యలు ఎన్ని తీసుకున్నప్పటికీ ప్రజల మనోస్థైర్యాన్ని నిర్వీర్యపర్చలేకపోయారు. సిపాయిలుగానీ, ప్రజలుగానీ తమ చివరి నెత్తుటిబొట్టు వరకు వీరోచితంగా పోరాడారు.

1857 తిరుగుబాటు యొక్క ప్రజాస్వభావం, బ్రిటీషు ప్రభుత్వం ఆ తిరుగుబాటును అణచినప్పుడు స్పష్టంగా వెల్లడైంది. తిరగబడ్డ సిపాయిమూకల్ని నిర్దాక్షిణ్యంగా అణచడానికి మాత్రమే కాకుండా ఢిల్లీ, అయోధ్య, వాయువ్య రాష్ట్రం, ఆగ్రా, మధ్యభారత్, పశ్చిమ బీహార్‌లలో ప్రజలకు వ్యతిరేకంగా భీషణ

యుద్ధాలు చెయ్యవలసి వచ్చింది. బ్రిటీషు మూకలు గ్రామాలకు గ్రామాలు తగులబెట్టారు. జనాన్ని ఊచకోతకోశారు. ప్రజల్ని భీతావహుల్ని చేయడానికి బహిరంగంగా ఉరితీశారు. విచారణ లేకుండా పబ్లిక్‌గా వధించారు. ఈ ప్రాంతాల్లో తిరుగుబాటు ఎటువంట లోతులు ముట్టిందో, యీ బ్రిటీషు పాశవిక హత్య, దహనకాండలే వెల్లడిచేస్తాయి. సిపాయిలుగానీ, ప్రజాసామాన్యంగానీ తమ ఆఖరి నెత్తుటిబొట్టు దాకా వీరోచితంగా పోరాడారు. చివరికి వాళ్ళు ఓడిపోయారు. కానీ ఆ పోరాటపటిమ, చైతన్యం చెక్కుచెదరకుండా నిలిచాయి.

1857 తిరుగుబాటు పటుత్వం హిందూ-ముస్లిం ఐక్యతలో వుంది. సిపాయిల్లోగానీ, సామాన్య ప్రజల్లోగానీ హిందూ-ముస్లింల మధ్య సంపూర్ణ సహకారం విలసిల్లింది. తిరుగుబాటుదార్లు తమ విశ్వాసాలను పరస్పరం గౌరవించుకున్నారు. ఉదాహరణకు, తిరుగుబాటు జయప్రదమైన ప్రతీచోటా గోవధని నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. హిందువుల మనోభావాలపట్ల గల గౌరవానికి సూచనగా ఆ ఉత్తర్వులు జారీ అయ్యాయి. నాయకత్వం తాలూకు వివిధ అంతస్తుల్లో హిందూ-ముస్లింలకు సమాన ప్రాతినిధ్యం అమలుజరిపారు. తిరుగుబాటులో హిందూ-ముస్లిం ఐక్యత నిర్వహించిన పాత్రని ఒక సీనియర్ బ్రిటీషు అధికారి పరోక్షంగా అంగీకరించాడు. ''ఈ సందర్భంలో మాత్రం హిందువులకు వ్యతిరేకంగా ముస్లింలను రెచ్చగొట్టలేకపోయాం'' అని వాపోయాడు.

1857 తిరుగుబాటుకు ఢిల్లీ, కాన్పూరు, లక్నో, బరేల్లీ, ఝాన్సీ, బీహార్‌లోని ఆరా ప్రధాన కేంద్రాలు. ఢిల్లీలో తిరుగుబాటుకు నామమాత్రపు సంకేతపరమైన నాయకత్వం బహదూర్ షా చక్రవర్తిది. అసలు నాయకత్వం జనరల్ భక్త్‌ఖాన్ అనే సేనాని ఆధ్వర్యంలో ఏర్పాటైన ఒక సైనికమండలి చేతుల్లో వుంది. భక్త్‌ఖాన్ బరేల్లీ సైనిక పటాలాన్ని తిరుగుబాటు చేయించి ఢిల్లీకి నడిపించడం, బ్రిటీషు సైన్యంలో అతను ఫిరంగిదళానికి సంబంధించిన ఒక సామాన్య సుబేదారు. తిరుగుబాటు కేంద్ర కార్యస్థానంలో సామాన్య సైనికులకు భక్త్‌ఖాన్ ప్రతినిధి. 1857 సెప్టెంబరులో ఢిల్లీ బ్రిటీషు సేనల వశమయ్యాక, అతడు లక్నో వెళ్ళిపోయి 1859 మే 13న జరిగిన ఒక యుద్ధంలో మరణించేంతవరకు స్వాతంత్ర్య సమరం కొనసాగించాడు. తిరుగుబాటును నడిపిన నాయకత్వంలో బహదూర్‌షా చక్రవర్తి బహుశా అతి బలహీనమైన లింకు. తిరుగుబాటును బలపర్చడంలోనైనా ఆయన దృఢంగా లేడు. అతి సామాన్యులైన సిపాయిల పట్ల ఆయనకు నిజమైన సానుభూతి లేదు. సిపాయిలు కూడా చక్రవర్తిని సంపూర్ణంగా విశ్వసించలేదు. సిపాయి నాయకులు అధికారం హస్తగతం చేసుకోవడం ఆయనకు కోపం తెప్పించింది. ఒకవైపు చక్రవర్తిగా రాజ్యచక్రం తిప్పాలనే కోరిక, మరోవైపు బ్రిటీషువాళ్ళు తిరుగుబాటును అణచివేస్తే తన ప్రాణం ఎలా కాపాడుకోవాలా అన్న ఆదుర్దా, యీ రెండింటిమధ్యా ఆయన ఊగిసలాడాడు. ఆయన ముద్దులరాణి జీనత్‌మహల్ కూడా ఆయన స్థానానికి ఎసరు తెచ్చింది. కొడుకులు కుట్రదారులుగా మారిపోయి శత్రువు మోచేతినీళ్ళు తాగారు. బహదూర్ షా దురగిల వ్యక్తిత్వం, వృద్ధాప్యం, నాయకత్వ లక్షణాలు లోపించడం వగైరా అవగుణాలు తిరుగుబాటు నాడీకేంద్రంలో రాజకీయ బలహీనతను సృష్టించాయి; తిరుగుబాటుకు ఎనలేని హానిని కలిగించాయి.

కాన్పూరులో తిరుగుబాటు ఆఖరు పీష్వా అయిన రెండవ బాజీరావు దత్తతపుత్రుడు నానాసాహెబ్ సిపాయిల సహాయంతో కాన్పూర్ నుండి బ్రిటీషువాళ్ళను తరిమివేసి, పీష్వాగా ప్రకటించుకున్నాడు. బహదూర్‌షాను చక్రవర్తిగా గుర్తించి, తాను ఆయన కింద గవర్నరునని ప్రకటించాడు. నానాసాహెబ్ తరఫున పోరాడే భారమంతా అతనికి అత్యంత విధేయుడైన తాంతియాతోపేమీద పడింది. తాంతియాతోపే తన అసమాన దేశభక్తితో, దృఢసంకల్పయుత పోరాట పటిమతో, సమర్థవంతమైన గెరిల్లాయుద్ధ చర్యలతో చరిత్రలో అమరుడయ్యాడు. నానాసాహెబ్ విశ్వాసపాత్రుల్లో తాంతియాతోపే తర్వాత అజీముల్లా పేరు చెప్పుకోవాలి. అజీముల్లా రాజకీయ ప్రచారంలో అత్యంత సమర్థుడు. కానీ, నానాసాహెబ్ కాన్పూర్ దుర్గ రక్షణ దళానికి అభయమిచ్చి మోసంతో వాళ్ళని చంపించి తన చరిత్రకి మచ్చ తెచ్చుకున్నాడు.

లక్నో తిరుగుబాటుకు అయోధ్యబేగం సారథ్యం వహించింది. లక్నో సిపాయిల సహకారంతో, అయోధ్య జమీందార్లు రైతాంగం మద్దత్తుతో బేగం బ్రిటీషువాళ్ళని నలువైపుల నుంచి ముట్టడించింది. లక్నో నగరాన్ని విడిచిపెట్టవలసిన విషయమస్థితిలో, బ్రిటీషువాళ్ళు రెసిడెన్సీ భవాన్ని రక్షణదుర్గంగా చేసుకున్నారు. బ్రిటీషు సైనికులు చాలా తక్కువమందే అయి కూడా, ఆదర్శప్రాయమైన ధైర్యస్థైర్యాలతో పోరాడి రెసిడెన్సీపైన తిరుగుబాటు సైనికుల ముట్టడిని తిప్పికొట్టారు.

1857 తిరుగుబాటుని నడిపిన మహానాయకుల్లో మాత్రమే కాకుండా బహుశా భారత చరిత్రలో మహోజ్వల వీరనారీమణుల్లోనే ఝున్సీలక్ష్మీబాయి ఒకరు. ఆమె తరుణ వయస్సులోనే భర్తని పోగొట్టుకుంది. సింహాసనానికి వారసులెవరూ లేరు. వారసుణ్ణి దత్తత తీసుకునే సాంప్రదాయకహక్కుని బ్రిటీషువాళ్ళు హరించి, ఆమె రాజ్యాన్ని బ్రిటీషు ఇండియాలో కలుపుకున్నారు. భారతదేశంలో మిగతాచోట్ల విజృంభించినట్లుగానే ఝూన్సీలోని భారతీయ సిపాయి పటాలం బ్రిటీషు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసింది. ఆ తిరుగుబాటుకు ఆమే కారణమని ఆరోపించి బెదిరింపులకు దిగారు. తరుణ వయస్సులో వున్న లక్ష్మీబాయి మొదట్లో ఎటూ తేల్చుకోలేక ఊగిసలాడింది. కానీ తిరుగుబాటులో చేరిపోవాలని ఒకసారి నిర్ణయించుకున్నాక ఆమె నిజమైన వీరవనితలా పోరాడింది. ఆమె ధైర్యసాహసాన్ని, కదనకౌశలాన్ని వర్ణిస్తూ అల్లిన కథలు ఆనాటి యీ దేశవాసుల్ని ఆవేశపర్చాయి. లక్ష్మీబాయిని ఝూన్సీ నుంచి వెడలగొట్టడానికి బ్రిటీషువాళ్ళు భీషణయుద్ధం చేయాల్సివచ్చింది. ఆ యుద్ధంలో ''మహిళలు సైతం సిపాయిలకు మందుగుండ్లు అందిస్తూ, ఫిరంగుల్లో మందు దట్టించి పేలుస్తూ పోరాడారు''. ''మా స్వహస్తాలతో మేం మా స్వతంత్ర పాలనని (ఆజాద్ షాహీ) సమాధికానివ్వం'' అని లక్ష్మీబాయి తన అనుచరులందరిచేత ప్రతిజ్ఞ చేయించింది. తాంతియాతోపే సహాయంతోనూ, తనకు విశ్వాసపాత్రులైన ఆఫ్ఘన్ కావలిభటుల అండతోనూ లక్ష్మీబాయి గ్వాలియర్‌ని స్వాధీనం చేసుకుంది. బ్రిటీషు తొత్తు మహారాజా సింధియా లక్ష్మీబాయిని ఎదుర్కోవడానికి ప్రయత్నం చేశాడేగానీ అతని సైన్యం ఆమెవేపు తిరిగిపోయింది. సింధియా ఆగ్రాలో ఇంగ్లీషువాళ్ళ శరణువేడాడు. ఝూన్సీలక్ష్మీ వీరోచిత దుస్తులు ధరించి, యుద్ధాశ్వం అధిరోహించి వీరోచితంగా పోరాడుతూ 1858 జూన్ 17న యుద్ధక్షేత్రంలో వీరమరణం పొందింది. జీవితాంతం ఆమెని వెన్నంటి వున్న ఆమె ముస్లిం చెలికత్తె కూడా ఆమెతోపాటే ఆమె పక్కనే నేలకొరిగింది.

బ్రతికి చెడి, అసంతృప్తితో పొగిలపోయే జగదీశ్‌పూర్ జమీందారు కున్వర్‌సింగ్ బీహార్ సిపాయి తిరుగుబాటుకు ప్రధాన రథసారధిగా పనిచేశాడు. అప్పుడాయన 80 ఏళ్ళ వయోవృద్ధుడు. 1857 తిరుగుబాటులో బహుశా ఆయనంతటి ప్రముఖ సైనిక నాయకుడు, యుద్ధవ్యూహ నిపుణుడు మరి లేరు. ఆయన బీహార్‌లో బ్రిటీషు వ్యతిరేక సమరం సాగించాడు. ఆ తర్వాత నానాసాహెబ్ ఆధ్వర్యంలోని సైన్యంతో కలిశాడు. అయోధ్యలో మధ్యభారత్‌లో తిరుగుబాటుదార్లతో కలిసి యుద్ధాల్లో పాల్గొన్నాడు. మళ్ళీ శరవేగంతో స్వరాష్ట్రం చేరుకుని బీహార్‌లో ఆరా అనేచోట బ్రిటీషు సేనల్ని ఓడించాడు. అదే ఆయన అంతిమయుద్ధం అయ్యింది. యుద్ధంలో తీవ్రంగా గాయపడ్డాడు. చివరికి 1858 ఏప్రిల్ 27న స్వగ్రామమైన జగదీశ్‌పూర్‌లో పురాతన స్వగృహంలో కన్నుమూశాడు.

ఫైజాబాద్‌కు చెందిన మౌతీ అహ్మదుల్లా తిరుగుబాటు నాయకుల్లో మరొక ప్రముఖుడు. ఆయన జన్మస్థానం మద్రాసు. ఆయన మొదట అక్కడే సాయుధ తిరుగుబాటును ప్రబోధంచేశాడు. 1857 జనవరిలో ఉత్తరాదికి పయనమై ఫైజాబాద్‌లో ఆగిపోయాడు. రాజద్రోహం ప్రబోధించకుండా మౌల్వీని నిరోధించడానికి కంపెనీసైన్యం ఫైజాబాదుకు ఉరికివచ్చింది. ఫైజాబాద్‌లో సాగిన ఆ భారీయుద్ధంలో మౌల్వీ అహ్మదుల్లా పాల్గొని పోరాడాడు. మే నెలలో సార్వత్రిక తిరుగుబాటు చెలరేగిన సమయంలో అయోధ్యలో ఆయనని తిరుగుబాటు నాయకుల్లో ఒకరుగా ప్రజలు గుర్తించారు. లక్నోలో ఓటమిపొందిన తర్వాత మౌల్వీ అస్మదుల్లా రోహిల్‌ఖండ్‌లో తిరుగుబాటు నడిపాడు. పువైన (Puwain) రాజద్రోహిగా మారి మౌల్వీని మోసంతో చంపివేశాడు. బ్రిటీషువాళ్ళు ఆ ద్రోహికి యాభైవేల రూ॥ల నగదు బహుమతిని చెల్లించారు.

తిరుగుబాటులో నిజమైన మహావీరులు సిపాయిలే. సిపాయిల్లో అనేకమంది యుద్ధరంగంలో మహత్తర ధైర్యసాహసాలు ప్రదర్శించి నిస్వార్థంగా ప్రాణాలర్పించారు. అన్నిటికంటే ముఖ్యంగా వాళ్ళ కృతనిశ్చయంగా, బలిదానాలే బ్రిటీషువాళ్ళని యీ దేశం నుంచి దాదాపు పారద్రోలడానికి దోహదం చేశాయి. ఈ దేశభక్తి ప్రపూరిత పోరాటంలో వాళ్ళు తమ ప్రగాఢ మత పక్షపాతాలను సైతం త్యజించారు. కొవ్వుపూసిన తూటాలకు సంబంధించిన సమస్యమీద వాళ్ళు తిరుగుబాటు చేశారు. అయితే తాము అసహ్యించుకునే విదేశీ పాలకుల్ని మాతృదేశం నుంచి తరిమికొట్టడానికి అవే తూటాల్ని యుద్ధరంగంలో నిస్సంకోచంగా ఉపయోగించారు.

తిరుగుబాటు ఒక సువిశాల ప్రాంతమంతటా పాకినా, అశేష జనసామాన్యంలో అల్లుకుపోయినా అది యావత్ దేశాన్ని ముంచెత్తలేదు. భారతీయ సమాజంలోని అన్న తరగతులను, వర్గాలను

ఆకట్టుకోలేకపోయింది. నిలువెత్తునా స్వార్థం నిండిపోయి, బ్రిటీషు అధికారశక్తికి గడగడలాడిపోయిన అనేకమంది స్వదేశ సంస్థానాధీశులు, బడా జమీందార్లు తిరుగుబాటులో పాల్గొనడానికి నిరాకరించారు. అంతేగాకుండా, గ్వాలియర్ సింధియా, ఇండోర్ హోల్కారు, హైదరాబాదు నిజాం, జోధ్‌పూర్ రాజా, అతనితోపాటు మరికొందరు రాజపుత్రరాజులు, భోపాల్ నవాబు పాటయాలా, నబాజీంద్, కాశ్మీరు ప్రభువులు, నేపాల్ రాణాలు, ఇంకా అనేకమంది ఛోటా ప్రభువులు, లెక్కలేనంతమంది బడా జమీందార్లు తిరుగుబాటు అణచివేతకు బ్రిటీషువాళ్ళకు క్రియాశీల సహకారం అందించారు. వాస్తవానికి, భారతదేశ ప్రభువర్గంలో నూటికొక్కరు కన్నా మించి తిరుగుబాటులో పాల్గొనలేదు. ఈ సంస్థానాధీశులు, ఛోటా ప్రభువులు ''ఆ తుఫానులో అలల తీవ్రతని తగ్గించే అడ్డుగోడగా ఉపయోగపడ్డారు. లేకపోతే అది మనల్ని ఒక్కుమ్మడిగా ఊడ్చిపారేసి వుండేది'' అని గవర్నర్ జనరల్ కానింగ్ వ్యాఖ్యానించాడు. మద్రాసు, బొంబాయి, బెంగాల్, పశ్చిమ పంజాబు రాష్ట్రాలలో సామాన్య ప్రజల మనోభావాలు తిరుగుబాట్ల పట్ల అనుకూలంగా ఉన్నప్పటికీ, అవి అలజడికి కల్లోలానికి దూరంగా తామరాకుమీది నీటిబొట్లలా వుండిపోయాయి. జమీలు పోగొట్టుకుని అసంతృప్తితో పొగిలిపోయే జమీందార్లు మినహా సంపన్నవర్గం, మధ్యతరగతి ప్రజలు చాలామట్టుకు తిరుగుబాటుదార్ల చర్యని ప్రశ్నించే ధోరణిలో వుండిపోయారు. డబుగి, ఆస్తీ ''కలవాళ్ళు'' తిరుగుబాటుదార్ల పట్ల ఉదాసీన వైఖరి అవలంభించడమో లేదా బాహాటంగా శత్రుభావం వహించడమో చేశారు. ఆఖరుకి అయోధ్య రాజ్యంలోని తాలూకుదార్లు సైతం మొదటి తిరుగుబాటులో చేరి, ఆ తర్వాత వాళ్ళ ఎస్టేట్లని తిరిగి యిచ్చివేస్తామని బ్రిటీషు ప్రభుత్వం ప్రకటించినవెంటనే తిరుగుబాటునుంచి విరమించుకున్నారు. దాంతో అయోధ్య రైతాంగం, సిపాయిలు సుదీర్ఘ గెరిల్లాయుద్ధ కొనసాగించడం కష్టసాధ్యమైపోయింది.

గ్రామస్తుల దాడులకు ప్రధానంగా గురైనవాళ్ళు వడ్డీవ్యాపారస్తులు. కాబట్టి, వీళ్ళంతా తిరుగుబాట్లపట్ల శతృత్వం పూనారు. వ్యాపారస్తులు కూడా క్రమేపీ తిరుగుబాటుదార్ల పట్ల స్నేహభావం విడనాడారు. ఎందుచేతనంటే, యుద్ధావసరమైన ఆర్థిక వనరులకోసం తిరుగుబాటుదార్లు వ్యాపారస్తులమీద నారీపన్నులు విధించారు. సిపాయిలకు తిండి సమకూర్చడానికి వాళ్ళ ఆహారనిల్వల్ని వశపర్చుకున్నారు. వ్యాపారస్తులు తమ సరుకుని, సంపదని తిరుగుబాటుదార్ల కంటపడకుండా దాచేశారు. ఉచితంగా సరుకు సరఫరా చేయడానికి నిరాకరించారు.

బెంగాల్ జమీందార్లు కూడా బ్రిటీషువాళ్ళకి విశ్వాసపాత్రులుగా వున్నారు. వాళ్ళు బ్రిటీషువాళ్ళు సృష్టించిన వర్గమే. అదీగాక, జమీందార్లకు వ్యతిరేకంగా బీహార్ రైతాంగం కత్తిగట్టడంతో, బెంగాలీ జమీందార్లు గడగడలాడిపోయారు. అదే విధంగా బొంబాయి, కలకత్తా, మద్రాసు నగరాల్లో బడా వర్తకులంతా బ్రిటీషువాళ్ళనే బలపర్చారు. మరి వాళ్ళ లాభాలు విదేశీ వాణిజ్యం నుంచి, బ్రిటీషు వర్తకులతో ఆర్థికపరమైన లింకుల నుంచి వస్తున్నాయి.

పాశ్చాత్య సంస్కృతీ వ్యామోహం పెంచుకున్న ఆధునిక విద్యవంతులు తిరుగుబాటును సమర్థించలేదు. అంధవిశ్వాసాలకనుగుణంగా తిరుగుబాటుదార్ల విజ్ఞప్తులు, ప్రగతిశీల సామాజిక సంస్కరణ చర్యలపట్ల వాళ్ళ ప్రాతికూల్యం గమనించి విద్యావంతులు తిరుగుబాటుదార్లపట్ల విముఖులయ్యారు.

తిరుగుబాటుకు ఆధునిక ఆయుధాల లోటు వుంది. ఇంకా తదితర యుద్ధ సామాగ్రి కూడా అందుబాటులో లేదు. బల్లేలు, కత్తులు వంటి పురాతన కాలపు ఆయుధాలతో వాళ్ళు పోరాడారు. వాళ్ళు సరిగ్గా సంఘటితం కూడా కాలేదు. నిర్మాణ సంబంధమైన లోపం వుంది. సిపాయిలు సాహసోపేతులు, స్వార్థరహితులు. కానీ క్రమశిక్షణా రహితులు కూడా. కొన్ని సందొగిలలో వాళ్ళు అల్లరిమూకల్లా ప్రవర్తించారేతప్ప క్రమశిక్షణాయుతమైన సైన్యంలా వ్యవహరించలేదు. తిరుగుబాటు దళాలకు ఒక ఉమ్మడి కార్యాచరణ పథకం లేదు. అదుపు చేయగలిగిన అధినేతలు లేరు. కేంద్రీకృత నాయకత్వం లేదు. దేశంలో వివిధ ప్రాంతాలలో విజృంభించిన తిరుగుబాట్ల మధ్య బొత్తిగా సమన్వయం లేదు. విదేశీ పాలనపట్ల సార్వత్రిక ద్వేషభావం అనేది నాయకుల్ని ఒక వేదికమీదకి తెలచ్చింది. అంతకన్నా వేరే ప్రాతిపదిక లేదు. ఒక ప్రాంతంలో బ్రిటీషు అధికారాన్ని తుదముట్టించేక, దాని స్థానే ఏ రకమైన అధికారాన్ని నెలకొల్పాలో వారికి ఆలోచనే లేదు. ఐక్య కార్యాచరణని రూపొందించుకోవడంలో వాళ్ళు విఫలమయ్యారు. పరస్పరం అనుమానం అసూయ పెంచుకుని ఆత్మహత్యా సదృశ్యకరమైన ఘర్షణల్లో మునిగారు. ఉదాహరణకి, అయోధ్య బేగం మౌల్వీ అహ్మదుల్లాతో కయ్యానికి దిగింది. మొఘల్ రాకుమారులు సిపాయి సేనాపతుల్తో ఘర్షణపడ్డారు.

నానాసాహెబ్ రాజకీయ సలహాదారు అజీముల్లా నానాసాహెబ్‌ను ఢిల్లీ సందర్శించవద్దని సలహా చెప్పాడు. ఢిల్లీ వెళితే నానాసాహెబ్ చక్రవర్తికి లోకువైపోతాడని ఒక అనుమానం. ఆ విధంగా, తిరుగుబాటు నాయుకుల స్వార్థం, ముతాతత్వం తిరుగుబాటుయొక్క పటుత్వంను తెగటార్చాయి. తిరుగుబాటు బలంగా వేరూనుకోనీకుండా నిరోధించాయి. రైతాంగం, రెవెన్యూ రికార్డుల్ని, వడ్డీ వ్యాపారస్తుల చిట్టాల్ని, పత్రాల్ని నాశనం చేసేశాక, కొత్త జమీందార్లని కూలదోసేశాక తర్వాత చేయాల్సిన పనేమిటో వాళ్ళకి దిక్కుతోచనే లేదు బ్రిటీషువాళ్ళు తిరుగుబాటు నాయకుల్లో ఒకరి తర్వాత ఒకర్ని అణచిపారెయ్యడంలో సఫలీకృతులయ్యారు.

అధికారం కైవసం చేసుకున్న తరువాత అమలుపర్చవలసిన పురోగామి దృష్టి కలిగిన ఏకీకృత కార్యక్రమం అనేది మొత్తం ఉద్యమానికే లోపించింది. బ్రిటీషు పరిపాలన పట్ల ఉమ్మడి ద్వేషభావంతో ఏకంకావడం తప్ప, స్వతంత్ర భారతదేశ రాజకీయాల గురించి భిన్న ఉద్దేశ్యాలు, ఎవరికి వారి వేర్వేరు కష్టసుఖాలు కలిగిన విరుద్ధశక్తుల కూడికగా ఉద్యమం రూపొందింది. ఒక నూతన ప్రగతిశీల కార్యక్రమం లోపించడం వల్ల అభివృద్ధ నిరోధకులైన రాజులు, జమీందార్లు విప్లవోద్యమం వివిధ స్థాయిలలో ఆధిపత్యం వహించడానికి వీలుచిక్కింది.

భారత చరిత్ర యీ దశలో భారతీయుల మధ్య ఐక్యత లోపించడం బహుశా తప్పనిసరి కావచ్చు. నివసించే ప్రదేశం లేదా ప్రాంతం, యింకా మహా అయితే రాష్ట్రం మేరకి మాత్రమే పరిమితమైన ప్రేమ, అభిమానం యావదాగిరత సమిష్టి ప్రయోజనాలను గురించిన స్పృహ, యీ ప్రయోజనాలే యావదాగిరత ప్రజల్ని ఒకే సూత్రం బంధిస్తాయనే చైతన్యం యింకా మున్ముందు రావలసివున్నాయి. వాస్తవానికి 1857 తిరుగుబాటు భారత ప్రజానీకాన్ని ఒకదగ్గరకు తీసుకురావడంలోనూ, తామంతా ఒకే దేశస్తులం అనే స్పృహ కలిగించడంలోనూ గణనీయమైన పాత్ర నిర్వహించింది.

ప్రపంచమంతా బ్రిటీషు సామ్రాజ్యవాదం ప్రభ వెలిగిపోతుంది. భారతదేశంలో దానికి స్వదేశ రాజుల, ఛోటా ప్రభువుల సంపూర్ణమైన మద్దత్తు వుంది. సైనికపరంగా అటువంటి బ్రిటీషు ప్రభుత్వం దేశంలోకి అసంఖ్యాకమైన మంది మారగిలాన్ని, డబుగిని, ఆయుధాల్ని గుప్పించింది. తరువాత భారతీయులు తమని అణచివేసేందుకు పరాయి ప్రభుత్వం పెట్టిన ఆ ఖర్చు మొత్తాన్ని తలకు చుట్టుకోవలసివచ్చింది. ప్రతీ అడుగూ ఒక పద్ధతి ప్రకారం వేస్తూ పట్టుదలతో, పటుతర శక్తితో రంగంలోకి దిగిన శత్రువుని కేవలం ధైర్యమొక్కటే ఢీకొనలేదు. ఒక సుదీర్ఘ భీషణయుద్ధం తర్వాత బ్రిటీషు సైన్యాలు 1857 సెప్టెంబరు 20 ఢిల్లీని ఆక్రమించినప్పుడు, తిరుగుబాటుదార్లు గట్టి దెబగితిన్నారు. వృద్ధచక్రవర్తి బహదూర్ షా బందీగా పట్టుబడ్డాడు. రాకుమారులు అక్కడికక్కే నరకబడ్డారు. బ్రిటీషు ప్రభుత్వం చక్రవర్తిని విచారించి రంగూన్‌కు ప్రవాసం పంపించి. బహదూర్ షా 1862లో రంగూన్‌లో మరణించాడు. పుట్టిన ఢిల్లీ నగరానికి సుదూరాన, పరాయి దేశంలో సమాధి అయ్యాడు.

మొఘల్ వంశం అంతిమంగా, సంపూర్ణంగా అంతరించిపోయింది.

ఢిల్లీ పతనంతో తిరుగుబాటు కేంద్రబిందువు కరిగిపోయింది.

ఒకరి తర్వాత ఒకరుగా తిరుగుబాటు నాయకులందరూ నేలకరిచారు. నానాసాహెబ్ కాన్పూరు యుద్ధంలో ఓడిపోయాడు. చివరివరకు లొంగిపోవడానికి నిరాకరించి 1859లో నేపాలు పారిపోయాడు. ఆ తరువాత అతని పేరే వినిపించలేదు. తాంతియాతోపే మధ్య భారత్ అరణ్యాల్లోకి తప్పించుకునిపోయి 1859 ఏప్రిల్ దాకా అదాగితంగా గెరిల్లాయుద్ధం నడిపాడు. చివరకు, ఒక జమీందారు మిత్రుడు చేసిన ద్రోహంతో నిద్రిస్తుండగానే పట్టుబడ్డాడు. 1859 ఏప్రిల్ 15న బ్రిటీషు ప్రభుత్వం తాంతియాతోపేమీద హడావుడిగా విచారణ జరిపి మరణశిక్ష విధించింది. 1859 జూన్ 17న ఝాన్సీ లక్ష్మీబాయి యుద్ధరంగంలో వీరమరణం పొందింది. 1859 నాటికి కున్వర్‌సింగ్, భక్త్‌ఖాన్, బరైలీకి చెందిన ఖాన్‌బహదూర్ ఖాన్, నానాసాహెబ్ సోదరుడు రావుసాహెబ్, మౌల్వీ అహ్మదుల్లా ప్రభృత యోధాగ్రేసరులంతా మరణించారు. అయోధ్యా బేగం మాత్రం నేపాలులో దాక్కోవాల్సివచ్చింది.

ఏ తూటాలనైతే తాము అసహ్యంచుకున్నారో ఆ తూటాలతోనే నిస్సంకోచంగా బ్రిటీషువారిని ఎదిరించడానికి ఉపయోగించారు.

అది బ్రిటీషు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారత ప్రజలు స్వాతంత్ర్యం కొరకు సాగించిన ప్రప్రథమ మహోయుద్ధం.

సామ్రాజ్యవాదులు దోపిడీ తీవ్రతరమయ్యే కొలదీ అనేక రైతాంగ తిరుగుబాట్లు జరిగాయి. నిర్దిష్టమైన లక్ష్యంలేని కారణంగానూ, సమర్థవంతమైన అంటే సామాజిక పరిణామక్రమాన్ని అర్థంచేసుకుని అందుకు అనుగుణంగా తుదివరకు నడపగలిగిన నాయకత్వం లోపించిన కారణంగానూ, అవన్నీ కేవలం కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమై దెబగితిన్నాయి. వాటికి దేశవ్యాప్తమైన స్వరూపమూ, స్వభావమూ ఏర్పడలేదు. అయినా వాస్తవానికి అవన్నీ ప్రజాస్వామిక విప్లవం యొక్క ఆవశ్యకతనూ, అనివార్యతనూ వ్యక్తంచేసిన సంఘటనలే. దేశవ్యాప్తమైన సంఘటితమైన మొట్టమొదటి సాయుధ విప్లవం 1857లో జరిగింది. ఫ్యూడల్ రాజులైన సంస్థానాధిపతులనుండి బ్రిటీషువారి ఆధిపత్యం క్రింద నున్న భారతీయ సైన్యం, అశేష రైతాంగం వరకు ఆ విప్లవంలో పాల్గొన్నారు. ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామంగా పిలువబడే ఆ పోరాటమే మన దేశంలో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, దేశవ్యాప్తంగానూ, సంఘటితంగానూ కొనసాగుచున్న ప్రజాస్వామిక విప్లవానికి ఆరంభమని చెప్పవచ్చు. అనేక యితర కారణాలతో పాటు ప్రధానంగా ఫ్యూడల్ సంస్థానాధిపతుల నాయకత్వం మూలంగా ఆ పోరాటం విఫలమైంది.

అది నూతన జాతీయోద్యమ ఆవిరాగివానికి బాటలు పరిచింది. 1857 నాటి వీరోచిత, దేశభక్తి ప్రపూరిత పోరాటం భారత ప్రజల మనస్సులలో చెరగని ముద్రవేసింది. ఆ తర్వాత కొనసాగిన స్వాతంత్ర్య పోరాటంలో అది భారత ప్రజల్ని నిరంతరాయంగా ఆవేశపర్చింది. ఉత్తేజం ప్రసాదించింది. ఆ సమరవీరుల్ని దేశంలో యింటింటా స్మరించారు. వాళ్ళ పేర్లు ఉచ్చరిస్తేనే పాలకులు మండిపడ్డారు కూడా. భారత ప్రజలు ఆ వీరుల్ని ఆప్యాయంగా తలచుకున్నారు.

## ఆదివాసీ తిరుగుబాట్లు

బ్రిటీషువారు, వారి వెంట వచ్చిన వాణిజ్య పంటలు మైదాన ప్రాంతాలవారిని కూడా గిరిజన ప్రాంతాలకు ఆహ్వానించాయి. ఈ మైదాన ప్రాంతాల నుంచి వచ్చినవారు బ్రిటీషువారి చేతుల్లో ఆయుధాలుగా ఉపయోగపడి, గిరిజన జాతులను వలసవాద ఆర్థిక వ్యవస్థ పరిధిలోకి తీసుకురావడానికి దోహదం చేశారు. దీనితో బ్రిటీషువారి ఆర్థిక విధానాలూ, దోపిడీ కూడా గిరిజన ప్రాంతాల్లోకి ప్రవేశించాయి. అంతేకాకుండా ప్రైవేటు ఆస్థికి సంబంధించిన బ్రిటీషువారి చట్టాలు గిరిజనుల ఉమ్మడి యాజమాన్య సంప్రదాయాలను హరించివేసి, గిరిజన వర్గాల్లో ఉద్రిక్తతలు చెలరేగడానికి కారణమయ్యాయి.

క్రైస్తవ మిషనరీలు బీహార్, అస్సాం కొండ ప్రాంతాలకు గిరిజనుల్లో విద్యావ్యాప్తికీ, కొన్ని సాంఘిక మార్పులకూ దోహదం చేసినప్పటికీ భూముల ఆక్రమణకు కూడా పాల్పడి గిరిజనుల్లో వ్యతిరేక భావాన్ని పెంచాయి. ఫలితంగా 1899-1900 ప్రాంతాల్లో ఛోటా నాగపూర్‌లోని ముండాలు, బిర్సాముండా (Birsa Munda) నాయకత్వంలో బ్రిటీషువారిపై తిరుగుబాటు చేశారు.

వ్యవసాయ భూములను మారుస్తూ గిరిజనలు చేసే సంచార వ్యవసాయం లేదా 'పోడు' వ్యవసాయం (shifting cultivation)న్ని బ్రిటీషువారు నిషేధించారు. గ్రామీణ పేద ప్రజానీకానికి జీవనాధారమైన యీ వ్యవసాయాన్ని కొన్ని రిజర్వుడు అటవీ ప్రాంతాలకు పరిమితం చేయడం, నిషేధించడంతో పాటు అటవీ సంపదను కూడా బ్రిటీషువారు తమ గుత్తాధిపత్యం కిందికి తీసుకురావడానికి ప్రయత్నించారు. కలప వినియోగంపై ఆంక్షలు విధించారు. ఈ ఆంక్షలు చివరికి 1917లో మణిపూర్‌లో తలెత్తిన తాడో కుకీల (Thadeo Kukis) తిరుగుబాటుకూ, 1914లో ఛోటా నాగపూర్‌లో తలెత్తిన ఓరాన్ల (Oraons) తిరుగుబాటుకూ కారణమయ్యాయి.

1857కి ముందు బ్రిటీషువారు యీ ప్రాంతాలతు తమ ఆధీనంలోకి తెచ్చుకోడానికి ప్రయత్నించడం గిరిజనుల్లో అసంతృప్తికి దారితీసి పశ్చిమ మిడ్నాపూర్, దక్షిణ బీహార్, ఛోటా నాగపూర్, ఒరిస్సాలలో గిరిజనుల తిరుగుబాటుకు కారణమయింది. బెంగాల్‌లోని మాన్‌భమ్ (Manhum), బారాభమ్ (Barabhum) ప్రాంతాల్లో చువార్లు (Chuars), సింగ్‌భమ్ (Singhbhum), ఛోటా నాగపూర్ ప్రాంతాల్లో హోస్ (Hos)లు, కోలులు, రాజమహల్ కొండల్లో సంతాల్‌లు, అస్సాంలోని పశ్చిమ ఖాసీ కొండల్లో ఖాసీలు బ్రిటీషువారిపై

తిరుగుబాట్లు ప్రారంభించారు. మధ్య భారతంలో కూడా ఖాందేష్ (Khandesh) ప్రాంతంలో నివసించే (Bhills) భిల్లులు, ఔరంగాబాద్ జిల్లాలో నివసించే గిరిజనలు, సహ్యాద్రి కొండల్లో నివసించే కోలీలు (Kolis) కూడా తిరుగుబాటు చేశారు.

తమ గ్రామాలను ముండా (Mundas)లుగా ప్రసిద్ధి చెందిన కోల్ తెగ నాయకుల ఆధిపత్యం నుంచి సిక్కులు, ముస్లింలు మొదలైన 'విదేశీ' రైతులకు బదిలీచేయడాన్ని నిరసిస్తూ 183-32లో ఛోటా నాగపూర్‌లోని కోలులు అనే గిరిజన జాతి బ్రిటీషువారిపై తిరుగుబాటు చేసింది. రాంచీలో ప్రారంభమైన యీ తిరుగుబాటు త్వరలోనే సింగ్‌భమ్, హజారీబాగ్ (Hazari Bagh), పాలమూ, పశ్చిమ మాన్‌భమ్ (Manbhum) ప్రాంతాలకు కూడా వ్యాపించింది. బ్రిటీషువారు యీ తిరుగుబాటును అణచివేసేందుకు విస్తృతంగా సైనికచర్యలు చేపట్టవలసి వచ్చింది.

సంతాల్‌లు హజారీబాగ్ నుంచీ, మాన్‌భమ్ నుంచీ రాజమహల్ కొండలకు వలసపోయి 1836కల్లా అక్కడ 400 గ్రామాలకు పైగా ఆక్రమించుకున్నారు. వారు నిరాడంబరమైన ఆటవిక జాతి. అయితే పెద్దమొత్తంలో చెల్లించాల్సివచ్చిన భూమిశిస్తు వారిని వడ్డీ వ్యాపారస్థుల గుప్పిట్లోకి నెట్టింది. వడ్డీ వ్యాపారస్థులు సంతాల్‌ల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అనేక అక్రమాలకు పాల్పడ్డారు. భూమిశిస్తు అధికారులు కూడా ఎలాంటి దయాదాక్షిణ్యాలు చూపించకుండా కఠినంగా వ్యవహరించారు. సంతాల్‌లను పనిలో చేర్చుకున్న రైల్వే అధికారులు వారికి సక్రమంగా వేతనాలు చెల్లించలేదు. పైగా వారు సంతాల్ మహిళలను కూడా అవమానాలకు గురిచేయసాగారు. బ్రిటీషువారి చర్యలు సంతాల్‌లలో తీవ్రమైన అసంతృప్తిని రేకెత్తించాయి.

బ్రిటీషు అధికారుల అవినీతి, అమానుష ప్రవర్తన, పోలీసుల అణచివేత చర్యల వల్ల బ్రిటీషువారికి చెడు పరిస్థితి ఎదురైంది. ఈ విధంగా పేరుకుపోయిన బాధలన్నీ 1855లో సంతాల్‌ల తిరుగుబాటుకు దారితీశాయి.

1856 సంవత్సరాంతానికి సంతాల్‌ల తిరుగుబాటును బ్రిటీషువారు పూర్తిగా అణచివేయగలిగారు. సంతాల్‌లకు ప్రత్యేక పరిపాలనా విధానం అవసరమని బ్రిటీషువారు భావించారు. సంతాల్ పరగణాలన్నిటినీ కలిపి ప్రత్యేక సంతాల్ జిల్లాగా ఏర్పాటుచేశారు.

ఖాందేష్‌లోనూ, ఔరంగాబాద్ జిల్లాలోని కొండ ప్రాంతాల్లోనూ నివసించే బిల్లులు ఉత్తర దక్కన్ మధ్య ప్రాంతంలోని అన్ని పర్వత మార్గాలనూ తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. 18వ శతాబ్దం చివరి సంవత్సరాలు బిల్లులకు దురదృష్టకరమైన దినాలుగా పరిణమించాయి. వారి ప్రాంతం మరాఠా యుద్ధాల కారణంగా చిన్నాభిన్నం అయిపోయింది. మరోవైపు పిండారీ దాడులు, ప్రభుత్వం అనుసరించే తప్పుడు విధానాలు, కరువు పరిస్థితుల వల్ల అనేక బాధలకు లోనయ్యారు. 1818లో బ్రిటీషువారు భిల్లుల భూభాగాలను ఆక్రమించుకోవడం వారిని మరిన్ని సమస్యలపాలు చేసింది. అనేక సంవత్సరాల పాటు యీ అగ్నిగుండాల్ని భరించిన భిల్లులు చివరికి బ్రిటీషువారిపై తిరుగుబాటు చేశారు. దాదాపు 30సం॥ల పాటు కొనసాగిన యీ తిరుగుబాటును బ్రిటీషువారు తీవ్రమైన సైనిక కార్యకలాపాల ద్వారా, చట్టపరమైన విధానాల ద్వారా విజయవంతంగా అణచివేశారు.

భిల్లులకు పొరుగున సహ్యాద్రి కొండల్లో నివసించే కోలీలు స్వభావరీత్యా అస్థిరమైన వారు. సాధారణంగా కోటల పరిరక్షకు వీరిని నియమిస్తుండేవారు. అయితే కోటలను బ్రిటీషువారు పడగొట్టించడంతో వీరు ఉపాధిని కోల్పోయారు. ఫలితంగా వారిలో తీవ్రమైన అసంతృప్తి చోటుచేసుకుంది. ఆ అసంతృప్తే చివరికి 19వ శతాబ్దం రెండవ భాగంలో కోలీల తిరుగుబాటుకు దారితీసింది. అయితే 1850కల్లా బ్రిటీషు ప్రభుత్వం వారి తిరుగుబాటును అణచివేయగలిగింది.

1899-1900 ప్రాంతంలో ఛోటా నాగపూర్‌లో బిర్సా ముండా నాయకత్వంలో తలెత్తిన ముండాల తిరుగుబాటు ఒకటి. ఈ ముండాలు 19వ శతాబ్దంలో సాంప్రదాయికమైన 'కుంత్‌కాత్తి పద్ధతి' (Khuntkatti or joint holdings)లో సమిష్టి వ్యవసాయం చేసుకుంటుండేవారు. అయితే ఉత్తర మైదానాల నుండి వర్తకులు, వ్యాపారస్తుల రూపంలో వచ్చిన జాగీర్దారులు వీరి భూములను తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. తమకు కావలసిన కూలీల కోసం కంట్రాక్టర్లు కూడా యీ ప్రాంతానికి రాసాగారు. గిరిజనులకు సహాయం చేస్తామని

హోమీ యిస్తూ కొన్ని క్రైస్తవ మిషనరీలు కూడా యిక్కడ స్థావరం ఏర్పాటుచేసుకున్నాయి. అయితే అవి భూమి సమస్యను ఏ విధంగానూ పరిష్కరించలేకపోయాయి. 1890 దశకంలో గిరిజన నాయకులు బయటినుంచి వచ్చిన భూస్వాములకు వ్యతిరేకంగానూ, గిరిజనులచే వెట్టిచాకిరీ చేయించుకోవడానికి (beth begaris) నిరసనగా పోరాటం ప్రారంభించారు.

బిర్సాముండా (1874-1900) నాయకత్వంలో ముండాలు తమ పోరాటాన్ని ప్రారంభించారు. క్రైస్తవ మిషనరీల ద్వారా కొంతవరకు చదువుకున్న బిర్సాముండా 1893-94 లో అతను గ్రామాల్లోని బంజరు భూములను అటవీశాఖ ఆక్రమించుకోడాన్ని నిరసిస్తూ గిరిజనులు నిర్వహించిన ఉద్యమంలో పాలుపంచుకున్నాడు.

మొదట మతపరంగా ప్రారంభమైన వీరి ఉద్యమం, చివరికి గిరిజనుల నాయకులు వ్యవసాయ, రాజకీయ సంస్కరణలు చేపట్టడానికి దారితీసింది. ఆ భయంతో బ్రిటీషువారు బిర్సాకు రెండేళ్ళ జైలుశిక్ష విధించారు.

1898-99 మధ్య బిర్సా అనేక రహస్య సమావేశాలు, సభలు నిర్వహించాడు. ఈ సమావేశాల్లో బిర్సా జాగీర్దారులనూ, తికాదారులనూ, రాజులనూ, హాకీమ్‌లనూ, క్రైస్తవులనూ చంపివేయవలసిందిగా గిరిజనులకు ఉద్బోధించాడు.

బిర్సా అనుచరులు బాణాలు ప్రయోగించి రాంచీ, సింగ్‌భమ్ జిల్లాల్లోని అనేక చర్చిలను తగులబెట్టడం ప్రారంభించారు. తరువాత పోలీసులపై వారు దాడి ప్రారంభించారు. ఈ దాడులతో రాంచీలో కలకలం చెలరేగింది. అయితే అతి త్వరలోనే బ్రిటీషువారు తిరుగుబాటుదారులను ఓడించి బిర్సాను ఖైదీగా పట్టుకున్నారు. తరువాత బిర్సా జైలులోనే చనిపోయాడు.

హింసాయుత ఉద్యమాలు తమ లక్ష్యాలను సాధించడంలో అన్నిసార్లూ విఫలం కావడానికి దీనిని స్పష్టమైన ఉదాహరణగా చెప్పవచ్చు.

ఒరిస్సాలోని దాస్‌పల్లా (Daspalla) ప్రాంతంలో నివసించే ఖోండులు (Khonds) 1914లో బ్రిటీషువారిపై తిరుగుబాటు చేశారు. ప్రపంచయుద్ధం ప్రారంభమైంది. త్వరలోనే బ్రిటీషువారు భారతదేశంలో కనిపించకుండా పోతారని ఖోండుల్లో వదంతులు వ్యాపించాయి. ఖోండులు తమ స్వపరిపాలన కిందకు వస్తారని కూడా వదంతులు వ్యాపించాయి. దాంతో బ్రిటీషువారు ఖోండుల తిరుగుబాటు మొత్తం పర్వత ప్రాంతాల్లోని అన్ని గిరిజన ప్రాంతాలకూ, తూర్పు కనుమల్లోని బస్తర్ వరకూ పాకుతుందని భయపడి ఖోండ్ గ్రామాలను తగులబెట్టడం ప్రారంభించారు.

యుద్ధం ప్రారంభమైందనే వదంతుల వల్ల ముడా ప్రాంతాలను ఆనుకుని నివసిస్తున్న ఛోటా నాగపూర్‌లోని ఓరాన్‌లు కూడా ఖోండుల్లాగే బ్రిటీషువారిపై తిరుగుబాటు చేశారు. 1914లో జాత్రాభగత్ (Jatra Bhagat) అనే వ్యక్తి యీ ఉద్యమాన్ని ప్రారంభించాడు. ఒకే భగవంతుడు వుండాలని, గిరిజనులు మాంసాన్ని, సారాయిని, గిరిజన నృత్యాలను త్యజించి సంచార వ్యవసాయాన్ని ప్రారంభించాలని జాత్రా భగత్ ప్రచారంచేయడం ప్రారంభించాడు. బిర్సా ముండా లాంటి అవతార పురుషుడు తిరిగి జన్మిస్తాడనే వదంతులు వ్యాపించాయి. బ్రిటీషువారు ఈ ఉద్యమాన్ని త్వరలోనే అణచివేసినప్పటికీ, ఓరాన్‌లు నిలదొక్కుకుని 1920 దశకంలో గాంధీవాద జాతీయ ఉద్యమంలో కీలకపాత్ర వహించారు.

దక్షిణ రాజస్థాన్‌లోని బాన్స్‌వాడ, దుంగార్‌పూర్, సంత్ రాజ్యాల్లోని భిల్లులు గోవిందగురు నాయకత్వంలో అనేక సంస్కరణ ఉద్యమాలకు లోనుకాసాగారు. ఇది మొదట తాత్కాలికమైన పవిత్ర ఉద్యమంగా ప్రారంభమైనా, 1913 నాటికి పటిష్టమైన రూపం దాల్చి భిల్లుల రాజ్యాన్ని ఏర్పాటుచేయాలనే లక్ష్యాన్ని రూపొందించుకుంది. దాదాపు 4000 మంది భిల్లులు ఒకచోట సమావేశమై వుండగా బ్రిటీషువారు వారిపై దాడిచేసి అతి కష్టంమీద వారిని ఆధీనంలోకి తీసుకోగలిగారు. ఈ దాడిలో 12 మంది గిరిజనులు మరణించగా 900 మంది ఖైదీలుగా బ్రిటీషువారికి చిక్కారు.

గోదావరీ ఏజెన్సీలోని కొండ ప్రాంతాలు 1879-80లో చారిత్రిక ప్రాధాన్యత సంతరించుకున్న తిరుగుబాటుకు ప్రాణం పోశాయి. రంపచూడవరం ప్రాంతంలోని గిరిజన కోయ, కొండదొరలు బ్రిటీషువారితో చేతులు కలిపి తమను వేధిస్తున్న ఒక ముస్సబుదారు కుటుంబానికి వ్యతిరేకంగా పోరాటం

ప్రారంభించారు.

కలపమీద పన్నులను ఎక్కువ చేయడానికి మన్సబ్‌దారు ప్రయత్నించడం, కల్లు తయారుచేయడంపై నూతన ఎక్సైజ్ నిబంధనలు రూపొందించడం, వర్తకులూ, వడ్డీ వ్యాపారస్తుల దోపిడీ, పోడు వ్యవసాయంపై నిబంధనలు విధించడం మొదలైన చర్యలు వీరిలో అసంతృప్తిని రేకెత్తించి 1879-80 అతి పెద్ద తిరుగుబాటుకు దారితీశాయి. ఈ తిరుగుబాటు దాదాపు 5000 చదరపుమైళ్ళ వరకూ వ్యాపించింది. అయితే మద్రాసు పదాతి దళానికి చెందిన ఆరు రెజిమెంట్ల అదనపు సహాయంతో బ్రిటీషువారు చివరికి యీ తిరుగుబాటును ఎంతో కష్టపడి అణచివేయగలిగారు.

అయితే ఈ రంపచోడవరం ప్రాంతంలోనే తిరిగి 1922 ప్రాంతాల్లో అల్లూరి సీతారామరాజు నాయకత్వంలో గెరిల్లాయుద్ధం ప్రారంభమైంది. గిరిజనులు యింతకుముందు నుంచీ పడుతూవచ్చిన కష్టాలు ఎదుర్కొన్న సమస్యలే యీ తిరుగుబాటుకు కూడా కారణమయ్యాయి.

సమర్థమైన గెరిల్లా తిరుగుబాటును నిర్వహించిన సీతారామరాజు, పోలీసుస్టేషన్లపై విజయవంతంగా దాడులుచేసి తుపాకులు తీసుకుపోతుండేవాడు. అలా దాదాపు వందకు పైగా దాడులు నిర్వహించి రామరాజు స్థానిక కొండ ప్రజల ఆదరాభిమానాలకు పాత్రుడయ్యాడు. 25 వేల చదరపు మైళ్ళ మేర అతని ప్రాబల్యం విస్తరించింది. మలబారు స్పెషల్ పోలీసుల సహాయంతోనూ, అస్సాం రైఫిల్స్ సహాయంతోనూ యీ తిరుగుబాటును అణచివేయడానికి బ్రిటీషువారికి 15 లక్షల రూపాయలు ఖర్చు అయింది. రామరాజును బ్రిటీషువారు 1924 మే 6న పట్టుకున్నారు. అతను పారిపోతుండగా కాల్చివేశామని తరువాత ప్రకటించారు. ఈ రకంగా 1924 సెప్టెంబరు నాటికి బ్రిటీషువారు ఈ తిరుగుబాటును అణచివేయగలిగారు.

దక్షిణ ఆంధ్రలోని కడప, నెల్లూరుల్లో వున్న నల్లమల కొండల్లో ఆదివాసీ తెగకు చెందిన చెంచులు తమ ఆహార పదార్థాల సేకరణకు అడవులపై ఆధారపడేవారు. 1898లో బ్రిటీషువారు నిబంధనలను కఠినతరం చేసిన తరువాత అటవీ ఉత్పత్తులు చెంచుల చేతుల్లోంచి తప్పిపోయి. అడవుల సంరక్షణకూ, ఆదాయాన్ని పెంచుకోడానికీ బ్రిటీషువారు నిబంధనలను కఠినతరం చేయడంతోపాటు 1913లో అటవీ సంఘాన్ని నెలకొల్పారు. ఇది సహాయ నిరాకరణ ఉద్యమ సమయంలో కడపలో శక్తిమంతమైన అటవీ సత్యాగ్రహానికి దారితీసింది.

## రైతాంగ తిరుగుబాట్లు

బ్రిటీషు వలస పాలనలోని తొలి దశ (1765-1900)లో అనేకమైన రైతుల తిరుగుబాట్లు తలెత్తి అత్యంత వేగంగా భారత ఉపఖండమంతటా వ్యాపించాయి.

బ్రిటీషువారి దోపిడీకి నిరసనగా వందలాది తిరుగుబాట్లు, విప్లవాలు తలెత్తాయి. వాటిలో ప్రధానమైనవి నీలిమందు విప్లవం, దక్కన్ తిరుగుబాటు, మోప్లా తిరుగుబాటు. 1857 తిరుగుబాటు తరువాత రైతులు తరచుగా తిరుగుబాట్లు చేయడం సర్వసాధారణమైపోయింది.

1783లో రంగ్‌పూర్‌లో మొదటిసారిగా పెద్దస్థాయిలో రైతుల తిరుగుబాటు చోటుచేసుకుంది. ఇది రైతుల సాయుధ తిరుగుబాటుగా రూపుదిద్దుకుంది. ఇందులో హిందూ, ముస్లిం రైతులు భుజంభుజం కలిపి బ్రిటీషువారికి వ్యతిరేకంగా పోరాడారు. కంపెనీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన వ్యవసాయ ప్రయోగాలపై రైతుల్లో చెలరేగిన అసంతృప్తికి యీ తిరుగుబాటు శక్తివంతమైన నిదర్శనంగా చెప్పుకోవచ్చు.

1763 నుండి 1800 మధ్యకాలంలో బెంగాల్‌లో ప్రారంభమైన సన్యాసి (Sanyasi) తిరుగుబాటు కూడా ప్రముఖమైందనే చెప్పుకోవచ్చు. ఇక్కడ రైతులతో పాటు సైన్యం నుంచి తిరిగివచ్చిన (demobilized) సైనికులు కూడా పోరాటంలో పాల్గొన్నారు. భూములు కోల్పోయిన జమీందారులు, మతాధికారులు దీనికి నాయకత్వం వహించారు.

1760 నుంచి 1772 మధ్య ప్రాంతాల్లో బెంగాల్, బీహార్‌లోని ఐదు జిల్లాల్లో చెలరేగిన చువార్ (Chuar) తిరుగుబాటును కూడా మరో ప్రధానమైన తిరుగుబాటుగా చెప్పుకోవచ్చు.

ఇక తూర్పు భారత మైదానాల విషయానికి వస్తే 1782-1831 మధ్య ప్రాంతాల్లో మీర్ నాసిర్ ఆలీ

అలియాస్ టిటూమియా నాయకత్వంలో రైతులు బ్రిటీషు కంపెనీపై పెద్దయెత్తున తిరుగుబాటు లేవదీశారు. అలాగే షరియతుల్లా నాయకత్వంలో ఫజారీ ఉద్యమం అనే మరోశక్తివంతమైన తిరుగుబాటు కూడా ప్రారంభమయింది. ఈ యిద్దరూ మత సంస్కరణలను బోధించి జమీందార్ల అణచివేతకు వ్యతిరేకంగా పోరాటం జరిపారు. ఈ ఉద్యమాలకు నాయకత్వం వహించిందీ, పాల్గొన్నదీ కూడా ప్రధానంగా ముస్లింలే. వారి సిద్ధాంతాలు ముస్లింలకు అనుకూలంగా వుండి హిందూ వ్యతిరేక తత్వాన్ని ప్రబోధించాయి. ఫలితంగా అవి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఏమాత్రం పరిష్కరించలేక భవిష్యత్ ఉద్యమాలకు ఆదర్శం కాలేకపోయాయి.

ఈ ఉద్యమాలకు నాయకత్వం వహించిన భూస్వాములు, జమీందారులు, తమ సంప్రదాయ హక్కులను బ్రిటీషువారు పునరుద్ధరించినప్పుడు, తమ ఎస్టేట్లను తిరిగి తమకు యిచ్చినపుడల్లా బ్రిటీషు ప్రభుత్వంపై తమ పోరాటాన్ని విరమించుకుంటూ వచ్చారు. జమీందారుల నాయకత్వం లోపించడంతో రైతులు కొంతకాలం పాటు తిరుగుబాట్లకు దూరంగా వుండిపోయారు. అయితే స్థానిక సమస్యలు, చిక్కులు రైతుల జీవితాన్ని కష్టాల్లోకి నెట్టడంతో త్వరలోనే యీ శాంతి విచ్ఛిన్నంకాక తప్పలేదు.

1859-60లో తిరిగి బెంగాల్‌లో మరో తిరుగుబాటు తలెత్తింది.

నీలిమందు పంటలవల్ల తమకు అంతగా ప్రతిఫలం లభించకపోయినప్పటికీ బలవంతంగా దినినే పండిచాల్సిరావడం రైతుల్లో పెద్దయెత్తున అసంతృప్తికి కారణమయింది. నీలిమందు పంటను పండించడం నిరగింధంగా కాక యిష్టాపూర్వకంగా జరగాలని వారు భావించారు. తమ యిష్టానికి వ్యతిరేకంగా తమతో నీలిమందును పండిస్తున్న యూరోపియన్ స్వదేశీ ఉత్పత్తిదారులపై ప్రతీకారం తీర్చుకోవాలని వీరు భావించారు.

నాడియా జిల్లా యీ తిరుగుబాటుకు ప్రధాన స్థావరమైంది. తరువాత అది క్రమంగా పొరుగున వున్న జెసోర్, ఖుల్నా, ముర్షీదాబాద్, మాల్దా జిల్లాలకు వ్యాపించింది. రైతులందరూ కలిసికట్టుగా ఒక సమాఖ్యగా ఏర్పడి పెద్దయెత్తున సహాయ నిరాకరణోద్యమాన్ని ప్రారంభించారు. నీలిమందు మొక్కల సాగును పూర్తిగా నిలిపివేశారు. 1857 నాటి రైతుల తిరుగుబాటుకంటే యీ తిరుగుబాటు చాలా తీవ్రమైందని లార్డ్ క్రానింగ్ ప్రకటించడాన్నిబట్టి దీని తీవ్రతను అర్ధంచేసుకోవచ్చు. ఎవరైనా ఒక తోట యజమాని కోపంతోగానీ, భయంతోగానీ ఒక తూటా పేల్చినట్లయితే అది దిగువ బెంగాల్‌లోని ప్రతి కర్మాగారాన్నీ మంటలకు లోనుచేయచవచ్చు.

మొట్టమొదటిసారిగా నీలిమందు తిరుగుబాటుదారులకు కలకత్తాలోని విద్యావేత్తల నుంచి, క్రైస్తవ మిషనరీల నుంచి, ప్రముఖ జమీందారుల నుంచి మద్దత్తు లభించింది. సమాజంలోని వివిధ వర్గాలు రైతుల సమస్యలను సానుభూతితో అర్ధంచేసుకోవడానికి ప్రయత్నించాయి. హిందూ పేట్రియాట్ పత్రిక ప్రతినిధి సిరీస్ కుమార్ జిల్లాల్లో నెలకొన్న పరిస్థితుల గురించి ప్రత్యక్షంగా సమాచారం సేకరించి అనేక వ్యాసాలను ప్రచురించాడు. ప్రభుత్వం కూడా అప్పటికే సంతాల్‌ల తిరుగుబాటు, 1857 తిరుగుబాటు కారణంగా నేర్చుకున్న పాఠాల వల్ల యీ తిరుగుబాటును తీవ్రంగా అణచివేయడానికి ప్రయత్నించకుండా సంయమనం పాటించింది. తిరుగుబాటుదారులను శాంతింపజేయడానికి సామరస్య పూర్వకంగా అనేక చర్యలు తీసుకున్నది.

1872-76 మధ్యకాలంలో పాబ్నా, బోగ్రా, డక్కా మొదలైన జిల్లాల్లో పెద్దయెత్తున కౌలు ఉద్యమాలు బయలుదేరాయి. జమీందారులు ఉన్నట్లుండి ఒక్కసారిగా కౌలు మొత్తాలను బాగా పెంచివేయడం యీ ఉద్యమానికి ప్రధాన కారణమైంది. తిరుగుబాటుదారులు రైతులను సాయుధవర్గాలుగా తీర్చిదిద్ది కౌలును తగ్గించవలసిందిగా జమీందారులపై ఒత్తిడి తీసుకువచ్చారు.

పాబ్నా, మధ్య తూర్పు బెంగాల్‌లో చెలరేగిన రైతుల అశాంతివల్ల ప్రభుత్వం కౌలుదారుల హక్కులను నిర్దేశిస్తూ తిరిగి చట్టాలను రూపొందించాల్సిన పరిస్థితి ఏర్పడింది. 1859లో జారీచేసిన X (10) చట్టాన్ని రద్దుచేసి, దాని స్థానంలో తిరిగి 1855లో జారీచేసిన VIII (8) చట్టాన్ని పునరుద్ధరించాల్సిన అవసరం ఏర్పడింది.

దక్కన్ ప్రాంతంలో బ్రిటీషు ప్రభుత్వం రైత్వారీ విధానాన్ని ప్రవేశపెట్టింది. దీనివల్ల భూమిశిస్తును వసూలుచేయడానికి ప్రభుత్వం రైతులతో ప్రత్యక్ష సంబంధాలను నెలకొల్పుకున్నట్లయింది. కాలం గడిచేకొద్దీ రైతులు భూమిశిస్తును నగదురూపంలో చెల్లి,చాల్సి వచ్చింది. ప్రకృతి వైపరీత్యాలవల్ల పంటలు దెబగితిన్నప్పటికీ ప్రభుత్వానికి చెల్లించాల్సిన శిస్తులో ఏ మాత్రం మార్పు వుండేది కాదు. ఫలితంగా ప్రభుత్వానికి శిస్తు కట్టడానికి రైతులు గ్రామాల్లోని వడ్డీ వ్యాపారస్తుల వద్ద కుదువబెట్టేవారు. అయితే రైతు సాధారణంగా ఎప్పటికీ తన అప్పును తీర్చలేకపోయేవాడు. ఫలితంగా అతను తన భూమిని పోగొట్టుకునేవాడు. 1861-65 మధ్యకాలంలో చెలరేగిన అమెరికా అంతర్యుద్ధం కారణంగా పత్తి ధరలు విపరీతంగా పెరిగి రైతులు అప్పులపాలయ్యారు. రైతుల్లో మూడింట ఒక వంతు అప్పుల భారంతో కుంగిపోయి తమ భూములను చేజేతులా వడ్డీ వ్యాపారస్తులకు అప్పగించారు. రైతులు తమ కష్టాలకు గ్రామీణ వడ్డీ వ్యాపారస్తులే ప్రధాన కారణమని భావించారు. చట్టాల సహాయంతో వడ్డీ వ్యాపారస్తులు తమ భూములను స్వాధీనం చేసుకోవడం రైతులకు ఆగ్రహాన్ని తెప్పించింది.

పూనా, అహ్మద్‌నగర్ జిల్లాల రైతులు యీ తిరుగుబాటుకు మొదట శ్రీకారం చుట్టారు. వడ్డీ వ్యాపారస్తులపై దాడినే వీరు తమ ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. వడ్డీ వ్యాపాస్తులను సాంఘికంగా బహిష్కరించారు. వడ్డీ వ్యాపారస్తులను శిక్షించడానికి గ్రామస్థులు ముఠాలుగా ఏర్పడసాగారు. వడ్డీ వ్యాపారస్తులపై, వారి యిళ్ళపై దాడిచేసి యిళ్ళను, దుకాణాలను తగులబెట్టారు.

ప్రతి సందర్భంలోనూ వడ్డీ వ్యాపారస్తుల ఆధీనంలో వున్న బాండ్లనూ, రుణపత్రాలనూ ధ్వంసంచేయడమే తిరుగుబాటుదారుల ప్రత్యక్ష లక్ష్యంగా వుండేది. వడ్డీ వ్యాపారస్తులకు రక్షణగా బ్రిటీషు సైన్యాలురంగంలోకి దిగాయి.

తమ లక్ష్యం సాధించడంలో రైతులు కొంతమేరకు విజయం పొందగలిగారు. 1879లో దక్కన్ వ్యవసాయదారుల సహాయచట్టం రూపొందింది. రైతుల భూములను స్వాధీనం చేసుకోవడంపైనా, అధిక వడ్డీలపైనా యీ చట్టం నిబంధనలు విధించింది. అధిక వడ్డీల నుంచి భూముల బదిలీ నుంచి రైతులకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం మొట్టమొదటిసారిగా 1879 చట్టాన్ని రూపొందించింది. మహారాష్ట్ర కల్లోలాలు, ప్రధానంగా వడ్డీ వ్యాపారులకు వ్యతిరేకంగా జరిగాయి. తమను దోపిడీచేస్తున్నవారిపై రైతులు చేసిన తిరుగుబాటు కొత్త రూపం ధరించింది. 1857 తిరుగుబాటు తర్వాత తరీగా రైతుల ఉద్యమాలు తలెత్తడం ఒక సాధారణ విషయమైపోయింది. అయితే ఈ ఉద్యమాల్లో ప్రాంతీయపరమైన వైవిధ్యం వుండేది. 1836-1885 మధ్య ప్రాంతంలో మలబారులో జరిగిన మోప్లా తిరుగుబాటు కీలక ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. మోప్లాలు అంటే ముస్లిం రైతులు. తమ హిందూ భూస్వాములపై సుదీర్ఘకాలం పాటు జరిపిన పోరాటాన్నే మోప్లా తిరుగుబాటుగా చెప్పుకోవచ్చు. టిప్పు సుల్తాన్ మూడవ ఆంగ్లో మైసూరు యుద్ధంలో ఓడిపోయిన తరువాత 1792లో మలబారు బ్రిటీషువారి పాలనలోకి వచ్చింది. బ్రిటీషు భూమిశిస్తు విధానం 'జెన్మీ' (Jenmi) సహ భూముల యజమానులుగా తిరిగి గుర్తించింది. మొత్తం బంజరు భూములతో సహా భూముల యాజమాన్యాన్ని అంతటినీ బ్రిటీషువారు యీ జెన్మీలకు అప్పగించారు. ఈ జెన్మీలకు కౌలుదార్ల నుంచి రాబట్టుకోగలిగినంత మొత్తాన్ని రాబట్టుకోడానికి విస్తృత అధికారాలు యిచ్చారు. దీని కింద జెన్మీలు కౌలుమొత్తాలను పెంచడం, భూముల నుంచి వెళ్ళగొట్టడం, పునరుద్ధరణ ఫీజులను విధించడం మొదలైన చర్యలను చేపట్టారు. జెన్మీలకు లభించిన యీ నూతన అధికారాలు ముస్లిం రైతుల పరిస్థితిని దుర్భరం చేశాయి. కౌలు పెంచడం, భూముల నుంచి వెళ్ళగొట్టడం మొదలైన చర్యలు మోప్లాలను హింసాత్మక చర్యలవైపు పురికొల్పాయి. ఇందులో జెన్మీలందరూ హిందువులు కావడం, వారి కౌలుదార్లు అందరూ ముస్లింలుకావడం యిక్కడ విశేషం. కౌలుదార్లను వెళ్ళగొట్టించే జెన్మీలను చంపడం పాపంకాదని తిరుగుబాటుదారులకు ముస్లిం మతాధికారులు ఉద్బోధించారు.

అయితే మోప్లాల తిరుగుబాటు ప్రధానంగా రైతులకు, భూస్వాములకు మధ్య జరిగిన ఘర్షణ తప్ప యిందులో మతపరమైన అంశాలేమీ లేకపోవడం యిక్కడ గమనించాల్సి వుంది. బ్రిటీషు ప్రభుత్వం జెన్మీలకు పూర్తి మద్దత్తునిచ్చి తిరుగుబాటును అణచివేసింది. 1896లో తిరిగి మొదటి తిరుగుబాట్లలాగే మరోసారి మోప్లాల తిరుగుబాటు తలెత్తింది. పెద్ద సంఖ్యలో హిందూ భూస్వాములను రైతులు చంపివేశారు. పోలీసులు, సైన్యం సహాయంతో బ్రిటీషువారు యీ తిరుగుబాటును అణచివేశారు. రాజ్యాంగపరమైన చట్టాలు, రాజకీయాలు కూడా యీ పరిస్థితిని ఏమాత్రం మార్చలేకపోయాయి.

గాంధేయవాద సహాయ నిరాకరణోద్యమ సమయంలో 1921లో మరోసారి మోప్లాల తిరుగుబాటు తలెత్తింది. ఆయుధాలకోసం గాలిస్తూ పోలీసులు స్థానికంగా వున్న ఒక మాస్కుపై దాడిచేయడంతో 1921 ఆగస్టులో యీ తిరుగుబాటు ప్రారంభమయింది. తిరుగుబాటుదారులు పోలీసు స్టేషన్లపైనా, ప్రభుత్వ కార్యాలయాలపైనా, కమ్యూనికేషన్ సౌకర్యాలపైనా, భూస్వాములు, వడ్డీ వ్యాపారస్తుల యిళ్ళపైనా పెద్దయెత్తున దాడులు జరిపారు. అనేక నెలలపాటు అనేక ప్రాంతాలపై బ్రిటీషువారు పట్టు కోల్పోయారు. ఈ ప్రాంతాల్లో రైతులు స్వతంత్రంగా రిపబ్లిక్‌లను ఏర్పాటుచేసుకున్నారు. అయితే యీ తిరుగుబాటును కూడా గతంలోని తిరుగుబాట్లలాగే బ్రిటీషువారు కఠినంగా అణచివేశారు. ఈ తిరుగుబాటులో వేలాదిమంది ముస్లిం రైతులు మరణించారు. గతంలోని తిరుగుబాట్ల లాగే యీ తిరుగుబాటు కూడా జమీందార్లకూ బ్రిటీషుసారికీ వ్యతిరేకంగా దృష్టిని కేంద్రీకరించింది.

వీటిలో ఏ ఉద్యమం కూడా అఖిల భారత స్థాయికి చేరుకోలేదు. రైతుల పరిస్థితి ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మారడం, సమర్థుడైన నాయకుడు లేకపోవడం దీనికి కారణమని చెప్పుకోవచ్చు. ప్రాంతీయ ఉద్యమాల్లో సైతం రైతులు ఐక్య కూటమిగా ఆవిర్భవించలేకపోయారు. ఇది వారి ఉద్యమాన్ని బలహీనపర్చింది. మైదానాల నుంచి వచ్చిన ప్రజలను గిరిజనులు బ్రిటీషువారి లాగే విశ్వసించలేకపోయారు.

వీటికి తోడు రైతులకు భూస్వాములపై తిరగబడే ధైర్యంగానీ, తమపై పన్నులు విధించడానికి విదేశీ ప్రభుత్వానికి వున్న అధికారాన్ని ప్రశ్నించే ధైర్యంకానీ లేవు.

20వ శతాబ్దంలో వలస ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం జరపడంలో రైతుల సహాయ సహకారాలు ఎంతో అవసరమని భావించిన మధ్యతరగతివర్గం తరువాత రైతు ఉద్యమాలకు అఖిల భారత స్థాయి కల్పించి వాటికి అధిక ప్రాధాన్యం యిచ్చింది.

బ్రిటీషు పాలనను, దాని ప్రారంభ కాలం నుంచీ భారత ప్రజలు వీరోచితంగా ప్రతిఘటించారు. 1857 వరకు దేశంలో ఏదో ఒక ప్రాంతంలో సాయుధ ఆదివాసీ రైతాంగ తిరుగుబాట్లు జరుగుతూనే వచ్చాయి. నిర్దిష్టమైనలక్ష్యం లేని కారణంగానూ, సమర్థవంతమైన అంటే సమాజ పరిణామక్రమాన్ని అర్థంచేసుకుని అందుకు అనుగుణంగా పోరాటన్నా తుదివరకు నడపగలిగిన నాయకత్వం లోపించిన కారణంగానూ అవన్నీ కేవలం కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమైన దెబగితిన్నాయి. బ్రిటీషు పాలనా కాలమంతటా పుసల్లో దారంలా సాగిన ఆ పోరాటాలకు దేశవ్యాపితమైన స్వరూపమూ, స్వభావమూ ఏర్పడలేదు. అయినా అవన్నీ వాస్తవానికి ప్రజాస్వామిక విప్లవం ఆవశ్యకతనూ, అనివార్యతనూ చాటిచెప్పే సంఘటనలే. ఈ కాలంలో ముఖ్యమైన రైతాంగ తిరుగుబాట్లు యివి.

1. సన్యాసి తిరుగుబాటు (1760-1800); 2. 1820లో బీహార్‌లోని చోటా నాగపూర్‌కు చెందిన హో గిరిజన రైతాంగం, అదే ప్రాంతంలోని ఒరాన్, కోల్ తెగలకు చెందిన ఆదివాసుల తిరుగుబాటు; మాన్‌భూమి ప్రాంతానికి చెంన భంజ్ తెగ, ఒరిస్సాకు చెందిన ఖోండ్ తెగ, అస్సాంకు చెందిన భాసీలు, ముండా తెగ ఆదివాసుల తిరుగుబాటు; 3. 1858 నుంచి 1957 మధ్యలో జరిగిన సంతాల్ గిరిజన రైతాంగ తిరుగుబాటు; 4. బెంగాల్లో జరిగిన వహాబీ ఉద్యమం; 5. 1826-1829లో మహారాష్ట్ర ప్రాంతంలో తమ జీవనాధారమైన సైనిక వృత్తులను పోగొట్టుకున్న రామోషీల, 1844లో కొల్హాపూర్ ప్రాంతంలో గడ్కారీల తిరుగుబాటు రైత్వారీ పద్ధతి అమలుకావడంతోటి దత్త మండలాలకు చెందిన పాలెగాళ్ళు, నొసుల నరసింహారెడ్డి లాంటి వాళ్ళు, ఒరిస్సాలోని పాయక్‌లు తిరుగుబాటు జరిపారు.

రైతులు, చేతివృత్తులవారు నాయకత్వం వహించిన యీ రైతాంగ ఉద్యమాలు పోగొట్టుకున్న పాత వ్యవస్థ కోసమే ఉద్దేశించబడ్డాయి. వెనకబడిన ఆర్థిక వ్యవస్థతో, చిన్నతరహా ఉత్పత్తి విధానంతో ముడిపడిన రైతాంగం నూతన సమాజ నిర్మాణాన్ని ఊహించలేకపోయింది. కొన్ని ప్రాంతాలలో జరిగిన పోరాటాలకు నాయకత్వం వహించిన ఫ్యూడల్ వర్గాలు సహజంగానే యీ కర్తవ్యాలను నెరవేర్చలేకపోయాయి.

మన దేశంలో ప్రజాస్వామిక విప్లవం సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయ విప్లవంగానే రూపొంది కొనసాగింది. కొండకోనల్లోని వాగులన్నీ కలిసి మహా ప్రవాహమైనట్లు విడివిడిగా యిలా జరుగుతున్న పోరాటాలన్నీ 1857 ప్రథమ స్వాతంత్ర్య పోరాటంలో లీనమయ్యాయి. 1857 ప్రథమ స్వాతంత్ర్య పోరాటమే భారత ప్రజాస్వామిక విప్లవానికి నాందిగా పేర్కొనవచ్చును.

అశేష రైతాంగం, చేతివృత్తులవారి ఆర్థిక స్థితి నానాటికీ దురాగారం కావడం మూలంగా 1857 విప్లవం తర్వాత కూడా దేశంలో యాధృచ్ఛికంగానే అనేకచోట్ల బెంగాల్‌లో నీలిమందు ఉద్యమం, మహారాష్ట్రలో దక్కన్ తిరుగుబాట్లు (1875), ఆంధ్రదేశంలో రంప పితూరి (1879-80), మోప్లా రైతులు పోరాటం (1873-80) వంటి రైతాంగ తిరుగుబాట్లు జరిగాయి. ఈ పోరాటాలు బ్రిటీషు సామ్రాజ్యవాదుల దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా, స్థానిక వడ్డీ వ్యాపారస్తులకు, క్రూరులైన భూస్వాములు, జమీందార్లకు వ్యతిరేకంగా ఎక్కుపెట్టబడినాయి.

## 1858 తరువాత పాలనలో మార్పులు

1858 పార్లమెంటు చట్టం పరిపాలనాధికారాన్ని తూర్పిండియా కంపెనీ చేతుల్లోంచి లాగివేసి బ్రిటీషు చక్రవర్తికి అప్పగించింది. లోగడ కంపెనీ డైరెక్టర్లు, కంట్రోలుబోర్డు (Board of Control) భారతదేశ పరిపాలన వ్యవహారాలమీద పెత్తనం చేసేవి. ఇప్పుడు ఆ అధికారం ఒక సలహామండలి (council)తో కూడిన భారత రాజ్య కార్యదర్శి (Secretary of State for India) చేతుల్లోకి మారింది. భారత రాజ్య కార్యదర్శి బ్రిటీషు మంత్రివర్గంలో సభ్యుడుకావడాన అతడు పార్లమెంటుకు జవాబుదారు.

1869 నాటికి ఇండియా కౌన్సిల్ పూర్తిగా భారతరాజ్య కార్యదర్శికి లోబడివుండే స్థితికి దిగిపోయింది.

1870 నాటికి ఇంగ్లాండు-ఇండియాలు మధ్య ఎర్రసముద్రం గుండా జలాంతర్గామి కేబుల్ పడింది. ఇప్పుడు లండన్ నుంచి ఆదేశాలు గంటలమీద ఇండియా చేరుతాయి. భారత రాజ్య కార్యదర్శి యిప్పుడు ప్రభుత్వ వ్యవస్థలో ప్రతి సూక్ష్మాంశాన్ని అదుపుచెయ్యవచ్చు. రోజంతా ఏపతి గంటా అదే పనిలో నిమగ్నుడైపోవచ్చు. ఆ విధంగా భారతదేశ వ్యవహారాల్లో ప్రత్యంశాన్ని నడిపించే, అదుపుచేసే అధికారపీఠం ఇండియాకు వేల మైళ్ళ దూరంలో వున్న ఇంగ్లాండు రాజధాని లండన్‌లో ఏర్పాటైంది. ఇండియా కౌన్సిల్‌లోగానీ, బ్రిటీషు మంత్రివర్గంలోగానీ భారతీయ వాణి వినబడదు. అటువంటి దూరపు యజమానుల్ని భారతీయులు సమీపించే అవకాశమే లేదు.

ఆ పరిస్థితుల్లో ప్రభుత్వ విధానాలపైన లోగడకన్నా కూడా భారత ప్రజాభిప్రాయానికి ప్రభావమనేది లేకుండాపోయింది. మరొకచెంప, భారత ప్రభుత్వంమీద బ్రిటీషు పారిశ్రామిక యజమానులు, వ్యాపారస్తులు, బ్యాంకర్లు తమ పలుకుబడిని విశేషంగా పెంచుకున్నారు. ఇందువల్ల భారత ప్రభుత్వ వ్యవస్థ 1858 ముందురోజు నాటికంటే యిప్పుడు మరింత అభివృద్ధి నిరోధకంగా తయారైంది.

సైన్యంలో మార్పులు : భారతీయ సిపాయిలు తిరిగి తిరుగుబాటు చెయ్యగలిగే శక్తిని పూర్తిగా పరిహరించలేకపోయినా, బాగా తగ్గించడానికి అవసరమైన అనేక చర్యలు తీసుకోబడ్డాయి. మొట్టమొదట సైన్యంలో యూరోపియన్ విభాగం యొక్క ఆధిక్యతను చెక్కుచెదరకుండా నిలిపారు. యూరోపియన్ సైనికుల దామాషాను పెంచి బెంగాల్ సైన్యంలో ప్రతి యిద్దరు భారతీయ సిపాయిలకు ఒక ఇంగ్లీషు సైనికుడు, మద్రాసు, బొంబాయి సైన్యాలలో ప్రతి ఐదుగురు భారతీయ సైనికులకు యిద్దరు ఇంగ్లీషు సైనికులు అనే నిష్పత్తిని నిర్ణయించారు. పైపెచ్చు కీలక భౌగోళిక, సైనిక స్థావరాలలో ఇంగ్లీషు సైనికుల్ని నిలిపారు. సైన్యంలో శతఘ్నదళం వ,టి కీలకశాఖల్ని తెల్లసైన్యాల ఆధీనంలో వుంచారు. తరువాత 20వ శతాబ్దం ఉక్కు కవచాలు కలిగిన మోటార్లు ట్యాంకుల సైన్య విభాగాల్ని కూడా ఇంగ్లీషు సైన్యం చేతుల్లో పెట్టారు. భారతీయుల్ని అధికార పదవులకెక్కనీయకుండా తొక్కిపట్టే పూర్వపద్ధతి కొనసాగింది. 1914 వరకు భారతీయుడనేవాడెవడూ సుబేదారు పదవిని దాటి పైకి పోయిన ఉదాహరణ లేదు.

సైన్యంలో కొత్తవారిని చేర్చుకునే సందరాగింలో కుల, మత వివక్ష పాటించబడింది. భారతీయుల్లో యుద్ధప్రియవర్గం, యుద్ధప్రియులుకానివర్గం అంటూ ఒక కృత్రిమ విభజన చేసి చీలిక సృష్టించారు. మొట్టమొదటి బ్రిటీషువాళ్లు యీ దేశాన్ని జయించడానికి తోడ్పడి, ఆ తరువాత 1857 తిరుగుబాటులో బ్రిటీషువాళ్ళకి వ్యతిరేకంగా పోరాడిన అయోధ్య, బీహార్, మధ్య భారత్ సిపాయిల్ని యుద్ధప్రియులుకానవర్గం క్రింద చేర్చారు. వాళ్ళని భారీయెత్తున సైన్యంలోకి చేర్చుకోలేదు. తిరుగుబాటు అణచివేతకు భుజంభుజం కలిపి పోరాడిన సిక్కులు, గూర్ఖాలు, పఠాన్లని క్షాత్రవర్గంగా పరిగణించారు. వీళ్ళని భారీయెత్తున సైన్యంలో చేర్చుకున్నారు. ఇదిగాక వివిధ కులాలవారిని, గ్రూపువారిని కలగాపులగంచేసి పటాలాలు తీర్చిదిద్దారు. తద్వారా ఒకరికొకర్ని పోటీగా పెట్టి సమతూకం సాధించారు. సైనికుల్లో జాతి,

మతం, కులం ప్రాంతీయ అభిమానాన్ని ప్రోత్సహించారు. అప్పుడు సైనికుల్లో జాతీయభావం పెంపొందదని వాళ్ళ భావన. ఉదాహరణకు అనేక రెజిమెంట్లలో జాతి, కుల దళాల్ని ఏర్పాటుచేశారు. భారత రాజ్య కార్యదర్శి చార్లెస్ ఉడ్ 1861లో వైస్రాయి కానింగ్‌కు యిలా రాశాడు :

''అనుభూతుల్లో, సంవేదనల్లో, అభిమానాల్లో, పరస్పర సంబంధ బాంధవ్యాలలో ఏకీభావం కలిగీ తన బలంలో విశ్వాసం పెంచుకుని, అందరూ కలిసి ఒక్కుమ్మడిగా తిరగబడడానికి అవకాశముండే ఒక మహా సైన్యాన్ని మళ్ళీ చూడడం నాకు గిట్టదు. ఒక రెజిమెంటు గనక తిరగబడితే దానికి పూర్తిగా పరాయిదైన మరొక రెజిమెంటు తిరగబడ్డ రెజిమెంటుమీదకి కాల్పులు జరపడానికి సిద్ధంగా వుండాలి. నాకు కావల్సింది అదే''.

ఆ విధంగా భారతసైన్యం పదహారణాల కిరాయి బలగంగా ఉండిపోయింది.

సాధ్యమైనన్ని విధాలుగా సైన్యాన్ని జాతీయభావాలకు దూరంచేశారు. వార్తాపత్రికల్ని, జర్నల్స్‌ని, జాతీయ భావాల్ని ప్రతిబింబింబించే పుస్తకాల్ని సైనికులకు అందుబాటులో లేకుండాచేశారు. ఎన్నిచేసినా, చిట్టచివరకు అటువంటి ప్రయత్నాలన్నీ కొరగాకుండా పోయాయి. భారతసైన్యంలో కొన్ని విభాగాలు స్వాతంత్ర్య సమరంలో ముఖ్యమైన పాత్ర నిర్వహించాడు.

**స్వదేశ సంస్థానాలతో సంబంధాలు :** చాలామంది స్వదేశ రాజులు బ్రిటీషు ప్రభుత్వానికి విశ్వాసపాత్రులుగా ఉండడమేగాకుండా, తిరుగుబాటును అణచివెయ్యడంలో సర్వశక్తులు ఒడ్డి సహాయపడ్డారు. లార్డ్ కానింగ్ ప్రశంసించినట్లుగా వాళ్ళు ''తుఫానులో తరంగ విజృంభణని ఛేదించే అడ్డుగోడ'' మాదిరిగా పనిచేశారు. వాళ్ళ రాజభక్తికి ప్రతిఫలంగా విక్టోరియా మహారాణి అభయముద్ర లభించింది. సంతతిలేనివారుగానీ, వారి వారసులుగానీ దత్తతచేసుకునే హక్కుని గౌరవస్తామనీ, భవిష్యత్తులో వాళ్ళ సంస్థానాల ప్రాదేశిక సమగ్రతకు భంగం రానివ్వమనీ ప్రకటన వెలువడింది.

కాబట్టి, భారతదేశంలో బ్రిటీషు పలానకు స్వదేశ సంస్థానాలను పటిష్టమైన ఆధారంగా చేసుకోవడానికి నిర్ణయం జరిగింది. ''స్వదేశ సంస్థానాలను సామ్రాజ్యానికి బురుజులాగా పదిలపర్చుకోడమనేది ఆనాటి నుంచి బ్రిటీషు విధానానికి మూలసూత్రమైంది.'' అని ఇంగ్లీషు చరిత్రకారుడు రాబర్ట్స్ సైతం గుర్తించాడు.

**చీలించి పాలించు :** భారత స్వదేశ రాజుల మధ్య అనైక్యతని ఆసరాగా చేసుకుని, వాళ్ళని ఒకరిమీదకి ఒకరిని కవ్వించి బ్రిటీషువాళ్ళు భారతదేశాన్ని జయించారు. 1858 తరువాత కూడా వాళ్ళు అదే చీలించి పాలించే విధానాన్ని అనుసరించి ప్రజలకు వ్యతిరేకంగా స్వదేశ సంస్థానాధీశుల్ని, ఒక రాష్ట్రానికి వ్యతిరేకంగా మరొక రాష్ట్రాన్ని, ఒక కులానకి వ్యతిరేకంగా మరొక కులాన్ని, హిందువులకు వ్యతిరేకంగా ముస్లింలని ఉసిగొల్పారు.

విద్యావంతులైన భారతీయులపట్ల శత్రుత్వభావం : బ్రిటీషు ఇండియా ప్రభుత్వం 1833 తర్వాత ఆధునిక విద్యని చురుగ్గా ప్రోత్సహించింది. 1857లో కలకత్తా, బొంబాయి, మద్రాసు విశ్వవిద్యాలయాలు ప్రారంభమయ్యాయి. అది మొదట ఉన్నతవిద్య వేగంగా వ్యాప్తిచెందింది. 1857 తిరుగుబాటులో చేరడానికి నిరాకరించిన విద్యావంతులైన భారతీయుల్ని బ్రిటీషు ప్రభుత్వం ప్రశంసించింది. కాని, విద్యావంతులపట్ల ప్రభుత్వ అనుకూల వైఖరి చప్పున మారిపోయింది. ఎందుచేతనంటే, విద్యావంతుల్లో కొందరు కొత్తగా తాము సంపాదించిన ఆధునిక విజ్ఞానం వెలుగులో బ్రిటీషు పరిపాలన యొక్క సామ్రాజ్యవాద స్వభావాన్ని విశ్లేషించడం మొదలుపెట్టారు. పరిపానలో భారతీయులకు భాగస్వామ్యం వుండాలని డిమాండు చెయ్యసాగారు. ఈ విద్యావంతులు ప్రజల్లో జాతీయోద్యమ నిర్మాణానికి పూనుకుని 1858లో భారత జాతీయ కాంగ్రెస్‌ని స్థాపించడంతో, ఉన్నవిద్యపట్ల, విద్యావంతులైన భారతీయులపట్ల బ్రిటీషు అధికారులకి కంపరం పుట్టింది. ఉన్నవిద్యమీద కోత విధించడానికి అధికార్లు గట్టి చర్యలకు పూనుకున్నారు.

పురోగామి దృక్పథం కలిగిన విద్యావంతులైన భారతీయులపట్ల శత్రుత్వం పూనిన బ్రిటీషు ప్రభుత్వ యిప్పుడు దేశంలో మహా అభివృద్ధి నిరోధక ముఠా అని జమీందార్లని, రాజుల్ని, భూస్వాముల్ని దువ్వడం మొదలుపెట్టింది. అభివృద్ధి చెందుతున్న జాతీయోద్యమానికి అడ్డుకట్టగా స్వదేశ రాజుల్ని ఉపయోగించుకోవాలనే బ్రిటీషు రాజనీతి విధానాన్ని గురించి లోగడ చర్చించాం. ప్రభుత్వం జమీందార్లనీ, భూస్వాముల్ని అదే విధంగా లొడగొట్టింది. ఉదాహరణకు, అయోధ్య రాజ్యంలో తాలూకాదార్లకి లోగడ

వశపర్చుకున్న భూముల్ని తిరిగి ఒప్పజెప్పింది. భారత ప్రజల సాంప్రదాయిక, 'సహజ' నాయకులుగా జమీందార్లని, భూస్వాముల్ని కీర్తించింది. వాళ్ళ ప్రయోజనాల్ని, ప్రత్యే హక్కుల్ని పరిరక్షించింది. రైతాంగం పొట్టకొట్టి జమీందార్లకి భూములు అప్పగింత పెట్టింది.

**1814 నేపాల్ యుద్ధం :** నేపాల్ లోయని 1768లో గూర్ఖాలనబడే ఒక పశ్చిమ హిమాలయ తెగ జయించింది. గూర్ఖాలు క్రమేణా ఒక శక్తివంతమైన సైన్యాన్ని నిర్మించుకున్నారు. తూర్పున భూటాన్ నుంచి పశ్చిమాన సట్లెజ్ నది వరకు తమ ప్రతిభ వెలిగించారు. ఇప్పుడు నేపాల్ తరాయ్ నుంచి దక్షిణాభిముఖంగా గూర్ఖాదండు కదిలింది. ఈలోగా 1901లో బ్రిటీషువాళ్ళు గోరఖ్‌పూర్‌ని జయించారు. ఇది మునుముందుకు దూసుకుపోతున్న యీ రెండు శక్తుల్ని యిదమిద్దంగా నిర్ణయంకాని ఒక సరిహద్దువద్ద ముఖాముఖి స్థాయికి తెచ్చింది.

1814 అక్టోబరులో యీ రెండు రాజ్యాల సరిహద్దు గస్తీ దలాల మధ్య రాజుకున్న సరిహద్దు ఘర్షణ బహిరంగయుద్ధానికి బాటవేసింది. 600 మైళ్ళు విస్తరించిన సరిహద్దు పొడవునా తమ సైన్యాలు దాడికి తలపడ్డాయి. కాబట్టి గూర్ఖా సైన్యాల్ని సునాయాసంగా మన్నుకరిపించవచ్చని బ్రిటీషు అధికార్లు పగటికలలు కన్నారు. గూర్ఖాలు అసమాన దైర్య సాహసాలతో ఆత్మరక్షణ చేసుకున్నారు. బ్రిటీషు సైన్యాలు పదేపదే ఓడిపోయాయి.

కాని గూర్ఖాలు దీర్ఘకాలం నిలవలేకపోయారు. సైనిక సంఖ్యాబలంలో, ధనబలంలో, సాధన సంపత్తిలో బ్రిటీషువాళ్ళు అధికులు. 1815 ఏప్రిల్‌లో బ్రిటీషు సైన్యం కుమావూన్‌ని ఆక్రమించింది. మే 15న అదొగెత సేనాధిపతి అమర్‌సింగ్ ధాపా లొంగిపోవలసివచ్చింది. నేపాల్ ప్రభుత్వం శాంతి సంప్రదింపులకు దిగివచ్చింది. అయితే సంప్రదింపులు వెంటనే భగ్నమయ్యాయి. నేపాల్ రాజధాని ఖాట్మండులో బ్రిటీషు రెసిడెంట్ నియామకానికి నేపాల్ ప్రభుత్వం అంగీకరించలేదు. బ్రిటీషువాళ్ళతో సైన్య సహకార ఒడంబడికమీద చేవ్రాలు పెట్టటమంటే దేశ స్వాతంత్ర్యాన్ని బ్రిటీషువాళ్ళకి రాసివ్వడమేనని నేపాల్ గ్రహించింది. 1816లో తిరిగి యుద్ధ, ప్రజ్వరిల్లింది. బ్రిటీషు బలాలు అనేక ముఖ్య విజయాలు సాధించి ఖాట్మండుకు యాభై మైళ్ళ దూరంలోకి చేరుకున్నాయి. చిట్టచివరికి నేపాల్ రాజ్యం బ్రిటీషువాళ్లు పెట్టిన షరతులకు లోబడి శాంతిసంధిని చేసుకోవలసివచ్చింది. ఖాట్మండులో బ్రిటీషు రెసిడెంట్ నియామకానికి నేపాల్ ప్రభుత్వం అంగీకరించింది. గఢ్‌వాల్, కుమావూ జిల్లాల్ని ధారాదత్తం చేసింది. తరాయ్ ప్రాంతంమీద హక్కు వదులుకుంది; సిక్కిం నుంచి ఉపసంహరించుకుంది. ఈ ఒప్పందవల్ల బ్రిటీషువాళ్ళకి అనేక ప్రయోజనాలు ఒనగూడాయి. భారత్ సామ్రాజ్యం యిప్పుడు హిమాలయాన్ని చేరుకుంది. మధ్యాసియాతో వాణిజ్యానికి అనేక సౌకర్యాలు సమకూరాయి. సిమ్లా, ముస్సోరి, నైనిటాల్ వంటి వేసవి విడుదులకు చోటుదొరికింది. వీటన్నిటికన్నా గూర్ఖాలు అధికసంఖ్యలో బ్రిటీషు ఇండియా సైన్యంలో చేరడంద్వారా వెయ్యేనుగుల బలం అబిగింది.

***మొదటి బర్మాయుద్ధం, 1824-1826 :***

షాపురీ దీవి ఎవరి ఆధీనంలో వుండాలనే సమస్యమీద ఆర్‌కాన్-చిట్టగాంగ్ సరిహద్దురేఖమీద బర్మీయులకి, బ్రిటీషువాళ్ళకి మధ్య చెలరేగిన వివాదం ఒక కొలిక్కివచ్చింది. ఈ దీవిని మొదట బర్మీయులు ఆక్రమించారు. ఆ తరువాత బ్రిటీషువాళ్ళు ఆక్రమించారు. షావూర్ దీవిని తటస్థ మండలంగా వుంచాలన్న బర్మా ప్రతిపాదనను బ్రిటీషువాళ్ళు నిరాకరించారు.

1824 ఫిబ్రవరి 24న అధికారికంగా యుద్ధం ప్రకటించబడింది. బ్రిటీషు సైన్యాలు బర్మీయుల్ని, అస్సాం, మణిపూర్, కచార్, ఆరకాన్ రాష్ట్రాల నుంచి తరిమివేశాయి. బ్రిటీషు నౌకా బలాలు 1824 మేలో రంగూన్‌ని ఆక్రమించాయి. బర్మా సువిఖ్యాత సేనా నాయకుడు మహాబందూలా బ్రిటీషువాళ్ళ చేతుల్లో హారమైపోయాడు. బర్మా గెరిల్లాలు అడవుల్లో గొప్ప ప్రతిఘటనా సమరం నడిపారు. వర్షాకాలం దాన్ని వెన్నంటి తీవ్ర రోగాలు యుద్ధ బీభత్సానికి తోడయ్యాయి. జ్వరం, రక్త విరేచనలా యుద్ధరక్కసిని మించి వేలాదిమందిని పొట్టనపెట్టుకున్నాయి. ఒక్క రంగూన్‌లోనే 3160 మంది ఆస్పత్రుల్లో మరణించారు. యుద్ధరంగంలో మరణించినవాళ్ళు కేవలం 166 మంది మాత్రమే. మొత్తంమీద నలభై వేల మంది బ్రిటీషు సైన్యంలో 15 వేల మంది హతులయ్యారు. పైగా యీ యుద్ధం ఆర్థికంగా బ్రిటీషువాళ్ళని కృంగదీసింది. ఉభయులూ శాంతిసంధికోసం తహతహలాడారు. 1826 ఫిబ్రవరిలో ఉభయపక్షాల మధ్య యాడంబు

సంధి కుదిరింది.

బర్మా ప్రభుత్వం 1. యుద్ధ పరిహారం క్రింద కోటి రూ॥లు చెల్లించటానికి; 2. కోస్తా రాష్ట్రాలైన ఆరకాన్, టినెస్సెరిమ్‌లను బ్రిటీషువాళ్ళకు ధారాదత్తం చెయ్యడాని; 3. అస్సాం, ఆచారణ జాంతియా ప్రాంతాలపైన తన హక్కుల్ని ప్రభుత్వంతో వాణిజ్య ఒడంబడికమీద స,తకం పెట్టడానికి; 4. ఆవా నగరంలో బ్రిటీషు రెసిడెంటు, కలకత్తాలో బర్మా రాయబారి నియామకాలను అంగీకరించింది. ఈ సంధివల్ల బ్రిటీషువాళ్ళు బర్మాకి తీరరేఖ లేకుండా చేశారు. బర్మాలో భావి విస్తరణకు పునాది వేసుకున్నారు.

**రెండవ బర్మాయుద్ధం 1852 :** సరిహద్దు సంఘర్షణల ఫలితంగా మొదటి బర్మాయుద్ధం జరిగితే, బ్రిటీషువాళ్ళ అపరిమిత వాణజ్య దురాశ కారణంగా 1852లో రెండవ బర్మాయుద్ధం ముందుకొచ్చింది. ఎగువ బర్మా అపారమైన కలప వనరులపైన బ్రిటీషు కలప వ్యాపార సంస్థల కన్నుపడింది. బ్రిటీషు వస్త్రాలకు, తదితర ఉత్పత్తులకు జనసమృద్ధమైన బర్మా వెలలేని మార్కెట్టుగా కళ్ళు మిరుమిట్లు గొలిపింది. అప్పటికే బర్మా కోస్తా రాష్ట్రాలు రెండూ బ్రిటీషు ఆధీనంలో వున్నాయి. వాణిజ్యపరంగా మిగిలిన బర్మా అంతటా అల్లుకుపోవాలనే కాంక్ష కలిగింది.

1852 ఏప్రిల్‌లో సమగ్రమైన బ్రిటీషు దళాలు బర్మాకు ఉరికించబడ్డాయి. బ్రిటీషువాళ్ళు నిర్ణయాత్మక విజయం సాధించారు. రంగూన్ బ్రిటీషువాళ్ళ స్వాధీనమైంది. బేసిన్, పెగూ, ప్రోమే వరుసగా పడిపోయాయి. సరిగ్గా అదే సమయంలో బర్మా రాజవంశీకుల్లో అంతఃకహాలు జరుగుతున్నాయి. కాబట్టి సంధి, సంప్రదింపులు లేకుండానే బ్రిటీషువాళ్ళు పెగూని ఆక్రమించేశారు. బర్మాలో బ్రిటీషువాళ్ళ వశం కాకుండా వున్న కోస్తారాష్ట్రం అదొక్కటే. అదీ యిప్పుడు బ్రిటీషువాళ్ళ స్వాధీనమైంది. మూడేళ్ళపాటు హోరాహోరీ గెరిల్లాయుద్ధ, నడిచింది. ఏమైనా బర్మా యావత్తు కోస్తా బ్రిటీషువాళ్ళకు స్వాధీనమైంది. సముద్రవ్యాపారం మొత్తం బ్రిటీషువాళ్ళ కంట్రోలుకిందికొచ్చింది.

**మూడవ బర్మాయుద్ధం, 1885 :** పెగూ ఆక్రమణ తర్వాత బర్మా, బ్రిటీషు ఇండియాల మధ్య చాలాకాలంపాటు శాంతియుతమైన సంబంధాలు వర్ధిల్లాయి. బర్మాలో వాణిజ్యపరంగా బ్రిటీషువాళ్ళు కోరుకున్నవన్నీ సమకూరాయి. బ్రిటీషు వర్తకులు బర్మాలో తమ యిష్టంవచ్చిన ప్రాంతంలో నిరాఘాటంగా స్థిరపడవచ్చు. తమ నౌకల్ని ఐరావతి నదిమీదుగా చైనాకి రాకపోకలు చేయించుకోవచ్చు.

1878లో బర్మా రాజు మిండాన్ మరణించాడు. అతని కుమారుడు ధీబా రాజయ్యాడు. 1885లో దీబా ఫ్రాన్స్‌తో ఒక వర్తకపు సంధి చేసుకున్నాడు. బర్మాలో ఫ్రెంచి పలుకుబడి పెరుగుదల చూచి, బ్రిటీషువాళ్ళు ఈర్ష్యపడ్డారు.

1885 నవంబరు 13న బర్మా మీద బ్రిటీషు దురాక్రమణదాడి ప్రారంభమైనది.

బ్రిటీషు బలంముందు బర్మా ప్రతిఘటన వెలవెలపోయింది. తైబా 1885 నవంబరు 25న లొంగిపోయాడు. తైబా రాజ్యం బ్రిటీషువారి భారత సామ్రాజ్యంలో కలిసిపోయింది. దేశభక్తులైన బర్మా సైనికులు, అధికార్లు అడవుల్లోకి నిష్క్రమించి ప్రతిఘటనా పోరాటం సాగించారు. దిగువ బర్మా ప్రజలు బ్రిటీషువాళ్ళకి వ్యతిరేకంగా తిరగబడ్డారు. బ్రిటీషు ప్రభుత్వం ఆ ప్రజా తిరుగుబాటును అణచడానికి నలభైవేల సైన్యాన్ని నియోగించి ఐదేళ్ళపాటు హోరాహోరీగా పోరాడవలసివచ్చింది. మళ్ళీ యీ యుద్ధానికైన ఖర్చూ, తిరుగుబాటును అణచడానికైన వ్యయమూ భారతదేశమే భరించవలసివచ్చింది.

మొదటి ప్రపంచయుద్ధం తర్వాత బర్మాలో బలమైన ఆధునిక జాతీయోద్యమం ఆవిర్భవించింది. విదేశీ వస్తు బహిష్కరణోద్యమం తీవ్రరూపం దాల్చింది. స్వరాజ్యసాధనకోసం బర్మీయులు రంగంలోకి దూకారు. భారత జాతీయ కాంగ్రెసుతో చేతులు కలిపారు. బర్మా ప్రజలు స్వాతంత్ర్య పోరాటాన్ని బలహీనపర్చే ఉద్దేశ్యంతో బ్రిటీషు పాలకులు 1935లో భారతదేశం నుంచి బర్మాని విడగొట్టారు. బర్మా జాతీయవాదులు యీ చర్యను ఖండించారు. రెండవ ప్రపంచయుద్ధకాలంలో యు ఆంగ్‌సాన్ ఆధ్వర్యంలో బర్మా జాతీయోద్యమం అపారంగా ఎదిగిపోయింది. చిట్టచివరికి బర్మా 1948 జనవరి 4న ''స్వాతంత్ర్యం'' సాధించింది.

# భారతదేశంలో పెట్టుబడిదారీ విధానపు ప్రారంభదశ

## స్వదేశీ పరిశ్రమల పతనం

లాంక్‌షైర్ దిగుమతులు పేదవారి కోసం ముతక వస్త్రాలను నేసే పనివారిని ఏ మాత్రం దెబగితీయలేదు. మేలురకం వస్త్రాలను ఉత్పత్తి చేసే పనివారే నాశనమయిపోయారు. ఎగుమతి కోసం ఉత్పత్తి చేసే కేంద్రాలు, దేశంలో ధనికుల కోసం ఉత్పత్తి చేసిన కేంద్రాలే లాంక్‌షైర్ వస్త్రాల దాడితో నాశనమయ్యాయి.

బెంగాల్‌లో సిల్క్ తయారీని నాశనం చేయడానికి బలప్రయోగం కూడా ఉపయోగించబడింది. ఈస్ట్‌ఇండియా కంపెనీ డైరెక్టర్లు 17 మార్చి 1769నాడు బెంగాల్ ప్రభుత్వానికి రాసిన ఉత్తరంలో ''బెంగాల్‌లో ముడిసిల్క్ ఉత్పత్తిని ప్రోత్సహించి, సిల్కు వస్త్రాల తయారీని నిరుత్సాహపరచాలని కంపెనీ భావించింది. సిల్కు దారం తీసేవారు తమ ఇంట్లో దారం తీయడాన్ని నిషేధించి, బ్రిటిష్ ఫ్యాక్టరీలలో మాత్రమే పనిచేసేలా చేయాలని సిఫార్సు చేస్తున్నారు.'' అని పేర్కొంది.

జౌళి పరిశ్రమ, సిల్కు పరిశ్రమలే కాకుండా గనులు, ఇనుము, ఉక్కు, కాగితం, నౌకా నిర్మాణం మొదలైనవి క్రమంగా వాటి స్వదేశీ పరిజ్ఞానంతో సహా నశించిపోయి, మాంట్‌గోమెరీ మార్టిన్ అన్నట్టు భారతదేశం ''ఇంగ్లాండు యొక్క వ్యవసాయ క్షేత్రంగా మారిపోయింది.''

భారతదేశం బ్రిటిష్ పరిశ్రమ కొరకు ప్రత్తి, నీలిమందు, జనపనార లాంటి ముడిసరుకులను ఉత్పత్తిచేసే దేశంగా బలవంతంగా మార్చివేయబడింది. ఇలాగా పరిశ్రమ వ్యసాయాల మధ్య సమతుల్యం (ఈక్విలిబ్రియమ్) నాశనం చేయబడి, భారతదేశం పూర్తిగా వలసగామారి సామ్రాజ్యవాద దేశానికి తోకగా మార్చివేయబడింది.

బీహార్, బెంగాల్‌లలో నీలిమందు బలప్రయోగం ద్వారా పండించబడేది. బ్రిటన్ జౌళి పరిశ్రమ అభివృద్ధి కావడంతో అద్దకపు రంగుగా నీలిమందుకు ఎక్కువ డిమాండ్ వుండేది. కంపెనీ ఉద్యోగులు యూరోపియన్ సాహసికుల చొరవ వలన 18వ శతాబ్ది ఆఖరులో బెంగాల్ నీలిమందు సాగు ప్రారంభమయింది. ప్లాంటర్‌లలో చాలామంది వెస్ట్‌ఇండీస్ నుండి వచ్చిన బానిస యజమానులు. 18వ శతాబ్ది చివరినాటికి, 19వ శతాబ్ది ప్రారంభం నాటికి నీలిమందు, ప్రధాన ఎగుమతి సరుకుల్లో ఒకటిగా తయారైంది. నీలిమందు ఫ్యాక్టరీలు ప్రారంభించడానికి పెట్టుబడి కొంత భారతీయుల నుండి మరికొంత కంపెనీ ఉద్యోగుల నుండి పోగుచేయబడింది.

నీలిమందు అంతగా లాభసాటిగా లేకపోయినా, రైతులను బెదిరించి నీలిమందు పండించేవారు. పార్లమెంటరీ పేపర్స్‌ని ఫుటంకిస్తూ, గవర్నర్ జనరల్ ''1860లో డెల్టా ప్రాంతంలో నీలిమందు పండించిన ప్రతి ఎకరంపైన రైతు 20రూపాయలు నష్టపోతున్నాడు. ఎందుకంటే ఉత్పత్తి వనరులను ఇతర పంటల ఉత్పత్తిలో లాభకరంగా ఉపయోగించవచ్చును.'' అని భావించాడని బుఛానన్ చూపుతున్నారు. అందుచేతనే నీలిమందు సాగును అసహ్యించుకునే రైతుకు బలవంతంగా అడ్వాన్సులు అంటగట్టేవారు. నీలిమందు సాగు అంటేనే రైతులకు నిరగింధపు శ్రమ, రుణభారం పెరుగుదల, ధన ప్రాణాలకు ప్రమాదంగా తయారయింది. అప్పులు, అప్పుడప్పుడు అబద్ధపు అప్పులు తండ్రి నుండి కుమారునికి సంక్రమించేవి. ఒకసారి రైతు అడ్వాన్సు స్వీకరిస్తే, అతడుగాని, తర్వాతి తరాలవారుగానీ ఏవిధంగానూ రుణవిముక్తులు కాగలిగేవారు కాదు. తరతరాలుగా బానిసత్వంలో మగ్గిపోవాల్సి వచ్చేది.

పాలకుల 'చింత'తో ఖాతరు లేకుండా, బెంగాల్ రాష్ట్రంలోని అనేక జిల్లాలలో జరిగిన రైతాంగ తిరుగుబాట్లు 'నీలిమందు' అవమానాలను తుడిచివేశాయి.

అంతర్జాతీయ విపణిలో చైనా దేశపు తేయాకు (టీ) గుత్తపెత్తనాన్ని దెబగితీసే ఉద్దేశ్యంతో, బ్రిటిష్‌వారు మన దేశంలో తేయాకును ప్రవేశపెట్టారు. ప్రభుత్వ సహాయ ప్రోత్సాహాలతో పూర్తిగా యూరోపియన్ల యాజమాన్యంలో టీ తోటలు త్వరత్వరగా అభివృద్ధి చెందాయి. నల్లమందు, నీలిమందుల లాగా టీ కూడా ఎగుమతికి ఉద్దేశించబడింది. టీ వ్యాపారం కూడా పూర్తిగా యూరోపియన్ల చేతుల్లోనే వుండేది. డబుగి పెద్దయెత్తున జీతాల రూపంలో విదేశాలకు తరలిపోవడమో లేక లాభాల రూపంలో ప్లాంటర్ల హస్తగతం

కావడమో జరిగేది. కార్మికుల మీద మాత్రం దారుణమైన దోపిడీ అమలుజరిగేది. సుదూర ప్రాంతాల గిరిజన స్త్రీ పురుషులు అంతగా వాసయోగ్యంకాని అస్సాం కొండల్లోని టీ తోటల్లో చేర్చుకోబడేవారు. టీ ప్లాంటర్ల ఏజెంట్లు మాయమాటల్తో, అరచేతిలో స్వర్గాన్ని చూపించి, కార్మికులను నియమించేవారు. కొత్తగా పనిలో చేరడానికి వచ్చే కూలీలు ప్రయాణాల్లో అనేకులు చనిపోతుండేవారు. ఆఖరుకు గమ్యస్థానం చేరినవారు అర్థబానిసలు అయ్యేవారు.

**1865నాటి ఒక శాసనం :** తప్పించుకుని పారిపోయేవారిని అరెస్టుచేసే అధికారం ప్లాంటర్లకు ఇచ్చింది. పనిచేయ నిరాకరిస్తే కార్మికులు నిరగింధింపబడేవారు. ''50వేల మంది కూలీలు వున్న టీ తోటల ప్రాంతంలో ఒకటిన్నర సంవత్సరంలో 13905 మంది చనిపోగా, 4425 మంది అడవుల్లోకి పారిపోయారు. వైస్రాయి లార్డ్‌కర్జన్ టీ తోటల్లో కార్మికుల స్థితిగతుల్ని గురించి మాట్లాడుతూ, ''చాలా తోటల్లో క్రూరమైన, హేయమైన కఠినమైన పరిస్థితులు నెలకొని వున్నాయి. అక్కడ చట్టం నిర్దేశించిన జీతాలు చెల్లించడంలాంటిదేమీ వుండదు.'' అని అంగీకరించాడు.

## పెద్ద స్వతంత్ర వ్యాపారుల నాశనం, దళారీల జననం

తొలుత బ్రిటిష్‌వారి పాలనలోనికి వచ్చిన తూర్పు భారతదేశంలో వలస పాలన ప్రారంభదినాల్లో పెద్ద పెద్ద భారతీయ వ్యాపారులు, బ్యాంకర్లు క్రమంగా చితికిపోయి, బ్రిటిష్‌వారికి మధ్యవర్తులుగా పనిచేసే దళారీలు తలెత్తారు. స్వతంత్రంగా వ్యాపారం చేస్తున్న భారతీయ వ్యాపారులు విదేశీ వ్యాపారం నుండేగాక స్వదేశీ వ్యాపారం నుండి కూడా తొలగించి వేయబడ్డారు.

భారతదేశ అంతర్గత వ్యాపారాన్ని, సముద్రతీర వ్యాపారాన్ని అదుపుచేస్తూ, చైనాకు నల్లమందు ఎగుమతి చేసేవి, నీలిమందు ప్లాంటేషన్ల కోసం అప్పులిచ్చేది, డిపాజిట్లను స్వీకరించేది. కాలక్రమేణా నౌకల యజమానిగా, రైతుగా, తయారీదారులుగా మానేజింగ్ ఏజెన్సీ సంస్థలు తయారయ్యాయి.

నమ్మకద్రోహం, మితిమీరిన స్పెక్యులేషన్ల ఫలితంగా పామర్ అండ్ కంపెనీ నాయకత్వంలోని ఏజెన్సీ సంస్థలు 1830-33 మధ్య తమ వ్యాపారాన్ని మానివేసుకోవలసి వచ్చింది. వాటి స్థానంలో వచ్చిన కొక్రైల్ అండ్ కంపెనీ, కోల్‌విలిగిల్‌మోర్ అండ్ కంపెనీ, మరియు కార్ టాగోర్ అండ్ కంపెనీ లాంటి సంస్థలు అవే కారణాల ఫలితంగా కుప్పకూలిపోయాయి. ఆ కాలంలో చట్టాలు, ఈ ఏజెన్సీ సంస్థల్లో బ్రిటిష్ భాగస్వాములు ఏమాత్రం నష్టం లేకుండా తప్పించుకుని, నష్టాన్ని పూర్తిగా భారతీయ భాగస్వాముల నెత్తిన రుద్దేందుకు అనుకూలంగా వుండేవి.

ఆ కాలంలో ఇతర భారతీయ బడా వ్యాపారస్తుల లాగానే ద్వారకానాథ్ ఠాగూర్ కూడా బ్రిటిష్ పాలన ఫలితంగా ఉనికిలోకి వచ్చినవాడే. అందుచేత దానిని సమర్థించేవాడు. అతని పూర్వీకులు, యూరోపియన్లకు మధ్యవర్తులుగాను లేక దళారీలుగానూ వ్యవహరించి, ఇతర రకాలుగా సేవలు చేసి జమీందారీలు సంపాదించారు.

శాశ్వత సెటిల్‌మెంట్ విధానం ద్వారా ఉనికిలోకి వచ్చిన కొత్త తరహా జమీందారైన ద్వారకానాథ్, 12 సంవత్సరాలు బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీకి సేవచేశాడు. ఆ తర్వాత భారతీయులలు ఆక్రమించిన మూడు నాల్గు అతి ఉన్నత పదవుల్లో ఒకటైన కస్టమ్స్, ఉప్పు, నల్లమందు బోర్డుకు దివాను పదవికి ఎగబ్రాకాడు. అప్పటికే అతను మెకింటోష్ కంపెనీలో భాగస్వామి, యూరోపియన్ల ఆధిపత్యంలోని కమర్షియల్ బ్యాంకుకు డైరెక్టరుగా వుండేవాడు. 1820 ప్రారంభం నుండి బ్రిటిష్ వ్యాపారస్తులకు నీలిమందు ప్లాంటర్లకు, బ్రిటిష్ ఉద్యోగులకు అప్పులిచ్చేవాడు. యూనియన్ బ్యాంకు, కార్‌టాగోర్ అండ్ కంపెనీ, కలకత్తా డాకింగ్ కంపెనీ, బెంగాల్ కోల్ కంపెనీ, అనేక ఇన్సూరెన్సు కంపెనీలను ఇతర అనేక ఇండో-బ్రిటిష్ జాయింట్ సంస్థలను ప్రమోట్ చేశాడు. ఇంగ్లీష్‌వారి భాగస్వామ్యంతో అతను స్థాపించిన బెంగాల్ టీ అసోసియేషన్ అతితక్కువ కాలంలో లండన్‌లో హెడ్‌క్వార్టర్స్ కలిగిన అస్సాం కంపెనీ అనే పెద్ద కంపెనీతో కలిసిపోయింది. అతను కలకత్తాలోనూ, పరిసర ప్రాంతాల్లోనూ బెంగాల్, ఒరిస్సాలలో అనేక జిల్లాల జమీందారీలను ఆర్జించాడు.

బొంబాయిలో వర్జీవన్‌దాస్ లాంటి గుజరాతి బనియాలు కూడా బ్రిటిష్‌వారి క్రింద పనిచేస్తూ

వృద్ధిపొందారు. మాధవదాస్ కుటుంబానికి మూలపురుషుడు బ్రిటిష్‌వారికి ధాన్యం సరఫరా చేసే కాంట్రాక్టరు. మాధవ్‌దాస్ ఒక యూరోపియన్ సంస్థకు మధ్యవర్తిగా లేదా గ్యారంటీ బ్రోకరుగా పనిచేసి, పెద్దభూస్వామి అయ్యాడు.

అహ్మదాబాద్‌లో కూడా, దళారీలే అభివృద్ధి చెందారు. వారు వస్త్రాలు, ద్రాక్షసారాయి, సారాయి లాంటి యూరోపియన్ దిగుమతి సరుకులను దేశీయ మార్కెట్‌లో అమ్మేవారు. ముడిప్రత్తిని మారుమూల జిల్లాలనుండి కొని, యూరప్‌కు ఎగుమతి చేసేవారు.

బ్రిటిష్ పాలన ప్రారంభమయినప్పటి నుండి, నేటి భారత బడా బూర్జువాజీలో ప్రధాన సెక్షన్ అయిన మార్వాడీ బనియాలు పశ్చిమాన మహారాష్ట్ర నుండి తూర్పున అస్సాం వరకూ విస్తరించారు. ''వాణిజ్య దృక్పథం గల్గిన పరపతిదార్లను కలిగివుంటూ, దేశమంతటా సంబంధిత సంస్థలు, బంధువులు వుండడం మూలానా మార్వాడీలు రేవు పట్టణాల్లో బ్రిటిష్ సంస్థలకు సహజంగానే ఏజెంట్లుగా పనిచేస్తారు.'' అని థామస్ ఎ.టిమ్‌బర్గ్ అన్నాడు. ''వారు దేశం మారుమూలల్లోని తమ సంబంధితుల ద్వారా రేవు పట్టణాల్లోని బ్రిటిష్ సంస్థలకు అమ్మేందుకు ముడి ఉత్పత్తులను కొనేవారు. దిగుమతియైన సరుకులను అమ్మేవారు.''

సైన్యానికి వస్తువులు సరఫరా చేస్తూ, ప్రభుత్వ నిర్వహణకు అవసరమైన ద్రవ్యాన్ని అందిస్తూ సహాయపడడమే కాకుండా బ్రిటిష్ ఉత్పత్తులను అమ్ముతూ, ముడి సరుకులను చవగ్గా కొనిపెట్టే, భారతదేశ ప్రజానీకాన్ని ప్రత్యేకించి రైతాంగాన్ని దోపిడీ చేయగల మధ్యవర్తుల అవసరాన్ని మార్వాడీ బనియాలు తీర్చారు. ''ప్రధానంగా మార్వాడీలు, స్వదేశీ ఉత్పత్తిదారులకు వినియోగదారులకు మధ్యన, విదేశీ ఎగుమతిదారులకు, దిగుమతిదారులకు మధ్యన మధ్యవర్తులుగా పనిచేసేవారు.'' అని టిమ్‌బర్గ్ అన్నాడు.

దేశమంతటా శాఖలు కల్గియున్న సేవారామ్ రామ్‌రిక్‌దాస్ (నేటి సింఘానియా కుటుంబం దీన్నుండే వచ్చింది) మరియు తారాచంద్ ఘన్‌శ్యామ్‌దాస్ లాంటి సంస్థలు నల్లమందు వ్యాపారమే గాక ఇతర సరుకులను కూడా అమ్మేవారు.

రామ్‌మోహన్‌రాయ్, ద్వారకానాథ్‌లు యూరోపియన్లు భారతదేశంలో స్థిరపడడాన్ని సమర్థించి, అందుకు అడ్డంకులు తొలగించాలని వాదించారు. వీరు నీలిమందు ప్లాంటర్ల పక్షం వహించి, నీలిమందు జమీందార్లకు, రైతులకు ఎంతో మేలు చేస్తుందని వాదించారు.

మధ్యయుగాల నాటి ఛాందస భావాలకు వ్యతిరేకంగా, హిందూ విగ్రహారాధనకు వ్యతిరేకంగానూ, 'సతి' లాంటి సామాజిక మత సంస్కరణ కోసం (భర్త చితపై భార్యను దహనం చేసే సతీ సహగమన దురాచారం) పాశ్చాత్య విద్యావిధానం ప్రవేశపెట్టాలని; అతడు చేశాడని చెప్పే పోరాటాల మూలంగా అతను బెంగాల్ పునరుజ్జీవనోద్యమానికి పితృసమానుడని భావించబడ్తోంది. మనం వీటితో విభేదిస్తున్నా, మన సమాజంపై వలస పాలన కలిగించిన ప్రభావం గురించి స్పష్టత కోసం దీన్ని వివరంగా చర్చించాలి.

వలస పాలన, భారత ఉపఖండంలో జాతి నిర్మాణమనే చారిత్రక క్రమాన్ని కూడా పక్కదోవ పట్టించింది. బ్రిటిష్ ఇండియాలో రాష్ట్రాల నిర్మాణం, స్థానిక రాజ్యాల నిర్మాణం జాతులను ముక్కల కింద చీల్చి వేర్వేరు ముక్కలు ఒకచోట అతికినట్టుగా వుంది. ఉదాహరణకు తెలుగు మాట్లాడే ప్రజల భూభాగం విభజించబడి ఒక భాగం మద్రాస్ ప్రెసిడెన్సీలో చేరి (దానిలో తెలుగువారే గాక తమిళులు, కన్నడిగులు, మళయాళీలు ఒకేచోట కూర్చబడ్డారు), ఇంకొక భాగం కన్నడిగులు, మహారాష్ట్రులు కలిసి వుండే హైదరాబాదు రాష్ట్రంలో చేరింది. గుజరాతీలు 200ల అతిచిన్న సంస్థానాల కింద విభజించబడి వుండేవారు. బొంబాయిలోని ప్రెసిడెన్సీలో గుజరాతి భాగమే కాకపెద్ద మహారాష్ట్ర విభాగం కూడా చేరి వుండేది. ప్రతిజాతి - మహారాష్ట్ర, కన్నడిగ, తమిళ, మహారాష్ట్ర విభాగం కూడా చేరివుండేది. ప్రతిజాతి - మహారాష్ట్ర, కన్నడిగ, తమిళ, గుజరాతి మొదలైనవి ముక్కలు చేయబడి, కృత్రిమంగా వేరే జాతులతో అతుకబడ్డాయి.

ముగింపుగా, ఆర్థిక, సామాజిక, రాజకీయ, సైద్ధాంతిక రంగాల్లో భారతదేశ అభివృద్ధి ఆపివేయబడడమే గాకుండా పక్కదారి పట్టించబడింది. ఎల్.హెచ్.జెంక్స్ అన్నట్టు బ్రిటిష్ ఆర్థిక వ్యవస్థలో పూర్తిగా కలిసి భారత ఆర్థిక వ్యవస్థ అనేదే లేకుండా పోయింది. పెట్టుబడిదారీ మార్గంలో అభివృద్ధిని అరికట్టే అంతర్గత వర్గ నిర్మాణాన్ని వలస వ్యవస్థ రూపొందించింది. తమ అభివృద్ధి ఉనికి కోసం కులీన (లేదా వలస వ్యవస్థలో

విధేయ పాత్రను పోషించే ఉపకులీన) బడాదళారీలు, మరియు భూస్వాములు వలస పాలనపైనే ఆధారపడ్డారు. బ్రిటిష్ పాలన వికృతంగా పెంచిన వాణిజ్య మరియు వడ్డీ వ్యాపార పెట్టుబడి, మరియు పరాన్నభుక్కు భూస్వామ్యాలు వ్యవసాయిక మరియు పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానాల అభివృద్ధి గణనీయంగా జరగకుండా దెబగితీసాయి. ఒకటికి రెండు అడ్డంకులను ఎదుర్కోవలసి రావడంతో భారతదేశంలో పెట్టుబడిదారీ అభివృద్ధిని సాధించడం పూర్వంకంటే కష్టతరమైంది. ఆ అభివృద్ధిని సాధించడం పూర్వం కంటే కష్టతరమైంది. ఆ అభివృద్ధిని అడ్డేందుకు వలసవాద శక్తులు స్థానిక పెట్టుబడిదారీ పూర్వశక్తులతో చేతులు కలిపాయి. సామ్రాజ్యవాద పెట్టుబడికి, స్థానిక పెట్టుబడికి మధ్యన ఉపగ్రహ సంబంధం, అర్థభూస్వామ్య సమాజ నిర్మాణం ఉత్పత్తిశక్తుల అభివృద్ధికి అడ్డంకిగా తయారయ్యాయి. పురోగమనం బదులు తిరోగమనం, అభివృద్ధికి బదులు వెనుకబాటుతనం వచ్చాయి.

1850కి ముందు భారతీయ బ్రోకర్లవద్ద మధ్యవర్తుల వద్ద అమితంగా ధనం పోగుపడినా దానిని వారు పారిశ్రామిక సంస్థలలో పెద్దగా మదుపు పెట్టలేదు. ఆ దశలో బ్రిటిష్ పెట్టుబడిదారులు కూడా ఇక్కడ ఫ్యాక్టరీ పరిశ్రమను నిర్మించే ఆసక్తి కూడా పెద్దగా చూపించలేదు. చెదురుమదురుగా కొన్ని ప్రతి జిన్నులు, ప్రెస్‌లు, పిండిమిల్లులు లాంటివి మాత్రమే స్థాపించబడ్డాయి. జౌళి మిల్లులు అంతగా విజయవంతం కాలేదు. మరియు ప్రత్తి, జిన్నులలోనూ, ప్రెస్‌లలోనూ పని సీజన్‌లోనే వుండేది. ప్రత్తి జిన్నులు, ఎగుమతులను సులభతరంచేసి, ఆ విధంగా వ్యాపారానికి తోడ్పడేందుకే ఉద్దేశించబడ్డాయి.

భారతదేశ పారిశ్రామిక పెట్టుబడిదారీ విధాన చరిత్రను మూడు దశలుగా విభజించవచ్చును: మొదటిది 1850 నుండి మొదటి ప్రపంచ యుద్ధం వరకు, రెండవది మొదటి ప్రపంచ యుద్ధం నుండి 1947 వరకు, మూడవది 1947 తర్వాత.

భారతదేశంలో పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానం పశ్చిమ యూరప్ దేశాల్లోలాగా పరిశ్రమల సహజ పరిణామం క్రమంలో తలెత్తింది కాదు. లెనిన్ అన్నట్టు రష్యాలో కూడా పెట్టుబడిదారీ విధానం యొక్క మూడు అభివృద్ధి దశల - చిన్నతరహాకి ఉత్పత్తి, పెట్టుబడిదారీ పని (మానుఫాక్చర్) మరియు ఫ్యాక్టరీల మధ్య ప్రత్యక్షమైన సన్నిహిత సంబంధం వుంది. తద్విరుద్ధంగా భారతదేశంలో పెట్టుబడిదారీ తయారీ నుండి ఫ్యాక్టరీ పరిశ్రమకు మార్పుజరగలేదు. వలస పాలన ప్రారంభంతో అక్కడక్కడ తలెత్తుతున్న స్వదేశీ పెట్టుబడిదారీ తయారీ దాని సాంకేతిక పరిజ్ఞానంతో సహా నశించిపోయింది. సామ్రాజ్యవాద దేశం యొక్క ప్రయోజనాలు ఈడేర్చేందుకు ఆ దేశపు ఫ్యాక్టరీ పరిశ్రమ ఇక్కడ మోపబడింది. ఎక్కడో వృద్ధి అయిన సాంకేతిక పరిజ్ఞానం మరియు పెట్టుబడి సరుకులమీద ఆధారపడ్డ ఫ్యాక్టరీ పరిశ్రమ పరిణామం చెందినది కాక దిగుమతి చేయబడినది.

వలస పరిపాలన భారతదేశ ఆర్థిక వ్యవస్థను బ్రిటిష్ ఆర్థిక వ్యవస్థకు అనుబంధంగా మార్చివేస్తుంటే బడా వాణిజ్య పెట్టుబడిలాగా బడా పారిశ్రామిక పెట్టుబడి కూడా, చిన్న దోపిడీదారుని అంటకాగినట్టుగా, బ్రిటిష్ పెట్టుబడికి అంటకాగింది.

క్లుప్తంగా భారతదేశంలో పెట్టుబడిదారీ విధానం స్వయం ప్రతిపత్తి ఆధారంగా, స్వతంత్రంగా అభివృద్ధి చెందలేదు. భారతదేశంలో పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానం పెరగడానికి భారత వ్యవస్థలోని వర్గవైరుధ్యాలు కారణం కాలేదు. తద్విరుద్ధంగా వేరెక్కడో అభివృద్ధి అయిన పెట్టుబడిదారీ విధానం, తన అభివృద్ధి అవసరాల రీత్యా ఉపఖండంలోని విశాల అర్థభూస్వామ్య ఆర్థికవ్యవస్థలో తనపై ఆధారపడే కొన్ని పారిశ్రామిక గృహాల పెరుగుదలను ప్రోత్సాహపరిచింది.

1850 నుంచి మొదటి ప్రపంచ యుద్ధం మధ్యకాలంలో భారతీయుల యాజమాన్యంలోని పరిశ్రమలు రెండు. జౌళీ పరిశ్రమ మరియు ఇనుము ఉక్కు పరిశ్రమలు. 19వ శతాబ్ది ఉత్తరార్థంలో బొంబాయి, అహ్మదాబాద్‌లలో జౌళి పరిశ్రమ ప్రారంభించిన పెట్టుబడిదార్లు బ్రిటిష్‌వారికి దీర్ఘకాలం బ్రోకర్లుగా, మధ్యవర్తులుగా, షరాబులుగా, స్థానిక మధ్యవర్తులుగా పనిచేస్తూ, రాచరిక ప్రభువులతోనూ, భూస్వాములతోనూ సన్నిహిత సంబంధాలు కల్గినవారు. కొంతమంది తొలి పారిశ్రామిక పెట్టుబడిదారులు వలస ప్రభుత్వంలోనూ, స్థానిక రాచరిక ప్రభువుల వద్దనూ నిరంకుశాధికారులుగా పనిచేసినవారు. డబుగి పెట్టుబడి కోసం ఇతర సహాయం కోసం వలస ప్రభుత్వంపై ఆధారపడుతూ, నూతన కార్యకలాపాలలో దిగే ముందు బ్రిటిష్ పెట్టుబడితో సన్నిహిత సంబంధాలను ఏర్పర్చుకున్నారు.

బ్రిటిష్ పెట్టుబడికి దీర్ఘకాలం బ్రోకర్లుగా, ఏజెంట్లుగా సంబంధాలు కలిగివున్న పార్శీ దేవర్, పెటిట్ కుటుంబాలు తొలి భారతీయ మిల్లు కంపెనీలను బ్రిటిష్ పెట్టుబడిదారులతో కలిసి ప్రారంభించారు. తొలుత 1817 ప్రాంతాల్లో యూరోపియన్ పెట్టుబడిదార్లు మిల్లు కంపెనీలు ప్రారంభించడానికి ప్రయత్నాలు చేశారు. ఇద్దరు బ్రిటిష్‌వారితో కలిసి బొంబాయిలో జౌళి మిల్లును ప్రారంభించినది. (అది 1856లో ఉత్పత్తి ప్రారంభించింది). కావాస్‌జీ నానాభాయిదేవర్ అనే పార్శీ, అతని తండ్రి బ్రిటిష్ వాణిజ్య సంస్థలతో విస్తృత వ్యాపారంచేసి, యూరోపియన్ల ఆధిపత్యంలోని బొంబాయి చాంబర్ ఆఫ్ కామర్స్‌లో సభ్యుడయ్యాడు. అతని తండ్రిలాగా కేవాస్‌జీ కూడా, బ్రౌన్‌కింగ్ అండ్ కో, డబ్ల్యు అండ్ టి ఎడ్మండ్ కో లాంటి సంస్థలకు బ్రోకర్.

అహ్మదాబాద్‌లో 1881లో మొట్టమొదటి జౌళి మిల్లు రన్ ఛోడ్‌లాల్ ఛోటాలాల్‌చే ప్రారంభించ బడింది. స్వదేశీ బడా బ్యాంకర్లు, వ్యాపారస్థుల వంశంవాడైన ఇతను పంచమహల్ జిల్లా బ్రిటిష్ పొలిటికల్ ఏజెంటుకు సహాయకుని పదవికి ఎదిగి, గుజరాత్ రాచరిక ప్రభువులతో సన్నిహిత సంబంధాలు నెరపేవాడు. ఒక రాచరిక ప్రభువువద్ద నుండి లంచం తీసుకున్న కారణంగా పదవిలో నుండి తొలగించబడ్డా, తర్వాత బ్రిటిష్ పాలకుల అనుగ్రహాన్ని, గౌరవాన్ని పొందాడు.

జౌళి మిల్లులో మదుపుపెట్టిన భారతీయ పెట్టుబడిదారులకు అదనపు సౌకర్యాల కారణంగా బొంబాయి జౌళి పరిశ్రమకు సంబంధించిన ముఖ్య కేంద్రమైంది. మొదటిది ఏమిటంటే లాంక్‌షైర్ జౌళలి వస్త్రాలను స్థానిక మార్కెట్‌లో అమ్మడం రెండూ లాంక్‌షైర్ యంత్రాల తయారీదారులలో సంబంధాలు ఏర్పర్చుకోవడానికి తోడ్పడ్డాయి. రెండవది, వారికి భారతీయ మార్కెట్‌కి సంబంధించిన ఎరుకయే కాకుండా లాంక్‌షైర్ నూలు, ఇతర సరుకులు అమ్మడం ద్వారా చైనా, ఆఫ్రికా దేశాల మార్కెటుకు సంబంధించి కూడా తెలిసేది. మూడవది, జౌళి పరిశ్రమకు అవసరమైన ముడిప్రత్తితో వారే వ్యాపారం చేసేవారు.

భారతీయ బ్రిటిష్ బడా పెట్టుబడిదారుల అమిత లాభాలు భారతీయ కార్మికులను మరియు ప్రత్తి పండించే రైతులను వారికి న్యాయంగా చెందవలసిన ధరలు ఇవ్వకుండా బ్రిటిష్ ఎగుమతిదారులు, భారతీయ బ్రిటిష్‌మిల్లు యజమానులు, వివిధ తరహాల బ్రోకర్లు, వడ్డీ వ్యాపారులు, భూస్వాములు అందరూ కలిసి దోపిడీ చేయడం ద్వారా వచ్చాయి. నిజానికి ప్రభుత్వం అనుసరించిన ద్రవ్య, కార్మిక విధానాలు విదేశీ సామ్రాజ్యవాద పెట్టుబడికి అంటకాగే పారిశ్రామిక పెట్టుబడిదారులు అభివృద్ధి కావడానికి తోడ్పడ్డాయి.

1900లో ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఇనుము ఫ్యాక్టరీని ప్రారంభించమని జె.ఎన్.టాటాను హామిల్టన్ అభ్యర్థించాడు. బ్రిటిష్ ప్రభుత్వం వెతుకుతున్న మనిషి టాటాలో కన్పించాడని చెప్పాడు. టాటా తన భయాన్ని వ్యక్తం చేసినపుడు, ప్రభుత్వం అన్నిరకాల సహాయ సహకారాలు అందించగలదని హామీ ఇచ్చి, ఆ హామీని నిలబెట్టుకున్నాడు. ఆ రోజు నుండి టాటాగానీ, అతని వారసులుగానీ, ప్రభుత్వం సహాయం అందించలేదని ఎన్నడూ ఫిర్యాదు చేయలేదు. వైస్రాయి కర్జన్, ఫ్యాక్టరీ మొదటి దశల్లో జరిగిన జాప్యానికి అసంతృప్తి చెంది, తొందరగా పని పూర్తి చేయమని టాటాను తొందరపెట్టాడు. ప్రభుత్వం నుండి, స్థానిక అధికారుల నుండి, జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా నుండి అన్నిరకాల సహాయ సహకారాలు పుష్కలంగా వచ్చాయి. బీహార్‌లోని సాక్చీవద్ద విశాలమైన భూభాగం ప్రభుత్వంచే సంపాదించబడి, టాటాలకు స్వాధీనం చేయబడింది. ఫ్యాక్టరీ నిర్మాణం ప్రారంభం కాకముందే రైల్వేబోర్డు టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీకి ఆర్డర్లను ఇచ్చింది.

లండన్ నుండి పెట్టుబడిని పొందడంలో టాటాలు విఫలంకాగా, ద్రవ్యపెట్టుబడిలో అధికభాగం భారతీయ రాచరిక ప్రభువుల నుండి సమకూడింది. గ్వాలియర్ మహరాజా మొత్తం రోజువారీ పెట్టుబడి (వర్కింగ్ కాపిటల్)ను సమకూర్చాడు. దళారీ పెట్టుబడిదారులకు, రాచరిక వర్గానికి మధ్య ఎంత సన్నిహితంగా సంబంధాలున్నాయో సూచించడానికి ఇదొక ఉదాహరణ.

ఇనుప ఖనిజాన్ని అన్వేషించడానికి (ఆఖరుగా పి.యస్.బోస్ వారికి సహాయపడ్డాడు) యంత్రాలకోసం, నిర్మాణానికి టాటాలు అమెరికన్ల వైపు చూసారు. ఫ్యాక్టరీ అమెరికన్ ఇంజనీరింగ్ సంస్థయైన జూలియన్ కెన్నడీ, సాలిన్ అండ్ కో వారిచే నిర్మించబడింది. వెల్స్ అనే అమెరికన్ మొదటి జనరల్ మేనేజర్ అయ్యాడు. ఫ్యాక్టరీలో వివిధ విభాగాలు అమెరికన్లచేత, యూరోపియన్లచేత నిర్వహించబడ్డాయి.

నిజంగా టాటాలు తమ కృతజ్ఞతను బాగా తెలిపారు. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో రావాల్సిన అమిత లాభాలను సైతం త్యాగంచేసి టిస్కో బ్రిటిష్ వారిని సేవించింది. 1915 నవంబరులో టిస్కో ప్రతినిధులు భారత్ యొక్క సెక్రటరీ ఆఫ్ స్టేట్‌ను కలిసి ''సూయజ్ కాలువకు తూర్పున వున్న బ్రిటిష్ సామ్రాజ్యానికి శాశ్వతంగా రిజర్వు ఆయుధాగారాన్ని సమకూర్చేందుకు'' తమ విస్తరణ పథకాన్ని వివరించారు.

జంషెడ్‌జీ టాటా, బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో తనకున్న సంబంధాలరీత్యా పెరిగిన ప్రముఖ వ్యాపారస్తుడు, పారిశ్రామికవేత్త మాత్రమే కాక పెద్దభూస్వామి, వడ్డీ వ్యాపారస్తుడు కూడా. అతను ఇళ్ల స్థలాలు, ఇళ్లపై అమితమైన ధనం మదుపుపెట్టి, పెద్దయెత్తున వడ్డీవ్యాపారం కూడా చేసేవాడు. అహ్మదాబాద్‌కు చెందిన అడ్వాన్స్ మిల్లు యజమానులు తనఖాపెట్టిన ఫ్యాక్టరీని తిరిగి విడిపించుకోలేకపోగా, వారు అప్పుపడిన మొత్తానికిగాను ఆ ఫ్యాక్టరీని స్వాధీనపర్చుకున్నాడు.

టాటా యౌవనంలో చైనా వెళ్లి అక్కడ ప్రత్తి, హాంకాంగ్‌లో 1859లో నల్లమందు వ్యాపారం చేసే సంస్థను నెలకొల్పాడు. దాని ఒక బ్రాంచిని షాంఘైలో ప్రారంభించాడు.

ఆఖరుగా దాదాభాయినౌరోజీ, రొమేష్‌దత్ లాంటివారు, హోమ్‌ఛార్జెస్, రూపంలోనూ, ప్రైవేటు చెల్లింపుల రూపంలోనూ, బ్రిటిష్‌వారు భారతదేశం నుండి సంపదను కొనిపోవడాన్ని విమర్శించి, సామ్రాజ్యవాద దోపిడీవ్యవస్థలో కొంత భాగాన్ని మాత్రమే బట్టబయలు చేసారుగాని మొత్తంకాదు. వారు, పురాతన వ్యవసాయ పద్ధతులను కొనసాగించి, భారతదేశ పరిశ్రమాభివృద్ధిని గొంతు నులిమి ప్రజలను ఆకలి, అనారోగ్యం, అజ్ఞానం, అధ్వాన్నపు పరిస్థితిలోనికి నెట్టిన మొత్తం సామ్రాజ్యవాద వ్యవస్థను ఎన్నడూ విమర్శించలేదు. బ్రిటిష్ పాలన తొలగాలని డిమాండు చేయక, దానినొక వరంగా భావిస్తూ, వలస పాలనా యంత్రాంగంలోని కొన్ని మార్పులుచేసి కొనసాగించాలని కోరారు. వారు కోరింది వలస పాలనాచట్రంలో దళారీలకు, భూస్వాములకు, ఉన్నత ప్రభుత్వాధికార్లుకు మరిన్ని అధికారాలు, మరిన్ని సౌఖ్యాలు మాత్రమే. వారి ఉపన్యాసాలూ, తీర్మానాలూ బ్రిటిష్ సింహాసనానికి విధేయతతో నిండి వుండేవి. సర్ ఫిరోజ్‌షామెహతా, గోఖలే, డి.ఇ.వాఛా లాంటివారు ఈ శతాబ్ది ప్రారంభంలో స్వదేశీ ఉద్యమ సందర్భంగా ఇవ్వబడిన లాంక్‌షైర్ వస్త్రాల బహిష్కరణకు కూడా వ్యతిరేకులు. ఏ.పి.కన్నారంగ రాసినట్లుగా, ఏరూపంలో బ్రిటిష్ వస్తువులను బహిష్కరించినా అది అతి తీవ్రమైన బ్రిటిష్ వ్యతిరేకతగా భావించారు. సాధారణ ఊహలకు వ్యతిరేకంగా మిల్లు యజమానులు కూడా దానికి మద్దతు నివ్వలేదు.

మార్వాడీయైన సేఠ్ ఇంద్రభాన్ 1820 ప్రాంతంలో అమ్రావతికి వచ్చి అక్కడ ఒక కిరాణా దుకాణాన్ని ప్రారంభించాడు. క్రమంగా నాగపూర్‌కు తన కార్యకలాపాలను విస్తరించాడు. అతని తమ్ముడైన బన్సీలాల్ కిరాణా వ్యాపారం నిమిత్తం కాంప్టీ వచ్చి, అక్కడ వడ్డీ వ్యాపారం కూడా చేస్తుండేవాడు. 1857 మహత్తర విప్లవానికి ముందు బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ సైన్యానికి తిండిగింజలు మొదలైనవి సరఫరా చేసేవాడు. తిరుగుబాటు కాలంలో బ్రిటిష్ వారికి ''అన్నిరకాలైన'' సహాయం చేసాడు. అప్పుడు వ్యాపారానికి బాధ్యుడుగా వున్న బన్సీలాల్ కుమారుడు సేఠ్ అభీర్‌చంద్‌కు అతని సేవలకు గుర్తింపుగా రాయ్‌బహద్దూర్ బిరుదు ఇవ్వబడింది. లాహోర్‌లో వుంటూ కాబూల్ యుద్ధంలో ప్రభుత్వానికి సహాయపడిన బన్సీలాల్ మరొక కుమారుడైన రాన్‌రతన్‌దాస్‌కు కూడా రాయ్‌బహద్దూర్ బిరుదు ఇవ్వబడింది. అతను కమిస్సారియట్‌కు సరుకులు సరఫరాచేస్తూ, లాహోర్‌లో బ్యాంకింగ్ వ్యాపారం కూడా చేసేవాడు. అతను బెంగుళూరులో మరొక శాఖను ప్రారంభించాడు. అభీర్‌చంద్ వ్యాపారాన్ని అమితంగా విస్తరించాడు. సర్ బిస్వేశ్వర్‌దాస్‌దాగా, సేఠ్ నర్సింగ్‌దాగాల తండ్రి అయిన కస్తూర్‌చంద్‌దాగా అతను పెంపుడు కుమారుడు.

ఆనాటి సెంట్రల్ ప్రావిన్స్‌లోని ఏడు ముఖ్య వాణిజ్య కేంద్రాల్లో బ్యాంకింగ్ వ్యాపారం చేయడమేకాక, బొంబాయి, మద్రాస్, కలకత్తా, రంగూన్ మరియు 15 ఇతర భారతీయ నగరాల్లో వారికి శాఖలుండేవి. పంజాబ్ సెంట్రల్ ప్రావిన్స్ రాష్ట్ర ప్రభుత్వాలకు కోశాధికారులుగా కూడా పనిచేశారు. (అమియకుమార్ బాగ్చీ ప్రకారం ఈ సంస్థ 1870లో అమృత్‌సర్ బొంబాయిల్లోని బ్యాంక్ ఆఫ్ బెంగాల్‌కు కోశాధికారులుగా పనిచేసారు).

షరాబులుగా లేదా స్వదేశీ బ్యాంకర్లుగా వారు ప్రజల నుండి డిపాజిట్లు స్వీకరించి, వర్తకులతో, కమీషన్ ఏజెంట్లతో, ఇతర స్వదేశీ బ్యాంకర్లతో, భూస్వాములతో, గ్రామీణ వడ్డీవ్యాపారులతో లావాదేవీలు

కొనసాగించేవారు. అదే సమయంలో ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతోనూ, ఇతర జాయింట్ స్టాక్ బ్యాంకులతో కూడా లావాదేవీలు జరిపేవారు. తమ అదనపు డబుగిను ఆ బ్యాంకుల్లో డిపాజిట్‌చేస్తూ, అవసరం వచ్చినప్పుడు అప్పులు తీసుకొంటుండేవారు. తమ హుండీల డిస్కౌంట్ కోసం కూడా ఆ బ్యాంకులకు వెళ్తుండేవారు. స్వదేశీ బ్యాంకర్లుగా ఒకవైపు బ్రిటిష్‌వారి అదుపులోని బ్యాంకులకు మరొకవైపున భారతీయ వ్యాపారులు, వడ్డీ వ్యాపారులకు మధ్యవర్తులుగా పనిచేసేవారు. 1929-30 సెంట్రల్ ప్రావిన్సెస్ బ్యాంకింగ్ ఎంక్వైరీ కమిటీ ''వారు మొదట సైన్యానికి సరుకుల సరఫరాదారులుగానూ, తరువాత స్వదేశీ బ్యాంకర్లుగానూ తమ సంపదను ఆర్జించారు'' అని అభిప్రాయపడింది.

అంతేగాకుండా, కమీషన్ ఏజెంట్లుగానూ, ప్రత్తి దళారీలుగానూ (బ్రోకర్లు) వ్యవహరించేవారు. బ్రోకర్లు ప్రత్తి రైతులకు, చిన్న వ్యాపారస్తులకు అడ్వాన్సులిచ్చి, వారి నుండి ప్రత్తి కొనుగోలు చేసేవారు.

వారు పంజాబులో నాలుగు పెద్ద గ్రామాలు, సెంట్రల్ ప్రావిన్సెస్‌లో ఎనభైనాలుగు గ్రామాలు కలిగిన పెద్ద భూస్వాములు కూడా.

విదేశీ పెట్టుబడితో సన్నిహిత సంబంధాలుగల స్వదేశీ బ్యాంకర్లుగా, ప్రభుత్వ కోశాధికారులుగా, వర్తకులుగా, భూస్వాములుగా, పారిశ్రామికవేత్తలుగా, గనుల యజమానులుగా వివిధ పాత్రలను పోషిస్తూ, బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు విశ్వాసపాత్రులుగా సేవచేస్తూ, చింకిగుడ్డల నుండి కోట్లకు పడగలెత్తిన భారతీయ బడా సంస్థ చరిత్ర ఇలాంటిది. నిజానికి ఇలాంటి బడా సంస్థలు బ్రిటిష్ పాలన ఫలితంగా పుట్టి, వారిచేతనే పోషించబడ్డాయి. క్రిస్టిన్‌డాబిన్ అన్నట్టుగా, ''ఒండొరులకు లాభకరమైన ఒప్పందాలుగా భావించి, సంతోషించిన'' బ్రిటిష్‌వారికి ఇవి ఎనలేని రాజకీయ, ఆర్థికపరమైన సేవ చేసాయి.

కొన్ని రంగాలలో భారతీయ బ్రిటిష్ పెట్టుబడి కలయిక జరిగింది. బొంబాయిలో బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ వెస్టర్న్ ఇండియా (దీనిపేరు ఓరియంటల్ బ్యాంకింగ్ కార్పొరేషన్ అని మార్చబడి, ప్రధాన కార్యాలయం 1845లో లండన్‌కు బదిలీ చేయబడింది. మరియు కమర్షియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1840-45 మధ్య సంయుక్త భారతీయ బ్రిటిష్ సంస్థలుగా ప్రారంభించబడ్డాయి. సర్ జంషెడ్‌జీ జీజీబాయ్, కేవాసీజీ నానాబాయ్ దేవర్, ప్రేమ్‌చంద్ రాయ్‌చంద్ లాంటి బడా బూర్జువాలు ఆ బ్యాంకుల ప్రమోటర్లుగానూ, డైరెక్టర్లుగానూ వున్నప్పటికీ ప్రధానశక్తి మాత్రం బ్రిటిష్‌వారే.

దేశం యొక్క విస్తీర్ణంతో పోల్చిచూస్తే, ఫ్యాక్టరీ పరిశ్రమ అభివృద్ధి అతి స్వల్పం. 1914లో ఫ్యాక్టరీ చట్టం క్రిందకు వచ్చే కార్మికుల సంఖ్య 9,51,000 మాత్రమే. కొంతకాలం మాత్రమే పనివుండే ఫ్యాక్టరీలను కలుపుకుంటే 10,23,000 అంటే భారతదేశంలో మొత్తం శ్రామికుల సంఖ్య ఒక శాతంలో 8/10 భాగం కంటే తక్కువ.

భారత బూర్జువాజీ చాలాకాలంనుండి సామ్రాజ్యవాద పెట్టుబడికి ఏజెంటుగా వ్యవహరిస్తూ, సామ్రాజ్యవాద ప్రయోజనాలతో కలిసిపోయిన ప్రయోజనాలు గల సెక్షన్, భారతదేశ ఆర్థికవ్యవస్థ స్వతంత్ర అభివృద్ధికి పాటుపడే సెక్షన్ అనే రెండు సెక్షన్లున్నాయి. వలస లేదా అర్థవలస దేశాల్లో తప్పనిసరిగా బూర్జువాజీ, స్వతంత్ర అభివృద్ధికై పాటుపడే జాతీయ బూర్జువా వర్గంగానూ, సామ్రాజ్యవాద విదేశీ పెట్టుబడిదారుల ప్రయోజనాలను నెరవేర్చడానికి వారిచే ఎంపిక చేసుకోబడ్డ దళారీ బూర్జువా వర్గంగానూ, రెండుగా చీలి వుంటుంది. వలస, అర్థవలస దేశాల్లో సామ్రాజ్యవాద బూర్జువాజీకి, సామ్రాజ్యవాద దేశానికి ఎగుమతి చేయడానికి వెనుకతట్టు ప్రాంతం నుండి (హింటర్‌లాండ్) వస్తువులను కొనుగోలు చేసేందు కోసం, దిగుమతి చేసుకున్న సరుకులను స్థానిక మార్కెట్‌లో అమ్మేందుకోసం, పెట్టుబడి సరుకులు (కాపిటల్‌గూడ్స్) సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకునే పైప్‌లైన్‌గా ఉపయోగపడగల స్థానిక మధ్యవర్తుల అవసరం వుంటుంది. దళారీ బూర్జువా వర్గం మధ్యవర్తిగా సామ్రాజ్యవాద దేశాన్ని, స్వదేశంలోని పల్లెలను, పట్టణాలను కలిపే ట్రాన్స్‌మిషన్ బెల్ట్‌గా వ్యవహరించే ముఖ్య కర్తవ్యాన్ని నిర్వహిస్తుంది. దళారీ బూర్జువా ప్రయోజనాలు సామ్రాజ్యవాద ప్రయోజనాలతో గాఢంగా అల్లుకునిపోయి, వారి సాయంలోనే అభివృద్ధి కాగలుతుంది. వారి పాత్రలు పరస్పర సహకారేగానీ పోటీపడేవిమాత్రం కావు.

ఉదా॥ పి.సి.రాయ్ 1892లో స్థాపించిన బెంగాల్ కెమికల్ అండ్ ఫార్మాస్యూటికల్స్ వర్క్స్ లిమిటెడ్, సల్ఫ్యూరిక్ ఆసిడ్ లాంటి భారీ రసాయనిక పదార్థాలు, శుద్ధిచేసిన రసాయనాలు, రకరకాల మందులు, సబుగిలు

మొదలగున సౌందర్య సామాగ్రి, వైద్య పరికరాలు మొదలగునవి ఉత్పత్తిచేసేది. దానికి స్వంత పరిశోధన వుండి, దానిలో వివిధ రకాల ప్రాణరక్షక మందులను ప్రాథమిక దశనుండి విదేశీ సాయం లేకుండానే అభివృద్ధిచేసి, ఉత్పత్తి చేసింది - అవసరమైన యంత్రాలు, పరికరాలు అభివృద్ధి, ఉత్పత్తి చేసేందుకు ప్రత్యేకమైన ఇంజనీరింగ్ శాఖ కూడా దానికి వుండేది. ఉత్పత్తి చేస్తూనే నేర్చుకోవడం, కొత్తదాన్ని కనుగొనడం దాని విధానం - దేశంలో మార్గదర్శకంగా వున్న ఈ సంస్థ పతనం 1960ల నుండి క్రమంగా ప్రారంభమై, ఆఖరున 1977లో ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. 1948 తర్వాత వచ్చిన మేనేజ్‌మెంట్ లోపాలే కాకుండా విదేశీ సంబంధంలేని 'స్వదేశీ సంస్థకు ప్రోత్సాహం ఇవ్వని' ప్రభుత్వ విధానాలు - ఫైజర్ లాంటి బహుళజాతి సంస్థ అనుసరించిన నీతి బాహ్యమయిన పద్ధతులు-

1977 కంటే పూర్వం బెంగాల్ కెమికల్స్ ఒక జాతీయ బూర్జువాసంస్థ. బెంగాల్ ఇమ్యూనిటీ కంపెనీ లిమిటెడ్ (ప్రభుత్వ స్వాధీనానికి ముందు) ఈస్టిండియా ఫార్మాస్యూటికల్ వర్క్స్ CTD, బెంగాల్ లాంప్స్ LTD - ఈ తరహాకు చెందినవి.

## దళారీ బూర్జువాజీ

పంజాబ్ ఆనంద్ ల్యాంప్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ చండీఘడ్‌లో స్థాపిస్తున్న ఫ్యాక్టరీని హాలెండ్ దేశపు ఫిలిప్స్‌వారు, పంజాబ్ స్టేట్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్, పంజాబ్ ఆనంద్ లిమిటెడ్, దాని అనుబంధ సంస్థలు ప్రమోట్ చేసాయి. ఈ సంస్థలకు 25-26-10 శాతం వాటాలున్నాయి. కంపెనీదారు ఫిలిప్స్‌వారితో కుదుర్చుకున్న ఆర్థిక, సాంకేతి, సహకార ఒప్పందం ప్రకారం డచ్ కంపెనీ (హాలెండ్ దేశపు) G-L-S-ల్యాంపులకు, ఫ్లోరోసెంట్ ట్యూబులకు సంబంధించిన డిజైన్, సాంకేతిక పరిజ్ఞానంని సమకూర్చుతుంది. ముఖ్యమైన పరికరాలు ఫిలిప్స్ కంపెనీయే అమ్ముతుంది. ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభించిన తరువాత నుండి కంపెనీ సాంకేతిక వ్యవహారాలన్నిటినీ ఫిలిప్స్ కంపెనీకి సంబంధించిన ఉద్యోగులే చూస్తారు - మార్కెటింగ్‌పై పట్టుకూడ వారిదే. 25శాతం వాటాలు మాత్రమే వున్న బహుళజాతి కంపెనీ తనకంటే ఎన్నోరెట్లు పెద్దదైన భారతీయ పెట్టుబడిని లొంగదీసుకుని, దేశాన్ని రకరకాలుగా దోపిడీ చేస్తున్నదనేది స్పష్టం.

దళారీ బూర్జువాజీ మన దేశానికి పెట్టుబడి సరుకులను దిగుమతి చేసుకునే ఛానల్‌గా ఉపయోగపడుతూ, విదేశీ పెట్టుబడి మన దేశ మార్కెట్టులోకి ప్రవేశించి దేశాన్ని దోపిడీ చేసేందుకు అవకాశం కల్పిస్తోంది. వీరిరువురి ప్రయోజనాలు కలగిలిసపోయాయి.

ప్రజలను దోపిడీ చేసే సంయుక్త ప్రయత్నంలో సామ్రాజ్యవాద పెట్టుబడిదారీవర్గం యొక్క, దాని దళారుల యొక్క ప్రయోజనాలు ముడిపడివున్నాయి. కానీ తద్వారా వచ్చే లాభాలను ఎలా పంచుకోవాలన్న దానిలో వైరుధ్యం వుంది. దళారీ తన ప్రయోజనాల కోసం సామ్రాజ్యవాద బూర్జువాజీకి ఊడిగం చేస్తాడు. సహజంగా తనకు అనుకూలమైన షరతులను కోరుకుంటాడు. ఒత్తిళ్లు, రాయితీలు, రాజీలు కొన్ని సందరాగెలలో ఏజెన్సీ నిలిపివేత కూడా వారి వ్యాపార భాగాలే. అయితే అలాంటి వైరుధ్యాలు శత్రువైరుధ్యాలు కాకపోవడం వలన అది సామ్రాజ్యవాద గుత్తపెట్టుబడిపై ఆధారపడటం అనే చట్రంలో పరిష్కారమవుతాయి.

లాంక్‌షైర్ వస్త్రాల వ్యాపారంలో దళారీలుగా వ్యాపారం చేసే మార్వాడీ వ్యాపారుల ప్రతినిధి సంస్థయైన మార్వాడీ చాంబర్ ఆఫ్ కామర్స్ ( ప్రస్తుతం చాంబర్స్ ఆఫ్ కామర్స్) పోగుపడిన స్టాకులను వదిలించుకునేందుకు, దేశభక్తి అనే ద్వంద్వ ఉద్దేశంలో సహాయ నిరాకరణోద్యమం కాలంలో విదేశీ వస్తు బహిష్కరణను ఆర్గనైజు చేసింది.

మళ్లీ 1931 శాసనోల్లంఘనోద్యమం కాలంలోనూ బొంబాయి పీస్ గూడ్స్ మర్చంట్ అసోసియేషన్, కాంగ్రెసు రాజకీయ డిమాండ్లను ఒప్పుకోకపోతే లాంక్‌షైర్ వస్త్రాలను దిగుమతి చేసుకునే యూరోపియన్ సంస్థలతో కాంట్రాక్టు రద్దు చేసుకోవాలనీ, కాంగ్రెసు కార్యకర్తలపై పోలీసుల నిరగింధాన్ని ఖండిస్తూ తీర్మానాలు చేసింది.

సామ్రాజ్యవాద బూర్జువాజీ, దాని దళారీల మధ్యనున్న సంబంధం తెంచలేనిదికాదు. తమ ప్రయోజనాలు నిర్దేశించినపుడు పాత యజమానిని వదిలి కొత్త యజమానిని వెతుక్కుంటారు. అరుదుగానే అయినా కొన్ని సందరాగెలలో దళారీలకు వారు సేవచేసే సామ్రాజ్యవాద బూర్జువాజీ మధ్యనున్న వైరుధ్యం

శత్రు వైరుధ్యంగా మారితే, సామ్రాజ్యవాదంపై ఆధారపడడం నుండి బైటపడలేక ఒక పోషకుని స్థానంలో మరో సామ్రాజ్యవాద బూర్జువాపై ఆధారపడతారు. సామ్రాజ్యవాద బూర్జువాజీకీ, దళారీ బూర్జువాజీకి గల సంబంధాల్లో వలస లేదా అర్థవలస దేశాల ప్రజలను దోపిడీ చేయాలనే ఉద్దేశంతో కుమ్మక్కు కావడమే ప్రధానాంశం.

బిర్లా, దాల్మియా లాంటి స్థానిక వాణిజ్య పెట్టుబడిదారులు పారిశ్రామిక రంగంలోనికి ప్రవేశించినా, తమ ప్రధాన లక్షణమైన వాణిజ్య పెట్టుబడి లక్షణాన్ని, ద్రవ్య లావాదేవీల్ని, స్పెక్యులేషన్‌ను వదులుకోలేదు.

తనకు కావలసిన (వినిమయ) వినియోగ వస్తువులను తామే తయారు చేసుకున్నప్పటికీ; గ్రామాలు బయటి ప్రపంచం నుండి వేరైపోయిన క్లోజ్డ్ యూనిట్స్‌గా లేవు. ఆక్టోపస్‌లాగా; పరిమితులు లేకుండా ఆర్థిక జీవితంపైనా, పట్టుగల్గిన వాణిజ్య వడ్డీ పెట్టుబడులు ఇష్టానిష్టాలపై ఆధారపడి గ్రామాలు సంక్షోభాలతో తలకిందులయ్యేవి. చిల్లర వ్యాపారం జరిగే సంతలే కాకుండా ధాన్యం టోకు వ్యాపారం జరిగే 'మండీలు' అంతకంటే పెద్ద ప్రాంతీయ మండీలతో ముడిపడి వుండేవి. ఉపఖండంలోని సుదూర ప్రాంతాలు, పట్టణాల మధ్య ఉదా॥ బెంగాల్‌కు మరియు ఉత్తర భారతదేశం, కోరమాండల్ తీరం, గుజరాతీల దేశీయ వ్యాపారం భూ, జల మార్గ వాణిజ్యాల అభివృద్ధి అయింది. కాశింబజార్ (బెంగాల్ రాష్ట్రంలోని ఒక పట్టణం)లో గుజరాతి, ఆర్మేనియన్, డచ్, ఇంగ్లీషు వర్తకులకు శాశ్వత సెటిల్‌మెంట్లు వుండేవి. వారు స్థానిక ఏజెంట్ల ద్వారా పెద్దయెత్తున సిల్కు కొనుగోలుచేసి, ఇతర ప్రాంతాలకు ఇతర దేశాలకు ఎగుమతి చేసేవారు. నిజమైన ఉత్పత్తిదారులు ప్రపంచంలో అతి నికృష్ట జీవితం గడుపుతూ వుండే, సూరత్‌లోని వీర్జీవోహ్రా, మార్వాడి దేశం నుండి బెంగాల్‌కు వలసవెళ్లిన ఫతేచంద్ (ఇతనికి 1722లో మొగల్ చక్రవర్తి జగత్‌సెత్ అనే వంశపారంపర్య బిరుదులు ప్రసాదించాడు) లాంటి వర్తకులు, బ్యాంకర్లు కుబేరుడితో సమానంగా సంపదలతో తులతూగుతూ వాణిజ్యం బ్యాంకింగ్ చేసేవారు. సూరత్‌కు చెందిన అబ్దుల్ గఫూర్ 300 టన్నుల, 800టన్నుల సరుకును రవాణా చేయగల్గిన 20 ఓడలను కలిగి ఈస్ట్ ఇండియా కంపెనీతోసమానంగా వాణిజ్యం చేసేవాడు. లెక్కలేనంత ధనం కలిగి, ఈస్ట్‌ఇండియా కంపెనీతో సమానంగా వ్యాపారం చేసే వ్యాపారస్తులు బెంగాల్‌లోనూ, గుజరాత్‌లోనూ వుండేవారు.

ఆగ్రా బనియాలు రాజభవనం లాంటి నివాసాలు కల్గివుండేవారు.

పెద్ద వ్యాపారస్తులకు ఏజెంట్లుగా వ్యవహరించే చిన్న వ్యాపారులు, కోతలకు ముందు రైతులకు అప్పులిచ్చి, సీజన్‌లో మార్కెట్ ధరలకంటే అతితక్కువకు ధాన్యం కొనేవారు. పారిశ్రామిక ఉత్పత్తిదారుల వలెనే రైతాంగాన్ని పీల్చిపిప్పిచేసిన వాణిజ్య పెట్టుబడి దోపిడీ విధానాల్లో ఇది ఒకటి.

రైతాంగం చేసిన అదనపు ఉత్పత్తిలో ఒక భాగాన్ని వడ్డీ పెట్టుబడి స్వంతం చేసుకుంది.

వడ్డీ రేటు అతి ఘోరంగా వుండేది. శిస్తు చెల్లించని రైతు భూమి వడ్డీ వ్యాపారికి బదిలీకాకున్నా, రైతునుండి పిండగల్గినంత వడ్డీ వ్యాపారి రాబట్టేవాడు. శిస్తు వసూళ్లు నగదురూపంలో వుండడం వలన గ్రామాలు మనీ ఎకానమీ పరిధిలోకి వచ్చి, దాదాపు ప్రతి గ్రామంలోనూ డబుగి చెల్లించే, మారకపు పత్రాలు (లెటర్స్ ఆఫ్ ఎక్స్‌ఛేంజ్) జారీచేసే షరాబులు వుండేవారు. జగత్‌సెత్ లాంటి బడావ్యాపారులు స్వదేశీ, విదేశీ వ్యాపారానికి ఫ్రెంచ్, ఇంగ్లీషు, డచ్, ఈస్టిండియా కంపెనీలకు కూడా అప్పులిచ్చేవారు. అమిత ధనవంతులైన ఈ కుటుంబంవారు జారీచేసే హుండీలు మారకపు పత్రాలు (బిల్స్ ఆఫ్ ఎక్స్‌ఛేంజ్) అన్నిచోట్ల గౌరవింపబడ్తూ వుండేవి. ఢిల్లీ చక్రవర్తికి చెల్లించాల్సిన కోటి రూపాయల కప్పం ఫతేచంద్ జగత్‌సేత్ చేత ఒకే హుండీ ద్వారా చెల్లించబడేది. కోట్ల రూపాయల హుండీలకు తక్షణమే జగత్‌సేత్ వద్ద నగదు దొరికేదని సతీష్‌చంద్ర రాస్తున్నారు. 17వ శతాబ్దిలో రవాణా చేయబడ్తున్న సరుకులకు ఇన్స్యూరెన్సు రక్షణ కూడా వుండేది. షరాబులు ఇన్స్యూరెన్సు హామీదారులుగా వుండేవారు.

తరచుగా ఒకే వ్యక్తి వడ్డీ వ్యాపారం, వాణిజ్యం, బ్యాంకింగ్ చేసేవారు. చిన్న వడ్డీవ్యాపారి, సరుకుల వ్యాపారి (మర్చంట్) ఇద్దరూ, విశాల ప్రాంతంలో లావాదేవీలు కొనసాగించే బ్యాంకర్‌తోనూ, వాణిజ్యవేత్తతోనూ దగ్గర సంబంధాలు కల్గివుండేవారు. పాలకులకు, వాణిజ్యవేత్తలు బ్యాంకర్లకు మధ్యన వైరుధ్యాలున్నప్పటికీ ప్రయోజనాలు వారిని కట్టివుంచేవి. వాణిజ్యవేత్తలు రాజులు చేసే యుద్ధాలకు అప్పులిస్తూ సైన్యానికి కావలసిన వస్తువులను సరఫరా చేసే సప్లయిదారులుగా వ్యవహరించేవారు. వీరు

హుండీలను జారీచేయడమే కాకుండా, ఆ కాలంలో చలామణిలో వున్న వివిధ కరెన్సీల మార్పిడిదారులుగానూ వ్యవహరిస్తూ అమిత ధనాన్ని ఆర్జించారు. జగత్‌సేఠ్ లాంటి బడా బ్యాంకర్లు పెద్దమొత్తాల్లో బెంగాల్ నవాబుకు, జమీందార్లకు అప్పులిస్తూ, ప్రభుత్వ కోశాగారం బాధ్యత కూడా చూస్తుండేవారు. ఈ బ్యాంకర్లు అప్పులు చెల్లించలేని జమీందార్ల జమాలను స్వాధీనపర్చుకునేవారు. ఈ రకంగా వీరు పట్టాదారులుగా వుంటూ, అతిపెద్ద భూస్వాములుగా తయారయ్యారు.

పాలకవర్గాల్లోని కొందరు వాణిజ్యం కూడా చేసేవారు. జహంగిర్ చక్రవర్తి నూర్జహాన్ మహారాణి, ఖుర్రం రాకుమారుడు (తరువాత షాజహాన్ చక్రవర్తి) గోల్కొండ, బీజాపూర్ విజయనగర పాలకులు మీర్ జుమ్లాషెయిస్తాఖాన్ లాంటి ఉన్నతాధికారులు కూడా బట్టలు, ఉప్పు, పెట్లుప్పు, వజ్రాలు తదితర సరుకులతో స్వదేశంలో, విదేశాల్లోనూ వ్యాపారం చేసేవారు. శక్తివంతులైన రాజోద్యోగియైన మీర్‌జుమ్లా చాలా ఓడలు కలిగిన పెద్ద వ్యాపారులలో ఒకడు. కొన్ని సందరాగిల్లో ఈ ఫ్యూడల్ ప్రభువులు, కొన్ని సరుకుల వ్యాపారంపై తమ గుత్తాధిపత్యాన్ని స్థాపించడానికి తమ రాచరిక అధికారాన్ని వినియోగించుకున్నారు. ఈ గుత్త అధికారం కారణంగా సరుకులను మార్కెట్టు కంటే తక్కువ ధరకు కొంటూ, వాటి ధరలకంటే ఎక్కువకు అమ్మడం జరిగేది.

''భూమి నుండి వచ్చే ఆదాయమే వారి (మొగల్ రాజోద్యోగులకు)కి ప్రధానమైనది. కాగా వాణిజ్యం నుండి వచ్చిన ఆదాయం లేదా వాణిజ్యం నుండి పిండినది (ఎక్స్‌టార్షన్) రెండవ ఆదాయమార్గం.

చాలామందికి పెద్ద మార్వాడి, గుజరాతీ వాణిజ్యవేత్తలు, బ్యాంకర్లు గుజరాతీ రాజస్థాన్ సంస్థానాల్లో ముఖ్యమైన ఉద్యోగాలను కూడా చేసేవారు. ఈ ప్రాంతాల్లో వారికి గణనీయంగా పలుకుబడి వుండేది. అంతేగాక భూస్వామ్య వర్గాలు స్థానిక వాణిజ్య ప్రముఖులను వివిధ ఉద్యోగాలకు నియమించేవారు. 17వ శతాబ్దిలో జహంగీర్ చక్రవర్తి, మొగల్ సామ్రాజ్యానికి అందించిన సేవలకుగాను గుజరాత్‌కు చెందిన ధనిక శాంతిదాస్‌కు అహ్మదాబాద్ పట్టణపు ''నగరసేఠ్'' అనే బిరుదు ప్రధానం చేశాడు. అప్పటినుండి అతడు వాణిజ్య మండలి (మర్చంట్ కమ్యూనిటీ)కి ముఖ్యుడిగా పరిగణించబడుతూ, వారి ప్రయోజనాలను, సమస్యలను పాలకులకు నివేదిస్తుండేవాడు. బ్యాంకర్లు, వర్తకశ్రేణులు (మర్చంట్ గిల్డ్) మరియు నగరసేఠ్, గవర్నర్ ఇతర రాజోద్యోగులలాగా పాలకులుగానూ అత్యంత ప్రాముఖ్యత గల్గిన వ్యక్తులుగానూ పరిగణించబడేవారు. అనికెన్నిత్ గిలియన్ రాస్తున్నారు. మనం ఇంతకు ముందు చూసినట్లుగా భూస్వామ్య ప్రభువుల ప్రయోజనాలతో ముడిపడివుండి, ముర్షిదాబాద్ టంకశాల మింట్‌ను అజమాయిషీ చేసిన ఫతేచంద్‌కు 18వ శతాబ్దిలో మొగల్ చక్రవర్తి జగత్‌సేఠ్ అనే బిరుదును ప్రదానం చేశాడు. డబ్ల్యు, బోల్స్ జగత్‌సేఠ్‌లు రాజ్యంలో నవాబుకు సమానమైన పలుకుబడి సంపాదించారు అని అభిప్రాయపడ్డాడు.

భారతదేశంలో కూడా ఫ్యూడల్ భూస్వామ్యవర్గంతో పెద్ద వర్తకులు, బ్యాంకర్లు కలిసిపోయి వుండేవారు. ఏంగెల్స్ మాటల్లో చెప్పాలంటే ఫ్యూడల్ వర్గాలు పెట్టుబడిదారులు (బ్యాంకర్లు, పెద్దవర్తకులు) ''రక్తంలో రక్తం మాంసంలో మాంసంగా'' కలిసిపోయి వుండేవారు. ఫ్యూడల్ వర్గం వర్తకుల్లోని ఉన్నతశ్రేణుల మధ్య కొంత ఘర్షణ వున్నప్పటికీ పరస్పర సహకార సంబంధమే ప్రధానమైనది.

వర్తకుల్లోని ఉన్నతశ్రేణి, యూరోపియన్ వర్తకులు మన దేశానికి వచ్చిన తరువాత వారికి దళారీలుగా తయారయ్యారు. యూరోపియన్‌లను మన దేశపు ఆర్థికరంగాలలోకి కాకుండా రాజకీయ రంగంలోనికి కూడా చొచ్చుకుని రావడానికి వీరు సహాయపడ్డారు.

మన దేశంలోని వర్తక, బ్యాంకింగ్ పెట్టుబడులు ఉత్పత్తిరంగానికి బయట వుండడం వలన, వీటి పెరుగుదల ఫ్యూడల్ వర్గానికి ప్రమాదకరంగా తయారుకాలేదు. పాత తరహా ఉత్పత్తి విధానాన్ని కూల్చడానికి ప్రయత్నించకుండా అది దానికే జలగలాగా అంటిపెట్టుకుని ఉత్పత్తిదారుల రక్తాన్ని తాగుతూ బ్రతికింది. మార్క్స్ అన్నట్టు పెట్టుబడిదారీ పూర్వ వ్యవస్థలలో వర్తకపెట్టుబడి ఒకవైపున పాత తరహా ఉత్పత్తి విధానాన్ని నాశనం చేస్తూనే, మరొకప్రక్క దాన్ని యధాతథంగా వుంచడానికి ప్రయత్నించింది. ''వర్తక పెట్టుబడి యొక్క స్వతంత్ర అభివృద్ధి పెట్టుబడిదారీ విధానం యొక్క అభివృద్ధికి విలోమ సంబంధం కలిగి వుంటుంది'' అన్న మార్క్స్ సూత్రీకరణ భారతదేశ పరిస్థితుల్లో సరియైనదని బుజువైంది.

## చిన్నతరహా సరుకుల ఉత్పత్తి

మొగల్ సామ్రాజ్యంలోనూ, దక్షిణ భారతంలోనూ చేతివృత్తులవారు గ్రామీణ వ్యవస్థకు లోబడివుంటూ, తమ తప్పనిసరి బాధ్యతలను (ఆబ్లిగేషన్స్) నిర్వర్తిస్తూనే, మార్కెట్ కోసం సరుకుల ఉత్పత్తి చేసేవారు. కాలక్రమాన గ్రామీణ చేతిపనివారి విభజన జరిగి, నేతవారి, కమ్మరి గ్రామాలేర్పడి వివాల మార్కెట్ కోసం ఉత్పత్తి చేయడం ప్రారంభమైంది.

పట్టణాల్లో నగరాల్లో, గ్రామీణ పరిశ్రమ కేంద్రాల్లోనూ పారిశ్రామిక ఉత్పత్తిదారులు చిన్నతరహా సరుకుల ఉత్పత్తిని కొనసాగించి ప్రభువర్గం, ఇతర పట్టణ ప్రజలు, సైన్యం గ్రామీణ కులీన వర్గం అవసరాలను తీరుస్తూ, ఎగుమతి కూడా చేసేవారు. చేనేత వస్త్రాలు, సిల్కు, ఉన్ని, లోహ వస్తువుల పరిశ్రమ కొన్ని ప్రాంతాల్లో బాగా అభివృద్ధి చెందింది. చేతిపనివారి కుటుంబ శ్రమ ప్రాధాన్యం వహించేది. ప్రక్కనే వేతన శ్రమ కూడా ఉపయోగింపబడేది.

## అడ్వాన్సుల విధానం

ఈకాలంలో అడ్వాన్సుల విధానం ప్రాచుర్యంలో వుండేది. ఈ కొనుగోలు వర్తకుడు చేతిపనివారికి డబుగ్గానీ, ముడిసరుకుగానీ అడ్వాన్సుగా ఇచ్చేవారు. పూర్తిగా తయారైన వస్తువులు వర్తకునికి చెందేవి. వడ్డీ పెట్టుబడి స్వభావం వర్తకపెట్టుబడి స్వభావం రెండూ కలిపి వర్తకునికి చేతిపనివారికి వుండాల్సిన సంబంధాన్ని వర్తకునిపై చేతిపనివారు వ్యక్తిగతంగా ఆధారపడాల్సిన పరిస్థితికి, కట్టుబానిస సంబంధానికి కుదించివేశాయి. వర్తకపెట్టుబడి అదుపులేక స్వతంత్రంగా తమ ఉత్పత్తికి స్వంతదారులుగా, అమ్ముకునే హక్కు గల్గిన చేతిపనివారి సంఖ్య, ఆధీనులైన వారి సంఖ్యకంటే చాలా తక్కువ. తమ స్వంత పనిముట్లతో, తమ ఇళ్లలో, తమ కుటుంబశ్రమపై ఆధారపడి పనిచేస్తూ వుండిన, వారు పూర్తిగా వర్తక పెట్టుబడికి ఆధీనులై వుండేవారు. తమ ఇళ్లలో పనిచేస్తూ తమ శ్రమశక్తిని వర్తకులకు అమ్ముకుంటూ, వేతన శ్రామికులుగా వర్తకుల కోసం వారు పనిచేస్తూండేవారు. అలాంటి గృహ పరిశ్రమ మన దేశంలో వివిధ భాగాల్లో అమల్లో వుండేది.

## పెట్టుబడిదారీ ఉత్పత్తి

నౌకా నిర్మాణం, వజ్రపుగనులు, ఇనుము, ఉక్కు, సిల్కుదారం, సిల్కు గుడ్డలపై అద్దకం, తివాచీలల నేత, జౌళి వస్త్రాలు, శాలువాల నేత, పంచదార, రంగుల పరిశ్రమల్లో కూడా పెట్టుబడిదారీ ఉత్పత్తి జరిగేది. పెట్టుబడిదారీ విధానం శ్రమవిభజన ప్రాతిపదికగా గల సహకార పద్ధతిలో సాగటం లక్షణంగా కలిగివున్నా చేతి పరిశ్రమ దాని పునాదిగా కొనసాగుతుంది. శ్రమవిభజన అమలులో వుండే పెద్ద కార్ఖానాల్లో చాలామంది కూలీకి పనిచేసే శ్రామికులుగా పనిచేసేవారు. కాని వీటిలో కొన్ని పరిశ్రమలు సీజనల్ స్వభావం కల్గినవి.

కోరమాండల్ తీరంలోనూ, బెంగాల్, ఒరిస్సా, కొచ్చిన్, గుజరాత్‌లలోనూ ప్రభుత్వ యాజమాన్యంలోగానీ, ప్రైవేటు యాజమాన్యంలోగానీ నడిచే నౌకా నిర్మాణ కేంద్రాలుండేవి. వర్తకులు ఆర్డరుచేసిన వివిధ రకాల నౌకలను నిర్మించే పనిలో పెద్దయెత్తున కార్మికులు నిమగ్నం అయివుండేవారు. ఒక్కొక్క నౌకను నిర్మించేందుకు 50-100మంది కార్మికులు ఒక యజమాని కాంట్రాక్టరు కింద పనిచేసేవారు.

చాలా ప్రదేశాల్లో, ప్రత్యేకించి మైసూరు, బీహార్‌లలో ఇనుమును తయారుచేసే పరిశ్రమలుండేవి. బ్రిటిష్‌వారు దేశాన్ని జయించిన వెంటనే 19వ శతాబ్దిలో మైసూరులో ప్రయాణించిన ఫ్రాన్సిస్ బుచానన్ ''మైసూరులో ఇనుము పరిశ్రమ ఒక యజమాని కింద కూలీలు చేతిపనివారు, పనిచేయడానికి ప్రారంభం'' అని అన్నాడు. కొన్ని కార్ఖానాల్లో ఉక్కు ఉత్పత్తి అయ్యేది. చాలావాటిలో 50 మంది వరకు కూలీలు పనిచేసేవారు. వ్యవసాయ పరికరాలు, ఆయుధాలు, లంగర్లు, మేకులు, గుర్రపునాడాలు మొదలైన వాటికి ముడిసరుకైన ఇనుముకు గిరాకీ వుండి వుంటుంది. ఇనుమును కూడా ఎగుమతి చేసేవారు.

కూలీలను పెట్టుకోవడం స్వేచ్ఛగా, ఆర్థికేతర బలప్రయోగం పెద్దగా లేకుండానే జరిగేది. జీతం వస్తురూపంలోనో, లేదా ధనరూపంలోగానీ, లేదా రెండు రకాలుగానూ వుండేది. ఈ పరిశ్రమలకు

వర్తకులుగానీ, అతి ప్రావీణ్యులైన చేతిపనివారుగానీ యజమానులుగా వుండేవారు. కొన్ని సందరాగెల్లో కూలీలకు వారి జీతాలను అప్పులుగా ఇచ్చి, అప్పు తీర్చేవరకు వేరే పనికి వెళ్లనిచ్చేవారు కాదు.

ఇనుము తయారీ సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించి బ్రిటన్‌లోని నిపుణుల అభిప్రాయంలో భారతదేశపు ఇనుము చాలా శ్రేష్టమైనదిగా ఒక ప్రసిద్ధ ఇనుప పారిశ్రామికవేత్త అన్నాడు.

వజ్రాల గనులు గోల్కొండలో కూలీలకు ప్రధానమైన ఆకర్షణగా వుండేది. గోల్కొండ నవాబుకు కూడా కొన్ని గనులుండేవి. ధనిక వర్తకులు కూడా రాజువద్ద గనులను అద్దెకు తీసుకుని పనిచేసేందుకు కూలీలను నియమించేవారు. కొన్ని జిల్లాలలో 30 నుండి 40వేల వరకు కూలీలు పనిచేసేవారు. వజ్రపు గనుల్లో కూలీల నియామకం స్వేచ్ఛగానే జరిగేది. 16, 17 శతాబ్దాల్లో గుజరాత్‌లో కూడా కురువింద రత్నాలు, ఎగేట్ (క్వార్ట్జ్ నుంచి చేసే ఉంగరపు రాయి) ఇతర ఖరీదైన రాళ్లను తవ్వితీసేందుకు కూలీలను నియమించేవారు.

బెంగాల్‌ను, కోరమండల్ తీరంలోనూ, ఉప్పు పరిశ్రమలోనూ, బెంగాల్‌లో సిల్కుదారం తీయడంలో, బెంగాల్, గుజరాత్‌లలో సిల్కు వస్త్రాలు వేసే కార్ఖానాల్లోనూ కొన్ని ప్రాంతాల్లో నూలు వస్త్రాలు నేసే కార్ఖానాల్లోనూ, తివాచీనేత పరిశ్రమలోనూ వేతనాలపై కూలీలు పనిచేసేవారు. కాశ్మీరులో శాలువాల తయారీ పరిశ్రమలో అనేకమంది కూలీలు పనిచేసేవారు. (ఉస్తాద్) ''యజమానుల లేదా ఉత్పత్తిదారుల ఆస్తి అయిన పెద్ద కార్ఖానాలు మూడు నుండి 300 వరకు మగ్గాలతో కిక్కిరిసిపోయిన పొడవైన కిందిగదుల్లో వుండేవి''. భారతదేశం వివిధ ప్రదేశాల్లో ముఖ్యంగా, బెంగాల్, మైసూర్, మహారాష్ట్రలలో పంచదార పరిశ్రమలో చెరకు సేద్యానికి, పంచదార తయారీకి కూలీల నియామకం వుండేది. అలాంటి పరిశ్రమలే బెంగాల్, బీహార్, జాద్, మైసూర్‌లలో రంగుల తయారీలో వుండేది.

17, 18 శతాబ్దాల్లో యూరోపియన్ ఈస్టిండియా కంపెనీలు ముఖ్యంగా బ్రిటిష్, డచ్ కంపెనీలు అనేక కార్ఖానాలు స్థాపించి వాటిలో వేతన కూలీలను నియమించేవారు.

కాశింబజార్‌లోని డచ్‌వారి సిల్కు ఫ్యాక్టరీలో 700, 800 మంది కూలీలు పనిచేసేవారు. పెట్టుబడిదారీ (మానుఫాక్చర్) రాజులు ప్రభువర్గంవారి యాజమాన్యంలో సన్నని మస్లిన్ వస్త్రాలు, జరీ వస్త్రాలు రకరకాలైన విలాసవస్తువులు, కళాత్మకంగా వుండే వస్తువులు తయారుచేసే కార్ఖానాలతో ముడిపెట్టకూడదు. టంకశాలలు, ఆయుధాలు తయారుచేసే వర్క్‌షాపుల్లాంటి ప్రభుత్వ వర్క్ షాపులలో శ్రమ విభజన వుండేది. కార్ఖానాల నుండి వచ్చే ఉత్పత్తులు సరుకుల చలామణికి బయట, యజమానుల ఉపయోగార్థంగానీ, బహుమతుల కోసంగానీ ఉద్దేశించబడేవి. రెండవది, అలాంటి కార్ఖానాల్లో కూలీల శ్రమ తప్పని సరియైనదే కాని స్వేచ్ఛాశ్రమ కాదు. పనివారికి వారి పరికరాలపై హక్కు వుండేది. సాధారణంగా బలప్రయోగం ద్వారా ఫ్యూడల్ ప్రభువులకు తోచినంత ఇస్తే పుచ్చుకుని, వారి పర్యవేక్షణలో పనివారు పనిచేసేవారు.

అనేక పరిశ్రమల్లో ప్రత్యేకించి అధిక సంఖ్యలో కార్మికులు అవసరమైన చోటా, శ్రమ విభజన అవసరమైన చోటా పెట్టుబడిదారీ ఫ్యాక్టరీలు తలెయెత్తినా స్థానిక పెట్టుబడిదారీ పరిశ్రమ అడ్వాన్సుల విధానం ద్వారా వాణిజ్య పెట్టుబడి ఆధీనంలోకిపోయి, ప్రధానమైన పారిశ్రామిక నిర్మాణరూపంగా వుండిపోయింది. అడ్వాన్సుల విధానం నుండి పెట్టుబడిదారీ (మానుఫాక్చర్)లకు అభివృద్ధి అక్కడక్కడ జరిగింది. పనివారి శ్రమనేగాక వారి కుటుంబ సభ్యుల శ్రమను కూడా దోపిడీ చేయడానికి వాణిజ్య పెట్టుబడికి, అడ్వాన్సుల పద్ధతితోకూడిన పెట్టుబడిదారీ స్థానిక పరిశ్రమకన్నా మంచి మార్గం కన్పించి వుండదు.

''కార్ఖానా తరహా ఉత్పత్తి (మానుఫాక్చర్) పెట్టుబడిదారీ నిర్మాణ రూపాల అభివృద్ధిలో ముఖ్యమైనది''. అనీ చేతి పరిశ్రమలు, చిన్న సరుకుల ఉత్పత్తి విధానం, భారీ తరహా ఉత్పత్తి విధానం (ఫ్యాక్టరీ)ల మధ్యవున్న లింక్ అని లెనిన్ భావించాడు. రష్యన్ పెట్టుబడిదారీ అభివృద్ధిని మొదటినుండి చూపుతూ చిన్నసరుకుల ఉత్పత్తి, పెట్టుబడిదారీ కార్ఖానా ఉత్పత్తి, ఫ్యాక్టరీ అనే మూడు దశలున్నాయని సూచించాడు.

భారతదేశంలో ఫ్యాక్టరీ పరిశ్రమ అభివృద్ధి జరగలేదు. కార్ఖానా ఉత్పత్తి నుండి భారీతరహా యాంత్రిక పరిశ్రమకు మధ్యన ప్రత్యక్ష సంబంధంలేదు. ఈ దశనుండి ఆ దశకు అభివృద్ధి జరగలేదు. ఇక్కడ వలస వ్యవస్థ స్థాపన తర్వాత అక్కడక్కడ అభివృద్ధి అయిన స్వదేశీ పెట్టుబడిదారీ విధానం దాని సాంకేతిక నైపుణ్యంతోసహా నాశనం చేయబడింది. చాలాకాలం గడిచిన తర్వాత వేరే దేశంలో అభివృద్ధి అయిన ఫ్యాక్టరీ

పరిశ్రమ, దాని ఉత్పత్తులు సాంకేతిక పరిజ్ఞానంతోసహా ఇక్కడ కృత్రిమంగా నాటబడ్డాయి.

మొత్తంమీద వ్యవసాయంలోనూ, పరిశ్రమల్లోనూ, సరుకుల ఉత్పత్తులవైపు ఖచ్చితమైన అభివృద్ధి జరిగింది. గ్రామీణ భారతదేశంలో సహజ ఉత్పత్తి విధానమే ప్రధానంగా వున్నా, వ్యవసాయ ఉత్పత్తిలో గణనీయమైన భాగం మార్కెట్టు కోసం ఉద్దేశించబడింది. అత్యంత బీజరూపంలోనైనా వేతన శ్రమవిధానంలో (వేజ్ లేబర్) కూడి సరుకుల ఉత్పత్తి చేసే పెట్టుబడిదారీ వ్యవసాయం కూడా తలయెత్తింది. అయితే వినియోగించబడిన వేతనశ్రమ అతి తక్కువ పరిమాణంలో వుండేది. నేటికీ కొనసాగుతున్నట్లుగా వేతనం వస్తురూపంలో వుండేది. రైతాంగంలో వర్గీకరణ గణనీయంగా జరిగింది. పరిశ్రమరంగం ఈకాలంలో చెప్పుకోదగిన స్థాయిలో అభివృద్ధి సాధించింది.

సహజ ఆర్థికవ్యవస్థకు దగ్గరగా వుండే గ్రామీణ గృహ పరిశ్రమ, చిన్నతరహా సరుకుల ఉత్పత్తిలతోబాటు విస్తృతంగా అమలులో వుంటూండగానే పెట్టుబడిదారీ భారీతరహా ఉత్పత్తి చెదురుమదురుగా తలయెత్తింది. బూర్జువాశక్తులు, బీజరూపంలోనే అయిన పాత కుళ్లిపోతున్న ఫ్యూడల్ వ్యవస్థ గర్భంలో నుంచి ఉద్భవించాయి. పరిస్థితులు పెద్దగా అనుకూలించకపోయినా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆవిష్కరించడం, పాతదాన్ని పరిస్థితులకు అనుగుణంగా మార్చుకోవడం కూడా జరిగింది. ఎందుకంటే శ్రమ, నైపుణ్యంగల శ్రమ కూడా కారుచవకగా, కావలసినంత లభ్యమయ్యేది. రెండవది, అసలైన ఉత్పత్తిదారులు పేదరికంతోనూ, అజ్ఞానంతో నలిగిపోతూ కొత్త సాంకేతిక అభివృద్ధిని సాధించలేకపోయేవారు. మూడవది, పుష్కలంగా డబుగివున్న వర్తకులు, ఉత్పత్తిక్రమం గురించి పెద్దగా పట్టించుకోకుండా, పనివారికి అప్పులివ్వడమే ప్రయోజనకరంగా భావించబడేది. అప్పులద్వారా కట్టుబాటులో వుంచుకున్నారేతప్ప తమ పెట్టుబడితో సాంకేతిక అభివృద్ధిని ప్రోత్సహించే, ఉత్పత్తిక్రమాన్ని విప్లవీకరించే సాహసకృత్యాలకు దిగలేదు.

వలసపూర్వం భారతవ్యవస్థను స్తబ్ధంగా, అభివృద్ధి లేనిదిగానూ, ఆకాలాన్ని అంధయుగంగానూ చిత్రీకరించడం వాస్తవంతో విభేదిస్తుంది. ఆ కాలంలో నౌకానిర్మాణంలోనూ, ఆయుధాల తయారీలలోనూ కొంత సాంకేతిక అభివృద్ధి జరిగింది. ''ఆనాటి'' భారీ పరిశ్రమల్లో ఒకటి అయిన ఫిరంగులు, చేతితుపాకీల తయారీ సాంకేతికంగా అభివృద్ధి చెందింది. భారతీయ సాంకేతిక పరిజ్ఞానం ఏమాత్రం అభివృద్ధిలేక స్తబ్ధంగా వుండిపోయిందన్న అభిప్రాయం సరికాదు.

''ప్లాస్టిక్ సర్జరీ (కృత్రిమ అంగాల తయారీ) నుదుటిపైన వుండే చర్మంతో అంటుకునే ముక్కులు తయారు చేయగల్గిన యుద్ధరంగంలో పనిచేసే మంగళ్లతో ప్రారంభమైంది.'' ''కుమ్మరులు విరిగిన ఎముకలను సరిచేసి నేటి ప్లాస్టర్‌కు నాటి ప్రతిరూపమైన మట్టికట్టు కట్టేవారు.''

భారతదేశం, లేదా బెంగాల్ లాంటి కొన్ని ప్రదేశాలు వలసపాలన నాటికీ, భూస్వామ్య యుగపు చివరి దశలోకి ప్రవేశించాయి. నిర్ద్వంద్వంగా భూస్వామ్యం క్షీణ దశలోకి దిగజారి ప్రతి రంగాన్ని సంక్షోభం చుట్టుముడుతుంది.

ఐదవది, భూస్వామ్య విధానం కూలిపోతున్న సూచనలు కనబడ్తూంటే, వాణిజ్య పెట్టుబడిదారీ శక్తులు పెరిగి, సైద్ధాంతిక తిరుగుబాట్లు జరుగుతూవుంటే జాతుల నిర్మాణం, జాతీయ భాషల సంస్కృతుల అభివృద్ధి ఊపునందుకున్నాయి. 15 నుండి 17వ శతాబ్దం వరకు బెంగాలీ, ఒరియా, తెలుగు, తమిళ, మరాఠీ, గుజరాతీ జాతుల అభివృద్ధి జరిగింది.

వలస పూర్వ భారత సమాజంలో పాత ఉత్పత్తి విధానాన్ని దెబగితీసిన ప్రధాన అంశాలు ఏమంటే, స్పష్టంగా భూమి ప్రైవేటు ఆస్తిగా మారడం, తక్కువ స్థాయిలోనైనా, వ్యవసాయంలో వేతన కూలీల నియామకం, ఆర్థికవ్యవస్థలో డబుగి పాత్ర పెరగడం, (గ్రామంలోపల సహజ ఆర్థిక వ్యవస్థ అమలులోవున్నా) మానుఫ్యాక్టరీలు (కార్ఖానాలు) తలయెత్తి సామాన్య సరుకుల ఉత్పత్తి విధానం విస్తృతంకావడం, చెదురుమదురుగానైనా ప్రత్యక్ష ఉత్పత్తిదారులు పారిశ్రామిక పెట్టుబడిదారులుగా రూపుదాల్చడం, స్వదేశీ వ్యాపారం, విదేశీ వాణిజ్యాల విస్తరణ, వాణిజ్య పరపతి, ఇన్సూరెన్సులు వ్యవస్థ మొదలైనవి, మొగల్ సామ్రాజ్యపు ఆఖరి రోజులలో భూమి నుండి వచ్చే కౌలు లేదా ఆదాయం కోసం తీవ్రతరమైన పోరాటం, చేతిపనివారి, రైతుల తిరుగుబాట్లు, ప్రతిఘటనలాంటి రాజకీయ, సామాజిక, సైద్ధాంతిక ఉద్యమాలు, భక్తి

ఉద్యమం, సిక్కుమతం, వివిధ జాతీయ భాషల వికాసం, ఉపఖండంలో జాతుల ఆవిర్భావం భూస్వామ్య విధానాన్ని బలహీనపర్చాయి. 17, 18 శతాబ్దాల్లో జరిగిన నిరంతరాయ యుద్ధాలు భూస్వామ్య విధానాన్ని బలహీనపర్చాయి. అంతిమ పతనానికి, ఇంగ్లండులో లాగా, కొంతకాలం పట్టవచ్చు. ఎరిక్ హాబ్స్‌బాయ్ అన్నట్టు భూస్వామ్య విధానం నుండి పెట్టుబడిదారీ విధానానికి మార్పు దీర్ఘకాలం జరిగే మార్పు. అది ఏవిధంగానూ ఒకే మూసలో పోసినట్లుగా జరిగేదికాదు. ఇంగ్లాండులో ఆర్థిక నిర్మాణంలో మార్పులు 14వ శతాబ్దిలో ప్రారంభమై, బూర్జువా విప్లవం 17వ శతాబ్ది మధ్యలో జరిగింది.

ఇలా అంటే ఆశ్చర్యకరంగా కొంతమంది బ్రిటిష్ అడుగుపెట్టేనాటికి భారతదేశం పారిశ్రామిక విప్లవం ముంగిట్లో వున్నదా అన్న విషయాన్ని తీవ్రంగా చర్చించి '' సమయానికి పారిశ్రామిక విప్లవం రావడానికి కావలసిన వనరులు మన దేశంలో లేవు. అనే నిర్ణయానికి వచ్చారు. అసలు సమస్య పారిశ్రామిక విప్లవం కానేకాదు. పాత వ్యవస్థ గర్భంలోని అభివృద్ధి అయిన ఉత్పత్తిశక్తులకు అడ్డంకిగా తయారైన ఉత్పత్తి సంబంధాలను బద్దలుకొట్టే సామాజిక విప్లవం రావడం అవసరం. ఇంగ్లాండులో 17వ శతాబ్ది మధ్యలో జరిగిన బూర్జువా విప్లవం ఉత్పత్తిశక్తుల సంకెళ్లను తెంచివేసి, పారిశ్రామిక విప్లవానికి మార్గాన్ని సుగమం చేసింది. పారిశ్రామిక విప్లవం 18, 19 శతాబ్దాల్లో వచ్చిన ఉత్పత్తిశక్తుల పెరుగుదలలో ఒక గొప్ప ముందడుగు. మావో అన్నట్లు ''ఉత్పత్తి సంబంధాల్లో విప్లవం అనేది ఉత్పత్తిశక్తుల అభివృద్ధి కొంతమేరకు జరిగిన దరిమిలా వస్తుంది. కాని ఉత్పత్తిశక్తుల అభివృద్ధిలో ప్రధాన అభివృద్ధి ఎప్పుడూ ఉత్పత్తి సంబంధాల్లోని మార్పుల తర్వాత వస్తుంది.''

రైల్వేలు ''భారతదేశంలో ఆధునిక పరిశ్రమ నాంది''గా ఎలాల మారాయి? ''రైల్వేల ఆర్థిక విధానాలు భారతదేశంలో దేశీయ ఆర్థికాభివృద్ధి పెంపుచేయడం కంటే ఎక్కువగా కుంటుపర్చాయి. రైల్వేల అభివృద్ధికి దారితీసిన ఆర్థిక పరిస్థితులనే రైల్వేలు దెబగితీసాయి.'' అని మైకేల్ కిడ్రాన్ సరిగానే అన్నాడు. బ్రిటిష్ పెట్టుబడిచేత నిర్మించబడి, బ్రిటిష్ వలస పాలకులకు లాభాలను గ్యారంటీ చేసిన రైల్వేలు ''భారతదేశానికి సరుకు తయారీదారుగా బ్రిటన్ మారడానికి తోడ్పడిందితప్ప భారతదేశం ఒక తయారీదారుగా మారడానికి తోడ్పడలేదు.'' మార్క్స్ ఊహించినట్లు రైలుపట్టాలు ఇంజన్లు ప్రయాణికుల పెట్టెలు భారతదేశంలో తయారుచేయబడక, బ్రిటన్ నుండి దిగుమతి చేసుకోబడ్డాయి. ఎల్.హెచ్.జెంక్స్ అభిప్రాయంలో రైల్వేలు ''భారతదేశంలో నిర్మాణ సామాగ్రిని ఉత్పత్తిచేసే బలమైన పరిశ్రమ (కు ప్రాణం పోయలేదు) సృష్టించలేదు. భారతదేశంలోని రైల్వేలు బయటనుండి దిగుమతి చేసుకోబడ్డవి. శ్రమను పొదుపుచేస్తూ వృత్తులను ధ్వంసంచేశాయి. ఆ రకంగా వృత్తులు పోగొట్టుకున్నవారిని అమెరికా, గ్రేట్‌బ్రిటన్, జర్మనీలలో పారిశ్రామిక విప్లవం వచ్చినపుడు జరిగినట్టుగా బొగ్గు తవ్వడానికి, యంత్ర నిర్మాణానికి అవసరమైన శ్రమశక్తిలో భర్తీచేయడం జరగలేదు. పూర్తిగా ఇంగ్లీషు సిబగిందిచే నిర్మించబడి, నిర్వహించబడే రైల్వేలు, ఇంగ్లీషు ప్రమాణాల ప్రకారం జీతాలు అవీ చెల్లించడం వలన ఆ రకంగా భారతీయులకు వచ్చే లాభం కూడా తగ్గిపోయింది.'' రైల్వేలు పశ్చిమ యూరప్‌లో, అమెరికాలోలాగా పారిశ్రామిక విప్లవానికి ఉత్ప్రేరకం (కెటలిస్టు)గా మన దేశంలో ఉపకరించక, పూర్తిగా వలసగా మారడానికి ఉత్ప్రేరకం''గా పనిచేసాయని హాబీచ్ స్వయంగా తానే మరొక సందర్భంలో అన్నాడు''. రైల్వేలు రోడ్లు, పవర్‌స్టేషన్లు పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానానికి దారితీయవు. పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానమే రైల్వేల నిర్మాణం, రోడ్లు వేయడానికి, పవర్‌స్టేషన్లు స్థాపనకు దారితీస్తుంది అన్న పాలబారన్ మాటలు సరియైనవనిపిస్తుంది.

1913-14లో భారతదేశంలో మొత్తం శ్రామిక జనాభాలో ఫ్యాక్టరీ కార్మికుల సంఖ్య ఏడాదిలో కొంతకాలం మాత్రమే పనిచేసే ఫ్యాక్టరీ కార్మికులను కలుపుకుని 8శాతం కంటే తక్కువగా వుండేది. దీన్నిబట్టి భారతదేశంలో పారిశ్రామికాభివృద్ధి ఎంత జరిగిందనేది స్పష్టమౌతుంది.

మార్క్స్ తర్వాతి రచనలు అతను ఈక్రింది విషయాలను నమ్మడం సూచిస్తున్నాయి.

మొదటిది, పాలన విప్లవాత్మక పాత్రను నిర్వహించు వలస దేశాల ప్రజలను వెనుకకు నెట్టి, అనారోగ్యకరమైన ఆర్థికవ్యవస్థను నిర్మించి, దాని సామ్రాజ్యవాద రథచక్రాలకు కట్టివేస్తూ వచ్చింది. అది చేసే విధ్వంసం పునఃనిర్మాణానికి ఏమాత్రం తోడ్పడదు.

రెండవది, పునర్నిర్మాణానికి తప్పని సరియైన పాత వ్యవస్థ విధ్వంసనం. సామాజిక వ్యవస్థ చట్రాన్ని కొన్ని మార్పులతో యధాతధంగా వుంచే విదేశీ పెట్టుబడి యొక్క పాలనలాంటి బాహ్యశక్తుల ప్రమేయం

లేకుండానే అంతర్గత శక్తుల సహాయంతో జరుపవచ్చు. అలాంటి విధ్వంసనం లేదా సామాజిక విప్లవం పూర్తిగా వలస దేశపు ప్రజలపైనే ఆధారపడుతుంది.

మూడవది, అలాంటి విధ్వంసనం చేయడానికి, అది లేకుండా పునర్నిర్మాణం సాధ్యపడని వలస దేశపు ప్రజలు విదేశీ అదుపు నుండి స్వాతంత్ర్యం పొందాలి. వలస లేదా అర్థవలస దేశపు ప్రజల నిజమైన పురోభివృద్ధికి స్వాతంత్ర్యం చాలా ముఖ్యమైనది. వలస సంకెళ్లను తెంచుకొనకుండా ఏ వలస దేశమూ కూడా పునర్నిర్మాణాన్ని చేయలేదు.

## 19వ శతాబ్దంలో సంస్కరణోద్యమాలు

సమాజాన్ని సంస్కరించటానికి చేపట్టిన కృషిలో భాగంగా దాదాపు అందరూ, అన్ని ఉద్యమాలు విద్యకు అధిక ప్రాధాన్యత నిచ్చాయి. సతీసహగమన నిషేధం, విధవా పునర్వివాహం, మహిళలకు ఆస్తిహక్కులు మొదలగు సంస్కరణలకోసం కృషి జరిగింది - అయితే సంస్కరణవాదుల్లో వున్న బలహీనతత ఏమంటే సాంఘిక, మతపరమైన అంశాల్లో తీసుకురావలసిన సంస్కరణల కోసం వలసవాద ప్రభుత్వంపైనే ఆధారపడ్డారు. ఇంగ్లీషు విద్యతో, పాశ్చాత్య భావాల ప్రభావంలో అభివృద్ధి చెందుతున్నట్టి ఉన్నత మధ్యతరగతి సంస్కరణోద్యమ నాయకత్వానికి బ్రిటిష్ ప్రభుత్వం తన వలస పాలనకు నష్టంరాని విధంగా తోడ్పాడు నందించింది - ఆనాటి భారత సమాజంలో వున్నటువంటి కులవ్యవస్థ, బాల్యవివాహాలు, శిశుహత్యలు, సతీ సహగమన దురాచారం, పరదా పద్ధతి, నిరక్షరాస్యత, మూఢనమ్మకాలు సమాజ పురోగమనానికి అడ్డంకిగా నిలిచాయి.

**బెంగాల్‌లో :** రాజరామమోహన్‌రాయ్ ఇంగ్లీషు విద్యను ప్రవేశపెట్టడానికీ, సతీ సహగమనాన్ని నిషేధించటానికీ రాయ్ విస్తృత ప్రచారం చేశాడు. 1828లో రాయ్ బ్రహ్మ సమాజాన్ని ప్రారంభించి బాల్యవివాహాలను నిరసించడం, పునర్వివాహాలు జరిపించడం, బహు భార్యత్వాన్ని వ్యతిరేకించడం మొదలగు సంస్కరణలు చేపట్టాడు. భారత సమాజానికి ఎక్కువ హాని జరిపేది హిందూమతంలోని విగ్రహారాధన అని భావించి ...రాధన నిరాడంబరంగా వుండాలని భావించేవాడు. పర్షియన్ భాషను అభ్యసించిన రాయ్ మత సంస్కరణలపట్ల అభిలాషను పెంచుకోవటానికి ఉపయోగపడింది. పత్రికా స్వేచ్ఛను సమర్థించడం, శాశ్వత భూమిశిస్తు విధానం రైతులకు నష్టమని భావించి రాజకీయ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశాడు. ఆధునిక పెట్టుమడిదారీ విధానాన్ని, పరిశ్రమలను ప్రవేశపెట్టడం వలన ప్రజలు కష్టాల తొలగుతాయని భావించాడు. కులవ్యవస్థను విగ్రహారాధనను వ్యతిరేకించడం, ఉన్నత పదవుల్లో భారతీయులకు స్థానం కల్పించాలని డిమాండ్ చేయడం, చట్టం ముందు భారతీయులకూ, యూరోపియన్‌లకూ సమానత్వం కల్పించాలని రాయ్ డిమాండ్ చేశాడు. 1829 డిసెంబర్ 4న బెంటింక్ సతీ సహగమనాన్ని నిషేధిస్తూ ఒక చట్టాన్ని రూపొందించడం జరిగింది. రాయ్ చేసిన కృషికి అప్పటికే బూర్జువా వర్గంగా అభివృద్ధి చెందిన ద్వారకానాథ్ వంటి వారి సహాయ సహకారాలు కూడా వున్నాయి.

రాయ్ అనంతరం 1840 దశకంలో దేవేంద్రనాథ్ టాగూర్ బ్రహ్మసమాజాన్ని ముందుకు తీసుకుపోయాడు. 1826 నుండి 1831 వరకు యం.వి.డెరోజియో లాంటి వారు ఈ ఉద్యమంలో భాగస్వాములయ్యారు. బ్రిటిష్ కాలనీల్లోని భారతీయ కార్మికులకు సరైన సౌకర్యాలు కల్పించాలనీ, జమీందారుల నుంచి రైతులకు రక్షణ కల్పించాలనీ, ఉన్నత సేవారంగాల్లో పారిశ్రామికీకరణ ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశాడు.

మహిళలకు విద్యాబోధనతోపాటు విధవలకు వారసత్వ హక్కులూ, ఇతర హక్కులూ కల్పించాలనీ ఈశ్వరచంద్ర విద్యాసాగర్ కృషి చేశాడు. విధవా పునర్వివాహాలకూ హిందూశాస్త్రాలు అనుమతిస్తున్నాయని అతను ప్రచారం చేశాడు. 1856లో రెజిస్లేటివ్ కౌన్సిల్ హిందూ విధవా పునర్వివాహ చట్టాన్ని రూపొందించడంలో కృషి చేశాడు. ఇతర సంస్కర్తల్లా మత సంస్కరణలవైపు మొగ్గు చూపకుండా సామాజికపరమైన విషయాలపైనే తన ప్రచారాన్ని కేంద్రీకరించాడు.

1857లో కేశవచంద్రసేన్ బ్రహ్మసమాజంలో చేరడంతో ఈ సమాజ్ సంస్కరణ కార్యకలాపాలు ఊపందుకున్నాయి. అతను కులాంతర వివాహాలను ప్రోత్సహించాడు. ఈ విషయంలో దేవేంద్రనాథ్‌టాగూర్‌తో అతనికి ఏర్పడ్డ భేదాభిప్రాయాలు చివరకు బ్రహ్మసమాజంలో చీలికకు

దారితీశాయి. కేశవచంద్రసేన్ వర్గాన్ని 'భారతీయ బ్రహ్మసమాజమని', దేవేంద్రనాథ్ వర్గాన్ని 'ఆది బ్రహ్మసమాజమని' వ్యవహరించారు. కేశవచంద్రసేన్ కృషివలన 1872లో బ్రిటిష్‌వారు స్వదేశీ వివాహచట్టాన్ని రూపొందించారు. దాని ప్రకారం తాము హిందువులు, ముస్లింలు, క్రైస్తవులలో ఏ వర్గానికి చెందమనే చెప్పుకునే వారి మధ్య వివాహాలను ఈ చట్టం చట్టబద్ధం చేసింది

కేశవచంద్రసేన్ సమకాలికుడైన బకించంద్రచటర్జీ, 'మత పునరుద్ధరణకు కృషి చేశాడు. క్రైస్తవ మిషనరీలకు వ్యతిరేకంగా మత పునరుద్ధరణ కూడా జాతీయవాదంలో భాగమనే విశ్వసించాడు. అతను కులవ్యవస్థను ముఖ్యంగా కులీన బ్రాహ్మణుల ఆధిపత్యాన్ని తీవ్రంగా విమర్శించేవాడు. వందేమాతరం గీతం ఇతడు రచించినదే.

**పశ్చిమ భారతం :** రానడే, తిలక్, గోఖలే కార్యకలాపాలు జాతీయవాదాన్ని పెంపొందించాయి. మొదటిదశ నాయకుడైన రానడే, తిలక్ మధ్య సాంఘిక సంస్కరణల వ్యూహానికి సంబంధించి బేధాభిప్రాయాలు వుండేవి. తిలక్ సంఘ సంస్కరణలను వ్యతిరేకించాడు. సాంఘిక సంస్కరణలకన్నా మత పునరుద్ధరణకు అతను అధిక ప్రాధాన్యత ఇచ్చాడు.

**దక్షిణ భారతదేశం :** కందుకూరి వీరేశలింగం బ్రహ్మసమాజ ఉద్యమ ప్రభావంతో 1905 శతాబ్దంలో ప్రాంతీయ భాషల్లో విద్యావ్యాప్తి జరిగిన పక్షంలోను ప్రజలను సంప్రదాయ భావశృంఖలాల నుండి తప్పించి సమాజాన్ని పునరుద్ధరించగలమని అతను విశ్వసించాడు. భారతీయ సమాజాన్ని మార్చడానికి బ్రిటిష్‌వారి పాలన దోహదం చేయగలదని భావించాడు-

**ఆర్యసమాజం :** దయానంద సరస్వతి వేదాలు తప్పుచేయవని, వేదాల్లో ఎలాంటి పొరపాట్లు లేవని విశ్వసించాడు. 'తిరిగి వేదాలల వద్దకు వెళ్లండి' అనేది అతని నినాదం. కులవ్యవస్థనూ, బాల్యవివాహాలనూ, హిందూ సమాజాన్ని సమూలంగా తినివేస్తున్న ఇతర దురాచారాలను వ్యతిరేకించాడు. విగ్రహారాధననూ, కులవ్యవస్థనూ ఖండించాడు. 1875లో ఏర్పర్చిన ఆర్యసమాజం క్రైస్తవ మతంలోకి, ముస్లిం మతంలోకి మారిపోయిన హిందువులను తిరిగి హిందూ మతంలోనికి తీసుకురావటానికి ఆయన 'శుద్ధి' ఉద్యమాన్ని ప్రారంభించాడు. కర్మకాండలను, మతాధికారులను నిరసించాడు.

**ముస్లిం సంస్కరణ వాదం :** సయ్యద్ అహ్మద్‌ఖాన్ ముస్లింలలో సంస్కరణోద్యమాన్ని ప్రయత్నించాడు. ఇస్లాం మత సంస్కరణలకు వ్యతిరేకికాదని అతను ప్రచారం చే శాడు. బ్రిటిష్‌వారి సహకారంతో ఆధునిక మార్గంలో పయనించాలని భావించాడు. ఇంగ్లీషు విద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాడు. 1875లో ఆలీఘడ్ కళాశాలను స్థాపించాడు. అతను మహిళలకు విద్యావకాశాలు కల్పించడం, పరదా పద్ధతికి స్వస్తిచెప్పడం కోసం కృషి చేశాడు.

19వ శతాబ్దంలో వచ్చిన ఈ సంస్కరణోద్యమాలలో బ్రిటిష్ పాలనపట్ల అనుకూలత, ఫ్యూడల్ వ్యవస్థను వ్యతిరేకించకపోవడం లాంటి అంశాలు వున్నప్పటికీ - హిందూ సమాజంలో పేరుకుపోయినటు వంటి మూఢాచారాలను వ్యతిరేకించాడు - ప్రత్యేకించి మహిళల సమస్యలకూ, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం ఇందులోని ప్రగతిశీలమైన అంశం -

## 19వ శతాబ్దంలోనూ, 20వ శతాబ్దం ప్రారంభంలోనూ కుల ఉద్యమాలు

కులవ్యవస్థ అనాదిగా ఎలాంటి మార్పులకూ, హెచ్చుతగ్గులకూ లోనుకాకుండా కొనసాగుతూ వస్తుందన్న భావన సరియైనదికాదు.

మధ్యతరగతి, క్రిందిస్థాయి కులాలకు చెందిన విద్యావంతులు ఉద్యోగాలలో బ్రాహ్మణుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా జరిపిన పోరాటం కుల ఉద్యమాలకు ప్రాతిపదికగా వుండింది. అలాగే ఆర్య సంస్కృతిని అనుసరించడం ద్వారార సామాజిక వ్యవస్థా క్రమంలో పైకి వెళ్లటానికి ప్రయత్నించడం కూడా కనపడుతుంది. తమిళనాడులో జరిగిన నాడార్ల, పల్లీ ఉద్యమాలు, కేరళలో జరిగిన ఎఝువా, నాయర్ ఉద్యమాలు పేర్కొనవచ్చు. ఈ ఉద్యమాలు కొన్ని కులవ్యవస్థనే ప్రశ్నించాయి. అందులో తమిళనాడులోని రామస్వామి నాయకర్ ప్రారంభించిన ఆత్మగౌరవ ఉద్యమం, మహారాష్ట్ర గ్రామీణ ప్రాంతంలో తలెత్తిన సర్వశోధక్ ఉద్యమాలు ఈ కోవకు చెందినవే.

కుల సమాఖ్యలు, కుల ఉద్యమాలు ఉత్తర భారతదేశానికి కొత్త కాకపోయినప్పటికీ, అవి దక్షిణ భారతదేశంలోనూ, మహారాష్ట్రలోనూ కూడా సామాజిక, రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఈ ప్రాంతాల్లో ఉద్యోగాల్లోనూ, సాధారణ సాంస్కృతిక జీవనంలోనూ బ్రాహ్మణాధిక్యత స్పష్టంగా వుండటం వలన 19వ శతాబ్దం చివరికల్లా అనేక బ్రాహ్మణ వ్యతిరేక ఉద్యమాలకు ఇది దారితీసింది.

1870 సంవత్సరంలో జ్యోతిబాపూలే రచించిన 'సలాంగిరి' పుస్తకం మొదటగా బ్రాహ్మణాధిక్యతపై ధ్వజమెత్తింది. కింది కులాల వారిని బ్రాహ్మణుల నుండి, వేదాలనుండి, శూద్రుల నుండి కాపాడాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పుతూ 1873లో సత్యశోధక్ సమాజాన్ని స్థాపించారు. ఈ ఉద్యమం పట్టణాల్లోని మధ్య, కిందిస్థాయి కులాలకు చెందిన విద్యావంతులు సాంఘికంగా ఉన్నతస్థాయికి చేరుకోవాలనే ప్రయత్నం చేయడం, గ్రామీణ ప్రాంతాల్లోని కులవ్యవస్థలోని దురాచారాలను నిర్మూలించడం కోసం సాగింది - ఆంగ్ల భాషకన్నా మరాఠి భాషనే ప్రజలకు నేర్పడం, ప్రచారం చేయడం, స్త్రీవిద్యను ప్రోత్సహించడం ఇందులో భాగంగా సాగింది.

1894లో గోపాల్‌బాబా వాలెంగేకర్ నాయకత్వంలో మహర్లకు సైన్యంలోనూ, వివిధ సేవారంగాల్లోనూ మరిన్ని ఉద్యోగాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశాడు. ఈ మహర్లు సాధారణంగా గ్రామాల్లో కావలివారుగానూ, వార్తహరులుగానూ, పాకీపనివారుగానూ వుండేవారు.

1920 దశకంలో అంబేద్కర్ నాయకత్వంలో - మంచినీటి చెరువులను ఉపయోగించుకునే హక్కు కోసం, దేవాలయాల్లో ప్రవేశించే హక్కు, గ్రామాధికార్ల వద్ద మహర్‌ల వెట్టిచాకిరీని నిషేధించాలనే ప్రధాన డిమాండ్లతో మహర్ల ఉద్యమం సాగింది -

**దక్షిణ భారతదేశంలో :** వెనకబడిన కులాలకు, అస్పృశ్యత కులాలకు చెందిన కల్లుగీత పనివారు, వ్యవసాయ కులాలు వాస్తవానికి 'షానాన్స్'కన్నా ఉన్నతమైన 'నాడర్' క్రింద రాయించుకున్నారు -

దక్షిణ తమిళనాడులోని రామనాథ జిల్లాలోని పట్టణాల్లో ఈ ఆ... చెందిన వ్యాపారస్తులు 19వ శతాబ్దంకల్లా ఒక వర్గంగా ఏర్పడి విద్యావ్యాప్తి కోసం, సాంఘిక సంక్షేమ కార్యకలాపాల కోసం తమంత తాముగా నిధులు సేకరించి నాడార్ల ఆచారాలనూ, విధానాలను ఆచరిస్తూ 1910లో 'నాడార్ మహాజన్ సంఘం' అనే సంస్థను ఏర్పాటు చేశారు. అయితే షానాన్స్‌లోని చదువుకున్న వ్యాపారవర్గం ఇలా నాడార్‌లుగా పరిణామం చెందినప్పటికీ, గ్రామాల్లోని మిగిలిన పేదవారు షానాన్స్ క్రిందే వుండిపోయారు.

ఉత్తర తమిళనాడులో పల్లీలు కూడా 1871 నుండి తాము క్షత్రియ కులానికి చెందినవారమని చెప్పుకుంటూ తమను తాము 'వన్నియ కులక్షత్రియ' అని పిలుచుకున్నారు. తరువాత వారు విధవా పునర్వివాహాలపై నిషేధం మొదలయిన బ్రాహ్మణ సంప్రదాయాలను కూడా అనుకరించాడు.

**జస్టిస్ ఉద్యమం :** సి.ఎన్.ముదలియార్, టి.ఎం.నాయర్, త్యాగరాజశెట్టి 1915-1916 సం॥లో జస్టిస్ ఉద్యమాన్ని ప్రారంభించారు. ముదలియార్లు, చెట్టియార్లు, వెల్లాలులు, తెలుగురెడ్లు, కమ్మ, బలిజ, నాయడులు, మళయాళీ నాయర్లు వంటి మధ్యరకానికి చెందిన కులాల తరపున ఈ ఉద్యమం సాగింది. ఇందులో సంపన్నులైన భూస్వాములు, వర్తకులు దీనికి నాయకత్వం వహించారు. విద్య, ఉద్యోగాల్లో, రాజకీయాల్లో బ్రాహ్మణాధిపత్యంకు వ్యతిరేకంగా ఈ సంస్థ పనిచేసింది. మద్రాసు ప్రెసిడెన్సీ జనాభాల్లో కేవలం 3.2 శాతం మాత్రమే వున్న బ్రాహ్మణులు 1912లో 55శాతం డిప్యూటీ కలెక్టర్ పదవులూ, 72.6శాతం మున్సిఫ్ పదవులను నిర్వహిస్తూ వుండేవారు. కొన్ని ప్రాంతాలలో ముఖ్యంగా తంజావూరు లాంటి ప్రాంతాలలో వీరు పెద్ద భూస్వాములుగా కూడా వుండేవారు. వీరు పట్టణాల్లో వృత్తిపరమైన కార్యకలాపాల్లో నిమగ్నం కావడంవల్ల పరోక్ష భూస్వాములుగా కొనసాగేవారు. బ్రాహ్మణాధిక్యత వున్న అనీబిసెంట్ 'హోమ్‌రూల్ లీగ్' బ్రాహ్మణాధికత్యను మరింత పెంచుతుందని భావించే వీరు - మరిన్ని ఉద్యోగాలల కోసం, కొత్త శాసనసభల్లో ప్రత్యేక ప్రాతినిధ్యం లభిస్తుందనే కారణంగా బ్రిటిష్ ప్రభుత్వానికి విధేయతను ప్రదర్శించారు.

**ఆత్మగౌరవ ఉద్యమం :** సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్న 'పెరియార్'గా వ్యవహరించే ఇ.వి.రామస్వామి నాయకర్ 1920 దశకంలో కాంగ్రెస్ నుండి విడిపోయి జస్టిస్ ఉద్యమానికి ప్రత్యామ్నాయ ఉద్యమాన్ని ప్రారంభించారు. 1924లో ఆయన 'కుదీఅరసు' అనే తమిళ పత్రికను స్థాపించారు. 1925లో

ఆయన ప్రారంభించిన 'ఆత్మగౌరవ ఉద్యమం' పురోహితులు లేకుండా వివాహాలు జరపడాన్ని ప్రోత్సహించడంతోపాటు బలవంతంగా దేవాలయాల్లో ప్రవేశించడం, మనుస్మృతి ప్రతులను తగులబెట్టడం లాంటి కార్యక్రమాలు తీసుకున్నాడు.

**ఎఝువా (EZHAVAS)ల ఉద్యమం :** కేరళలో అస్పృశ్యులైన ఎఝువాలు నారయణగురు అనే నాను అసన్ నాయకత్వంలో 20వ దశకం ప్రారంభంలో బ్రాహ్మణాధిక్యంపై తిరుగుబాటు ప్రారంభించారు. దేవాలయాల్లో ప్రవేశించడం, తమ ఆచారాలను కొంతమేరకు మార్చుకున్నారు - ఫ్యూడలిజంపు పేదరైతులను కూడగట్టడంలో ఈ ఎఝువాల ఉద్యమం కమ్యూనిస్టు ఉద్యమానికి తోడ్పడింది.

**నాయుర్ ఉద్యమం :** ట్రావన్‌కుర్ రాష్ట్రంలోని మధ్యరకం కులానికి చెందిన నాయర్లు, సాంఘికంగా, రాజకీయంగా నంబూద్రి బ్రాహ్మణులూ, మలయాళేతర బ్రాహ్మణులూ చెలాయిస్తున్న ఆధిపత్యానికి నిరసనగా నిరంతర పోరాటం చేశాడు. ఈ రాష్ట్ర జనభాలో ఒక శాతం కూడా లేని నంబూద్రి బ్రాహ్మణులు ఎలాంటి పన్నులూ చెల్లించనవసరం లేకుండానే పెద్దపెద్ద ఎస్టేట్లలో నివసిస్తుండేవారు. ఇక మలయాళేతర బ్రాహ్మణులు (మరాఠీ, తమిళ రాష్ట్రాలకు చెందినవారు) కేరళ ప్రభుత్వంలో కీలక పదవులూ నిర్వహిస్తుండేవారు.

నాయర్ల తర్వాట్ (సమిష్టి కుటుంబాలు) సంప్రదాయం, మారుతున్న ఆర్థిక పరిస్థితులలో నాయర్ల అభివృద్ధికి ఆటంకంగా పరిణమించింది. ఈ సమిష్టి కుటుంబాల అధ్వర్యంలోని చిన్న చిన్న వ్యవసాయ క్షేత్రాల నుండి వచ్చే ఆదాయం పెరుగుతున్న ధరలకు ఏమాత్రం సరిపోదు. పాశ్చాత్య విద్య, నాయర్లకు సంబంధించిన అనేక ఆచారాల్లో మార్పుకు దారితీసింది. ముఖ్యంగా నాయర్ మహిళలు, నంబూద్రి బ్రాహ్మణుల ఎదుటే గుండెలపై ఎలాంటి అచ్ఛాదనం లేకుండా తిరగాలనీ, వారితో తాత్కాలిక సంబంధాలు కుదర్చుకోవాలనే ఆచారం వుండేది. ఫలితంగా ఇది సాంఘిక సం...., బ్రాహ్మణ వ్యతిరేకతకూ, దేశభక్తికీ దారితీసింది - కేరళలో వెలువడిన మొట్టమొదటి సాంఘిక నవల ఇందులేఖ (1889) నంబూద్రి బ్రాహ్మణుల సాంఘిక ఆధిక్యతపై దాడిచేసింది. అలాగే సి.వి.రామన్‌పిళ్లే చారిత్రక నవల 'మార్తాండవర్మ' (1851) నాయకుడు ఆనందపద్మనాభన్ ద్వారా నాయర్ల సైనిక ప్రభావాన్ని తిరిగి నెలకొల్పటానికి ప్రయత్నించింది. 1891లో రామన్‌పిళ్లే ఏర్పాటు చేసిన మలయాళీ మెమోరియల్ ప్రభుత్వ ఉద్యోగాల్లో బ్రాహ్మణాధిక్యతపై దాడిచేసింది. పద్మనాభపిళ్లే 1914లో నెలకొల్పిన 'నాయర్ సర్వీస్ సొసైటీ' కులపరమైన ఉద్యమాన్ని సాంఘిక సంస్కరణలతో కలిపి కొనసాగించాడు. కె.రామకృష్ణపిళ్లే 1906 నుండి 1910 వరకు 'స్వదేశాభిమాని' అనే పత్రికకు సంపాదకత్వం వహించాడు. ఈ పత్రిక న్యాయస్థానాలను తీవ్రంగా విమర్శించడంతోబాటు, రాజకీయపరమైన హక్కులను డిమాండ్ చేయడంలో బ్రిటిష్ ప్రభుత్వం ఆయనను ట్రావన్‌కోర్ నుంచి బహిష్కరించింది.

మైసూరులో - 1918 ప్రాంతాల్లో మైసూరు రాష్ట్రంలోని జనాభాలో 3.8 శాతం వున్న బ్రాహ్మణులు రాష్ట్రంలోని 65శాతం అధికార పదవులను ఆక్రమించుకున్నారు. దీనితో రాష్ట్రంలో అధిక సంఖ్యలో వున్న లింగాయత్‌లూ, వొక్కలిగాలు, 1905లో లింగాయత్ ఎడ్యుకేషన్ అసోసియేషన్, 1917లో వొక్కలిగ సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. మైసూరు మహారాజ కళాశాలలో అధ్యాపకుడిగా వున్న సి.ఆర్.రెడ్డి రాష్ట్రంలో మొట్టమొదటి రాజకీయ సంస్థను స్థాపించాడు. బ్రాహ్మణ వ్యతిరేక వేదికపై ఏర్పాటు చేసిన ఈ సంస్థకు 'ప్రజామిత్రమండలి' అనే పేరుపెట్టారు. పట్టణాలలో వృత్తిపరమైన వర్గాల నాయకత్వంలో ఈ ఉద్యమం సాగింది.

బెంగాల్‌లో - బెంగాల్‌లో 20వ శతాబ్దంలో మొదటి దశాబ్దం నుంచే కింది కులాల సమాఖ్యలు ప్రాముఖ్యత సంతరించుకోవడం ప్రారంభించాయి. వీటిలో మిడ్నాపూర్‌లోని స్థానిక జమీందార్లు ప్రారంభించిన కైవర్తా ఉద్యమం, కలకత్తాలోని న్యాయవాదులు, వ్యాపారస్తులు తమను తాము మహిశ్యాలు (MAHISHYAS) అని పిలుచుకుంటూ ఏర్పాటు చేసిన 'జాతి నిర్ధారణ సభ', సెంట్రల్ మహిశ్యాస్ సమితి ప్రధానమైనవి. తరువాత మిడ్నాపూర్ మహిశ్యాలు జాతీయ ఉద్యమంలో కీలకపాత్ర వహించారు. అలాగే ఫరదాపూర్‌లోని నామశూద్రులు 1901 తరువాత మిషనరీల ప్రోత్సాహంతో అభివృద్ధి సమాఖ్యలను ఏర్పాటు చేసుకున్నారు. మిడ్నాపూర్‌లోని మహిశ్యాలు భూస్వాములు, స్థానికంగా బలం వున్న కులాలవారు కాగా, నానుశూద్రులు, అంటరాని కులాలకు చెందిన పేదరైతులు నానుశూద్రులు బ్రిటిష్ వారికన్నా కూడా స్థానిక

ఉన్నత కులాల వారినే తమ ప్రథమ శత్రువులుగా భావించారు.

ఈ కుల ఉద్యమాలు కులవ్యవస్థలోని అసమానతకు వ్యతిరేకంగా జరిపిన పోరాటం వలన ఫ్యూడల్ భావజాలంపై జరిపిన పోరాటంగానే భావించవచ్చు. వీటిలో ప్రధాన బలహీనత ఏమంటే బ్రాహ్మణాధిపత్యం - ఫ్యూడల్ భావజాలానికి, సంస్కృతికి వ్యతిరేకంగా జరిపిన పోరాటంలో బ్రిటిష్ సామ్రాజ్యవాద వలస పాలనను తమ మిత్రునిగా ఎంచుకోవడం - బ్రిటిష్ పాలకులపైనా, వీరి చట్టాలపైనే ఆధారపడడం - చివరకు జస్టిస్ పార్టీల్లాంటి బ్రాహ్మణ వ్యతిరేక ఉద్యమం బ్రిటిష్ వలస పాలనను సమర్థించే బలమైన శక్తిగా మారిపోయింది - మధ్యస్త కులాలలోనూ, క్రింది కులాలలోనూ అభివృద్ధి చెందుతున్న పెటీబూర్జువా వర్గం - ఉన్నతశ్రేణి ఉద్యోగవర్గం కొన్ని సందర్భాలలో ఆయా కులాల్లో అభివృద్ధి చెందిన భూస్వామ్య, బూర్జువాశక్తులు వీటికి నాయకత్వం వహించాయి.

అయితే ఈ బ్రాహ్మణేతర ఉద్యమం దళిత ప్రయోజనాలను నెరవేర్చనందు వలన, కుల సంస్కర్తలకున్న పరిమితుల వలన దళితులు తమ సొంత ఉద్యమాలను అభివృద్ధి చేసుకున్నారు. దళితులు తమ కులాల పేర్లను ఆది-ద్రావిడులు, ఆది-కన్నడులు, ఆది-ఆంధ్రులుగా మార్చుకున్నారు. కేరళలో ఎఝువ కులస్థులు సాగించిన పోరాటం, పంజాబ్‌లో చమర్‌లు సాగించిన ఆది-ధర్మ ఉద్యమంలో ఇందులో భాగమే.

# పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానపు రెండవదశ

## మొదటి ప్రపంచయుద్ధం నుండి 1947 వరకు

1916-18 నాటి భారతీయ పరిశ్రమ సంఘం (ఇండియన్ ఇండస్ట్రియల్ కమీషన్) ఇలా సూచించింది: ''యుద్ధకాలంలోనూ, శాంతికాలంలోనూ అవసరమై, ఈ దేశంలోలేని పరిశ్రమ జాబితా చాలా పొడవుగా వుంది. భయం కల్గిస్తోంది.''

వాటిని ఉనికిలోకి తీసుకుని రాకపోయినట్లైతే శాంతికాలంలో భారతీయ పెట్టుబడిదారులు లాభసాటియైన ఎన్నో పరిశ్రమలు లేనివారవుతారు. సముద్ర రవాణా అసంభవంగా తయారయ్యే యుద్ధకాలంలో భారతదేశంలోని అన్ని ముఖ్య పరిశ్రమలు మూసివేయబడాల్సిన ప్రమాదకర స్థితిలోకి నెట్టబడతాయి. వినియోగదారుల ఎనలేని కష్టాలకు గురియౌతారు. సాయుధ బలగాలు అత్యంత ప్రమాదకరమైన స్థితిలో పడతాయి.

- అంతర్గతంగా భారతదేశం అంతా అల్లకల్లోలంగా వుంది. యుద్ధం సామాన్య ప్రజలకు ఎనలేని కష్టాలు, స్పెక్యులేషన్ ద్వారా అమితమైన లాభాలను ఆకర్షించే అవకాశాలు పెట్టుబడిదారులకు తెచ్చిపెట్టింది. ధరలు పెరిగి అత్యవసర వస్తువులు కరువై, ఆకలి, అనారోగ్యం దేశంలో నాట్యం చేసాయి. యుద్ధ విరాళాలు బలవంతంగా వసూలు చేయబడేవి. మరియు పంజాబులో సైనిక దళాలను చేర్చుకునేందుకు బలత్కార పద్ధతులు అవలంబించబడ్డాయి. 1918లో ఇన్‌ఫ్లూయెంజా మహమ్మారి కోటినలభై లక్షల ప్రాణాలను బలికొంది. పరాయి పాలకులపట్ల అసహ్యం, ఆగ్రహంతో ప్రజలు కుతకుతలాడిపోతున్నా సరియైన నాయకత్వం లేకపోవడంచేత ఆర్గనైజ్డ్‌గా ప్రతిఘటించలేకపోయారు. కొన్ని విప్లవకర గ్రూపుల సాయుధ తిరుగుబాటు ప్రయత్నాలు మొగ్గలోనే తుంచివేయడానికి భారత భద్రతాచట్టం లాంటి రాక్షస చట్టాలను తెచ్చి, కాల్పులు, జైలుశిక్షలకు ప్రభుత్వం పూనుకుంది.

ప్రభుత్వ విధానంలో మార్పు, 1916-18 ఇండియన్ ఇండస్ట్రియల్ కమిషన్ నియామకంలోనూ, పారిశ్రామికాభివృద్ధిదకి అనుకూలంగా చేసిన దాని సిఫార్సులలోనూ, 1921 ఇండియన్ ఫిస్కల్ కమీషన్ నియామకంలోనూ తర్వాత సంవత్సరాల్లో కొన్ని ఎంపిక చేసిన పరిశ్రమల టారిఫ్ బోర్డుల నియామకంలోనూ, ఇనుము, ఉక్కు, నూలు, కాగితం, అగ్గిపెట్టెలు, భారీ పరిశ్రమలు, పంచదార వంటి పరిశ్రమకు సబ్సిడీలు, లేదా రక్షణలను మంజూరు చేయడంలోనూ ప్రతిబింబించబడింది. ఈమార్పు జౌళి, ఇనుము-ఉక్కు పరిశ్రమల విస్తరణకు కాగితం, సిమెంటు, జనపనార, పంచదార మరికొన్ని ఇతర పరిశ్రమల్లో భారతీయ బడాపెట్టుబడి పాలుపంచుకోడానికి, తద్వారా బిర్లాలు, సింఘానియా, శ్రీరామ్, గోయెంకా, దాల్మియా, జైన్, సూరజ్‌మల్ నగర్‌మల్, రూయియా, పోద్దార్, థాపర్, వాల్‌చంద్,

చెట్టియార్, నాయుడు లాంటి బడాబూర్జువా సంస్థలు తలెత్తడానికి తోడ్పడింది.

- రెండు యుద్ధాల మధ్య కాలంలో చిన్న యూనిట్లు, వెనుకబడిన సాంకేతిక నైపుణ్యం గల్గిన లంకాషైర్ పరిశ్రమలు క్రమంగా వెనుకబడి, ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఐ.సి.ఐ), యూనిలివర్, డన్‌లప్, బ్రిటిష్ ఆక్సిజెన్, గెస్ట్‌కీన్ విలియమ్స్, బాటా, అల్యూమినియం లిమిటెడ్, యూనియన్ కార్బైడ్, స్వీడిష్‌మాచ్ లాంటి భారీ గుత్త పెట్టుబడిదారీ కంపెనీలు ప్రవేశించి, భారతదేశంలో ఉత్పత్తి విభాగాలను నెలకొల్పి ఇక్కడ పరిశ్రమారంగంపై పెత్తనం చెలాయించాయి. అగ్గిపెట్టెల లాంటి పరిశ్రమలకు ఇవ్వబడిన రక్షణలను విదేశీ గుత్తపెట్టుబడి సంస్థలు బాగా ఉపయోగించుకున్నాయి. రక్షణ అనేది అగ్గిపెట్టెల్లో స్వీడిష్ గుత్తపెట్టుబడికి సహాయపడ్డమే కాకుండా, స్వదేశీ కంపెనీలను తొలగించివేయడానికీ తోడ్పడింది.

- మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో టిస్కో ''లాభాలకు పెద్దగా ప్రాముఖ్యత నీయకుండా ప్రభుత్వ దృక్పథానికి అనుగుణంగా వుండడానికి అమితశ్రద్ధను కనబర్చింది. ఈ కాలంలో పూర్తిగా, ప్రభుత్వంతో దాని సంబంధాలు సన్నిహితంగా వుండేవి. కొన్ని సంవత్సరాలు టాటా సంస్థలోని డైరెక్టర్లు ఎవరో ఒకరు వైస్రాయి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో సభ్యులుగా వుండేవారు. భారతదేశంలో దాని అమ్మకాలలో 9/10వ వంతు ప్రభుత్వంమీద, బ్రిటిష్ ఆధీనంలో రైల్వేలు, ఇతర ప్రజా సంస్థల మీద ఆధారపడేది. టారిఫ్‌బోర్డు నియామకం జరిగినప్పుడు, రక్షణల కోసం టిస్కో పెట్టుకున్న దరఖాస్తు మొదటగా దాని పరిశీలన కోసం పంపించబడింది. బ్రిటిష్ సామ్రాజ్యంలో సూయజ్ కాలువకూ తూర్పునవున్న దాని వ్యూహాత్మక ప్రాధాన్యతరీత్యా రక్షణ నీయాలని టిస్కో వాదించింది. భారత టారిఫ్‌బోర్డు కూడా దాన్ని గుర్తించింది. 1924లలో టిస్కోకు ప్రభుత్వ రక్షణ, ధనసహాయం అందించబడింది. 1931లో టిస్కో సంస్థ అధ్యక్షుడైన నౌరోజి సక్లత్‌వాలా ''ఈ సంక్షోభ కాలంలో ఇతర దేశాల్లోని మా ప్రత్యర్థులతో పోల్చినప్పుడు మేము అదృష్టవంతులం. ప్రభుత్వ రక్షణే దీనికి కారణం'' అని అన్నాడు. ''మారిన ప్రభుత్వ ద్రవ్య విధానం వల్లనే భారతదేశంలో ఇనుము-ఉక్కు పరిశ్రమ విజయవంతంగా స్థాపించడం సాధ్యపడిందనడం అతిశయోక్తి కాదు'' అని డి.ఆర్.గాడ్గిల్ అన్నాడు.

1922లోనూ తర్వాత సంవత్సరాలలోనూ టిస్కోను సంక్షోభం కబళించినపుడు, ప్రధానంగా భారతదేశ బ్రిటిష్ ప్రభుత్వం, బ్రిటిష్ పెట్టుబడి దాన్ని రక్షించడానికి ముందుకు వచ్చాయి. ''జంషెడ్‌పూర్ పొగగొట్టాలు పొగచిమ్ముతూ వుండేలా చూడాలని ప్రభుత్వం దృఢ నిశ్చయంతో వుంది'' అని లార్డ్‌రీడింగ్, టాటాల తరపున వచ్చిన సర్‌పురోషత్తమదాస్ ఠాకూర్‌దాస్‌కు హామీ ఇచ్చి, ఐదురోజుల తర్వాత కంపెనీని సంక్షోభం నుండి రక్షించడానికి డిబెంచర్ల రూపంలో 50లక్షల రూపాయలు మంజూరుచేసే అసాధారణ చర్య తీసుకున్నాడు. బ్రిటిష్ పెట్టుబడిదారుల ఆధీనంలోనిది భారతదేశంలో అతిపెద్ద బ్యాంకు అయిన ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా టిస్కోకు 2కోట్ల రూపాయల రుణాన్నిచ్చింది. టిస్కో లండన్ ద్రవ్య మార్కెట్‌లో డిబెంచర్లను అమ్మింది. టిస్కో వాటా మూలధనాన్ని (ఇనీషియల్ షేర్ కాపిటల్) మించిన 20లక్షల పౌండ్ల రుణ పెట్టుబడి లండన్ నుండి 30 లక్షల రూపాయల మేరకు అమెరికా నుండి టిస్కోలో మదుపుపెట్టబడింది. సంక్షోభాన్ని తట్టుకునేందుకు పార్సీ వాణిజ్యవేత్త అణిన ఎఫ్.ఇ.దిన్షా నుండి 90 లక్షల రూపాయలు రుణం గ్వాలియర్ సంస్థానాధీశుడైన సింథియా నుండి టిస్కో ఒక కోటి రూపాయల రుణం పొందింది. ఈ విధంగా టిస్కోలో బ్రిటిష్, భారతీయ పెట్టుబడుల కలయిక జరిగింది.

రెండు యుద్ధాల మధ్యకాలంలో యుద్ధ కాలపు లాభాలతో తెగ బలిసిన మార్వాడీ సంస్థలు పరిశ్రమారంగంలో మదుపుపెట్టడం ప్రారంభించాయి.

అనేకమంది మార్వాడీలు బ్రిటిష్ వర్తకులకు, పారిశ్రామిక వేత్తలకు మధ్యవర్తులుగా, బ్రోకర్లుగా వ్యవహరించారు. వారు ముడి జనుము, జనుపనార వస్తువులు, దిగుమతి అయిన సిమెంటు, పంచదార, జౌళి ఆహారధాన్యాలు, కంపెనీ వాటాలు మార్కెట్లలో స్పెక్యులేటర్లుగా వ్యవహరించేవారు.

వ్యాపారంలోనూ స్పెక్యులేషన్‌లోనూ వారు గడించిన లాభాలు మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత బిర్లాలు, ఇతర మార్వాడి వ్యాపారులు పారిశ్రామిక రంగంలో మదుపు పెట్టడానికి ఉపయోగపడ్డాయి.

ప్రస్తుత భారతదేశంలో రెండవ పెద్ద వ్యాపార సంస్థయైన బిర్లా కుటుంబం, మొదటి ప్రపంచ యుద్ధం కంటే ముందు ప్రముఖ నల్లమందు స్పెక్యులేటర్లుగా వుండేవారు. హరిదత్‌రాయ్ చమారియా (బ్రిటిష్

సంస్థలకు మధ్యవర్తి అయిన ఇతను, ఇతని కుమారులు, (వారుకూడా మధ్యవర్తులే) 1930లలో రెండు జనపనార మిల్లులను స్థాపించారు)తో కలిసి ఒక సిండికేటును ఏర్పరిచి, నల్లమందు వ్యాపారాన్ని పూర్తిగా వీరే నిర్వహించారు. బిర్లాల సామ్రాజ్యాన్ని నిర్మించిన జి.డి.బిర్లా బ్రిటిష్ సంస్థల బ్రోకరుగా తన జీవితాన్ని ప్రారంభించాడు. బిర్లా స్వయంగా అన్నట్టుగా బ్రిటిష్‌వారే అతనికి ''పోషకులు ఖాతాదారులు'' (పాట్రన్స్ అండ్ క్లయింట్స్). 1911లో జపాన్ వస్త్రాలను దిగుమతి చేసుకున్న మొట్టమొదటి కలకత్తా సంస్థ బహుశా బిర్లాలదే అయివుంటుంది. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత కలకత్తా ఒక జనపనార మిల్లు ప్రారంభించారు. బొంబాయి, ఢిల్లీలలో జౌళి మిల్లులను కొని, గ్వాలియర్ సింథియా సహకారంతో గ్వాలియర్ వద్ద మరో మిల్లును స్థాపించారు. అయినా బ్రిటిష్, జపాన్ పెట్టుబడులకు మధ్యవర్తులుగా వ్యవహరిస్తూనే వస్తున్నారు. బ్రిటిష్ పరిశ్రమల కోసం ముడిజనుమును, మిట్సుయి కంపెనీ కోసం ఇతర జపాన్ కంపెనీల కోసం ముడిప్రత్తిని కొనుగోలు చేసేవారు. టింబర్గ్ అభిప్రాయం ప్రకారం ''పెరుగుతున్న జపాన్ వస్త్రాల దిగుమతి పత్తి జనుపనారలకు డిమాండు కేశోరామ్, పోద్దార్, బిర్లాలాంటి మార్వాడి సంస్థలను పటిష్టపర్చింది.

ఇంకొక ప్రముఖ వ్యాపార సంస్థయైన కాన్పూరుకు సంబందించిన (జగ్గిలాల్ కమలాపత్) సింఘానియాలు అనేక ప్రాంతాల్లో, శాఖలను కలిగివుంటూ ఒకప్పుడు ప్రధానంగా నల్లమందు వ్యాపారం చేసిన పెద్ద మార్వాడీ సంస్థయైన సేవారయ్ రామ్‌రాక్‌దాస్ యొక్క ఒక శాఖ తొలుత బ్రిటిష్ ఆధీనంలోని కాన్పూరు మిల్లులకు ప్రధాన రుణదాతలుగానూ దానికి ప్రతిగా ప్రధాన విక్రయ ఏజెంటులుగానూ వుండేవారు. యుద్ధకాల లాభాలు 1921లో కాన్పూరు మొదటి నూలుమిల్లును, దాని తర్వాత మరికొన్ని మిల్లులను, ఒక జనుపనార మిల్లును, రెండు పంచదార మిల్లులను స్థాపించడానికి ఉపకరించాయి. అప్పుడే యూరోపియన్ల యాజమాన్యంలోని మిల్లులలో పెద్దయెత్తున మదుపుపెట్టారు. కమలాపత్ సింఘానియా కుమారుడైన పద్మపత్ సర్ బిరుదుతో సత్కరించబడ్డాడు.

జమునాలాల్ బజాజ్ నేడు ప్రముఖ వ్యాపార సంస్థ సంస్థాపకుడు. గాంధీకి ధనసహాయం చేసిన ప్రధాన దాత. కాంగ్రెస్ ప్రముఖుడు అయిన జమునాలాల్ బజాజ్ మధ్యభారతదేశంలో ప్రముఖ పత్తి వ్యాపారస్తుడు, 'వర్తకప్రభువు' అని గాంధీచే పిలువబడ్డ ఇతను జపానీయులకు ప్రధానంగా మిట్సుయి కంపెనీకి ముడిపత్తి సరఫరా చేసేవాడు. 1913 నాటికి సాలీనా 40000 బేళ్లపత్తిని ఎగుమతి చేసే దానిలోనే 75లక్షల రూపాయల లాభం ఆర్జించేవాడని టిమ్‌బర్గ్ అభిప్రాయపడుతున్నాడు. బొంబాయి, కలకత్తాల మార్వాడీ వ్యాపార సంస్థలైన పోద్దార్ బజాజ్, బిర్లా రూయియా సంస్థలు మిట్సుయి సంస్థలోనే గాక ఇతర జపాన్ వ్యాపార సంస్థలతో సన్నిహిత సంబంధాలు కలిగివుండేవి. అంతేగాక అతను ఒక పెద్ద భూస్వామి. బ్యాంక్ ఆఫ్ నాగపూర్ స్థాపకుడు. ఒక పంచదార మిల్లు స్థాపకుడు కూడా.

సర్ సరూప్‌చంద్ హకుమ్‌చంద్ నల్లమందు, ప్రత్తి, ధాన్యం మొదలైన వాటితో వ్యాపారం చేసి, నల్లమందు వ్యాపారంలో మూడేళ్లలో కోటి రూపాయల లాభం సంపాదించాడు. అంతేగాక అతను నల్లమందు, ప్రత్తి, కంపెనీషేర్ల స్పెక్యులేటర్లలో ప్రముఖుడు. 1916నాటికి మూడు ప్రత్తి మిల్లులు స్థాపించి, 1918లో మరొక మిల్లు యాజమాన్యాన్ని స్వాధీనం చేసుకున్నాడు. 1919లో మరొక వ్యక్తి భాగస్వామ్యంతో అతని సంస్థ తొలి భారతీయ భారీతరహా జనపనార మిల్లు కలకత్తా దగ్గర స్థాపించి, ఆ తరువాత ఒక పెద్ద ఉక్కు ప్రాసెసింగు మిల్లును, ఒక ఇన్సూరెన్సు కంపెనీని స్థాపించాడు. పెద్ద జౌళి మిల్లు యజమానులైన ఈ సంస్థ 1920లో కలకత్తాకు చెందిన బర్డ్ అండ్ కో అనే బ్రిటిష్ మేనేజింగ్ ఏజెన్సీ సంస్థ మాంచెస్టరుకు చెందిన లివార్డ్ అండ్ టెలర్ సంస్థ యొక్క వారి వస్త్ర ఉత్పత్తుల ఏజెన్సీని తీసుకున్నప్పుడు సరూప్‌చంద్ హుకమ్‌చంద్ సంస్థ బర్డ్ అండ్ కో యొక్క బనియన్‌గా ప్రారంభమయింది.

ముప్పైలలో అనేక మార్వాడీ సంస్థలు పారిశ్రామికరంగంలో మదుపు పెట్టనారంభించాయి. నేడు బడా వ్యాపార సంస్థల్లో ఒకటి అయిన గోయెంకా సంస్థ వాటిలో ఒకటి. ఈ సంస్థ సంస్థాపకుడు అయిన రామ్‌దత్ గోయెంకా యూరోపియన్ మేనేజింగ్ ఏజెన్సీ అయిన కెటిల్‌వెల్ బులెన్‌కు వస్త్రాల బ్రోకరు అయ్యాడు. అతని మేనల్లుడు, మనవడు లాంక్‌షైర్ వస్త్రాల దిగుమతి, ప్రత్తి, జనుము, జనపనార గుడ్డ మొదలైన ఎగుమతిచేసే సంస్థయైన రల్లి బ్రదర్స్ సంస్థకు మధ్యవర్తులుగా (బనియన్) సేవ చేశారు. సర్ హరిరాయ్ గోయెంకా కూడా రల్లి బ్రదర్స్‌కు మధ్యవర్తి అయ్యాడు. రల్లి బ్రదర్స్ సంస్థ మధ్యవర్తులుగా గోయెంకాలు లంకాషైర్ వస్త్రాలను చిల్లర వ్యాపారులకు కమీషన్‌పైన పంపిణీ చేసేవారు. ఇదేగాక స్థానిక మిల్లులకు దండిలోని మిల్లులకు, జర్మనీ

మిల్లులకు ముడిజనుమును కొని సరఫరా చేసి కలకత్తాలో ఇళ్లను రాజస్థాన్, బీహార్లలో జమీందారీలను సంపాదించారు. వారు అధిక వడ్డీరేటుపైన, అత్యల్పకాలిక రుణాలకు పెద్దమొత్తాలను ఇచ్చిన వడ్డీ వ్యాపారులు కూడా. 1934 బొంబాయిలోని కమల మిల్లును కొని మొదటిసారిగా పారిశ్రామిక రంగంలో అడుగుపెట్టారు. నూలు మిల్లు యజమానులైనప్పటికీ, టీ తోటల యజమానులైనప్పటికీ సహరన్పూర్, బెంగుళూరు, పాట్నాలలో అనేక విద్యుత్ కంపెనీలు వున్నప్పటికీ వారు బనియన్లుగా కొనసాగారు.

ప్రముఖ భారత వ్యాపార సంస్థలో ఒకటి అయిన బంగూర్స్ సంస్థ కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజిలో స్పెక్యులేటర్లుగానూ, జనుము, షేర్ల బ్రోకర్గానూ వ్యాపారం ప్రారంభించింది. తరువాత రెండు ప్రముఖ బ్రిటిష్ మేనేజింగ్ సంస్థలైన బర్డ్హల్గర్స్, కెటిల్వెల్ బులెన్ సంస్థలతో పెనవేసుకునిపోయింది. 1940కి ముందు రెండు నూలు మిల్లులను (ఒకటి బొంబాయిలోనూ, మరొకటి రాజస్తాన్లోనూ) కలిగివుంటూ సౌరాష్ట్రంలో ఒక సిమెంటు కంపెనీని ప్రారంభించారు. అదే సమయంలో యూరోపియన్ల అధీనంలోని కంపెనీలతో పెద్దమొత్తాలలో ద్రవ్య సంబంధాలు కలిగివుంటూ వాటి డైరెక్టర్ల బోర్డులో పనిచేశారు. ఆర్.కె.హజారీ రాసినట్లు ''బంగర్లు రియల్ ఎస్టేట్లు, ద్రవ్య వ్యవహారాలు, షేర్లు, జనుము వ్యాపారం ద్వారా పారిశ్రామిక రంగంలోకి వచ్చారు.

పార్శీలు, ఇతర గుజరాతీల లాగే, బిర్లా, గోయెంకా, బంగూరు, జలాన్, బజోరియా, జీలుయాల లాంటి మార్వాడీ బడా వ్యాపారస్తులు యూరోపియన్లకు బ్రోకర్లుగా, బనియన్లుగా వ్యవహరించారు. ''కలకత్తాలోని మార్వాడీలు బ్రిటిష్ పెట్టుబడితో పరస్పరాధార జీవనం ద్వారానే ముఖ్యంగా విదేశీ వ్యాపారం ద్వారానే ధనికులయ్యారు.'' అని స్టాన్లికొచెనార్ సరిగా అన్నాడు.

కలకత్తాలోని పది పెద్ద సంస్థల్లో ఒకటియైన డి.సి.ఎమ్ స్థాపకుడు సర్ లాల్శ్రీరామ్ అతని ముత్తాత అయిన బడీదాస్ కర్నాల్లో బ్రిటిష్ సైనిక సరఫరా విభాగానికి కోశాధికారిగానూ, పెరోజ్పూర్, ఢిల్లీ కంటోన్మెంట్లకు కొత్వాల్ పనిచేసి సంపదను గడించాడు. 1857-58 తిరుగుబాటు తర్వాత బ్రిటిష్ వారికి విధేయతకుగాను బాగానే ప్రతిఫలం అందుకున్నాడు.

రెండవ ప్రపంచ యుద్ధం, శ్రీరామ్ లాంటి కొందరికి అనుకూల పరిస్థితులను సృష్టించింది. అన్ని నిత్య జీవితావసరాల ధరలు పెరుగుతోంటే భారత రక్షణ నిబంధనలు సమ్మెలను నిషేధించి, జీతాలను తగ్గించివేశాయి. మరోవైపున, జౌళి మిల్లుల లాభాలకు 'ఆకాశమే హద్దు'. ఇవి ''పారిశ్రామికవేత్త యొక్క పగటి కలలను కూడా మించి పోయాయి.

బ్రిటిష్ ఇండియన్ ప్రభుత్వ ఉన్నతాధికారులతో శ్రీరామ్కు అతి సన్నిహిత సంబంధాలుండేవి. అప్పటి పంజాబ్ గవర్నర్ సలహాపైననే అతను లయల్పూర్లో తన రెండవ నూలు మిల్లును స్థాపించి, గవర్నర్చేతనే ప్రారంభోత్సవం చేయించాడు. 1939లో వైస్రాయి సతీమణి అయిన లేడీ లిన్లిత్గో డి.పి.ఎమ్ స్వర్ణోత్సవాలకు ముఖ్యఅతిధిగా విచ్చేసింది. ''బ్రిటిష్ పాలనలో పాలకులతో సహకరించి వారి నుండి గౌరవాన్ని పొందాడు.'' అని జీవిత చరిత్రకారులు రాసారు. సర్ బిరుదు పొందడమేగాక, అతని విధేయతకు అనేక రకాలుగా సన్మానించబడ్డాడు.

1819లో ప్రారంభమైన ఢిల్లీ క్లాత్మిల్స్, ఒక ఇంగ్లీష్ షోర్మన్ సహాయంతో ''నూలు మిల్లును ఎన్నడూ చూచివుండని'' భారతీయ బనియాలచే స్థాపించబడింది. అన్ని సందర్భాల్లో లాగానే, యంత్రాలు ఇంగ్లాండు నుండి దిగుమతి చేసుకోబడ్డాయి. మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమయినప్పుడు అతని తండ్రి జీతం అందుకుంటున్న సెక్రటరీగా పనిచేసే ఢిల్లీ క్లాత్మిల్స్ యొక్క వివిధ విభాగాల బాధ్యతను స్వీకరించి, లాల్శ్రీరామ్ సైనిక గుడారాల ఆర్డర్ను ప్రభుత్వం నుండి సంపాదించాడు. ఈ ఆర్డర్లను పరిపూర్తిచేసి, అప్పటివరకు చిన్న మిల్లైన డి.సి.ఎమ్ ''తమ పూర్వీకులు ఎన్నడూ ఆశించి వుండని'' లాభాలను గడించింది. శ్రీరామ్ కుటుంబ చరిత్రకారుల ప్రకారం యుద్ధకాలంలో ఆ కుటుంబ ఆస్తులు ''అణుకువగా వుండే వాలు నుండి కళ్లు నెత్తికెక్కిన లక్షలుగా మారాయి''. యుద్ధం అయిపోయిన తర్వాత శ్రీరామ్ అతని తండ్రి ఇద్దరు కలిసి ఆ మిల్లు కంపెనీలో షేర్లు కొని, దానిపై గణనీయమైన అదుపును సంపాదించారు.

''డి.సి.ఎమ్ తామరతంపరగా అభివృద్ధి అయి, అనేక పారిశ్రామిక విభాగాలను ప్రారంభించింది. 1932లో ప్రభుత్వం పంచదార పరిశ్రమకు రక్షణలను ప్రకటించగా, పంచదార పరిశ్రమలు అపరిమితంగా

అభివృద్ధి అయ్యాయి. బిర్లాలు, దాల్మియా, జైన్లు, శ్రీరామ్, సూరత్‌మల్, నగర్‌మల్, గోతుల్‌దాస్ నారంగ్ మొదలైన వారు పంచదార పరిశ్రమలు స్థాపించి, వైస్రాయి ఎక్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ఫైనాన్స్ సభ్యుడైన సర్ జార్జ్ షుస్టర్ ప్రకారం, 1933లో 400శాతం లాభాన్ని ఆర్జించారు. 1934లో శ్రీరామ్ కలకత్తాలోని బెంగాల్ పాటరీస్ సంస్థను స్వాధీనం చేసుకుని, జర్మన్ సంస్థయైన రోసెంథాల్‌తో సాంకేతిక ఒప్పందం కదుర్చుకున్నాడు. మరొక జర్మన్ సంస్థ సహకారంతో వేరొక పాటరీ విభాగాన్ని నెలకొల్పాడు. అప్పుడు కలకత్తాలో కుట్టుమిషన్లు ఉత్పత్తి చేస్తున్న ఇంజనీరింగ్ వర్క్స్‌ను కూడా స్వాధీనపర్చుకున్నాడు.

1930ల వరకు తమిళనాడుకు చెందిన నట్టుకొట్టై చెట్టియార్లు ఆగ్నేయాసియా దేశాలైన సిలోన్, మలయా, సింగపూర్ ముఖ్యంగా బర్మాలోనూ తమ కబంధ హస్తాలను విస్తరించిన వడ్డీవ్యాపారులు. ఒక అంచనా ప్రకారం వీరి ఆదాయం 1930 నాటికి 800కోట్ల రూ॥లకు చేరుకున్నాయి. మరొక అంచనా ప్రకారం 140కోట్ల రూపాయలు (నేటి ధరలకు సరిచూడాలంటే ఈ మొత్తాలను 50తో గుణించాలి) బర్మా బ్యాంకింగ్ ఎంక్వైరీ కమిటీ, ఒక్క బర్మాలోనే చెట్టియార్ల పెట్టుబడి 75కోట్ల రూపాయలు వుండవచ్చునని అంచనా వేసింది. మద్రాస్ ప్రావిన్షియల్ బ్యాంకింగ్ ఎంక్వైరీ కమిటీ మద్రాసు ప్రెసిడెన్సీలో చెట్టియార్లకు (స్వంత పెట్టుబడి, అప్పు తెచ్చుకున్నది కలిసి) 11కోట్ల రూపాయల పెట్టుబడి వుందని అంచనావేసింది. చెట్టియార్ల ప్రైవేటు బ్యాంకింగ్ సంస్థలు బ్రిటిష్ ఎక్స్ఛేంజ్ బ్యాంకులను స్థానిక శక్తులకు మధ్యన మధ్యవర్తిగా కూడా వ్యవహరించేవని గమనించాలి. ఫిలవ్ సిగెల్‌మన్ అభిప్రాయం ప్రకారం 1930 వరకు చెట్టియార్ల విజయానికి వలస వ్యవస్థ దోహదం చేసింది.

చెట్టియార్లలో నాలుగు ప్రధానమైన గ్రూపులున్నాయి. వీటిలో రెండు గ్రూపులైన రాజాసర్ ముత్తయ్య గ్రూపు, చిదంబరం గ్రూపు అతి సన్నిహిత సంబంధాలు (బహుశా బంధుత్వం కూడా - అను) కలిగివున్నాయి. బ్రిటిష్ ప్రభుత్వం నుండి వంశపారంపర్యంగా రాజా బిరుదు, సర్ బిరుదును పొందిన అన్నామలై చెట్టియార్, సర్ బిరుదును పొందిన అతని కుమారుడు ముత్తయ్య కలిసి ఇండియన్ బ్యాంకును స్థాపించారు.

ఈ గ్రూపు అతిపెద్దదైన ఏ.ఎఫ్.హార్వే మిల్స్‌లో పెట్టుబడి మదుపు పెట్టింది. ఎమ్.సి.చిదంబరం చెట్టియార్ ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకును ప్రారంభించాడు. ఇతని తండ్రికి సర్ బిరుదు ఇవ్వబడింది. భారత ప్రభుత్వం వాటిని స్వాధీనం చేసుకొనక ముందు ఇవి భారతదేశంలో ముఖ్యమైన బ్యాంకుల్లో కొన్ని, మిగతా రెండు గ్రూపులు ఏ.ఎమ్.మురుగప్ప చెట్టియార్ గ్రూపు దక్షిణ భారతదేశంలో నట్టుకొట్టై చెట్టియార్లు అతిపెద్ద ఆర్థికశక్తి.

దక్షిణ భారతదేశంలో మరొక వ్యాపార సంస్థ శేషసాయి గ్రూపు. రెండవ ప్రప,చ యుద్ధకాలంలో వీరు జర్మన్ సాంకేతిక నిపుణుల సహాయంతో మార్వాడీలచే ప్రారంభించబడిన మెట్టూర్ కెమికల్ అండ్ ఇండస్ట్రియల్ కార్పోరేషన్ లిమిటెడ్‌ను స్వాధీనపర్చుకున్నారు.

విదేశీ పెట్టుబడితో ఎన్నో సంబంధాలుండే అభివృద్ధి మొదటిది. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత పారిశ్రామిక రంగంలోకి ప్రవేశించిన భారతీయ సంస్థలు విదేశీ పెట్టుబడికి సేవ చేయడం ద్వారా, ప్రత్యేకించి యుద్ధకాలంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు అన్నిరకాల సహాయం చేయడం ద్వారా పెట్టుబడిని సమకూర్చుకున్నాయి. రెండవది, యూరోపియన్ సంస్థలకు మధ్యవర్తులుగా, బ్రోకర్లుగా వారి కార్యకలాపాలు, వారు పారిశ్రామిక రంగంలోకి ప్రవేశించిన తరువాత ఆగకుండా కొనసాగాయి. మూడవది, భారతీయ పెట్టుబడిలో అత్యధిక భాగం తమ ప్రయోజనాల కోసం విదేశీ పెట్టుబడికి లోబడి వుంటూండేది.

విదేశీ అదుపులోని పరిశ్రమల్లో దరాగిరుగా మహారాజా లాంటి బడా భూస్వాములు, ధనికులైన పెటీ బూర్జువాలు మాత్రమే కాకుండా బడా పెట్టుబడిదారులు కూడా మదుపుపెట్టారు. సర్ బద్రిదాస్, సర్ హరిరామ్‌ల మేనల్లుడైన ఈశ్వరిప్రసాద్ గోయెంకా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ గోయెంకాలు, బిర్లాలు, బంగుర్లు, జలాన్, బజారియా, జేతియా కుటుంబాలు విదేశీ కంపెనీలకు బ్రోకర్లుగా లేదా మధ్యవర్తులుగా వ్యాపారం ప్రారంభించీ ఇప్పుడు వాటిలో పెద్దమొత్తాల్లో ద్రవ్య వాటాలను కలిగి వున్నారని చెప్పాడు. వారిలో చాలామంది వాటి మేనేజిమెంటుపై అదుపు లేకపోయినప్పటికీ డైరెక్టర్ల బోర్డులో వుండేవారు. కంపెనీలు శక్తివంతమైన యూరోపియన్ మేనేజింగ్ ఏజెన్సీ సంస్థల అదుపులో వుండేవి. రెండు

యుద్ధాల మధ్యకాలంలో ఈశ్వరిప్రసాద్ గోయెంకా కనీసం అలాంటి ఇరవైఅయిదు కంపెనీల్లో డైరెక్టరుగా వుండేవాడు.

యుద్ధం భారతీయ పెట్టుబడిదారులకు దేవుడిచ్చిన వరంగా పరిణమించింది. దిగుమతులు ఆగిపోయి, పెద్దయెత్తున మిలిటరీ కొనుగోళ్ల మూలంగా దురిగిక్ష పరిస్థితులు ఏర్పడిన కాలంలో ఫ్యాక్టరీలు ఇరవై నాలుగు గంటలు పనిచేస్తుంటే, ధరలు విపరీతంగా పెరిగిపోయి ఉత్పత్తిదారులు వాణిజ్యవేత్తలు ప్రజలకు దురాగిరం కాగా, బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని సేవిస్తూ ప్రజలను పీల్చి పిప్పిచేసే బడా బూర్జువాజీకి మాత్రం స్వర్ణయుగంగా పరిణమించింది. ఈ లక్ష్యం కోసం ఏకాగ్రతతో, అంతరాయం లలేకుండా పనిచేయాలని వారు అనుకున్నారు. యుద్ధం ప్రారంభం కాగానే సర్ శ్రీరామ్ (కుష్వంత్‌సింగ్, అరుణ్‌జోషిల అభిప్రాయం ప్రకారం భారత వాణిజ్య పారిశ్రామిక మండలుల విధానాలను రూపొందించిన వారిలో ఒకడైన) తీసుకున్న వైఖరిని భారత బడా బూర్జువాలు తీసుకున్న వైఖరికి నమూనాగా భావించవొచ్చు. యుద్ధం సమాప్తి అయ్యేవరకూ కాంగ్రెస్ బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయడంగానీ, బేరాలు సాగించడంగానీ చేయరాదనీ వాదించాడు. శ్రీరామ్ భారతీయ నాయకులు తీసుకున్న వైఖరితో విభేదించాడు మరియు వారు యుద్ధ, జరుగుతుండగా సంక్షోభాన్ని మరింత ముందుకు తీసుకుని వెళ్లారని ఆశించాడు. అని జోషి, సింగులు రాసారు.

## విదేశీ పెట్టుబడికి, భారత బడా పెట్టుబడికి గల వైరుధ్యాల స్వభావం

భారత పెట్టుబడికి విదేశీ సామ్రాజ్యవాద పెట్టుబడికి మధ్యన వున్న సంబంధం సహకారం ఒక్కటేగాని సంఘర్షణ కాదని చెప్పడంలేదు. లేదా భారతీయ దేశపు పెట్టుబడిదారీ పరిశ్రమ అభివృద్ధిని బ్రిటిష్ సామ్రాజ్యవాదం వ్యతిరేకించలేదని చెప్పడమూ లేదు. నివాదన : మొదటిది సామ్రాజ్యవాదానికి భారతదేశంలో స్వతంత్ర పెట్టుబడిదారీ అభివృద్ధికి మధ్యన శత్రువైరుధ్యం వుండేది. రెండు, ఈ దేశంలో అభివృద్ధి అయిన పెట్టుబడిదారీ విధానం, సామ్రాజ్యవాదంతో తీవ్రంగా సంఘర్షించడం ద్వారా కాకుండా ప్రధానంగా దళారీగా అభివృద్ధి అయింది. మూడు, బ్రిటిష్ పెట్టుబడికీ భారత దళారీ పెట్టుబడికి మధ్య వైరుధ్యం టారిఫ్‌లు, రక్షణలు, ద్రవ్య స్వయం ప్రతిపత్తి, విడి భాగాల ప్రభుత్వ కొనుగోలు, సముద్రతీరం రవాణా రిజర్వేషన్, రూపాయి-స్టెర్లింగ్ మారకం రేటు, సామ్రాజ్యపు డాలర్ నిధి వినియోగం, స్టెర్లింగు నిల్వలు మొదలైన ద్వితీయ ప్రాముఖ్యతగల అంకెలలో వుండేది. వచ్చిన దోపిడీ లానాల్లో వాటాలపైననే సామ్రాజ్యవాద పెట్టుబడికి భారతీయ పెట్టుబడిదారీ వర్గానికి వైరుధ్యం వుండేది. అలాంటి సంఘర్షణలు సామ్రాజ్యవాద చట్రంలోనే పరిష్కారమౌతాయి. సామ్రాజ్యవాద దోపిడీని, అదుపును అంతం చేయాలా లేదా అనే ప్రాథమిక మౌలిక సమస్యపైన సామ్రాజ్యవాదం యొక్క అదుపు ఆజ్ఞలతో పెరిగి సామ్రాజ్యవాద పెట్టుబడికి నమ్మినబంటుగా వ్యవహరించిన భారత బడా బూర్జువాజీ ప్రజలకు వ్యతిరేకంగా సామ్రాజ్యవాద పక్షాన్నే వహించింది.

సామ్రాజ్యవాదంతో సహకారం అంటే సేవ చేయడం ప్రధానం. సంఘర్షణ లేదా వైరుధ్యం అప్రధానం.

పారిశ్రామికి వేత్తలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మధ్య సంబంధాలు బలంగా వుండేవి. 1919 సంస్కరణల తరువాత వారు ప్రభుత్వంలోకి ప్రవేశించారు. ఏదో ఒక సమయంలో సర్ డి.ఇవాఛా, సర్ కేదాస్‌జీ జహంగరీ. సర్ సి.వి.మెహతా, సర్ ఇబ్రాహిం రహమతుల్లా, హుసేన్‌భాయ్‌లాలాజీ, సర్ లాలూభాయ్ సామత్‌దాస్, సర్ హోమిమోడి లాండి పారిశ్రామికవేత్తలు బొంబాయి గవర్నరు కౌన్సిల్‌లో సభ్యులుగాగానీ, వైస్రాయి ఎక్జిక్యూటివ్ కౌన్సిల్లో సభ్యులుగా గానీ వున్నారు. ప్రస్తుతం టిస్కో అధ్యక్షుడైన రూసీమోడి తండ్రియైన హోమిమోడి ''బ్రిటిష్ ప్రభుత్వం యొక్క ముద్దుబిడ్డ'' అని అతని జీవిత చరిత్ర రచయిత అయిన డి.ఆర్.మన్కేకర్ వర్ణించాడు. సర్ పురుషోత్తమ్‌దాస్ ఠాకూర్‌దాస్ ప్రభుత్వానికి వివిధ హోదాల్లో సేవ చేశారు. మిల్లు యజమానులు బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఆందోళనపర్చే ప్రతి ప్రజా ఉద్యమాన్ని వ్యతిరేకించారని మనం రెండవ అధ్యాయంలో చూసాం. 1920-21 నాటి సహాయ నిరాకరణోద్యమ కాలంలో పారిశ్రామికవేత్తలు దాన్ని వ్యతిరేకించి బ్రిటిష్ ప్రభుత్వపక్షం వహించారు. వారిలో ఆర్.డి.టాటా, ఠాకూర్‌దాస్, డి.ఇ.వాఛా, సర్ ఫిరోజ్ సేథ్నా లాంటి వారు సహాయ నిరాకరణోద్యమానికి వ్యతిరేకంగా తీవ్రంగా ప్రచారం చేసేందుకు, ప్రతిఘటించేందుకు సహాయ నిరాకరణోద్యమ వ్యతిరేక లీగ్‌ను ఏర్పాటు చేశారు. అలాగే భారతీయ మిల్లు యజమానులు శాసనోల్లంఘన ఉద్యమాన్ని మొదటి నుండి

వ్యతిరేకించారు. వారు యూరోపియన్ మిల్లు యజమానులతో కలిసి శాసనోల్లంఘనోద్యమానికి వ్యతిరేకంగా ప్రచారం చేసేందుకు ఇండియన్ ఇండస్ట్రీస్ అసోసియేషన్‌ను స్థాపించారు.

భారత పెట్టుబడిదారులలో జాతీయవాది అని చెప్పబడే జి.బిర్లా (బిషన్‌చంద్ర అతన్ని ''ప్రతిభావంతుడైన రాజకీయ నాయకుడు. భారత పెట్టుబడిదారీ వర్గాన్ని రూపొందించినాడు. అతని రాజకీయ అభిప్రాయలు ఒక్కొక్కసారి మేధావుల అభిప్రాయాలకు దగ్గరగా వుంటాయి.'' అని వర్ణించాడు) తరచుగా భారతీయ కాంగ్రెస్ నాయకత్వానికి ప్రత్యేకించి గాంధీకి, బ్రిటిష్ ప్రభుత్వానికి మధ్యన రాజకీయ బ్రోకర్ పాత్రను పోషించాడు. అతను శాసనోల్లంఘన ఉద్యమాన్ని అసహ్యించుకుని, దాని గురించి మాట్లాడడానికి భయపడడమేగాక ''మనసు ప్రజాందోళన వైపు నడిపించే ప్రతిదాన్ని చూసి భయపడ్డాడు.''

భారత బడా బూర్జువా వర్గం. బ్రిటిష్ పెట్టుబడితో పోరాడడం ద్వారా కాకుండా దానిమీద ఆధారపడుతూ ''కొత్త వ్యవస్థను'' నిర్మించాలని ఆశించారు.

## 1942 – భారత బడా బూర్జువాజీ

1942లో మాత్రమే బ్రిటిష్ ప్రభుత్వానికి భారత వాణిజ్యవేత్తలకు కొనసాగుతూ వస్తున్న సాంప్రదాయిక సఖ్యత దెబగితిన్నది. బ్రిటిష్ పెట్టుబడి బదులుగా జపాన్ పెట్టుబడి తొత్తులుగా సహకరించడానికి చాలా మంది ఎదురుచూసారు.

భారత సరిహద్దుల వరకు జపాన్ సేనల పురోగమనం, మలయా, బర్మాలలో పేకమేడల్లాగా బ్రిటిష్ పాలన పతనం, చాలా సులభంగా నాజీ సేనలు యూరప్ ఖండాన్ని మొత్తంగా జయించడం మొదలైనవి చూచి ఈ వాణిజ్యవేత్తలు, వారి రాజకీయ ప్రతినిధులు అంతిమ విజయం అక్ష రాజ్యాలదే (ఆక్సిస్ పవర్స్ అంటే జపాన్, జర్మనీ, ఇటలీలు - అను) ననుకొన్నారు. వారు మునిగిపోతున్న ఓడ నుండి పడడానికి ప్రయత్నిస్తున్న ఎలుకల్లాగా ప్రవర్తించారు. వారు జపాన్ పెట్టుబడితో సంబంధాలు పెంచుకోవాలని, బ్రిటిష్‌వారిని దేశం నుంచి గెంటివేయాలని ఆశించారు. గాంధీ సహచరుడు అయిన పట్టాభి సీతారామయ్య మాటల్లో ఈ ఆలోచన ప్రతిబింబిస్తోంది. ''భారతదేశం మునిగిపోతున్న నౌకకు తోడు ట్రయిలర్ వుండాలా లేక మీద పడుతున్న నక్షత్రంపైన గుడారం వేయాలా?''

వాల్‌చంద్ సీరాచంద్ స్నోతో మాట్లాడుతూ బ్రిటిష్‌వారు, జపాన్‌వారిలో ఎవరిని ఎంపిక చేసుకోవాలన్నది ఎదురవుతే జపాన్‌వారినే ఎంపిక చేసుకొంటామని నిష్కర్షగా చెప్పాడు.

అలహాబాదులో ఏప్రిల్ 27న సమావేశాలు జరిగాయి. ఇతర విషయాలతో సహా ఆ ముసాయిదాలో యిలా:

''బ్రిటన్ భారతదేశాన్ని సంరక్షించలేదని ఏ.ఐ.సి.సి భావిస్తోంది. జపాన్‌కు తగవు భారతదేశంతో లేదు. భారతదేశం విముక్తియైతే మొదటి చర్య బహుశా జపాన్‌తో సంప్రదింపులే అవుతుంది. ఈ కమిటీ భారతదేశానికి జపాన్‌పట్ల ఎలాంటి శత్రుభావం లేదని జపాన్ ప్రభుత్వానికీ ప్రజలకు స్పష్టం చేస్తుంది. లేదా మరే దేశంపట్లగానీ శత్రుభావం లేదని స్పష్టం చేస్తోంది.''

''ఏరు దాటి తెప్ప తగలబెట్టే విధానం, ప్రజలకు చెందిన లేదా పనికివచ్చే దేన్నైనా నాశనం చేసే విధానం; కాంగ్రెస్ విధానంకాదని స్పష్టపర్చాల్సిన అవసరం ఈ కమిటీకి వున్నది.''

కాంగ్రెస్ ముసాయిదా తీర్మానం, ''బ్రిటిష్‌వారు భారతదేశాన్ని విడిచి వెళ్లాలి.'' అని, ''విదేశీ సైనిక దళాల్ని వెనక్కి తీసుకుని, ఇకముందు అలా (విదేశీ సైనిక దళాల్ని ప్రవేశపెట్టడం) చేయరాదు'' అని డిమాండు చేసింది.

పటేల్, రాజేంద్రప్రసాద్, కృపలానీలు సమర్థించిన గాంధీ ముసాయిదాను విమర్శిస్తూ, వర్కింగు కమిటీ సమావేశంలో మాట్లాడుతూ నెహ్రూ, ''బాపు ధోరణిని మనం స్వీకరిస్తే అక్షరాజ్యాలకు పాసివ్ భాగస్వాములమవుతాం. ఆ ముసాయిదాలోని ఆలోచన, దాని పూర్వరంగం జపాన్‌పట్ల అనుకూలత, జర్మనీ, జపాన్‌లు గెలుస్తాయని గాంధీజీ ఆలోచన. ఈ ఆలోచనే ఆయన నిర్ణయాన్ని ప్రభావితం చేస్తోంది'' అన్నాడు.

''గాంధీజీ అన్నట్టుగా అప్పుడు కాంగ్రెస్ అగ్రనాయకత్వం రెండుగా చీలిపోయింది. బ్రిటిష్‌వారు ఉపసంహరించుకునేట్టుగా వారిపై ఒత్తిడి తీసుకుని వచ్చి, జపాన్‌వారితో ఒప్పందానికి వచ్చేట్టు చేయాలన్న గాంధీ, ప్రసాద్, పటేల్‌ల లాగా కాకుండా నెహ్రూ, ఆజాద్ మిత్ర రాజ్యాల విజయం తథ్యమని నమ్మారు. నెహ్రూ చాంగ్‌కైషేక్‌తోనూ, అమెరికన్‌లతోనూ అతి సన్నిహిత సంబంధాలు పెంపొందించుకున్నాడు.

విభేదాలు ఎంత తీవ్రస్థాయికి చేరుకొన్నాయంటే ఏప్రిల్ 15న నెహ్రూను ''హెచ్చరించడం తన విధి'' అనుకున్నాడు. మరియు 13 జూలైనాడు వర్కింగు కమిటీ నుండి నెహ్రూ రాజీనామా చేయాలని డిమాండు చేస్తూ లేఖ రాసాడు అతను ఆజాద్‌ను కూడా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసాడు. వార్ధాలో కాంగ్రెస్ వర్కింగు కమిటీ సమావేశం జరిపి ''క్విట్ ఇండియా'' తీర్మానాన్ని ఆమోదించారు.

ఇంగ్లాండు భూభాగానికి సమానమైన నిరంతరాయంగా వున్న తూర్పు యు.పి. ఉత్తర, పశ్చిమ బీహార్ ప్రాంతాల్లో భీకరమైన పోరాటం జరిగింది. ఈ ప్రాంత గ్రామాల్లో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా కుప్పకూలిపోయి, పదిహేను రోజుల తర్వాత ''విమానాల, శతఘ్ని దళాలు, సైనిక దళాల జోక్యం ద్వారా మాత్రమే మళ్లీ నిలబడగలిగింది''. ఉద్యమాన్ని నివారించాలని చేసిన రాష్ట్ర (అఖిలభారత) నాయకుల అరెస్టులు ఉద్యమాన్ని సడలింపచేయలేక పోగా, సార్వత్రిక తిరుగుబాటుగా పరిణమించగల క్రమాన్ని రెచ్చగొట్టాయి. అని మాక్స్ హర్‌కోర్ట్ భావించాడు. ఈ ప్రాంతంగాక అనేక ప్రాంతాల్లో పోటీ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. తిరుగుబాటును అణచడానికి 57 బెటాలియన్ల సైన్యాన్ని దింపి, విమానాల నుండి మెషిన్‌గన్ కాల్పులు జరపవలసి వచ్చింది. 1943 మే నాటికి భారతదేశంలో శాంతి భద్రతలు నెలకొల్పడానికి 105 బెటాలియన్ల సైన్యాన్ని వినియోగించాల్సి వచ్చింది.

ఘనత వహించిన ఈ నాయకులు అరెస్టులు జరుగుతాయని తెలిసి ''కుటుంబ వ్యవహారాలను, వ్యక్తిగత ద్రవ్య వ్యవహారాలను చక్కదిద్దుకుని, అరెస్టుల కోసం సిద్ధమయ్యారని డి.డి.కోశాంబి రాస్తున్నారు, ''వారిలో ఒక్కరు కూడా కాంగ్రెస్ కోసం గానీ, మొత్తం దేశం కోసం గానీ ఒక కార్యక్రమాన్ని రూపొందించలేదు'' కార్యక్రమాన్ని రూపొందించక పోవడం, ''జాతీయ విప్లవ దృక్పథంతో చూస్తే అర్థంలేనిదిగా అన్పించినా'' వర్గరీత్యా ''అత్యంత ప్రతిభావంతమైనది'' కోశాంబి భావిస్తున్నారు. ''బ్రిటిష్ ప్రభుత్వంపడ్డ కంగారు, అందరు నాయకుల అరెస్టుల తర్వాత సంవత్సరం జరిగిన సంఘటనలకు కాంగ్రెస్ బాధ్యత లేకుండా చేసాయి.

జైళ్ల, కాన్‌సంట్రేషన్ క్యాంపుల గ్లామర్ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చింది. ఆ విధంగా కాంగ్రెస్ సంస్థకు ప్రజల్లో పలుకుబడి పెరగడానికి దారితీసింది. ఒకవేళ బ్రిటన్ యుద్ధంలో గెలిస్తే కాంగ్రెస్ జపాన్‌పక్షం వహించలేదని స్పష్టమౌతుంది. ఒకవేళ జపాన్ భారతదేశాన్ని ఆక్రమిస్తే (దాడి చేయడమే తరువాయి, రక్షణ శ్రేణులన్నీ ఒక్క దెబ్బతో కూలిపోతాయి) వారు కాంగ్రెస్ బ్రిటిష్ వారికి సహాయం చేసిందని ఆరోపించలేరు'' అని కోశాంబి రాసారు.

టాటా, బిర్లాల లాంటి బడా పెట్టుబడిదారులు ద్వంద్వ విధానాన్ని అవలంభించారు. వారికి (బ్రిటిష్‌వారికి) తన పూర్తి మద్దతు నివ్వడానికి ఎంతమాత్రం సంకోచించని'' సర్ పురుషోత్తమ్‌దాస్, అలాంటి మరికొందరితో కలిసి, జి.డి.బిర్లా సర్ ఆర్.డి.టాటాలు, 'క్విట్‌ఇండియా' తీర్మానం ఆమోదింపబడక ముందు వైస్రాయికి ఒక విజ్ఞాపన సమర్పించారు. దానిలో, మేము వ్యాపారవేత్తలం అయినందున దేశంలో శాంతి, భద్రత, సృహుదాగివం వుంటేనే మా ప్రయోజనాలు నెరవేర్తాయని వేరే చెప్పనక్కరలేదు. మేము ఎల్లప్పుడూ ఇంగ్లండు, భారతదేశాల మధ్య శాశ్వతంగా నిలిచే స్నేహానికి పునాదిని నిర్మించడానికి మా ప్రజా జీవితంలో కృషి చేసాము.

టాటా సన్స్ లిమిటెడ్ యొక్క డైరెక్టర్ అయిన సర్ హోమిమోడి టాటాల అనుమతితోనే వైస్రాయి ఎక్జిక్యూటివ్ కౌన్సిల్‌లో సభ్యుడై, ఆగస్టు తిరుగుబాటును అణచే పాశవిక చర్యలన్నింటిలో పాలుపంచుకున్నాడు.

మరొక వైపున టిస్కో ఆగస్టు 20 రాత్రి నుండి పదిహేను రోజులు ఫ్యాక్టరీని మూసివేసి, బ్రిటిష్‌వారికి మూడులక్షల టన్నుల ఉక్కు నష్టం కల్గించారు. ''కార్మికులను చెప్పుకోదగిన కష్టాలు, బాధలు లేకపోయినప్పటికీ టిస్కో గాంధీ అరెస్టుకు ముందు మూడునెలలు జీతం బోనసుగా ఇచ్చింది. అప్పుడు

కార్మికులు ఫోర్మన్ల నాయకత్వంలో నిరసన సమ్మె ప్రారంభించారు. ప్రభుత్వ యాజమాన్యంలో అతి తక్కువ జీతాలతో పనిచేసే కార్మికుల, ముఖ్యంగా రైల్వే కార్మికులు లేదా ఇతర ప్రభుత్వరంగ పరిశ్రమల్లోని కార్మికులలు ఎవరూ గాంధీకి మద్దతునిచ్చే చర్యలు తీసుకోలేదు'' అని ఎడ్గార్స్నో రాసాడు.

ఉచ్ఛదశలో ఉన్నప్పటికీ టాటాలు బిర్లాలు వాల్‌చంద్ కొన్ని ఇతర కారణాల దృష్ట్యా అన్నిరకాల విదేశీ పెట్టుబడికి వ్యతిరేకంగా కాకుండా బ్రిటిష్ పెట్టుబడికి వ్యతిరేకంగా మాత్రమే తీవ్రమైన మెరపువేగంతో జరిగే పోరాటానికి రహస్యంగా మద్దతునిచ్చారు.

వారి ఈ ఆశలు బొంబాయి ప్లానుగా ప్రసిద్ధికెక్కిన 'ఏబ్రీఫ్ మెమోరాండం ఔట్ లైనింగ్ ఎ ప్లాన్ ఆఫ్ ఎకానమిక్ డెవలప్‌మెంట్ ఫర్ ఇండియా'లో పొందుపర్చబడ్డాయి. ఇది రెండు భాగాలుగా 1944లో బయటకు వచ్చింది. బడా బూర్జువా యొక్క అత్యున్నత ప్రతినిధులైన సర్ జె.ఆర్.డి.టాటా, జి.డి.బిర్లా, సర్ పురుషోత్తమ్‌దాస్ ఠాకూర్‌దాస్, సర్ శ్రీరామ్, కస్తూరీ భాయిలాల్‌భాయి మొదలైన వారు దాని రచయితలు. కొంతమంది భావిస్తున్నట్లుగా ఈ ప్లాను సామ్రాజ్యవాద పెట్టుబడిపై యుద్ధం ప్రకటించిందనడం పొరపాటు. దానికి వ్యతిరేకంగా ఒక మాట కూడా దానిలో లేదు. ఆ కాలంలో భారతదేశ వాణిజ్యాన్ని, బ్యాంకింగ్‌లోనూ, పరిశ్రమలను కంట్రోలు (అదుపు) చేస్తున్న పెట్టుబడి నష్టపరిహారం ఇచ్చిగానీ, ఇవ్వకగానీ స్వాధీనం చేసుకోవాలని చెప్పనే లేదు. దానికి వ్యతిరేకంగా దాని అమలుకు ఆ ప్లాను కొత్త విదేశీ పెట్టుబడి రాకపై ఆధారపడి వుంది. ప్రణాళిక ప్రారంభ సంవత్సరాల్లో భారతదేశం మౌలిక పరిశ్రమల్లోనూ, ఇతర పరిశ్రమల స్థాపనకు యంత్రాల కోసం, సాంకేతిక నైపుణ్యం కోసం విదేశాల మీద పూర్తిగా ఆధారపడుతుంది'' అని పేర్కొంది. ఇంకా ''పెట్టుబడి సరుకుల కోసం ప్రత్యేకించి యంత్రాల కోసం సాంకేతిక నైపుణ్యం (లేబర్) కంటే దీర్ఘకాలం విదేశీల మీద ఆధారపడాల్సి వుంటుంది. విదేశీ యంత్రాలపైనా, సాంకేతిక నైపుణ్యంపై పూర్తిగా ఆధారపడుతున్నానని తెలిసి, మరియు ప్రజల విప్లవ పోరాటాలపట్ల భయపడుతూ తన అభివృద్ధి స్వప్నాలను సామ్రాజ్యవాద పెట్టుబడిపై ఆధారపడుతూనే కాకుండా స్టేట్ కాపిటలిజంపైన ఆధారపడుతూ పూర్తి చేసుకోవాలని భారతీయ బడా బూర్జువా భావించింది.

ప్లానులో ''యుద్ధం ముగిసిన తరువాత లేదా మరో కొద్ది కాలానికి కేంద్రంలో ఆర్థిక విషయాల్లో స్వేచ్ఛగల్గిన జాతీయ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది'' అన్న వూహాగానం బలంగా వుంది. సాధారణ ప్రజలకు అర్థంకాకపోయినా, 'స్వరాజ్యం' 'జాతీయ ప్రభుత్వం' అనే మాటలకి వేర్వేరు వ్యాఖ్యానాలు చేసే అవకాశం వుంది.

యుద్ధం యొక్క ఆఖరి దశల్లో బ్రిటిష్ గుత్త పెట్టుబడిదారులు భారతదేశంలో పెట్టుబడి సరుకుల మార్కెట్‌ను అధునాతన వినియమ సరుకుల మార్కెటును విస్తరించాలని, భారతదేశపు బడా బూర్జువాలతో కలిసి ఉత్పత్తి విభాగాలు స్థాపించాలని పథకం వేసుకొన్నారు.

జనుపనార, బొగ్గు, ప్రజోపయోగ సేవలలో, జౌళి పరిశ్రమలోని పాతకాలపు బ్రిటిష్ పెట్టుబడులు, యుద్ధానంతర కాలంలో భారతీయ మధ్యవర్తులకు (బనియన్) బ్రోకర్లకు అమిత ధరలకు అమ్మివేయబడినాయి. శాఖలను, అనుబంధ సంస్థలను నెలకొల్పడమేగాక బహుళజాతి సంస్థలు సంయుక్త సంస్థలు ప్రారంభించేందుకు భారతీయ బడా పెట్టుబడిదారులతో 'సహకార ఒప్పందాలు' కుదుర్చుకోవడం ప్రారంభించారు.

భారత బడా బూర్జువాజీ దానికి ఇవ్వబడిన పాత్రను నిర్వహించడానికి సిద్ధంగా వుంది. మనం చూచినట్లుగా బొంబాయిప్లాను, భారత బడా బూర్జువాజీకి విదేశీ రుణ పెట్టుబడి అవసరమని, అది రాబోయే కాలంలో విదేశీ పెట్టుబడి సరుకులపైనా, సాంకేతిక నైపుణ్యంపైనా ఆధారపడుతుందని నొక్కి చెప్పింది.

సామ్రాజ్యవాద పెట్టుబడి తన పరిణామ క్రమంలో కాన్‌సంట్రేషన్, సెంట్రలైజేషన్ జరిగిన తర్వాత పెట్టుబడి సరుకులను, సాంకేతిక పరిజ్ఞానాన్ని, రుణాలను లివర్లుగా వాడుకొంటూ భారతదేశం లాంటి దేశం నుండి ఏమి ఆశించిందో అంతా పొందగల్గుతుంది. కొత్తతరహా ఏర్పాటు వలన భారతదేశపు ఆర్థిక వ్యవస్థ నామకః రాజకీయ స్వాతంత్ర్యం వచ్చినా సామ్రాజ్యవాద ఆర్థిక వ్యవస్థలో చక్కగా అమరిపోయే

వుంటుంది. ఆర్థిక సంబంధాల పునాది ఉపగ్రహం లాగా సామ్రాజ్యవాద పెట్టుబడి చుట్టూ తిరిగేదిగా వుంటే, రాజకీయ సంబంధాలు, ఇతర సంబంధాలు కూడా అలాగే రూపొందుతాయి.

నెహ్రూ పదే పదే చెప్పినట్టుగా, తిండి, పెట్టుబడి, సాంకేతిక సహాయాల అన్వేషణలోనే 1949 అక్టోబరులో అమెరికాకు వెళ్లాడు.

1949 బిర్లా విదేశీ పెట్టుబడి అన్వేషణలో బ్రిటన్, అమెరికాలు సందర్శించాడు.

1949 ఆగస్టులో భారత్-అమెరికా వ్యాపార సంభాషణలు జరిగి స్నేహ, వాణిజ్య, నౌకాయాన ఒప్పందం పరిశీలనకు వచ్చిన నాటికే కొత్త పారిశ్రామిక సంస్థలలో మెజారిటీ కంట్రోలు సమస్యపై భారతదేశం వైఖరి ఏమిటో స్పష్టపడిందని కాపిటల్ గమనించింది. కాపిటల్ ప్రకారం, ''అరడజన్ మౌలిక పరిశ్రమలను తప్పించి భారతీయులు బ్రిటిష్‌వారు, అమెరికాను మెజారిటీ అదుపును అమలు చేయడానికి భారతదేశం అభ్యంతరం పెట్టదు'' అని రాసింది.

1949-50 ద్రవ్య కమిషన్‌కు రాతమూలకంగా ఇచ్చిన సాక్ష్యంలో:

పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన అమెరికా, ఇంగ్లండులు భారతదేశాన్ని పారిశ్రామికంగా గొప్పదాన్ని చేసే బాధ్యతను స్వీకరించాలి. ఆగ్నేయ ఆసియా ప్రాంత పరిస్థితుల దృష్ట్యా అది అవసరం. మరియు ఆగ్నేయాసియా దేశాలకు సహాయం అందించడంలో పశ్చిమ దేశాలు ఆసక్తం కావడం వలన ప్రపంచంలోని ఈ భాగంలో ఉవ్వెత్తున లేస్తున్న కమ్యూనిజం ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు రక్షణగా భారతదేశాన్ని శక్తివంతంగా రూపొందించాలి.

భారతదేశంలోకి ప్రవహించిన బ్రిటిష్ పెట్టుబడి ప్రధాన భాగం ప్రభుత్వ సంస్థలకు, సగం ప్రభుత్వ సంస్థలకు రుణాలిచ్చిన వడ్డీ పెట్టుబడి, మిగతా భాగం, ఎగుమతి దిగుమతి వ్యాపారానికి తోడ్పడేలాగా రైల్వేల లాంటి రవాణా, కమ్యూనికేషన్లను అభివృద్ధిపర్చడానికి, వాణిజ్యంలోనూ, పూరిర్తగా ఎగుమతి కుద్దేశింపబడిన రబగిరు, టీ తోటలలో మదుపు పెట్టబడింది. అతిచిన్న భాగం మాత్రమే పరిశ్రమల్లో మదుపు పెట్టబడింది. 1917-18లో ఒక అంచనా ప్రకారం భారతదేశం మదుపు పెట్టబడిన మొత్తం పెట్టుబడిలో 19శాతం మాత్రమే జాయింట్ స్టాక్ కంపెనీల పెయిడప్ కాపిటల్‌కు ప్రాతినిధ్యం వహిస్తుంది. 6శాతం మాత్రమే అప్పుడు భారతదేశంలో ప్రధాన పరిశ్రమలైన బొగ్గు, గనులు, నూలు, జనుపనార ఉత్పత్తిలో మదుపు పెట్టబడింది. మరొకవైపున భారతదేశం నుండి సంపద నిరంతరాయంగా ఇంగ్లండుకు తరలిపోతూండేది. రెండవ ప్రపంచ యుద్ధానికి రెండు దశాబ్దాలు ముందు ఈవిధమైన కప్పం 13.5 కోట్ల పౌండ్ల నుండి 15కోట్ల స్టెర్లింగులు వుండేదని ఒక అంచనా.

స్వదేశీ పరిశ్రమలను నాశనం చేసి, బలవంతంగా ముడి సరుకులు సరఫరా చేసే అనుబంధంగా మార్చివేయడం, మార్పు చేసిన రూపంలో దాని పెట్టుబడిదారీ పూర్వ సామాజిక నిర్మాణాన్ని కొనసాగించడం, సంపదల తరలింపు కంటే బలంగా ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి అడ్డుపెట్టేయి. విదేశాల్లోని బ్రిటిష్ పెట్టుబడి కొన్ని కేంద్రాల్లో పెట్టుబడిదారీ పరిశ్రమలను ప్రారంభించింది. అయినా విశాల గ్రామీణ ప్రాంతంలో అర్థభూస్వామ్య ఉత్పత్తి సంబంధాలే సురక్షితంగా కొనసాగించబడ్డాయి మరియు వాణిజ్య, వడ్డీ పెట్టుబడులు ఎన్నడూలేనంతగా విస్తరించాయి.

1950లలో భారతదేశంలో భూస్వామ్య విధాన లక్షణమైన అర్థ సహజ ఆర్థిక వ్యవస్థ (సెమీ నాచురల్ ఎకానమీ యొక్క విస్తృతి ఎంతగా వుండేది అన్నది ఈ క్రింద ఇవ్వబడిన నేషనల్ శాంపిల్ సర్వే యొక్క మూడో రౌండు సేకరించిన అంశాల ద్వారా తెలుస్తుంది. ఈ సర్వే ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో మొత్తం వినియోగ వస్తువుల్లో 43శాతం వస్తుమార్పిడి ద్వారానూ, 57శాతం ద్రవ్యం రూపంలోనూ కొనుగోళ్లు జరిగాయి. డబుగితో కొన్న మొత్తం వినియోగ వస్తువులు అంటే తిండిగింజలు, వస్త్రాలు, ఇతర రోజువారీ అవసరాలు అన్నీ అర్థభూస్వామ్య, వ్యవసాయం నుండి, ఆ గ్రామంలోని లేదా ప్రక్క గ్రామంలోని చిన్నతరహా, గృహ పరిశ్రమల నుండి సరఫరా అయ్యాయని గమనించాలి. 70లలో అప్పటి కేంద్ర పరిశ్రమ మంత్రియైన టి.ఏ.పై అభిప్రాయం ప్రకారం, భారతదేశంలో వస్త్రాలు తప్పించి, పారిశ్రామిక వస్తువుల కొనుగోళుదార్లు 5 లేదా 6కోట్లకు మించి వుండరు. (మొత్తం జనాభా 65కోట్లు). 1975లో ఒక ప్రభుత్వ ప్రచురణ ఇలా పేర్కొంది. ''గత రెండు దశాబ్దాల ప్రణాళికా పూర్వక అభివృద్ధి ఫలితంగా భారీ పరిశ్రమలు గణనీయంగా పెరిగినా, భారతదేశం ఇంకా గ్రామీణ, మరియు చిన్నతరహా పరిశ్రమల దేశంగానే వుండిపోయింది. ఈ

పరిశ్రమల్లో పనిచేస్తున్న 2కోట్ల మంది 50లక్షల మంది అంటే ఆర్గనైజ్డ్ పరిశ్రమల్లోనూ, గనుల్లో పనిచేస్తున్న వారు కలిపితే అంత సంఖ్య వస్తుంది. చేనేత పరిశ్రమలోనే వున్నారు. అంటే రెండు రకాలైన పెట్టుబడిదారీ, పెట్టుబడిదారీ పూర్వం పునరుత్పత్తి క్రమాలు వున్నాయి.

''స్వదేశీ మార్కెటు అభివృద్ధి స్థాయి అంటే దేశంలో పెట్టుబడిదారీ విధాన అభివృద్ధి కాలేకపోవడం వలన దేశంలో పెట్టుబడిదారీ మార్కెటు అభివృద్ధి చెందలేదు. లేదా వ్యవసాయేతర రంగాలతో పోల్చినపుడు వ్యవసాయ రంగంలో జనాభా తగ్గలేదు. పరిశ్రమల్లోనూ, వ్యవసాయంలోనూ పెట్టుబడిదారీ విధానం సమాంతరంగా అభివృద్ధి (ఇది స్వదేశీ మార్కెటు అభివృద్ధికి, పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం అభివృద్ధికి ముందు షరతు) కాకుండా పెట్టుబడిదారీ పూర్వ ఉత్పత్తి విధానమే బలంగా వుండిపోయింది. అర్థభూస్వామ్య వ్యవసాయ సంబంధాలు వాణిజ్య, వడ్డీ పెట్టుబడుల అసాధారణ పెరుగుదలను సుగమం చేయగా, అవి అర్థభూస్వామ్య సంబంధాలను పటిష్టపర్చి, పెట్టుబడిదారీ మార్గంలో వ్యవసాయరంగం పరిణామం చెందకుండా అడ్డుపడి, సామ్రాజ్యవాద పెట్టుబడితో ముడిపెట్టుకుని భారతదేశంలో పెట్టుబడిదారీ అభివృద్ధిని ఆపివేశాయి.

19వ శతాబ్ది ప్రారంభంలో తూర్పుయూరపు దేశాల బూర్జువాజీ రాజరిక శక్తులకు వ్యతిరేకంగా ప్రజలను నడిపించి, దానినుండి అధికారం హస్తగతం చేసుకుని బూర్జువా జాతి రాజ్యాలను స్థాపించిన అభివృద్ధికర వర్గం అన్నది నిజం. మార్క్స్, ఎంగెల్స్‌లు అన్నట్టుగా అతి చారిత్రంగ 'అత్యంత విప్లవకర పాత్రను' నిర్వహించింది. ''ఎక్కడైతే బూర్జువాజీది పైచేయి అయిందో అక్కడ అది అన్నిరకాల భూస్వామ్య పితృస్వామిక, ప్రశాంత గ్రామీణ సంబంధాలను అంతం చేసింది'' అని వారు అన్నారు.

కాని భారతదేశంలో బూర్జువాజీ యొక్క ఉన్నత సెక్షన్ మొదటి నుండి విప్లవ ప్రతీఘాతంగా వుంటూ వచ్చింది. అది విదేశీ పెట్టుబడికి మధ్యవర్తిగా సేవ చేస్తూ సంపదలను గడించింది. ఆ విధంగా భారత ఉపఖండంలోకి చొరబడడానికి, ఆర్థికంగా, రాజకీయంగా పెత్తనం చేయడానికి వలసవాద శక్తులకు సహాయపడింది. మరొకవైపున భూస్వామ్య వర్గంతో పోరాడి కాకుండా, సన్నిహిత మిత్రుత్వం నెరుపుతూ పెరిగింది. ఇంతకుముందు మనం చూచినట్టు భారతదేశంలో మదుపు పెట్టబడిన పెట్టుబడికి ప్రధాన వనరు. రైతాంగం నుండి భూస్వామ్య శక్తులు పిండిన కౌలు.

ఇందిరాగాంధీకి సన్నిహితుడు, అఫీజయ్ గ్రూపు కంపెనీలతో సంబంధాలు కలిగివున్న స్వరాజ్‌పాల్ ఢిల్లీలో జరిగిన భారతీయ ప్రెస్‌క్లబ్ సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ ద్రవ్య సంస్థలు పరిశ్రమారంగంలో 27,000కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టగా 148కోట్ల పెట్టుబడితో 11 భారతీయ బడా వాణిజ్య సంస్థలు దేశ పరిశ్రమలను అదుపు చేస్తున్నాయని చెప్పాడు. ఈ పదకొండు సంస్థలు వచ్చిన లాభాల్లో అధిక శాతాన్ని తమ స్వప్రయోజనాలకు గాను వాడుకొంటున్నారని, కొన్ని అంచనాల ప్రకారం 25,000కోట్ల రూపాయలను విదేశాల్లో బ్యాంకుల్లో దాచుకున్నారని ఆరోపించాడు.

వలస పాలన స్థాపించబడినప్పుడు, పాత సామాజిక వ్యవస్థ కొన్ని మార్పులకు లోనైనా ప్రధానంగా అలాగే వుండిపోయింది. భూస్వామ్య వ్యవస్థ అర్థభూస్వామ్య వ్యవస్థగా మారిపోయింది. విప్లవాత్మక మార్పులు జరుగకపోగా, ''మన ఆర్థిక సాంఘిక వ్యవస్థలోనూ, మన ఉద్దేశాలలోనూ, పద్ధతులలోనూ, అలవాట్లలోనూ, ఆలోచనలలోనూ, ప్రవర్తనలోనూ, గతం యొక్క ప్రభావం ప్రముఖంగా కనబడుతుంది.'' అని డి.ఆర్.గాడ్గిల్ అంటున్నారు. రైల్వేల ఫలితంగా వునికిలోకి వచ్చే ఆధునిక పరిశ్రమ కుల వ్యవస్థను కూల్చివేస్తుందన్న తొలినాటి మార్క్స్ ఊహ అమితమైన ఆశాభావమని రుజువైంది. 1979-80వ సంవత్సరంలో మొత్తం 68.52 కోట్ల దేశ జనాభాలో 68లక్షల 95వేలమంది (మొత్తం కష్టించేవారు 2.8శాతం) మాత్రమే ఫ్యాక్టరీ, పరిశ్రమల్లో పనిచేస్తున్నారు. బొంబాయి అహ్మదాబాద్ లాంటి మహానగరాల్లో సైతం కులం యొక్క బలం తగ్గలేదు. అభివృద్ధికి అడ్డంకియైన దీన్ని ప్రతిఘటించే బదులు భారత బడా బూర్జువాజీ దాని రాజకీయ ప్రతినిధులు (గాంధీ, రాజేంద్రప్రసాద్ లాంటివారు) దాన్ని సమర్థించారు. జి.డి.బిర్లా, ''కులం భారతదేశాన్ని ఐక్యంగా వుంచుతోంది'' అని భావించాడు. భారత బడా బూర్జువాజీ దృక్పథం కులతత్వంతోనూ, మతతత్వంతోనూ నిండివుంది. జి.డి.బిర్లా సోదరుడు బి.యమ్.బిర్లా 1947 జూన్ 5నాడు వల్లభ్‌భాయ్ పటేల్‌కు లేఖ రాస్తూ ''హిందూస్తాన్ హిందూ రాజ్యంగానూ, హిందూమతాన్ని రాజ్యమతంగానూ చేయడానికి ఇది సమయం కాదా?'' అని ప్రశ్నించాడు.

## బ్రిటీషు సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయోద్యమంలోని వివిధ దశలు :

**మొదటి వెల్లువ .............. 1905-1910**

**రెండవ వెల్లువ ................ 1919-1922**

**మూడవ వెల్లువ.............. 1930-1934**

**నాలుగవ వెల్లువ ............. 1942**

**ఐదవ వెల్లువ ................. 1944-1947**

సుదీర్ఘమైన వలస పాలనా కాలంలో భారతీయ సమాజంలో రెండు పోటీశక్తులు ఆవిర్భవించాయి. ఒకటి, ఆదివాసీలతో కూడిన రైతాంగం, చేతివృత్తి పనివారు, ఫ్యాక్టరీ కార్మికులు, పట్టణ పెటీబూర్జువాల కలయికతో కూడుకున్నది కాగా, రెండవది, పరాయి పాలకుల విలువలనురంగరించుకుని వారి పాలనలోని అభ్యుదయ స్వభావం, మంచితనాలపై పూర్తి విశ్వాసం కలిగిన బడా దళారీ బూర్జువాలు (వ్యాపారస్తులు లేక పారిశ్రామిక వాణిజ్యవేత్తలు) బడా భూస్వాములు రాజులు, కులీన మేధావివర్గానికి చెందిన పెద్ద న్యాయవాదులు, డాక్టర్లు, ప్రభుత్వ ఉన్నతాధికారులు మున్నగువారి కలయికతో కూడుకున్నది.

అయితే పై రెండు శిభిరాలూ రాజకీయంగా పూర్తిగా వేరుపడిపోయాయన్న నిర్ధారణకు రావడం మూర్ఖత్వమే అవుతుంది. రైతులు, కార్మికుల, పట్టణ పెటీబూర్జువాల ఆర్థిక ప్రయోజనాలు సామ్రాజ్యవాద పెట్టుబడికి దళారీలుగా వ్యవహరిస్తున్న రాజులు, భూస్వాములు, బడా బూర్జువాలతో తీవ్రంగా ఘర్షిస్తున్న చారిత్రిక కారణాలవల్ల ప్రపంచయుద్ధం నాటికి రాజుల, భూస్వాముల, బడా బూర్జువాలకు సంబంధించిన రాజకీయ ప్రతినిధులు జిత్తులమారులై, అత్యంత పీడిత ప్రజాబృందాలను గందరగోళపర్చి కొన్నిసార్లు వారిని తమ వెకన సమీకరించి కొన్నిసార్లు ప్రక్కకునెట్టి బ్రిటీషు ప్రభుత్వంతో మిలాఖతై ప్రజల పోరాటాలను ప్రక్కకు మళ్ళించి అణచివేశారు.

## కాంగ్రెసు ఆవిర్భావం

కాంగ్రెసు పార్టీ అవతరణకు ముందే ప్రజలలో జాతీయభావం అనేక రూపాల్లో వ్యక్తమైంది. 1823లో ఏర్పడిన 'బ్రహ్మ సమాజము', 1843లో బెంగాల్‌లో ఏర్పడిన 'బ్రిటిష్ ఇండియా సొసైటీ', 1851లో ఏర్పడిన 'బ్రిటీష్ ఇండియా అసోసియేషన్' అలాంటివే. ఇవన్నీ భూస్వామ్య హక్కులను కాపాడేవిగా వుండేవి. వీటికి భిన్నంగా చదువుకున్న మధ్యతరగతి ప్రాతినిధ్యం వహించే 'ఇండియన్ అసోసియేషన్' పేర 1875లో సురేంద్రనాథ్ బెనర్జీ స్థాపించారు. 1883లో 'ఇండియన్ అసోసియేషన్' అఖిల భారత మహాసభ జరిగింది. దీని సభ్యులు సంస్థల జాతీయ పార్లమెంట్ మొదటి దశగా భావించారు. అంటే అప్పటికే భారత జాతీయ కాంగ్రెసు బీజాలు పడ్డాయి. అనివార్యంగా ఉద్భవించి అభివృద్ధి చెందే యీ ఉద్యమాన్ని ముందుగానే ఊహించిన బ్రిటీషు ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకుంది. 1870లలో భయంకర క్షామాలు, బాధలు, అశాంతి వ్యాపించాయి. ఈ కాలంలో 70 లక్షలకు పైగా ప్రజలు యీ కరువుకాటకాల్లో దుర్మరణం చెందారు. దక్కన్ తిరుగుబాటు యీ కాలంలోనే జరిగింది. ఈ పెరుగుతున్న అశాంతి, తిరుగుబాట్లు, యివన్నీ మధ్యతరగతి నాయకత్వాన జాతీయ విప్లవకానికి దారితీస్తామనే భయంతో బ్రిటీషువారు వారి ఉన్నతాధికారుల్లో ఒకరైన హ్యూమ్‌ని జాతీయ కాంగ్రెసుకు ప్రేరేపించింది. తదనుగుణంగా 1885 డిసెంబరు 28న జాతీయ కాంగ్రెసు బొంబాయిలో ఏర్పడింది.

భారతదేశపు మధ్యతరగతి అభివృద్ధితోనూ, కార్యాచరణ ప్రారంభంతోనూ ఉదయించిన కాంగ్రెసు, ఒక ఇంగ్లీషువాని చొరవతోనూ, పర్యవేక్షణతోనూ ఒక సంస్థగా ప్రారంభమైనదని అందరికీ తెలుసు. అంతకంటే ఎక్కువేమంటే, చాలా మందికిది తెలియదు. వాస్తవ స్థితిలో యీ కాంగ్రెస్సు, బ్రిటీషు ప్రభుత్వ విధానం ప్రత్యక్ష పర్యవేక్షణ క్రింద వారి చొరవతోనూ ప్రారంభింపబడింది. క్రమంగా విజృంభిస్తున్న ప్రజాందోళన శక్తులకు, బ్రిటీషు విరుద్ధ భావాలకు వ్యతిరేకంగా బ్రిటీషు ప్రభుత్వాన్ని రక్షించుకునేందుకు కాంగ్రెసును సాధనంగా ఉద్దేశించి, బ్రిటీషు ప్రభుత్వం వైస్రాయితో ముందుగనే ఏర్పర్చబడిన ప్రణాళిక ప్రకారం యిది జరిగింది.

కాంగ్రెసు స్థాపకుడు అధికారరీత్యా ఎ.ఒ. హ్యూమ్. ఇతనొక ఇంగ్లీషు ఉద్యోగి. 1882 వరకు

ప్రభుత్వోద్యోగంలో వుండి, విశ్రాంతి పుచ్చుకుని కాంగ్రెసు స్థాపనకు పూనుకున్నాడు. హ్యూమ్ తన ఉద్యోగహోదాలో చాలా రహస్య పోలీసు నివేదికలు తీసుకున్నాడు. ప్రజల అసంతృప్తి పెరిగిపోతున్నదని, రహస్యంగా కుట్రలు పన్నే సంస్థ వ్యాపిస్తున్నదని ఆ నివేదికలు తెలిపాయి. 1870వ పడిలో భయంకర క్షామాలు, బాధలు వ్యాపించాయి. అశాంతి ఎంత పెరిగిపోతున్నదోనే దక్కన్ రైతుల తిరుగుబాటు ప్రదర్శించింది. 1877 వినాశకర క్షామం ఆ రోజుల్లోనే పెద్ద రాజసభ జరిగింది. దానికి విపరీతంగా ధనం వ్యయమయింది. ఆ సభలోనే విక్టోరియా రాణి భారతదేశ చక్రవర్తినిగా ప్రకటితమైనది. అప్పుడే రెండవ ఆఫ్ఘన్ యుద్ధము కూడా జరుగుతున్నది. ప్రజల అశాంతిని నిరగింధ విధానంతో అణచజూశారు. పత్రికల స్వేచ్ఛను 1378 నాటి దేశ భాషా పత్రికల చట్టంతో రద్దుపర్చారు. తర్వాత సంవత్సరంలో ఆయుధచట్టం వచ్చి, గ్రామవాసులు అడవి మృగాల నుండి తమ్ము కాపాడుకునేందుకు కూడా ఆయుధాలు లేకుండా చేసింది. సభా స్వాతంత్ర్యం కూడా తొలగింపబడింది. హ్యూమ్ జీవితం రాసిన రచయిత ఇలా అన్నాడు :

''ఈ దురదృష్టకరమైన అభివృద్ధి నిరోధక కార్యక్రమం రష్యాలో లాగా పోలీసు నిరగింధ విధానంతో జతపడి, భారతదేశాన్ని, లార్డు లిట్టన్ క్రింద విప్లవం వెల్లివిరిసే స్థితి తెచ్చిపెట్టాయి. సమయం మించిపోకముందే జోక్యం తీసుకోవాలని హ్యూమ్, అతని భారతీయ సలహాదారులూ ఉబలాటపడినారు''.

(సర్ విలియమ్ వెడరిగిరన్; ''ఆలన్ ఆక్టేలియన్ హ్యూమ్ -- ఇండియన్ నేషనల్ కాంగ్రెసు జనకుడు,'' 1918, పుట 101).

హ్యూమ్ జోక్యాన్ని గూర్చి వెడర్‌బరన్ యిలా రాశాడు :

''లార్డ్ లిట్టన్ వైస్రాయి పదవి ముగిసేనాటికి అంటే 1878-79 ఆ మధ్య విపరీతంగా పెరుగుతున్న అశాంతిని ఆపేందుకు ఏదో ఒక నిశ్చిత కార్యక్రమం అవసరమని హ్యూమ్ నిర్ధారణకు వచ్చాడు. దేశంలోని వివిధ భాగాల నుండి శ్రేయోభిలాషులు హ్యూమ్ గారిని హెచ్చరించారు. ప్రభుత్వానికి భారత భావి యోగక్షేమాలకు ప్రమాదం వాటిల్లనున్నదని, ప్రజలు ఆర్థిక బాధలకు లోనుగాకుండా, మేధావివర్గాన్ని దూరం చేసుకోకుండా చూసుకోవాలని వారు కోరారు''.

నిరగింధ విధానానికి ముందుగా ప్రభుత్వ ఆశీర్వాదంతో కాంగ్రెసు స్థాపన జరిగింది. ఇవి రెండు పరసర్ప విరుద్ధమైనవి కాక అన్యోన్యమైన సహాయకమైనవి. మహోన్నతమైన విప్లవోద్యమం చెలరేగేటప్పటికి యీ ''అశాంతిని ఎదుర్కొనేందుకు'' తర్వాతి దశ మితవాద నాయకత్వం క్రింద చట్టబద్ధమైన ఉద్యమ స్థాపనకు దారి ఏర్పడిందని భావించారు. ఇలానిరగింధ విధానం, కొన్ని సౌకర్యాలివ్వడం అనే ద్వివిధ కార్యక్రమం ఒకటి మార్చి ఒకటిగా తొలి నుండి సామ్రాజ్యవాదులు అనుసరిస్తూ వచ్చిన గతితర్కం. ఇలా ఏమాత్రం వెనుదీయకుండా పోరాడేవారిపై దెబగితీయడం, ''రాజభక్తి'కి గల మితవాదులతో రాకిచేసుకోవడం తర్వాత చాలాసార్లు అమలుజరిగింది.

కాంగ్రెసును బ్రిటిషువారు ఎలా వుండాలనుకున్నారంటే, 1. తన పరిపాలనను, ప్రయోజనాలను కాపాడుకోవడానికి, విప్లవ తరంగాన్ని వంతెనలా నిలబెట్టడానికి, బూర్జువా వర్గంతో రాజీపడుతూ కొన్ని హక్కులు, సదుపాయాలు కలిగించడంకోసం కాంగ్రెసును వాడుకుంది; 2. అంతేగాక పెరుగుతున్న విప్లవ శక్తులలో మధ్యతరగతివారు ప్రజలు చేరకుండా యీ మధ్యతరగతివారు తమ గోడును వెళ్ళబోసుకోవడానికి ఒక వేదికగా బ్రిటీషు పాలకులు సృష్టించినదే యీ కాంగ్రెసు; 3. బ్రిటీషువారి చర్యల పట్ల దినదిన ప్రవర్తమానమైన బ్రహ్మాండమైన శక్తులను సేఫ్టీ వాల్వుగా (Safety valve) కాంగ్రెసును నిర్మించారు; 4. ఉధృతమవుతున్న ప్రజా ఉద్యమానికి వ్యతిరేకంగా నిలిపి, బ్రిటీషు పాలనను పరిరక్షించడం కోసం యీ కాంగ్రెసును సృష్టించారు.

## మొదటి వెల్లువ

ఈ వెల్లువకు ముందు 1885-1905 మధ్యకాలంలో పరిస్థితులు ఒకసారి చూద్దాం. అప్పటికి కాంగ్రెస్ 'స్వపరిపాలన' 'స్వరాజ్యం' అనే కార్యక్రమం ఏమీలేదు - కేవలం బ్రిటిష్ పాలన సంస్థల్లో భారతీయ ప్రాతినిధ్యం ఎక్కువ చేయడానికి మాత్రమే ఆనాటి వారి పెద్ద కోర్కె. 1890లో కాంగ్రెస్ అధ్యక్షుడైన రమేష్‌చంద్రదత్తు 1901లో ఈ క్రిందివిధంగా తెలిపాడు.

''హఠాత్తుగా వచ్చే మార్పులపైనా, విప్లవాలపైనా భారత ప్రజలకు ఉబలాటం లేదు. శాసనాలు చేసే జూపిటర్ల తల్లోనుండి వెలువడే మినర్వాల లాగా కొత్త రాజ్యాంగ చట్టాలను వీరు కోరుకోవడం లేదు. ఇప్పటికే వున్న మార్గాలలో పనిచేయడమే మంచిదని వారి అభిప్రాయం. ఇప్పుడున్న ప్రభుత్వాన్ని దృఢతరం చేయాలనీ, ప్రజలతో మరింత సన్నిహితంగా చేయాలనీ వారు అభిలషిస్తున్నారు. భారత వ్యవసాయం - పరిశ్రమలపక్షంగా, భారత మంత్రి సభలోనూ, వైశ్రాయి కార్యవర్గంలోనూ కొందరు భారత సభ్యులుండాలని వారి ఆశ.'' -

1898 కాంగ్రెస్ అధ్యక్షుడు అనంతమోహన్‌బోస్ ఇలా అన్నాడు. ''విద్యావంతుల వర్గం ఇంగ్లండుకు మిత్రులేగాని, శత్రువులుకారు. ఇంగ్లాండు ముందున్న మహత్కార్యాన్ని సాధించడంలో వారు సహజ మిత్రులు, వారి మైత్రి అవసరం కూడా.'' -

దాదాబాయి నౌరోజీ రెండో కాంగ్రెస్ అధ్యక్షత వహిస్తూ, ''విద్యావంతులను ప్రతిపక్షంలోకి త్రోయకండి. మీ పక్షంవైపు తీసుకొనండి.'' అన్నాడు.

1905లో దాదాబాయి నౌరోజీ ఇలా అన్నాడు : ''ఒకానొక ప్రజలు బ్రిటీషు జెండా ఏలుబడి క్రిందికి వచ్చిన మరుక్షణం వారంతా స్వేచ్ఛాపౌరులు, తోటి బ్రిటీషు పౌరులుగానే వుంటారు. బ్రిటీషు జెండా కిందికి వచ్చిన మరుక్షణం నుండి ఇంగ్లాండులో పుట్టిపెరిగిన విధంగా జన్మహక్కులాగా భారతీయులమంతా ఆంగ్లేయ స్వేచ్ఛాపౌరులమే అయి వున్నాము''.

''బ్రిటిష్ సంపర్కం యెడల అచంచల భక్తి విశ్వాసాలతో పనిచేయాలి. ఎందుకంటే, బ్రిటిష్ పాలనను భారతదేశంలో తొలగించడం మన ఆశయం కాదు. దాని పునాదిని మరింత విశాలపరచడం, దాని వైఖరిని ఉదారవంతం చేయడం, దాని స్వభావాన్ని మహోన్నతం చేయడం'' - అని సురేంద్రనాథ్ బెనర్జీ ప్రకటించాడు.

ఆనాటి నాయకత్వానికి బ్రిటిష్ ప్రభుత్వంపట్ల ఔదార్యం మీద విశ్వాసం వుండింది. ఆ దశలో కాంగ్రెస్ మధ్యతరగతి, బూర్జువా వర్గంలోని ఉన్నతశ్రేణులకు పరిమితమై వుంది. కాబట్టి ఆనాడు కాంగ్రెస్ కోర్కెలు, ఆశలు ఆ వర్గం ప్రయోజనాలకే పరిమితమై వున్నాయి. వారి ప్రతినిధులు దాదాభాయి నౌరోజీ, సర్‌షద్‌బాషా, మోహన్‌గోఖలే, సురేంద్రనాథ్ బెనర్జీ.

1906లో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ అతివాదుల ప్రభావంతో వెనుకటి కార్యక్రమంకన్నా భిన్నమైన మార్గాన్ని చేపట్టింది. అది,

1. ప్రప్రథమంగా 'స్వరాజ్య'మనే ఆశయాన్ని ప్రకటించింది. కాని, ఈ 'స్వరాజ్యం' బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్గత భాగంగా వుంటూ భారతదేశ స్వపరిపాలనగా వుండాలని నిర్వచించారు.

2. విదేశీ వస్తు బహిష్కరణను సంపూర్ణంగా బలపరచడం.

3. స్వదేశీ ఉద్యమం ఆరంభం (స్వదేశీ పరిశ్రమలను బలపర్చడం, స్వదేశీ వస్తువులను వాడడం0.

4. జాతీయ విద్యను నేర్పమని ఆదేశించడం -

ఒక సంవత్సరం అనంతరం గోఖలే నాయకత్వంలో వున్న మితవాదులకు, తిలక్ నాయకత్వంలోని అతివాదులకు మధ్య 1907 సూరత్ కాంగ్రెస్‌లో చీలిక వచ్చింది - ఉద్యమంలో పెరుగుతున్న చైతన్యంతోపాటు, ప్రభుత్వ నిరగింధం వెంటనే ప్రారంభమైంది. 1907లో రాజద్రోహ చట్టము - 1910లో తీవ్రమైన పత్రికా నిరోధక చట్టం వచ్చింది. 1818 రెగ్యులేషన్ పునాదిమీద, విచారణ జరపకుండానే ప్రవాసం పంపడమనే పద్ధతి అమలుజరిపి, అతివాద నాయకులపై ఉపయోగించారు. 1908లో జాతీయ విప్లవకారులను వురి వేయటాన్ని నిరసిస్తూ తిలక్ వార్తాపత్రికలో వ్యాసం రాసినందుకు ఆయనపై కేసుపట్టి ఆరేళ్ల శిక్షవేసారు. 1908లో జూన్, జూలై నెలల్లో తిలక్‌పై జరిగిన విచారణ సందర్భంగా బొంబాయిలో వేలాదిమంది కార్మికులు ఫ్యాక్టరీలను వదిలి ఇతర ప్రజలతో కలిసి, పోలీసులతో ఘర్షణల్లో పాల్గొన్నారు. జూలై 23న తిలక్‌కు శిక్ష విధించినందుకు నిరసనగా వేలాదిమంది కార్మికులు రాజకీయ సమ్మెను నిర్వహించారు. జూలై 23 నుండి 28 వరకు జరిగిన ఈ రాజకీయ సమ్మెలో పాల్గొన్న కార్మికులపై బ్రిటిష్ సైనికులు దాడులు జరుపగా అనేకమంది కార్మికులు మరణించారు. ఈ పోరాటం ఎంతో చారిత్రాత్మకమైనది. ఎందుకంటే ఇది

భారత కార్మికవర్గం సంఘటితంగా పాల్గొన్న తొలి రాజకీయ సంఘటన. 1906-1909 మధ్య బెంగాల్‌లో 550 రాజకీయ కేసులు కోర్టులో నడిచాయి. పోలీసులు ఎడతెరిపి లేకుండా అణచివేతను కొనసాగించారు. జాతీయగీతాలు పాడినందుకు బడిపిల్లలను అరెస్టు చేసారు. వ్యవసాయ కోర్కెలపై పంజాబ్‌లో ఆందోళన జరుపుతున్న రైతాంగాన్ని దారుణంగా అణచివేశారు.

ఒకవైపు దమననీతి - మరోవైపు మితవాదులను కూడగట్టుకుని వచ్చేందుకు మింటో-మార్లే సంస్కరణలు తెచ్చారు. దీని ప్రకారం కేంద్ర శాసనసభలో పరోక్షంగా ఎన్నుకోబడిన సభ్యులను కొందరిని (మైనారిటీ) చేర్చుకుంటారు. రాష్ట్ర శాసనసభల్లో పరోక్షంగా ఎన్నుకోబడిన సభ్యుల సంఖ్య అధికసంఖ్యగా (మెజారిటీ) వుంటుంది. ఈ సంస్థల అధికారాలు పరిమితం. పాలనా యంత్రాంగం మీదగానీ, ప్రభుత్వం ఆదాయ వ్యయాల మీదగానీ వీటికేమో అధికార, లేదు - 1911లో బెంగాల్ విభజనను పునరాలోచిస్తామని ప్రకటించారు - ఈ సందర్భంగా కాంగ్రెస్ ఇలా తీర్మానించింది. ''బ్రిటిష్ రాజనీతిజ్ఞత యెడల కృతజ్ఞత, పునర్విశ్వాసం వెల్లివిరుస్తుంది. ప్రతి హృదయమూ, బ్రిటిషు ప్రభువుపై గౌరవ భక్తిప్రపత్తులతో ఏకంగా మ్రోగుతున్నది.''

1911 బెంగాల్ విభజన పునరాలోచించడం - విదేశీ వస్తు బహిష్కరణోద్యమము అఖండ విజయాన్ని చేకూర్చింది. 1914కు ముందుకాలపు అతివాద నాయకుల్లో ఎన్ని లోపాలు వున్నప్పటికీ ప్రజలలో శాశ్వతమైన ముద్రను వేయగల్గారు. ఈ సంవత్సరాలలోనే తొలిసారిగా భారత స్వతంత్ర వాంఛను ప్రపంచ రాజకీయ సమస్యలలో ప్రాధాన్యత తెచ్చారు. సంపూర్ణ జాతీయ స్వతంత్ర ఆశయబీజం, దాన్ని సాధించేందుకు పోరాటం నడపాలన్న నిర్ణయం రాజకీయోద్యమంలో నాటబడింది -

## రెండవ వెల్లువ 1919-22

1914-1918 వరకు మొదటి ప్రపంచయుద్ధం జరిగింది. ఇది పూర్తిగా సామ్రాజ్యవాద యుద్ధం. ఇంగ్లాండు, ఫ్రాన్స్, జపాన్, అమెరికాలు ఒక పక్షం. జర్మనీ, ఆస్ట్రియా, హంగరీ, టర్కీ మరో పక్షం. ఇది ప్రపంచ పునర్విభజన కోసం సాగిన యుద్ధం. రష్యన్ బోల్షివిక్ పార్టీ 'సామ్రాజ్యవాద యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చండి' అన్న విప్లవ నినాదంతో పోరాటం సాగించడం ద్వారా 1917 అక్టోబర్‌లో ప్రపంచ చరిత్రలో అత్యంత ప్రాముఖ్యంగల సోషలిస్టు విప్లవాన్ని సాధించింది. ఇది ప్రపంచ విప్లవ వెల్లువని సృష్టించింది.

ప్రపంచ యుద్ధ ఫలితంగా ఇండియాలో నిరగింధం పెరిగింది. డిఫెన్స్ ఆఫ్ ఇండియా యార్డ్ ప్రకటించబడింది. ఈ చట్టం క్రింద ఎందరో స్వాతంత్రయోధుల్ని, విప్లవకారుల్ని చెరసాలల్లో బంధించారు. ఈ సామ్రాజ్యవాద యుద్ధం మొదటి దశలో రాజకీయ ఉద్యమంలోని పై తరగతులవారు తమంత తాముగా బ్రిటిష్‌వారికి సహాయాన్ని ప్రకటించారు. ముఖ్యంగా కాంగ్రెసులోని మితవాదులు స్వామిభక్తిని ప్రకటించుకున్నారు. పర్యవసానంగా బ్రిటిష్‌వారు కాంగ్రెసువారిపట్ల కకూడా ప్రత్యేకాభిమానాన్ని చూపించారు. యుద్ధ కాలంలో జరిగిన కాంగ్రెసు మహాసభలకు ఆయా రాష్ట్రాల గవర్నర్లు హాజరయ్యారు. 1917లో వైస్రాయి పిలిచిన ఢిల్లీ యుద్ధ మహాసభకు గాంధీ వెళ్లాడు. 1918 జూలై వరకు కూడా ఆయన సైనికులను చేర్చి ప్రచారం చేస్తూ గుజరాతీ రైతులను సేనలో చేరి స్వరాజ్యం సాధించమని ఉద్బోధించాడు. 29 ఏప్రిల్ 1918లో గాంధీ వైశ్రాయికి రాసిన ఉత్తరంలో -

''నేను నా దేశస్థుల దిశను మళ్ళించగలిగి వుండివున్నట్లయితే వాళ్ళు జాతీయ కాంగ్రెసు తీర్మానాలన్నింటినీ వదులుకునేలా, యుద్ధం తీవ్ర దశలో 'స్వపరిపాలన', 'హేతుబద్ధ ప్రభుత్వం' వంటి ఒత్తిళ్ళు పెట్టకుండా చేసేవాడిని. బ్రిటీషు సామ్రాజ్యం క్లిష్ట పరిస్థితుల్లో వుండగా సమర్థులైన భారత పుత్రులను సామ్రాజ్యం కోసం త్యాగంచేసేవాడిని''.

గాంధీ అహింసాయుత సిద్ధాంతం ఈ యుద్ధంలో యువకులను చేరమని ప్రోత్సహించడం ప్రశ్నార్థకమైన అంశంగా మారింది. అహింస సిద్ధాంతాన్ని నిరంతరం ప్రబోధించే కాంగ్రెస్ నాయకులందరూ బ్రిటిష్ సైనిక సార్జంట్లలా వ్యవహరిస్తూ ఇలా అన్నాడు. ''ప్రాదేశి సైన్యం ప్రాతిపదికన ఏర్పడిన భారత రక్షణ బలగాలలో చేరాలని, నా తోటి భారతీయులను కూడా అలాగే చేయమని కోరుకునేవాడిని''.

ఈ యుద్ధకాలంలో 10లక్షలకు పైగా భారత ప్రజలు సైన్యంలోకి చేర్చబడ్డారు. యుద్ధం ముగిసేనాటికి 1లక్షమందికి పైగా భారత సైనికులు ప్రపంచంలో వివిధ ప్రాంతాలలో బ్రిటిష్‌వారి తరపున యుద్ధం చేస్తూ మరణించారు - ఈ యుద్ధకాలంలో దేశంలోని పెద్దయెత్తున ఆహారధాన్యాలు, కీలకమైన ముడివస్తువులు భారతదేశం నుండి తరలింపబడ్డాయి. ఈ యుద్ధకాలం ప్రజలకు గడ్డుకాలం కాగా - బడా బూర్జువావర్గం సంపదలు పెంచుకోవటాన్కి తోడ్పడింది. 1919లో బాంబే కాటన్ మిల్స్ 99.7శాతం మొత్తం లాభం సంపాదించింది. షోలాపూర్ కాటన్ మిల్స్ 1916లో 42.5శాతం 1917లో 100శాతం డివిడెంట్స్ ప్రకటించింది.

యుద్ధ కాలంలో వ్యాపారస్తులు వస్తువుల కొరతను సృష్టించి, వస్తువులకు అత్యధిక ధరలు వసూలు చేయడం - బలవంతపు యుద్ధనిధి - ఆహారధాన్యాలు, కిరోసిన్ కొరతలు ఎదుర్కోవడంతో ప్రజలు తీవ్రమైన ఆందోళనలు నిర్వహించారు. ఉదా॥కి మద్రాసు నగరంలో ప్రజలు అనేక షాపులపై దాడులు జరిపారు - పోలీసులు అరెస్టులు, కాల్పులతో అణచివేయ ప్రయత్నించారు. బెంగాల్‌లోని మిడ్నాపూర్ జిల్లాలోని ఆదివాసీలు లోధాలతో, ముస్లిమ్‌లతో కలిసి బట్టల షాపులపైనా, కిరాణా షాపులపై దాడులు జరిపారు. మార్వాడీ దుకాణాలు ప్రత్యేక టార్గెట్స్ అయినాయి. రైతాంగ పోరాటాలు పెద్దయెత్తున జరిగాయి. ఈ రైతాంగ పోరాటాలపై ""ANTERIOR TO AND INDEPNEDNT OF" అని గాధీ వ్యాఖ్యానించారు - 1918లో కార్మికుల సమ్మెలు ఉధృతంగా జరిగాయి. బొంబాయిలో 1లక్షా 25వేల మంది వస్త్ర పరిశ్రమల్లోని కార్మికులు సమ్మె నిర్వహించారు. డార్‌యార్డ్, రైల్వే, కార్మికుల సమ్మెలు ఈకాలంలో జరిగాయి - ఈ సమ్మెలు 1919 నుండి 1920 వరకు కాన్పూరు, జమాల్‌పూర్, కలకత్తా, జమ్‌షెడ్‌పూర్, షోలాపూర్, లాహోర్, మద్రాసు తదితర పారిశ్రామిక నగరాల్లో సమ్మెలు జరిగాయి. సుమారు ఈ కాలంలో 15 లక్షలకు పైగా కార్మికులు ఈ సమ్మెలలో పాల్గొన్నారు.

యుద్ధానంతరం ఇన్‌ఫ్లుయెన్‌జా జ్వరాలతో, 1కోటి 40లక్షల మంది ప్రజలు మరణించారు.

1919 మార్చిలో రౌలట్ చట్టం అమల్లోకి వచ్చింది. ''విచారణ లేకుండా జైల్లో పెట్టడం ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం. గాంధీ తన దక్షిణాఫ్రికా అనుభవాన్ని దృష్టిలో వుంచుకుని దీనికి వ్యతిరేకంగా శాంతియుత ప్రతిఘటనను ప్రవేశపెట్టాడు

'సత్యాగ్రహ'లు శాంతియుతంగా లేకుండా ప్రజలు తమ కోపాగ్నిని ప్రదర్శనల రూపంలో, ప్రభుత్వ ఆఫీసులపై, పోలీసులపై దాడుల రూపంలో జరగడంతో -

12 ఏప్రిల్ 1919న గాంధీ ఒక ప్రకటనను విడుదల చేసాడు. సత్యాగ్రహం ఎలా నడపాలనేది అందులో వివరించబడింది.

సత్యాగ్రహంకి సంబంధించి ''తప్పనిసరిగా కట్టుబడి వుండాల్సిన'' నిబంధనలు

ఊరేగింపులు చేయకూడదు.

సంఘటిత ప్రదర్శనలు చేయకూడదు.

హర్తాళ్ళు చేయకూడదు.

పోలీసుల ఆజ్ఞలన్నింటినీ తప్పనిసరిగా పాటించాలి.

హింసకు తావుండరాదు.

రాళ్ళు విసరకూడదు.

ట్రామ్ కార్లను, ట్రాఫిక్‌ను నిరోధించకూడదు.

ఎవ్వరికీ వ్యతిరేకంగా వత్తిడి చేయకూడదు.

బహిరంగ సభలలో :

చప్పట్లు కొట్టకూడదు.

ఆమోదిస్తూ, వ్యతిరేకిస్తూ ఎలాంటి వ్యక్తీకరణను చేయవద్దు.

'సిగ్గు' 'సిగ్గు' అనే కేకలు వేయకూడదు.

హర్షధ్వానాలు చేయొద్దు.

సంపూర్ణమైన నిశ్చలత్వం పాటించాలి.

వాలెంటీర్ల, నిర్వాహకుల ఆదేశాలను పాటించాలి.

ఏప్రిల్ నెలలో దేశమంతటా హర్తాళ్లు జరిగాయి. ఢిల్లీ, కలకత్తాలలో సమ్మెలు , మిలిటెంట్‌గా జరిగే ఆందోళనలు పోలీసుల తుపాకీ కాల్పులు సర్వసాధారణమైనాయి. అహమ్మదాబాద్, పంజాబ్‌లోని అమృత్‌సర్, లాహోర్, గుజరన్‌వాలా, లైలాపూర్, గుజరాత్‌లలో తిరుగుబాట్లలో ప్రజలు తిరగబడ్డారు. కోర్టులు, రైల్వేస్టేషన్లు, ప్రభుత్వాఫీసులు ప్రజలు దాడికి గురైనాయి. రవాణా, కమ్యూనికేషన్లను చాలాచోట్ల విచ్ఛిన్నం చేశారు. పోలీసులపై రాళ్లవర్షం కురిపించారు. పంజాబ్‌లో ఏప్రిల్ 15 నుండి జూన్ 9 వరకు 'మార్షల్ లా' ప్రకటించబడింది.

ఈ కాలంలో జలియన్ వాలాబాగ్ దురంతం జరిగింది. బహిరంగసభను నిర్వహించుకుంటున్న ప్రజలపై ముందు అనుమతి లేదన్న నెపంతో జనరల్ డయ్యర్ నాయకత్వంలో ప్రజలపై కాల్పులు జరుపగా ప్రభుత్వ లెక్కల ప్రకారం 379మంది మరణించారు. కాంగ్రెసు ఎంక్వయిరీ కమిటీ రిపోర్టు ప్రకారం 1000మంది వరకు మరణించారనీ, అనేక వందలమంది గాయపడ్డారని ప్రకటించింది. రౌలత్ - సత్యాగ్రహం సందర్భంగా పంజాబ్‌లో 1200మంది పోలీసుల కాల్పులవల్ల మరణించినారనీ - 3600మంది తీవ్రంగా గాయపడ్డారనీ కమిటీ రిపోర్టు చేసింది -

ఏప్రిల్ 14 నుండి 18 వరకు అహమ్మదాబాద్‌లోని కార్మికుల నాయకత్వంలో ప్రజలు కోర్టులు, ప్రభుత్వ కార్యాయాలపై దాడులు జరిపారు. ప్రభుత్వం మార్షల్ లా ప్రకటించి ప్రజలపై కాల్పులు జరపగా 28మంది ప్రజలు మరణించారు -

1920-21లలో ప్రజావుద్యమం మరింత ఉధృతమయ్యింది. 1920 సెప్టెంబరులో కాంగ్రెస్ అహింసాయుత సహాయ నిరాకరణోద్యమం చేపట్టింది. 'స్వరాజ్యాన్ని శాంతియుతంగా, న్యాయమైన పద్ధతుల్లో సాధించటం' తమ ఆశయంగా ప్రకటించింది. ఈ సహాయ నిరాకరణోద్యమంలో-

1. లెజిస్లేటర్లు, కోర్టులు, విద్యాసంస్థలు బహిష్కరించడం-
2. ప్రతియింట్లో నూలు వడికి బట్టలు నేయడం-
3. పన్నుల నిరాకరణ-

దీనివలన కొత్త శాసనసభల ఎన్నికల బహిష్కరణ నవంబర్‌లో విజయవంతమయ్యింది. మూడింట రెండువంతుల ఓటర్లు పాల్గొనలేదు. బొంబాయిలో 8శాతం లాహోర్‌లో 5శాతం మాత్రమే పోలింగ్ జరిగింది. విద్యాలయాల బహిష్కరణ బాగా విజయవంతమయింది.

విదేశీ వస్తువుల బహిష్కరణను విదేశీ వస్త్రాల బహిష్కరణగా మాత్రమే కుదించివేసారు. గాంధీ మాటల్లో;

''విదేశీ వస్తు బహిష్కరణ అనేది కోటీశ్వరుల మిలియన్ల కొలదీ డబుగికు నష్టం చేస్తుంది కాబట్టి అది ఆచరణ సాధ్యం కాదు. ఒక లాయర్ తన ప్రాక్టీసును వదులుకోవడంకన్నా, ఒక వ్యాపారి తన లక్షల డబుగిను త్యాగం చేయడం చాలా కష్టమని నా అభిప్రాయం''.

1920-21లలో 102కోట్ల రూ॥ల విదేశీ వస్త్రాలు దిగుమతి కాగా, 1921-22నాటికి ఈ వస్త్రాల దిగుమతి 57కోట్లకు పడిపోయింది.

''.... అటువంటి ప్రయోజనాకై (రాజకీయపరమైనదాన్ని) కార్మికుల సమ్మెను ఉపయోగించుకోవడం తీవ్రమైన తప్పిదం''. ... గాంధీ యింకా యిలా అంటాడు : ''భారతదేశంలో మనకు రాజకీయ సమ్మెలు అవసరం లేదు. చట్టబద్ధంకాని, ఇబగిందికర శక్తులపై మనకు తప్పనిసరిగా అదుపు వుండాలి. లేదా యీ శక్తులను ఏకాకులనైనా చేయాలి''.

ఉత్తరప్రదేశ్‌లో జరిగిన రైతాంగ పోరాటాలను నిరసిస్తూ గాంధీ మే 25 1921లో, ''రైతుల జీవనస్థాయిని మెరుగుపర్చడం, రైతులకూ, జమీందార్లకూ మధ్య సంబంధాలను మెరుగుపర్చడమే రైతు వుద్యమం కర్తవ్యంగా వుండాలి''.

''మన వ్యతిరేకులను కరుణతోనే ప్రభావితం చేయాలి కాని, మంగలి, చాకలి సేవల వంటివారు ఉపయోగించే శారీరక శక్తిని అందుకు ఉపయోగించరాదు''.

కార్మికులను రైతాంగాన్ని జాతీయ ఉద్యమం నుండి వేరుగా వుంచడమే వీటియొక్క లక్ష్యం. అయినా సహాయ నిరాకరణోద్యమంలోనే కార్మిక, రైతు పోరాటాలు ఉవ్వెత్తున లేచాయి. బెంగాల్, అస్సాం రైల్వేలో కార్మికుల సమ్మె, మిడ్నాపూర్‌లో పన్నుల నిరాకరణోద్యమం, మలబార్‌లో మోప్లా రైతుల తిరుగుబాటు.

కేరళ రాష్ట్రం మలబార్‌లోని మోప్లా రైతులు అతి నిరుపేదలు, భూమిలేనివారు. వీరు పరాయి పాలకులకు, భూస్వామ్య పీడకులకు వ్యతిరేకంగా సాయుధులైనారు. తాము సాగుచేసే భూములపై తమకే హక్కు లేకుండా చేసి వుంచి, విపరీత వడ్డీ భారం విధించిన వ్యవసాయ పరిస్థితులకు వ్యతిరేకంగా మోప్లా తిరుగుబాటు జరిగింది. మోప్లా రైతులూ, నిరుపేద రైతులూ, వ్యవసాయ కార్మికులు ముస్లిం ప్రజలైతే భూస్వాములంతా హిందువులు. ఇది ప్రభుత్వ స్వార్థ ప్రయోజనాలకు బాగా సహకరించింది. అనేకమంది చరిత్రకారులు 1921లో జరిగిన మోప్లా తిరుగుబాటుకు మతరంగును పులిమారు. ప్రపంచయుద్ధానంతరపు తీవ్ర మాంద్యం, దేశంలో సామ్రాజ్యవాద వ్యతిరేక భావాల విజృంభణ అన్ని అణచివేతల నుండి తమను విముక్తి చేయగల కొత్త పాలనవంటివే యీ తిరుగుబాటుకు నిజమైన కారణాలు. ఇది 1921 ఆగస్టులో మొదలైంది. భూస్వాముల ఇళ్ళపై దాడిచేయడం, టెలిగ్రాఫ్ తీగలు కత్తిరించడం, రైలుపట్టాలను తొలగించడం, రైల్వే, పోలీసు స్టేషన్లను, పోస్టాఫీసులను, బ్యాంకులనూ లూటీచేయడం లేక దగ్ధం చేయడం వంటి చర్యలకు తిరుగుబాటుదార్లు పూనుకున్నారు. డి.ఎన్. ధన్‌గర్ యిలా పేర్కొన్నాడు : ''ఆగస్టు చివరకీ పాలఘాట్ తాలూకా తప్ప తక్కిన దక్షిణ మలబార్ లోతట్టు ప్రాంతమంతా తిరుగుబాటుదార్ల చేతుల్లోకి వచ్చింది. ప్రభుత్వం పౌర పాలనను చేపట్టాల్సిందిగా సైన్యాన్ని ఆదేశించాల్సి వచ్చింది. ఆగస్టు 20న జరిగిన ఒక యుద్ధంలో 30 వేల మంది రైతులు అన్ని రకాల ఆయుధాలతో తలపడ్డారు. ఈ సమయంలో కొంతమంది కాంగ్రెసు ఖిలాఫత్ నాయకులను తిరుగుబాటును చల్లార్చాలని ప్రభుత్వం విడుదల చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. ఊహించినట్లుగానే గాంధీ యీ తిరుగుబాటును అభిశంసించాడు. ''వీళ్ళ హింసాపోరాటం మనల్ని హెచ్చరిస్తోంది. ఇది మన పురోగతిని దెబగిలీస్తుంది. అన్ని వేళలా మన మార్గానికి తీవ్రమైన అడ్డంకులు ప్రభుత్వం ద్వారా కాక మనవారి నుండే వస్తున్నాయి ... మన లోపలే వుంటున్న యీ శత్రువును ఇయించినపుడే అహింసా, సహాయ నిరాకరణ పోరాటానికి సంపూర్ణ విజయం లభిస్తుంది''. ఆకాలీల రైతాంగపోరాటం అలాంటివాటిలో కొన్ని..

ఈ విప్లవ పరిస్థితిని మరిపించి ప్రజలలో రాజభక్తి ప్రేరేపించడం కోసం వేల్స్ యువరాజు పర్యటన ఏర్పాటయింది. కాని వేల్సు యువరాజు రాకను ప్రజలు (నవంబరు 17) హర్తాళ్ళతో ఎదుర్కొన్నాడు. బ్రిటిష్ వ్యతిరేకత దేశమంతటా ప్రదర్శితమైంది. ప్రజల ద్వేషం, ప్రభుత్వ క్రూరనిరంకుశ విధానం అనేక పోరాటాలకు దారితీసింది. దీనిని ఆపాలని గాంధీ ప్రయత్నించి విఫలుడై 'స్వతంత్రం తనకు దుర్వాన వేస్తున్న'దని ప్రకటించాడు. డిసెంబరు ఆఖరు నాటికి గాంధీ తప్ప మిగతా ప్రఖ్యాత కాంగ్రెసు నాయకులందరినీ జైళ్ళలో పెట్టారు. 30 వేల మందికి పైగా జైళ్ళలో రాజఖైదీలను నిరంకుధించారు.

సంఘర్షణకు, బలప్రదర్శనకు రంగం సిద్ధమైనట్లు కనిపించింది మిత్రులూ, శత్రువులూ కూడా అలాగే అనుకున్నారు. అయితే మర్నాడే ఆగస్టు 8న చౌరాచౌరీ సంఘటనల వార్తలు గాంధీకి చేరాయి. ''దేవుడు 'చౌరాచౌరీ' ద్వారా స్పష్టంచేశాడు'' అని గాంధీ శాంతంగా చెప్పాడు.

గోరక్‌పూర్ జిల్లాలోని పై రెండు యిరుగుపొరుగు గ్రామాలూ 1922 ఫిబ్రవరి 4న ఉన్నట్లుండి వార్తల్లోకి వచ్చాయి. అత్యంత దిగువ తరగతులకు చెందిన హిందూ, ముస్లిం ప్రజలు రాజ్యానికి వ్యతిరేక పోరాటంలోకిగాను యిక్కడ ఒక సర్కిల్ కమిటీల ద్వారా సమాయత్తమైనారు. ఫిబ్రవరి 1న కొంతమంది వాలంటీర్లు స్థానిక మార్కెట్‌లోని సారాయి తదితర షాపుల వద్ద పికెటింగ్ చేయగా పోలీసులు తిట్టి తరిమేశారు. ఫిబ్రవరి 4వ తేదీన నాలుగు వేల మంది గ్రామీణ ప్రజలు చౌరా పోలీసు స్టేషన్ వద్ద ధర్నాచేసి పోలీసు చర్యకు నిరసన తెలిపి మధ్యవర్తుల ప్రమేయంతో వెనుదిరిగి పోతుండగా వెనకవైపు నిలిచిపోయిన కొందరిని పోలీసులు పట్టుకున్నారు. ఇది చూసి ముందున్నవారు పరుగెత్తుకురాగా పోలీసులు తమ వద్ద మందుగుండు అయిపోయేవరకూ కాల్పులు ప్రజలపై జరిపి తర్వాత స్టేషన్‌లోకి పోయి దాక్కున్నారు. కాల్పుల్లో ముగ్గురు ప్రజలు మరణించగా తదుపరి ప్రజల ఆగ్రహానికి పోలీసులు మసైపోయారు.

ఈ సంఘటన గురించి వినగానే ఫిబ్రవరి 8న గాంధీ (కాంగ్రెసు యొక్క ఆత్మిక కార్యనిర్వహణ అధికారి) కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులకు జాబులు రాస్తూ సగం హింస, సగం అహింసతో కూడిన పార్టీలో ఎప్పటికీ వుండడని తెలియజేసి విస్తృత సహాయ నిరాకరణ ఉద్యమాన్ని ఆపివేయాలని నిర్ణయించే సమావేశాన్ని ఫిబ్రవరి 11న ఏర్పార్చాడు.

ఆ సమావేశంలో గాంధీ రూపొందించిన వర్కింగ్ కమిటీ తీర్మానాలు ''చౌరాచౌరీలో ప్రజలు అమానుష ప్రవర్తన''ను ఖండించాయి. ఆ సంఘటనలో చనిపోయిన పోలీసుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించాయి. అయితే, ''ప్రజల అమానుష ప్రవర్తన''ను రెచ్చగొట్టిన పోలీసుల ప్రవర్తన గురించి నిరసించడంగానీ, పోలీసు కాల్పుల్లో చనిపోయిన పోలీసుల కుటుంబాలకు సంతాపం తెలపడంగానీ ఆ తీర్మానంలో లేదు. సహాయ నిరాకరణోద్యమాన్ని ఆపివేస్తూ పై కమిటీ స్థానిక కాంగ్రెసు కమిటీలకు భూమిశిస్తు తదితర పన్నులను ప్రభుత్వానికి కట్టేలా రైతులకు నచ్చజెప్పమని సలహా పంపింది. జమీందార్లకు పన్నులను చెల్లించడం ఆపవద్దని రైతులను కోరింది. ''జమీందార్ల చట్టబద్ధ హక్కులను కాంగ్రెసు ఉద్యమం ఎప్పటికీ అడ్డుకోద''ని జమీందార్లకు పైకమిటీ హామీ యిచ్చింది.

''చౌరాచౌరాలో పోలీసుల్ని చంపిన 'హంతకుల'ను దుయ్యబడుతూనే తమంతట తాముగా వారు లొంగిపోయే శిక్షలకు తలవొగ్గి పరిశుద్ధమైన పశ్చాతాపాన్ని ప్రకటించమని గాంధీ సలహా యిచ్చాడు''. దానికి వారు సమ్మతించలేదు. ఒకవేళ వాళ్ళు తమంతకు తామే లొంగిపోకపోతే వారి వివరాలను బయటపెట్టమని గోరఖ్‌పూర్ నివాసియైన తన కొడుకు దేవదాసు గాంధీతోపాటు కాంగ్రెసు కార్యకర్తలను ఆదేశించారు.

తరువాత గోరఖ్‌పూర్‌లో 225 మంది గ్రామస్థులు అరెస్టయి 172 మందికి మరణశిక్షలు పడినాయి. అప్పీలు ద్వారా తీర్పులో మార్పులు జరిగి 19 మంది గ్రామస్తులు ఉరి తియ్యబడ్డారు. చాలామంది జీవితఖైదుల పాలయ్యారు. ఇంత జరిగినా అహింసాపరులైన జాతీయవాదులు గాంధీ, నెహ్రూల నుంచి కనీస నిరసన లేదు.

సామ్రాజ్యవాద కసాయితనంకి వ్యతిరేకంగా కమ్యూనిస్టు ఇంటర్‌నేషనల్ యూరప్‌లోని యితర శ్రామికవర్గ పార్టీలు తీవ్ర నిరసనలు ప్రకటించాయి. 'గాంధేయ స్వరాజ్యం'లో కూడా చౌరాచౌరా అమరులకు తగిన గౌరవం లభించదని ఎమ్.ఎన్. రాయ్ సంపాదకత్వంలోని 'వాన్‌గార్డ్' చక్కగా జోస్యం చెప్పింది.

సమిష్టి సత్యాగ్రహాన్నే కాక, సత్యాగ్రహాన్నంతటినీ ఆపివేయాలనీ, సభలు పెట్టమని వర్కింగ్ కమిటీ తీర్మానించి దాని స్థానంలో వడకం, మద్యనిషేధం, విద్యావ్యాప్తి మొదలైన నిర్మాణాత్మక కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించింది. 'భూమిపన్ను మొదలైనవి ప్రభుత్వానికి యివ్వవలసిన పన్నులు యివ్వాలనే' తీర్మానం స్పష్టపర్చింది. సామ్రాజ్యవాదానికి, భూస్వామ్య విధానానికి రెండింటికీ వ్యతిరేకంగా యీ కాలంలో ఎక్కుపెట్టబడిన యీ ఉద్యమం కాంగ్రెస్ నిర్వాకంలో నీరుగార్చబడింది.

## 1922-1924 మన్యం తిరుగుబాటు

1922 ఆగస్టులో గోదావరి, విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతాలకు చెందిన రంప సబ్‌డివిజన్‌లో గిరిజనుల తిరుగుబాటు ప్రారంభమైంది.

గిరిజనులు సాంప్రదాయంగా వస్తున్న పోడు వ్యవసాయానికి బ్రిటీషు ప్రభుత్వం అనేక ఆంక్షలు విధించడంతోపాటు పశువులను అడవిలో మేపుకోకూడదనీ, అడవి ఉత్పత్తులను సేకరించుకోకూడదని, కలప కొట్టుకోకూడదని ప్రభుత్వం శాసించింది. అటవీ చట్టాల్ని ఉల్లఘించిన వారిమీద ప్రభుత్వోద్యోగులు విపరీతమైన శిక్షలు విధించేవారు. ఈ దారుణ పరిస్థితుల్లో ఆ గిరిజన ప్రజల ఉద్యమానికి అల్లూరి సీతారామరాజు నాయకత్వం వహించారు. ప్రారంభంలో కాంగ్రెస్ ఉద్యమాలపట్ల ఆకర్షితుడైన సీతారామరాజు అహింసా సిద్ధాంతంతో స్వరాజ్యం సాధించలేమని సాయుధ పోరాటం ద్వారానే బ్రిటీషువారిని పారద్రోలగలమని విశ్వసించి గిరిజన ప్రజలతో వారి సమస్యల పరిష్కారానికి స్వరాజ్య సాధన అవసరాన్ని వివరించి వారిని సాయుధ పోరాటానికి సిద్ధంచేశాడు ఈ ఉద్యమాన్కి అవసరమైన ఆయుధాలు, మందుగుండును సాధించడానికి ఆయన పోలీసు స్టేషన్లపై దాడులకు సిద్ధపడినాడు. 1922 ఆగస్టు 22న చింతపల్లి పోలీసుస్టేషన్‌పై దాడిచేసి 11 తుపాకులను, 1330 తోటాలను, స్వాధీనపర్చుకున్నాడు. మరుసటి

దినమే కృష్ణదేవీపేట పోలీసుస్టేషన్‌పై దాడిజరిపి ఆయుధాలు స్వాధీనపర్చుకున్నాడు. ఆ మర్నాడు ఆగస్టు 24న రాజవొమ్మంగి పోలీసు స్టేషన్‌పై దాడిచేసి, కొద్దిపాటి ప్రతిఘటన అనంతరం ఎనిమిది కారగియిన్‌లను, 825 తూటాలను స్వాధీనపర్చుకున్నాడు. ఆ తరువాత దామనపల్లి ఘాట్ వద్ద సీతారామరాజు నాయకత్వంలోని దళాలకు స్కాట్ కవర్ట్, హైదర్ నాయకత్వంలోని ప్రభుత్వ దళాలకు తీవ్రమైన పోరాటం జరిగింది. ఇందులో నలుగురు పోలీసులు మరణించగా ఆరు .303 రైఫిళ్ళను తూటాలను స్వాధీనపర్చుకున్నారు.

కవర్ట్, హైదర్‌ల మరణంతో ఖంగుతిన్న బ్రిటీషు ప్రభుత్వం మంబాద్ ప్రత్యేక పోలీసు దళాలను రంగంలోకి దించింది. అయినప్పటికీ, అక్టోబరు 16న అడ్డతీగలపైనా, మూడు రోజుల తర్వాత రంపచోడవరంపైనా సీతరామరాజు నాయకత్వంలో గిరిజన దళాలు దాడులు జరిపాయి. దీనిలో ప్రభుత్వం 1924 జనవరిలో మద్రాసు ప్రభుత్వం రెండు కంపెనీల అస్సాం రైఫిల్స్ దళాలను ఏజెన్సీ ప్రాంతంలో దింపింది. బ్రిటీషు మిలిటరీ బలగాలు గ్రామాలపై దాడులుచేసి బీభత్సాన్ని సృష్టించాయి. ఈ క్రమంలో 1924 మే 7న ఈస్ట్‌కోస్ట్ స్పెషల్ పోలీసులు ఒక ఇన్‌ఫార్మర్ సహాయంతో సీతారామరాజుపై దాడిజరిపారు. ఆ దాడిలో బ్రిటీషు వాడికి పట్టుబడిన సీతారామరాజును కాల్చిచంపి ఎన్‌కౌంటర్ కట్టుకథను అల్లారు.

## భారత పారిశ్రామిక కార్మికవర్గం-పోరాటాలు

1757 ప్లాసీ యుద్ధకాలం నాటి నుండి వాణిజ్యంలో ఈ సైండియా కంపెనీ గుత్తాధిపత్యం కల్గియుండడం వలన బ్రిటిషు పెట్టుబడిదారీ వర్గం ఇండియాతో స్వేచ్ఛావ్యాపారం చేయడానికి ఆటంకంగా పరిణమించింది. తమ పారిశ్రామిక ఉత్పత్తులకు కొత్త మార్కెట్ల అన్వేషణలో భాగంగా ఇండియాతో వ్యాపారం విషయంలో ఈస్టిండియా కంపెనీకి వున్న సౌకర్యాలను రద్దుచేయాలని ఇంగ్లీషు బూర్జువా వర్గం ముమ్మర ప్రచారం సాగించింది. భారత్‌తో వ్యాపారం విషయంలో ఈ స్టిండియా కంపెనీకి వున్న గుత్తాధిపత్యం 1873లో రద్దు చేయబడడంతో ఇండియాతో స్వేచ్ఛా వ్యాపారానికి గేట్లు తెరువబడడం జరిగింది. అప్పటి వరకూ భారతదేశం ఆర్థిక పరంగా గురవుతున్న దోపిడీ ఈ పరిణామంతో ఒక నూతన దశకు చేరింది.

1853లో 20 మైళ్ళ నిడివి గల రైలు మార్గాలు. 1857లో 288 మైళ్ళ పొడవుగల రైలు మార్గాలు నిర్మించబడ్డాయి.

1770లోనే బొగ్గు కనుగొనబడి వినియోగంలోకి తేబడింది. 1843లో బెంగాల్ కోల్‌కంపెనీ స్థాపించబడింది. 1895 నాటికి ఝరియాలోని పెద్ద బొగ్గుగనులలో త్రవ్వకం ప్రారంభమైంది.

ఇదిలా వుండగా టీ తోటల పెంపకం విశేషంగా అభివృద్ధి చెందనారంభించింది. 1839లో ''అస్సాం టీ'' పేరిట మొట్టమొదటి బ్రిటిషు టీ కంపెనీ స్థాపించబడింది. ప్రారంభంలో అనేక యిబ్బందులు ఎదురైనప్పటికీ బ్రిటిషు పెట్టుబడులు అధికం కావడంతో టీ పరిశ్రమ సర్వతోముఖాభివృద్ధి చెందింది. టీ తోటలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు, బానిసలకూ మధ్య పెద్ద తేడాలేదు. ఈ అర్థబానిసలు కూడా అభివృద్ధి చెందుతున్న భారత కార్మికవర్గంలో ఒక భాగమే.

కలకత్తాకు సమీపాన వున్న రిష్రా వద్ద ఆక్లండ్ అనునాతడు 1854లో ఇండియాలో మొదటి జనపనార మిల్లును స్థాపించాడు.

అందువలన బ్రిటిష్ పెట్టుబడిదారులు భారత దేశంలో పరిశ్రమలు స్థాపించడానికి ఉత్సాహం చూపారు. అందునా జనపనార, బొగ్గుగనులు, టీ తోటలపెంపకం మొదలైన పరిశ్రమలలో వీరు అధికంగా పెట్టుబడులు పెట్టారు. బ్రిటిష్ పెట్టుబడులకు కలకత్తా కూడలి కాగా, భారతీయ పెట్టుబడులకు బొంబాయి కేంద్రస్థానమైంది.

యూరపులో కూడా పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి వలన పెద్ద పెద్ద పరిశ్రమల ధాటికి తట్టుకొనలేక గృహ పరిశ్రమ నాశనమై అనేకమంది చేతి పనులవారు, వృత్తి కళాకారులు తను వృత్తులను వదిలి వేయవలసి వచ్చింది. కాని, ఇంగ్లండు తదితర అభివృద్ధి చెందిన యూరపు దేశాలలోని పనులు పోగొట్టుకున్న చేతివృత్తుల

వారు, వృత్తి కళాకారులు పట్టణాలను వదలి పల్లె ప్రాంతాలకు తరలి పోవలసిన అవసరం గాని, పరిస్థితులుగానీ లేవు. పనులు పోగొట్టుకొనిన వారందరూ పెద్దపెద్ద పరిశ్రమలలో పనులు సంపాదించుకోగలిగారు. అతి ప్రాచీనమైన నైపుణ్యం. పట్టణ వాసుల లక్షణాలు కల్గిన వీరందరూ ఆధునిక పరిశ్రమలలో శ్రామికులుగా ప్రవేశించారు. వీరు పెట్టుబడా దారీ విధాన అభివృద్ధితో బాటు వేగంగా సంఘటితమై ఆధునిక కార్మిక వర్గంగా రూపొందారు.

ఈ విషయంలో భారతదేశంలోని కార్మికుల పరిస్థితి ఇంగ్లాండులోని పరిస్థితులకు పూర్తి భిన్నంగా వున్నది. వలస వాదుల ప్రయోజనాల కొరకు భారత దేశంలో సంప్రదాయ సిద్ధంగా వస్తున్న చేతిపనులు, కుటీర పరిశ్రమలు నాశనం చేయ బడ్డాయి. యూరపులో పనులు పోగొట్టుకున్న చేతిపనుల వారందరూ పరిశ్రమలలో తిరిగి పనులు సంపాదించుకోగలిగారు. కాని భారతదేశంలో యూరపులోవలె కుటీర పరిశ్రమల స్థానంలో ఆధునిక పరిశ్రమలు అభివృద్ధి చెందలేదు. అందువలన తమ వృత్తులను కోల్పోయిన చేతివృత్తుల వారందరూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై ఆధారపడి వ్యవసాయ కార్మికులుగానూ, దున్ను కోవడానికి భూమిలేని పేదరైతులుగానూ తను జీవనాధారాన్ని సంపాదించుకోవలసి వచ్చింది. తరువాత రోజుల్లో దేశంలో రైల్వేలు ప్రవేశపెట్టబడటం. అక్కడక్కడ చెదురుమదురుగా పరిశ్రమలు స్థాపించబడటం జరిగింది. గ్రామాలలో దుర్భర దారిద్ర్యానికిలోనై అనేక కష్టాలననుభవిస్తూ, భారతీయ సమాజంలో అట్టడుగున ఉన్న ప్రజానీకం ఈ ఆధునిక పరిశ్రమలలో కార్మికులుగా ప్రవేశించింది.

ప్రాచీన కుటీర పరిశ్రమలు విచ్ఛిన్నం కావడానికి, పాక్షికంగా నైనా వాటి స్థానంలో ఆధునిక పరిశ్రమలు స్థాపించబడడానికి మధ్య రెండు మూడు తరాల అంతరం సంభవించింది.

ఈ కార్మికులలో అత్యధికులు నైపుణ్యం లేనివారే. క్రొత్తగా గ్రామాల నుండి వచ్చినవారవడం చేత కుటుంబం బాధ్యతలుండేవి. కొద్దిగా అయినప్పటికీ భూమికోసం పెరపెరలాడేవారు. రుణభారం అధికంగా వుండేది. నవ భారతంలోని పట్టణ కార్మికుడు వృత్తులను పోగొట్టుకున్న చేతివృత్తుల వారినుండి వచ్చిన వాడుకాదు. పట్టణ కార్మికులు దాదాపు పేదరైతాంగం నుండి వచ్చినవారేనని చెప్పవచ్చు. వృత్తులను కోల్పోయిన చేతివృత్తులవారు తిరిగి భూమిని ఆశ్రయించారు. ఈ విధంగా భూమిని దున్నుకోవడానికి అలవాటుపడిన చేతివృత్తులవారు ఆధునిక పరిశ్రమలవతరించి తిరిగి పట్టణాలకు చేరడానికి మధ్య రెండు మూడు తరాలు గతించాయి.

ఇండియాలో సాధారణ పారిశ్రామిక అభివృద్ధి క్రమం నిరోధించ బడింది. సాధారణంగా పరిశ్రమాభివృద్ధి చేతి వృత్తులతో ప్రారంభమై వస్తువుల సామాన్య ఉత్పత్తి, కార్ఖానా పరిశ్రమ (చిన్న ఫ్యాక్టరీల ద్వారా ఉత్పత్తి), యంత్ర పరిశ్రమ అనే వివిధ దశలను దాటి విస్తృత ఉత్పత్తి దశకు చేరుకుంది. కాని, భారతదేశంలో పరిశ్రమాభివృద్ధి ఈ క్రమంలో జరుగలేదు. అందువలన భారత కార్మికుడు పారిశ్రామిక శిక్షణ పొంది యుండలేదు. అందుకే భారత కార్మికుడిలో శ్రామికవర్గ సంప్రదాయాలు ప్రారంభంలో కొరవయ్యాయి.

వలస అర్ధవలసదేశాలలోని కార్మికవర్గాలకున్న కొన్ని ప్రత్యేక లక్షణాలు, ఆయా దేశాలలో స్వతంత్ర కార్మికవర్గ ఉద్యమం, శ్రామికవర్గ సిద్ధాంతం ఆవిర్భవించడానికి కారణభూతమయ్యాయి. ఈ వలస దేశాలలోని శ్రామికులలోఅధిక సంఖ్యాకులు పేదరికంలో మ్రగ్గుతున్న గ్రామీణ ప్రాంతాలనుండి వచ్చేవారు. ఈ కార్మికులు పరిశ్రమలలో పనిచేస్తున్నప్పటికీ గ్రామాలతో సంబంధాలను కొనసాగిసారు. (షాంగాయ్, కలకత్తా, బొంబాయి వంటి కొన్ని పెద్ద పారిశ్రామిక కేంద్రాలను మినహాయించి) మొదటి తరానికి చెందిన శ్రామిక వర్గం మాత్రమే విస్తృతమైన ఉత్పత్తిలో నిమగ్నం కావడం దాదాపు అన్ని వలస దేశాలలోనూ సర్వసాధారణ విషయమైంది. మిక్కిలి అభివృద్ధి చెందిన వలస దేశాలలో కూడా నానాటికీ దిగనాసిల్లుతున్న చేతివృత్తులను వదలవలసిరావడంతో వినాసనానికి గురయినవారు అధిక సంఖ్యలో వున్నారు. దారిద్ర్యాన్ననుభవిస్తున్న వృత్తి కళాకారులు, కొద్ది ఆస్తులకు యజమానులుగా వున్నవారు కార్మికవర్గంలో సంకుచిత భావాలను ప్రవేశ పెట్టడానికి ప్రయత్నాలు చేసారు. ఇందువలన వలస దేశాలలోని కార్మిక వర్గ ఉద్యమంలో జాతీయ సంస్కరణవాద భావాలు చోటుచేసుకోగలిగాయి.

ఫ్యూడల్ వ్యవస్థ ఛిన్నాభిన్నం కావడానికి సుదీర్ఘకాలం పట్టడం, పెట్టుబడిదారీ విధానం త్వరితగతిన అభివృద్ధి చెందకపోవడం, పాత ఉత్పత్తి విధానం అంతరించి, దాని స్థానంలో ఒక నూతన ఉత్పత్తి విధానం

అవతరించడానికి చాలా కాలం పట్టడం వలన ఉత్పన్నమైన అనేక సమస్యలు భారత కార్మికవర్గ అవతరణపై తమ ప్రభావాన్ని చూపాయి.

చేది వృత్తులను పోగొట్టుకుని జీవనాధారం కోల్పోయిన వారిని, గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేదలను కార్మికులుగా నియమించేటప్పుడు, గ్రామీణ స్థాయికి తగినట్లుగా వేతనాలు నిర్ణయించడం జరుగుతుండేది.

1807లో బానిస వ్యాపారం నిషేధించబడింది. 1833లో బానిస విధానమే రద్దు చేయబడింది. ఫలితంగా బ్రిటిషువారి అధీనంలో గయానా, వెస్టిండీస్, మారిషస్ వంటి వలసదేశాలు బానిస (శ్రమ)ల కొరతను తీవ్రంగా అనుభవించాయి. అందువలన ఈ వలసదేశాలలోని తోటలలో భారతదేశంలోని శ్రామికులను ప్రవేశ పెట్టడానికి ప్రయత్నాలు సాగాయి. దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తున్న అనేకమంది శ్రామికులు ఆయా వలస దేశాలకు చేరవేయబడ్డారు. భారత దేశంనుండి వలస పోయిన శ్రామిక వర్గం వలసవాదుల క్రూరమైన దోపిడీకి గురయింది.

తీవ్రమైన పేదరికాన్ని అనుభవిస్తున్న ప్రజలు పెద్దపెద్ద గ్రూపులుగా తమ స్వగ్రామాలను వదలి పొట్ట చేతబట్టుకొని (ఉద్యోగాన్వేషణలో) పనులకోసం క్రొత్తగా పెట్టుబడిదారీ పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలకు, గనుల త్రవ్వకం, టీ తోటలు అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలకు తరలిపోయారు.

బెంగాలులోని బెనారస్ డివిజన్‌లోని ఒక్క మీర్జాపూర్ తప్ప మిగిలిన జిల్లాలన్నింటిలో కనీసం కుటుంబాని కొక్కరైనా వలసపోయి వుంటారనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

ఆధునిక పరిశ్రమలకు భారతదేశంలో సుమారు 1850-1870మధ్య కాలంలోనే పునాదులు పడ్డాయి. అందువలన యీ కాలాన్ని కూడా భారత కార్మికవర్గ అవతరణలో భాగంగానే పరిగణించాలి.

1890 నాటికే భారత దేశంలో భారీ పరిశ్రమలు స్థాపించబడ్డాయి. ఫ్యాక్టరీలు, గనుల్లో మూడు లక్షల మంది, నూలు మిల్లులు, జనపనాల మిల్లులు, బొగ్గుగనుల్లో మరో రెండు లక్షలమంది పనిచేస్తున్నారు. నూలు మిల్లులు, జూట్‌మిల్లులు, బొగ్గుగనుల్లో పని చేసేవారు 11:6:3నిష్పత్తిలో వున్నారు. 1890నుండి మొదటి ప్రపంచయుద్ధం ప్రారంభమయ్యేనాటి వరకు అన్ని రంగాలలోనూ ప్రగతి ఒక క్రమపద్ధతిలో సాగింది. నూలు కదుళ్ళ ఉత్పత్తి రెట్టింపుకు పైగా పెరిగింది. విద్యుచ్ఛక్తితో నడిచే మగ్గాల సంఖ్య నాలుగున్నర రెట్లు పెరగగా, బొగ్గు త్రవ్వకం ఆరు రెట్లు పెరిగింది. సంసత్సరానికి సుమారు 800 మైళ్ళ పొడవుగల రైలు మార్గాలు నిర్మించబడ్డాయి.

19వ శదాబ్దాంతంలో బ్రిటిషు పెట్టుబడిదారుల గుత్తాధిపత్యం క్రింద జనపనార ఫ్యాక్టరీలు అభివృద్ధి చెందడం ప్రారంభమైంది. 1913-14 మధ్య కాలంలో ఈ ఫ్యాక్టరీల సంఖ్య 64కు చేరుకుంది. ఈ ఫ్యాక్టరీలలో సుమారు 2,16,000 మంది కార్మికులు పనిచేస్తున్నారు. బెంగాలుతో పాటు దేశంలోని యితర ప్రాంతాలలోకూడా పరిశ్రమలు వృద్ధిచెందాయి. భారతీయ పెట్టుబడి దారుల గుత్తాధిపత్యం క్రింద 19వ శతాబ్దం మధ్యకాలంలోనే నూలుబట్టల పరిశ్రమ ముఖ్యంగా బొంబాయిలో అభివృద్ధి చెందసాగింది. 20వ శతాబ్దం ప్రారంభంలో పరిశ్రమ మరింత అభివృద్ధి సాధించింది. 1886లో 95మిల్లుల్లో 74వేలమంది కార్మికులు పనిచేస్తున్నారు. ఈ అంకెలను పరిశీలించినట్లయితే, యిరవై సంవత్సరాల కాలంలో (1886-1905)పరిశ్రమ ఎంతగా అభివృద్ధి చెందిందీ స్పష్టమవుతుంది.

బొగ్గు పరిశ్రమ కూడా గణనీయంగా అభివృద్ధి చెందింది. 1896-1900 మధ్య కాలంలో 61,367మంది కార్మికులతో 191బొగ్గుగనుల్లో త్రవ్వకాలు జరుగుతుండగా, 1901-1905 మధ్యకాలంలో 82,186 మంది కార్మికులు 279 బొగ్గుగనుల్లో త్రవ్వకాలు సాగిస్తున్నారు. 1911-1915 మధ్య కాలంలో ఈ బొగ్గు పరిశ్రమ విశేషంగా పురోగమించింది. ఈ కాలంలో 1,28,884 మంది కార్మికులు 554గనుల్లో త్రవ్వకపు పనులు సాగిస్తున్నారు.

-1901-1911 మధ్య కాలంలో గృహ నిర్మాణ పరిశ్రమలో 18.2 శాతం, రవాణా రంగంలో 29.4శాతం కార్మిక శక్తి పెరిగింది.

ప్రారంభదశలో ఏకబిగిన 15,16 గంటలు పని చేయడం సర్వసాధారణమైన విషయం.

జిన్నింగ్ ఫ్యాక్టరీలలోని కార్మికులు రోజుకు 17,18 గంటలు పనిచేయడం, బియ్యపు మరలు, పిండి

మరలలో అప్పుడప్పుడు 20 నుండి 22గంటలు పని చేయవలసి వస్తోంది. ప్రింటింగ్ ప్రెస్‌లలో కార్మికులు వరుసగా ఏడురోజులు, రోజుకు 22గంటల చొప్పున పనిచేస్తున్నారు.

ఫ్యాక్టరీ ప్రారంభమయ్యే సమయానికి అంటే ఉదయం 4 గంటలకు కార్మికులందరు ఫ్యాక్టరీ వద్దకు చేరుకోవాలి. వారికి టైం తెలియదు. అందువలన స్త్రీలు, పురుషులు ఉదయం (తెల్లవారుఝామున) 3గంటలకే ఫ్యాక్టరీకి వస్తారు.

ఈ పరిస్థితులలో చివరకు 1881 సం॥లో మొదటి భారత ఫ్యాక్టరీల చట్టం అమలులోకి వచ్చింది. 7సం॥ల లోపు బాలలను ఫ్యాక్టరీలలో నియమించడాన్ని ఈ చట్టం నిషేధించింది. ఈ చట్టం ప్రకారం 7-12సం॥ల మధ్య వయస్సు కల్గిన బాలలు 9గంటలకు మించి పనిచేయడానికి వీలులేదు.

భారతదేశంలోని శ్రామికులు చెరకు సమృద్ధిగా పండే బ్రిటిషు వలస దేశాలయిన ఆఫ్రికా, వెస్టిండీస్‌లకు వలసపోయారు.

1757సం॥లో జరిగిన ప్లాసీ యుద్ధం నాటికి 13కోట్లుగా నున్న దేశ జనాభా విపరీతంగా పెరిగి 1881 నాటికి 25కోట్ల 40 లక్షలకు చేరుకోవడంతో భూమిలేని పేద ప్రజల్లో నిరుద్యోగం ప్రబలిపోయింది.

1830సం॥లో కొందరు కార్మికులు ఒక గ్రూపుగా ఐసిల్-డి-బోరగిన్ అనే ఫ్రెంచివారి వలసకు పంపబడ్డారు.

1834-37సం॥ల మధ్య కాలంలో 17వేల మంది భారత కార్మికులు దేశాన్ని వదిలి పెట్టి పోయారు.

మారిషస్, బ్రిటిషువారి ఆధీనంలోని గయానా, ట్రినిడాన్, జమైకా ద్వీపాలు చక్కెర ఉత్పత్తికి ప్రసిద్ధి గాంచాయి.

బానిసవ్యాపారం నిషేధించబడడంతో స్వతంత్రులైన బానిస కార్మికులు చెరకు తోటలలోనూ, చక్కెర మిల్లులలోనూ పని చేయనిరాకరించదు.

భారత దేశంలోని భూమి లేని పేద ప్రజలను యీ వలసలలో కార్మికులుగా పనిచేయడానికి దిగుమతి చేసుకున్నారు. ఈ విధంగా వలస వచ్చిన కార్మికులకు తమ శక్తిని తమ యిష్టం వచ్చినట్లుగా అముకునే స్వాతంత్ర్యం లేక పోవడం వలన వీరిని ''స్వతంత్ర కార్మికులు''అనడానికి వీలులేదు.

-1842-1870 సం॥ల మధ్య కాలంలో వివిధ వలసలకు వెళ్లిపోయిన పురుషులు, స్త్రీలు, బాలల సంఖ్య ఈ క్రింది విధంగా వున్నది.

| వలస | పురుషులు | స్త్రీలు | బాలలు | మొత్తం |
|---|---|---|---|---|
| మారిషస్ | 2,43,853 | 63,459 | 44,089 | 3,51,401 |
| బ్రిటిష్ గయానా | 53,323 | 16,983 | 9,385 | 79,691 |
| ట్రినిడాడ్ | 28,130 | 9,280 | 5,209 | 42,519 |
| జమైకా | 10,169 | 3,233 | 1,914 | 15,169 |
| బ్రిటిష్ వెస్టిండీస్ దీవులు ధురియా క్రోయిక్స్ | | | | 7,021 |
| ఫ్రెంచి ''రి యూనియన్'' | | | | 15,005 |
| ఫ్రెంచివారి ఆధీనంలోని వెస్టిండీస్ దీవులు | | | | 16,341 |
| దక్షిణాఫ్రికాలోని నాటల్ | | | | 6,448 |
| **మొత్తం** | | | | **5,33,595** |

-19వ శతాబ్దానికి భారతదేశం నుండి వలసపోయిన కార్మికుల సంఖ్య 70 లక్షలకు చేరుకుంది.

### కిడ్నాపింగ్

విపరీతంగా లోడ్ చేయబడిన సామానులు చేరవేసే ఓడలలో పశువులవలె కుక్కి కార్మికులను యితర దేశాలకు చేరవేస్తుండేవారు. ఈ కూలీలు చాలా నీచంగా చూడబడుతుండేవారు. వీరికి కడుపునిండా తిండి కూడా దొరికేది కాదు. ఇక వైద్య సదుపాయం గురించి చెప్పనే అక్కరలేదు. దురదృష్టవంతులైన ఈ

కార్మికులలో కొందరు తమ గమ్యాన్ని చేరకుండానే మార్గమధ్యంలోనే మృత్యువాతబడుతుండేవారు. గమ్యాన్ని చేరిన వారు తీవ్రంగా అలసట చెంది ఉండుటవలన శారీరకంగానూ, మానసికంగానూ దిగజారి పోయారు. వలస దేశాలలోని పరిస్థితులకు అలవాటు పడడం వారికి ఒక అగ్ని పరీక్షగా తయారయింది.

కొన్ని దేశాలలో కార్మికులు రోజుకు 18గంటల వరకు కూడా పని చేయవలసి వుంది.

బ్రిటిషు ఆధిపత్యంలో వున్న గయానాలోని డెవాన్‌షైర్ కాసిల్ చెరకు తోటలలోని కార్మికులు తమ జీవన పరిస్థితులను గురించి పై అధికారులకు తెలియ జేయడం కోసం జార్జిటౌన్‌కు తరలి పోయారు. 'న్యాయం చేకూర్చవలసిందిగా మొరపెట్టుకున్న కార్మికులపై పోలీసుకు పైశాచికంగా దాడులు చేసారు. పోలీసు కాల్పులలో ఐదుగురు కార్మికులు మృతి చెందగా మరో తొమ్మిదిమంది గాయ పడ్డారు. అనేక మంది అరెస్టు చేయబడ్డారు.

19వ శతాబ్దం ప్రారంభంలోనే భారతదేశంలో తోటల పెంపకం ఆరంభమైంది.

యూరపు దేశవాసులకు, భారతీయులకు టీ ఉత్పత్తిని గురించి తెరియనప్పటకీ 1815 ప్రాంతంలో ఈస్టిండియా కంపెనీ తన లాభాలలో అధికభాగం చైనాతో టీ వ్యాపారం ద్వారా సంపాదించింది. 1833లో చైనాతో వ్యాపారంపై ఈస్టిండియా కంపెనీ గుత్తాధి పత్యం అంతంకావటం, ఈస్టిండియా కంపెనీ టీ వాడకాన్ని ఇండియాలోప్రవేశపెట్టడానికి దారి తీసింది.

భారత దేశంలో ఉత్పత్తియైన తేయాకు 1838సం॥లో ప్రప్రథమంగా లండన్‌లో అమ్మబడింది. భారతదేశంలో తేయాకు ఉత్పత్తిని అభివృద్ధి చేయడంకోసం మిక్కిలి పెద్దదయిన అస్సాం కంపెనీ 2 లక్షల పౌండ్ల పెట్టుబడితో లండన్‌లో ప్రారంభించబడింది. తేయాకు తోటల పెంపకం విస్తృతంగా కొనసాగింది. కాని అస్సాంలోనూ, బెంగాల్‌లోని డార్జిలింగ్ పరిసర ప్రాంతాలలోనూ యీ తోటల పెంపకం బాగుగా అభివృద్ధి చెందింది.

తేయాకు తోటలు వెనుకబడిన కొత్తప్రాంతాలలో నాటడం వలన సాధారణంగా కొన్ని వందల మైళ్ళ దూరంలోని జనసమ్మర్ధమైన జిల్లాల నుండి కార్మికులకు తీసుకురావలసిన అవసరం యేర్పడింది.

డార్జిలింగ్ జిల్లాలో స్థానికంగా వున్న వ్యవసాయ కార్మికులతోపాటు నేపాల్‌లోని వ్యవసాయ కార్మికులు టీ తోటల యజమానులకు విధేయులైన ఒక బల వత్తరమైన కార్మిక శక్తిగా రూపొందారు. కాని, అస్సాంలోని టీ తోటలలో ప్రధానంగా యితర ప్రదేశాలనుండి వచ్చిన కార్మికులే పనిచేస్తున్నారు. బీహార్‌నుండి ఆదిమ జాతులవారిని, యితర ప్రజలను, ఆనాటి యునైటెడ్ ప్రావిన్సెస్, సెంట్రల్ ప్రావిన్సెస్‌నుండి శ్రామికులను దిగుమతి చేసుకుంటూండేవారు.

1857సం॥లో నెలకు 2 1/2రూ॥ల జీతానికే కార్మికుడు దొరుకుతుండగా కొద్దికాలంలోనే నెలకు 4రూ॥లు అంతకంటే ఎక్కువజీతం యివ్వనిదే కార్మికులు లభించని పరిస్థితు లేర్పడ్డాయి.

1903సం॥లో కాఫీ తోటలలో సుమారు 82వేల మంది శ్రామికులు పని చేస్తున్నారు. టీ తోటలలోని కార్మికుల సంఖ్యమరింత ఎక్కువగా వున్నది. టీ తోటలలోని కార్మికుల సంఖ్యలో పెరుగుదలను ఈ క్రింది పట్టిక ద్వారా పరిశీలిద్దాం.

భారత తేయాకు పరిశ్రమలో కార్మికుల సంఖ్యలో పెరుగుదల

| **సం॥** | **శాశ్వత కార్మికులు** | **తాత్కాలిక కార్మికులు** | **మొత్తం** |
|---|---|---|---|
| 1895 | 4,50,926 | 1,02,895 | 5,53,817 |

1928 సంవత్సరంలో తేయాకు తోటలలో పనిచేస్తున్న 9,06,787 మంది శ్రామికులలో ఒక్క అస్సాంలోనే 5,44,193 మంది పనిచేస్తుండగా, బెంగాలులోని తేయాకు తోటలలో 1,85,399 మంది, పోగా మిగిలిన వారు దక్షిణ భారతం తదితర ప్రాంతాలలో పనిచేస్తున్నారు.

బ్రిటిషు యజమానులు ఏవిధమైన సంబంధంలేని స్త్రీ పురుషులకంటే భార్యాభర్తలను తమ తోటలలో నియమించినట్లయితే లాభసాటిగా వుంటుందని భావించారు. సర్దారులు మోసపూరితమైన పద్ధతుల ద్వారా

వివాహం కాని స్త్రీ పురుషులను మత్తులో ముంచి బలవంతంగా భార్యాభర్తలుగా వుండేటట్లు చేసేవారు.

పారిపోతున్న కార్మికులను పట్టుకొనవలసిందిగా యజమానులు అనాగరికులు, పరమ క్రూరులు అయిన కొండజాతివారిని ప్రత్యేకంగా కోరారు. కూలీలు గనుక పట్టుబడనట్లయితే వారిని కట్టివేసి కొరడాలతో కొట్టేవారు. ఈ కూలీలను పట్టుకొన్న వారికి యిచ్చే బహుమతి సొమ్మును జరిమానాగా పరిగణించి పట్టుబడిన కార్మికులకు భవిష్యత్తులో చెల్లించే జీతాల నుండి మినహాయించేవారు.

1921లో దేశ వ్యాప్తంగా బ్రిటిషు సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా సహాయ నిరాకరణోద్యమం ఉదృతంగా సాగుతున్న సమయంలో టీ తోటలలో పని చేస్తున్న వేలకొలది శ్రామికులు యీ బానిస సంకెళ్ళను త్రెంచుకుని తమ స్వస్థలాలకు చేరుకోవాలని నిర్ణయించుకున్నారు. స్త్రీలు, పురుషులు, బాలలు కొరడా దెబగిలు తినడంతోబాటు టీ తోటల యజమానుల అనాగరిక అమానుష ప్రవర్తనను అనుభవించారు. చెప్పలేని దారుణాలను భరించారు. అన్ని విధాలైన అసౌకర్యాలను సహించారు. వారు తమ స్వగ్రామాలకు తిరిగి వెళ్ళలేమనే నిర్ణయానికి వచ్చారు.

తేయాకు తోటలలో పనిచేస్తున్న కార్మికుల్లో ట్రేడ్ యూనియన్ల నిర్మాణము, అవగాహన చాలా ఆలస్యంగా అభివృద్ధిచెందాయి. కార్మికులు తమ స్వగృహాలనుండి మిక్కిలి దూరంగా వుండడం వలన ఏర్పడిన భయంకరమైన ఒంటరితనం, అజ్ఞానం, నిరక్షరాస్యత, యీ తోటలకు వెలుపల వున్న రాజకీయ వాదులతోనూ, ట్రేడ్ యూనియన్ కార్యకర్తలతోనూ సంబంధాలు పెట్టుకోనడం కష్ట సాధ్యమవడంతో బాటు, కార్మికులు సంఘటితం కావడానికి చేసే ప్రయత్నాలను తీవ్రంగా అణచి వేసే యజమానుల వైఖరి వలన యీ టీ తోటలలోని కార్మికులలో ట్రేడ్ యూనియన్ చైతన్యం అభివృద్ధి చెందడం చాలా ఆలస్యమైంది. అయినప్పటికీ తమపై సాగుతున్న దోపిడీకి, అవమానాలకు, చిత్రహింసలకు, యిలా అనేక రకాలయిన హింసాయుత పద్ధతుల ననుసరిస్తున్న బ్రిటిషు యజమానుల దుర్మార్గాలకు వ్యతిరేకంగా ప్రతిఘటన సాగించాలనే ఆలోచన వారిలో ప్రారంభమై క్రమక్రమంగా పరిణతిచెంది సంఘటితంగా తమ ప్రయోజనాలను పరిరక్షించు కోవాలనే ఉన్నత స్థాయి చైతన్నాన్ని వారు పొందారు.

1921మే నెలలో కార్మికులందరు సామూహికంగా పనులు మానివేసి తేయాకు తోటలను వదిలివెళ్లాలని నిశ్చయించుకున్నారు. కార్మికులు తమ ప్రయోజనాలను పరిరక్షించుకోవాలనే ఉన్నత స్థాయి చైతన్యానికీ సంఘర్షణలు చెలరేగి 96మంది కార్మికులకు కఠిన కారాగారవాస శిక్ష విధించబడింది. 1925-26 మధ్య కాలంలో 24మంది కార్మికులు శిక్షించబడ్డారు.

కార్మికులు సామూహికంగా తేయాకు తోటలను వదలి వెళ్లటంతో కలవరపడిన యజమానులు పాలకులతో కలిసి కార్మికులు తమ స్వగృహాలకు వెళ్లకుండా చేసేందుకు కుట్రపన్నారు. కరీంగంజ్ వద్ద రైల్వేలలోని యూరోపియన్ అధికారులు కూలీలకు టిక్కెట్లు యివ్వవద్దని ఆదేశించడంతో వారు కాలినడకన ప్రయాణం కొనసాగించడానికి నిర్ణయించుకున్నారు.

కానీ చాంద్‌పూర్ చేరుకోగానే వారు అక్రమంగా నిరగింధించబడ్డారు. 1921మే 17వ తేదీన వెయ్యిమంది కూలీలు గ్యాలండో వద్ద రైలు ఎక్కారు. కానీ ఫరీదాపూర్ జిల్లామెజి స్ట్రేట్ పై అధికారులనుండి ఆదేశాలున్నాయని చెప్పి వారిని నిలిపివేశాడు. వారందరు స్టేషన్ ప్లాట్ ఫారంమీదనే రాత్రి అంతా గడపవలసి వచ్చింది.

మార్గ మధ్యంలో అనేక మంది కలరా సోకి చనిపోయార. కొందరు అలసట భరించలేక, మరికొందరు తిండిలేక ప్రాణాలు కోల్పోయారు.

చాంద్‌పూర్ రైల్వే స్టేషన్ వద్ద మరో మూడువేలమంది కార్మికులు నిలిపివేయబడ్డారు.

కూలీలు అధిక సంఖ్యలో పనులు వదలివేసి గృహోన్ముఖులవడానికి సహాయ నిరాకరణోద్యమమే కారణమని బ్రిటీషు ప్రభుత్వ, నిందించింది.

కాంగ్రెస్ ప్రణాలికలో కార్మికవర్గపు సమస్యలు ఏదీ చోటు చేసుకోలేక పోయాయి.

1857లో జరిగిన మహోజ్వలమైన సిపాయిల తిరుగుబాటు తరువాత దేశంలో రైతులు చాలా

తిరుగుబాట్లు చేసారు. నీలిమందు తోటల రైతులు, సంతాలులు, మహారాష్ట్రరైతులు, మలబార్ తీరంలోని మోప్లా తెగవారు చేసిన తిరుగుబాట్లు చెప్పుకోదగ్గవి. చెదురుమదురుగా ఒకదాని కొకటి సంబంధం చేకుండా జరిగిన ఈ తిరుగుబాట్లు చాలా వరకు భారత ప్రజలను ప్రభావితం చేసాయి.

1914నుండి 1918 వరకు జరిగిన సామ్రాజ్యవాద యుద్ధం వలన కార్మికులలో కొత్త చైతన్యం వచ్చింది. రష్యాలో సామాజిక విప్లవం కార్మికులను బాగా ప్రభావితం చేసింది. ప్రపంచ యుద్ధం వలన ఏర్పడిన వినాశనం తరువాత యూరోప్‌లో కార్మికవర్గ పోరాటాల వెల్లువ విజృంభించింది. ఈ సమయంలో సంఘటితమూ చైతన్య వంతమూ అయిన ట్రేడ్ యూనియన్ ఉద్యమం నిర్మించుకొనటానికి భారతదేశంలో అనువైన పరిస్థితులు ఏర్పడ్డాయి. అప్పటినుండీ భారతదేశంలో కార్మికోద్యమం క్రమంగా అభివృద్ధి చెంది పటిష్టవంతంగానూ, చైతన్య వంతంగానూ పురోగమిస్తోంది.

భారత కార్మికోద్యమాన్ని స్థూలంగా మూడు దశలుగా విభజించవచ్చు. మొదటిదశ 1850 నుండి 1900 వరకు కార్మికోద్యమ ప్రారంభదశగా పేర్కొన వచ్చు. 1901 నుండి 1914 వరకు ట్రేడ్ యూనియన్లు నిర్మించుకొనేదశ. 1915 నుండి చైతన్యవంతమూ సంఘటితమూ అయిన ట్రేడ్ యూనియన్లు అభివృద్ధి చెంది కార్మికవర్గం రాజకీయాలలో పాల్గొనేదశ.

***పోరాటంలో మొదటి దశ***

బెంగాల్‌లోని విద్యాధికులలో కొంతమంది కార్మకుల సంక్షేమం కోసమని పని చేయటానికి ముందుకు వచ్చారు. వారిలో బ్రహ్మసమాజ సభ్యులైన శశిపాద బెనర్జీ ప్రముఖులు. 1874లో ఆయన కార్మిక సమస్యలు వ్యక్తం చేయడానికి, కార్మికులలో చైతన్యం తీసుకురావడానికి ''భారత శ్రమజీవి'' అనే మాసపత్రికను కలకత్తా సమీపంలోని బారా నగర్‌నుండి ప్రచురించారు. మనకు రూఢిగా తెలిసిన సమాచారాన్ని బట్టి ఈ పత్రిక కార్మికుల సమస్యలను, హక్కులను గురించి ప్రచురించిన మొట్టమొదటి పత్రిక అని తెలుస్తుంది. నారాయణ్ మేఘాజీలోకుండే అనే ఆయన బొంబాయినుండి ''దీనబంధు'' అనే పత్రికను ఇదే లక్ష్యంతో నడిపారు. అయితే ఆ పత్రిక 1898లో వెలుగులోకి వచ్చింది. పత్రిక నడిపే ముంద శశిపాద్ బెనర్జీ 1870లో ''వర్కింగ్ మెన్స్ క్లబ్'' స్థాపించారు. ఇది కూడా భారత దేశంలో మొట్టమొదటిదే.

1884లో బ్రహ్మసమాజం బారానగర్‌లోని జూట్ కార్మికుల కోసం ఒక రాత్రి పాఠశాలను, సేవింగ్స్ బ్యాంకును స్థాపించింది.

1872లో మరో బ్రహ్మసమాజ ప్రచారకుడు పి.సి. మజుందార్ బొంబాయిలో కార్మికులు నివసించే ప్రాంతాల్లో ప్రాథమిక విద్యావ్యాప్తికోసం 8 రాత్రి పాఠశాలలు నిర్వహించారు.

ఫ్యాక్టరీల్లో పని చేస్తున్నప్పటికీ వారు పారిశ్రామిక కార్మికులుగా కొత్త జీవితం సాగించడానికి ఇంకా అలవాటు పడలేదు. తక్కువ జీతాలు, ఎక్కువ పని గంటలు వుండటం వలన శాశ్వతంగా కార్మికుడిగా పనిచేయాలా వద్దా అనే మీమాంసలో వారు వుండేవారు. ఎప్పటినుండో గ్రామీణ జీవితానికి అలవాటు పడటం వలన, ఇంకా వారికి గ్రామాల్లో కొద్దోగొప్పో భూమి వుండటం వలన వారి మనస్సెప్పుడూ గ్రామాలకి తిరిగి పోవడం మీదనే లగ్నమై వుండేది. పారిశ్రామిక కేంద్రాల్లో అమానుష దోపిడీకి వ్యతిరేకంగా తాత్కాలికమైన పోరాటం చేసి తిరిగి తమ గ్రామాలకు కార్మికులు వెళ్లేవారు.

ఇంతవరకు అనేక చోట్లనుండి సేకరించిన సమాచారాన్ని బట్టి భారతదేశంలో కొత్తగా ఏర్పడిన రైల్వేలలో కార్మికులు మొట్టమొదటగా సమ్మె చేసారని తెలుస్తోంది. 1862 ఏప్రిల్, మే నెలలలో హౌరా స్టేషన్‌కి చెందిన 1200మంది కార్మికులు 8 గంటలు పనిదినం సమస్యపై సమ్మెలో పాల్గొన్నారు. రైల్వేలు మన దేశంలో 1853లో ప్రారంభించబడినాయి. ఈ పనిశ్రమ ప్రారంభించిన 9 సంవత్సరాలలోనే సమ్మె జరగటం అత్యంత ముదావహమైన విషయం. చికాగోలో కార్మికులు నిర్వహించిన చారిత్రాత్మకమైన మేడే పోరాటానికి 24 సం॥లు ముందు భారతదేశంలోని కార్మికులల్లో ఒక భాగం 8గంటల పనిదినం కోసం పోరాటం చేయడం చరిత్రకంగా ఒక గొప్ప సంఘటన అని గుర్తించాలి.

ఈ సమ్మెకు ముందు రెండు సమ్మెలు జరిగాయి. 1823లో కలకత్తాలో పల్లకీ బోయీలు, 1853లో సరుకులు రవాణా చేసే విభాగంలోని పోర్టర్లు సమ్మెచేసారు. తరువాత 1862 సెప్టెంబరులోస ఎద్దులబండ్ల

తోలేవారు సమ్మెచేసారు. 1866లో బొంబాయి మునిసిపల్ కార్పోరేషన్‌లో మాంసం విక్రయించేవారు సమ్మెచేసారు. 1873లో అహమ్మదాబాద్‌లో ఇటుక పరిశ్రమలోని కార్మికులు, టైలర్లు సమ్మె చేసారు. అయితే అనేక వృత్తుల్లో పనిచేసే ఈ కార్మికులు సమ్మెలను 1862లో రైల్వే వంటి ఆధునిక పరిశ్రమలో చేసిన సమ్మెతో పోల్చరాదు.

బొంబాయిలోనూ, మద్రాస్‌లోనూ 1880 నుండి 1890వరకు 25 ముఖ్యమైన సమ్మెలు రికార్డు చేయబడ్డాయి. చిన్న సమ్మెలు చాలా తరచుగా జరిగాయి.

1897లో బొంబాయిలోని కార్మికులలో అశాంతి తీవ్రంగా వుంది. 19వ శతాబ్దం చివరి భాగంలో బొంబాయి, కాన్పూరు నగరాలలో ప్లేగు వ్యాధి వలన బొంబాయి పరిశ్రమలో కూలీల కొరత ఏర్పడింది. 1898లో బొంబాయి కార్మికులకు గిరాకీ హెచ్చడం వలన కార్మికులను వీధి కూడలుల్లో వేలం వేసి విక్రయించిన సందర్భాలు కూడా వున్నాయి. ఈ పరిస్థితులలో కార్మికులకు డిమాండ్ పెరగడం వలన జీతాలు ఎక్కువ ఇమ్మని మేనేజిమెంట్‌పై ఎక్కువ వత్తిడిచేసే అవకాశం కలిగింది. అన్నిచోట్లా పారిశ్రామిక అశాంతి నెలకొన్నది.

వలస పాలనలో పెంపొందిన ప్రాంతీయ అసమానతల వలన బెంగాల్, మహారాష్ట్ర, మద్రాస్ ప్రెసెడెన్సీలోని కొన్ని ప్రాంతాలు భారత దేశంలోని మిగతా ప్రాంతాలకంటే సాంఘికంగా, ఆర్థికంగా చాలా ముందుక పోయాయి. బెంగాల్‌లో కలకత్తా, మహారాష్ట్రలో బొంబాయి, మద్రాసు నగరాలు దేశఆర్థిక, రాజకీయ కార్యకలాపాలకు ప్రధాన కేంద్రాలై బయట ప్రపంచానికి, ప్రపంచ పెట్టుబడిదారీ మార్కెట్‌కు ముఖద్వారాలయ్యాయి.

నూతన శతాబ్ది ప్రారంభం నాటికే బెంగాల్, మహారాష్ట్రలలో జాతీయ వుద్యమం బాగా అభివృద్ధి చెంది, తరువాత దేశమంతటా జాతీయ చైతన్యం పెంపొందటానికి దోహదం చేసింది.

1914 చివరిలో భారతదేశంలో పారిశ్రామిక కార్మికుల సంఖ్య 9,53,973కు పెరిగింది.

1905లో బెంగాల్ విభజనతో ప్రారంభమైన స్వదేశీ ఉద్యమం బెంగాల్ సరిహద్దులకే పరిమితం కాలేదు. దాని ప్రభావం శ్రమజీవుల మీదేకాక మధ్యతరగతి, పెట్టుబడి దారీ వర్గాలమీద కూడా పడింది. బెంగాల్లో కర్మికవర్గం ఈ ఉద్యమ పరిధిలోకి వచ్చింది. అనేక కార్మికోద్యమాలు స్వదేశీ ఉద్యమ ప్రభావంతో ప్రతి ధ్వనించాయి. ఈ ఉద్యమం విభజన పరిమితులను అధిగమించి వలస పాలనకు వ్యతిరేకంగా ప్రజలలో చైతన్యం రగుల్కొల్పింది. మన జాతి రాజకీయ చరిత్రలో జాతీయ బూర్జువా నినాదాలతో నిర్వహించిన మొట్టమొదటి ప్రజావుద్యమంగా ఇది పరిణతి చెందింది.

1906 ఇదే సంవత్సరం ఆగస్టునెలలో జమాల్‌పూర్ రైల్వే వర్క్‌షాపులో యూనియన్ మరొక సమ్మె నిర్వహించింది. ఈ సారి సమ్మెను చేస్తున్న కార్మికులు పోలీసు దాడులను ప్రతిఘటించారు. 1906లో రైల్వే కార్మికులు చేసిన ఈ గణనీయమైన పోరాటం, మిగతా రైల్వేలోని కార్మికులను కూడా ఉత్సాహపరిచింది. చివరకు యిది 1907లో దేశ వ్యాపితంగా చాలా పెద్ద ఎత్తున మరో రైల్వే సమ్మె జరగడానికి దారి తీసింది.

1905 పెల్లుబికిన సామ్రాజ్యవాద వ్యతిరేక రాజకీయ పోరాటం సంరంభంలో బెంగాల్ కార్మికవర్గం గణనీయమైన పాత్ర నిర్వహించింది. ఇంత ప్రఖ్యాతి సంపాదించినా, వారిలో వర్గచైతన్యం సరిగా పరిణతి చెందక పోవటం వలన వారు జాతీయ బూర్జువా నాయకత్వం క్రింద కట్టుబడి వుండవలసి వచ్చింది.

1907లో ఈస్టిండియన్ రైల్వేలో పని చేసే రైల్వే కార్మికులు పెద్ద సమ్మెలు నిర్వహించారు. నవంబరు 18న రైల్వే గార్డులు సమ్మె నిర్వహించారు. సమ్మెలో పాల్గొన్న వారిలో చాలా మంది యూరోపియన్లు, ఆంగ్లోయిండియన్లు, అందులో భారతీయులు చాలా తక్కువమంది. సమ్మెలో పాల్గొన్న వుద్యోగుల కోర్కెలు ఆర్థిక పరమైనది. కానీ ఈ సమ్మె దేశాన్ని బాగా కదిలించింది. కార్మికుల సంఘటిత శక్తిని నిరూపించింది.

అసన్‌పోల్ రైల్వే స్టేషన్‌లో ప్రారంభమైన యీ సమ్మె, తూర్పున తుండులా వరకూ త్వరితంగా వ్యాపించింది. ఈ సమ్మెకు 43 అంశాల కోర్కెల పత్రం ప్రాతిపదిక. జీతాలు విపరీతంగా తగ్గించే ఫైనులు, ఫెనాల్టీల పద్ధతి పోవాలనీ, పని పరిస్థితులు మెరుగు పరచాలనీ, కాలాన్ని బట్టిగాక, మైళ్లను బట్టి జీతాల

చెల్లింపు జరగాలనీ వారు ప్రధానంగా కోరారు.

కలకత్తాకు ఒక్క ట్రైయిను కూడా రాకుండా సమ్మె విజయవంతమైంది. బెంగాల్, నాగపూర్ రైల్వేకి చెందిన ఒక రైలులో బిపిన్ చంద్రపాల్‌ను, మరి కొంతమంది ఖైదీలను అసన్ పోల్ నుండి కలకత్తాకు తీసుకురావాలని మేనేజ్‌మెంట్ ప్రయత్నించింది. సమ్మె చేసేవారు 200 మంది రైలు పట్టాలపై కూర్చొని ఆ ప్రయత్నాం భగ్నం చేశారు. హౌరాస్టేషనులో రైల్వే కార్మికులు కృత నిశ్చయంతో సమ్మె కొనసాగించి-ఒక్క ట్రైయిన్ కూడా స్టేషన్ నుండి కదలకుండా చేశారు. వందలమంది ప్రయాణీకులు ఆగిపోయారు. దాదాపు 300వాగన్లు నిలిచిపోయాయి. నవంబర్ 20 నాటికి అలహాబాదు, కాన్పూరు స్టేషన్లలో పని స్తంభించి పోయింది. హౌరా-కాల్కాలైనులో ఒక్క ట్రైను కూడా నడవలేదు. ఈ ప్రతిష్టంభన వలన కలకత్తా మిల్లుల్లో బొగ్గు కొరత ఏర్పడింది. కలకత్తా రేవు ప్రాంతంలో 1,000 ఖాళీ వ్యాగన్లు,400 సరుకునింపిన వ్యాగన్లు నిలిచివున్నాయి. బర్ద్వాన్, అసన్ పోల్, మొగల్ సరాయి, అలహాబాదు, తుండులా, కాన్పూరు, అంబాలా మొదలైన అనేక స్టేషన్లు సమ్మెతాకిడికి గురవటంతో అన్ని మార్గాల్లో రైళ్ల రాక పోకలు నిలిచిపోయాయి.

దాంతో రైల్వే అధికారుల, ప్రభుత్వ దమనకాండ ప్రారంభమయింది. రైల్వేస్టేషన్లలో సైన్యాన్ని, సాయుధ పోలీసులను దించారు. హౌరా స్టేషను సైన్యం అధీనంలో వుంచారు. పెద్ద సంఖ్యలో అసన్‌పోల్‌కు సైన్యం పంపారు.

ఈ విధంగా కార్మికులలో భయోత్పాతం కలిగించాలనే ప్రయత్నం బెడిసి కొట్టింది. సమ్మె బెంగాల్-నాగపూర్ రైల్వేకి కూడా వ్యాపించింది. ఈ లైనులో పని చేసే ఇంజను డ్రైవర్లను వేరే మార్గంలో పని చేయించాలని అధికారులు చేసిన ప్రయత్నాల వలన వారికి మిక్కిలి బాధ కలిగింది. గార్డులుకూడ సమ్మెలో ప్రవేశించారు. కానీ, ఈ సమ్మె 24 గంటలు మాత్రమే కొనసాగింది. రైల్వే అధికారుల ప్రతినిధులతోనూ, రైల్వే ఉద్యోగుల ప్రతినిధులతోనూ ఒక శాంతి కమిటీ ఏర్పాటై సమ్మెచేసే వుద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ యిచ్చింది.

ఈ స్టిండియన్ రైల్వేలో సమ్మె చేస్తున్న కార్మికులు కూడా బెంగాల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతిపాదించిన కన్సీలియేషన్ బోర్డుకు తమ డిమాండ్లను కూడా నివేదించడానికి అంగీకరించారు. ఈ ప్రతిపాదనకు రైల్వే అధికారులు కూడా ఆమోదించడంతో 1907, నవంబరు 28వ తేదీన సమ్మె విరమించబడింది.

ఈస్టిండియన్ రైల్వేలో 1907నవంబరు 18నుండి నవంమరు 28వ తేదీవరకూ పదిరోజులపాటు సాగిన యీ సమ్మె మూలంగా వైస్రాయ్ ప్రధాన కార్యాలయమున్న కలకత్తాకు భారతదేశంలోని యితర ప్రాంతాలతో సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి.

''ఇది బ్రిటిష్‌వాడి అధికారానికి తీవ్ర విఘాతం, ఈ దెబగితో ప్రభుత్వానికి తమ అమోఘమైన శక్తిమీద నమ్మకం సడలింది'' అని వ్యాఖ్యానించాడు.

1911 జనభా లెక్కల ప్రకారం, ఆనగర జనాభా 9,79,000. ఫ్యాక్టరీ చట్టం 1908,ప్రకారం నమోదయిన ఫ్యాక్టరీల సంఖ్య 168. 1906లో, జనాభాలో 34శాతం మంది పరిశ్రమలలోను, భవన నిర్మాణంలోను, రవాణాశాకలోనూ ఇతర చిన్న వృత్తుల్లోనూ పని చేస్తుండేవారు.

మహారాష్ట్రలో మరో ప్రత్యేకత వున్నది. మొగల్ చక్రవర్తులకు వ్యతిరేకంగా వీరోచిన పోరాటం చేసిన శివాజీని జాతీయ నాయకుడుగా ఆరాధించే వారు. శివాజీ పేరుతో బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరడ వలసిందిగా ఇచ్చే నినాదాలు ముస్లిములకంటే హిందువులను ఎక్కువగా ఉత్తేజపరచాయి. బొంబాయిలో పని చేసే మూడు లక్షల మంది కార్మికులు మతం, భాష, జాతి విషయంలో చాలా దగ్గరగా వుండటం వలన ఆ కాలంలో మహారాష్ట్రలో వుండే జాతీయోద్యమ స్వభావానికీ పరిణాయ దశకూ కార్మికుల పోరాటం కూడా సమానస్థాయిలో ఎదగడానికి అవకాశం కలిగింది. బొంబాయి కార్మిక వర్గం యొక్క ప్రత్యేక స్వభావ, వలన కలకత్తాలో కార్మిక వర్గం కంటే రాజకీయ పోరాటాలలో పాల్గొనడానికి ఎక్కువ అవకాశం దొరికింది.

కలకత్తాలో పని చేసే కార్మికులలో అత్యధిక సంఖ్యాకులు బెంగాలీయేతరులు కలకత్తా కార్మికవర్గం అనేక భాషలు మాట్లాడు తుండే వివిధ జాతులకు చెందిన నిరుపేద రైతులతో కూడుకొని వుండేది. వారు చాలమటుకు యునైటెడ్ ప్రావిన్స్, బీహారు, ఒరిస్సా తదితర ప్రాంతాల నుండి తరలి వచ్చారు. వారు

చిరకాలంగా జీవిస్తున్న తమ నివాస స్థలాలను పరిచయంలేని సరికొత్త చోట, కొత్తసాంఘిక కట్టుబాట్లు, ఆహారపు అలవాట్లలో కూడా చాలా తేడావుంది. ఎక్కడో దూరం వుండి వచ్చి తెలియని చోట పనిచేస్తున్న ఈ కార్మికులకు కలకత్తాలోనూ మొత్తం బెంగాల్‌లోనూ సాగుతున్న జాతీయోద్యమ వుద్యమంతోనూ సరైన సంబంధం ఏర్పడలేదు. కార్మికుల ఆర్థిక పోరాటాలు దాదాపు సర్వ వ్యాపిత స్వరూపాన్ని దాల్చిన బెంగాలులో 1905-1908 మధ్య కాలంలో, భారత దేశాన్ని వుగ్రూతలోగించిన జాతీయ భావాలు మరింత వున్నత స్థాయికి చేరుకున్నాయి. కాని, ఇటువంటి అనుకూల పరిస్థితులున్నప్పటికీ, బెంగాల్లో కార్మికవర్గ ప్రధానంగా అనేక జాతులకు చెందిన దవటం వలన కొత్త ప్రదేశంతో వారికి సరైన పరిచయం లేక పోవడం వలన, రాష్ట్రంలో ప్రబలంగా వున్న రాజకీయ ఉద్యమంలో కలవడానికి, కొంతతడబాటు పడింది. కానీ, ఆ ప్రాంతంలో పుట్టి పెరిగిన బెంగాలీ కార్మికులపై రాజకీయ ప్రభావం వున్నది. ఈస్ట్ బెంగాల్ రైల్వే, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రెస్, తదితర సంస్థల్లో బెంగాలీ కార్మికులు అధికంగా వున్నచూట చేసిన పోరాటాలలో ఈ విషయాన్ని స్పష్టంగా గమనించవచ్చు. రానురాను, కాలం గడచిన కొద్దీ బెంగాల్ కార్మికవర్గంలో వివిధ జాతులవారు వుండటం వలన జాతీయ సమైక్యతా భావం బలపడి ఉద్యమానికి దోహదం చేసింది. అనేక జాతులవారు అధిక సంఖ్యలో వుండటం వలన, బెంగాల్ కార్మిక వర్గంలో విస్తృత రాజకీయ దృక్పధాన్నీ, ఉన్నత చైతన్యాన్నీ కలుగ జేయటానికి అవకాశం ఏర్పడింది.

-బొంబాయి కార్మికవర్గంలో రాజకీయ అపరిపక్వత, నిర్మాణ రాహిత్యం వున్నప్పటికీ, అక్కడ పరిస్థితుల ప్రభావం, కార్మికవర్గం రాజకీయ పోరాటంలో నిర్ణయాత్మక పాత్ర నిర్వహించడానికి దోహదం చేసింది.

***రాజకీయ సమ్మె పోరాటం***

1908 జూన్ 24న శ్రీ తిలక్ అరెస్టు చేయబడ్డాడు. స్వదేశీ ఉద్యమ తీవ్రతకు, విదేశీ వస్తు బహిష్కరయకు స్థానిక తిరుగుబాట్లుకు భయపడిన బ్రిటిష్ ప్రభుత్వం విప్లవ పోరాటం వెల్లువను అరికట్టడానికి తిలక్‌పై దేశద్రోహం నేరం మోపింది. విచారణ తతంగం అయిన తరువాత తిలక్‌కు రెండేళ్ల జైలు శిక్ష విధించారు.

తిలక్‌ను అరెస్టు చేసి జైలు శిక్ష విధించటంతో దేశవ్యాపితంగా ప్రజానీకం తీవ్రమైన అసంతృప్తితో తిరుగుబాటు చేసింది. అనేక చోట్ల సమ్మెలు, హర్తాళ్‌లు, ప్రదర్శనలూ జరిగాయి. ఈ ఉద్యమంలో బొంబాయి. కార్మికులు చేసిన రాజకీయ సమ్మె, ప్రజలు 1908 జులైలో నిర్వహించిన హర్తాళ్ ప్రధానమైన అంశాలు, బూర్జువా చరిత్రకారులు తమకున్న వర్గ పరిమితుల వలన భారత కార్మిక వర్గం నిర్వహించిన మొదటి కార్మిక సమ్మెకు ఏమీ ప్రాధాన్నత ఇవ్వలేదు. కానీ, భారత ప్రజల విప్లవ పోరాట మార్గంలో ఈ రాజకీయ సమ్మెకు అత్యంత ప్రాధాన్యత వున్నది.

లెనిన్ 1908లో సమ్మెను గురించి యీ విధంగా ప్రస్తావించారు. ''భారత దేశంలో కూడ శ్రామిక వర్గం చైతన్య వంతమైన రాజకీయ ప్రజాపోరాటాలను నడిపే దశకు ఎదిగింది. అందువలన, రష్యన్ చక్రవర్తుల పద్ధతిలో సాగే బ్రిటిష్ పాలనకు అంతిమ కాలం ఆసన్నమైంది''.

జూలై 23న సమ్మె పోరాటం అత్యున్నత స్థాయికి చేసుకుంది. బొంబాయి శ్రామిక వర్గం తిలక్‌కు విధించిన శిక్షకు నిరసనగా మొదటి రాజకీయ సమ్మెను ఆరోజు ప్రారంభించారు.

ఆరోజు లక్షలాదిగా కార్మికులు రాజకీయ సమ్మెలో పాల్గొన్నారు. మిగతా ప్రజలు హర్తాళే చేశారు. నగరంలోని అశేష జన సందోహం శ్రామిక వర్గంతో చేదులు కలిపి రాజకీయోద్యమంలోకి దిగింది.

జూలై 24 నుండి ప్రజలు సాయుధ పోలీసులనూ, సైన్యాన్నీ ఎదుర్కొని వీధి పోరాటాలలో పాల్గొన్నారు. ప్రతీకార వాంఛ రగిలి పోతున్న బ్రిటీషు పాలకులు ప్రజలపై విరుచుకు పడ్డారు. కానీ, కార్మికులు వీరోచితంగా ప్రతిఘటించారు. వీరోచితంగా పోరాడుతున్న వేలాది కార్మికుల నినాదాలతో బొంబాయి నగరం మార్మోగింది. బొంబాయి వీధులలో భారత శ్రామిక వర్గం మొదటిసారిగా వీధి పోరాటాలలో పాఠాలు నేర్చుకుంది.

చాలా మంది కార్మికులు వీరమరణం పొందారు. అనేకులు గాయపడ్డారు. వీరమరణం పాలైన

కార్మికులలో గణపత్ గోవింద్ అనే కార్మికుడు ఆఖరి శ్వాస విడిచేవరకు జనాన్ని వీరోచితంగా పోరాడమని సూచన లిస్తూనే వున్నారు.

ఇండియన్ పోలీసులతో కూడ తిలక్ విచారణపట్ల తీవ్రమైన నిరసన వున్నదన్న సమాచారం బ్రిటిష్ ప్రభుత్వానికి చేరినందున ఆ రోజు సంఘర్షణను అనికట్టడానికి ఇండియన్ పోలీసులను నియమించలేదు. భారత ప్రజలలలో, పోలీసుశాఖలో పనిచేస్తున్న వారితో సహా సామ్రాజ్యవాద వ్యతిరేక భావాలకు ఇది ఒక చక్కని నిదర్శనం.

జూలై 23న ప్రారంభమై సార్వత్రిక రాజకీయ సమ్మె జూలై 28న ముగిసింది. తిలక్‌కు 6 ఏళ్ళ కారాగార శిక్ష విధించబడింది. ఒక ఏడాది శిక్షకు ఒకరోజు సమ్మె చేయాలనే తమ ప్రతిజ్ఞను కార్మికులు, ప్రజలు నిలబెట్టుకొన్నారు. ఈ వీరోచిత పోరాటంలో అనేక మంది అశువులుబాసారు. దాదాపు 200 మంది ప్రజలు చనిపోయారు. చాలామంది అరెస్టు అయ్యారు. బొంబాయిలోని అన్ని తరగతుల శ్రామిక ప్రజలు ఈ పోరాటంలో పాల్గొన్నారు. ముస్లింలు ఈ సమ్మెలో పాల్గొనలేదని బ్రిటిష్ ప్రభుత్వం ప్రచారం చేసింది. కానీ, నగరంలో హిందువుకు, ముస్లింలకు చెందిన అన్ని షాపులు సమ్మెకు సానుభూతిగా మూసివేయబడ్డాయని విశ్వసనీయంగా తెలియ వచ్చింది. కార్మికులలో 20 శాతం ముస్లింలు, వీరంతా సమ్మెలో పాల్గొన్నారు.

1871లో పారిస్‌లోని కార్మికులు సాయుధ తిరుగుబాటు చేసి పారిస్ కమ్యూన్‌ను ఏర్పరచుకున్నారు. అదే విధంగా 1905లో రష్యన్ కార్మికవర్గం రాజకీయ సమ్మె చేసి సాయుధ తిరుగుబాటులో ముందుకు సాగారు. అంతర్జాతీయ కార్మికులు విప్లవ పంధాననుసరించి బొంబాయి కార్మికులు రాజకీయ సమ్మె, ప్రతిఘటనా పద్ధతులవలంభించి 1908లో సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట వెల్లువలో పాల్గొన్నారు.

తిలక్ ''గోసంరక్షకసంఘా''న్ని స్థాపించాడు. శివాజీ, గణపతి వుత్సవాలు ప్రారంభించారు. అభివృద్ధి నిరోధకమైన యీ సాంఘిక, మత పరమైన వుత్సవాలను ఆయన రాజకీయ ప్రచార సాధనాలుగా వాడుకున్నారు. అదే విధంగా బెంగాలులో కూడా జాతీయోద్యమాన్ని మతం ప్రాతిపదికగా నిర్మించదలచారు. రాజకీయ శక్తి ప్రసాదినిగా కాళీదేవి పూజను బెంగాలు అతివాద జాతీయ నాయకులు ప్రచారం చేశారు. ప్రగతి పథంలో సాగవలసిన భారత జాతీయోద్యమాన్ని సనాతన హిందుమతం, మూఢ విశ్వాసాల ప్రాతిపదికగా సాగించాలని వారు ప్రయత్నించారు. హిందూమత, కుల విశ్వాసాల విషప్రభావ, కార్మికోద్యమంలో ప్రథమదశలో బి.బి, సి.ఐ. రైల్వేలకు చెందన పరేల్ వర్క్‌షాపు కార్మికులు 1907, మేలో చేసిన సమ్మెలో వికృతంగా ప్రతిబింబించింది. ఈ సమ్మెలో 3,500మంది కార్మికులు పాల్గొన్నారు. 'టైమ్స్ ఆఫ్ ఇండియా' ప్రకారం, సమ్మెకు గల యితర కారణాలతో పాటు కార్మికులకు అటెండెన్స్ టిక్కెట్లు యిచ్చే పద్ధతిలో మార్పు ముఖ్యకారణం...బోర్డు పద్దనుండి టిక్కెట్లు తీసుకునే కొత్తపద్ధతి ప్రవేశపెట్టడం వలన వివిధ మతాలవారు ఒకరి నొకరు తాకుతూ నిల్చొనవలసి వస్తున్నదనీ, అందువలన వారు తెచ్చుకున్న భోజనం మైలపడి పోతున్నతని వారు బాధ వెలిబుచ్చారు''. అందువలన కార్మికులు సమ్మెచేశారు.

యుద్ధకాలంలో పారిశ్రామిక ప్రగతితో పాటు కార్మికుల సంఖ్య కూడా పెరిగింది. 1919లో భారీ యంత్ర పరిశ్రమలో 13,65,000 మంది పని చేసేవారు. ఇందులో 3,06,000 మంది 277 కాటన్ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్స్‌లో పని చేసేవారు. 1,40,000 మంది, 1,940 జిన్నింగ్ ఫ్యాక్టరీలలోనూ, 2,76,000 మంది జూట్ ఫ్యాక్టరీల్లోనూ పని చేసేవారు. రైల్వే ఫ్యాక్టరీల్లో 1,26,100 మంది కార్మికులు పని చేసేవారు. మూడింట రెండు వంతుల మంది ఫ్యాక్టరీ కార్మికులు మూడా ప్రధాన భారీ పరిశ్రమ శాఖల్లో పనిచేసేవారు. బొగ్గుగని కార్మికులు 2,07,800 మంది వుండేవారు.

1920 సంవత్సరం భారత కార్మికోద్యమాల చరిత్రలో అత్యంత ప్రాముఖ్యం గలదిగా చెప్పుకోవచ్చును. ఒక వంక భారత ప్రజలు సంకుల రాజకీయ సంగ్రామంలో పాల్గొంటుండగా, మరొకవంక యుద్ధం తరువాత పారిశ్రామిక అశాంతి ప్రజ్వరిల్లుతుండగా 1920లో మొట్టమొదటి ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ పుట్టింది.

### *భారత దేశంలో 1920లో కార్మిక సమ్మెలు*

1920 చివరి ఆరు మాసాల్లో భారత ఉపఖండంలో ఏసంస్థలోనూ సమ్మె జరగకుండా లేదని ఖచ్చితంగా చెప్పవచ్చును. పారిశ్రామిక జీవనంలో సమ్మె అంతరాంగిగమైంది.

దేశవ్యాప్తంగా జరిగిన సమరశీల పోరాటాల వలన భారత కార్మికవర్గం ట్రేడ్ యూనియన్ వుద్యమానికి గట్టి పునాది వేసింది. ఈ పోరాట పథంలో భారత కార్మిక వర్గం దేశ వ్యాప్తంగా పనిచేసే వర్గ సంఘాలను ఏర్పరచుకున్నది. ఈ విషయమే రజనీసామీదత్తు ఈ విధంగా అన్నారు:

''ఈ పరిస్థితుల్లో భారత ట్రేడ్ యూనియన్ వుద్యమం పుట్టింది. భారత దేశంలోని ప్రధాన పరిశ్రమల్లో, పారిశ్రామిక ప్రాంతాల్లో ట్రేడ్ యూనియన్లు ఈ పరిణామ దశలో ఆవిర్భవించాయి. ఈ సమరశీల పోరాటాల సమయంలోనే భారత కార్మిక వుద్యమం రూపొందింది''.

***గాంధీ నమూనా***

సంఘటిత ఉద్యమాల ప్రభావాన్ని భారత కార్మికవర్గం శీఘ్రంగా గుర్తించ సాగింది. నిరంతర ప్రయత్నాలు ఫలించి 1920నాటికి రెండులక్షల 50వేల మంది సభ్యులు గల 125 యూనియన్లు ఏర్పాటైనాయి.

1920 జూలై 7వ తేదీన జరిగిన కార్మికుల సమావేశంలో అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఏర్పాటు చేయాలనే తీర్మానం చేయబడింది.

ఎ.ఐ.టి.యు.సి. ప్రారంభ సమావేశానికి లాలాలజపతిరాయ్ అధ్యక్షత వహించారు. ఆయన తన అధ్యక్షోపన్యాసంలో కార్మికుల యెడల కొంతవరకు ఒక స్పష్టమైన అభిప్రాయాన్ని వెల్లడించాడు.

కాంగ్రేస్ నాయకులలో ప్రముఖులైన మోతీలాల్ నెహ్రూ, విఠల్‌లబాయ్ పటేల్ కాన్ఫరెన్సుకు హజరయ్యారు. కాంగ్రెసు నాయకులేగాక మద్రాసు లేబర్ యూనియన్‌కు చెందిన బి. పి. వాడియా, దివ్యజ్ఞాన సమాజానికి చెందిన శ్రీమతి అనిబిసెంట్, క్రైస్తవమతాధికారి సి.ఎఫ్. ఆండ్రూస్, బొంబాయి క్రానికల్‌కు చెందిన బి.జి. హార్నిమాన్, సయ్యద్ అబ్దుల్లా, ఛైల్వీ, రాడికల్ భావాలుగలిగిన పార్శీయువకుడు కె. ఎఫ్. నారియన్ మొదలైన ప్రముఖులుకూడా యీ సమావేశానికి హాజరయ్యారు. డా॥కుమారి నాగూతాయ్ జోష్, శ్రీమతి అవంతికా బాయ్ గోఖలే (సంఘసేవిక) మొదలైన అభ్యుదయ భావాలు గల్గిన మహిళలు ఈ కాంగ్రెసుకు హాజరయ్యారు. మహమ్మదాలీ జిన్నాతో బాటు శ్రీమతి జిన్నాకూడా హాజరయ్యారు.

ధనవంతులైన వ్యాపార వేత్తలు, పారిశ్రామిక వేత్తలు కూడా ఎ.ఐ.టి.యు.సి. ప్రారంభ సమావేశానికి హాజరయ్యారు. వారిలో లల్లూబాయ్ శ్యామ్‌లాల్‌దాస్, లాల్జీ నారాయ్‌జీ, హన్సరాజ్ పి. ధాకర్సే, లల్లూభాయ్, డి. ఝవేరీ కొందరు మాత్రమే. ఎ.ఐ.టి.యు.సి. కోశాధికారిగా ఎన్నికైన లక్ష్మీదాస్ రాంజీ వంటి ధనికులు, జాతీయోద్యమంతో సంబంధంఉన్నవారు మరి కొందరు హజరయ్యారు. మాల్జీ గోవింద్‌జీ అనే మరో ధనికుడు కూడా ఎ.ఐ.టి.యు.సి. సమావేశానికి హాజరయ్యాడు. ఈయన తిలక్‌తో కలిసి బొంబాయిలోని పరేల్ ప్రాంతంలోని కార్మికుల నుద్దేశించి ప్రసంగించాడు. మియాన్ మొహమ్మద్, హాజీ మహమ్మద్ ఛోట్నీని అనే పెద్ద కలప వ్యాపారి, రంపపుకోత మిల్లు యజమాని ఎ.ఐ.టి.యు.సి. కాన్ఫరెన్సుకు రు.500/-విరాళంగా యిచ్చినట్లు సమావేశం ప్రొసీడింగ్స్‌లో సూచించబడింది. సుభానీ అనే మిల్లు యజమాని సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమానికి సానుభూతి పరుడిగా వుండేవాడు.

వర్గస్వభావం దృష్ట్యా జాతీయోద్యమ నాయకత్వానికి ఉన్న బలహీనతలు, ఊగిసలాట ధోరణులు ఎ.ఐ.టి.యు.సి. విధానాన్ని, కార్యకలాపాలను దెబ్బతీసాయి. చరిత్ర క్రమంలో కార్మిక వర్గం రాజకీయ చైతన్యం పొందడం, కమ్యూనిస్టు ఉద్యమం ప్రారంభంకావడం, భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడడం, వర్గపోరాటాల ఉధృతి హెచ్చుడం, జాతీయంగానూ, అంతర్జాతీయంగాను సంభవించిన అనేక గణనీయమైన మార్పుల కారణంగా ఎ.ఐ.టి.యు.సి.లో సిద్ధాంత పరమైన అనేక వివాదాలు ఏర్పడి పలు చీలికలు యేర్పడ్డాయి.

22 ఆగస్టు 1920న జరపడానికి నిర్ణయించబడింది. కాని, తిలక్ మరణం, తదితర అవాంతరాల వల్ల ఈ ప్రారంభ సమావేశం 1920 అక్టోబరు 31 నుండి నవంబరు 2వరకు జరపడానికి తిరిగి నిర్ణయించబడింది. కాన్ఫరెన్స్ జరిగిన తీరుపై దివాన్ చమన్ లాల్ వ్యాఖ్యానిస్తూ ''బొంబాయిలోని అంపైర్ ధియేటర్‌లోప్రారంభించబడిన ఎ.ఐ.టి.యు.సి. సమావేశం అందరి అంచనాలను మించి బ్రహ్మాండంగా

విజయవంతమైంది. దేశం నలుమూలలనుండి వచ్చిన 801 మంది కార్మిక ప్రతినిధులీ సమావేశానికి హాజరయ్యారు. బీహారు, బెంగాలులలోని బొగ్గుగని కార్మికుల ప్రతినిధిగా స్వామి విశ్వానంద యీ సమావేశానికి హాజరయ్యారు. 62 యూనియన్లు ప్రారంభ సమావేశంలోనే ఎ.ఐ.టి.యు.సి.కి అనుబంధం చేయబడ్డాయి. మరో 42యూనియన్లు వేర్వేరు కారణాల వల్ల తమ ప్రతినిధులను పంపలేక పోయినప్పటికీ సంస్థ ఏర్పాటును హర్షిస్తూ తమ సహకారాన్ని వ్యక్తం చేశాయి. ప్రారంభ సమావేశంలలో పాల్గొన్న యూనియన్ల లిస్టును పరిశీలించినట్లయితే యీ సమావేశం దేశంలోని అన్ని ప్రాంతాల కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తూందని రూఢి అవుతుంది. గని కార్మికుల ప్రతినిధులు సుమారు 2లక్షల మంది కార్మికులకు ప్రాతినిధ్యం వహించారు. గని కార్మికులు సహకారం వ్యక్తం చేసిన యితర యూనియన్లను కలుపుకుంటే కనీసం 5 లక్షల మంది కార్మికులకు ఎ.ఐ.టి.యు.సి. ప్రాతినిధ్యం వహిస్తోందని తెలుస్తోంది'' అని చెప్పారు.

లజపతిరాయ్ మాట్లాడుతూ ''ప్రపంచంలోని కార్మికులందరి లక్ష్యము ఒకటేనని యూరపు, అమెరికాలోని కార్మికులు గుర్తించారు. ఆసియాలోని కార్మికులందరరూ కూడ సంఘటితమై అంతర్జాతీయంగా కార్మికవర్గంలో సంబంధాలు ఏర్పరచుకొనేవరకు వారికి విముక్తిలేదు. యూరపు శ్రామికవర్గం వారి యజమానుల పరిస్థితిని తారుమారు చేస్తామని హెచ్చరించింది. వారి ఉద్యమం విజయవంతం కావాలంటే యూరపు, ఆసియాలలోని కార్మికులందరూ సన్నిహితం కావాలని వారు గుర్తించారు'' అన్నాడు.

భారత కార్మికవర్గానికి ప్రణాళిక.

ఇంతలో 17.10.1920న సోవియట్ యూనియన్‌లోని తాష్కెంట్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ ప్రవాసంలో స్థాపించబడి 1921లో కమ్యూనిస్టు ఇంటర్నేషనల్‌చే గుర్తించబడింది. భారత దేశంలో కూడా కొద్దిమంది అయినప్పటికీ కమ్యూనిస్టు భావాలు కలిగిన యువగులు రచనలు, ఉపన్యాసాల ద్వారా సోషలిస్టు భావాల ప్రచారానికి విశేషంగా కృషిచేశారు.

ఈ ఉద్యమాన్ని మొగ్గలో వుండగానే తుంచివేయాలనే తలంపుతో భారతదేశ,లో బోల్షివిజాన్ని ప్రచారం చేస్తున్నారనే ఆరోపణచేసి ముజఫర్ అహమ్మద్, ఎస్.ఏ. డాంగే, షౌకత్ ఉస్మానీ, నళినీ భూషణ్‌దాస్ గుప్తాలను 1924లో ప్రభుత్వం నిరగింధించింది. కమ్యూనిస్టుల కాన్పూరు కుట్రకేసు 1924 అని ప్రసిద్ధికెక్కిన యీ కేసు విచారణలో కమ్యూనిస్టు కార్యకలాపాలు సాగిస్తున్నారని, ఇండియాలో కమ్యూనిస్టు భావాలు ప్రచారం చేస్తున్నారని, కార్మికులను, రైతాంగాన్ని సంఘటితపరుస్తున్నారని వారిపై అనేక ఆరోపణలు చేయడం జరిగింది.

కార్మికవర్గ రాజకీయ సంస్థలు ఏర్పడడం ప్రారంభమైంది. వర్కర్స్ అండ్ పెజెంట్స్ పార్టీ (కార్మిక రైతాంగ పార్టీ) అనే పేరుతో దేశంలో అనేకచోట్ల యీ రకమైనవి ఏర్పడ్డాయి. 1925 నవంబరు 1న బెంగాల్‌లో మొట్టమొదటి వర్కర్స్ అండ్ పెజెంట్స్ పార్టీ ఏర్పాటు చేయబడింది. తరువాత 1927 ఫిబ్రవరి 8న బొంబాయిలో కూడా ప్రారంభింపబడగా ''కీర్తి కిసాన్ పార్టీ'' పేరుతో 1928 ఏప్రిల్ 12న పంజాబ్‌లో కూడా ఏర్పడింది. 1928 అక్టోబరు 14న యునైటెడ్ ప్రావిన్సెస్‌లో కూడా యిదే విధంగా పార్టీ ఉద్భవించింది. 1928 డిసెంబరు 21 నుండి 24 వరకు కలకత్తాలో జరిగిన సదస్సులో అనేక ప్రాంతాలలో విడివిడిగా ఏర్పడి కార్యకలాపాలు సాగిస్తున్న యీ పార్టీలన్నింటిని ఏకంచేసి ఆలిండియా వర్కర్స్ అండ్ పెజెంట్స్ పార్టీ స్థాపించబడింది. పంజాబుకు చెందిన శ్రీ సోహన్‌సింగ్ జోషి అధ్యక్షుడిగానూ, బొంబాయికి చెందిన శ్రీ ఆర్.ఎస్. నింబ్కార్ కార్యదర్శిగానూ ఎన్నుకోబడ్డారు. ముజఫర్ అహమ్మద్ బెంగాల్‌శాఖ కార్యదర్శిగానే వున్నాడు. యువకులైన భారతదేశంలోని కమ్యూనిస్టు కార్యకర్తలు వర్కర్స్ అండ్ పెజెంట్స్ పార్టీలో వుంటూనే తన కార్యకలాపాలు సాగిస్తున్నారు.

ఇది ఇలా వుండగా, 1.4.1923 నుండి కార్మికుల వేతనాలలో 20 శాతం కోతను విధిస్తున్నట్లు మిల్లు యజమానుల సంఘం ప్రకటించింది. ఈ జీతాలలో కోత విధానానికి నిరసనగా 56 మిల్లులోని 43,000 మంది కార్మకులు బ్రహ్మాండమైన సమ్మె చేశారు. ఈ సమ్మె రెండు నెలలకు పైగా సాగి 24 లక్షల పనిదినాలు నష్టం కావడానికి దారితీసింది.

బొంబాయి మిల్లు యజమానుల సంఘం కార్మికులకు ప్రతి సంవత్సరం చెల్లించే బోనసు చెల్లింపును ఆపివేయాలని 1923 జూలైలోనే నిర్ణయించింది.

1924 జనవరి 17 నుండి బొంబాయిలోని 1,60,000 మంది టెక్స్‌టైల్ కార్మికులు సమ్మెకు దిగారు. ఈ సమ్మె రెండు నెలలకు పైగా సాగి 7 లక్షల 75 వేల పనిదినాలు నష్టమయ్యాయి.

1921లో 77 యూనియన్లలో సుమారు పది లక్షల మంది సభ్యులున్నట్లు అంచనా వేశారు.

1924లో ఇండియాలో 167 యూనియన్లకు 2,23,337 సభ్యత్వం వుంది.

1920లో ఏ.ఐ.టి.యు.సి. ప్రథమ మహాసభ జరుగుతుందనగా, 1919లో అమృత్‌సర్‌లో జరిగిన జాతీయ కాంగ్రెసు సమావేశంఐ శ్రామికులను ట్రేడ్ యూనియన్ల ద్వారా సంఘటితం చేయాలని తీర్మానించంది. కాని యీ తీర్మానం కార్మికవర్గ దృక్పథంతో కాక వారి స్వంత దృక్ప థంతో మాత్రమే చేయబడింది. ఈ తీర్మానాన్ని అమలుచేయడానికి లాలాలజపతిరాయ్, చిత్తరంజన్‌దాస్, కుమారి అనసూయాబాయ్, సారాబాయ్‌లతో ఒక కమిటీని ఏర్పర్చవలసిందిగా ఆలండియా కాంగ్రెసు కమటీని నాగపూర్ కాంగ్రెసు మహాసభ ఆదేశించింది. ''ట్రేడ్ యూనియన్లు నిర్మించుకొనడం ద్వారా న్యాయసమ్మతమైన తమ హక్కులను సాధించుకొనడంకోసం పోరాటం సాగిస్తున్న కార్మికులను యీ (కాంగ్రెసు) సమావేశం తన ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తూంది. శాంతిభద్రతలు పరిరక్షిస్తున్నామనే సాకుతో భారత కార్మికుని జీవితాన్ని విలువలేనిదానిగా పరిగణించే పాశవిక విధానాలను ఖండిస్తున్నది. తన జీవన పరిస్థితులను మెరుగుపర్చుకొనడానికి, న్యాయమైన హక్కులను సాధించుకొనడానికి భారతదేశంలోని శ్రామికులను దోపిడీ నుండి రక్షించడానికి, విదేశీ ఏజెన్సులు భారతదేశ,లోని వనరులను దోపిడీ చేయకుండా నివారించడానికి ఇండియాలో శ్రామికులు సమీకరించబడాలని కాంగ్రెసుకమిటీ, ఒక కమిటీని ఏర్పర్చాలని కూడా యీ సమావేశం అభిప్రాయపడింది'' అని శ్రామికులకు సంబంధంచి నాగపూర్ కాంగ్రెసు తీర్మానించింది.

విదేశీ ఏజన్సీలు మాత్రమే భారత కార్మికులను దోపిడీచేయకుండా చూడాలని తీర్మానం పేర్కొన్నదేకానీ, స్వదేశీ పెట్టుబడిదారులు కార్మికులను చేస్తున్న దోపిడీ గురించి యీ తీర్మానం ఒక్క మాటైనా పలుకకపోవడం గమనార్హం.

ఏ.ఐ.టి.యు.సి. నాలుగవ మహాసభ కలకత్తాలో 1924 మార్చి 30-31 తేదీలలో శ్రీ చిత్తరంజన్ దాస్ అధ్యక్షతనే జరిగింది. ఈ మహాసభకు దేశంలో వివిధ ప్రాంతాల నుండి సుమారు 150 మంది ప్రతినిధులు హాజరయ్యారు. శ్రామిక ప్రజానీకానికి విప్లవ నాయకుడు, ప్రథమ సోషలిస్టు రాజ్యం నిర్మాణ లెనిన్ యీ సమయానికి మరణించాడు. ఈ సమావేశం లెనిన్ మృతికి సంతాపం తెలియజేస్తూ ఒక తీర్మానం చేయడం విశేషం. విధానసభలో శ్రామికులకు ప్రాతినిధ్యం కల్పించాలని, వారికి ఓటుహక్కు కలుగజేయాలని, రైల్వేలో రిట్రెంచ్‌మెంట్‌కు వ్యతిరేకంగానూ, కార్మికులు-పెట్టుబడిదారుల మధ్య వచ్చిన వివాదాలలో పోలీసు బలగాలను ఉపయోగించడానికి వ్యతిరేకంగానూ వేరొక తీర్మానం చేయబడింది.

పాలనావిధానంలో సంస్కరణల గురించి సిఫార్సులు చేయడానికి, భారతీయులకు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం సరిపడుతుందా అనే విషయాన్ని పరిశీలించడానికంటూ సైమన్ కమీషన్‌ను నిమిస్తున్నట్లు నవంబరు 1927లో బ్రిటీషు క్యాబినెట్ లండన్‌లో ప్రకటించింది.

దేశవ్యాప్తంగా యీ కమిషన్‌కు వ్యతిరేకంగా బ్రహ్మాండమైన ప్రజా పదర్శనలు నిర్వహించబడ్డాయి. 1928 ఫిబ్రవరి 3న కమిషన్ సభ్యులు బొంబాయిలో అడుగుపెట్టగానే వేల సంఖ్యలో ప్రజలు కోపావేశంతో ''సైమన్ వెనక్కు పో'' అంటూ నినాదాలిస్తూ ప్రదర్శనలు చేశారు.

ఏ రాజకీయ కార్యక్రమంమీద ఆధారపడి ప్రజలు ఏకం కాలేదు. సామ్రాజ్యవాద వ్యతిరేక నినాదమే ప్రజలందరిని ఏకంచేసింది. ఈ రాజకీయ పోరాట వెల్లువలో కార్మికవర్గం అధికసంఖ్యలో పాల్గొనడం గొప్ప విశేషం. కార్మికవర్గం ఒక స్వతంత్ర శక్తిగా వెలువడడంతో భారత జాతీయోద్యమ పోరాటంలో నూతన చైతన్యం ఏర్పడింది. కానీ యింకా కార్మికవర్గం రాజకీయ పోరాటానికి నాయకత్వాన్ని (సంపాదించలేకపోయింది) చేపట్టలేకపోయినప్పటికీ యీ పోరాటంలో కార్మవర్గం వీరోచితంగా పాల్గొన్నది.

అసంఖ్యాకంగా ఆర్థిక పోరాటాలను, మిలిటెంట్ ట్రేడ్ యూనియన్లను నిర్మించి, కార్మికవర్గం తన స్వంత నాయకత్వాన్ని అభివృద్ధి చేసుకునే కార్యక్రమాన్ని త్వరితం చేసింది. చైతన్యవంతమైన కార్మికవర్గం సోషలిజాన్ని తమ సిద్ధాంతంగా ఎంచుకుని, భారతదేశంలో ఒక రాజకీయ శక్తిగా రూపొందింది.

1928లో మొట్టమొదటి సార్వత్రిక సమ్మె అయిన తరువాత నిండా ఆరు నెలలు గడవకముందే బొంబాయిలోని టెక్స్‌టైల్ కార్మికులు 1929 సంవత్సరం ఏప్రిల్ 26న మరొక (సాధారణ సమ్మె) సార్వత్రిక సమ్మెను ప్రారంభించారు. 29 రోజులు సాగిన యీ సమ్మెలో సుమారు లక్షమంది కార్మికులు పాల్గొన్నారు. ఈ సమ్మె వలన 80 లక్షల పనిదినాలు నష్టమయ్యాయి.

మొదటి సార్వత్రిక సమ్మె (జనరల్ సమ్మె) పునర్ వ్యవస్థీకరణ ద్వారా యాజమాన్యం కార్మికులపై జరుపుతున్న దాడులను ప్రతిఘటించడానికి జరగ్గా యజమానుల అణచివేత విధానాలకు వ్యతిరేకంగా యీ రెండవ సమ్మె జరిగింది.

ఏ.ఐ.టి.యు.సి. 8వ మహాసభ 1927 నవంబరు 26, 27 తేదీలలో కాన్పూరులో జరిగింది.

ఈ సమావేశం జరిగే సమయానికి 1,25,000 సభ్యత్వం కలిగిన 59 యూనియన్లు ఏ.ఐ.టి.యు.సి.కి అనుబంధంగా వున్నాయి. సైమన్ కమిషన్‌ను బహిష్కరించాలనే నిర్ణయం యీ సమావేశంలోనే తీసుకోబడింది.

ఇతర దేశాలలోని కమ్యూనిస్టు పార్టీల నుండి, కార్మిక సంఘాల నుండి అసంఖ్యాకంగా సందేశాలు రావడం, యీ మహాసభ ప్రత్యేక. గ్రేటణ బ్రిటన్ కమ్యూనిస్టు పార్టీ,, బ్రిటన్ ఇండిపెండెంట్ లేబర్ పార్టీ, ఆమ్‌స్టర్‌డాంలోని ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ది ట్రేడ్ యూనియన్స్ శుభాకాంక్షలు తెలుపుతూ సందేశాలు పంపాయి. ఐరిష్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుల తరపున ఒక విశిష్టమైన (ప్రత్యేకత కలిగిన) సందేశం అందింది. భారత, ఐర్లాండ్ దేశాల మధ్య పరస్పర సహకారము, ఐక్యతా బంధాల నేర్పర్చుకోవాలని కోరుతూ ''రాజకీయ సమస్యలకు పరిష్కారం సాధించడానికి ముందు శ్రామిక సమస్యలను పరిష్కరించడం తప్పనిసరి. కేవలం రాజకీయ స్వాతంత్ర్యం కార్మికులను నిజమైన స్వాతంత్ర్యాన్ని సంపాదించి పెట్టలేదు'' అంటూ యీ సందేశం పేర్కొన్నది. ఈ సందేశం ముగింపులో భారతదేశం రాజకీయ స్వాతంత్ర్యం సాధించుకుంటుందనీ, భారత కార్మికులు సామాజిక ఆర్థిక స్వాతంత్ర్యం సంపాదించుకుంటారని ఆశించింది.

ఈ మహాసభ సోవియట్ యూనియన్‌కు శుభాకాంక్ష సందేశం పంపడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించింది. ప్రపంచంలోని యీ ప్రథమ శ్రామిక రాజ్యాన్ని విచ్ఛిన్నం చేయడానికి సామ్రాజ్యవాదులు సాగిస్తున్న కుట్రలను పటాపంచలు చేసి విజయవంతంగా పదవ సంవత్సరంలో అడుగిడుతున్న సోవియట్ యూనియన్‌ను అభినందిస్తూ యీ మహాసభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

1927 సం॥ నుండి మాత్రమే భారతదేశంలో మేడే ఒక పద్ధతి ప్రకారం పాటించడం ప్రారంభించింది.

భారతదేశంలో ఏ.ఐ.టి.యు.సి. ఆదేశం ప్రకారం బొంబాయి, కలకత్తా, మద్రాసు మొదలైన పారిశ్రామిక కేంద్రాలలో మే దినోత్సవం జరపడం 1927లో ప్రారంభమైనప్పటికీ అంతకుముందే అక్కడక్కడ మే దినాన్ని పాటించినట్లు ఆధారాలున్నాయి. బొంబాయిలో 1926లోనే మేడే పాటించబడింది. ఆ సంవత్సరం జరిగిన మేడే ప్రదర్శనలో మున్సిపల్ కార్మికులు ప్రధానపాత్ర వహించారు.

భారతదేశంలో ట్రేడ్ యూనియన్ ఉద్యమం ప్రారంభమైన నాటినుండి బూర్జువావర్గం నాయకత్వం తిరుగులేకుండా కొనసాగుతూనే ఉన్నది. కానీ, యీ కాలంలో (1926-29) సాగిన తీవ్రమైన వర్గపోరాటాలు యీ పరిస్థితిని తారుమారుచేసి పోరాటదృక్పథం కలిగిన వామపక్షీయులను ఉద్యమ నాయకత్వంలో ఒక బలవత్తరమైన శక్తిగా నిలిపాయి. ఏ.ఐ.టి.యు.సి. 7, 8, 9వ మహాసభలలోనే నూతనంగా ముందుకు వస్తున్న మిలిటెంట్ నాయకత్వపు వాణి వినిపించడం మొదలైంది. ఈ విధంగా పూర్వపు సంస్కరణవాద నాయకులు ఏ.ఐ.టి.యు.సి.పై తమ ఆధిపత్యాన్ని కోల్పోయి ఒక బలహీనమైన స్థితికి త్రోసివేయబడ్డారు.

## మీరట్ కుట్రకేసు

1929 మార్చి 20వ తేదీన బ్రిటీషు ప్రభుత్వం ఆకస్మికంగా దాడిచేసి దేశంలోని కమ్యూనిస్టు ఉద్యమ నాయకులను, కార్మికవర్గ నాయకులను మొత్తం 37 మందిని అరెస్టుచేసింది. తరువాత యీ 31 మందితో పాటు మరొకరిని కూడా అరెస్టుచేశారు. ప్రపంచ చరిత్రలోనే సుదీర్ఘకాలం వీరిపై సాగిన విచారణ భారతదేశంలోని పారిశ్రామిక కేంద్రాల నుండి దూరంగా వున్న మీరట్ అనే చిన్న పట్టణంలో జరిగింది. ఈ విచారణ ''మీరట్ కమ్యూనిస్టు కుట్రకేసు''గా ప్రఖ్యాతిగాంచింది.

తరువాత కాలంలో వీరిలో కొందరు ఏ విధమైన కార్యకలాపాలు సాగించినప్పటికీ యీ కేసులో నిందితులైన యీ 31 మంది భారతదేశంలో విప్లవాత్మకమైన కార్మిక, కర్షక పోరాటాలలో ఆనాడు అత్యుత్తమమైన పాత్ర వహించినవారే. వీరిలో కొందరు కమ్యూనిస్టులు కానివారు కూడా వున్నారు.

ఈ చారిత్రాత్మకమైన ''మీరట్ కమ్యూనిస్టు కుట్రకేసు'' విచారణ విస్తృతస్థాయిలో సుమారు నాలుగున్నర సంవత్సరాలపాటు సాగింది. సాక్ష్యాలే ఫోలియే సైజు (అరఠావు సైజు)లో ముద్రించబడిన ప్రతులయింది. నిందితులకు వ్యతిరేకంగా 3500 సాక్ష్యాధారాలు చూపబడగా, నిందితుల తరపున 1500 పైగా సాక్ష్యాధారాలు కోర్టులో దాఖలుచేయబడ్డాయి. మొత్తం కనీసం 320 మంది సా6లు పరీక్షించబడ్డారు. ఈ కేసుపై తీర్పు 576 ఫోలియో సైజు పేజీలలో రెండు ప్రతులుగా యివ్వబడింది. బ్రిటీషు ప్రభుత్వానికి యీ కేసు విచారణకు సుమారు లక్ష 60 వేల పౌండ్లు ఖర్చయింది.

ఈ కేసు సందర్భంగా అరెస్టయినవారి పేర్లను పరిశీలించినట్లయితే, వీరందరూ, భారతదేశంలో కార్మిక, కర్షక పోరాటాలలో ప్రధాన పాత్రధారులని, వీరిలో అత్యధికులు కమ్యూనిస్టు పార్టీ సభ్యులని స్పష్టమవుతుంది. కార్మికవర్గ ఉద్యమాన్ని, ప్రత్యేకించి కమ్యూనిస్టు ఉద్యమాన్ని మొగ్గగా వుండగానే త్రుంచివేయడానికి బ్రిటీషు ప్రభుత్వం చేసిన యీ దారుణమైన కుట్రకు ప్రజాతంత్రవాదుల సహకారం లభించలేదు. పైపెచ్చు సామ్రాజ్యవాదుల యీ కుట్ర దేశవిదేశాలలో తీవ్ర నిరసనకు గురై ఖండించబడింది.

నిందితులలో ఫిలిప్ స్ప్రాట్, బెంజిమిన్ ఫ్రాన్సిస్ బ్రాడ్లే, హ్యూలెస్టర్ హ్యూచిన్సన్‌లు ముగ్గురూ పార్టీసభ్యులు. కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ ఆదేశాల మేరకు భారతదేశంలో ట్రేడ్ యూనియన్ సంస్థలు నిర్మాణంగావించి కార్మికోద్యమాన్ని అభివృద్ధిచేయడంలో తోడ్పడడానికి ఇండియా వచ్చారు. హ్యూలెస్టర్ హ్యూచిన్సన్ భారత కార్మికులను మిత్రడైన ఒక స్వతంత్ర జర్నలిస్టు. ఈ ముగ్గురూ బ్రిటీషు జాతీయులు తన భారత సోదరులతో కలిసి కోర్టులో బోనులో నిలబడ్డారు. చివరకు వారితో జైలుజీవితం కూడా అనుభవించారు. ఈ మహత్తరమైన సంఘటన ప్రపంచ కార్మికవర్గ చిరకాల వాంఛితమైన ఐక్యతకు, అంతర్జాతీయ సౌహార్దతకు ప్రతీకగా నిలిచింది.

ఈ మీరట్ కమ్యూనిస్టు కుట్రకేసులో నిందితుల తరపున వాదించడానికి జాతీయ కాంగ్రెసు మోతీలాల్ నెహ్రూ అధ్యక్షుడుగా, జవహరలాల్ నెహ్రూ కార్యదర్శిగా మీరట్ డిఫెన్స్ కమిటీని నియమించింది.

అతివాదులు, మితవాదులకు మధ్య, ముఖ్యంగా కమ్యూనిస్టుల, తదితర వామపక్ష భావాలు కలిగిన జాతీయతావాదులకు, సంస్కరణవాదులు, మితవాదులకు మధ్య కొన్ని సంవత్సరాలుగా రాజకీయ, కార్మికోద్యమ రంగాలలో విబేదాలు, ఘర్షణలు తీవ్రతరమవుతున్నాయి. ఈ వైరుధ్యాలు 1929 నవంబరు 28 నుం 30 వరకు నాగపూర్‌లో జరిగిన ఏ.ఐ.టి.యు.సి. పదవ మహాసభలో తారాస్థాయికి చేరుకుని చివరకు యీ కార్మికవర్గ జాతీయ సంస్థలో చీలికకు దారితీసింది.

కమ్యూనిస్టులు, మిలిటెంట్ యూనియన్ నాయకులలో అత్యధికులు ''మీరట్ కమ్యూనిస్టు కుట్రకేసు'' సందర్భంగా అరెస్టుచేయబడిన సమయంలో యీ సమావేశం జరగడం గమనించదగిన విషయం.

ఈ మహాసభకు నెహ్రూ అధ్యక్షత వహించారు.

భారతదేశంలో శ్రామికుల పరిస్థితిపై విచారణ జరిపేందుకు నియమించబడిన రాయల్ కమీషన్''పట్ల ఏ.ఐ.టి.యు.సి. వైఖరిని చర్చించే సందర్భంలో కమీషన్ కార్యకలాపాలను బహిష్కరించాలని ఏ.ఐ.టి.యు.సి. కార్యవర్గ సమావేశంలో ఎస్.వి. దేశ్‌పాండే ఒక తీర్మానాన్ని ప్రతిపాదించగా, అది మెజారిటీ

ఓట్లతో ఆమోదించబడింది. కాని, ఎన్.ఎమ్. జోషి, చమన్‌లాల్‌లు యీ కమీషన్‌లో సభ్యులుగా నియమించబడిన విషయం యింతకుముందే ప్రస్తావించబడింది. వీరు కమీషన్‌లో సభ్యులుగా నుండుట వలన సంస్కరణవాద నాయకులు యీ కమీషన్ నియామకాన్ని హర్షిస్తూ యీ పూర్తిగా సహకరించాలని కోరారు.

మాస్కోలోని రెడ్ ఇంటర్నేషనల్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్‌కు అనుబంధం చేయాలని కోరుతూ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు. కాని, వామపక్ష భావాలు కలిగినవ వారు అల్పసంఖ్యాకులుగా వుండడంతో ఆ ప్రయత్నం ఫలించలేదు.

కమ్యూనిస్టుల పై తీర్మానాలను ప్రతిపాదించగా జాతీయతావాదులలో (వామపక్ష భావాలు కలిగిన) అతవాదులు బలపరిచారు. కానీ, సంస్కరణవాద నాయకులు మెజారిటీ నిర్ణయాన్ని మన్నించకపోగా, సమావేశం నుండి వాకౌట్‌చేసి వీరందరూ ఎన్.ఎమ్. జోషి నివాసంలో వేరే సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి వి.వి. గిరి, బి. శివరావు, చమన్‌లాల్, ఎన్.వి.ఆర్. నాయుడు, మృణాల్ కాంకిబాసు, ఆర్.ఆర్. బాఖలే, కె.స. చౌధురి, లతాఫత్ హుస్సేన్ తదితరులు హాజరయ్యారు. ఇకమీదట ఆ (ఏ.ఐ.టి.యు.సి. నాగపూర్) సమావేశంలో పాల్గొనరాదని వారు నిర్ణయించుకున్నారు. వారు తయారుచేసిన ప్రకటనపై సంతకం చేయవలసిన అవసరాన్ని గురించి ఆలోచించుకొనడానికి బెంగాలు నుండి వచ్చిన ప్రతినిధివర్గం కొంత సమయం కావాలని కోరింది. చివరకు వారు వేరుగా ఒక ప్రకటన చేశారు.

ఈ మహాసభ అధ్యక్షునిగా నెహ్రూ నిర్వహించాడు. కమ్యూనిస్టులతో తనకున్న విభేధాలను ప్రస్తావిస్తూ తన అధ్యక్షోపన్యాసంలో ''కమ్యూనిస్టుల అభిప్రాయాలతో నేను ఏకీభవించినప్పటికీ వారు అనుసరించే విధానాలను నేను అభినందించలేను. చైనా తదితర ప్రాంతాలలో గత కొద్ది సంవత్సరాల చరిత్రను పరిశీలించినట్లయితే యీ పద్ధతులు విఫలమవడమేగాక కొన్ని సందరాగలలో వారిలోనే అసంతృప్తికా దిరితీశాయి. మూడవ ఇంటర్నేషనల్ (పాన్ పసిఫిక్ ట్రేడ్ యూనియన్ సెక్రెటేరియట్)కు, ఏ.ఐ.టి.యు.సి.ని అనుబంధం చేయడమంటే ఆ పద్ధతులను, విధానాలను మొత్తంగా ఆమోదించడమన్న మాట. అందువలన ఏ అంతర్జాతీయ సంస్థకు అనుబంధం చేయవలదని యీ మహాసభకు సవినయంగా సిఫార్సు చేస్తున్నాను. అంటే అవసర పరిస్థితులలో అంతర్జాతీయ సంస్థలతో సంబంధాలనేర్పర్చుకోవద్దని నేను చెప్పడంలేదు'' అని ప్రసంగించాడు.

ఏ.ఐ.టి.యు.సి. మహాసభ నుండి వాకౌట్ చేసిన చీలికవాదులు 1929 డిసెంబరు 1న వేరే సమావేశం ఏర్పాటుచేసి ఇండియన్ ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్ అని తాత్కాలికంగా ఏర్పడి, ఒక కొత్తసంస్థను ఏర్పాటుచేయడానికి నిర్ణయించారు.

దీనితో ఏ.ఐ.టి.యు.సి.లో మరొక చీలిక సంభవించింది. కార్మికవర్గం రాజకీయాలలో ప్రముఖపాత్ర వహించలంటే విప్లవాత్మక సిద్ధాంతాలను నమ్మినవారు చివరకు ఏ.ఐ.టి.యు.సి. నుండి వైదొలగి ''రెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్'' అనే నూతన సంస్థను స్థాపించవలసి వచ్చింది.

ఏ.ఐ.టి.యు.సి. 11వ మహాసభ కలకత్తాలో 1931 జూలై 3 నుండి 7 వరకు సుభాష్ చంద్రబోస్ అధ్యక్షతన జరిగింది. గిర్నీ కాంగార్ యూనియన్ ప్రాతినిధ్యం గురించి తలెత్తిన వివాదం ఏ.ఐ.టి.యు.సి.లో రెండవ చీలికకు సత్వర కారణమైంది. జూలై 3న జరిగిన కార్యవర్గ సమావేశంలో యీ వివాదం తారాస్థాయికి చేరుకుంది.

కమ్యూనిస్టుల పలుకుబడిలోనున్న జి.ఐ.పి. రైల్వేమెన్స్ యూనియన్ అనుబంధ రుసుం రాయితీ కల్పించే విషయంలో ఆ యూనియన్ ప్రతినిధులు ఓటింగ్‌లో పాల్గొనరాదని సుభాష్ చంద్రబోస్ రూలింగ్ యిచ్చాడు.

ఈ రూలింగ్‌ను బి.టి. రణదివే సవాలుచేస్తూ అధ్యక్షునిపై (సుభాష్ చంద్రబోస్‌పై) అభిశంసన తీర్మానాన్ని ప్రతిపాదించాడు. కానీ యీ ప్రతిపాదనకు అనుకూలంగా 24 ఓట్లు, ప్రతికూలంగా 26 ఓట్లు లభించాయి. అంటే రెండు ఓట్ల తేడాతో యీ ప్రతిపాదన వీగిపోయింది. ఈ సమయంలో ఆందోళనకర ఉద్రిక్త పరిస్థితి ఏర్పడడంతో కార్యవర్గ సమావేశం, బహిరంగ సమావేశం నిరవధికంగా వాయిదావేయబడ్డాయి. చివరకు యీ పరిస్థితులు ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ చీలికకు దారితీశాయి.

ఎస్.వి. దేశ్‌పాండే, ఆయన కమ్యూనిస్టు అనుచరులు కలకత్తా సమీపాన వున్న మేటియాబర్జ్ వద్ద జూలై 6వ తేదీన వేరుగా సమావేశం ఏర్పాటుచేశారు. దాదాపుగా ఏ.ఐ.టి.యు.సి.కి అనుబంధ నిరాకరించబడిన యూనియన్‌లతో సహా 12 యూనియన్లు యీ సమావేశంలో పాల్గొన్నాయి. డి.బి. కులకర్ణి అధ్యక్షుడుగా, ఎస్.వి. దేశ్‌పాండే, బంకిమ్ ముఖర్జీ, ఎస్.జి. సర్దేశాయ్ ముగ్గురు ప్రధాన కార్యదర్శులుగా, డా॥ భూపేంద్రనాథ్ దత్తా కోశాధికారిగా ''ఆల్ ఇండియా రెడ్ యూనియన్ కాంగ్రెస్'' అనే నూతన కార్మికసంస్థ ఆవిర్భవించింది.

నాగపూర్ సమావేశం సుభాష్ చంద్రబోసును అధ్యక్షునిగా ఎన్నుకున్నది. ఆ సమయంలో జాతీయ కాంగ్రెస్‌కు విధేయత కలిగిన ఒక బలమైన వర్గం ఏ.ఐ.టి.యు.సి.లో వున్నది. సరిగ్గా యీ సమయంలోనే ఒకవైపు గాంధీ-ఇర్విన్ ఒప్పందంపై సంతకాలు జరిగి పన్నుల నిరాకరణ (శాసనధిక్కార) ఉద్యమం విరమించబడగా, వేరొకప్రక్క కమ్యూనిస్టు నాయకులు మీరట్ జైలులో మ్రగ్గడం, భగత్‌సింగ్ తదితర విప్లవవీరులను ఉరితీయడం జరిగింది. మోసపూరితమైన ఇర్విన్-గాంధీ ఒప్పందాన్ని విమర్శించి దానివలన కలిగే ప్రమాదాలకు వ్యతిరేకంగా కార్మికులను హెచ్చరించడానికి కమ్యూనిస్టు ప్రయత్నించినపుడు, ఏ.ఐ.టి.యు.సి.లోని వారు కాంగ్రెస్ గీటుదాటకూడదని తలంచిన సుభాష్ చంద్రబోస్ తదితర జాతీయవాదులు దీనిని తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది ఏ.ఐ.టి.యు.సి.ని కాంగ్రెస్‌కు జేబుసంస్థగా మార్చటానికి జాతీయవాదులు చేసిన బహిరంగ ప్రయత్నం. ఏ.ఐ.టి.యు.సి. స్వతంత్ర ప్రతిపత్తికి భంగం కలిగించే జాతీయవాదుల యీ ప్రయత్నాలు ఘర్షణకు దారితీయడం అనివార్యమైంది.

కార్మికవర్గంలో ఉన్నతమైన రాజకీయ భావాలను వ్యాప్తిచేసి విప్లవ శాయాల సాధనకు కార్మికవర్గాన్ని సమాయత్తంచేసే ప్రయత్నాలలో కొనినంటిని మాత్రం ఉదహరించడం జరిగింది. కాని, యిది ఏమాత్రం సమగ్రమైన చర్చ కాదు. కార్మికుల రోజువారీ ఆర్థిక పోరాటాలతోపాటు యీ ప్రయత్నాలు కూడా కొనసాగించబడ్డాయి. ఈ విషయంలో రెడ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ అగ్రగామిగా ముందు నిలిచింది.

జైలులోనున్నప్పటికీ, వెలుపలనున్నప్పటికీ కమ్యూనిస్టులు ''మార్క్సిజం-లెనినిజం''యొక్క విప్లవ భావాలను వ్యాప్తిచేసే సమయమిది. ఆ సమయంలోనే టెర్రరిస్టు ఉద్యమంతో సంబంధాలు కలిగివున్న రాజకీయ కార్యకర్తలు, అధికసంఖ్యలో వ్యక్తిగ హింసావాదాన్ని విడనాడి మార్క్సిస్టు సిద్ధాంతాన్ని వారి విప్లవ సిద్ధాంతంగా అంగీకరించారు. ఈ విధంగా ఆ సమయంలోనే (1930-34) మార్క్సిస్టు సిద్ధాంతం అనేకమందికి ఆమోదయోగ్యమైంది. నాటి కార్మికవర్గ ఉద్యమంలో తీవ్రత లోపించడమేగాక విస్తృతంగా కూడా జరగలేదు. నిజంగా యీ లోపాలవలన కార్మికవర్గ ఉద్యమం నష్టపోయింది. కానీ, యీ కాలంలోనే కార్మికవర్గం వర్గదృక్పథం, విప్లవ చైతన్యాలను సంతరించుకున్నది.

1935 మార్చి 12న ఒక సంయుక్త ప్రకటన జారీచేశారు. ఈ ప్రకటన ట్రేడ్ యూనియన్ ఉద్యమంలోని చీలికను ఖండిస్తూ, పూర్తిగా ఐక్యత సాధ్యంకాకపోయినప్పటికీ వివిధ సంస్థలతో ఐక్య పోరాటాలు సాగించడానికి తగిన యంత్రాంగాన్ని ఏర్పాటుచేయాలని కోరింది.

ఈ ప్రకటనను ఏ.ఐ.టి.యు.సి. ఎన్.టి.యు.ఎఫ్. జనరల్ కౌన్సిల్ సమావేశాలు ఆమోదించాయి. ఏ.ఐ.టి.యు.సి. 14వ మహాసభ జరిగేనాటివరకు యీ స్థాయిలో ఐక్యతా ప్రయత్నాలు సాగాయి. ఏ.ఐ.టి.యు.సి. 24వ మహాసభ ఐక్యతా ప్రయత్నాలను మరింత తీవ్రతరం చేయవలసిందిగా జాయింట్ కమిటీలో తమ ప్రతినిధులను ఆదేశించింది.

ఏది ఏమైనప్పటికీ 1936-37 సం॥లలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల వలన కార్మికవర్గం ఒక ఐక్యవేదికను కలిగివుండవలసిన అవసరం ఏర్పడింది. ఆ సమయంలో ఏ.ఐ.టి.యు.సి.లో కమ్యూనిస్టు, కాంగ్రెసు సోషలిస్టు, రాయిస్టు (ఎమ్.ఎన్.రాయ్ అనుచరులు) సిద్ధాంతాలను అనుసరించేవారున్నారు.

ఈ ఐక్యతా ప్రయత్నాలలో భాగంగా 1938 ఏప్రిల్ 17వ తేదీన నాగపూర్‌లో ఏ., నేషనల్ ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్‌ల సంయుక్త సమావేశం డా॥ సుభాష్ చంద్ర బెనర్జీ అధ్యక్షతన జరిగింది. సుదీర్ఘ చర్చల అనంతరం ఐక్యతా ప్రతిపాదనలు ఆమోదించబడ్డాయి. ఈ సంయుక్త సమావేశం ఐక్యతకు యీ క్రింది షరతులు ఆమోదించింది. 1. నేషనల్ ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్ (ఎన్.టి.యు.ఎఫ్.)ను ఏ.ఐ.టి.యు.సి.కి ఒక శాఖగా అనుబంధం చేయాలి; 2. ఎన్.టి.యు.ఎఫ్. నిబంధనావళిని

ఏ.ఐ.టి.యు.సి. ఆమోదించాలి; 3. ఏ.ఐ.టి.యు.సి.కి, ఎన్.టి.యు.ఎఫ్. అనుబంధం ఒక సంవత్సరకాలం అమలులో వుంటుంది; 4. ఏ.ఐ.టి.యు.సి.ని ఏ అంతర్జాతీయ సంస్థకు అనుబంధం చేయరాదు. కాని దాని శాఖలకు అంతర్జాతీయ సంస్థలకు అనుబంధం చేసుకునే స్వాతంత్ర్యం వుంటుంది; 5. అన్ని రాజకీయ సమస్యలు, సమ్మెలకు సంబంధించిన సమస్యలు జనరల్ కౌన్సిల్ వర్కింగ్ కమిటీలోగానీ, నాల్గింట మూడు వంతుల మెజారిటీతో నిర్ణయించబడాలి; 6. టి.యు.సి. అని రాయబడిన మామూలు ఎర్రజెండా ఏ.ఐ.టి.యు.సి. పతాకంగా నిర్ణయించబడింది.

ఒప్పందం ప్రకారం మొత్తం 88 మంది జనరల్ కౌన్సిల్ సభ్యులలో యిరువర్గాల నుండి 44 మంది సభ్యుల చొప్పున వుంటారు. ఎన్.టి.యు.ఎఫ్.ను ఏ.ఐ.టి.యు.సి.కి అనుబంధం చేసిన తరువాత ఏ.ఐ.టి.యు.సి.లో 188 యూనియన్లకు చెందిన 3,66,456 మంది సభ్యులున్నారు. ఎన్.టి.యు.ఎఫ్.కు చెందిన డా॥ సుభాష్ చంద్ర బెనర్జీ, అధ్యక్షునిగా, ఎన్.టి.యు.ఎఫ్.కు చెందిన శ్రీయుతులు అఫ్తాబ్ అలీ, జమ్నాదాస్ మెహతా, ఏ.ఐ.టి.యు.సి.కి చెందిన శ్రీ ఆర్.ఎస్. నింబ్కార్ కోశాధికారిగానూ, బాఖలే కార్యదర్శిగానూ, ఏ.ఐ.టి.యు.సి.కి చెందిన శ్రీయుతులు బంకిమ్ ముఖర్జీ, ఎస్.వి. పరులేకర్ సహాయ కార్యదర్శులుగానూ ఎన్నుకోబడ్డారు.

ఒకే కార్మికవర్గ సంస్థగా ఏర్పడినప్పటికీ, యీ రెండు సంస్థలు తమ స్వయంప్రతిపత్తిని పూర్తిగా విడనాడలేదు. ప్రారంభంలో యీ సంస్థల ఐక్త కొంత కష్టమైనప్పటికీ కాలం గడుస్తున్నకొలదీ వారిలో బేధాభిప్రాయాలు తొలగి 1940 నాటికి పూర్తి ఐక్యత ఒక వాస్తవరూపాన్నిదాల్చింది.

రైల్వేలు తదితర రవాణా సౌకర్యాలకు సంబంధించినవి (ట్రాం వేస్ కాక), ట్రాంవేస్, జౌళి (టెక్స్‌టైల్స్), ప్రింటింగ్‌ప్రెస్, మున్సిపల్ నావికులు, డాక్ యార్డులు, పోర్టు ట్రస్టులు లోహాలు, ఇంజనీరింగ్ యితరములు 1937-38లో 3,90,112గా వుండగా, 1944-45కు 8,89,388 అయ్యింది.

1946 సమ్మె పోరాటాలు విపరీతంగా పెరగడం, కార్మికవర్గం యిచ్చిన తీవ్ర ప్రతిఘటనకు ప్రబల నిదర్శనం. 1946లో 1629 సమ్మె పోరాటాలు జరిగాయి. వీటిలో 1,961,948 మంది కార్మికులు పాల్గొనగా 12,717,762 పనిదినాలు నష్టం జరిగాయి. అదే 1945లో 820 సమ్మె పోరాటాలు సాగాయి. 747,530 మంది కార్మికులు పాల్గొనగా, 4,054,999 పనిదినాలు నష్టమయ్యాయి.

బెంగాలు, బీహారు, ఒరిస్సా, పంజాబ్, యునైటెడ్ ప్రావిన్సెస్, బొంబాయి, మద్రాసు మొదలైన పారిశ్రామిక కేంద్రాలలోని కార్మికులు అనేక సమ్మె పోరాటాలకు పూనుకున్నారు. కార్మికవర్గం సాగిస్తున్న యీ మిలిటెంట్ పోరాటాలను అణచివేయడానికి ప్రభుత్వం విచక్షారహితంగా కాల్పులు సాగించడంతోపాటు అణచివేత చర్యలకు పూనుకున్నది. తమ వర్గ ప్రయోజనాలను కాపాడుకొనడంకోసం పట్టుదలతో పోరాటం సాగిస్తున్న కార్మికులు తమ ప్రాణాలనకు పోగొట్టుకోవలసివచ్చింది. ధైర్య సాహసాలతో కార్మికవర్గం సాగించిన యీ సమ్మె పోరాటాలు సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంగా పరిణామం చెందడంతో ప్రజానీకం ఉత్తేజం పొందింది.

ఈ దశలో సాగిన పోరాటాలలో 1946 జూలై నెలలో భారత ప్రభుత్వం అధీనంలోని తంతి-తపాలా శాఖ ఉద్యోగులు సాగించిన నిరవధిక సమ్మె పోరాటం ప్రధానమైంది.

భారత కార్మికవర్గ ఉద్యమంలో కమ్యూనిస్టులు ఆధిక్యతగాంచి, ఆవేదన చెంది కార్మికవర్గ ఉద్యమాన్ని ప్రజాస్వామ్యయుతంగా చేయడానికి కార్మికవర్గ ప్రయోజనాలను కాపాడడానికి కంకణం కట్టుకున్న ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏర్పాటును ప్రతిపాదిస్తూ డా॥ సురేష్‌చంద్ర బెనర్జీ ప్రతిపాదించిన తీర్మానం అత్యధిక సంఖ్యాకుల ఆమోదం పొందింది. ఈ విధంగా భారత జాతీయ కాంగ్రెస్‌కు అనుబంధంగా ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏ.ఐ.టి.యు.సి.) అనే కార్మికసంస్థ అవతరించింది. డా॥ సురేష్‌చంద్ర బెనర్జీ అధ్యక్షునిగా, శ్రీ ఖండూభాయ్ దేశాయ్ కార్యదర్శిగా, మరి 19 మంది సభ్యులతో ఒక తాత్కాలిక కార్యవర్గం యీ సమావేశంలో ఎన్నుకోబడింది. అదనపు సభ్యులను కో-ఆప్ట్ చేసుకొనడానికి యీ కార్యవర్గానికి అన్ని హక్కులు యీ సమావేశం ప్రసాదించింది. ఇప్పటివరకు కేంద్ర కార్మికవర్గ సంస్థలకు దూరంగా వ్యవహరిస్తున్న గాంధీజీచే స్థాపించబడిన అహ్మదాబాద్ టెక్స్‌టైల్ లేబర్ అసోసియేషన్ ఐ.ఎన్.టి.యు.సి.లో చేరింది. అంతేగాక కొత్తగా స్థాపంచబడిన యీ ఇండియన్ నేషనల్

ట్రేడ్ యూనియన్ కాంగ్రెసులో ప్రధాన భాగంగా వ్యవహరించింది.

1946లో దేశ కార్మికవర్గాన్ని చీల్చి, ఒక సమాంతర కేంద్ర కార్మికసంస్థను ఏర్పాటుచేసిన తమ చర్యలను సమర్థించుకొనడంకోసం శ్రీయుతులు వల్లభ్‌భాయి పటేల్, గుల్జారీలాల్ నంద కమ్యూనిస్టులపై అసత్య ఆరోపణలతో దాడిచేయడం ప్రారంభించారు.

1. AITUC ఉద్యమాన్ని గమనించినపుడు ఈ సంస్థలో కమ్యూనిస్టు పార్టీ ప్రాబల్యం, నాయకత్వం వున్నప్పటికీ విధానపరమైన నిర్ణయాలను రూపొందించే సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రాబల్యం కనిపిస్తున్నది. ఆనాడు కమ్యూనిస్టు పార్టీ అనుసరించిన రాజకీయ పంథా కూడా కార్మికవర్గానికి సరైన నాయకత్వం వహించడానికి అడ్డంకిగా వుండింది.

2. భారత కార్మికవర్గం అనేక పోరాటాల్లో చారిత్రాత్మక పాత్ర నిర్వహించినప్పటికీ యీ పోరాటాల్లో రాజ్యాధికారాన్ని కైవసం చేసుకునే సాయుధ పోరాట రాజకీయాలలో కార్మికవర్గాన్ని తర్ఫీదు చేయకపోవడం వలన ఆ కార్మికవర్గంలో ఆర్థికవాదం బలంగా కొనసాగింది.

3. AITUC సంస్థ 1947 వరకు కూడా కమ్యూనిస్టు-కాంగ్రెసుల ఐక్యవేదికగానే కొనసాగడంవలన వర్గరాజకీయాలను ప్రబోధించడలో అనేక పరిమితులేర్పడినాయి.

4. 1947 తర్వాత AITUC నాయకత్వం పూర్తిగా కమ్యూనిస్టుల చేతిలోకి వచ్చినప్పటికీ వారి విప్లవ రాజకీయాల స్థానంలో మితవాద రాజకీయాలు, వర్గపోరాటం స్థానంలో వర్గసామరస్య పద్ధతులు అనుసరించడం వలన కార్మికవర్గంలో పైరవీకారీ పద్ధతులపై నమ్మకం, చట్టపరిమితుల్లోనే కార్మికోద్యమాన్ని కుదించే మితవాద ధోరణికి గురవుతున్నది. దీన్ని మార్చడం ద్వారానే విప్లవ కార్మికోద్యమాన్ని, రాజ్యాధికారం స్వాధీనం చేసుకునే విప్లవ రాజకీయాలను బోధపర్చగలము.

## మూడవ వెల్లువ 1930-34 :

1924లో భారతదేశంలో పెరుగుతున్న స్వదేశీ పరిశ్రమలను, వ్యాపారాన్ని దెబగితీయడంకోసం బ్రిటీషు ప్రభుత్వం రూపాయి మారకపురేటును పెంచింది. ఆర్థిక రంగంలో యిలా వుండగా, రాజకీయరంగంలో ముస్లింలీగ్-కాంగ్రెస్ నుండి మళ్ళీ విడిపోయింది. మతపరమైన కొట్లాటలు ఆరంభమయ్యాయి. అప్పుడు ఎన్నికల బహిష్కరణను వ్యతిరేకిస్తూ, పోరాట పద్ధతిని మార్చాలని ప్రచారంచేస్తూ మోతీలాల్, సి.ఆర్. దాస్ తదితరులు స్వరాజ్ పార్టీని ఏర్పర్చారు. గాంధీ తాత్కాలికంగా తరమరుగయ్యాడు. కాని సారాంశంలో స్వరాజ్ పార్టీ కూడా భూస్వాముల, పెట్టుబడిదారుల ప్రయోజనాలు కాపాడేదిగానే వుంది. 1923 ఎన్నికల్లో గెలిచింది. వ్యక్తిగత ఆస్థిని సమర్థించే వీర పార్టీ విప్లవ వెల్లువను ఆర్పివేయడమే ధ్యేయంగా పెట్టుకుంది.

కాని 1927లో స్వరాజ్ పార్టీ ప్రజలకు దూరమైపోయిందని కనిపెట్టిన ప్రభుత్వం మళ్ళీ విజృంభించింది. రూపాయి విలువ మారకంరేటును పెంచుతూ కరెన్సీబిల్లు, బ్రిటీషు పరిశ్రమలకు ఎక్కువ సౌకర్యాలు ఏర్పర్చే స్టేట్ ప్రొడక్షన్ బిల్లు ప్రవేశపెట్టి ఇండియా రాజ్యాంగాన్ని నిర్ణయించడానికి సైమన్ కమిషన్ రానున్నట్లు ప్రకటించింది.

1928లో సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా ఎన్నో సమ్మెలు, పోరాటాలు జరిగాయి. అనేకచోట్ల టెర్రరిస్టు సంఘాలు ఏర్పడ్డాయి. భగత్‌సింగ్ తదితరులు సాండర్సును హత్యచేయడం, కేంద్ర అసెంబ్లీలో బాంబులు విసిరి అరెస్టుకావడం జరిగింది.

1929 లాహోర్ కాంగ్రెసులో ''పూర్ణ స్వరాజ్'' పిలుపు యివ్వబడింది. జనవరి 30న 11 అంశాల ప్రణాళికను ప్రకటించారు. రూపాయి మారకం విలువ 1 షెల్లింగు 4 పెన్నీలు చేయాలని; పూర్తిగా మద్యపాన నిషేధం పెట్టాలనీ, భూమి పన్నును, సైనిక వ్యయాన్ని తగ్గించాలని, విదేశీవస్త్రాలపై రక్షణ సుంకాన్ని విధించాలని తదితర అంశాలను ప్రకటించి, వీటిని అంగీకరిస్తే శాసనోల్లంఘన నిలిపివేస్తామని ప్రకటించారు.

1930 ఏప్రిల్‌లో దండి యాత్రలో భాగంగా ఉప్పుచట్టాన్ని ధిక్కరించడం, విదేశీ వస్తుబహిష్కరణ, విదేశీ అంగళ్ళ వద్ద, ప్రభుత్వ కల్లు, సారా అంగళ్ళ వద్ద పికెటింగ్ కార్యక్రమం యిచ్చారు.

ఏప్రిల్‌లో సమ్మెల పరంపర ప్రారంభమైనాయి. శక్తివంతమైన ప్రదర్శనలు నిర్వహించబడినాయి. బెంగాల్‌లోని చిట్టగాంగ్ ఆయుధగారం కొల్లగొట్టడం జరిగింది. సంతాల్ పరగణాలలో రైతులు పన్నుల నిరాకరణోద్యమం మొదలుబెట్టారు.

సామ్రాజ్యవాదుల మధ్య వైరుధ్యాలు తీవ్రమైనాయి. యుద్ధం తర్వాత మరింత బలహీనపడిన సామ్రాజ్యవాద శక్తి, అమెరికా నూతన సామ్రాజ్యవాద శక్తితో ఏ విధంగానూ పోటీపడలేని స్థితికి చేరుకుంది. యుద్ధాంతంలో బ్రిటన్ రుణదాత నుండి రుణగ్రహీత స్థాయికి దిగజారిపోయి అమెరికాకు బారీగా రుణపడింది. లాటిన్ అమెరికాలోని తన నామమాత్రపు సామ్రాజ్యాన్ని అది వదులుకోవడమేగాక కెనడా, ఆస్ట్రేలియాలోని బ్రిటన్ ప్రయోజనాలను కూడా అమెరికన్ పెట్టుబడి కైవసం చేసుకుంది. భారతీయ మార్కెట్‌తో సహా అన్నింటి విషయంలో యీ రెండు శక్తుల మధ్య ఘర్షణ మొదలైంది. భారత్, తదితర తన సామ్రాజ్యవాద మార్కెట్ల రక్షణకోసం తన సామ్రాజ్య పలుకుబడిని బ్రిటన్ విధిస్తే వీటితోపాటు యితర రంగాల్లో కూడా బహిరంగ పోటీతత్వానికి అమెరికా సంకల్పించింది.

జర్మనీలో ఫాసిజం విజృంభణ, జపాన్ దురాక్రమణ దాడుల ప్రారంభంవల్ల అమెరికాతో బ్రిటన్ వైరుధ్యాలు పక్కకుపోయి బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్‌లు ఒకవైపు, జర్మనీ, జపాన్, ఇటలీలు ఒకవైపు తమ ప్రయోజనాలకోసం ఘర్షించడం మొదలైంది. పెటుటుబడిదారీ ప్రపంచంలో 1929033 మధ్య కాలపు ఆర్థిక సంక్షోభం వలాది జాయింట్‌స్టాక్ కంపెనీల దివాలాకు, ఫ్యాక్టరీల మూసివేతకు, నిరుద్యోగానికి మిలియన్ల కొలది ప్రజల వినాశనానికి దారితీయగా అది పెట్టుబడిదారీ బృంధాల మధ్య విదేశీమార్కెట్లకోసం పోరాటాలను, వాణిజ్య యుద్ధాలను, కరెన్సీ యుద్ధాన్ని సరుకుల డంపింగ్ వంటి ఘర్షణలను తీవ్రతరం చేసింది. ఈ ఆర్థిక సంక్షోభం భారత ప్రజల్లోని వివిధ శ్రేణులను -- రైతాంగం, కార్మికులు, పట్టణ పెటీబూర్జువావర్గం, విదేశీ సంబంధాలు లేని చిన్న బూర్జువావర్గం -- బాగా దెబగితీయగా బడాబోర్జువాలు మరింత అభివృద్ధికి అది దోహదపడింది. సాపేక్షంగా పాతవైన బడాబూర్జువా బృందాలైన టాటాలు, బిర్లాలు, శ్రీరామ్‌లు, సింఘానియాలు, వాల్‌చందాలు తమ పారిశ్రామిక కార్యకలాపాలను మరింత విస్తృపర్చుకోగా అంతవరకు వర్తకులుగా, బ్రోకర్లుగా, బడా సట్టా వ్యాపారస్తులుగా వుండిన గోయెంకాలు, దాల్మియా జైన్లు, థాపర్లు, చెట్టియార్లు, నాయుడులు పరిశ్రమలోకి కొత్తగా ప్రవేశించారు. గోయెంకాలు, చెటిటయార్లు వంటివారు వర్తకం, దేశీయ బ్యాంకింగ్ నుండి నూలువస్త్రాలు, తదితర పరిశ్రమలను కూడా చేపట్టారు. ఆర్థిక మాంద్యం సంవత్సరాల్లో కూడా భారత బడాబూర్జువాలు గణనీయంగా లాభాలు పొందారు. శ్రీరామ్‌ల ఢిల్లీ వస్త్రాల మిల్లులు DCM 1930-31లో 135 శాతం డివిడెండ్‌ను వాటాదార్లకు పంచాయి. బిర్లాలు శ్రీరామ్‌లు దాల్మియాలు, థఆపర్లు, వాల్చంద్‌లు తదితరుల దశను తిప్పిన చక్కెర పరిశ్రమ అయితే 1933లో 400 శాతం లాభలను ఆర్జించింది.

1930లలో విదేశీ శక్తులకు, స్వదేశీ పోటీదారులకు వ్యతిరేకంగా ఉమ్మడి ఫ్రంట్‌ను ఏర్పర్చాల్సిన అవసరంతో భారత బడాబూర్జువాలు, బ్రిటన్ పెట్టుబడి విస్తృతమైన సమైక్యతా క్రమంలోకి పయనించాయి. 1930లలో బ్రిటిష్ మేనేజింగ్ ఏజెన్సీల పురోగతి మందగించడంతోపాటు తాజాగా వచ్చిన బ్రిటిష్ పెట్టుబడి వాటి అవసరాలను తీర్చలేకపోయింది. సామ్రాజ్యవాదుల మధ్య ఘర్షణల కాలంలో ప్రత్యేకించి 1930లలో బ్రిటిష్ మేనేజింగ్ ఏజెన్సీలకు, భారత బడా పెట్టుబడికి మధ్య కొత్త సంబంధాలు చివురుతొడిగాయి. బ్రిటిష్ సంస్థల్లో బనియన్లుగా, దళారుగా వుండి అప్పుడపుడే పారిశ్రామిక వృత్తిలోకి దిగిన బిర్లా, గోయెంకా, బంగూర్లు, జతియాలు, జలాన్‌లు, బజూరియాలు బ్రిటిష్పెట్టుబడి ఆధిపత్యం గల కంపెనీల్లో పెట్టుబడులను పెంచసాగారు. తాము పెట్టుబడి పెట్టిన కంపెనీల్లో బోర్డు మెంబర్లుగా వీరు అనుమతింపబడినా బోర్డు నియంత్రణ పూర్తిగా బ్రిటిష్ మేనేజింగ్ సంస్థల చేతుల్లోనే వుండేది. ప్రథమ ప్రపంచ యుద్ధం నుండి లండన్ నుంచి పెట్టుబడులను ఆకర్షించలేకపోయిన బ్రిటిష్ మేనేజింగ్ సంస్థలు భారతీయ వర్తకులతో పొత్తు ప్రారంభించాయని 'థామలిన్సన్' రాశాడు. కలకత్తాలోనేగాక బొంబాయి తదితర ప్రాంతాల్లో కూడా యీ క్రమం మొదలైంది. ఐరోపా, భారత బడా పెట్టుబడుల మధ్య సంయోగం విస్తృతమై విదేశీ పెట్టుబడి అదుపులోని భారత బడా పెట్టుబడి జూనియర్ భాగస్వామిపాత్రను చేపట్టింది.

1924 కాన్పూరు కుట్రకేసు విచారణలో,విప్లవాత్మ కార్మికవర్గ రాజకీయాల ప్రథమ సూచనలను నిర్మూలించాలన్న సామ్రాజ్యవాద నిశితదృష్టి కన్పిస్తుంది. 1926, 27లో ముందుకు వచ్చిన కార్మిక కర్షక పార్టీ అభివృద్ధితో 1928లో కార్మికోద్యమం పురోగమించింది. పెద్ద సమ్మె ఉద్యమం సాగింది. 1928

బ్రహ్మాండమైన సమ్మె ఉద్యమం సాగినప్పుడు మొత్తం 3,16,47,000 పనిరోజులు నష్టమయ్యాయి. అంటే గత ఐదేళ్ళ మొత్తం పనిరోజుల నష్టం కన్నా తక్కువే. పోరాటశక్తి గల గిర్నీకాంగార్ యూనియన్‌లో - బొంబాయి బట్టల మిల్లు కార్మికుల సంఘం ఒక సంవత్సరంలోనే 65,000 సభ్యులు చేరారు. దీనితో కార్మికసంఘ సభ్యత్వం నూటికి 70 వంతులు పెరిగింది. ఆ ఏడు సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా జరిపిన ప్రదర్శనల్లో కార్మికవర్గం ప్రధాన రాజకీయ పాత్రను నిర్వహించింది. ట్రేడ్ యూనియన్‌లలో నూతన చైతన్యం పొంగిపొరలుతున్నది. 1929లో ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌లో అతివాద పక్షం విజయవంతమయింది. ఇవి భారత ప్రజల పోరాటంలో కొత్త వెల్లువకు కారణమైన మహత్తర శక్తిగా పనిచేశాయి.

మార్చి 1931న గాంధీ-ఇర్విన్ ఒడంబడికపై సంతకంపెట్టాక గాంధీ ''ఒక శకం అంతరించి నవశకం మొదలైంద''ని ప్రకటించాడు. ''ఈ ఒప్పందానికిముందు సహాయ నిరాకరణ, జైళ్ళు నింపడం, యితర ప్రత్యక్ష చర్యలు అనుసరించదగ్గ పద్ధతి కాగా, చర్చలూ, వాదనల మార్గం యిపుడు రూపొందింది''. భారతీయ బడాబూర్జువావర్గపు సుప్రసిద్ధ నాయకులైన పురోషత్తమ్ ఠాకూర్‌దాస్ టాండన్, జి.డి. బిర్లాలు గాంధీ-ఇర్విన్ ఒప్పంధాన్ని అనుకరిందగిన నమూనాగా ప్రశంసించారు. 'తీవ్ర జాతీయవాది'గా గుర్తింపుపొందిన బిర్లా అయితే యీ ఒప్పందం భారత బ్రిటన్‌లను మరింత సన్నిహితం చేసే గొప్ప ముందడుగుగా అభివర్ణించాడు.

వాయువ్య భారతం (నార్త్ వెస్ట్)లో చెలరేగిన తిరుగుబాటును అణచేందుకు కూడా గాంధీ ప్రయత్నించాడు. 1930 మే 4న పెషావర్ నగరంపై బ్రిటిష్ పరిపాలనా పునరుద్ధరణ జరిగాక గిరిజన ప్రాంతాలతో సహా వివిధ జిల్లాల్లో సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలు ఉధృతమైనాయి. దీని గురించి ఒక బ్రిటిష్ రచయిత యిలా రాశాడు : ''ఒక శతాబ్దపు బ్రిటిష్ పాలన తర్వాత ప్రప్రథమంగా సరిహద్దు రాజధానిపై దాడి జరిగింది. ఈ దాడి విదేశీ శత్రువువల్లకాక బ్రిటన్ సింహాసనపు అనుకూలురుగా వర్ణింపబడిన గిరిజన తెగల వైపునుండి మొదలైంది. బ్రిటిష్ అధికారాన్ని స్తంభీకృతం చేసేంత పరిపూర్ణ స్వభావంతో యిలాంటి రాజద్రోహపు కుట్ర చరిత్రలో ఎపుడూ జరగలేదు. మెషిన్‌గన్ కాల్పులతో పాటు ఒక్కరోజులో ఆరువేల బాంబులను విమానాల ద్వారా కురిపిస్తేగాని యీ తిరుగుబాటును అణచడం సాధ్యంకాలేదు.

1931 మేలో రాసిన ఒక వ్యాసంలో, విజయం రావడానికి తన అహింసాసిద్ధాంతం నుండి ''వెంట్రుకవాసి'' తొలగవలసివచ్చినా సరే, నేను పరాజయాన్నే మంచిదని భావిస్తాను అని ఆయన వివరించాడు:

''అహింస చెడుకుండా సంపూర్ణ పరాజమైనా సరే స్వాగతమిస్తాను. కానీ, సందిగ్ధమైన విజయం సాధించేందుకై అహింస నుండి వెంట్రుకవాసి తొలగడానికి సమ్మతించను''.

సెప్టెంబరు 16 1931న 'హిజిలీ' నిరగింధ శిబిరంలోని ఖైదీలపై విచక్షణారహితంగా కాల్పులు, లాగిరీచార్జీలు జరిపినపుడు యిరువురు ఖైదీలు మరణించగా పలువురు గాయపడినారు. ఈ పాశవిక హత్యలకు వ్యతిరేకంగా కలకత్తాలో రబీంద్రనాథ్ ఠాగూరు ఆధ్వర్యంలో ప్రజాప్రదర్శన జరిగింది. జాతీయ విప్లవకారుల పద్ధతులను ఠాగూర్ నిజాయితీగా విమర్శిస్తూనే వచ్చినా వారి లక్ష్యాలను ఆత్మత్యాగాలను ప్రశంసిస్తూవచ్చాడు. క్రూర నిరళింధంలో బలైనవారి వైపు నిలిచిన ఠాగూర్ సామ్రాజ్యవాద అణచివేతదారులను ఆయన ఎప్పుడూ ద్వేషించేవాడు. అయితే ''జాతీయ విప్లవకారులకు వ్యతిరేకులుగా ప్రజలను కూడగట్టడం'' అనే విదేశీ పాలకులకు అసాధ్యమైన లక్ష్యాన్ని పూర్తిచేసేందుకు గాంధీ, నెహ్రూలు అన్నివేళలా ప్రయత్నించారు. ''అన్ని రకాల ''ప్రజా హింసాత్మక'' చర్యలకూ (పాలకుల హింస కాదు. ప్రజల హింస) వ్యతిరేకంగా ప్రత్యేక ప్రచారాన్ని'' కాంగ్రెస్ సంస్థ చేపట్టాలని ఆగస్టు 6 AICC సమావేశంలో గాంధీ పిలుపిచ్చాడు. జాతీయ పత్రికారంగం కూడా యీ కృషిలో పాలుపంచుకోవాలని యీ పిలుపు కోరింది. ప్రభుత్వ హింసను విమర్శించి మన యువత త్యాగాలను ధైర్యసాహసాలను ప్రశంసించే ధోరణులను గాంధీ ఖండించాడు. బెంగాల్‌లో ఆంగ్లేయుల బీభత్స చర్యలపట్ల అతడు సంపూర్ణంగా మౌనం వహించాడు. భారత ప్రభుత్వ ఆంతరంగిక శాఖ సెక్రెటరీకి గాంధీ యిచ్చిన విజ్ఞప్తిలో ప్రభుత్వ అణచివేత చట్టాల నిరళింధం గురించి తడిమినా బెంగాల్ ప్రజలపై, విప్లవకారులపై తీవ్ర హింసాచర్యల గురించి ఒక్క మాట కూడా దానిలో

పొందుపర్చలేదు.

సహాయ నిరాకరణ ఉద్యమం బలంగా కొనసాగుతున్న రోజుల్లో వేల్స్ యువరాజు భారత్‌ను సందర్శించిన రోజులలో ఒక రోజు ప్రభుత్వ గృహంలో భారత ప్రభుత్వ సభ్యుడితో ఏదో విషయం చర్చించేందుకు పిలవబడ్డ గాంధీ అక్కడికి వేల్స్ యువరాజు రాగానే ఒక అసూయ చర్చలకు దిగాడని 'స్లో కోంబె' రాశాడు. గాంధీ ముందుకు పోయి నేలమీదకు వాలి వేల్స్ యువరాజు కాళ్ళను రెండు చేతులతో పట్టుకుని ''ఇండియాపట్ల దయచూపండి సర్'' అంటూ అభ్యర్థించాడు.

- గార్వాల్ సైనికులు పెషావరులో ప్రజలపై కాల్చేందుకు నిరాకరించారు. స్థానిక నాయకులను అరెస్టుచేసిన వెంటనే, కోపోద్రిక్తులైన ప్రజలను అణచివేసేందుకని సాయుధ శకటాలను ప్రభుత్వం పంపింది; ఒక సాయుధ శకటాన్ని కాల్చివేశారు. అందులోనివారు పారిపోయి తప్పించుకున్నారు; అందుపై ప్రజల సముదాయంపై కాల్పులు సాగింపబడినవి; వందలకొలది మంది చనిపోవడం, గాయపడడం జరిగింది. 18వ రాయల్ గార్వాలీ రైఫిల్స్ రెండవ దళంలోని రెండు ప్లాటూన్లు, హిందూ సైనికలు ముస్లిం జనసముదాయం మధ్య కాల్పులకు సేనాని ఆజ్ఞ యివ్వగా నిరాకరించారు. తాము సేన నుండి చీలివచ్చి ప్రజలతో సౌదరభావాన్ని వెల్లడించి కొన్ని ఆయుధాలను ప్రజలకు స్వాధీనం చేశారు. ఈ సంఘటన జరిగిన వెంటనే పెషావర్ నుండి సైనికులను పోలీసులను పూర్తిగా ఉపసంహరించుకుంది. ఏప్రిల్ 25 నుండి మే 4 వరకు పట్టణం ప్రజల చేతుల్లో వున్నది. తర్వాత శక్తివంతమైన బ్రిటీషు సేనలు విమానాలతో పెషావరును ''తిరిగి ఆక్రమించుకునేందుకు'' కేంద్రీకృతమైనవి; ప్రతిఘటనేమీ లేకపోయింది. తర్వాత ప్రభుత్వం యీ సంఘటన విషయమై విచారణ జరగాలన్న వాంఛలన్నింటిని నిరాకరించింది. గార్వాలీ రైఫిల్స్ లోని 17 మంది సైనికులను మిలిటరీ కోర్టులో విచారించి, క్రూరంగా శిక్షించారు. ఒకరికి ద్వీపాంతరవాస శిక్ష, యావజ్జీవనం వేశారు; ఒకరికి 15 ఏండ్ల కఠిన శిక్ష వేశారు; మరి 15 మందికి మూడేళ్ళ నుండి పదేళ్ళ వరకు రకరకాల శిక్షలువేశారు.

- ఎన్నో ఏండ్లు గార్వాలీ సైనికులు తమ శిక్షలను అనుభవించవలసివచ్చింది. కడకు వారు 1937 ఆఖరు భాగంలో కాంగ్రెసు మంత్రుల పలుకుబడి ద్వారా విడుదలయ్యే వరకు జైళ్ళలోనే కుళ్ళవలసి వచ్చింది. ఆ సైనికుల సంస్మరణ ప్రజా హృదయాలలో శాశ్వతంగా ముద్రితమైనది. స్వతంత్ర భారత భావి చరిత్రలో అందులో ఎందరో రాజకీయవేత్తలు విస్మరించబడిన గార్వాలీ సైనికుల గాథ సువర్ణాంకితం కాగలదు. గర్వాలీ సైనికుల చర్యను తాను ఎందుకు ఆమోదింపలేదో గాంధీ లండన్‌కు రౌండ్ టేబుల్ సమావేశానికి వచ్చినప్పుడు ఒక ఫ్రెంచివానికిలా వివరించాడు :

''కాల్చమన్న ఆజ్ఞను ధిక్కరించే సైనికుడు, తాను ముందు తీసుకున్న ప్రమాణాన్ని భంగపరచి అవిధేయత అనే మేరకు దోషి అవుతున్నాడు. ఉద్యోగులను, సైనికులను అవిధేయులు కమ్మని నేను అడగలేను; ఎందుకంటే, నేను అధికారానికి వచ్చినప్పుడు అదే ఉద్యోగులను, అదే సైనికులను ఉపయోగించుకోవలసి వస్తుంది. అన్ని విధాలా యిది జరగవచ్చుననిపిస్తుంది. ఇప్పుడు నేను వారికి అవిధేయతను నేర్పితే, నేను అధికారంలో వున్నప్పుడూ వారు అదే పని చేయవచ్చునని నేను అనుమానించాలి''.

1932-33 మధ్యకాలంలో 1,20,000 మంది అరెస్టుకాగా నిరాయుధ ప్రజలపై కాల్పులు నిత్యకృత్యమైనాయి. ప్రజల స్థైర్యాన్ని దెబ్బతీసేందుకు తీవ్రమైన హింసా చర్యలు చేపట్టారు. గ్రామాల్లోనూ సైనిక క్యాంపులను నెలకొల్పారు. స్త్రీలపై దారుణ హింసలు, అత్యాచారాలు, ఆస్తి జప్తు కార్యక్రమాలు, కొల్లగొట్టడం, చంపడం వంటి చర్యలకు లెక్కే లేకుండా పోయింది. వీటికి సంబంధించి నిజనిర్ధారణకై వచ్చిన ఇండియా లీగ్ డెలిగేషన్ రిపోర్టుకు ముందుమాట రాసిన బెర్‌ట్రాండ్ రస్సెల్ యిలా రాశాడు : ''నాజీలు జర్మనీలో గావించిన అకృత్యాలు ప్రతి ఒక్కరికీ తెలుసు. పత్రికల్లో అవి పూర్తిగా ప్రచురించబడినాయి. అవన్నీ సరైన చర్యలే అన్న సమర్థింపు ధోరణితో వుండేవి. ఇండియాలోని బ్రిటిష్‌రాజు కొనసాగిస్తున్న అకృత్యాలు నాజీ చర్యలకు తీసిపోవని ఇంగ్లాండ్‌లో కొద్దిమంది మాత్రమే గ్రహించారు''.

1931 మార్చిలో సహాయ నిరాకరణోద్యమాన్ని గాంధీ ఉపసంహరించుకున్నా బెంగాల్‌లో, సామ్రాజ్యవాద, భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు ఆగలేదు. బెంగాల్ ప్రాదేశిక కాన్ఫరెన్సు పన్ను నిరాకరణ ఉద్యమాన్ని విస్తృతం చేయాలని పిలుపిచ్చింది. యూనియన్ బోర్డులను, విదేశీ సరుకులను, బ్రిటిషు బ్యాంకులను, ఇన్సూరెన్సు, నౌకా కంపెనీలను బహిష్కరించాలని పిలుపిచ్చింది. మరోవైపున క్రూరత్వానికి

పేరుమోసిన మిడ్నాపూర్ జిల్లా జడ్జి, పిడ్డీ యితర జడ్జీలు యూరోపియన్ సంస్థల అధ్యక్షులూ, జిల్లా ప ఊలీసు అధికారులూ తిరుగుబాటుదారులచే చంపబడినారు. 1932లో కలకత్తా యూనివర్శిటీ కాన్వొకేషన్ సందర్భంగా బెంగాల్ గవర్నర్ స్టాన్లీ జాక్సన్ తనను చంపాలని ఒక విద్యార్థిని చేసిన ప్రయత్నం నుంచి తృటిలో తప్పించుకున్నాడు. పిడ్డీ స్థానంలో వచ్చిన మిడ్నపూర్ జిల్లాజడ్జీ డగ్లస్‌ను కూడా చంపేశారు. బెంగాల్ గవర్నర్‌పై హత్యాప్రయత్నం విఫలమైంది. ప్రజలపై కిరాతక చర్యలను వ్యక్తిగతంగా చేపట్టిన క్రూరులైన అధికారులను లక్ష్యంగా చేసుకున్న విప్లవ హింసాచర్యల వెల్లువ 1934 వరకూ కొనసాగింది.

మే 5వ తేదీ ప్రభుత్వం గాంధీని అరెస్టుచేసింది.

అరెస్టయిన వెంటనే హర్తాళ్‌లు, ప్రజాసమ్మెలు భారతదేశమంతటా ఉవ్వెత్తున రేగాయి. పారిశ్రామిక పట్టణమైన షోలాపూర్‌లో (బొంబాయి రాష్ట్రం) 1,40,000 జనాభాలో 50,000 వున్న కార్మికులు ఒక వారం పట్టణాన్ని స్వాధీనపర్చుకున్నారు. పోలీసులను మార్చి, తమ పరిపాలనను మే 12వ తేదీ మార్షల్ లా ప్రకటితమయ్యే వరకు స్థాపించుకున్నారు.

జూన్ నెలలో కాంగ్రెస్సును దానికి అనుబంధ సంస్థలన్నిటిని చట్టవిర్ధు సంస్థలుగా ప్రభుత్వం ప్రకటించింది. 1931 వసంతంలో గాంధీ-ఇర్విన్ ఒడంబడిక నాటికి ఒక సంవత్సరం లోగానే 60,000 మందిని శిక్షించినట్లు ప్రభుత్వ రికార్డులే తెలుపుతున్నవి. ఈ లెక్కలు చాలా తక్కువగా అంచనా వేయబడినవి. ఎందుకంటే ఉద్యోగులను బాధించినందుకు, కొట్టినందుకు శిక్షితులైన ప్రజలను అందులో చేర్చరు. పైగా కేవలం రాజకీయ ఖైదీలుగా ప్రభుత్వం గుర్తించినా వారి సంఖ్యే అందులో వుంటుంది. అతి వివరంగా యిచ్చిన జాతీయవాదుల లెక్కలు శిక్షితులైనవారి సంఖ్యను 90,000 అని తెలుపుతున్నవి; 1930-31లో పది నెలలోగా తొంభై వేల మంది స్త్రీలూ, పురుషులూ, పిల్లలూ శిక్షితులైనారు.''

బెంగాల్ బీభత్స పాలన సంవత్సరాలపాటు కొనసాగింది. 1937 అక్టోబరు 4న నెహ్రూ యిలా రాశాడు : ''గతంలో వలెనే యిప్పుడు కూడా బెంగాల్ నిరగింధంలో, పౌరహక్కుల అణచివేతలో ముందుపీఠిన వుంది. మిడ్నపూర్, చిట్టగాంగ్ జిల్లాల్లో వందలాది ఆర్గనైజర్లు యిప్పుడు కూడా నిషేధాల పాలయ్యారు. చిట్టగాంగ్ జిల్లాలో 23 వేల మంది వ్యక్తులు తమ పనులు చేసుకోకుండా ప్రభుత్వ నిషేధాలకు గురయ్యారని వింటే ఊపిరాగిపోతుంది. విచారణ లేకుండా, నేరం రుజువుకాకుండా అనేకమంది ఖైదీలు బెంగాల్‌లో సంవత్సరాల తరబడి నిరగింధ శిభిరాల్లో మగ్గిపోతున్నారు. దీనికి తోడు, బెంగాల్, అండమాన్ జైళ్ళలో వందలాది రాజకీయఖైదీలు కొనసాగుతున్నారు''.

ఉత్తరప్రదేశ్‌లో సివిల్ డిసొబిడియన్స్ తన రెండవ దశలో జెండావిష్కరణలు, సమావేశాలు, ప్రదర్శనలు విదేశీ వస్త్ర బహిష్కరణ వంటి నగరప్రాంత కార్యకలాపాల స్వభావంతోనే నడిచింది. 1931 చివర్లో 1932 మొదట్లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశమై భూస్వామ్య వ్యతిరేక ప్రచార కార్యక్రమంగా సివిల్ డిసొబిడియన్స్ గ్రామీణ ప్రాంతాలలో వృద్ధిచెందడాన్ని కాంగ్రెస్ అనుమతించడదని తేల్చిచెప్పింది.

ఈ సమయంలోనే జమ్మూకాశ్మీర్, ఆల్వార్ - రాజస్థాన్ సంస్థానాల్లో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు ప్రజ్వరిల్లాయి. జమ్మూకాశ్మీర్‌ను బ్రిటిష్‌వారి నుంచి ఒక కాశ్మీర్ డోగ్రా రాజవంశీకుడు కొని సంస్థానాధీశుడయ్యాడు. ప్రజలు నిత్య దరిద్రంతోపాటు కనీస ప్రజాస్వామిక హక్కులకు కూడా దూరమైనారు. జమ్మూకాశ్మీర్ ముస్లిం కాన్ఫరెన్సు ప్రజలను సాయుధ పోరాటానికి సిద్ధంచేయగా ఎపజల తిరుగుబాటును బ్రిటిషు సైన్యాలు 1932లో అణచివేశాయి. ఆల్వార్‌లో కూడా 1932లో భూస్వామ్య ప్రభువులకు వ్యతిరేకంగా ఉత్తర ప్రాంతపు ముస్లింలు సాయుధ పోరాటం జరిపి రాజధానిని పట్టుకుని సమాచార వ్యవస్థను ధ్వంసంచేశారు. హిందూ ముస్లిం భూస్వాములిరువురిమీదా దాడిచేశారు. 1933 నాటికి బ్రిటిష్ సైన్యాలు దండెత్తి కిరాతక చర్యలతో తిరుగుబాటును అణచివేశాయి.

మార్చి 4వ తేదీ ఇర్విన్ గాంధీ ఒడంబడిక జరిగింది. పోరాటాన్ని తాత్కాలికంగా ఆపివేసినట్లు ప్రకటన జరిగింది.

ఇర్విన్-గాంధీ ఒడంబడికలో కాంగ్రెస్ పోరాటంలోని ఉద్దేశం ఒక్కటి కూడా (ఉప్పు పన్ను తీసివేయడం కూడా) నెరవేరలేదు. శాసనోల్లంఘనం ఉపసంహరింపబడాలి. కాంగ్రెసు తాను బహిష్కరించ ప్రతిజ్ఞ తీసుకున్న రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చల ప్రాతిపదిక ''భారత బాధ్యతతో'' కూడిన ఫెడరల్

రాజ్యాంగం. కాని ''భారత ప్రయోజనాలకోసం రిజర్వేషన్లు, రక్షణలు'' వుంటాయి. ఆర్డినెన్సులు ఉపసంహరించుకుంటారు. రాజకీయ ఖైదీలు విడుదల చేయబడతారు. కానీ ''హింసకు పాల్పడినట్టి లేదా ''హింసను ప్రోత్సహించినట్టి'' నేరాలు చేసిన ఖైదీలు ఆజ్ఞలను ఉల్లంఘించిన సైనికులు విడుదల కారు. విదేశీ వస్తు బహిష్కరణకు స్వతంత్రం వుంటుంది. కానీ ''కేవలం బ్రిటీషు వస్తువులకు వ్యతిరేకంగా మాత్రమే కాదు'' అది ''రాజకీయ ఉద్దేశాల కోసం'' కాకూడదు. అది కూడా ఏ విధమైన ''బలవంతం, వేధింపు, నియమం, వ్యతిరేక ప్రదర్శనం, ప్రజలను ఆటంకపర్చడం'' వీటిని రేపేలాంటి పికెంటింగు ద్వారా జరగకూడదు. ఇలాంటి షరతుల వల్ల ఒక చేత యిచ్చి మరొక చేత పుచ్చుకోవడం జరిగింది. ఇందులో మహా వచ్చిన లాభమల్లా, శాంతియుతంగా విదేశీ వస్త్రాలను బహిష్కరించే హక్కు ఒక్కటే. ఈ ఒడంబడిక వెనాల వున్న భారత పక్ష ప్రయోజనం యిదొక్కటే స్పష్టంగా వున్నది.

జవహర్‌లాల్ నెహ్రూ చెప్పినదాన్నిబట్టి యీ ఒడంబడిక ''ప్రజా సమమ్మతమైంది కాదు''; అయినా కాంగ్రెస్ సమావేశంలో కొందరు ప్రతిఘటించారు. ఒక ప్రతినిధి మాట్లాడుతూ, గాంధీజీ కాకుండా యిలాంటి ఒడంబడికనూ యింకెవడైనా చేసుకునివుంటే వానిని సముద్రంలో పడవేసివుందును అన్నాడు.

1932-33లో యీసారి నిరగింధ విధానం. 193-31లోని స్థాయికన్నా చాలా మించిపోయింది. పండిత మాలవ్యా మే 2, 1932న చేసిన బహిరంగ ప్రకటననుబట్టి మొదటి నాలుగు నెలలోనూ 80,000 అరెస్టులు జరిగాయి. పదిహేను నెలల తర్వాత మార్చి 1933 ఆఖరుకు, కలకత్తాలో ఏప్రిల్ 1933లో జరిగిన రహస్య కాంగ్రెసు సమావేశ నివేదిక ప్రకారం అరెస్టుల సంఖ్య 1,12,000కు పెరిగింది. ఇందుతోపాటు భారీయెత్తున జరిగిన హింస, కొట్టడం, తన్నడం, కాల్చడం, చిత్రవధలు, మిలిటరీ దాడులు, గ్రామాలపై సమిష్టి జరిమానాలు, గ్రామస్తుల ఆస్థిని, భూములను స్వాధీనపర్చుకోవడం, మొదలైన దారుణ చర్యలను గూర్తి ఇండియా లీగు ప్రతినిధుల వర్గం నివేదిక ''భారత పరిస్థితి'' అనేదానిలో కనిపిస్తుంది. ఈ నివేదిక 1933లో ప్రకటితమైంది.

### చిట్టగాంగ్, పెషావర్, షోలాపూర్

1930లో గాంధీ దండీ ప్రచారంలో వుండగానే భారత ఉపఖండంపై పిడుగుపాటు లాగా చిటగాంగ్ తిరుగుబాటు విరుచుకుపడింది. దీన్ని మామూలుగా సాయుధ దాడీలాగా బీభత్సచర్యలాగా వర్ణిస్తున్నప్పటికీ యిది నిజంగా తిరుగుబాటే. సామ్రాజ్యవాద పాలన నుండి చిటగాంగ్‌ను విముక్తిచేసేందుకుగాను సూర్యసేన్ నాయకత్వంలో విప్లవకారుల బృందం నడిపిన తిరుగుబాటు యిది. దేశంలోని ఒక భాగంలో అయినా సామ్రాజ్యవాద పాలనను కూల్చేయటం ద్వారా యితరులందరూ అనుసరించదగిన ఉదాహరణలోలాగా చిటగాంగ్ తిరుగుబాటు పథకం తయారుచేయబడింది. అసాధారణమైన స్పష్టతతో సాహసోపేత ప్రవృత్తితో యీ పథకాన్ని అమలుచేశారు. ఏప్రిల్ 18 రాత్రి 10 గం॥కు యీ దాడి ప్రారంభమైంది. దిగ్రాగింతికర మెరుపుదాడితో ఏకకాలంలో పోలీసు ఆయుధాగారాన్నీ, అనుబంధ సైనిక బలగాల ఆయుధాగారాన్నీ కైవసం చేసుకున్నారు. సెంట్రల్ టెలిఫోన్, టెలిగ్రాఫ్ ఆఫీసులపై దాడిచేసి అంతర్గత సమాచార వ్యవస్థను బయటి ప్రపంచంలో చిటగాంగ్‌కున్న సమాచార సంబంధాన్ని విచ్ఛిన్నం చేయడంతోపాటు రైల్వే రవాణా సదుపాయాలను దెబగితీశారు. చిటగాంగ్‌లోని యూరోపియన్లు చిటగాంగ్ ఓడరేవుకి వెళ్ళి నిలిచివున్న ఓడలో పారిపోయారు. నౌక నుండి వాళ్ళు కలకత్తాకు వైర్‌లెస్ సమాచారాన్ని పంపి చిటగాంగ్‌కు వెంటనే సైనిక సహాయం పంపమని కోరారు. కొందరు సైనికాధికారులు తిరుగుబాటుదారులపైకి మెషీన్‌గన్ కాల్పులను మొదలెట్టినా అది విజయవంతంగా తిప్పికొట్టబడింది. సూర్యసేన్ ఆధ్వర్యంలో ఒక ప్రాదేశిక విప్లవ ప్రభుత్వం ఏర్పడింది. చిటగాంగ్ విజయగాథ అఖండ దేశభక్తికి, నిరోగితికి, వీరోచిత ఆత్మత్యాగాలకు ప్రతీకగా నిల్చిపోయింది. దీని తర్వాత జాతీయ విప్లవకారులు రాజ్య బీభత్సాన్ని విప్లవ చర్యలతో అడ్డుకునే అసంఖ్యాక పోరాటాలను ప్రారంభించారు.

అంతలోనే ఇంకో చారిత్రాత్మక సంఘటన జరిగింది. ఖుదాయ్ కిద్మాట్ మార్స్ నాయుకుడ అబ్దుల్ గఫార్ ఖాన్‌ను యితర పఠాన్ నేతలను అరెస్టుచేయడంతో నిరసన ప్రదర్శనలు జరిగినపుడు పోలీసు కాల్పుల్లో పలువురు చనిపోయారు. ఏప్రిల్ 23న పెషావర్‌లో స్వచ్ఛందంగా హర్తాళ్ జరగడమేగాక పలుచోట్ల భారీయెత్తున ఊరేగింపులు, ప్రదర్శనలు జరిగాయి. ప్రభుత్వం సైన్యాన్ని రప్పించడమేగాక సాయుధ శకటం నుండి ప్రజలపైకి కాల్పులు జరిపించడంలో పలువురు ప్రజలు మరణించారు, గాయపడ్డారు. అయితే రెండు

ప్లాటూన్ల ఘర్వాల్ సైనికదళాలు సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రదర్శనలపై కాల్పుల ఆజ్ఞలను ధిక్కరించి ప్రజలపట్ల సౌభ్రాతృత్వం ప్రకటించారు. ఘరాశ్వి సైనికులు కాల్పులు జరపమని తెగేసిచెప్పడం, ప్రజల దృఢమైన ప్రతిఘటనతో బ్రిటీషు ప్రభుత్వం, ఏప్రిల్ 25న పెషావర్ నుండి విరమించుకుంది. బ్రిటీషువారు తిరిగి సాయుధ సైన్యాలతో తరలివచ్చినంతవరకు అంటే మే 4 దాకా పెషావర్ సామ్రాజ్యవాదుల పాలన నుండి బయటపడింది. 67 మంది ఘర్వాలీ సైనికులు దీర్ఘకాలిక శిక్షలు పడగా నాయకుడు చంద్రసింగ్‌కు మరణశిక్ష విధించి తరువాత జీవిత ఖైదుగా మార్చబడింది.

చిటగాంగ్, పెషావర్‌లను అనుసరించి మహారాష్ట్రలోని షోలాపూర్ (వస్త్రాల నగరం)లో కార్మికుల తిరుగుబాటు జరిగింది. గాంధీ అరెస్టుకు నిరసనగా కార్మికులు యిక్కడ సమ్మెచేయగా పోలీసు కాల్పుల్లో పలువురు చనిపోయారు. సాయుధ తిరుగుబాటు పరిస్థితి ఏర్పడింది. ప్రజలు ప్రధానంగా కార్మికులు ఆరు పోలీసు స్టేషన్లను కూల్చి యిద్దరు పోలీసుల్ని చంపివేశారు. జిల్లా కోర్టు భవనానికి నిప్పుపెట్టారు. సైనికులు విచక్షణారహితంగా కాల్పులు జరిపి ప్రజలను చంపి, గాయపర్చినా ప్రజలు లొంగిపోలేదు. దీంతో జిల్లాజడ్జి పోలీసు అధికారులు నగరం నుండి పారిపోయారు. మే 10 నుంచి 12 వరకు మూడు రోజుల పాటు ప్రభుత్వం ఉనికిలో లేకుండా పోగా ప్రజలు పాలన చేపట్టారు. బెటాలియన్ల కొద్దీ బ్రిటీషు సైనికులు షోలాపూర్‌కు తరలి విధించిన మార్షల్ లా 49 రోజుల పాటు కొనసాగింది. 1931 జనవరి 12న నలుగురు షోలాపూర్ తిరుగుబాటు నాయకులను మరవాడ జైలులో ఉరితీశారు (ఇక్కడ నుండే గాంధీ జనవరి 26న విడుదల అయ్యాడు). ఈ ఉరితీతలకు వ్యతిరేకంగా బొంబాయి, అహమ్మదాబాద్‌ల్లో ప్రజల సంపూర్ణ హర్తాళ్ళు ప్రారంభించారు. షోలాపూర్ అమరుల గౌరవార్థం పెద్దయెత్తున గుమికూడిన బొంబాయి కార్మికుల బహిరంగ సభలపై కాల్పులు, లాఠీచార్జీలు జరిపారు. గాయపడి మరణించిన కార్మికుడి మృతదేశాన్ని కమ్యూనిస్టులు, కమ్యూనిస్టేతర ట్రేడ్ యూనియన్ నాయకుడు ఖండేల్కర్ ఆధ్వర్యంలో పెద్ద ప్రదర్శన జరిపి ఊరేగించారు.

గాంధీ, మరియు కాంగ్రెసు అధినాయకత్వం చిటగాంగ్, పెషావర్, షోలాపూర్ తిరుగుబాట్లపై జైలు నుండి ప్రకటనలు వెలువరించారు.

చిటగాంగ్, వార్తలు వినగానే అహింసపై విశ్వాసం లేని ప్రభుత్వహింసకు, మనలోని హింసావాదులకు మధ్య జరిగిన పోరాటంగా అభివర్ణిస్తూ చిటగాంగ్ ఘటనల్ని ఖండించాడు. వైస్రాయి తన అసాధారణ అధికారాలతో చిటగాంగ్ కల్లోలానికి జవాబు చెప్పాడని కూడా గాంధీ పేర్కొన్నాడు. అయితే ఈ అసాధారణ అధికారాలు గల వారి అసాధారణ హింసా విధానాల గురించి ఒక్క వ్యాఖ్య కూడా చేయకుండానే 'రాజ్య ప్రతీకారం ఎవరైనా ఊహించిందే' అని అన్నాడు. పెషావర్ గురించి వ్యాఖ్యానిస్తూ ''పెషావర్ సంఘటనలను నేనేమాత్రం యిష్టపడను. అధికారం ప్రభుత్వం నుంచి అటువంటి వ్యక్తుల - హింసారాధకులు - చేతిలో పడితే వారూ అదే రకంగా పాలించరని, వారూ పేదల తలలను కత్తిరించరని గ్యారంటీ ఏమిటి?'' అంటాడు. వందలాది పేదల తలలు నరికిన ప్రభుత్వ కిరాతక చర్యలను ఏమాత్రం రాతపూర్వకంగా, సంభాషణరూపంగా గాంధీ ఖండించలేదు. ఘర్వాలీ సైనికులు తమ దేశస్థులపైకి కాల్పులు జరపనందుకు, గాయపర్చనందుకు గాంధీ ఎంత ద్వేషాన్ని కలిగివుంటాడో ఎవరైనా ఊహించుకోవలసిందే. నిరగింధంలో 'డెయిలీ హెరాల్డ్' పత్రికా ప్రతినిధికిచ్చిన ఇంటర్వ్యూలో షోలాపూర్‌లో ప్రజలు జరిపిన హింసా చర్యల్లోని ప్రమాదాన్ని పసిగడుతున్నాని, చెప్పాడు. చంపబడ్డ యిద్దరు పోలీసుల గురించి చింతించాడేగాని, సైనికులు, పోలీసులు జరిపిన అసంఖ్యాక హత్యల గురించి పల్లెత్తు మాట అనలేదు. అలహాబాద్‌లో పట్టపగలు జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 'కొన్ని ప్రాంతాలలో తలెత్తిన ప్రజల హింస' గురించి విచారం వ్యక్తపరచింది, కాని ఆ హింసను తీవ్రంగా ఖండించలేకపోయింది.

## పున్నప్రా-వాయలార్

తిరువాన్కూరు సంస్థానం భారతదేశ దక్షిణపు చివర సముద్రతీరాన సహజవనరులతో వున్న యీ సంస్థానం.

శ్రామికుల నిర్ణయాత్మక పోరాటం చేపట్టినప్పుడు తిరువాన్కూరు సంస్థానంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులెలా వున్నాయి?

ప్రజలలో అత్యధికులు భాధ్యతాయుతమైన ప్రభుత్వం కొరకు చేసే పోరాటం వెనక సమీకృతులైవున్నారు. బానసిలుగా పరిగణింపబడుతున్న పేదలను, వ్యవసాయ కూలీలను అణచివేస్తూ సంస్థానంలోని భూస్వాములు నిరంకుశ ప్రభువుల్లా వ్యవహరిస్తున్నారు. వారు భూస్వాముల పాదాలకు సాగిలపడి ప్రణామాలు చేయాలి. వారు అస్ప్రుశ్యులుగా పరిగణిపంబడేవారు. బియ్యం బట్టలు లాంటి నిత్యవసర వస్తువుల మాటలు కూడా భూస్వాములు వాడే మాటలుగాక వేరే పదాలను ఉపయోగించాలి. అంటే బియ్యం, బట్టలు లాంటి వస్తువులకు వారు వేరే పేర్లు పెట్టుకుని ఆ మాటలనే వాడాలి.

కౌలుదారు తాను చేసిన పనికి కూలి అడిగితే మరుసటిరోజు పనిని పోగొట్టుకోవడేగాక భూస్వామి స్థలంలో వేసుకున్న గుడిసె కూడా ఖాళీచేయవలసి వుంటుంది. కౌలుదారులు పెద్ద మొత్తంగా కౌలుచెల్లించవలసి వుటుంది.

సముద్రపు ఒడ్డున పూరిగుడిసెలలో నివసించే జాలరులు కూడా బానిసలుగా పరిగణింపబడేవారు. వలలు, పడవలు భూస్వాములవే. అవి కలిగివుండే హక్కు జాలరులకు లేదు. పట్టిన చేపలలో పెద్ద వాటా భూస్వాములకు దక్కేది. జాలరులు వారి వాటాగా వచ్చిన చిన్న భాగాన్ని పంచుకునేవారు.

భూస్వాములు పోలీసుల మద్దత్తుతో కార్మికులపై దాడులు సాగించేవారు. ఎలాంటి కారణం లేకుండా పోలీసులు రాత్రిపోట కార్మికుల యిళ్ళపై దాడులు సాగించేవారు. శ్రామికులను, వారి కుటుంబ సభ్యులను వేధించేవారు.

ఈ దాడులను తట్టుకోడానికి వారి శ్రమకు తగిన కూలిని సాధించుకోవడానికి షెర్తల్లీ, అలెప్పీకి చెందిన కొబగిరిపీచు కార్మికులు వారికి సంఘనిర్మాణంలో తోడ్పడ్డారు.

కొమగిరిపీచు పరిశ్రమలలో పనిచేసే కార్మికులను పనిలోనుండి తొలగించడం వలన ఉపాధి కోల్పోయారు. వారు పోరాటం ప్రారంభించారు. దోపిడీకి వ్యతిరేకంగా బెస్తవారు సంఘటితపడనారంభించారు. పేదరైతులు, వ్యవసాయ కార్మికుల తమను త్రోసివేయడానికి వ్యతిరేకంగా పోరాటంలోకి దిగారు. బ్రతుకు సమస్యలను పరిష్కరించుకొనడానికి శ్రామిక జనసంద్రం నుండి చైతన్యపోరాటకెరటాలు పెల్లుబికాయి. గ్రామీణ ప్రాంతాలంతటా ఎర్రజెండాలు రెపరెపలాడాయి.

పోరాటాలను అణచడానికి దివాన్ ప్రభుత్వం పోలీసు బీభత్సాన్ని బరిలోకి దించింది. అంబలపూజ, షెర్తల్లీ తాలూకాలలో సాయుధ పోలీసు క్యాంపులు వెలిశాయి. ప్రభుత్వ మిలిటరీ కూడా రంగంమీదికి రప్పించబడింది. మిలిటరీ, పోలీసులు, గూడండాలు కార్మికులను కొట్టారు. కార్మికుల యిళ్ళపై దాడులుచేశారు. ఇళ్లలో జొరబడి వారి స్త్రీలను చెరిచారు. దురహంకారంతో పిచ్చిపట్టి స్వైరవిహారం చేశారు.

ఈ దాడులను తట్టుకొనడానికి అంబలపూజ, షెర్తల్లీ తాలూకాల శ్రామికుల క్యాంపులను ఏర్పాటుచేసుకున్నారు. ప్రతిఘటనా పోరాటానికై వాలంటీర్కు శిక్షణనిచ్చుకున్నారు. కమ్యూనిస్టు నాయకులు జైళ్ళలో కుక్కబడ్డారు.

1946 అక్టోబరు చివరి వారంలో కార్మికులు సైన్యం, పోలీసులతో ప్రత్యక్షంగా తలపడక తప్పని పరిస్థితి ఏర్పడడంతో వారి క్యాంపులపై దాడులు ప్రారంభించారు. మొదటి దాడి అక్టోబరు 23న వున్నప్రలో జరిగింది. మిలిటరీ, పోలీసులు కాల్పులు జరిపారు. కొందరు కామ్రేడ్స్ అక్కడికక్కడ అసువులుబాసారు. చాలామంది తీవ్రంగా గాయపడ్డారు (అక్కడ జరిగిన ఘర్షణలో పోలీసులకు నాయకత్వం వహించిన ఆఫీసరు చంపబడ్డాడు). రెచ్చిపోయిన కార్మికులు, పోలీసు, మిలిటరీ క్యాంపులపై దాడికై ముందుకు నడిచారు. షెర్తల్లీ వెళ్ళే మార్గంలో మరాదికుళమే వద్ద అక్టోబరు 25న పోలీసులు కాల్పులు జరిపారు. ఆరుగురు కార్మికులు అక్కడికకకడే చంపబడ్డారు. చాలామంది నిరగింధింపబడ్డారు. 27న తురానికి సమీపాన వున్న వాయలార్ ద్వీపాన్న సైన్యం చుట్టుముట్టింది. పడవలలో ప్రదేశాన్ని చేరింది. తుపాకిగుండ్లను ఎదుర్కొనడానికి సాహసోపేతంగా ముందుకు నడుస్తున్న వలంటీర్లను చూచిన సైన్యం పడవలనుండి దిగకుండానే మెషిన్‌గన్‌లతో కాల్పులు సాగించారు. ఎంతోమంది కామ్రేడ్స్ నేలకొరిగారు.

''కయ్యూరు దక్షిణ కనరా జిల్లాలోని కాసరగోడ్ తాలూకాలోని హొస్‌దుర్గ్ సబ్ తాలూకాకు చెందిన

గ్రామం. ఉత్తర మలబార్‌లోని చిర్కకల్ తాలూకా ప్రక్కనే మళయాళం మాట్లాడే ప్రజలు అత్యధికంగా వున్న యీ సబ్ తాలూకా మలబాలో వున్న సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక స్వరూపాన్ని పుణికిపుచ్చుకున్నది. కాని యిది పాలనాపరంగా కనరా జిల్లాలో వున్నది. ఇది కనరా జిల్లాలో భాగంగా వున్నది. కనుక మలబార్‌లో వున్న కౌలుదారీ చట్టం దీనికి వర్తించదు.

''పాలనాపరంగా యిది కర్ణాటకలో భాగమైనప్పటికీ అచట రైత్వారీ పద్ధతి చట్టపరంగా అమలులోవున్నప్పటికీ వాస్తవంగా అమలులో వున్నది జన్మీ విధానం. ఇతర ప్రదేశాలలో లాగానే కర్ణాటక రైత్వారీ విధానంలో వ్యవసాయంచేసే యజమానులు గణనీయమైన శాతంగా వున్నారు. మలమార్‌లో అలాగాక భూమి అధికభాగం వ్యవసాయం చేయని యజమానుల ఆధీనంలో వున్నది. వీరు రైతుల నుండి విపరీతమైన కౌళ్ళను వసూలుచేసేవారు. భూమి అంతా తమ ఆధీనంలో వున్న జన్మీలు భూస్వాములుగాగాక రైతులుగా పరిగణింపబడేవారు. వారి కౌలుదార్లు ''మలబారు కౌలుచట్టం 1930'' వలన ఎలాంటి ప్రయోజనం పొందలేదు. కౌలు పెంచడంలో జన్మీలకుగల హక్కు కౌలుదార్లను తమ పొలాల నుండి నెట్టివేసే హక్కు - వగైరాలపై చట్టానికి ఎలాంటి అదుపూ లేదు. మలబారు జన్మీలు 1930 చట్టానికి ముందు ఏమి చేయగలిగేవారో అక్కడ జన్మీలు అదే రకమైన దోపిడీ ఆ తరువాత కూడా చేయగలిగేవారు.

మలబారు కౌలుదారీ చట్టంలోని అంశాలను హోస్‌దుర్గ్‌కి కూడా వర్తింపజేయమని యీ ప్రాంతంలోని కిసాన్‌సభ యొక్క ప్రధానమైన డిమాండు యీ ప్రాతిపదికమీదనే కిసాన్ సభ కాంగ్రెస్ ఉద్యమాలు నిర్మింపబడ్డాయి. హోస్‌దుర్గ్ నిర్మాణపరంగా 1938-39లో చిరక్కల్ కొట్టాయంల వెనక నిలిచింది. జన్మీలకు కౌలుదార్ల విషయంలో చట్టపరంగా వారిష్టమొచ్చినట్లు వ్యవహరంచడానికి అవకాశమున్నప్పటికీ రైతుసంఘాలు వీరూ యివ్వక తప్పలేదు. హోస్‌దుర్గ్, మలబారు రైతుల మధ్య గల చట్టపరమైన బేధాలు రైతుల సంఘటిత కృషిచే అధిగమించబడ్డాయి.

1940 సెప్టెంబరు 15 తరువాత యిక్కడి జన్మీలు కూడా అంతకుముందు రెండు సంవత్సరాలలో కోల్పోయినవాటిని రాబట్టుకొన ప్రయత్నించారు. పాత కౌలుదార్ల స్థానంలో కొత్త కౌలుదార్లను నియమించామనే నెపంతో పాత కౌలుదార్లు పండించిన పంటల నూర్పిడిని చేసే పద్ధతిని అవలంబించ యత్నించారు. కిసాన్ సభ జన్మీల ఆటలు సాగకుండా అడ్డుకున్నది. కౌలుదార్లు పండించిన పంటలను జన్మీ పంపిన మనుష్యులు నూర్పిడి చేయకుండా వలంటీర్లు అడ్డుకున్నారు. కౌలుదార్లు నూర్పిడి చేసుకొనడంలో వలంటీర్లు సహకరించారు. ఇది 1940 ఫిబ్రవరి మొదటివారంలో జరిగింది.

ఈ పరిస్థితి అణచివేతకు దారితీసింది. కౌలుదార్లను భయభ్రాంతులను చేసేందుకు జన్మీల పోలీసుల సహాయాన్ని కోరారు. కొందరు నాయకులు అరెస్టయ్యారు. మరికొందరు తీవ్ర హింసలకు గురయ్యారు. రైతుల పంటలను నూర్పిడి చేయడంలో వలంటీర్లు సహకరించడంపై పోలీసులు విచారణలు జరిపారు. ఈ విచారణలు జరుపుతూ కయ్యూరు గ్రామంలో మార్చి 3వ వారంలో పోలీసులు ఒక వలంటీరును తీవ్రంగా హింసించారు. సాధారణ అణచవేతకు వ్యతిరేకంగా, ప్రత్యేకించి యీ సంఘటనకు వ్యతిరేకంగా నిరసన తెలపడానికి మార్చి 28న కయ్యూర్‌లో సమావేశ, జరపాలని నిర్ణయమైంది. సమావేశం జరిగేచోటుకు 200 నుండి 250 మందితో ప్రదర్శన ప్రారంభమైంది. ఆ గ్రామానికి పలుసార్లు సమాచారం కొరకు వచ్చిన పోలీసు తటస్థపడ్డాడు. ప్రజలు ఆగ్రహంతో అతనికేసి నడిచారు. అతడు నినాదాలందుకుని ప్రదర్శకులతో కలిశాడు. కొద్ది అవకాశం చూసుకుని పరుగు లంకించుకున్నాడు. ప్రజలు వెంటపడ్డారు. ఆగ్రహించెందిన ప్రజలు పోలీసులను చంపారు.

ఈ సంఘటనతో ఉత్తర మలబారులో 1940 సెప్టెంబరు 15 తరువాత విధింపబడిన నిరగింధంకంటే తీవ్రతరమైన నిరగింధం విధించబడింది. ఆ కాలంలో సాగిన అరెస్టులు, జరిపిన హింసాకాండ వెలుగులోకి రాలేదు. 1921-22లో తప్ప వేరే సందరాగిన్ని ప్రస్తావించలేనంత తీవ్ర భయోత్పాతం సృష్టించమడింది. గ్రామాలు నిర్మానుష్యమయ్యాయి. పురుషులు, స్త్రీలు, బిడ్డలు యిళ్ళు వదిలి అడవిలో తలదాచుకొనవలసి వచ్చింది.

కయ్యూరు సంఘటన సందరోగింగా నలుగురు కామ్రేడ్స్‌కు మరణశిక్ష విధించబడింది. వారు మదాతిల్ అప్పు, పొడవర కునవాంబు నాయర్, కోయితట్టి చిరుకాంటన్, వల్లికల్ అబూబేకర్, మరి 17 మందికి ఐదు సంవత్సరాల కారాగారవాస శిక్ష విధింపబడింది.

కయ్యూరు కామ్రేడ్స్ నలుగురు 1943 మార్చి 20న ఉరితీయబడ్డారు.

## నాలుగవ వెల్లువ 1942

జాతీయ కాంగ్రెసు నాయకత్వానికి, బ్రిటీషు ప్రభుత్వానికి మధ్య వచ్చిన యీ ప్రాథమిక రాజ్యాంగ ఘర్షణ తీవ్రతరమవుతున్న పోరాటానికి చిహ్నం మాత్రమే. కాంగ్రెసు నాయకత్వంపై వైస్రాయితో యీ రాజ్యాంగ సంబంధమైన వాదవివాదాలు జరుపుతుండగానే, ప్రజలప్పుడే ఉద్యమానికి దిగారు. అక్టోబరు రెండవ తేదీ 90,000 మంది బొంబాయి కార్మికులు యుద్ధానికి వ్యతిరేకంగానూ, సామ్రాజ్యవాదుల నిరగింధ విధానానికి వ్యతిరేకంగానూ ఒక రోజు రాజకీయ సమ్మె చేశారు. యుద్ధంలోకి దిగిన దేశాలలో మొట్టమొదటసారిగా జరిగిన సామ్రాజ్యవాద వ్యతిరేక సమిష్టి సమ్మె యిదే. ఆ సమ్మె ముగిసిన తర్వాత కాంగార్ మైదానంలో జరిగిన బహిరంగసభలో ఏకగ్రీవంగా ఒక తీర్మానం చేశారు. అందులో యిలా వుంది:

''సామ్రాజ్యవాద ప్రభుత్వాలు యీ దారుణ వినాశకర యుద్ధంలోనికి యీడ్చిన, ప్రపంచ ప్రజలతోనూ, అంతర్జాతీయ కార్మికవర్గంతోనూ, మా ఏకీభావాన్ని తెలియచేస్తున్నాము. అంతర్జాతీయ కార్మికవర్గ ఐక్యతకు యీ యుద్ధం ఒక సవాలని భావిస్తున్నాము. మానవకోటికి వ్యతిరేకంగా సామ్రాజ్యవాదులు చేసిన యీ కుట్రను భగ్నంచేయడం వివిధ దేశాల ప్రజల, కార్మికుల విధి అని మేము ప్రకటిస్తున్నాము''.

బొంబాయి కార్మికులు చేసిన యీ తీర్మానంలో, భారతదేశ పాటక ప్రజల పోరాటం, అంతర్జాతీయ కార్మికవర్గం సామ్రాజ్య వ్యతిరేకంగా జరిపే పోరాటంలో ఒక భాగమన్న సంగతి ప్రస్ఫుటమయ్యింది.

కాంగ్రెసు ప్రతిపాదనకు వైస్రాయి వ్యతిరేక సమాధానమివ్వడం మూలంగా కాంగ్రెసు మంత్రివర్గాలన్నీ 1939 అక్టోబరులో రాజీనామా యిచ్చాయి. 1940 వసంత రుతువులో సమావేశమైన రాఘర్ కాంగ్రెసు యిలా తన దృక్పథాన్ని ప్రకటించింది.

''భారతదేశాన్ని గూర్చి బ్రిటీషు ప్రభుత్వ పక్షంగా యిటీవల వెలువడిన ప్రకటనలు బ్రిటన్ యుద్ధాన్ని కేవలం తన సామ్రాజ్యవాద ఉద్దేశాలకోసమే సాగిస్తున్నట్లు బయటపెట్టాయి. ... ఈ పరిస్థితులలో కాంగ్రెసు ప్రత్యక్షంగాగానీ, పరోక్షంగాగానీ యుద్ధంలో భాగస్వామిగా ఏ విధంగానూ చేరలేదు''.

నాజీ దురాక్రమణ యూరపులో వ్యాపించడం, ఫ్రాన్సు పడిపోవడంతో యుద్ధ సంక్షోభం తీవ్రతరమవుతుండగా 1940 వేసవికాలంలో కాంగ్రెసు ఒక కొత్త ప్రతిపాదన చేసింది. ఒక షరతు పెట్టి అందుకు అంగీకరిస్తే యుద్ధంలో తోడ్పడుతానన్నది. ఆ షరతేమంటే, భారతదేశ స్వతంత్రాన్ని గుర్తించాలి, ''కేంద్రంలో తాత్కాలిక జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించాలి, అది పరివర్తన దశలో ఏర్పడినదైనప్పటికీ కేంద్ర శాసనసభలోని ఎన్నుకోబడిన సభ్యులందరి విశ్వాసానికి పాత్రమై వుండాలి... ఈ పనులకు అంగీకరిస్తే దేశరక్షణ వ్యవస్థను జయప్రదంచేసే ప్రయత్నాలలో కాంగెసు తాను పూర్తిగా పనిచేయగలుగుతుంది'' అని తెలిపింది. విదేశ దండయాత్ర నుండి దేశాన్ని రక్షించుకోవడంలో గాంధీజీ అహింసా సిద్ధాంతాన్ని బహిరంగంగా నిరాకరించే యీ తీర్మానం 1940 జూలైలో పూనాలో మూడింట రెండు వంతుల మెజారిటీతో ఆమోదింపబడింది. అహింసను నిరాకరించడంలో 91-63 ఓట్లు షరతుపెట్టి యుద్ధంలో సహకరిస్తామనేందుకు 95-47 ఓట్లు వచ్చాయి.

ఈసారి కూడా యీ ప్రతిపాదనను బ్రిటీషు ప్రభుత్వం అంగీకరించలేదు. వైస్రాయి 1940 ఆగస్టు 8వ తేదీన ఒక ప్రకటన చేశాడు. (దీనినే 'ఆగస్టు ప్రతిపాదన' అంటారు. ఇదే తర్వాతి క్రిప్సు ప్రతిపాదనలు మొదలైనవాటికి మూలం). అందులో బ్రిటీషు ప్రభుత్వం ''భారతదేశ శాంతి సౌభాగ్యాలలో తమకున్న బాధ్యతను, భారత జాతీయ జీవితంలోని బలవత్తర శక్తుల ప్రాపకంలేని ఏ విధమైన ప్రభుత్వానికిగాని అప్పగించలేదు'' అంటే ముస్లిం లీగుకు, సంస్థానాధిపతులకు జాతీయ ప్రభుత్వ స్థాపనను నిరాకరించే అధికారమిచ్చారు. ఇందుకు బదులుగా బ్రిటన్ చేసిన ప్రతిపాదన యిది.

1. ''నూతన రాజ్యాంగచట్టం తయారుచేసేందుకై భారత జాతీయ జీవితంలోని ప్రధాన శక్తుల ప్రతినిధుల సంస్థ నొకదానిని'' యుద్ధానంతరం స్థాపిస్తారు.

2. మరికొంతమంది భారతీయులను నామినేట్‌చేసి వైస్రాయి కార్యవర్గాన్ని పెద్దది చేస్తారు.

3. భారత సంస్థానాల, యితర భారతీయుల ప్రతినిధులతో, ''యుద్ధ సలహాసంఘం'' ఒకటి నియమిస్తారు.

ఈ అసంతృప్తికరమైన సమాధానం వల్ల కాంగ్రెస్ సత్యాగ్రహోద్యమాన్ని గాంధీజీ నాయకత్వం క్రింద ఆరంభించింది. 1940 అక్టోబరులో ఈ ఉద్యమం ఆరంభమైంది.

సామ్రాజ్యవాదంపై తుదిపోరాటం సాగించాలనే శక్తులు బాగా అభివృద్ధి చెందాయి. ఈ అంశం ప్రభుత్వం కార్మిక, కర్షక, అతివాద వర్గాలపై జరిపిన దమననీతి (1939-40)లోనే కాక, మరీ పరిమితమూ, దిక్కులేనన్ని షరతులతో కూడినదీ అయిన గాంధీజీ సత్యాగ్రహంలోను కూడా ప్రతిబింబించింది.

అది స్వతంత్రానికై జరిపే పోరాటం కాదు. వాక్ స్వాతంత్ర్యాన్ని చాటేందుకై చేసే చిహ్నప్రాయమైన సత్యాగ్రహం. సత్యాగ్రహుల జాబితాను గాంధీజీ ఆమోదానికి పంపాలి. ఆయన ఆమోదించిన వ్యక్తులు, తామెక్కడ, ఎప్పుడు యుద్ధానికి యీ చిహ్నప్రాయమైన తమ అసమ్మతిని ప్రకటిస్తారో ముందుగానే పోలీసులకు తెలుపుతారు. ఇదిలా వున్నప్పటికీ, విపరీతంగా అరెస్టులు, శిక్షలు జరిగాయి (12,000 మంది యు.పి.లో మాత్రమే 1941 మే 24 నాటికి అరెస్టయ్యారు. ఇది అధికారరీత్యా జరిగిన ప్రకటననుబట్టే యిచ్చిన సంఖ్య. యావద్భారతదేశం మొత్తంమీద 20 వేల మంది జైళ్ళలో పడ్డారు. వీరిలో 398 మంది రాష్ట్ర శాసనసభ్యులు, 31 మంది మాజీ మంత్రులూ, 22 మంది కేంద్ర శాసనసభ్యులూ వున్నారు).

యుద్ధం మొదటిరోజుల సంగతి చూద్దాం : అప్పటికింకా యుద్ధం ఆంగ్లో ఫ్రెంచి సామ్రాజ్యవాదానికీ నాజీ జర్మనీకి మధ్య మాత్రమే సాగుతున్నది; అప్పటికి భారతదేశం బ్రిటీషు ప్రభుత్వం తోకగా తప్పితే యుద్ధంలో ప్రత్యక్షంగా తగుల్కోలేదు. తమ దేశంపై దాడి జరుగుతున్న ప్రత్యక్ష ప్రమాదమేమీ ఏర్పడలేదు. అలాంటప్పుడేమో యుద్ధ ప్రయత్నాలకు ఏ మాత్రం కష్టం కలగకుండా వుండేట్టు కాంగ్రెసు ప్రతి చర్యను జాగ్రత్తగా అమలుజరిపింది. 1939 సెప్టెంబరు 5వ తేదీ బ్రిటన్ ''న్యాంకోసం'' పోరాతుతున్నదని భారతదేశం ''బేషరతుగా సహకారం'' యివ్వాలని గాంధీ ప్రకటించాడు.

''కాబట్టి నేను యిప్పుడు భారతదేశ విమోచనాన్ని గూర్చి ఆలోచించడం లేదు. అదేమో వస్తుంది. కాని ఇంగ్లాండు ఫ్రాన్సు పతనమైతే ఆ స్వతంత్రం ఎందుకు?

*(హారిజన్, సెప్టెంబరు 9, 1959)*

కాంగ్రెసు మాటలలో ''సామ్రాజ్యవాద ప్రయోజనాలకోసం'' యుద్ధంచేస్తున్న యీ దశలో భారత పురోగమనానికి బాగా అనుకూలంగా వున్నప్పుడు ప్రజాపోరాటం, లేదా సమిష్టి సత్యాగ్రహం తేవాలన్న ప్రతిపాదననూ త్రోసిపుచ్చుతూ వచ్చారు''.

ఇలాంటి చర్య తీసుకుంటే బ్రిటీషు సామ్రాజ్యవాదం యుద్ధ ప్రయత్నాలకు నష్టం వాటిల్లుతుందన్న కారణం చెబుతూ వచ్చారు. ప్రభుత్వానికి బాధ కలిగించరాదని కేవలం నామమాత్రమైన వ్యక్తి సత్యాగ్రహాన్ని ఆరంభించారు.

1941 డిసెంబరు ఆఖరున కాంగ్రెసు బార్డోలీ తీర్మానం (1942 జనవరిలో దీనిని ఆమోదించారు). సూత్రప్రాయంగా మిత్రరాజ్యాలతో చేరి అక్షరాజ్యాలను సాయుధంగా నిరోధించాలని అంగీకరించింది. కాని ఇందుకొక షరతు మాత్రం వుంది. ఇండియాలో జాతీయ ప్రభుత్వం క్రింద సైనిక సమీకరణ చేయగలగాలి. ఆ తీర్మానంలో యిలా వుంది.

''భారతదేశ విషయంలో బ్రిటీషు విధానంలో మార్పులేనప్పటికి యుద్ధం పురోగమనంలో ఏర్పడిన నూతన ప్రపంచ పరిస్థితిని, భారతదేశాన్ని యుద్ధం సమీపించిన సంగతిని గమనించగోరుతున్నాము. దురాక్రమణకు ఆహుతై తమ స్వతంత్రంకోసం పోరాడుతున్న ప్రజలపైనే కాంగ్రెసు సానుభూతి సహజంగా వుంటుంది; కాని స్వతంత్ర భారతదేశం ఒక్కటే దేశరక్షణకు జాతీయ ప్రాతిపదికపై పూనుకోగలదు''.

అహింసను వదిలివేయడంతో ఏకీభవించనందువల్ల గాంధీజీ ఈ తీర్మానం ఆమోదింపబడుతూనే కాంగ్రెసు నాయకత్వం వదులుకున్నాడు.

ఇలా 1942 వసంతంనాటికి అనుకూల వాతావరణం ఏర్పడింది. బంతి బ్రిటన్ కాలిదగ్గర నిల్చింది. ఇప్పటికీ యింకా మిగిలివున్న బ్రిటీషు ఉద్యోగుల వైముఖ్యం, విరోధం, జపానువారు మార్చిలో రంగూన్ ప్రవేశించడంతో పోయి, తగిన చొరవకు అవకాశం ఏర్పడింది.

మార్చి 8వ తేదీ రంగూన్ పతనమైంది.

మార్చి 11వ తేదీ క్రిప్సు రాయబారం గూర్చి ప్రకటన జరిగింది.

1942 మార్చి ఏప్రిల్ నెలల్లోని క్రిప్సు రాయబారం, యుద్ధ సమయంలో ఇండో బ్రిటిషు మంత్రివర్గం తయారుచేసిన భారత రాజ్యాంగ సవరణలు, క్రిప్సు ప్రతిపాదనలను భారత నాయకులతో చర్చించేందుకు సర్ స్టాఫర్డు క్రిప్సు ఇండియాకు వచ్చాడు; ఆయన ప్రతిపాదనల్లో రెండు భాగాలున్నవి.

***1. యుద్ధానంతర ప్రతిపాదనలు***

అ) నూతన ఇండియన్ యూనియన్‌కు అధినివేశ హోదా. బ్రిటీషు కామన్‌వెల్త్ నుండి కూడా విడిపోయే హక్కుంటుంది.

ఆ) యుద్ధం ముగుస్తూనే ''రాజ్యాంగ నిర్మాణసభ'' ఒక దానిని ఏర్పరుస్తారు. యుద్ధానంతరం ఎన్నుకోబడిన రాష్ట్ర శాసనసభ్యులు దామాషా ప్రాతినిధ్యం ప్రాతిపదికపై రాజ్యాంగ నిర్మాణసభకు ఎన్నుకోబడతారు. మిగతా సభ్యులను నూతన రాజ్యాంగ నిర్మాణానికై, తమ జనాభా దామాషాను బట్టి సంస్థానాధిపతులు నామినేట్ చేస్తారు.

ఇ) బ్రిటీషు ఇండియాలోని ఏ రాష్ట్రంగానీ, ఏ సంస్థానంగానీ ఇందులో చేరకుండా వుండే హక్కుంది. ఇప్పుడున్న పద్ధతిలోనే యివి వుండొచ్చు. లేదా సమాన హక్కులతో ప్రత్యేక అధినివేశంగా నూతన రాజ్యాంగచట్టం తయారుచేసుకుని ఏర్పడవచ్చు.

ఈ) తెగలకు, మతాలకు చెందిన మైనారిటీల రక్షణకు బ్రిటీషు ప్రభుత్వం యిచ్చిన వాగ్దానాలకు అనుగుణంగా తగిన సూత్రాలు ఏర్పర్చేందుకు బ్రిటన్‌కూ, రాజ్యాంగ నిర్మాణసభకూ మధ్య సంధి జరగాలి.

***2. యుద్ధ సమయంలో వెంటనే అమలుకు వచ్చే ప్రతిపాదనలు***

అధికారం బ్రిటన్ చేతనే వుంచుకోవడం. భారత ప్రతినిధులు సలహాల ద్వారా సహకారం చేయడం.

అధికారాలతో జాతీయ ప్రభుత్వాన్ని యుద్ధ సమయంలోనే యివ్వ నిరాకరించడమనే ఆఖరు అంశం ప్రతిపాదనల్లో ముఖ్యమైనది. ఇదే భగ్నమయ్యేందుకు కారణమైంది.

ఎంత పత్రికల్లో ప్రచారం చేయించినా, నూతన యుగకర్త లాంటి ప్రతిపాదనలని డంబాలు పలికినా, యిందులో బ్రిటీషు విధానం ఏమాత్రం మార్పుచెందలేదు. భారత ప్రజలలోని వివిధ వర్గాలు పూర్వమే నిరాకరించిన వైస్రాయి (1940) ఆగస్టు ప్రతిపాదననే యిది పునరుచ్చారణ చేసింది. క్రిప్సు రాయబారం గూర్చి దాదాపు అధికార చరిత్రకారుడే యీ సత్యాన్ని అంగీకరిస్తున్నాడు.

''ఈ ప్రకటనలో, విధానంలో తీవ్రమైన మార్పేమీ సూచించదు... సూత్రరీత్యా ఆచరణలోనూ కూడా 'ఆగస్టు' ప్రతిపాదనకన్నా యిదేమీ ముందుకు పోలేదు''.

ఇంతేగాక,

''ఈ ప్రతిపాదన యుద్ధసమయంలో రాజ్యాంగ స్వరూపంలో ఏ పెద్ద మార్పుగానీ వచ్చే అవకాశంలేదని త్రోసివేసింది.''

ఏదో ఒక పరిష్కారం కుదుర్చుకోగలమన్న ఆశతో రాయబారాల్లో కాంగ్రెసు చాలావాటికి ఒప్పుకుంది. బాధ్యతలు, అధికారాన్ని యిచ్చినట్లయితే బ్రిటీషు వైస్రాయికింద పనిచేయడానికి అంగీకరించింది. మిలిటరీ చర్యలపై పెత్తమేగాక, మంత్రివర్గంలో సభ్యత్వం కూడా యిచ్చి బ్రిటీషు సర్వసేనాని వుండడానికి అంగీకరించింది.

కాని ఫలం లేకపోయింది. బ్రిటీషు ప్రభుత్వం, యథాప్రకారం అచ్చంగా నిరంకుశంగా వుండిపోవాలని వాదించి చెప్పారు. భారత రక్షణమంత్రి మహా చేయగలిగితే స్టేషనరీ వస్తువులపైన, ఫలహారశాలలపైన అధికారం చెలాయించవచ్చునని కాంగ్రెసుకు చెప్పారు. బేదాభిప్రాయాలను తగ్గించుకునేందుకై కాంగ్రెసు సంప్రదింపులు నడుపుతుండగా, ''యిందుకు అంగీకరిస్తే అంగీకరించండి, లేదా వదిలివేయండి'' అని బ్రిటన్ అన్నది. ఇందువల్ల నిజంగా సంప్రదింపులు సాగించడం బ్రిటన్ ఉద్దేశం కాదని తిరిగీ తగాదాకు ప్రాతిపదిక కల్పించడమే వారి ఉద్దేశమని కాంగ్రెసుకు తోచింది.

ఈ భావం లార్డు హాలీఫాక్స్ ఏప్రిల్ 7న చేసిన దురదృష్టకర ఉపన్యాసంతో మరింత బలపడింది. సంప్రదింపులింకా సాగుతుండగానే అవి భగ్నం కాగలవని అనుకుని అట్టి పరిస్థితి ఏర్పడితే బ్రిటీషు ప్రభుత్వం అధికారాన్నే నిర్వహిస్తుందని హాలిఫాక్స్ ప్రకటించాడు. ఇకమీద భారతదేశంలో బ్రిటీషు ప్రభుత్వాన్ని విమర్శించే భావి విమర్శకులకు తగిన గట్టి సమాధానంగా క్రిప్సు రాయబారం పనికివస్తుందని అందుతో అది సఫలమైనట్టేనని హాలిఫాక్స్ అన్నాడు.

క్రిప్సు ప్రతిపాదనలకు భారతీయులందరూ ఆఖరుకు పూర్తి మితవాదులు కూడా అసమ్మతి తెలిపారు. కాంగ్రెసు ఒక్కటేగాక ముఖ్యమైన ప్రతి భారతీయ సంస్థ క్రిప్సు ప్రతిపాదనలను నిరాకరించింది.

రాజకీయ పరిస్థితి అధ్వాన్నమయిపోవడంతోపాటు క్రిప్సు రాయబారం భగ్నమైపోయింది.

ఇంకేమీ చేయవీలుపడదంటూ బ్రిటీషు ప్రభుత్వం ప్రకటించింది. భారత జాతీయోద్యమాన్ని అప్రతిష్టపాలు చేయాలని పాక్షికమైన ప్రచారం ఆరంభించింది. పాత వాదాలన్నిటిని ప్రపంచ ప్రజల యెదుట రుజువు చేయదలుచుకుంది. కాంగ్రెసు ప్రజలందరకు ప్రాతినిధ్యం వహించదని, భారత ప్రజల్లో రాజకీయ విభేదాలు విపరీతంగా వున్నవని, వారు స్వపరిపాలన తీసుకోలేరని ప్రచారం ఆరంభించింది.

సహకారం చేయాలన్న ఆశ భగ్నంకావడంతో కొంత తటపటాయించి కాంగ్రెసు, విభేదాలు వాదోపవాదాలు జరిపి, ఆఖరుకు జాతీయ వాంఛను అమలుజరిపించేందుకు సహాయ నిరకరణమే సాధనమన్న వైఖరికి దిగింది.

1941 డిసెంబరు నుండి నాయకత్వం నుండి తొలగింపబడిన గాంధీజీ చేతికి, తిరిగి కాంగ్రెసు ప్రత్యక్ష నాయకత్వం వెళ్ళింది. గాంధీజీ తన యుద్ధ వ్యతిరేక శాంతివాదాన్ని బోధిస్తున్నాడు. అందులోని సూత్రాలివి : 1. జపానును అహింసతో నిరోధించాలి; 2. బ్రిటీషు అధికారులతో సహాయ నిరాకరణ చెయ్యాలి; 3. ఫాసిస్టు వ్యతిరేక మిత్రరాజ్యసమితి ఆశయంపై నైతిక సానుభూతి చూపాలి; 4. తగాదాలో ఇండియా తగులుకోకుండా వేరుగా వుండాలి. ఇక ఈ వాదం నెహ్రూ వాదానికి విరుద్ధమైనది. సాయుధ ప్రతిఘటన చెయ్యాలని, గెరిల్లాదళాలను నిర్మించాలని ''భూదగ్ధ విధానా''న్ని అవలంభించాలని నెహ్రూ చెబుతూవచ్చాడు.

సహాయ నిరాకరణ తీర్మానం జులైలో ప్రకటితమైంది. ఆఖరుకు వసరించిన రూపంలో ఆగస్టు 8వ తేదీ అంగీకరింపబడింది (13 ఓట్లు వ్యతిరేకంగా వచ్చాయి. భారత కమ్యూనిస్టు పార్టీ యీ ప్రతికూలత చూపింది. ఈ పార్టీపై జూలై 22వ తేదీ నిషేధం తొలగించారు. ఈ తొలగింపు పార్టీ పలుకుబడి బలం పెంపొందుతున్నదనేందుకు నిదర్శనం).

ఈ తీర్మానం మిత్రరాజ్యసమితి యెడల సానుభూతి చూపింది. మిత్రరాజ్యాల సహకారంతో, ఫాసిజంపై సాయుధ ప్రతిఘటన సాగించేందుకు, జాతీయ ప్రభుత్వం క్రింద భారతదేశాన్ని స్వతంత్ర మిత్రరాజ్యంగా గుర్తించాలని వాంఛించింది.

''తక్షణమే భారతదేశంలో బ్రిటీషు పరిపాలన అంతం కావడం; భారతదేశానికి, మిత్రరాజ్యాల ఆశయం విజయవంతం కావడానికి రెంటికీ కూడా అవసరం.

''భారతదేశ సత్వంత్రాన్ని ప్రకటించిన వెంటనే తాత్కాలిక ప్రభుత్వమొకటి స్థాపించబడుతుంది.

స్వతంత్ర భారతదేశం మిత్రరాజ్యాలకు మిత్రమవుతుంది. స్వతంత్ర పోరాటంలో, సంయుక్త ప్రయత్నంలో వచ్చే పరీక్షలకు బాధలకు వాటితోపాటు భాగస్వామిని అవుతుంది.

''తాత్కాలిక ప్రభుత్వం దేశంలోని వివిధ పార్టీల గ్రూపుల సహకారంమీదనే స్థాపితఐం కాగలదు... ఆ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం తనకున్న సాయుధశక్తి, అహింసాశక్తిని ఉపయోగించి, మిత్రరాజ్యాలతోపాటు దురాక్రమణను ఎదుర్కోవడం...

''స్వతంత్ర భారతదేశానికి ఇతర మిత్రరాజ్యాలకు వుండవలసిన భావి సంబంధాలను పరస్పరం ప్రయోజనం కోసం అందరికీ సమాన కర్తవ్యమైన దురాక్రమణ ప్రతిఘటన కోసం స్వతంత్ర దేశాల ప్రతినిధులందరూ కలిసి ఏర్పర్చాలి...

''చైనా లేక రష్యా రక్షణను ఏ విధంగా కూడా బాధించకూడదని యీ కమిటీ ఆందోళన కనబరుస్తున్నది. ఆ దేశాల స్వతంత్రం అమూల్యమైనది, దానిని తప్పక రక్షించాలి, మిత్రరాజ్యాల రక్షణశక్తికి భంగం కలిగించరాదని కూడా కమిటీ భావిస్తున్నది''.

ఆగస్టు తీర్మానం గూర్చి తీవ్ర వాదోపవాదాలు బయలుదేరాయి. ఈ తీర్మానాన్ని విమర్శించేముందు క్రమంగా అంతర్జాతీయ ఫాసిస్టు వ్యతిరేక దృక్పథం గల భాగాలతోపాటు జాతీయ నాయకత్వం అలాంటి తెగింపు నిర్ణయానికి రావలసివస్తే అందుకు కారణమైన దారుణ సందిగ్ధావస్థ ఏమిటి? అనేది మనం ముందు అర్థంచేసుకోవాలి. తమకిష్టంలేకున్నా యీ స్థితిలోనికి తమ్ము త్రోసివేశారని ఆ నాయుకులు భావించారు. ఎందుకంటే, స్వతంత్ర ప్రాతిపదికపై సహకారాన్ని సాధించామని తాము చేసిన ప్రయత్నమల్లా భగ్నమైపోయింది. ఇక భారత ప్రజలను సమీకరించి అత్యవసర యుద్ధ సంక్షోభంలో వాస్తవమైన భారత రక్షణను సాధించేందుకు తమకిక వేరే విధానం లేదని వారు భావించారు.

కాంగ్రెసు తీర్మానం ఆగస్టు 8వ తేదీన ఆమోదించబడింది. ఆగస్టు 9వ తేదీ ఉదయం అందరు ప్రధాన కాంగ్రెసు నాయకులు గాంధీ, నెహ్రూ, అజాద్, పటేల్, కృపలానీ, రాజేంద్రప్రసాద్ మొదలైనవారు (ఒక్క బొంబాయిలోనే 148 మంది) అరెస్టుచేయబడినారు. కాంగ్రెసును చట్టవిర్దు సంస్థగా ప్రభుత్వం ప్రకటించింది.

వర్కింగ్ కమిటీ సభ్యులను అహ్మద్‌నగర్ కోటలో బంధించారు. గాంధీజీని ప్రత్యేకంగా ఆగాఖాన్ భవనంలో ఖైదుచేశారు. కాని వ్యక్తిగతంగా కష్టభూయిష్టముగా మాత్రం చేయలేదు. ''ప్రతి సకారణవాదియైన ప్రాణికీ హాయిగా వుండే భవనంలో నన్నుంచారు. దీనిని నేను కర్తవ్యం క్రింద భావిస్తానేగాని, సౌఖ్యంక్రింద భావించను''. గాంధీజీ వైస్రాయికి రాసిన జాబు; 1942 డిసెంబరు 31) యిలాచేసినవారిని ఆ క్లిష్ట సంవత్సరాల్లో ఏ రాజకీయ పాత్రనూ నిర్వహించకుండా, నాయకత్వం వహించకుండా ప్రభుత్వం చేసింది. వాస్తవంగానే వర్కింగ్ కమిటీ సభ్యులు యీ సంవత్సరాలలో రాజకీయ సమస్యలను చర్చించడానికైనా ప్రయత్నించలేదని, తమ దృష్టినంతటినీ మతం, వేదాంతం, వినోదాలలో కేంద్రీకరించారని డాక్టరు పట్టాభి సీతారామయ్య జ్ఞాపికల మూలంగా తెలుస్తున్నది. ఇలా జాతీయోద్యమాన్ని నాయకత్వ విహీనంగా వదిలివేశారు. ఇంకొక నాయకత్వాన్ని ఏర్పర్చేందుకుగాని, అరెస్టులు జరిగితే అనుసరించవలసిన కార్యక్రమం చెప్పడంగానీ ఏ విధమైన సన్నాహమూ జరగలేదు.

జాతీయ నాయకులను నిరగింధించడంవల్ల దేశవ్యాపితంగా ప్రదర్శనలు జరిగాయి. రెచ్చిపోయి సంఘటితంకాని ఘర్షణలు, అల్లరులు బయలుదేరాయి. వీనిని దారుణ క్రూర హింసా విధానంతో పోలీసు, మిలిటరీ కాల్పులతో ప్రభుత్వంఐ ఎదుర్కొన్నది. ఎందరో మరణించారు. ఎందరో గాయపడ్డారు.

జాతీయ నాయకులను అరెస్టుచేయడంతో, దేశంలో బయలుదేరిన కోపం, ప్రజా అసమ్మతి ప్రకటనదానంతటదే వచ్చింది. దేశమంతా వ్యాపించింది. కాని అక్కడక్కడ చెలరేగిన అల్లరులు, అశాంతి, గందరగోళం, ఒకొక్క వ్యక్తిగత మతాలు యిచ్చిన పరస్పర విర్దు ఆజ్ఞాపత్రాలు యివన్నీ సంఘటిత కాంగ్రెసు పోరాటాలన్ని ప్రతిబింబించవు. అక్కడక్కడ వచ్చిన యీ అల్లరులను చర్చిల్ పార్లమెంటులో అన్నట్లుగా ''ఎంతో సులభంగా'' అణచివేశారు. అలాంటి సంఘటనలను కాంగ్రెసు ఎన్నడూ ఆమోదించి నడపమనలేదు. పోరాటం నడిపే అధికారాన్ని గాంధీజీ చేతిలోనే వుంచారు. మరి గాంధీజీ ఈ సంఘటనలు తమకు సంబంధం లేదని బహిరంగంగా ప్రకటించాడు. 1942 సెప్టెంబరు 23న గాంధీ వైస్రాయికి యిలా

రాశాడు :

''మొత్తంగా కాంగ్రెసు నాయకులందరిని అరెస్టుచేయడంతో ప్రజలు కోపోద్రిక్తులయ్యారు. ఆ కోపం నిగ్రహాన్ని కోల్పోయేవరకు పోయింది. జరిగిన విధ్వంసనానికంతటికి ప్రభుత్వమే బాధ్యురాలని, కాంగ్రెసు కాదని నేను భావిస్తున్నాను''.

తిరిగి పోలీసు శాఖకు 1943 జులై 15న గాంధీ రాసిన జాబులో యిలా అన్నాడు :

''భారతదేశం మొత్తంమీద ప్రభుత్వం అమలుజరిపిన అరెస్టులు మరీ ఘోరంగా వున్నవి కాబట్టి కాంగ్రెసుపై సానుభూతి గల ప్రజాసామాన్యం ఆత్మనిగ్రహాన్ని కోల్పోయింది. దానితో కాంగ్రెసు చేరిందని చెప్పవీలులేదు''.

## క్విట్ ఇండియా పోరాటం

క్విట్ ఇండియా పోరాటం 1857 తర్వాత వచ్చిన తిరుగుబాట్లలో కెల్లా తీవ్రమైనదని సైనిక రక్షణ రీత్యా యీ పోరాటం స్థాయిని విస్తృతిని ప్రపంచానికి తెలియనీయకుండా చేశామని బ్రిటీషు ప్రధాని విన్స్టన్ చర్చిల్‌కి లిన్ లిత్ గోక్ పంపిన తంతిలో వర్ణించాడు. అది ప్రజల తిరుగుబాటు. ప్రధానంగా రైతాంగం తిరుగుబాటు. దీంట్లో నాయుకులకు ఎలాంటి పాత్రా లేదు. ఒక అమెరికన్ జర్నలిస్టు నుంచి పట్టుకున్న 'క్విట్ ఇండియా' అనే నినాదాన్ని ప్రజాకర్షకం చేయడంతప్ప తర్వాత దశలన్నింట్లో నాయకులు యీ ఉద్యమంలోవ్యతిరేక పాత్రే వహించారు. ఈ ఉద్యమాన్ని రద్దుచేయడానికి వీరు చేయవలసిందల్లా చేశారు.

నాయకులు ఆగాఖాన్ ప్యాలేస్‌లో, జైళ్లలో ఆశ్రయం పుచ్చుకుని, యితర ప్రముఖులు అరెస్టయి కాంగ్రెస్ సంస్థ నిషేధింపబడినాక విద్యార్థులు సమ్మెలకు దిగారు. ప్రజలు హర్తాళ్ళు పాటించారు. మీటింగులు ప్రదర్శనలు, ఊరేగింపులు తీసి దేశమంతటా ప్రభుత్వ ఆజ్ఞలను ధిక్కరించారు. ప్రజలు ప్రభుత్వ భవనాలపై కాంగ్రెస్ జెండాలెగురవేసి, పోలీసులతో ఎల్లెడలా ఘర్షణలకు దిగారు. దేశమంతటా అరెస్టులపర్వం మొదలై పోలీసు లాఠీచార్జీలూ, కాల్పులవల్ల అనేక మరణాలు సంభవించడమేగాక అసంఖ్యాకంగా గాయపడినారు. కఠినమైన సెన్సార్‌షిప్ మోపడం, కర్కశమైన నిరగింధం ప్రజలపై విధించడం తొలినుంచి ప్రభుత్వం అనుసరించింది.

పోలీసుస్టేషన్లు, ట్రెజరీలు, రవాణా, సమాచార వ్యవస్థలు (రైల్వే, పోస్టాఫీసులవి) వంటి బ్రిటీషు అధికార కేంద్రాలపై దాడి టెలిగ్రాఫ్,, టెలిఫోన్ వైర్లు కత్తిరించడం వంటివి యీ పోరాటపు ప్రధాన రూపాలైనాయి. ఈ చర్యలు ప్రభుత్వాన్ని స్థంభింపజేశాయి. సాయుధ పోలీసు, సైనిక బలగాలతో ప్రజలు మోటు ఆయుధాలతో పలుచోట్ల తలపడినారు. తూర్పు ఇండియా, బెంగల్, పశ్చిమోత్తర, మద్రాసు దక్షిణ మరాగిరా రైల్వేజోన్లు బాగా దెబగితిన్నాయి. ఈ పోరాటంలో పన్నుల వ్యతిరేక, రెవిన్యూ వ్యతిరేక ఉద్యమాలు దాదాపుగా లేవు. అంతకుముందు ఎవరికీ తెలియని, పోరాటాల ద్వారా తోసుకొచ్చిన వ్యక్తులే నాయకత్వం వహించిన యీ పోరాటంలో విద్యార్థులు అనేక ప్రాంతాలలో ప్రధాన పాత్ర వహించారు. కొన్ని ప్రాంతాల్లో ఫార్వర్డ్ బ్లాక్, సి.ఎస్.పి. కార్యకర్తలు, కిసాన్ సభ కార్యకర్తలు ప్రముఖంగా బరిలోకి దిగారు.

పట్టణ ప్రాంతాల్లో జరిగిన పోరాటాలలో పాట్నా పోరాటం పతాకస్థాయికి చేరింది. ఆగస్టు 11న భారీ విద్యార్థి ప్రదర్శనపై పోలీసు కాల్పుల్లో ఏడుగురు విద్యార్థులు చంపబడి పలువురు గాయపడడంతో ప్రజల్లో పెద్ద తిరుగుబాటు వచ్చింది. మర్నాడు బీహార్ రాజధానిలో బ్రిటీషు అధిజకారం అదృశ్యమైంది. నగర కార్మికులు, విద్యార్థుల నుండి నాయకత్వం స్వీకరించారు. రాహుల్ సాంకృత్యాయన్ అన్నట్లు పాట్నా ప్రజల శక్తి శక్తివంతమైన ప్రభుత్వాన్నే కూల్చివేసింది. అయితే కొత్తదాన్ని దేన్ని స్థాపించి నిలబెట్టుకోవాలో తెలియనందువల్ల, ప్రజలను నడిపే విప్లవపార్టీ లేనందువల్ల సైనిక విభాగాలు తరలిరావడం వల్ల యీ వీరోచిత పోరాటం అంతమై చాలామంది విద్యార్థులు గ్రామ ప్రాంతాలకు చేరుకున్నారు.

మధ్యబీహార్‌లోని చిమూర్ అనే చిన్న పట్టణంలో లాఠీచార్జీలకు, కాల్పులకు వ్యతిరేకంగా ప్రజలు తిరగబడినపుడు ప్రభుత్వం విరుచుకుపడింది. పట్టణంలో ప్రవేశించిన సైన్యం అనేక నేరాలకు పాల్పడింది. బాంబే, పూనే, అహమ్మదాబాద్, కాన్పూర్, కలకత్తా బాలాఘాట్ వంటి నగరాలు, పట్టణాల్లోనూ బ్రిటీషు కిరాతకుల దురాగతాలు పెచ్చరిల్లాయి.

బొంబాయి, కలకత్తా, మద్రాసు, కాన్పూరు వంటి నగరాల్లో సి.పి.ఐ. పలుకుబడి వున్న కార్మికవర్గం యీ పోరాటంలో దాదాపు పాల్గొనలేదు. అహమ్మదాబాద్, జంషెడ్‌పూర్ యితరత్రా కూడా పారిశ్రామిక సమ్మెలు జరిగినచోటల్లా అవి ఫ్యాక్టరీ యజమానుల ఆధ్వర్యంలోనే ప్రేరేపించబడినాయి.

అనేక గ్రామీణ ప్రాంతాలలో పోరాటం తీవ్రతరమైంది. ఒరిస్సా బాలాసోర్ జిల్లాల్లోని 25 గ్రామాల ప్రజలు పోలీసు కాల్పులను ధిక్కరించి కొంతకాలం ప్రభుత్వాధికారం లేకుండా చేసుకున్నారు. ఒరిస్సాలోని జేపూర్ తెల్చేర్ ప్రాంతాల్లో తిరుగుబాట్లను అణచేందుకు కాల్పులు చాలక ఆకాశంఐ నుండి మెషిన్‌గన్ కాల్పులు జరిపారు. మద్రాసు రాష్ట్రంలో పోలీసు స్టేషన్లను ధ్వంసంచేసి ప్రభుత్వ భవనాలపైకి దాడిసల్పిన ప్రజలను అణచేందుకు సైన్యం దిగింది. గుజరాత్‌లోని కొన్ని జిల్లాలో హర్తాళ్ళు, ప్రదర్శనలతో పాటు సూరత్, బ్రోచ్, ఉత్తర ఖండేష్ పట్టణాల్లో ప్రభుత్వ ఆస్తులపై, సమాచార సాధనాలపై, ప్రభుత్వ అనుకూలరురపై గెరిల్లా తరహా దాడులు జరిగాయి. రైతాంగం మొత్తంగా యీ ఉద్యమాన్ని బలపర్చింది. హిందూ మధ్యతరగతి వర్గాల మద్దత్తు గల కాంగ్రెస్ సోషలిస్టులు అహమమ్మదాబాద్‌లో సమాంతర ప్రభుత్వాన్ని కొన్ని నెలల పాటు నడిపారు. వ్యాపారస్తులు షేర్ మార్కెట్‌తో సహా అన్ని వ్యాపాలాను మూసివేశారు. బడా పారిశ్రామికవేత్త కస్తూరాగియి లాల్‌బాయి వద్ద కార్యదర్శిగా ప్రముఖ గుజరాతీ ఆర్గనైజర్ జి.కె. మజుందార్ తన రహస్య జీవితంలో అతడితోనే కాంటాక్టు పెట్టుకుని గడిపాడు.

మొత్తం తూర్పు, మధ్య బీహార్ ప్రాంతం, తూర్పు ఉత్తర ప్రదేశ్‌లోని ఆరు జిల్లాల (యివి రెండూ ఇంగ్లాండ, వేల్స్ కలిసినంత పరిమాణంలో వుంటాయి)లో ఉద్యమం రైతాంగ తిరుగుబాటు స్థాయికి చేరింది. ఈ విశాల ప్రాంతంలోని చాలా గ్రామాల్లో బ్రిటీషు రాజ్యం కుప్పగూలింది. ఈ ప్రాంతంలో రెండు వారాలకు పైగా ప్రభుత్వ ఆదేశాలు నడవలేదని అప్పటి భారత ప్రభుత్వ సంస్కరణల కమీషనర్ హెచ్.వి. హడ్సన్ పేర్కొన్నాడు. అపార సైనిక బలగాలు విమానబలగం మద్దత్తుతో ముందుకు కదిలాకే పక్షం రోజుల తర్వాత యీ ప్రాంతంపై ప్రభుత్వాధికారం తిరిగి నెలకొంది. ''రాష్ట్ర కాంగ్రెసు నాయకులందరినీ ముందే అరెస్టుచేసినా ఉద్యమం చెదరకపోగా మరింత విస్తృతమై తిరుగుబాటు రూపానికి మారింది'' అని 'మాక్స్ హార్‌కోర్ట్' పేర్కొన్నాడు. ఈ రైతాంగ తిరుగుబాటును అణచేందుకు 57 సైనిక బెటాలియన్లతోపాటు మెషిన్‌గన్‌లు కలిగిన విమానాలు కూడా రంగంమీదకు దిగాయి. మే 1934 నాటికి దేశాన్ని ప్రశాంతంగా వుంచే కర్తవ్యాన్ని 105 బెటాలియన్ల సైన్యం చేపట్టింది.

బీహార్, ఉత్తరప్రదేశ్‌లలో పోరాటం బ్రిటీషు ప్రభుత్వానికి వ్యతిరేకంగానే కాని జమీందార్లకు వారిలోని బలమైన జమీందారు - దరాగింగరాజు - కు వ్యతిరేకంగా జరగలేదు. బహిరంగ తిరుగుబాటును కాల్పులలో అణచివేశాక ఉత్తర బీహార్‌లో అక్కడక్కడా గెరిల్లాపోరాటం మొదలైంది. ఎక్కువగా సి.ఎస్.పి. నాయకులు ఏర్పర్చిన యీ గెరిల్లాబృంధాలు నాయకుల అసమర్థతవల్ల పోరాటం కొనసాగించలేకపోయాయి.

సామ్రాజ్యవాద వ్యతిరేక రైతాంగ పోరాటాలకు, జాతీయ విప్లవకారులకు సాంప్రదాయిక కేంద్రంగా వున్న మిడ్నపూర్ (మేదినిపూర్)లో తిరుగుబాటు తీవ్రంగా దీర్ఘకాలం పాటు సాగింది. ఇక్కడి ప్రజలు ప్రభుత్వ కిరాతక అణచివేతకు కూడా గురవుతున్న సమయంలోనే తుఫాను, వరద బీభత్సం వచ్చి వందలాది ప్రజలు మరణఇంచారు. తిరుగుబాటుదారులుగా వున్న ప్రజలకు బ్రిటీషు ప్రభుత్వం ఎలాంటి సహాయ సహకారాలు అందించలేదు.

ఇండియాపై జపాన్ దురాక్రమణ దాడి భయంతో ప్రభుత్వం తీరప్రాంతాలను అత్యవసర ప్రాంతాలుగా ప్రకటించి బోట్లు, సైకిళ్ళు, మోటార్ వాహనాలు వంటి రవాణా సాధనాలను తొలగించడంతో ప్రజలు మరింత ఇబగిందులపాలైనారు. ఇంకో సమస్య ఆహార సమస్య. యుద్ధంలో మిత్రరాజ్యాలకు, ఎగుమతి అవసరాలకు ప్రభుత్వం ధాన్యసేకరణను చేపట్టడంతో ఆహార సమస్య ఏర్పడింది. దీంతో క్విట్ ఇండియా పిలుపుకు ముందునుంచే మిడ్నపూర్ ప్రాంత ప్రజలు ప్రభుత్వ 'నిరాకరణ పథకం'కి ధాన్యసేకరణకి వ్యతిరేకంగా పోరాటాలు చేపట్టారు. సెప్టెంబరు 8న బియ్యం ఎగుమతి కార్యక్రమాన్ని ప్రతిఘటించిన నిరాయుధ ప్రజలు ముగ్గురిని పోలీసులు కాల్చిచంపారు.

మిడ్నపూర్ ప్రాంతంలోని కాంగ్రెస్ కమిటీలు అహింసా సిద్ధాంతానికి పూర్తిగా కట్టుబడిన వారిని పక్కకునెట్టి ఫార్వర్డ్ బ్లాక్, కాంగ్రెస్ పార్టీల ప్రతినిధులతో యుద్ధకౌన్సిల్‌ని ఏర్పర్చి వేలాదిమంది వాలంటీర్లకు శిక్షణా శిభిరాలను స్థాపించి విముక్తిసైన్యాన్ని, 'ఆర్మీ ఆఫ్ సిస్టర్స్' ఏర్పర్చాయి. సెప్టెంబరు 28న వేలాదిమంది

ప్రజలు యుద్ధకౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రధాన రహదార్లను తవ్వివేసి, కల్వర్ట్లను పేల్చి మైళ్ళపొడవునా టెలిగ్రాఫ్, టెలిఫోన్ తీగలను కత్తిరించి స్థంభాలను పెరికివేసి ఉనికి చాటుకున్నారు. శత్రువు దీన్ని కనీసం ఊహించలేకపోయాడు. మరునాడు తాముల్క్ ప్రాంతాన్ని మొత్తంగా వశపర్చుకునేందుకుగాను పోలీసు స్టేషన్లపై భారీయెత్తున ప్రజలు దాడులు మొదలైనాయి. తామ్లుక్సబ్డివిజన్ హెడ్ క్వార్టర్స్ని, పోలీసు స్టేషన్లను పట్టుకునేందుకు కదిలిన వేలాదిమంది ప్రజలకు నాయకత్వం వహించిన 73 సం॥ల మాతంగినీ హాభు అనే వృద్ధురాలితోపాటు మొత్తం 9 మంది శత్రువు కాల్పుల్లో నేలకూలిపోయారు. నష్టాలకు గురైనా అనేక పోలీసు స్టేషన్లను ప్రజలు వశపర్చుకున్నారు. బ్రిటీషు, భారతీయ ప్రభుత్వ దళాలు హుటాహుటిన చేరుకుని పై నుండి బాంబులు కురిపించేందుకుగాను విమాన బలగాలను తెప్పించి ప్రజలను ఎదుర్కొన్నా కాల్పులను లెక్కించక ప్రజలు పోరాడారు. ప్రభుత్వ సైనిక బలగాల సంయుక్త దాడులు కూడా ప్రజల మనోస్థైర్యాన్ని సడలించలేకపోయాయని అక్టోబరు మధ్యలో మిడ్నపూర్ జిల్లా జడ్జీ తంతి పంపాడు.

తామ్లుక్, కాంతి, సదర్ సబ్డివిజన్ ప్రాంతాల్లో జరిగిన యీ నిజమైన ప్రజాయుద్ధాన్ని ముస్లింలు కొద్దిమంది కమ్యూనిస్టులు తప్ప రైతుసమితి సభ్యులతో సహా ప్రజానీకం యావత్తూ బలపర్చింది. సమాంతర ప్రభుత్వాలు ఏర్పడినాయి. ఒక ప్రభుత్వ ప్రకటన యిలా తెల్పింది.

''బెంగాల్లోని మిడ్నపూర్లో తిరుగుబాటుదారుల కార్యక్రమాల్లో గణనీయ స్థాయిలో జాగరూకత, పథకాలు కనిపించాయి. వారు సమర్థవంతమైన హెచ్చరిక వ్యవస్థల్ని, చుట్టివేత, ఫ్లాంకింగ్ (పక్కలకు పోయి చేసే) కదలికలు వంటి ప్రాథమిక ఎత్తుగడలను ముందే ఏర్పర్చిన సంకేతాలను పాటించారు. ప్రభుత్వ వ్యతిరేక బలగాలు దెబగితిన్నప్పుడు అవసరానికిగాను డాక్టర్లను నర్స్ల ఆర్డర్లీలను ఏర్పర్చుకున్నాయి. వారికి సమర్థవంతమైన విచారణ పద్ధతి వుంది''.

ఈ జిల్లాలో పాలనా కార్యక్రమాలకుగాను బయటి నుండి ముస్లిం అధికార్లను ప్రభుత్వం రప్పించింది. సైనిక, పోలీసు బలగాల రాక్షసత్వం పరాకాష్ఠకు పోయింది. పెద్దయెత్తున అరెస్టులు గృహ విధ్వంసనలు, అత్యాచారాలు, సామూహిక అత్యాచారాలను ప్రజలు వీరోచితంగా ప్రకటించారు.

ఈ పరిస్థితుల్లోనే కాంతి, తామ్లుక్ ప్రాంతాల్లో అక్టోబరు 16 రాత్రి తుఫానువల్ల పెనుగాలులవల్ల తీరం దాటి మైళ్ళ పొడవునా సముద్రం ఉప్పొంగి మొత్తం గ్రామాల్లోని మనుషులు, పశువులు, గృహాలు వరదల్లో తుడిచిపెట్టుకుపోయాయి. వేలాదిమంది చనిపోగా మిగిలినవారికి (ప్రాణాలతో) ఆహారంకానీ, తాగునీరుగానీ దొరక్క అష్టకష్టాలకు గురయ్యారు.

అయితే యీ తుఫాను బీభత్సానికి సంబంధించిన వార్తలను బయటి ప్రపంచానికి తెలియకుండా సెన్సార్చేసి ప్రభుత్వం తిరగబడిన ప్రజలను శిక్షించాలని సహాయ కార్యక్రమాలను కూడా మొదలుబెట్టలేదు. ప్రభుత్వేతర సహాయ సంస్థలు చేతనైన సాయం అందించాలని వచ్చినా వాటిని వారాల తరబడి అడ్డుకున్న విదేశీ ప్రభుత్వం సమస్తం కోల్పోయిన ప్రజలపై సైనిక, పోలీసు బలగాల దాడిని కొనసాగించింది. ప్రకృతియొక్క, ప్రభుత్వంయొక్క ముప్పేట దాడితో 1942 డిసెంబరు నాటికి కాంతి ప్రాంతంలో వెనుకంజ వేసింది.

అయితే విదేశీ బలగాల పాలకులచేత కూడా ఓటమి పొందని తిరుగుబాటుదారులు గాంధీ అహింసా విషపు సూదులచేత, రహస్య, విధ్వంస కార్యకలాపాలపై అతని పచ్చి వ్యతిరేక ప్రకటనల చేత చంపబడ్డారు. గాంధీ వ్యక్తిగతంగా యీ ప్రాంతాన్ని 1944లో సందర్శించడంతో యిక్కడ సమాంతర ప్రభుత్వాన్ని స్థాపించిన నాయకులు సెప్టెంబరు 1న పోరాటాన్ని విరమించాలని నిర్ణయించారు. ప్రభుత్వాన్ని, మిలీషియాని, 'విప్లవి' పత్రికలను రద్దుచేశారు.

బెంగాల్లోని బీరూౌగిమ్ జిల్లా రామ్పూర్హాట్ సబ్డివిజన్లో కూడా ప్రజలు 1942లో మృత్యువును ధిక్కరిస్తూ చేసిన పోరాటాల వల్ల బ్రిటీషు ప్రభుత్వాధికారానికి కొంతకాలం పాటు భంగం వాటిల్లింది.

1941 ఆగస్టు 21న ఒరిస్సా కోరాపుట్ జిల్లాల్లోని ఆదివాసీ తెలగకు సంబంధించిన లక్ష్మణ్ నాయక్ అనే సామాన్య కాంగ్రెస్ కార్యకర్త 200 మంది ఆదివాసీలను సమీకరించి, వారికి సాంప్రదాయ ఆయుధలతో సాయుధంచేసి మథిలీ (Mathili) పోలీసు స్టేషన్పై ర్యాలీచేశారు. ఈ రాలీలో పోలీసులు కొందరు గాయపడగా, పోలీసలు జరిపిన కాల్పులలో నలుగురు ఆదివాసీలు మరణించారు. యునైటెడ్ ప్రావెన్స్లో

మొత్తం 104 రైల్వేస్టేషన్లపై దాడిజరిపి, 100 బోట్ల రైళ్ళ ట్రాక్‌ను ధ్వంసంచేశారు. 425 టెలిఫోన్-టెలిగ్రాఫ్ కనెక్షన్స్‌ను కత్తిరించి, 119 పోస్టాఫీసులను ధ్వంసంచేసి వార్తా రవాణాను ఆటంకపరిచారు. బీహార్‌లో 72 పోలీసు స్టేషన్లను, 332 రైల్వేస్టేషన్లను, 945 పోస్టాఫీసులను ప్రజలు ధ్వంసంచేశారు. మిడ్నపూర్‌లో 43 ప్రభుత్వ భవనాలను దగ్ధంచేశారు. బొంబాయి, కాన్పూర్, అహమ్మదాబాద్, జంషెడ్‌పూర్‌లలో సమ్మెలు జరిగాయి.

పశ్చిమ మహారాష్ట్ర ప్రాంతంలోని సతారా, తూర్పు, ఖండేస్, పూనే, కొలాబా, బ్రోచ్ బెల్గాం, సూరత్ జిల్లాల్లో దీర్ఘకాలంపాటు బ్రిటీషు సామ్రాజ్యవాదానికి సాయుధ తిరుగుబాట్లు పెచ్చరిల్లాయి. సతారాలో గెరిల్లాల సమాంతల ప్రభుత్వం కూడా ఏర్పడి సామ్రాజ్యవాద భూస్వామ్య, కుల, వ్యతిరేక పోరాటాల్ని చేపట్టింది. 1932 సహాయ నిరాకరణ, సంస్కరణల ఉద్యమాల్లో కార్యకర్తగా వుండిన నానాపాటిల్ యీ పోరాటానికి నాయకత్వం వహించాడు. ఈ పోరాటానికి కాంగ్రెస్‌తో సి.ఎస్.పి.తో, సి.పి.ఐ.తో ఎలాంటి సంబంధాలు లేవు.

ఈ ఉద్యమం టెలిగ్రాఫ్ తీగలను కత్తిరించి సమాచార సాధనాలను విచ్ఛిన్నంచేయడం, ప్రభుత్వ భవనాలను కాల్చేయడం, సాయుధ పోలీసుల నుండి రైఫిళ్ళను గుంజుకోవడం, రాజ్యాధికార కేంద్రాలవైపు పెద్దయెత్తున మార్చ్ చేయడం వంటి చర్యలతో మొదలైంది. పెద్దయెత్తున ఘర్షణలలో రెండు వేల మంది ప్రజలు చనిపోవడం, గాయపడడం జరిగాక 1942 చివరి నాటికి ప్రజలు గెరిల్లాయుద్ధ పద్ధతికి మరలినారు. ప్రభుత్వ ఏజెంట్ల, ఇన్‌ఫార్మర్లపైన పోలీసు, రెవిన్యూ శాఖలపైన ప్రజలు దాడులు జరిపారు. 1943 జూన్ నాటికి పోటీ ప్రభుత్వం నిజమైన ప్రజాకోర్టులు ఏర్పడినాయి. అజ్ఞాతవాస కార్యకర్తలతో పాటు గ్రామకమిటీలను, వాలంటీర్ దళాలను కూడా ఎన్నుకున్నారు. బొంబాయిలోని అజ్ఞాతవాసంలోని సి.ఎస్.పి. నాయకులతో సంబంధాలున్నా స్వతంత్రంగానే వ్యవహరించిన యీ ఉద్యమం స్వనిర్ణయంతో మూడు భాగాలుగా చీలిపోయి తూర్పు సతారా ఖాందేస్‌లో ఒకటి, పశ్చిమ సతారా, షోలాపూర్‌లలో ఒకటి; పూనే జిల్లాలో ఒకటి వుండి కార్యక్రమాలు కొనసాగించింది. గాంధీ పిలుపుమేరకు 1944లో 60 మంది కార్యకర్తలు లమొంగిపోయినా అధికభాగం తర్వాత పోరాట వర్కింగ్ కమిటీ ఆయుధాలను వదలని పిలుపు యిచ్చినంతవరకు గాంధీ సూచనలను తృణీకరించింది. బ్రాహ్మణ భూస్వాముల, వడ్డీ వ్యాపారస్థుల, మార్వాడీ వర్తకుల ప్రయోజనాలను దెబగితీసిన తిరుగుబాటుదారుల కార్యకలాపాలను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు శంకర్ రావ్ డియో నేరపూరితమంటూ ఖండించాడు. 1946 ప్రారంభంలో కాంగ్రెస్ యితర పార్టీలు దేశవ్యాప్తంగా ఎన్నికల పోరటాన్ని చేపట్టేంతవరకు యీ పోటీ ప్రభుత్వం, గెరిల్లా పోరాటం బ్రిటీషు ప్రభుత్వాన్ని బ్రిటీషు సైనికశక్తి కాకుండా ఎన్నికలే సమర్థవంతంగా ముగించాయి'' అనిగెయిల్ ఓంవట్ రాసింది.

1943 చివరినాటికి బ్రిటీషు ప్రభుత్వం 91,836 మందిని అరెస్టుచేయగా, 1060 మంది పోలీసు కాల్పులలో మరణించారు. ఒక్క ఒరిస్సాలోనే 1942 సెప్టెంబరు 28న తిరగబడిన ఎరమ్ (Eram) గ్రామస్తులపై పోలీసులు కాల్పులు జరపగా 29 మంది మరణించగా, 107 మంది గాయపడ్డారు.

క్విట్ ఇండియా తిరుగుబాటు విశాల ప్రాంతంలో చెదురుమదురుగా జరిగిన రైతాంగ తిరుగుబాటుగా ప్రధానంగా వుండడమేగాక భారత ప్రజల విప్లవ సామర్థ్యాన్ని అది నిరూపించింది. ఇండియా వంటి దేశంలో రైతాంగమే సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తి అని ప్రజాస్వామిక విప్లవ చోదకశక్తి అని అది తేల్చిచెప్పింది. విప్లవసిద్ధాంతం, పరిపక్వత గల పార్టీ లేకపోవడమే దాని ఓటమికి కారణమైంది.

### బడా బూర్జువాల పాత్ర

రంగూన్ పతనంతో మొత్తం బర్మా జపాన్ ఆక్రమణలోకి పోయాక జపాన్‌చే భారత్ దురాక్రమణ తప్పదనిపించిన పరిస్థితుల్లోనే కాంగ్రెస్ నాయకత్వంలాగే భారతీయ బడా బూర్జువావర్గం కూడా చీలిపోయింది. వాల్‌చంద్ హరిచంద్, గాగల్‌భాయ్‌లు, సారాభాయ్‌లతో కూడిన ఒక వర్గం అక్షరాజ్యాల సాజయం తప్పదని భావించి కొత్త యజమానులను ఎంచుకుని జపాన్‌కి స్వాగతం చెప్పేందుకు వేచివున్నారు. ఠాకూర్దాస్, కోవాస్జి, జహంగీర్ యింకా పలువురు మిల్లు జయమానులతో కూడిన మరో వర్గం బ్రిటీష్ అంతిమ విజయంపై చెదరని విశ్వాసంతో ప్రభుత్వానికి విశ్వాసపాత్రులుగానే వుండింది, ''బ్రిటీషు విజయం మీదే ఇండియా భవితవ్యం వుందని కాబట్టి యుద్ధానికి మనం పూర్తి మద్దత్తును ప్రకటించా''లని

ఠాకూర్దాసు బహిరంగ నిర్ధారణకు వచ్చినట్లుగా బొంబాయి గవర్నర్ లూమ్లే 1942 మే మధ్యలో వైస్రాయి లిన్‌లిత్ గోకి తంతి పంపించాడు. టాటాలు, బిర్లాలతో కూడిన మూడవ వర్గం ఆంగ్ల ప్రభుత్వంతో సంఘర్షణలు పెట్టుకోవడానికి సంసిద్ధత చూపకుండా బ్రిటీషు సామ్రాజ్యవాద ప్రయోజనాలను కాపాడుతూనే ఒక క్రమంలో కాంగ్రేస్‌కు ఉదారంగా నిధులనందించడం, యితర రహస్య సదుపాయాలను కల్పిస్తూ వచ్చారని కనిపిస్తుంది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 'క్విట్ ఇండియా' తీర్మానాన్ని రూపొందిస్తున్నప్పుడే 1942 జూలై 14న మహదేవ్ దేశాయికి జి.డి. బిర్లా పంపిన జాబు గాంధీ ఉద్యమంపట్ల ఉత్సాహాన్ని, ఆశావహ దృష్టిని చూపలేదు. దీనికి తోడు జూలైలోనూ, ఆగస్టు మొదటిలోనూ వైస్రాయికి పంపిన మెమొరాండంలో ఠాకూర్‌దాస్, టాటా, బిర్లా తదితరులు దేశంలో శాంతి, సౌహార్ధత, సుపరిపాలన వంటివి విలసిల్లడమే తమ వంటి వ్యాపారస్తులకు కావలసిందని పేర్కొన్నారు. ఇంగ్లాండు, ఇండియాల మధ్య శాశ్వత స్నేహాన్ని వృద్ధిచేసే పునాదిని సృష్టించడం పట్లే తమకు విశ్వాసం వుందని మా జీవితమంతా ఈ అంశంపైనే కేంద్రీకరించి పని చేశామని వీరు పేర్కొన్నారు. ఇలా అప్పటి చారిత్రిక మలుపులలో ఇండియాలోని బడా బూర్జువాల, వారి రాజకీయ ప్రతినిధులకెదురైన ప్రధాన సమస్య పరస్పర వ్యతిరేక సామ్రాజ్యవాద యజమానుల్లో ఎవరిని వంచుకోవాలన్నదేకానీ, సామ్రాజ్యవాద ఆధిపత్యం నుంచి విముక్తిని సాధించడం కానేకాదని తెలుస్తోంది.

ఆగస్టు తిరుగుబాటు మొదలవగానే అహమ్మదాబాద్ మిల్లు యజమానులు మిల్లులను కస్తూరాగియ్ లాల్‌బాయ్‌ల ప్రమేయంతో మూడు నెలల పాటు మూసివేశారు. బొంబాయిలో 'క్విట్ ఇండియా' ఉద్యమం గురించి కాంగ్రేస్ తీర్మానించిన మరుక్షణం కస్తూరాగియ్ పది లక్షల రూ॥లను (ఆ రోజుల్లో యిది చాలా పెద్దమొత్తం) గాంధీ ఉద్యమానికి అందించి అసమ్మదాబాద్ లేబర్ యూనియన్‌కి చెందిన ఖండూబాయ్ దేశాయితో చర్చలు ప్రారంభించారు. వీళ్ళు మిల్లు కార్మికులందరినీ వారివారి గ్రామాలకు పంపిస్తే మిల్లు పనులు నిలిచిపోవడానికి ఎవరు కారకులని తేల్చుకోడానికి ప్రభుత్వానికి వీలుండదని ప్రయత్నాలు కూడా ప్రారంభించారు. కస్తూరాగి యీ విషయమై మరో పెద్ద వ్యాపారి అంబాలా సారాబాయితో చర్చలు జరిపాడు. అలా మూడు నెలల సమ్మె తర్వాత మిల్లు ఓనర్లు తమ అంచనాలు తప్పయినాయని గ్రహించి సమ్మెను కట్టిపెట్టారు. ఎడ్గార్ స్నో యీ విషయాన్ని తడిమాడు.

''వల్లభాయి పటేల్ స్నేహితుడైన మఫత్‌లాల్, గాగాల్‌బాయ్ తదితర మిల్లు ఓనర్లు తమకు తామే లాకౌట్లు ప్రకటించారు. ఫోర్మన్‌లూ, మేనేజర్లూ కలిసి కార్మికుల్ని ఇంటికి పొమ్మని వారి జీతాలను పంపగలమని చెప్పారు. అయితే తిరుగుబాటు ఫెయిలందరి గ్రహించగానే మిల్లు ఓనుర్లు వెంటనే ఫ్యాక్టరీలను తెరిచారు''.

ఆగస్టు సెప్టెంబరు నెలల్లో పక్షంరోజులపాటు టాటా ఇనుము-ఉక్కు కర్మాగారపు పనులు మొత్తంగా నిలిచిపోయాయి. టిస్కో కార్మికులను పెద్ద ఇబగిందులేం లేకున్నా గాంధీ అరెస్టయిన వెంటనే యజమానులు మూడు నెలల బోనస్‌ను కార్మికులకు పంచి ఫోర్‌మెన్‌ల నాయకత్వంలో అఐదరినీ సమ్మెలోకి దింపారు అని స్నో రాశాడు. మిల్లు డైరెక్టర్లు, జనరల్ మేనేజర్లు కూడా సమ్మెకు మద్దత్తు తెలిపారు.

టాటా కంపెనీలో సీనియర్ డైరెక్టరూ, అప్పటి వైస్రాయి కౌన్సిల్‌తో సభ్యుడు అయిన హోమీ మోడేని లిన్‌లిత్‌గో పిలిపించి టాటాలు ఇలాంటి జిత్తులను పన్నడం కొనసాగిస్తే ప్రభుత్వం యితర మార్గాల్లో ఆదేశాలను పంపాల్సివస్తుందని హెచ్చరించడంతో అది తక్షణం ప్రభావం చూపి టిస్కోలో పని మొదలైంది.

ఈ పారిశ్రామికవేత్తలు అధిక మొత్తాలను ఆశించి నాటకమాడుతున్నారని గమనించడంలో కొంతమంది రచయితలు ఫెయిలైనారు. వీళ్ళు తాత్కాలిక లాభాలను ప్రక్కనబెట్టి బ్రిటీషు పెట్టుబడికి వ్యతిరేకంగా జరుగుతున్న పరిమిత, మృదు పోరాటానికి రహస్య సహాయం అందించారేగానీ విదేశీ పెట్టుబడులన్నింటికీ వ్యతిరేకంగా కాదు. వీరంతా తమ ఫ్యాక్టరీలో తాత్కాలికంగా పనిని ఆపివేసింది కూడా ఉత్పత్తులు నిలిచిపోయి కొరతలేర్పడినప్పుడు తమకు లభ్యమయ్యే ఊహించని లాభాల కోసమే.

'కాంగ్రెస్ మరియు బడా వర్తకులు' అనే నోట్‌ను దేశంలోని వివిధ ప్రాంతాల ఇంటెలిజెన్స్ అధికారుల రిపోర్టుల ఆధారంగా తయారుచేసిన భారత్ ప్రభుత్వ ఇంటెలిజెన్స్ బ్యూరో భారతీయ బడా వర్తకుల నుంచి కాంగ్రెస్ ఆర్థిక సాయం పొందిందని పేర్కొంది. బ్యూరో యిలా చెప్పింది :

''నవంబరు 1942లో యిద్దరు గుజరాతీ వర్తకులు ప్రభుత్వ రహస్య ఏజెంటుతో మాట్లాడుతో అహమ్మదాబాదు మిల్లు యజమానులు రాజకీయ ప్రయోజనాలకన్నా ఆర్థిక ప్రయోజనాలనాశించే తమ మిల్లులను మూసేశాలని తెలిపాడు. కాంగ్రెసు నాయకులు ప్రత్యేకించి వల్లభాయ్ పటేల్ వారిని కలిసి జపాన్‌చే ఇండియా ఆక్రమణ తప్పదని అలాంటప్పుడు వారు డబుగి రూపంలో కూడగట్టిన లాభాలన్ని విలువలేకుండా పోతాయని నచ్చచెప్పాడు. వర్తకులు తమ మిల్లులను మూసివుంచడం ద్వారా ఏర్పడే నష్టాలను ధరల పెరుగుదల ద్వారా భర్తీ చేసుకోవచ్చని లెక్కగట్టి తేల్చుకున్నాకే ఉత్పత్తిని తగ్గించే పనులు చేపట్టారు.''

1943 మార్చిలో అహమ్మదాబాద్‌కు వచ్చిన 'న్యూయార్క్ టైమ్స్' పత్రికా కరస్పాండెంట్ హెరగ్గిర్ట్ మాథ్యూ వ్యాఖ్యలను కూడా బ్యూరో నోట్ ప్రస్తావించింది.

''స్థానిక ధనవంతులు దేశంలో జరుగుతున్న పరిణామాలకు స్పందించడంకన్నా డబుగి సంపాదించడమే తమ జీవిత ధ్యేయమని ప్రకటించారు. భారతీయ వర్తకులలో అత్యధికుల్లాగ వీరు కూడా భవిష్యత్తులో దేశాన్ని నడిచేటట్లు కనపడుతున్నా కాంగ్రెస్ శిభిరంలో ఒక కాలు ప్రస్తుతం దేశాన్ని ఏలుతూ తమను బలిష్టం చేస్తున్న బ్రిటీషు శిభిరంలో ఒక కాలూ పెట్టి వ్యవహారం సాగించారు''.

బ్యూరో నోటు ప్రకారం క్విట్ ఇండియా సందరాగింగా అరెస్టయిన జయప్రకాష్ నారాయణ్ పోలీసు అధికార్లతో మాట్లాడుతూ బిర్లాల మధ్య ద్వంద్వ విధానాన్ని తాను ద్వేషిస్తున్నాని ఒకవైపు తాము జాతీయవాదులమని చెప్పుకుంటూనే మరోవైపు ప్రభుత్వం నుండి బిర్లాలు అన్ని మిలిటరీ కాంట్రాక్టులనూ సంపాదిస్తున్నారని విమర్శించాడు.

బడా బూర్జువావర్గంలోని ఒక సెక్షన్ అంచనాలు యిలా తప్పిన వెంటనే వాళ్ళు విదేశీ ప్రభుత్వంతో తమ పాత సంబంధాలను శరవేగంగా పునరుద్ధరించుకున్నారు. 1942లో తాము చేసిన పాపానికి పరిహారం షన్నట్లుగా అహమ్మదాబాద్ మిల్లు యజమానులు 1945లో ప్రపంచయుద్ధంలో మిత్రరాజ్యాల విజయోత్సవాలను జరుపుతూ తమ కార్మికులకు విక్టరీ బోనస్‌ని అందించారు. అప్పటినుంచీ భారతీయ బడా బూర్జువాలు మునుపటిలాగా బ్రిటీషు పెట్టుబడికి మాత్రమేగాక ప్రస్తుతం పెరిగిపోతూ ముందుకు వస్తున్న అమెరికా గుత్త పెట్టుబడికి సేవచేసేందుకు కూడా తపించసాగారు. అప్పటికే భారత బడా బూర్జువాలు మునుపటిలాగా బ్రిటీషు పెట్టుబడికి మాత్రమేగాక ప్రస్తుతం ముందుకు వస్తున్న అమెరికా గుత్త పెట్టుబడికి సేవచేసేందుకు తపించసాగారు.

## ఐదవ వెల్లువ 1944-47

ఫాసిజం పరాజయంతో ప్రపంచమంతటా వ్యాపించిన ప్రజా ఉద్యమం భారతదేశాన్ని కదపకుండా విడవలేదు. మిత్రరాజ్యాలతో చేరి మహోజ్వలంగా నడిచిన స్వాతంత్రోద్యమాలు ఫాసిస్టు ఆక్రమిత దేశాలలో విజయసాధనకు ఎంతో గొప్ప పాత్ర నిర్వహించాయి. యుద్ధానంతరం రాజకీయ వ్యవస్థ మార్పుకు దారిని సంసిద్ధపరిచాయి. అలాంటి స్వతంత్రోద్యమాలలో భారతదేశం భాగస్వామి కాలేకపోయినప్పటికీ, ఆ దేశాలలోలాగే నారతదేశంలో కూడా జాతీయ స్వతంత్రేచ్ఛ ప్రజాతంత్ర అభ్యుదయేచ్ఛ కుదిపివేసింది. అక్షరాజ్యాల సేనాశిభిరంలో బోసు స్థాపించిన ''ఆజాద్ హింద్ ఫౌజు'' ఉదాహరణలు; యుద్ధానంతరం బ్రిటీషు సామ్రాజ్యవాదులు నడిపిని ఆజాద్ ఫౌజ్‌లోని ముఖ్యుల విచారణలు భారతదేశంలోని తీవ్ర దేశభక్తి జ్వాలలకు మరింత దోహదం చేశాయి. ఇందువల్ల సేనలలో ముఖ్యమైన మార్పు కలిగింది.

1945 వేసవిలో సిమ్లా మహాసభ భగ్నమయింది. ఇందుతో బ్రిటీషు సామ్రాజ్యవాద విధానంలో ఏర్పడిన ప్రతిష్టంభన బయలుపడింది; కాని ఇందుతో పాటు కాంగ్రెస్-లీగుల మధ్య దాటరాని అఘాతం ఏర్పడి బాగా విభేదాలు పాదుకున్నట్లు కూడా స్పష్టమయ్యింది.

కాంగ్రెసు లీగు నాయకులిద్దరూ కూడా, బ్రిటీషువారికి వ్యతిరేకంగా తాము కలిసి సంయుక్త ప్రతిఘటన ఏర్పర్చడంకంటే, తమలోనే ఒకరికి వ్యతిరేకంగా మరొకరు బ్రిటన్‌లో రాయబారాలు సాగించడం సులభమని భావించారు. మొదటి యుద్ధం తర్వాతి దశకూ, రెండవ యుద్ధం తర్వాతి దశకూ వున్న విభేదం యిదే. మొదటి యుద్ధం ముగుస్తూనే కాంగ్రెస్-లీగు-ఖలాఫత్ ఉద్యమాల ఐక్యత ఏర్పడింది. అందుకు విరుద్ధంగా రెండవ యుద్ధం ముగుస్తూనే యీ విభేదాలు పెద్దవయ్యాయి. ఇదే జాతీయ సంఘటనలోని ప్రధానమైన

దౌరగిల్యం.

కాబట్టి యుద్ధం ముగుస్తూనే భారతదేశంలో ఏర్పడిన ప్రజా విజృంభణకు వాస్తవమైన సంయుక్త నాయకత్వం - అధికారయుత జాతీయోద్యమ నాయకత్వం లేకపోయింది. సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా జరిపే పోరాటంలో ఐక్యత కావాలనే ప్రజావాంఛ బలవత్తరంగా ప్రకటితమైంది. కలకత్తా, బొంబాయి మగతా ప్రధాన పట్టణాలలో జరిగిన పెద్ద ప్రదర్శనలలో యీ ఐక్యతా వాంఛ కనిపించింది. ఆ ప్రదర్శనలలో కాంగ్రెస్ ముస్లిం లీగు పతాకాలను, చాలాచోట్ల కమ్యూనిస్టు పార్టీ పతకాలను కూడా కలుపుకుని ప్రజానీకం పాల్గొన్నారు. దురదృష్టవశాత్తు యీలోపలి భాగంలోని ఐక్యత పైభాగం (నాయకత్వం)లో కనిపించలేదు.

ఏమైనప్పటికీ యీ ఉద్యమం పౌర ప్రజనీకంలోనేగాక, సేనావాహినిలో కూడా వ్యాపించింది. భారతదేశంలో యిది నూతన లక్షణం. దీని విప్లవాత్మక ప్రాముఖ్యతను బ్రిటీషుసామ్రాజ్యవాదులో జాతీయోద్యమంలోని ఉన్నవర్గ నాయకులూ కూడా గ్రహించారు.

పూర్వం 1930లో గార్వాలీ సేనలు కాల్చడానికి నిరాకరించాయి. కాని ఇప్పుడు సేనలలో ముఖ్యంగా వైమానికదళం, నౌకాదళాలలో బహుళ వ్యాప్తములైన సమ్మెలు వచ్చాయి. తమ అధికారానికి అసలు పునాది అయిన సేనలోనే బ్రిటీషు ప్రాబల్యం శిథిలమవుతున్నదని యిందుతో అవగాహనకు వచ్చింది. భారత విప్లవంలో సన్నద్ధమవుతున్న ప్రధాన శక్తులు, 1946 ఫిబ్రవరిలోని భారత నౌకాదళం తిరుగుబాటుతో మెరుపులా కనులు మిరుమిట్లు గొలిపాయి.

1905 రష్యా విప్లవంలో 'పొటెంకిన్' సంగతి 1917 రష్యా 'క్రాస్ స్టాడ్' విషయం, 1918 జర్మనీలో కీల్ విషయం జ్ఞాపకం చేసుకుంటే యీ మహోన్నత విప్లవాలలో నౌకాదళాల అగ్రేసరత్వం, అందులోని ప్రాధాన్యత బోధపడుతుంది. 1946 ఫిబ్రవరిలోని నావికుల తిరుగుబాటు, అందుకు భారతదేశ ప్రజలిచ్చిన తోడ్పాటు బొంబాయి కార్మికవర్గం ఆ విషయంలో అవలంభించిన వీరోచిత వైఖరిని యివన్నీ భారత దేశంలోని నూతన శకానికి అరుణోదయం వంటివి, భారత చరిత్రలో స్వర్ణ ఘట్టాలు. ఈ ఫిబ్రవరి రోజుల్లో భారత ప్రజా పురోగమనానికి శత్రువులెవ్వరో మిత్రువులెవ్వరో బయటపడ్డారు.

బొంబాయి, కరాచీ, మద్రాసులలో యీ పట్టణాలలోనూ యితర పట్టణాలలోనూ వున్న ప్రజానీకం తోడ్పాటుతో బయలుదేరిన రాయల్ నౌకాదళంలోని నావికుల తిరుగుబాటుకు బొంబాయి కేంద్రమైంది. ఎన్నాళ్ళనుండో వారు కోరుతున్న కోర్కెలను తీర్చకపోవడం మూలంగా ఫిబ్రవరి 18వ తేదీ ఉదయం తాల్వార్ ట్రెయినింగ్ స్కూలులో యీ తిరుగుబాటు ఆరంభమయింది. ఫిబ్రవరి 19వ తేదీ ఉదయానికంతా బొంబాయి తీరంలో నున్న ఇరవై వేల నావికులను హారగిర్‌లో నున్న ఇరవై నౌకలకు యీ సమ్మె వ్యాపించింది. నౌకలపై యూనియన్ జాక్‌ను తీసివేసి, కాంగ్రెస్, లీగ్ పతాకాలను కట్టారు. పట్టణ ప్రాంతంలో కాంగ్రెస్ లీగు, అరుణ పతకాలతో ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి. ''జైహింద్, ఇంక్విలాబ్ జిందాబాద్, హిందూ ముస్లింలు ఏకం కావాలి, బ్రిటీషు సామ్రాజ్యవాదం నశించాలి. మా కోర్కెలను అంగీకరించాలి. ఆజాద్ హింద్ ఫౌజ్, రాజకీయ ఖైదీలను వదలాలి, ఇండోనేషియా నుండి భారతసేనను తిరిగి రప్పించాలి'' నినాదాలు దిక్కులు ప్రతిధ్వనించాయి. ఈ సమ్మె భారత నౌకాదళంలోని యితర యుద్ధ నౌకలకు కూడా వ్యాపించింది. ఇందులో చేరిన కరాచీలోని ''హిందుస్థాన్'' అనే నౌక తర్వాత సాయుధ తిరుగుబాటును కూడా జరిపింది.

ప్రారంభం నుంచే నావికులు కాంగ్రెస్, లీగు నాయకులతో సంప్రదిస్తూ వచ్చారు. కాని వారి తోడ్పాటునుకానీ, సహాయాన్నిగానీ పొందలేకపోయ్యారు. వారొక కేంద్ర నావిక సమ్మె కమిటీని ఎన్నుకుని చాలా కట్టుబాటుతో మెలిగారు. నౌకలలోనికి ఆహారం కూడా తెచ్చి యిచ్చిన బొంబాయి ప్రజల సహాయం బ్రహ్మాండమైనది. ఈ ఉద్యమమింత పెరిగిపోవడంతో బ్రిటీషు అధికారులు పూర్తిగా గాభరాపడి తీవ్ర హింసాచర్యలకు, నిరగింధ విధానానికి దిగారు. బొంబాయి, కరాచీలకు పెద్ద నౌకా, సైనిక దళాలను గబగబా పంపారు. భారత సైనికులు కాల్చడానికి నిరాకరించారు. అప్పుడు బ్రిటీషు సైనికులను పిలవగా కాజిల్ బారక్స్ వద్ద ఫిబ్రవరి 21వ తేదీ మధ్యాహ్నం అడ్మిరల్ గాడ్‌ఫ్రే, తన అంత్య సందేశం యిచ్చాడు. ''ప్రభుత్వంచేతిలోనున్న విపరీత సైనికబలం పూర్తిగా ఉపయోగిస్తాం ... ఇందువల్ల నౌకాదళం ధ్వంసమైపోయినా సరే వదలం'' అన్నాడు. ఇందుకు సమాధానంగా కేంద్ర నావిక సమ్మెకమిటీ ప్రజలకు విజ్ఞప్తిచేసింది. శాంతియుతమైన సమ్మె, హర్తాళ్ జరపమని పౌరులను కోరింది. గాడ్‌ఫ్రే తెచ్చే ప్రమాదాన్ని

తొలగించి నావికుల జీవితాలను రక్షించడం అత్యవసర కర్తవ్యం అయినప్పటికీ, కాంగ్రెస్ నాయకుల పక్షంకా వల్లభాయ్ పటేల్ యీ సమ్మెను, హర్తాళ్‌ను వ్యతిరేకించి జరపవద్దని కోరాడు. అయినప్పటికీ నావికుల సమ్మెకమిటీ విజ్ఞప్తిని బొంబాయి ట్రేడ్ యూనియన్లు, కమ్యూనిస్టు పార్టీలు బలపరిచాయి. ఈ విజ్ఞప్తిని ఫిబ్రవరి 22న బొంబాయి కార్మిక ప్రజలు పాటించారు. ఈ ప్రజా ఉద్యమాన్ని ఎటుబడితే అటు పోలీసు మిలిటరీ కాల్పులతో అణచివేయాలని బ్రిటీషు అధికార్లు చూచారు. మూడు రోజులలో ఫిబ్రవరి 21-23 లోగా అధికారుల లెక్కల ప్రకారం కాల్పులలో 250 మంది చనిపోయారు.

కలకత్తా 1946 ఫిబ్రవరి 11-13 తేదీలలో విద్యార్థి ప్రదర్శనలతో మరోసారి బద్దలైంది. ఇండియన్ నేషనల్ ఆర్మీకి చెందిన అబ్దుల్ రషీద్ విధించిన ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షకు నిరసనగా జరిగిన సమ్మెలో కలకత్తా జనజీవితం స్థంభించిపోయింది. కలకత్తా శివార్లలో జనుపనార మిల్లులు రెండురోజుల పాటు మూతపడినాయి. రైలు సర్వీసులు నిలిచిపోయాయి. ప్రజలు పెద్దయెత్తున సైనిక, పోలీసు బలగాలపై సాయుధ వాహనాలపై దాడులకు దిగారు. నవంబరు 1945లో లాగే హిందూ ముస్లింలు తమ యూరోపియన్ శత్రువుతో పోరాటంలో సమైక్యంగా నిలబడినారు. నవంబరు కంటే ఉధృతంగా సాగిన యీ ఘర్షణల్లో అధికారిక అంచనాల ప్రకారం 84 మంది చనిపోగా 300 మంది గాయపడినారు. కలకత్తాలో, దాని పరిసరాల్లో జరిగిన సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలు నవంబరులో వలెనే బెంగాల్ రాష్ట్రాన్ని ప్రకంపింపజేశాయి. ఆజాద్, నెహ్రూ, పటేల్ వంటి కాంగ్రెస్ నేతలు ప్రజలను మందలించి వారిని యింటికి వెళ్ళమని, ప్రజలకు స్వాతంత్ర్యాన్ని, సంపదలను తెచ్చే బాధ్యతను తమకు వదిలిపెట్టమని కోరారు. కాంగ్రెస్, ముస్లింలీగ్, కమ్యూనిస్టు పార్టీల వాలంటీర్లందరూ ఉమ్మడిగా కలిసి శాంతి భద్రతలను కాపాడడంలో సహకరించారు.

అప్పటి కాల్పులన్నీ కూడా బ్రిటీషు సైనికులే జరిపారు. పోలీసులు వెనకబడ్డారు. భారత సైనికులు ఎక్కడా కనిపించలేదు. సైన్యంలోకి పాకుతున్న అసంతృప్తిని చూచి భయపడి, ఈ ఉద్యమ విధ్వంసన ప్రయత్నంతో భారత సైనికులను అధికారులు ఉపయోగించలేదు.

ఆఖరుకు ఫిబ్రవరి 23వ తేదీన సమ్మెకమిటీ వల్లభాయి పటేల్ ఒత్తిడితో లొంగిపోయింది. లొంగిపొమ్మని ఆయన సలహా యిచ్చి యీ క్రింది వాగ్దానం చేశాడు. ''ఈ సమ్మెలో పాల్గొన్నవారిపై అధికారులు చర్య తీసుకోకుండా కాంగ్రెస్ సాయశక్తులా పనిచేస్తుంది'' అన్నాడు. ఇలాంటి వాగ్దానాన్నే ముస్లింలీగు నాయకులూ యిచ్చారు. సమ్మె కేంద్రకమిటీ లొంగిపోవ నిశ్చయించుకుంది. రెండు రోజుల్లోనే నాయకులను ప్రభుత్వం అరెస్టుచేసింది. నావికుల కేంద్ర సమ్మెకమిటీ అధ్యక్షుని ఆఖరు ప్రకటనలో యిలా వుంది : ''మేము భారతదేశానికి లొంగిపోతున్నాం కాని బ్రిటన్‌కు కాదు.

1946 ప్రారంభంలో ఇండియాలో తీవ్రతరమవుతున్న సంక్షోభ పరిస్థితిలో వివిధ శక్తుల సమ్మేళనాన్ని ఫిబ్రవరి రోజులలో బొంబాయిలో జరిగిన నావికుల తిరుగుబాటు, వారికి ప్రజలిచ్చిన తోడ్పాటు స్పష్టీకరించాయి. ఒకవైపు ఉద్యమ మహత్యం, ప్రజల ధైర్యం, నిశ్చిత సంకల్పం, హిందూ-ముస్లిం ఐక్యతను, కాంగ్రెస్-లీగు ఐక్యతకు ప్రజలిస్తున్న గొప్ప తోడ్పాడు స్పష్టపడింది. ఉద్యమం సేనలకు కూడా వ్యాపించిందని అది తెలియజేసింది. కాబట్టి బ్రిటీషు పునాది యిక భద్రంగా వుండదని తేలిపోయింది. కాని, మరోవైపు జాతీయ నాయకత్వంలోని అనైక్యత, అసంసిద్ధత, జాతీయ పోరాటాన్ని నడపలేనివారి అసమర్థత తేటతెల్లమయింది.

ఇంతక్రితం బహిరంగోపన్యాసాల్లో మరీమరీ పెద్దగా సుభాస్‌బోసును పొగడడం జరిగింది. తొలుత జపానువారికి తర్వాత బ్రిటీషువారికి కూడా లొంగిపోయిన ఆజాద్ హింద్‌ఫౌజ్‌ను ఏదో విప్లవాత్మక జాతీయ పోరాటానికి చిహ్నమంటూ పొగడడం జరిగింది.

దేశంలోని పలు ప్రాంతాలలో సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలు అలలు అలలుగా వ్యాపించి సామ్రాజ్యవాదుల పాలనపై విరుచుకుపడినాయి. ఈ పోరాటాలను సమన్వయించి నడిపి ఎదిగించే విప్లవాత్మక పార్టీ లేకపోయింది. 1946 ఫిబ్రవరి 22 నాటికి తిరుగుబాటు నావికులు బొంబాయిలో 22 నౌకలను పట్టుకోవడమేగాక బ్రిటీషు వైస్ అడ్మిరల్ అధికారిక నౌకను కూడా వశపర్చుకున్నారు. ఆర్.ఎన్.ఏ.కి చెందిన 78 నౌకలు, 20 తీరప్రాంత నౌకా బలగాలు — establishments — 20,000 మంది నావికులు, పోరాటంలో పాలుపంచుకోగా రాయల్ ఇండియన్ వాయుసేనకు సంబంధించిన వెయ్యి మంది సైనికులు, సానుభూతి ప్రకటిస్తూ సమ్మెచేశారు. బొంబాయి, కరాచీలలో తిరుగుబాటు నావికులపై కాల్పులు జరిపేందుకు

సైనికులు నిరాకరించారు.

వల్లభాయి పటేలు నావికులు యుద్ధానికి దిగివుండవలసింది కాదని చెబుతూ ''నేను కమాండర్ యిన్ చీఫ్ చెప్పిన మాటలతో, నౌకాదళంలో కట్టుబడివుండాలి అనే మాటలతో ఏకీభవిస్తున్నాను'' అని ప్రకటించాడు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఆజాద్, ఇలా ప్రకటించాడు.

''తాత్కాలికంగా ఆ రోజు అధికారంలో వున్న అధికారులను దిక్కరించి, సమ్మెలు, హర్తాళ్లు జరపడం సరికాదు. కేవలం తాత్కాలికంగా పరివర్తన దశలో అధికారంలో వున్న విదేశీ పాలకులతో యుద్ధంచేసి, తక్షణ కారమేమీ ఏర్పడలేదు''.

హింసాకరమైన ఉద్దేశంకోసం ఏర్పడిన హిందూ ముస్లింల ''అపవిత్ర ఐక్యత'' అంటూ గాంధీజీ యిలా ఖండించాడు.

''వారు పై నుండి కింది వరకూ ఏకమైవుంటే, నేను అర్థంచేసుకుని వుందును. అలా జరిగివుంటే భారతదేశాన్ని అల్లరిమూకకు అప్పగించినట్లయ్యేది. అలాటి దుస్థితి పరిపక్వ దశను చూడడానికి నేను 125 ఏళ్ళు బ్రతుకదలచుకోలేదు. ఆ జ్వాలలో పడి నశించిపోవడమే మంచిదనుకుంటాను''.

*(హరిజన్, ఏప్రిల్ 7, 1946).*

ఫిబ్రవరి 18వ తేదీ బొంబాయి నావికుల సమ్మె ఆరంభమయింది.

ఫిబ్రవరి 19వ తేదీ బ్రిటీషు రాయబార వర్గాన్ని ఇండియాకు పంపుతున్నామని బ్రిటీషు ప్రధాని అట్లీ కామన్సు సభలో ప్రకటించాడు.

ఫిబ్రవరి 25న బొంబాయిలో జరిగిన బహిరంగ సభలో నెహ్రూ, పటేల్ లిరువురూ బొంబాయిలో జరిగిన 'సామూహిక హింస'ను ఖండించారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా తలపడిన నావికుల, కార్మికుల ప్రతిచర్యలకు లభించిన ప్రతిఫలం అంది. మరుదినం నెహ్రూ పత్రికా సమావేశంలో యిలా చెలరేగిపోయారు.

''బొంబాయి నగరాన్ని సానుభూతికి చిహ్నంగా సమ్మె చేయమని అభ్యర్థించే అధికారం R.I.N. సెంట్రల్ స్ట్రైక్ కమిటీకి లేదు. ఇలాంటివాటిని నేను సహించను''.

తిరుగుబాటుదారుల 'వివేచనా రహిత హింస' గురించి గాంధీ యింకా తీవ్ర పదజాలంతో ఖండించాడు. హింసాత్మక చర్యలకోసం హిందువులు, ముస్లింలు తదితరులుసమైక్యంకావడం అతనికి అతనికి అపవిత్రంగా కనిపించింది. అల్లరి మూకల చేతుల్లోకి భారతదేశం పోవడాన్ని చూడడంకన్నా తానుమంటల్లో కాలిపోవడానికే యిష్టపడతానని ప్రకటించాడు. వలసపాలనకు వ్యతిరేకంగా హిందువులూ ముస్లింలూ కలిసి ప్రతిఘటించడం నిస్సందేహంగా అపవిత్రమేనంటూ దేశానికి స్వాతంత్ర్యాన్ని మంజూరుచేయబోతున్న బ్రిటీషువారి వృత్తి ఉద్యోగాలపై అవిశ్వాసం ప్రకటించేవారిని గాంధీ దుయ్యబట్టాడు. సమైక్య ప్రజల హింసాత్మక తిరుగుబాటు పాపమే అన్న గాంధీ హిందూ ముస్లింల మధ్య మతఘర్షణలలో, పరస్పర విధ్వంసకర చర్యలలో లక్షలాది మంది ప్రజలు చంపబడే పరిణామాలే భారతదేశ సమస్యకు ఏకైక పరిష్కారంగా భావించే స్థితికి కొట్టుకుపోయాడు. ఒకవేళ దేశంలో అంతర్యుద్ధమే మొదలైతే కాంగ్రెస్ ఔచిత్యంతో పోరాడిమటుకి పన్నును సమాధానంగా చెపుతుందని ఊహించాడు.

విప్లవాత్మక హింస 18వ శతాబ్దిలో సమర్ధవంత పాత్ర నెరవేర్చినా నూతన యుద్ధావిష్కరణలు వ్యర్థమని నెహ్రూ వ్యతిరేకించాడు.

నావికా సైన్యంతో పాటు, వాయుసేన కూడా పరిమితంగానే కొన్నిచోట్ల తిరుగుబాటు చేసింది. కాంగ్రెస్ లీగ్‌ల వ్యతిరేకతను లెక్కించక కార్మికులు ఎల్లెడలా యీ తిరుగుబాటుకు మద్దత్తుగా ముందుకు కదిలారు. 1946లో సమ్మెచేసిన కార్మికుల సంఖ్య 1,961,984 కాగా 1947లో 1,840,784గా వుంది. కార్మికులూ, రైతులూ, విద్యార్థులూ యువత, ఉద్యోగులూ, భారత కాలగిల వాయుసేన, పోలీసు బలగాల్లోని కొన్ని సెక్షన్లు బ్యూరాక్రసీలోని దిగువవర్గాల వారు కూడా కనివినీ ఎరుగని సామ్రాజ్యవాద వ్యతిరేక తిరుగుబాటులో పాల్గొని సాయుధ సంఘర్షణలు చేపట్టారు. 1946 ఫిబ్రవరి 19న వెవెల్ తన డైరీలో తనకందిన సమాచారం

గురించి యిలా రాసుకున్నారు.

ఇది ప్రమాదకర హెచ్చరికల దినమేకాని విహారయాత్రల దినం కాదు. పోర్టర్ ప్రజలంతా ఐ.ఎన్.ఏ.ల వైపు ఆకర్షింపబడినారని తెల్పగా కార్ రాయిల్ ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ తిరుగుబాటు గురించి పంపగా గ్రిఫిన్, కోగ్రాన్ స్మిత్‌లు రైల్వే స్ట్రైక్ గురించి తెల్పారు. చివరగా సి.ఇన్.సి. బొంబాయిలో ఇండియన్ నావీ తిరుగుబాటు, ఐ.న్.ఏ. విచారణల గురించి తెలిపాడు. మూడు తిరుగుబాట్లు, ఒక స్ట్రైక్ కలగలిసిన యీ దినం ఎంత ఉల్లాసకరమైందో కదా.

సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటజ్వాల నగరాలు, పట్టణాల్లోనేగాక మారుమూల గ్రామీణ ప్రాంతాలకు కూడా పాకాయి. తెలంగాణా హైదరాబాద్ నిజాం రాజ్యంలో రైతాంగ పోరాట, మొదలై అనతికాలంలోనే విముక్త పోరాటంగా ఎదిగింది. రైతాంగసైన్యం, విముక్తి ప్రాంతాలు ఏర్పడినాయి. ఈ అన్ని పోరాటాలు కూడా బ్రిటీషు రాజ్యపు అడ్డుగోడలుగా కాంగ్రెస్, లీగ్ నాయకులు అన్ని సందరాగిల్లో నిలబడ్డారని నిరూపించాయి.

1946 మార్చి 22న కింగ్ జార్జి VIకి వైస్రాయి భారతదేశంలోని తిరుగుబాట్ల గురించి ఉదహరిస్తూ అదొక దురదృష్టకరమైన విషాదగాథ అనీ భారతదేశం ఒక నూతన వ్యవస్థ జననానికై ఎదురుచూస్తున్నదని దానికర్థం చెప్పుకోవడమే సరైన విధంగా వుంటుందని పేర్కొన్నాడు.

కాంగ్రెస్ నాయకుల పాత్ర గురించి బిర్లాల పత్రిక 'ఈస్టర్న్ ఎకనమిస్ట్' సంతృప్తిపడుతూ యిలా రాసింది. ''నిజానికి కాంగ్రెస్ వాళ్ళెప్పుడు మాట్లాడినా తిరుగుబాటును, పితూరీని, క్రమశిక్షణా రాహిత్యాన్ని ఖండిస్తూనే వచ్చారు. నావీ తిరుగుబాటు సర్దార్ పటేల్ జోక్యం ద్వారానే ముగిసింది. ఈ తిరుగుబాట్లకు వ్యతిరేకంగా గాంధీ చేసిన ప్రకటనను యిటీవలి చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా బ్రిటీషు పత్రికారంగంలోని ప్రతి విభాగం కూడా అదుొగితంగా ప్రశంసించింది. కలకత్తాలో యిటీవల జరిగిన ఆందోళనలను ఆజాద్ పలుసార్లు ఖండించాడు. అయితే నిజానికి ప్రభుత్వం చర్చల ద్వారా అధికార మార్పిడి క్రమంలో విఫలమైతే తద్వారా ఏర్పడే ప్రళయాన్ని అడ్డుకునే శక్తి కాంగ్రెస్‌కి కూడా వుండదనేదే అప్పుడూ యిప్పుడూ భయం గొల్పిస్తోంది. అలాంటపుడు రాజకీయంగా సుస్థిర ప్రాంతంగా తన స్థానాన్ని ఇండియా కోల్పోవడమేగాక బ్రిటీషు సామ్రాజ్యవాదపు అంతర్జాతీయ పునాదులనుకూడా అది చెదరగొట్టే అవకాశం వుంది''.

వెల్లువెత్తే ప్రజా పోరాటల ప్రళయం కాంగ్రెస్ ప్రతిఘటనను కూడా నిర్మూలించి బ్రిటీషు సామ్రాజ్యపు అంతర్జాతీయ పునాదులనే పెకిలించగలుగుతుందని బిర్లాలు పత్రిక భయపడిన తీరును ప్రత్యేకంగా గమనించాలి.

కాల్పులకు, అణచివేత పద్ధతులకు తోడుగా మత కల్లోలాలు శరవేగంగా సృష్టింపబడినాయి. కాంగ్రెస్, లీగ్ ఉజ్వల పోరాటకారుల సకల ప్రయత్నాలతోపాటు రాజకీయ రూపానికి తరచుగా మారుతూ వచ్చిన పారిశ్రామిక సమ్మెతో సహా పోరాట జ్వాలలు దేశంలోని పలు ప్రాంతాలకు ఎగబాకాయి.

మార్చి 1946లో బ్రిటీషు కేబినెట్ మిషన్ కార్యదర్శి టర్న్‌బల్ భారతదేశానికి వచ్చి యిలా రాశాడు. ''కాంగ్రెస్, లీగ్‌ల అగ్రనాయకులే వారి సహచరులకన్నా రష్యా నుంచి తెగతెంపులు చేసుకునేందుకు జాగరూకులై వుండడమే చివరకు మిగిలిన ఏకైక ఆశగా కనబడుతోంది''.

ఇలా ఒక పరిహాస పాత్రమైన నూతన వ్యవస్థ ఆవిరాగివించడంలో సహకరించిన కాంగ్రెస్ లీగ్ అగ్ర నాయకులకు big boys మార్క్సిస్టేతర, విప్లవేతన సి.పి.ఐ. నాయకత్వ విధానాలకు ఎవరైనా అభినందించాల్సిందే.

## రైతాంగ పోరాటాలు

1947 జనవరి 21న కలకత్తా విద్యార్థులు వీధుల్లోకి వచ్చి డమ్‌డమ్ విమానాశ్రయాన్ని ఘెరించి విమానాలు వాడుకోవడానికి వ్యతిరేకంగా ''హ్యాండ్స్ ఆఫ్ వియత్నాం'' ప్రదర్శనలు చేశారు. అదే రోజున కమ్యూనిస్టుల నాయకత్వంలో మొదలైన ట్రామ్ స్ట్రైక్‌లో మతబేధాలన్నీ వదులుకుని ప్రజలు సంపూర్ణంగా 85 రోజుల పాటు పాల్గొని విజయవంతం చేశారు. ఓడరేవు ఉద్యోగులు, హౌరా ఇంజనీరింగ్ కార్మికులు కూడా సమ్మెకు దిగారు. జనవరి-ఫిబ్రవరి నెలల్లో ఒక కొత్త సమ్మెల వెల్లువ మొదలైంది. కాన్పూర్ బట్టల పరిశ్రమల్లోని లక్షమంది కార్మికులు సమ్మెకు దిగారు. బొగ్గు సరఫరా నిలిచిపోయే ప్రమాదం ఏర్పడింది.

కోయంబత్తూరులో, కరాచీలో ప్రతిచోటా కమ్యూనిస్టుల ఆందోళనలు పెచ్చరిల్లాయి. ప్రతిచోటా సమ్మెలే, కార్మికులు తక్కువ పని, ఎక్కువ జాతాలను కోరుకుంటున్నారని'' బిర్లా, గాంధీ కార్యదర్శికి జనవరిలో నివేదించాడు. అయితే యీ సమ్మెలన్నీ పూర్తిగా ఆర్థిక డిమాండ్లతోనే నడిచాయి. స్థిరమైన ప్రభావం వేయగల రాజకీయ నాయకత్వం వీటికి లోపించింది.

1946-47లో వచ్చిన కొత్త మార్పు ఏందంటే, గ్రామీణ ప్రాంతాల్లో చెలరేగిన తిరుగుబాటు. ప్రత్యేకించి బెంగాల్, కేరళ, హైద్రాబాద్ రాజ్యంలోని తెలంగాణా ప్రాంతాల్లో యివి లేచాయి. ప్రతిచోటా కమ్యూనిస్టుల ఆధ్వర్యంలోని రైతుసంఘాలు సమరశీల పోరాటాలకు దిగినాయి. మధ్యతరగతి రైతులు కౌలుదార్లు, భూమిలేని కూలీలు, గిరిజనులు యీ పోరాటాలలో పాలు పంచుకున్నాయి.

1945 నుంచి శ్యాంరావు, గోదావరి పర్లేకర్ వంటి కమ్యూనిస్టు కార్యకర్తలు అంబర్‌గావ్, దంగును తాలూకాల్లోని అత్యంత పీడిత వార్లీ ఆదివాసుల మధ్య జీవితాన్ని ప్రారంభించి అటవీ కాంట్రాక్టర్లకు, వడ్డీ వ్యాపారస్తులకు, బయటి భూస్వాములకు వ్యతిరేకంగా ఉద్యమాలు లేవనెత్తారు. వెట్టిచాకిరీకి నిరగింధ శ్రమకి, తక్కువ కూలీలకు వ్యతిరేకంగా ఉద్యమించారు.

**తెభాగా**

1946 సెప్టెంబరులో బెంగాల్ ప్రాంత కిసాన్ సంఘం భూస్వాముల భూములను సాగుచేస్తున్న కౌలుదార్లకు పంటమొత్తంలో సగభాగం లేక అంతకంటే తక్కువ మొత్తాన్నో గాక మూడింట రెండు వంతుల పంటను యిప్పించాలని ఫ్లౌడ్ కమిషన్ చేసిన తీర్మానాలను ప్రజాపోరాటాల ద్వారా అమలుచేయాలని తలపెట్టింది. నగర విద్యార్థులతో కూడిన కమ్యూనిస్టు కార్యకర్తలు గ్రామాలకు తరలి గ్రామ జనాభాలో అతి విస్తృత విభాగంగా వున్న కౌలుదార్లను కూడగట్టనారంభించారు. ఆర్థిక మాంద్యం వల్ల, దురొగిక్షం వల్ల అనేకమంది రైతులు భూములు కోల్పోయి కౌలుదార్లు అయ్యారు. 60 శాతం పైగా కౌలుదార్లున్న ప్రాంతంలో యీ తెభాగా ఉద్యమం బాగా బలపడింది. నవంబరు పంటకోతల కాలంలో ఒక్కసారిగా యీ ఉద్యమం పుంజుకుని కౌలుదార్లు పంటకోసి మామూలు పద్ధతిలో భూస్వాముల యిండ్లకు కాకుండా తమ సొంత కల్లాలవద్దకు తీసుకుపోయారు. ఉత్తర బెంగాల్ ఉద్యమకేంద్రమైంది. మిడ్నాపూర్, 24 పరగణాల తదితర ప్రాంతాల్లో కూడా ఉద్యమం పాకింది. ఉత్తర బెంగాల్ ప్రాంత ఉద్యమం రాజ్‌బాన్సిస్ అనే ఆదివాసీ దిగువ తరగతి నిరుపేద ప్రజలను కలుపుకుంది. కొంతమంది పేదరైతులు కూడా దీంట్లో భాగమైనారు. కలకత్తా నౌఖాలీల లాగే తెభాగా ఉద్యమంలో కూడా ముస్లింలు గుర్తించదగ్గ స్థాయిలో భాగస్వామ్యం వహించారు. హజీ మహమ్మద్ దానేష్ నియామత వంటివారేగాక, భూస్వాముల అణచివేతకు వ్యతిరేకంగా ఖురాన్ సూక్తులను గురించి చెప్పే కొంతమంది మౌల్వీలు కూడా యీ ఉద్యమంలో నాయకులైనారు. అయితే south-east బెంగాల్ ప్రాంతమంతా యీ ఉద్యమానికి దూరంగానే వుండిపోయింది. పాత రైతుసంఘం బలమైన కేంద్రం తిప్పెరలో కూడా యీ ఉద్యమం లేదు. జోతేదార్ల, పోలీసుల హింసకు ప్రతిగా ఉద్యమ వాలంటీర్లు లాఠీలు చేపట్టారు. శతాబ్దాలుగా మూగబోయినవాళ్ళు తమ సహచరులతో పాటు పొలాలకడ్డంగా పోతూ భుజాలకు రైఫిళ్లలాగా ప్రతి ఒక్కరూ లాఠీలు చేబూని ఎర్రజెండాను ఊరేగింపు అగ్రభాగాన నిలిపి సాగుతుండడం చూస్తే ఉత్తేజం కల్పించేటట్లుందని స్టేట్స్‌మన్ 1947 మార్చి 19న వ్యాఖ్యానించింది.

అయితే లాఠీలు రైఫిళ్ళు కావు. 1947 ఫిబ్రవరి నుండి లీగ్ మంత్రివర్గం బార్గదార్ బిల్లుతోపాటు తీవ్ర నిరగింధాన్ని ప్రయోగించడంతో ఉద్యమం సంక్షోభం ఎదుర్కొంది. బాలూర్ఘాట్ వద్ద పోలీసులతో ఘర్షణల్లో ఇరవైమంది సంతాల్‌లు చనిపోయారు. అయితే మొత్తం 49 మంది చనిపోయారని వార్తలొచ్చాయి. కొంతమంది రైతాంగపు మిలిటెంట్లు ఆయుధాలను కోరుతున్నా కమ్యూనిస్టుల వద్ద అవి లేకపోగా, పూర్తిస్థాయి సాయుధ పోరాటానికి వారు సిద్ధంగా లేరు. ఈ ఉద్యమంలో సాంఘికంగా కూడా పరిమితులు తలెత్తాయి. గిరిజనులు మరింత సమరశీలతను కోరుకోగా మధ్యతరగతి, పేదరైతాంగం అందుకు వ్యతిరేకించారు. ఉత్తర బెంగాల్ పట్టణాలలోని వృత్తినిపుణుల బృందాలు (వీరిలో చాలామందికి భూములుండి కౌలుదార్లు సాగుచేసేవారు). ఈ ఉద్యమానికి ప్రతికూలంగా వుండేవారు. కమ్యూనిస్టుల రాష్ట్రవ్యాప్త సమ్మెకు మార్చి 28న పిలుపివ్వగా అదే సమయంలో బెంగాల్ విభజనపై హిందూమహాసభ ప్రారంభించిన ప్రచారం బలం పుంజుకుని కలకత్తాలో మతకల్లోలాలు రేగడంతో తెభాగా ఉద్యమానికి నగర ప్రాంతంలో మద్దత్తు దొరికే అవకాశాలు వృథ్యమైపోయాయి.

***(తెలంగాణా సాయుధ పోరాటం గురించి అనుబంధం - 3లో చూడాలి)***

## భారత స్వాతంత్రోద్యమంలో జాతీయ విప్లవకారుల పాత్ర

స్వాతంత్రోద్యమంపై బ్రిటీషు ప్రభుత్వం దారుణ నిరగింధకాండనుప్రయోగిస్తున్న సమయంలో శాంతియుత పోరాట పద్ధతులకు ఉద్యమాన్ని కుదించాలని కాంగ్రెసు నాయకుల దళారీ తొత్తు రాజకీయాలపట్ల విద్యార్థి యువజనుల్లో తీవ్ర అసంతృప్తి చెలరేగింది. శాంతియుత పద్ధతుల ద్వారా గాక, తీవ్రమైన ప్రతిఘటన ద్వారా అంటే బలప్రయోగం ద్వారా బ్రిటీషు పాలనను ఊలద్రోయాలని వారు భావించడం ప్రారంభించారు. పరమ కిరాతకులైన బ్రిటీషు అధికారులను వ్యక్తిగతంగా హతమార్చే కార్యక్రమం విస్తృతంగా ఉధృతంగా కొనసాగిస్తే ప్రభుత్వ యంత్రాంగాన్ని స్తంభింపజేయవచ్చనీ, ప్రజల్ని ఉత్తేజపర్చవచ్చుననీ తద్వారా సాయుధ తిరుగుబాటుకు తగిన వాతావరణాన్ని సృష్టించగలుగుతామనీ వారు విశ్వసించారు. తత్ఫలితంగా బ్రిటీషు పాలనను కూలద్రోయడానికి అనేకమంది యువకులు విప్లవ కార్యకలాపాలకు పూనుకున్నారు. బ్రిటీషు సామ్రాజ్యవాదుల గుండెల్లో భేరీ మోగించి యీ వీరకిశోరాలే జాతీయ విప్లవకారులు.

జాతీయ విప్లవకారులు బాంబులు, పిస్తోళ్ళు చేపట్టి క్రూరులైన బ్రిటీషు అధికారులను హతమార్చడానికి పూనుకున్నారు. ధనికుల ఇళ్ళపై దాడులు జరిపి వారి ఆస్తులను స్వాధీనపర్చుకుని, ఆ ధనంతో ఆయుధాలను సమకూర్చుకోవాలనీ ప్రయత్నించారు. విప్లవ కార్యకలాపాలకు సంబంధించిన సన్నాహాలు, నిర్మాణం, సభ్యుల సమీకరణ, శిక్షణ అన్నీ రహస్యంగానే కొనసాగాయి. బెంగాల్ విభజన వ్యతిరేక ఉద్యమం తగ్గుముఖం పట్టిన తర్వాత విప్లవ కార్యకలాపాలు ఉధృతంగా కొనసాగాయి. విప్లవ కార్యకలాపాలకు ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, పంజాబ్‌లు కేంద్రాలయ్యాయి. విప్లవ కార్యకలాపాలు ఉధృతితో బెంబేలెత్తిన బ్రిటీషు ప్రభుత్వ క్రూర నిరగింధకాండను అమలుపర్చింది. జాతీయ విప్లవకారులపై ప్రభుత్వం ఎన్నో కుట్రకేసులను బనాయించింది. అనేకమందిని నిర్దాక్షిణ్యంగా ఉరితీసింది.

మొదటి ప్రపంచయుద్ధ కాలంలో కూడా జాతీయ విప్లవకారులు ప్రధానంగా విదేశాలను కేంద్రాలుగా చేసుకుని తమ కార్యకలాపాలను విస్తృతంగా కొనసాగించారు. గదర్ పార్టీ వీరోచిత తిరుగుబాటు ప్రయత్నాలు యీ కాలంలోనే కొనసాగాయి. అక్టోబరు సోషలిస్టు విప్లవానంతరం వీరు, హైందవ మత పునరుద్ధరణను ఆశ్రయించి విప్లవ సంఘాలను ఏర్పర్చే తమ పాత ధోరణిని విడనాడి, సోషలిస్టు భావలవైపై ఆకర్షితులయ్యారు. ''ఇంక్విలాబ్ జిందాబాద్'' నినాదాన్ని మారుమోగించి భారత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన భగత్‌సింగ్ తదితర విప్లవకారులు యీ కోవకు చెందినవారే. జాతీయ విప్లవకారులు తిరుగుబాటు ప్రయత్నాలు విఫలంకాగా మరికొంతమంది 1925లో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడినపుడు అందులో చేరి కృషిచేశారు.

### జాతీయ విప్లవకారుల చర్యలు

వీరోచిత ప్రతిఘటనా చర్యలు ప్రజల హృదయాలను సాహసోపేతంగా చేస్తామని భావించి జాతీయ విప్లవకారులు విప్లవ చర్యలకు, బ్రిటీషు ఉన్నతాధికారులను, వారి బంట్లను నిర్మూలించడానికి పూనుకున్నారు. అయితేవీరిలో చాలామంది ప్రజాబాహుళ్య సమీకరణ, గెరిల్లాయుద్ధ పద్ధతుల అవసరాన్ని గుర్తించినారు. బెంగాల్‌లో విప్లవకర బీభత్సానికి ఆద్యుడై నిరగింధింపబడి తప్పించుకుని పాండిచ్చేరికి పారిపోయి తదుపరి కాలంగా సన్యాసిగా మారిన అరవింద్ ఘోష్ 1893 మొదట్లో రాసిన ఓ వ్యాసంలో యిలా పేర్కొన్నారు. ''మాలోని శ్రామికవర్గం అజ్ఞానంలో, సంకట పరిస్థితుల్లో మునిగిపోయింది. అయితే అజ్ఞానపు, శ్రామికవర్గం సంకటస్థితిలోవున్న శ్రామికవర్గం కూడా మాకిష్టమున్నా లేకున్నా భవిష్యత్ పట్ల నమ్మకాన్ని, ఆశల్ని కలిగించింది''. 1907లో కలకత్తాలో వెలువడిన 'ఆధునిక యుద్ధకళ' అనే బెంగాలీ పుస్తకం గెరిల్లా ఎత్తుగడల గురించి చర్చించింది. బలహీనంగా, నిరాయుధంగా వుండి విజేతలచే పీడింపబడుతున్నప్పటికీ బానిసత్వ బంధనాలను తెంచుకోవాలని నిర్ణయించుకున్న జాతి ఎంచుకున్న పోరాటపద్ధతే గెరిల్లాయుద్ధం అని ఆ పుస్తకం చాటింది. విదేశీ పాలకుడికి సేవచేస్తున్న స్వజాతి సైనికులు రాజును వదిలి విప్లవంలో చేరుతారని కూడా అది చెప్పింది.

అయితే పెటీబూర్జువా, జాతీయ బూర్జువా వర్గాలకు చెందిన యీ విప్లవకారులు మేధాపరంగా తాము సాధించిన సిద్ధాంతజ్ఞానాన్ని ఆచరణలోకి స్వల్పంగానే మార్చగలిగారు. దీనికి తోడు, ప్రారంభదశలో వీళ్ళు

హిందూ భావజాలంతో మమేకమై తమ సంస్థాగత, ప్రచార కార్యక్రమాలకు హిందూ మత చిహ్నాలను తగిలించి మెజారిటీ ముస్లింలకు దూరమైపోయారు. కాని వారి నిరీగితి, సాహసోపేత స్వభావం మాత్రం ప్రశ్నించలేనట్టిదే. తమ స్వాతంత్ర్యకాంక్ష పరిరక్షణకు గాను వీరిలో వందలాది, వేలాది మంది చిత్రహింసలకు, సుదీర్ఘకాల శిక్షలకు అమరత్వానికి కూడా గురైనారు.

యూరప్‌లో స్వచ్ఛందంగా ప్రవాసజీవితాన్ని ఎన్నుకుని అమెరికా, ఐరోపాలలో విప్లవ ప్రచారాన్ని సాగించిన మేడమ్ బికాజీ రుస్తుం కాయా - మేడం కాయా - 1907 ఆగస్టులో స్టుట్‌గార్ట్‌లో రెండవ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్సులో భారత ప్రతినిధిగా హాజరైంది (లెనిన్ దీనికి హాజరైనాడు). భారత స్వాతంత్ర్యం గురించి తీర్మానం ప్రతిపాదిస్తూ భారత్‌లో బ్రిటీషు పాలన దుష్ఫలితాల గురించి తీవ్రంగా విమర్శించింది. ఆమెను రామ్‌సే మెక్ డోనాల్డ్‌తో సహ బ్రిటీషు ప్రతినిధివర్గం మొత్తంగా వ్యతిరేకించింది. ఆమె ఆ కాన్ఫరెన్సులో స్వతంత్ర భారతజెండాను కూడా ఎగరేసింది.

ప్రపంచయుద్ధ ప్రారంభానికి ముందే ఇండియా, ఫ్రాన్స్, జర్మనీ, కెనడా, అమెరికా దేశాలలోని పలు విప్లవకర బృందాలు యుద్ధనేపథ్యంలో దేశవ్యాప్త తిరుగుబాటుకు సన్నాహాలు చేసుకోవడంలో పరస్పరం మునిగిపోయారు. యుద్ధం రాబోయే పరిసితతిలో స్వాతంత్ర్యం సమీపంలోకి వచ్చేసినట్లే భావించిన దేశవిదేశీ విప్లవకారులు క్రమంగా సంబంధాలను పరస్పరం పెంచుకున్నారు.

బెంగాల్‌లో జతీంద్రనాథ్ ముఖర్జీ నేతృత్వంలో పలు విప్లవబృందాలు ఏకమైనాయి. ధైర్యసాహసాలకు, అసాధారణ నిరాడంబరతకు మారుపేరైన విశేష గౌరవ ప్రపత్తులు పొందిన ముఖర్జీ ఆధ్వర్యంలో సాయుధ తిరుగుబాటుకు సన్నాహాలు మొదలైనాయి. ఫ్రాన్స్‌కి పంపించబడిన భారతీయ సైన్యాలలో అవిశ్వసనీయతను పెంచేందుకు మేడమ్ కాయా, ఆమె సహచరుడొకరు ప్రయత్నించగా ఫ్రాన్స్ ప్రభుత్వం వీరిని నిరగింధించి లాహోర్, మీరట్ టివిజన్‌లను ఫ్రాన్సు నుండి తొలగించారు. బెర్లిన్‌లో వీరేంద్రనాథ్ ఛటోపాధ్యాయ, భూపేంద్రనాథ దత్తు, తదితరులు 'భారత స్వాతంత్ర్య కమిటీ'ని స్థాపించగా మహమ్మద్ బర్కతుల్లా, హరదయాళ్, తారకానాథ్ దాస్‌లు దాంట్లో చేరారు. వీరు జర్మన్ ప్రభుత్వం నుంచి భారత స్వాతంత్ర్య పోరాటంలో తమకు డబుగి, ఆయుధాలనిచ్చేందుకు హామీ పొందారు. జర్మన్ ప్రభుత్వం పలు దేశాలలోని తన రాయబారులను భారతీయ విప్లవకారులకు సాయిపడమని ఆదేశించింది. అమెరికా స్థావరంగా గల గదర్ పార్టీ అమెరికా కెనడా తదితర దేశాల్లోని భారతీయలను స్వదేశానికి మరలి విప్లవంలో పాల్గొనమని పిలుపిచ్చింది. 'హిందుస్థాన్ గదర్' పత్రిక భారత సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని విముక్తిని కోరుతుందని ఆ పత్రిక ఎడిటర్ రామ్‌చంద్ర 'న్యూయార్క్ టైమ్స్' పత్రికకు 1915 జూలై 21న రాసిన ఒక ఉత్తరంలో రాశాడు.

జర్మన్లు ఓడలకొద్దీ ఆయుధాలను పంపించబోతున్నారని వేలాదిమంది భారతీయులు సాయుధ తిరుగుబాటులో పాల్గొనేందుకు స్వదేశానికి తరలివస్తున్నారని బెర్లిన్ నుండి వచ్చిన సందేశం భారతీయ విప్లవకారులలో ఉత్సాహాన్ని సృష్టించింది. ఈశాన్య భారతదేశాన్ని ప్రత్యేకంగా పట్టుకోవడంతోపాటు దేశమంతటా సాయుధ తిరుగుబాటును లేవనెత్తాలని వీరు పథకాలల్లారు.

గదర్ విప్లవకారులు ఇండియాకు తిరిగి వస్తున్నారని సమాచారమందిన ఆంగ్ల ప్రభుత్వం వారు రాగానే నిరగింధించింది. బ్రిటీషు నిఘా నుంచి తప్పుకున్న వారు పంజాబ్ మారుమూలలకు చేరి రైతులలో, బ్రిటీషు ఇండియా సైనికులలో తిరుగుబాటు లేవనెత్తేందుకు సిద్ధమైనారు. రాస్ బీహారీ బోస్, కర్తార్‌సింగ్, సచీంద్రనాథ్ సన్యాల్, విష్ణు గణేష్ పింగలే తదితర విప్లవకారుల ఒక సైనిక కంటోన్మెంట్ నుంచి ఇంకో కంటోన్మెంట్‌కు వెళుతూ భారతీయ సిపాయిలను తిరుగుబాటుకు పురికొల్ప ప్రయత్నించారు. బర్మాలోని పశ్చిమోత్తర - North East - సరిహద్దు ప్రాంతంలోని కంటోన్మెంట్ల నుండి విప్లవకారులకు సంబంధాలు ఏర్పడినాయి. భారతదేశపు శిఖరాగ్ర భాగంలో రాస్ బీహారి బోస్ భారతీయ సైనికులలో తిరుగుబాటును పురికోల్పేందుకు విస్తృత పథకాలు అల్లినట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో ప్రచురణ తెల్పింది.

కొందరు గదర్ పార్టీకి చెందిన తదితర సంస్థల విప్లవకారులు దూరప్రాచ్యం, south east - ఆగ్నేయ ఆసియాలోని షాంఘై, హాంకాంగ్, సింగపూర్, పెనాంగ్ తదితర ప్రాంతాలలోని భారతీయ సైనికుల నుండి సంబంధాలు సంపాదించారు. భారత స్వాతంత్ర్య కమిటీ మధ్యప్రాచ్యంలోని మెసపాటేమియా (ఇరాక్), ఇరాన్, తదితర ప్రాంతాల్లోని భారతీయ సైనికుల వద్దకు కొంమతంది విప్లవకారులను పంపి వారిని తిరుగుబాటుకు సిద్ధంచేయ ప్రయత్నించింది. కాబూల్‌లో 1915 డిసెంబరు 1న భారతదేశపు ప్రొవిజనల్

స్వతంత్ర ప్రభుత్వం ఏర్పడి పశ్చిమోత్తర ప్రాంతంలోని పఠాన్ తెగల నుండి సైన్యాన్ని తయారుచేసి భారతదేశంలోకి పంపే పథకాలు చేపట్టడం జరిగింది.

అనేక ప్రాంతాలలో భారతీయ సైన్యాలు సానుకూలంగానే వ్యవహరించాయి. సచీంద్రనాధ్ సన్యాల్ ప్రకారం అనేక సైనిక రెజిమెంట్ల తిరుగుబాటు మొదలైనాక దాంట్లో పాల్గొంటామని వాగ్దానం చేశాయి. పంజాబ్‌లోని రెండు రెజిమెంట్లు మాత్రమే తిరుగుబోతు మొదలెట్టాలని నిర్ణయించబడింది. ఆ సమయంలో భారతదేశంలో అతి కొద్ది బ్రిటీషు సైనిక దళాలు మాత్రమే వుండినాయి. అయితే బ్రిటీషు ఇంటెలిజెన్స్ ఏర్పర్చిన ఏజెంట్ల ద్వారా యీ తిరుగుబాటు పథకాలు బయటపడిపోవడంతో అవి విఫలమైనాయి. పలుచోట్ల కోర్టు మార్షల్ చర్యలు, కుట్రకేసులు మోపడం మొదలైనాయి. అనేకమంది సైనికులను, విప్లవకారులను ఉరి తీయగా సచంద్రనాధ్ సన్యాల్ వంటివారు జీవిత ఖైదులకు, యితర కఠిన శిక్షలకు గురయ్యారు. రాస్ బీహారీబోస్ జపాన్‌కి తప్పించుకుపోయినాడు.

సింగపూర్‌లో భారతీయ ముస్లిం సైనికులతో కూడిన ఐదవ నేటివ్ లైట్ ఇన్‌ఫాంట్రీ రెజిమెంట్ 1915 జనవరి 15న తిరుగుబాటు ప్రారంభించింది. అదే సమయంలో మాలే స్టేట్‌గార్డ్స్ కూడా తిరగబడినారు. రెండూ అణచివేతలకు గురై అనేకమందిని కాల్చిచంపారు.

భారతీయ విప్లవకారుల కార్యకాలాపాల కేంద్రాల్లో థాయ్‌లాండ్ కూడా ఒకటి. ఇక్కడ ఆయుధాల సరఫరా ఏర్పాట్లు జరగడమేగాక బర్మాలో థాయ్‌లాండ్‌కున్న సరిహద్దు ప్రాంతంలో జర్మన్ శిక్షకులు భారతీయులకు సైనికశిక్షణ మొదలుబెట్టారు. భారతీయ సాయుధ విప్లవసైన్యాలు బర్మా గుండా ఇండియాలోకి ప్రవేశిస్తాయని పథకం సిద్ధమైనా థాయ్‌లాండ్‌కు వెళ్ళిన అనేకమంది భారతీయులు బ్యాంకాక్‌లో అరెస్టుకావడంతో అది విఫలమైంది. యుద్ధానికి ముందూ తర్వాతా కూడా బర్మాలో పలు తిరుగుబాట్లు రేగాయి. తూర్పు ప్రాంతంలో విప్లవ కార్యక్రమాలకు రంగూన్, మాండలేలు ప్రధాన కేంద్రాలైనాయి. బెంగాల్ విప్లవకారులు గదర్ పార్టీ కార్యకర్తలు సైనిక దళాల్లో తిరుగుబాటును లేవదీయడానికి ప్రయత్నించారు. అయితే వారి ప్రయత్నాలు పాక్షికంగా మాత్రమే ఫలించాయి. 1915 జనవరిలో 130 బెలూచిస్ సైన్యంలో తిరుగుబాటు రగిలింది. 1915 అక్టోబరులో జరిగిన మరొక తిరుగుబాటు గురించి బ్రిటీషువారికి ముందే ఉప్పందటం వల్ల అది విఫలమైంది.

బెంగాల్ విప్లవకారులు మరింత నైపుణ్యంతో, సాహసంతో పథకంవేసి కొన్ని ఆయుధాలను సేకరించి కొన్ని బాంబులను లాహోర్ వరకూ పంపించారు. వీరు జర్మన్ ఆయుధాలకై నిరీక్షించారు. ఈ కాలంలో వీరు విస్తృత చర్యలు చేపట్టి ఈశాన్య భారతదేశాన్ని చేజిక్కించుకోవాలని కూడా పథకాలు రచించారు. సాహసోపేత యువకులు కొందరు జర్మన్ అధికారులను కలిసి జర్మన్ ఆయుధాలను సాధించడానికై ఒటావియా, షాంఘై, జపాన్ తదితర స్థలాలకు దూతలుగా కూడా వెళ్ళారు. అయితే విదేశాల్లోని భారతీయుల ద్వారా కొన్ని ఆయుధాలు వచ్చినా చిరకాలంగా రాగలవని ఎదురుచూసిన జర్మన్ ఆయుధాలు మాత్రం ఎన్నటికీ చేరలేదు.

జర్మన్ ఆయుధాలకోసం, శిక్షకులకోసం ఎదురుచూసిన వారి పెను ఆశలన్నీ భగ్నమైనాయి. యుద్ధం మొదలుకాగానే ఒక బెంగాల్ ప్రాంతంలోనే 1200 మంది విప్లవ యువత కటకటాల పాలైనారు. చాలామందికి జీవితశిక్షలు పడగా కొందరిని ఉరితీశారు. ఆంగ్ల సైన్యంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో జతీంద్రనాధ్ ముఖర్జీ అతని యిద్దరు సహచరులు చంపబడ్డారు.

భారతీయ విప్లవకారులు జర్మనీ సాయాన్ని కోరారు కానివారికి ఏజెంట్లుగా మాత్రం మారలేదు. సామ్రాజ్యవాదుల మధ్య అంతర్గత వైరుధ్యాలను భారత విముక్తికి ఉపయోగించుకోవాలని వారు తలంచారు. తొలి దశలోని గదర్ పథకాలు అమెరికాలోని సిక్కులు ఇండియాకు తరలివెళ్ళి పంజాబ్‌లో తిరుగుబాటు చర్యలను జరపాలన్న అంశానికే పరిమితమైనాయి కాని జర్మనీ సాయానికి, జర్మన్‌ల నిర్వహణకు ఆ పథకాలలో తావులేదని వారి అధికార ప్రచురణ తెల్పింది. మలి పథకాల్లో జర్మన్‌లు, గదర్ కార్యక తలు కలిసి పనిచేశారు. BATAVIA థాయ్‌లాండ్‌ల గుండా జర్మన్ ఆయుధాలను తరలించే ప్రయత్నాల గురించి వ్యాఖ్యానిస్తూ కొంతమంది భారతీయ నేతలు సాహసంతో సమర్ధతతో వ్యవహరించినా వారితో కలిసిన యూరోపియన్లలో ఆ తత్వం లేదని ఆ ప్రచురణ వ్యాఖ్యానించింది.

మొదటి ప్రపంచయుద్ధం బ్రద్దలవగానే దేశ విదేశాల్లోని వేలాదిమంది భారతీయ విప్లవకారులు స్వాతంత్ర్యంకోసం అవసరమైన చర్యలన్నింటినీ మొదలెట్టారు. అనేకమంది అమరులవగా, పలువురు చిత్రహింసలకు, శిక్షలకు గురైనారు. లాహోర్ కుట్రకేసులో 1915లో ఉరిశిక్ష విధించబడ్డ కర్తార్‌సింగ్ ప్రతి బానిసకూ తిరగబడే హక్కు వుందని ప్రకటించాడు. ఉరిశిక్షకు వ్యతిరేకంగా అప్పీలు చేసుకోమని అడిగినపుడు ''ఎందుకు చేయాలి. నాకు ఒక ప్రాణం కాక అనేక ప్రాణీలు వుండివుంటే వాటిన్నింటినీ దేశంకోసం సమర్పించగలగడమే నాకు గౌరవప్రదంగా వుంటుంది'' అన్నాడు. ఇలాంటి నిరీగితి, సాహస, త్యాగప్రవృత్తి ఎల్లెడలా వ్యక్తమయింది.

'అహింసా పోరాటాన్ని, సహాయ నిరాకరణను ఒక సంవత్సరం పాటు పాటించి పరీక్షించిం'దని చిత్తరంజన్ దాస్, గాంధీల అభ్యర్ధన మేరకు చాలామంది బెంగాలీ విప్లవకారులు కాంగ్రెస్‌లో చేరారు. కాని తమ రసస్య, ప్రత్యేక కేంద్రాలలో వారు కొనసాగించారు. కాంగ్రెస్‌తో సంబంధంవల్ల తమతమ సంస్థలకు కొత్త సభ్యుల చేరికకు అవకాశాలు మెరుగైనాయి. బార్డోలి కాంగ్రెస్ తీరాగ్మెలతో గాంధీపట్ల వారికి అన్ని భ్రమలూ తొలగిపోయాయి.

భారతీయ పత్రికాచట్టం 1922 మార్చి నెలలో రద్దవడంతో జాతీయ విప్లవకారులు 'ఆత్మశక్తి', 'ఖాబిజోలి', 'దేశరవాణి', 'సారధి' వంటి పలు పత్రికలను నడిపించారు. సచీంద్రనాద్, ఉపేంద్రనాథ్ బందోపాధ్యాయ వంటి విప్లవకారులు లెనిన్ గొప్పదనం గురించి రష్యా విప్లవం గురించి పై పత్రికలు కొన్నింటిని వరసగా వ్యాసాలు రాశారు.

1922 అక్టోబరు 30న శంఖా పత్రికలో రాసిన 'మన లక్ష్యమేమిటి?' అనే వ్యాసంలో దేశవిముక్తి కోరుకునేవారు ఇకనుంచి మాజినీ, గారిబాల్డ్, ఆనందమఠ్ వంటి కాల్పనిక గాధలను వదిలిపెట్టాలని ప్రస్తుత కర్తవ్యంగా కార్ల్‌మార్క్స్‌ని, ప్రజా ఉద్యమాలను గురించి అధ్యయనం చేయాలని భూపేంద్ర నాద్ దత్తా ప్రకటించాడు. ప్రజలను తమ కాళ్ళమీద కింద పడేసి వుంచాలని విదేశీయులు, హిందువులు కలగలిసిపోయారని నిజమైన స్వాతంత్ర్య సాధన లక్ష్యంతో వారెవరికీ యింతవరకు పిలుపివ్వలేదని, హిందూ-ముస్లిం ఐక్యత అనేది తాత్కాలిక చర్యల ద్వారా సాధ్యంకాదని హిందూ భూస్వాముల అణచివేత కింద ముస్లిం రైతులను వుంచడం అనేది హిందూ-ముస్లిం ఐక్యతా సాధనకు సరైన పద్ధతి కాదని అండమాన్ నుంచి తిరిగివచ్చిన విప్లవకారుడు ఉపేంద్రనాథ్ బందోపాధ్యాయ 'మనమార్గం' అనే వ్యాసంలో ప్రకటించాడు.

1923 తొలినాళ్ళకే యువ విప్లవకారులు అసహనంతో వారి నాయకుల అతి జాగ్రత్తల సలహాలను పక్కనబెట్టి విప్లవచర్యలను చేపట్టాలని తలచినారు. ఉన్నతాధికారులపై ప్రతీకార చర్యలతో పాటు ప్రభుత్వ ఆయుధాలను, మందుగుండు సామాగ్రిని కొల్లగొట్టడం, తిరుగుబాటు, గెరిల్లాయుద్ధం, విప్లవ వంటి కార్యక్రమంతో 'అఖిల బెంగాలీ విప్లవపార్టీ'ని ఏర్పర్చారు.

కలకత్తా కిరాతక పోలీసు కమీషనర్ అయిన చార్లెస్ టెగ్రాట్‌ను వేధించే లక్ష్యంతో పొరపడి మరో ఆంగ్లేయుడిని చంపిన 'గోపీనాధ్ సహా' 1924 జనవరిలో ఉరిశిక్ష విధించారు. ''నా ప్రతి రక్తపుబొట్టూ భారతదేశంలోని ప్రతి యింట్లో స్వేచ్ఛాబీజాలను మొలకెత్తించాలని'' యీ యువ విప్లవకారుడు కోర్టులో ప్రకటించాడు.

1924లో బెంగాల్ ప్రభుత్వం ఒక ఆర్డినెన్స్ జారీచేసి సుభాష్‌బోస్‌తో సహా పలువురు విప్లవకారులను నిరగింధించింది. వీరంతా బర్మాలోని మాండలే జైలులో అత్యంత అణచివేత పరిస్థితుల్లో నిరగింధించబడినారు. ఇక్కడే సుభాష్‌బోస్ టి.బి.వాత పడినాడు.

1923లో సచీంద్రనాధ్ సన్యాల్, జోగేష్‌చంద్ర ఛటర్జీ వంటి విప్లవకారుల కృషితో 'హిందూస్థాన్ రిపబ్లిక్ అసోసియేషన్' ఏర్పడింది. సాయుధ పోరాటాన్ని నిర్మించడం ద్వారా యునైటెడ్ స్టేట్ ఆఫ్ ఇండియా రిపబ్లిక్కుల సమాఖ్యను ఏర్పర్చడం తన లక్ష్యంగా ప్రకటించింది. మనిషి తోటి మనిషిని పీడించే అన్ని పద్ధతులనూ తొలగించాలని కూడా ప్రకటించింది. కార్మికులను, రైతులతోనూ, పెటీబూర్జువా యువతను సమీకరించడం తన కర్తవ్యంగా ప్రకటించిన యీ సంస్థ తన కార్యక్రమాలను క్రమంగా బీహార్ నుండి పంజాబ్ దాకా పొడిగించింది.

జాతీయ విప్లవకారులను ఖండించి వారిని ప్రజల నుంచి దూరంచేయాల్సిన జీవితాశయాన్ని గాంధీకి అతడి సిద్ధాంతం, పద్ధతులే కల్పించాయి. భగత్‌సింగ్, భటుకేశ్వర్ దత్‌లను గాంధీ పదేపదే దుయ్యబడుతూ హిందువును కత్తితో పొడిచే ముస్లిం మతోన్మాదులుగా వారిని వర్ణించాడు. అతని ప్రేమ, క్షమాసిద్ధాంతాలను పక్కనబెట్టి గాంధీ యిలా రాశాడు. ''ఈ హంతకుకు తన చర్యకు తుది ప్రతిఫాలన్ని సకాలంలోనే అనుభవిస్తాడని ఆశిస్తున్నా''...

భగత్‌సింగ్, బటుకేశ్వర్‌దత్, రాజ్‌గురు, ఆ సమయంలోనే అరెస్టయిన యితర విప్లవకారులపై కూడా లాహోర్ కుట్రకేసును ప్రారంభించింది. విప్లవకారులు తమ సిద్ధాంతానికి రాజకీయ భావాలకూ విస్తృత ప్రచారం కల్పించేందుకై కోర్టునే బహిరంగ వేదికగా మార్చివేశారు. తద్వారా నిందితులే మొత్తం సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ వ్యవస్థపై నేరం ఆరోపించేవారిగా రూపొందారు.

''ఊహాస్వర్గపు అహింసావాద శకంయొక్క అంతానికి మేం దారివేశాం. ఆ సిద్ధాంత వ్యర్ధసాధన గురించి భవిష్యత్ తరాలు సరిగానే గుర్తించగలవని'' భగత్‌సింగ్, బటుకేశ్వర్‌దత్‌లు తమ సంయుక్త ప్రకటనలో తెలిపారు.

నిరగింధంలోకూడా పోరాటపంథాని వదలని భగత్‌సింగ్, దత్, వారి సహచరులు తమని శారీరక హింసలకు, అవమానాలకు గురిచేస్తున్న అధికారులకు వ్యతిరేకంగా నిరాహారదీక్షలు సల్పి తమను రాజకీయఖైదీలుగా గుర్తించాలని డిమాండ్‌చేశారు. వారి నిరాహారదీక్ష కూడా ప్రజలను మేల్కొల్పి సామ్రాజ్యవాదులపట్ల ద్వేషాన్ని పెంచింది. వీరికి మద్దత్తుగా యితర జైళ్ళలోని రాజకీ ఖైదీలు, మీరట్ కుట్రకేసులో నిందితులు కూడా నిరాహార దీక్ష పూనారు. 1929 సెప్టెంబరు 13న 64 రోజుల నిరాహారదీక్ష చిత్రహింసల తరువాత జతీంద్రనాథ్ దాస్ అనే యువ విప్లవకారుడు అమరుడైనాడు. ఉన్నతాదర్శాలతో కదిలిన మనిషి స్థైర్యం అన్ని రకాల చిత్రహింసలను, మృత్యు బీభత్సాలను కూడా ఎలా జయించగలదో యితడు నిరూపించాడు. ఈ చారిత్రిక నిరాహారదీక్ష దేశాన్ని కంపింపజేసింది. ప్రతిచోటా ప్రజలు బహిరంగ ప్రదర్శనలు జరిపారు. కలకత్తాలో ఐదు లక్షల మంది ప్రజలు కనీవినీ ఎరుగని రీతిలో విస్తృతంగా ఊరేగింపుతీశారు. మొత్తం దేశమే జతీంద్రనాథ్ అమరత్వంపై అత్యంత గౌరవాభిమానాలను ప్రదర్శించింది.

ఈ అమరత్వాన్ని వ్యతిరేకించిన ఏకై వ్యక్తి గాంధీ. రాజకీయఖైదీల హక్కుల సమస్యపై జతీంద్రనాథ్, భగత్ తదితర విప్లవకారులు చేపట్టిన యీ చారిత్రిక నిరాహారదీక్షను 'అసందర్భ ప్రదర్శన'గా కొట్టివేశాడు. జతీంద్రనాథ్ అమరత్వంపై వ్యాఖ్యానించడం ద్వారా దేశానికి మంచికన్నా చెడే ఎక్కువగా జరిగే ప్రమాదం రీత్యా దాని గురించి ఏమీ రాయకుండా వుండడానికే నిర్ణయించుకున్నాని గాంధీ అన్నాడు. పంజాబ్‌లో కూడా ఆ సమయంలో విచ్చలవిడిగా జరిగిన అరెస్టులపట్ల కూడా గాంధీ యిలాగే మౌనం వహించాడు.

రివల్యూషనరీ' అనే భారత విప్లవకాలుల పత్రిక బెంగాల్, ఉత్తరప్రదేశ్, పంజాబ్‌లలో విస్తృతంగా ప్రచారంలో వుండేదని ఆ పేరు గల ఒక కరపత్రం తెలిపింది. ఈ కరపత్రం విస్తృతంగా పంపిణీ అయిన తీరు యీ సంస్థ ఏ మేరకు పాతుకుపోయిందన్న దానికి తిరుగులేని సాక్ష్యం అని 1924-25 బెంగాల్ అడ్మినిస్ట్రేటివ్ రిపోర్టు తెలిపింది. హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్ లక్ష్యాలనే వక్కాణిస్తూ ''రాజ్యాంగమనేదేదీ ఉనికిలోనే లేనపుడు రాజ్యాంగబద్ధంగానే దేశవిముక్తి సాధ్యమవుతుందనడం ఒక అపహాస్యమని శాంతియుత పద్ధతుల్లో స్వాతంత్ర్యం ఎన్నటికీ లభించదని'' ఈ కరపత్రం వివరించింది. ''జాతీయ విప్లవకారులు బీభత్సకారులన్న'' దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తూ ''విప్లవకారులు విప్లవచర్యలే''. ఒకటే స్వతంత్రాన్ని సాధించగలదని విశ్వసించడం లేదని అయితే ప్రభుత్వ బీభత్సం ప్రభుత్వ వ్యతిరేక బీభత్సాన్ని ఎదుర్కొన డప్పుదని, విప్లవపార్టీ తన లక్ష్యం బీభత్సవాదం కాదన్న విషయాన్ని ఎప్పటికీ మరవదని అది ప్రకటిస్తూ చివరలో ప్రాచీన భారత మహారుష్ల బోధనలను మార్క్సిజం బోధనలతో సమన్వయపర్చేందుకు ప్రయత్నించింది.

1925-28 మధ్యకాలంలో జాతీయ విప్లవకారులపై ప్రభుత్వం పలు కుట్రకేసులను మోపింది. ఉత్తరప్రదేశ్‌లో కాకోరీ కుట్రకేసు, బెంగాల్‌లో దక్షిణేశ్వర్ కుట్రకేసు, బీహార్‌లో డియోగర్ కుట్రకేసులు వీటిలో కొన్ని రాంప్రసాద్ బిస్మిల్, రాజేంద్రనాథ్ లహరి, రోషన్‌సింగ్, అసపుల్లా అనంతాచారి మిత్రా, ప్రమోద్ రంజన్ చౌదరి, నిరోగియంగా సాహస ప్రవృత్తితో ఉరికంబాలెక్కినారు.

అనేకమంది జాతీయ విప్లవకారులు ఎన్నికలు, శాసనసభల రాజకీయాల రందిలోపడి ముఠా గొడవలకు పాల్పడుతూ మతోన్మాదాన్ని రెచగొట్టేందుకు సాయపడుతున్న సమయంలో కాకోరీ విప్లవకారులు ఎంత పరిమిత స్థాయిలోనే అయినా అత్యుతన్న పోరాటస్ఫూర్తిని ప్రదర్శించారని జ్ఞానేంద్రపాండే సరిగ్గానే వ్యాఖ్యానించాడు.

1928 ఆగస్టు చివరినాటికి హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్ పంజాబ్, ఉత్తరప్రదేశ్, బీహార్, బెంగాల్‌లలోని పలు గ్రూపులను కలుపుకుని 'హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లికన్ అసోసియేషన్‌గా పేరు మార్చుకుంది. భగవతీచరణ రాశాడని చెప్పబడుతున్న దీని ప్రణాళిక 'ఫిలాసఫీ ఆఫ్ ది బాంద్' విప్లవకారుల సిద్ధాంతంపై గాంధీ విషపూరిత ప్రచారానికి సమర్థవంతమైన సమాధానంగా ప్రసిద్ధిపొందింది.

పోలీసు దాడిలో 1928 నవంబరు 17న లాలా లజపతిరాయ్ మరణించిన నెలలోపే యీ సంస్థకు చెందిన భగత్‌సింగ్, రాజగురు పై దాడిలో పాల్గొన్న సాండర్స్ అనే పోలీసు అధికారిని కాల్చిచంపారు. లజపతిరాయ్ మరణానికి ప్రతీకారంగా జరిగిన యీ వీరోచిత కృత్యం మొత్తం ఉపఖండాన్నే పరవశింపజేసింది.

కార్మికులను, రైతాంగాన్ని సమీకరించి సంఘటితం చేయడం ద్వారానే భారత విముక్తి సాధ్యపడుతుందని గుర్తించినప్పటికీ వీరిలో పూర్తిగా మిళితంకాలేకపోయిన విప్లవకారులు ప్రజలను మేల్కొల్పడానికి వ్యక్తిగత వీరోచిత చర్యలకు పాల్పడడంపట్ల కూడా ఆసక్తి చూపించారు. డిసెంబరు 28న 'కార్మికుల, రైతాంగం పార్టీ'కి చెందిన సోహన్‌సింగ్ జోష్‌తో భగత్‌సింగ్ మాట్లాడుతూ యిలా అన్నాడు : ''మేం మీ పార్టీ కార్యక్రమాన్ని, కార్యకలాపాలను పూర్తిగా అంగీకరిస్తున్నప్పటికీ శత్రువు దెబగికు ప్రతిదెబగిను వెనువెంటనే తీయడం ద్వారా ప్రజల ఆత్మవిశ్వాసాన్ని పెంచాల్సిన సమయాలు కూడా వుంటున్నాయి. జాతీయ విప్లవకారులు తమ పరిమితులను గుర్తించారని కూడా జోష్‌తో భగత్‌సింగ్ యీ సందరాగింలోనే చెప్పిన మాటల్నిబట్టి తెలుస్తోంది. ''మీరు కార్మికులను, రైతులను కూడగట్టండి. మేం బ్రిటీషు పాలకులను విచ్చిన్నంచేస్తాం. అలా మనం శ్రమవిభజన చేసుకుందాం''.

భారత స్వాతంత్రోద్యమ చరిత్రలో జాతీయ విప్లవకారులు ఒక ఉత్తేజకరమైన అధ్యాయాన్ని చేర్చారు. భారతదేశ విముక్తి కోసం తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా బలిపెట్టిన నిస్వార్ధ త్యాగధనం, కఠిన శిక్షలను చిరునవ్వుతో ఆహ్వానించిన ధీరోదాత్తత, దేశభక్తి, దేశ స్వాతంత్ర్యం కోసం పడిన తాపత్రయం, యివన్నీ మన దేశ స్వాతంత్రోద్యమ స్మృతిపథంలో వారిని చిరస్థాయిగా నిలిపాయి. అయితే సమాజాభివృద్ధికి సంబంధించిన సామాజిక నియమాలపట్ల శాస్త్రీయ అవగాహన లోపించినందువల్లనూ, చరిత్ర నిర్మాతలు ప్రజలే అనే చారిత్రిక సత్యాన్ని వారు ఆకళింపు చేసుకోనందువల్లనూ, కొందరి వీరుల అదూగిత సాహసకృత్యాలే చరిత్ర గమనాన్ని శాసిస్తాయని వారు భావించారు. ఫలితంగా వారు ప్రజల్లో పునాదిని ఏర్పర్చుకోలేకపోయారు. అయితే వారి త్యాగం వృధాపోలేదు. వలస బానిసత్వపు శృంఖలాలను ఛేదించడం కోసం జాతీయ విప్లవకారులు ప్రదర్శించిద త్యాగదీక్ష, పరాయిపాలనను ఎదిరించి నిలపడంలో భారత ప్రజలకు, ప్రధానంగా యువకులకు ఉత్తేజంగా, ప్రేరణగా నిలిచింది.

# నూతన ప్రజాస్వామికం

చౌ, చిన్ రాజవంశాల కాలం నుండీ కూడా చైనాది ఫ్యూడల్ సమాజం, దాని రాజకీయాలూ ఆర్థికం కూడా అంతే.

విదేశీ పెట్టుబడిదారీ విధానం ముట్టడి, చైనా సమాజంలో క్రమక్రమంగా పెట్టుబడిదారీ అంశాలు పెరుగుదల ప్రారంభమైనప్పటి నుండి చైనా కొద్దికొద్దిగా వలస, అర్థవలస, అర్థభూస్వామ్య దేశంగా మారిపోయింది. నేడు చైనా, జపాన్ ఆక్రమిత ప్రాంతాల్లో వలసదేశం; కొమింటాంగ్ ప్రాంతాల్లో ప్రధానంగా అర్థవలస దేశం. ఇరుప్రాంతాలలోనూ కూడా ప్రధానంగా భూస్వామ్య లేదా అర్థ-భూస్వామ్య దేశం.

మనం వదిలించుకోగోరుతున్నవి ఈ పాత వలస, అర్థ-వలస, అర్థ-భూస్వామ్య రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థ, వాటికి సేవజేసే పాత సంస్కృతినే వాటికి పూర్తి వ్యతిరేకమైన వాటిని, అంటే చైనా జాతి యొక్క నూతన రాజకీయాలు నూతన ఆర్థిక వ్యవస్థ, నూతన సంస్కృతిని మనం నిర్మించగోరుతున్నాం.

చైనా విప్లవం యొక్క చారిత్రక లక్షణం అది ప్రజాస్వామిక సోషలిస్టు దశలుగా రెండుగా విభజింపబడటంలోనే వుంది. మొదటిది, ఇక ఎంతమాత్రమూ సాధారణ ప్రజాస్వామికం కాదు. అది చైనా తరహాకు చెందిన ఒక ప్రత్యేక కొత్త తరహాకు చెందిన ప్రజాస్వామికం - నూతన ప్రజాస్వామికం. అయితే ఈ చారిత్రిక లక్షణం లా ఉత్పన్నమైంది? అది గత పదేళ్లుగా కూడా ఉన్నదా? లేక ఇటీవలనే పుట్టిందా?

చైనా యొక్క చారిత్రిక అభివృద్ధిని ప్రపంచ అభివృద్ధిని కొద్దిగా తరచిచూస్తే ఈ స్వాభావిక లక్షణం నల్లమందు యుద్ధం తరువాత వెనువెంటనే పుట్టుకురాలేదని, మొదటి సామ్రాజ్యవాద ప్రపంచ యుద్ధం తరువాతనూ రష్యాలో అక్టోబరు విప్లవం తరువాతనూ రూపుదాల్చిందని విశదమవుతుంది. అది అలా ఏర్పడిన క్రమాన్ని ఇప్పుడు పరిశీలిద్దాం.

నేటి చైనా సమాజం యొక్క వలస, అర్థవలస, అర్థభూస్వామ్య లక్షణం మూలంగా చైనా విప్లవం తప్పనిసరిగా రెండు దశలుగా విభజించవలసి వస్తుందనేది సుస్పష్టమే. వలస, అర్థవలస, అర్థభూస్వామ్య సమాజంగా వున్న దానిని స్వతంత్రమైన ప్రజాస్వామిక సమాజంగా మార్చడం మొట్టమొదటి అడుగు. విప్లవాన్ని మరింత ముందుకు తీసుకుపోయి సోషలిస్టు సమాజాన్ని నిర్మించడం రెండవ అడుగు. ప్రస్తుతం చైనా సమాజం ఆ మొదటి అడుగు వేస్తున్నది.

చైనా విప్లవం ఈ మొదటి దశలో (దాని అనేక ఉపదశలతో సహా), ఒక కొత్తతరహా బూర్జువా ప్రజాస్వామిక విప్లవమే అయినప్పటికీ, దాని సాంఘిక స్వభావం రీత్యా ఇంకా దానంతటికదే ఒక కార్మికవర్గం - సోషలిస్టు విప్లవం కానప్పటికీ, చాలా కాలం కిందనే అది కార్మికవర్గ - సోషలిస్టు ప్రపంచ విప్లవంలో భాగంగా తయారై, ఇప్పుడు ఆ ప్రపంచ విప్లవంలో ఒక ప్రధానమైన భాగమూ దానికొక గొప్ప మిత్రుడుగా కూడా తయారైంది. మన విప్లవంలోని మొదటి మెట్టు లేదా దశ, నిశ్చయంగా చైనా బూర్జువా నియంతృత్వం క్రింద పెట్టుబడిదారీ సమాజాన్ని నెలకొల్పడం కాదు; కానేరదు. దీనిఫలితంగా చైనా కార్మికవర్గ నాయకత్వం క్రింద చైనాలో విప్లవకర వర్గాలన్నిటి యొక్క సంయుక్త నియంతృత్వం క్రింద ఒక నూతన ప్రజాస్వామిక సమాజం స్థాపించబడుతుంది. అప్పుడు విప్లవం రెండవ దశకు కొనసాగింపబడి చైనాలో సోషలిస్టు సమాజం నెలకొల్పబడుతుంది.

చైనా సమాజం వలస, అర్థవలస, అర్థభూస్వామ్య సమాజం కనుకనూ, చైనా విప్లవం యొక్క ప్రధాన శత్రువులు సామ్రాజ్యవాదమూ భూస్వామ్య విధానమూ, కనుకనూ కొన్ని సమయాలలో బూర్జువాజీ కూడా పాల్గొనే జాతీయ ప్రజాస్వామిక విప్లవం ద్వారాపై శత్రువు లిద్దరినీ కూలద్రోయడమే ఈ విప్లవం యొక్క కర్తవ్యం. కనుకనూ, ఈ విప్లవం సామ్రాజ్యవాదానికీ ఫ్యూడలిజానికీ వ్యతిరేకంగా మాత్రమే ఎక్కుపెట్టమడింది. కనుకనూ బడా బూర్జువాజీ ద్రోహంచేసి విప్లవానికి శత్రువుగా తయారయ్యే అవకాశం వుండినప్పటికీ ఇది పెట్టుబడిదారీ విధానానికీ, పెట్టుబడిదారీ వ్యక్తిగత ఆస్తికి వ్యతిరేకంగా గురిపెట్టబడలేదు కనుకనూ ఇన్ని వాస్తవ కారణాల మూలంగా ప్రస్తుత దశలో చైనా విప్లవం స్వభావరీత్యా కార్మికవర్గ సోషలిస్టు విప్లవంకాక బూర్జువా ప్రజాస్వామిక విప్లవమే.

ఈనాటి చైనాలో బూర్జువా ప్రజాస్వామిక విప్లవం ఇక ఎంతమాత్రమూ పాత సాధారణ తరహాలోనిది

కాదు. దానికి కాలం చెల్లిపోయింది. ఇది నూతనమైనది. ప్రత్యేక తరహాకు చెందినది. మనం దీనిని నూతన ప్రజాస్వామిక విప్లవం అని పిలుస్తాం. ఇది చైనాలో లాగానే ఇతర వలస, అర్థవలస దేశాలన్నిటిలో కూడా అభివృద్ధి చెందుతోంది. నూతన ప్రజాస్వామిక విప్లవం ప్రపంచ కార్మికవర్గ సోషలిస్టు విప్లవంలో భాగమే. ఎందుకంటే, అది సామ్రాజ్యవాదాన్ని అనగా అంతర్జాతీయ పెట్టుబడిదారీ విధానాన్ని కృతనిశ్చయంతో వ్యతిరేకిస్తుంది. రాజకీయంగా అది సామ్రాజ్యవాదులు, ద్రోహులు అభివృద్ధి నిరోధకులపై విప్లవకర వర్గాల సంయుక్త నిరంకుశత్వానికై పాటుపడుతూ, చైనా సమాజం బూర్జువా నియంతృత్వంగా రూపొందడాన్ని వ్యతిరేకిస్తూంది. ఆర్థికంగా ప్రైవేటు పెట్టుబడిదారీ సంస్థలను సర్వసాధారణంగా పరిరక్షిస్తూనే, ధనికరైతు ఆర్థికవ్యవస్థను నిలిపివుంచుతూనే అది సామ్రాజ్యవాదులకు, దేశద్రోహులకు, అభివృద్ధి నిరోధకులకు చెందిన అన్ని పెద్ద సంస్థలను, పెట్టుబడిని జాతీయం చేయడానికీ, భూస్వాముల పట్టులో వున్న భూమిని రైతాంగంలో పంచి పెట్టడానికీ పాటుపడుతుంది. ఆ విధంగా ఈ కొత్త తరహా ప్రజాస్వామిక విప్లవం ఒకవంక పెట్టుబడిదారీ విధానానికి మార్గాన్ని సుగమం చేస్తూనే ఇంకొకవంక సోషలిజానికి అవసరమైన పరిస్థితులను ముందుగా తయారు చేసి పెడుతుంది. చైనా విప్లవంలో ప్రస్తుత దశ వలస, అర్థవలస, అర్థభూస్వామ్య సమాజాన్ని రద్దు చేయడానికి సోషలిస్టు సమాజాన్ని స్థాపించడానికి మధ్యవుండే ఒక పరివర్తన దశ అంటే అది నూతన ప్రజాస్వామిక విప్లవం యొక్క ఒక క్రమం. ఈ క్రమం మొదటి ప్రపంచయుద్ధం తర్వాత రష్యన్ అక్టోబరు విప్లవం తర్వాత మాత్రమే ప్రారంభమైంది. చైనాలో అది 1919 మే 4 ఉద్యమంతో ప్రారంభమైంది. నూతన ప్రజాస్వామిక విప్లవం కార్మికవర్గ నాయకత్వాన విశాల ప్రజారాశులచే నడుపబడే సామ్రాజ్యవాద విప్లవం కార్మికవర్గ నాయకత్వాన విశాల ప్రజారాశులచే నడుపబడే సామ్రాజ్యవాద వ్యతిరేక ఫ్యూడల్ వ్యతిరేక ఉద్యమం. చైనా సమాజం ఇటువంటి విప్లవం ద్వారా మాత్రమే సోషలిజానికి పురోగమించగలదు, వేరొక మార్గం లేదు. నూతన ప్రజాస్వామిక విప్లవం యూరపు, అమెరికాల ప్రజాస్వామిక విప్లవాల కంటే ఎంతో భిన్నమైనది. దాని ఫలితంగా వచ్చేది బూర్జువాజీ నియంతృత్వంకాక కార్మికవర్గ నాయకత్వం క్రింద నడిచే అన్ని విప్లవకర వర్గాల ఐక్యసంఘటన యొక్క నియంతృత్వం.''

- మావో

బ్రిటీషు సామ్రాజ్యవాదులు ఆక్రమించుకొనక పూర్వం మనది ఫ్యూడల్ సమాజం. బ్రిటీషువాళ్ళు ఆక్రమించుకున్నప్పటి నుండి 1947 ఆగస్టు 15 వరకు మనది వలస సమాజం. అప్పటినుండి నేటి వరకు కొనసాగుతున్నది అర్థఫ్యూడల్, అర్థ వలస సమాజం.

1857లో జరిగిన ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం ప్రధానంగా ఫ్యూడల్ వర్గాల నాయకత్వం మూలంగా ఓడిపోగా, ఆ తర్వాత మన దేశంలో ప్రజాస్వామిక విప్లవానికి బడాబూర్జువాజీ నాయకత్వం వహించింది. అయితే, రష్యాలో అక్టోబరు విజయం ప్రపంచవ్యాప్తంగా పీడితప్రజల్ని గొప్పగా ఉత్తేజపర్చగా అది దోపిడీవర్గాలను అంతగానూ కలవరపర్చింది. ప్రజలు చైతన్యవంతులై ముందుకు వస్తున్న కొద్దీ బూర్జువాజీ నాయకత్వం ప్రజాపోరాటాలకు ద్రోహంచేసి సామ్రాజ్యవాద, ఫ్యూడల్ వర్గాలతో రాజీపడజొచ్చింది. మన దేశంలో కూడా రెండవ ప్రపంచయుద్ధానంతరం ప్రజల్లో వెల్లివిరిసిన ఉత్తేజాన్ని, చైతన్యాన్ని చూసి గంగవెర్రులెత్తిన బడాబూర్జువాజీ వారి నాయకత్వంలో కాంగ్రెసు పార్టీ మన జాతీయ విప్లవానికి ప్రత్యక్షంగానే ద్రోహం తలపెట్టి, ప్రజావెల్లువను చూసి భీతిల్లి బ్రిటీషు సామ్రాజ్యవాదులతో రాజీపడి, వారి ఆర్థిక దోపిడీని యధావిధిగా కొనసాగనిచ్చే షరతులపై రాజ్యాధికారాన్ని దఖలుపర్చుకున్నారు. ఆ పర్యవసానమే 1947 ఆగస్టు 15 అధికార మార్పిడి. ఆ విధంగా ప్రజాస్వామిక విప్లవనికి ద్రోహంచేసి సామ్రాజ్యవాదులతో షరీకై పాలకులుగా మారిన బడాబూర్జువా, భూస్వామ్య వర్గాలకు సామ్రాజ్యవాద దోపిడీని, ఫ్యూడలిజాన్ని సమూలంగా నిర్మూలించడం ద్వారా ప్రజాస్వామిక విప్లవ కర్తవ్యాలను పరిపూర్తిచేయడం అసాధ్యమైన పని. అందువల్ల, ప్రపంచమంతటా జరిగినట్లే, మన దేశంలో కూడా ప్రజాస్వామిక విప్లవం విజయవంతం కావడానికి కార్మికవర్గ నాయకత్వం అనివార్యమని తేలిపోయింది. తదనుగుణంగానే మన దేశంలో నూరేళ్ళకు పైగా కొనసాగుతున్న బూర్జువా ప్రజాస్వామిక విప్లవం జనతా ప్రజాస్వామిక విప్లవంగా పరిణమించింది.

మన దేశంలో కొనసాగుతున్న యీనాటి సామాజిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించి దాని స్థానే నూతన సామాజిక వ్యవస్థను నిర్మించకుండా పీడిత ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలలో యే ఒక్కటీ పరిష్కారం కాదు. నిరుద్యోగం పోవాలన్నా, ధరలు అదుపులో పెట్టగలగాలన్నా యీ దేశం పారిశ్రామికం కావాలి. భూస్వామ్య విధానం నశించి దున్నేవాడికి భూమి చెందే విధానం అమలుకి రావాలి.

వ్యవసాయంలో ఆధునిక యంత్రాలను ప్రవేశపెట్టి ఉత్పత్తినెక్కువచేయడం ద్వారా రైతుల కొనుగోలుశక్తిని పెంచాలి. అయితే దేశం పారిశ్రామికం కావడానికి ఒకప్పుడు బ్రిటీషు ప్రభుత్వం అడ్డంకి అయితే యిప్పుడు (1947 అధికార మార్పిడి అనంతరం) కోట్లాది రూపాయలు అప్పుపెట్టి మన దేశాన్ని తాకట్టు పెట్టుకోవడం ద్వారా అమెరికా తదితర సామ్రాజ్యవాదులు అడ్డంకిగా వున్నారు. మన దేశం యొక్క పారిశ్రామిక ఉత్పత్తి విధానాలు పై సామ్రాజ్యవాద దేశాల ప్రయోజనాలకు అనుగుణ్యంగా మాత్రమే రూపొందుతున్నాయి. అందుకు సాధనంగా దేశంలో అమెరికా, తదితర సామ్రాజ్యవాదులకు అమ్ముడు పోయిన దళారీ బూర్జువావర్గం పనిచేస్తోంది. పాలకవర్గ పార్టీ అయిన కాంగ్రెస్ అగ్ర నాయకత్వం అలాంటి దళారీ బూర్జువావర్గానికి ప్రాతినిధ్యం వహించేదే. 1947 అధికార మార్పిడి మూలంగా అధికారాన్ని చేపట్టిన యీ వర్గం ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా అటు అమెరికన్, సోవియట్ సోషల్ సామ్రాజ్యవాదులకు ఏజెంటుగా తయారుకావడమేగాక ఇటు దేశంలో భూస్వామ్య విధానాన్ని సంరక్షించే షరతుకు లోబడి భూస్వాములతోనూ రాజీపడింది. అందుచేతనే నేటి సామాజిక వ్యవస్థను అర్ధవలస (సామ్రాజ్యవాద కనుసన్నలలో మాత్రమే మన ఆర్థిక విధానాలు రూపొందుతుండడంవల్ల) అర్ధభూస్వామ్య (గ్రామసీమలలో యిప్పటికీ భూస్వామ్య విధానమే ప్రబలంగా వుండడంవల్ల) వ్యవస్థగానూ, యీ వ్యవస్థను నిర్వహిస్తున్న ప్రభుత్వాన్ని దళారీ బూర్జువా భూస్వామ్య వర్గాల ప్రభుత్వంగానూ పిలుస్తున్నాం.

మన దేశ ఆర్థిక విధానమంతా ఒకప్పుడు అమెరికన్ సామ్రాజ్యవాదుల నుండీ, యిప్పుడు సోవియట్ సామ్రాజ్యవాదుల నుండీ తెచ్చిన అప్పులతో రూపొందించబడిందే. వారి చెప్పుచేతలలో వారి అభీష్టాలకు అనుగుణంగా, ప్రపంచ మార్కెట్టులో వారి గుత్తాధిపత్యం కొనసాగడానికి తోడ్పడేలా రూపొందించబడిందే. మన దేశంలో కొన్ని పరిశ్రమలు అభివృద్ధి చెందినప్పటికీ మన దేశం ప్రధానంగా వ్యవసాయిక దేశంగానే వుండిపోయింది. ఇప్పటికీ నూటికి 80 మంది ప్రజలు గ్రామ ప్రాంతాలలోనే నివసిస్తున్నారనీ, నూటికి 80 మందికి పైగా యిప్పటికీ వ్యవసాయం మీదనే జీవస్తున్నారనీ గమనిస్తే యిది యీనాటికి వ్యవసాయిక దేశంగా మిగిలివుందని చెప్పవచ్చును. వ్యవసాయం యీనాటికి ఫ్యూడల్ పురాతన నాటు ఉత్పత్తి సాధనాలపైననే ఆధారపడివుంది. గ్రామీణ పీడిత ప్రజానీకాన్ని దోచుకోవడంలో వలస దేశంగా వున్నప్పుడు ఏ ఫ్యూడల్ విధానాలు అమలుజరిగేవో ఆ పద్ధతులన్నీ ఇప్పుడూ కొనసాగుతునే వున్నాయి. అవే మామూళ్ళు, మేరలు, పిచ్చి కుంచాల కొలతలు, నాగులు, విపరీతమైన వడ్డీ పద్ధతి రకరకాల పేర్లతో కొనసాగుతుండే వెట్టిచాకిరీ మొదలైనవన్నీ ఆ విధంగానే అమలుజరుగుతున్నాయి. కొన్ని ప్రాంతాలలో వ్యవసాయంలో పెట్టుబడిదారీ సంబంధాలు అభివృద్ధి అయినా దేశవ్యాపితంగా చూసినప్పుడు ఫ్యూడల్ ఉత్పత్తి విధానము, ఫ్యూడల్ దోపిడీ విధానలే ప్రధానంగా సాగుతున్నాయి.

## వ్యవసాయ విప్లవం

గ్రామీణ జనాభాలో నూటికి 70 మందిలో దినదినం పెరుగుతున్న దారిద్ర్యం మొత్తం సమాజాభివృద్ధికే యీనాడు పెద్ద ప్రతిబంధకం. వారి ఆదాయాన్ని పెంచడం ఎలా అన్నదే ప్రధాన సమస్య. ఈ సమస్యను పరిష్కరించకుండా సోషలిజం సంగతి అటుంచి ప్రజాస్వామ్యం వైపు కూడా ఒ అడుగు సైతం ముందుకు వేయలేదు. అందుకు భూ సంబంధాలలో మార్పు తీసుకురావడం తప్ప మరో మార్గం లేదు. అదే వ్యవసాయ విప్లవం యొక్క లక్ష్యం. అందుకే ప్రజాస్వామిక విప్లవానికి వ్యవసాయ విప్లవం బండికి యిరుసు లాంటిది.

వ్యవసాయ విప్లవంలో ఫ్యూడల్ భూస్వామ్యాన్ని, ఫ్యూడల్ దోపిడీని సమూలంగా నిర్మూలించడం ప్రధాన కర్తవ్యం. ఫ్యూడల్ దోపిడీని, భూస్వామ్యాన్ని నిర్మూలించడానికి మరో పేరే 'దున్నేవానికే భూమి' నినాదం ఆధారంగా భూమి తిరిగి పంచడం. వ్యవసాయం నుండి వచ్చే ఆదాయంతో యితరుల శ్రమశక్తి నుండి కాజేసే అదనపు విలువ మొత్తం, తన కుటుంబ శ్రమతో పోల్చిచూస్తే హెచ్చుగా వున్నప్పటికీ తాను, తన కుటుంబం కలిసి భూమిపై కష్టించి పనిచేసేవాడే మార్క్సిస్టు పరిభాషలో ధనికరైతు కాబట్టి 'దున్నేవానికి భూమి' సూత్ర ప్రకారం అలా కష్టించి పనిచేసే ధనిక రైతులను మినహాయించి అంతకు పైన వున్న ఫ్యూడల్ కాపిటలిస్టు భూస్వాముల భూమి (ఎటువంటి నష్టపరిహారం చెల్లించకుండా) స్వాధీనం చేసుకుని దాన్ని భూమిలేని కూలీలకు, దాన్నిబట్టి పేదరైతులకు పంచాలి. అప్పుడే నూటికి 70 మందిగా వున్న వ్యవసాయ కార్మికుల, పేదరైతుల కొనుగోలు శక్తి పెరుగుతుంది. అంటే వారి ఆదాయం పెరుగుతుంది. అప్పుడు వ్యవసాయంలో యంత్రాలు ప్రవేశపెట్టడం ద్వారా కానీ, శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయాన్ని

పెంపొందింపజేయడం ద్వారా కానీ, ఉత్పత్తిని పెంచగా అలా పెరిగిన ఉత్పత్తిలో తగు శాతం వ్యవసాయ కూలీలకు (వారికి కూడా భూమి లభిస్తుంది కాబట్టి), పేద రైతులకు లభించగలదు. ఆ విధంగా వ్యవసాయంలో విప్లవం జరగకుండా ఉత్పత్తి ఎంత పెరిగినా, ఆ ఫలితమంతా లేక అందులో ప్రధాన భాగమంతా భూస్వాముల పాలు కాగా దరిద్రులు దరిద్రులుగానూ, ధనికులు మరింత మేటలువేసిన ధనికులుగానూ మారక తప్పదు.

అందువలన ఆధునిక పద్ధతుల ద్వారా ఉత్పత్తిని పెంచడం, ఆధునిక యంత్రాలను ప్రవేశపెట్టడం, ఫ్యూడల్ దోపిడీ విధానాలను నిర్మూలించడం, వగైరా విషయాలన్నీ వ్యవసాయ విప్లవంలో భాగాలే అయినా, 'దున్నేవానికి భూమి' సూత్రం ఆధారంగా భూస్వాముల నుండి స్వాధీనపర్చుకున్న భూమి వ్యవసాయ కార్మికునికీ, పేద రైతాంగానికీ పంచడం ఆ విప్లవం మొత్తంలో కీలకమైన అంశం.

### *నూతన ప్రజాస్వామిక విప్లవ కార్యక్రమం*

1. బడా బూర్జువా భూస్వామ్యవర్గాల ప్రభుత్వాన్ని నిర్మూలించి జనతా ప్రజాతంత్ర విప్లవాన్ని జయప్రదం చేయాలి.
2. సామ్రాజ్యవాద దోపిడీని, ఫ్యూడల్ దోపిడీని సమూలంగా నిర్మించాలి. అందుకొరకు,
3. సామ్రాజ్యవాదుల పెట్టుబడినంతటిని విప్లవ ప్రభుత్వం స్వాధీనపర్చుకోవాలి. విదేశీ రుణాన్ని రద్దుచేయాలి.
4. దేశంలోని కీలక పరిశ్రమలను, గుత్త పెట్టుబడిదారుల ఆధీనంలోని పరిశ్రమలను విప్లవ ప్రభుత్వం స్వాధీనపర్చుకోవాలి.
5. దేశాన్ని బలమైన పారిశ్రామిక దేశంగా రూపొందించాలి.
6. బ్యాంకులన్నింటినీ ప్రభుత్వం హస్తగతం చేసుకోవాలి.
7. దున్నేవానికే భూమి ప్రాతిపదికపై, భూస్వామ్య విధానాన్ని నిర్మూలించి, వ్యవసాయ విప్లవాన్ని కొనసాగించాలి.
8. ఆధునిక విజ్ఞానశాస్త్రం అభివృద్ధిచేసిన సాంకేతిక జ్ఞానమంతటినీ వినయోగించుకుని వ్యవసాయాన్ని పారిశ్రామికం చేయాలి.
9. పెరుగుతున్న జనాభారీత్యా వ్యవసాయోత్పత్తిని గరిష్ట ప్రమాణానికి పెంచటానికి వీలుగా, సమిష్టి వ్యవసాయ క్షేత్రాల నిర్మాణం లక్ష్యంగా సహకార వ్యవసాయ పద్ధతులు పెంచాలి.
10. కార్మికవర్గ నాయకత్వం క్రింద, కార్మిక కర్షక సమైక్యతా పునాదిపై, సామ్రాజ్యవాద వ్యతిరేక ఫ్యూడల్ వ్యతిరేక శక్తులన్నింటిని నియంతృత్వ రూపంగా, అన్ని జాతులూ స్వచ్ఛందంగా యూనియన్‌లో చేరడం ద్వారా భారత జనతా ప్రజాతంత్ర రిపబ్లిక్ ఏర్పడాలి.
11. ప్రతి జాతికీ, విడిపోయే హక్కుతో సహా స్వయం నిర్ణయాధికారం వుంటుంది.
12. ప్రతి అల్పసంఖ్యాక వర్గానికి తమ భాష, సంస్కృతి వగైరాలను పెంపొందించుకోడానికి సర్వహక్కులు వుంటాయి. అవసరమని భావించిన చోట్ల స్వయం పరిపాలక ప్రాంతాలను (అటానమస్ రీజియన్స్) ఏర్పర్చుకునే హక్కు మైనారిటీ జాతులకు వుంటుంది.
13. వివిధ జాతుల హక్కులను కాపాడడానికై జాతీయ ప్రజా కాంగ్రెస్‌తోపాటుగా అన్ని జాతులకు సమాన ప్రాతినిధ్యం గల జాతుల సభ ప్రత్యేకంగా వుంటుంది.
14. ఇరుగుపొరుగు దేశాలతో స్నేహసంబంధాలను పెంపొందించుకుంటుంది. పై కార్యక్రమం ప్రాతిపదికగా కార్మికవర్గం నాయకత్వం క్రింద ఏర్పడే ఐక్య సంఘటన మాత్రమే విప్లవకరమైనది. ఆ కార్యక్రమానికి అడ్డంకిగా వున్న కేంద్రప్రభుత్వాన్ని నిర్మూలించడానికి జరిపే సాయుధ పోరాటం తీవ్రతరం చేసే క్రమంలోనే అలాంటి విప్లవకర ఐక్య సంఘటనకు పునాదులు బలపడతాయి. అలాంటి విప్లవకర ఐక్యసంఘటనను ఏర్పర్చి పోరాటాన్ని కొనసాగించడం ద్వారానే బడాబూర్జువా భూస్వామ్య వర్గాల ప్రభుత్వాన్ని కూలద్రోసి దాని స్థానే కార్మికవర్గ నాయకత్వం క్రింద కార్మిక, కర్షక సమైక్యతను పునాదిగా చేసుకుని ఏర్పడే ప్రజల ఐక్యసంఘటనా ప్రభుత్వాన్నినిర్మించగలం. ఆ విధంగా మాత్రమే ప్రపంచ సోషలిస్టు విప్లవంలో భాగంగా మన దేశంలో జనతా ప్రజాతంత్ర విప్లవాన్ని జయప్రదం చేయగలం.

# భక్తి ఉద్యమం

భక్తి ఉద్యమం కేవలం సాహిత్య ఉద్యమం మాత్రమే కాదనీ, అది ఆనాడు సమాజంలో అట్టడుగున పడివున్న బడుగు వర్గాల సముద్ధరణకు, కొన్ని సామాజిక ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో యీ భక్తి ఉద్యమం ఆవిర్భవించింది.

8-10 శతాబ్దాల మధ్యకాలంలో దక్షిణాదిలో మత సంస్కరణల రూపంలో భక్తివుద్యమం ప్రారంభమైంది. వైష్ణవ, శైవ సన్యాసులుగా ప్రసిద్ధిపొందిన శంకరుడు, రామానుజుడు, బసవ, వల్లభాచార్య, మాధవ లాంటి యీ భక్తి ఉద్యమ నాయకులు.

కుల వ్యవస్థను వ్యతిరేకించడం, హిందూ-ముస్లిం ఐక్యతను కోరడం, భక్తివుద్యమాలు దక్షిణాదిన మొదట ప్రారంభమై క్రమంగా ఉత్తరానికి విస్తరించాయి.

14, 15 శతాబ్దాల్లో శక్తివంతులైన, కేంద్రీకృతమైన సామ్రాజ్యాలు పతనమయ్యాయి. భూస్వామ్య ప్రభువుల మధ్య ఘర్షణలు, సామంతరాజుల తిరుగుబాటు, రైతుల్లో అసంతృప్తి కలిసి ఢిల్లీ సుల్తానులను బలహీనులను చేశాయి. సుల్తానుల పాలనాకాలం తొలి దశలో పట్టణాలు బాగా పెరిగాయి. వ్యవసాయ సంబంధాలలో మార్పులు వచ్చాయి. చేతితో చేసే వస్తువుల సంఖ్య పెరిగింది. వాణిజ్యం విస్తరించింది. వివిధ కులాల నుంచి ఆయా వృత్తులుచేసే పనివారు అభివృద్ధిచెందినా సంప్రదాయంగా వస్తున్న వృత్తులనుబట్టి ఏర్పడిన కులాలవారు కొత్తవారిని తమతో సమానంగా చూడడానికి తిరస్కరించారు.

సామాజిక అవసరాలను తీర్చడానికి ఏర్పడిన భక్తి ఉద్యమం తమ లక్ష్యాలను చక్కగా నెరవేర్చింది. దీనికి నాయకత్వం వహించినవారు సమాజంలోని అట్టడుగు వర్గాల నుండి వచ్చారు. తమ జీవనోపాధి కోసం కృషిచేశారు. రామదాసు చర్మకారుడు. ధన్న అంటరాని కులానికి చెందినవాడు. కబీరు చేనేతవృత్తి పనివాడు. వీరే కాకుండా పలు శూద్ర, నిమ్న కులాల నుంచి వచ్చినవారు భక్తి ఉద్యమకారులుగా, సమాజ సంస్కర్తలుగా ఆనాటి సమాజాన్ని ప్రభావితం చేశారు. స్థానిక, మాండలిక భాషల్లో, గేయరూపంలో తమ కవిత్వాన్ని ప్రజలకు వివరించారు.

భక్తివుద్యమం మొదట వృత్తిపనివారినీ, హస్తకళా నిపుణులను బాగా ఆకర్షించింది. సమాజంలో తమ హక్కులను గుర్తించేలా భక్తి వుద్యమం వారిని తీర్చిదిద్దింది. మత వ్యవస్థలోనూ, సామాజిక వ్యవస్థలోనూ ప్రజాస్వామ్యీకరణ, సమానత రావాలన్న లక్ష్యంవైపు భక్తివుద్యమం పయనించింది. భక్తివుద్యమకారులందరూ దాదాపు వృత్తిపనులు చేసుకునే కులాల నుంచి వచ్చినవారు. కొద్దిమంది మాత్రం మధ్యతరగతి, క్రింది తరగతి, రైతాంగ గులాల నుంచి వచ్చినవారే. వీరి అనుచరులందరు నిమ్నకులాలకు చెందినవారే. కొద్దిమంది బ్రాహ్మణులు కూడా చేరారు. సమాజంలో, బలహీనులనూ, అల్పులనూ బలవంతులు అణచివేసే పద్ధతి లేని వ్యవస్థకోసం ప్రచారంచేశారు. కబీర్, నానక్ ప్రధానంగా పట్టణాలలో నివసించేవారి అభిప్రాయాలను, ఆలోచనా ధోరణులు ప్రతిబింబించారు. వీరి బోధనలు గ్రామాల్లో వుండే వృత్తిపనివారు, చిన్న పట్టణాల్లో వుండే వృత్తిపనివారి ఆలోచనలకు అనుగుణ్యంగా కూడా వుండేది.

కబీరు కులాన్ని పూర్తిగా వ్యతిరేకించాడు. మేదాధికారాన్ని ప్రశ్నించాడు.

13 నుండి 16వ శతాబ్దాల వరకు - హిందూ, ముస్లిం మేధావి వర్గాల మధ్య విస్తృతమైన సంబంధాలు ఏర్పడడంవల్ల భక్తివుద్యమం ఏర్పడింది. మౌర్య సామ్రాజ్య పతనానంతరం యీ భక్తివుద్యమం భారతదేశంలో 'భాగవత మతవిధానం'గా ప్రసిద్ధిచెందింది. భక్తివుద్యమం అనేక దశల్లో పరిణామం చెందింది. 13, 16 శతాబ్దాల మధ్య పరిపూర్ణ దశకు చేరుకున్నది. హిందూ-ఇస్లాం మతాలు చాలా సన్నిహితమైనాయి. ముస్లిమ్ ఉన్నత వర్గాల్లో 'సతీ సహగమనం' వాడులో వుంది. స్వస్తిక్ గుర్తును ముస్లిం సుల్తానులు వాడేరు. హిందువులు, ముస్లింలు హోలి, మొహర్రం వంటి ఉద్యమాల్లో ఉమ్మడిగా పాల్గొనేవారు.

చైతన్యుడు (1485-1534) బెంగాల్‌లో జీవించాడు. వర్ణవ్యవస్థ అంటే చైతన్యుడికి అసలు గిట్టలేదు. చైతన్యుడి ప్రియతమ శిష్యుడైన హరిదాసు అంటరాని కులానికి చెందినవాడు. రహదారుల మీద బెంగాలీ భాషలో పాడే పాటలను ప్రజలు మంత్రముగ్ధులై వినేవారు. బెంగాల్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్‌లలో పలువురు ప్రజలను చైతన్యుడి బోధనలను అనుసరించారు.

16వ శతాబ్దంలో మరాఠాలో భక్తిఉద్యమం వ్యాపించడంవల్ల మరాఠాజాతి అంతా ఒకే తాటిమీదకు వచ్చింది. 'మహారాష్ట్ర ధర్మం' అనే ప్రత్యేక సాంప్రదాయం వ్యాప్తిలోకి వచ్చింది. దాని ప్రకారం మతం ఉదారంగా వుండాలి. కులవివక్ష వుండరాదు. మహిళలకు సమాజంలో ఉన్నతస్థానం వుండాలి. కర్మకాండకు బదులు భక్తికి ప్రాముఖ్యం వుండాలి. ఏకేశ్వరోపాసనకు ప్రాముఖ్యం యివ్వాలి. జ్ఞానేశ్వరుడు, నామదేవుడు, తుకారాం లాంటి వారు ఇందులో వున్నారు. వరకారీ (varakari) వర్గానికి చెందిన జ్ఞానేశ్వర్, ఏక్‌నాథ్, తుకారాం భక్తి వుద్యమానికి నాయకులు ధీరకారీ (darakari) వర్గానికి చెందిన రామదాసు కూడా భక్తివుద్యమ ప్రచారకుడే. ఏక్‌నాథ్ కులాన్ని పూర్తిగా వ్యతిరేకించాడు. నిమ్న వర్గాల పట్ల విశేషమైన ఆదరణ కనబరిచాడు. మరాఠాజాతి ప్రధానంగా బ్రాహ్మణేతర కులాల సముదాయం. ఈ జాతి 17వ శతాబ్దంలో బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. వడ్రంగులు, దర్జీలు, కుమ్మరులు, తోటమాలీలు, కిరాణా వ్యాపారులు, క్షురకులు యీ ఉద్యమకారుల్లో వున్నారు. శివాజీ సైనికాధికారుల్లో పలువురు మావలీ లేదా కొండ తెగలకు చెందినవారు. భిన్న కులాలకు చెందిన వీరు మరాఠాజాతిగా ఆవిర్భవించిన తరుణంలో వారిని కలిపివుండే శక్తిగా భక్తివుద్యమం పనిచేసింది.

రామానుజులు (1017-1137) మాధవుడు (1199-1278) అగ్రవర్ణాల ప్రత్యేక హక్కులను ఆమోదిస్తూనే శూద్రుల్లో దేవాలయాలకు దూరంగా వుంచాలనే ఆలోచనలను తిరస్కరించారు. దేవాలయంలో ప్రవేశం కల్పించాలని వారు ప్రచారం చేశారు. దేశీయ భాషల అభివృద్ధికి భక్తివుద్యమం బాగా దోహదం చేసింది. మాధవుడు తన బోధనలనుకన్నడ భాషలో చేశాడు. రామానందుడు, కబీరు హిందీభాషలో తమ గేయాలను రచించగా, నామదేవుడు మరాఠి భాషలో రచనలు చేశాడు. దాదుదయల్ రాజస్థానీ భాషలో గేయరచనలు చేశాడు.

స్థానిక మాండలిక భాషల్లో భక్తులు తమ కవితల్ని గేయరూపంలో చెప్పారు. దాదుదయల్ (1544-1603) చేనేతవృత్తికారుడు, (అహమ్మద్‌బాద్) హిందూ-ముస్లిం ఐక్యతను కోరాడు. కులం, జాతి, లింగ బేధాలు లేకుండా మానవులందరూ ఒక్కటే అన్న సమసమాజం గురించి దాదు కలలుగన్నాడు. ఐదువేలకు పైగా గేయాలు రచించాడు.

పెరుగుతున్న చేతివృత్తులు

సాధారణ సరుకుల ఉత్పత్తి విధానం నుండి సరుకుల విస్తృత పునరుత్పత్తి విధానం వైపుగా -

దేశీయ స్థానిక భాషల అభివృద్ధి

కులవ్యవస్థకు వ్యతిరేకించడం.

హిందూ-ముస్లిం ఐక్యత.

ఫ్యూడల్ వ్యతిరేక ప్రజాస్వామిక పోరాటంలో భాగంగా యీ భక్తి ఉద్యమాన్ని చూడాల్సివున్నది.